శ్రీ శారదా గ్రంథమాలికా—ప్రథమకుసుమమ్.

శ్రీభగవద్గీతాఙ్కమ్.

వే.కొ.149

వేదాంతములు

సర్వస్వామ్యములు గ్రంథకర్తవే.

ALL RIGHTS RESERVED BY AUTHOR.

Publishers:- 1. B. Veukata sastr. ; 2. B. Mitra satya n

గ్రంథప్రాప్తిస్థానము:—

బులుసు వెంకటశాస్త్రి లేక, బ్రదర్: మిత్రసత్యనారాయణ

శ్రీశారదాముద్రణాలయము,

భట్నవిల్లి, అమలాపురం తాలూకా,

తూర్పుగోదావరిజిల్లా.

శ్రీశారదాగ్రంథమాలికాయాం, ॥ఓమ్॥ ప్రథమం కుసుమమ్.
శ్రీభగవద్గీతాఙ్కమ్.

శ్రీభగవద్గీతా
శాంకరభాష్యతత్త్వబోధిని

"శాస్త్రరత్నాకర" బ్ర॥ వే॥ దెందుకూరి నృసింహశాస్త్రిణాం
ప్రియశిష్యేణ,

బ్ర॥ వే॥ బులుసువెఙ్కటశాస్త్రిణాం
తనూభవేన,

159 వే.శా

శ్రీశేషమాంబాగర్భశుక్తిముక్తాఫలాయమానేన,

"తర్కరత్న, న్యాయవేదాన్తవిద్యాపారీణేన,
గౌతమసగోత్రోద్భవేన,

బులుసు అప్పన్నశాస్త్రిణా

ప్రణీతా సతీ,

తత్పుత్రాభ్యాం న్యాయశాస్త్రకోవిదాభ్యాం,
శ్రీసత్యవతీగర్భశుక్తిముక్తాఫలాభ్యాం,

శ్రీ వేఙ్కటశాస్త్రి, మిత్రసత్యనారాయణాభ్యాం

భట్నవిల్లిగ్రామస్థాపితే స్వీయశ్రీశారదాముద్రణాలయే
ముద్రాపితా సతీ విజయతే తరాం.

క్రీ॥ శ॥ 1941.

వ్యాఖ్యాసంకలితమ్

ప్రథమకుసుమస్యమూల్యం రూప్యద్వయమ్ 2-0-0

—♦ అంకితము ♦—

శ్రీ కామేశ్వరికి, శ్రీ చంద్రమౌళీశ్వరునకు.

విజ్ఞాపన.

ఆస్తికమహాశయులకు:—

నేను బాల్యావస్థ నెనిమిదవ వత్సరమున బ్రి॥ వే॥ గొర్తి విశ్వనాథసోమయాజులువారివద్ద నామాతృదేవతయగు శేషమాంబగారు ప్రోత్సహింప బాల్యావస్థయగుటచే దత్కాలమున "యత్తదగ్రే విష మివ" అను భగవద్వచనానుసారము విషప్రాయమైనను విద్యాభ్యాస మొనర్చి గుర్వనుగ్రహమువలనఁ గావ్యనాటకాలంకారసాహిత్యమును సంపాదించుకొని బ్రి॥ వే॥ బులుసు సూరావధానిగారు, బ్రి॥ వే॥ గొర్తి రామమూర్త్యవధానులుగార్లవద్ద పంచదశకర్మల నభ్యసించితిని.

పిమ్మట గృషి (వ్యవసాయము) జేయనారంభించి వ్యవసాయమునందు రెండు వత్సరములు గడపఁ గారణాంతరముచేఁ గులక్రమాగతవిద్యను బరిత్యజించితినని చింతాకులితహృదయుఁడనై యంతటితోఁ గృషియందు విరక్తిచే నిర్విణ్ణుఁడనై కర్తవ్యముదోపక యాతురతను బొందియుండ శ్రీగొర్తి విశ్వనాథసోమయాజులుగారు నాకు మేనయత్తకొమరులగుటంజేసి పరమానుగ్రహమున దర్శనమియ్య వారి పాదారవిందములకు మ్రొక్కి తప్పులు మన్నించి నన్ను, విద్యావంతునిగ జేయుఁడని ప్రార్థించితిని.

అట్టి నాప్రార్థనను మన్నించి నిష్కల్మషహృదయముతోఁ దర్కశాస్త్రము నుపదేశింప దొరకొని సామాన్యనిరుక్తివఱ కుపదేశింప నంతవఱకుఁ బునర్వ్యాసంగము చేయించెద నను ప్రతినను బూనిన తెనుకుతాలూకా అజ్జరం కాపురస్థులగు బ్రి॥ వే॥ చామర్తి విశ్వపతిశాస్త్రిగారియనుగ్రహమున సామాన్యనిరుక్తివఱకుఁ దిరుగ వ్యాసంగముఁజేసి ఉండియగ్రహారనివాసులగు బ్రి॥ వే॥ ధూళిపాళ సూర్యనారాయణశాస్త్రులుగారి పాదారవిందముల నాశ్రయించి తర్కశాస్త్రమునం దుత్తీర్ణుఁడనై, మహీశూరమండలవాసులగు బ్ర॥ వే॥ సుందరరామశాస్త్రిగారి ప్రియశిష్యులును, తర్కవేదాంతశాస్త్రములయం దతి నిపుణతఁబొంది యనేకశిష్యులకు వేదాంతశాస్త్రోపదేశమును గావించినట్టియు, శాస్త్రరత్నాకరేత్యాది బిరుదావళీభూషితులును, గుంటూరుమండలాంతర్గత నల్లపాడుగ్రామనివాసులును, పీఠికాపురమహారాజాస్థానవిద్వాంసులు నగు బ్ర॥ వే॥ దెందుకూరి నరసింహశాస్త్రిగురువర్య పాదారవిందసేవాతత్పరతవలన వేదాంతశాస్త్రాభ్యాస మొనరించితి నని యాంధ్రదేశీయు లెల్లరుఁ బ్రాయికముగ దెలిసికొనిన విషయమే.

ఇట్లు విద్యాభ్యాస మొనరించి క్రీస్తుశకము 1918 వ సంవత్సరము మొదలుకొనియు విద్యాభ్యాసకాలమున నంతేవాసులకు విద్యాభ్యాస మొనరింపవలయునను నియమమునే పాటింపుచు క్రీస్తుశకము 1930 వ సంవత్సరము వఱకు విద్యార్థులఁ బాఠప్రవచన

ములకుఁ గడంగి పదచలనమును విడచియుండ నజ్ఞానసంస్కారపరిపాకమున సాంసారిక క్లేశములు దటస్థింప "ఇద మపి క్షేమాయ" అను న్యాయము ననుసరించి దేశపరిభ్రమణ మునకుఁ గడంగి మహారాజ బహద్దూరు సర్ కృష్ణప్రసాద్ బహద్దూర్, వారి దర్శనమొ నరించి వారి యనుగ్రహమునకుఁ బాత్రుఁడనై శ్రీగద్వాల, వనపర్తి, ఆత్మకూరు సంస్థాన ములకేగి యచట ప్రభుత్వస్థానము నలంకరించి న్యాయరాజ్యపరిపాలన మొనరించుచున్న శ్రీమహారాజులచే నపరిమితానందపురస్సరముగ నర్పింపఁబడిన వార్షికబహుమానముల నంది తత్పరిసరమున నున్న సింగంపల్లియగ్రహారమున కధిపతులును, జ్యోతిర్విద్వచ్ఛిరో మణులును, "భూభ్రమణభ్రాంతినిరాస" యను గ్రంథరచయితలునగు బ్ర॥ వే॥ సీతారామ సిద్ధాంతిగారి యాహ్వానముమీద వారు సలుపు శ్రీకాశీనాథవిశ్వేశ్వరప్రతిష్ఠామహోత్స వమున కేగి యచట విద్వజ్జనమహాసభయం దెనిమిది దివసములవఱకు వేదాంతోపన్యాస ములు గావింప నద్దానివలన శ్రీసిద్ధాంతిగారు బ్రహ్మానందభరితులై బహుమానపురస్సర ముగ నిడిన సువర్ణపతకాది బహుమానముల నందుకొని యుండఁ దత్పరిసరమునందుండు కలకొండ గ్రామవాసులును, ఆస్తికాగ్రేసరులును, దేవబ్రాహ్మణపూజాధురంధరులు నగు బ్ర॥ వే॥ సిద్ధాంతి రామయ్యగారు మొదలగు వారలచే నాహ్వానింపఁబడి వారిగ్రామముల కేగి వారివలన బహూకరింపఁబడి భాగ్యనగరమునకుఁ జేర నట్టిసమయమున బ్ర॥ వే॥ 'సిరో మణి' సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారిచే ప్రోత్సహింపఁబడి న్యాయసిద్ధాంతము క్తావళికి "సుబోధిని" అను వ్యాఖ్యను రచియించి యాగ్రంథముద్రణనిమిత్తము ప్రచా రము జేయ మొదలిడితిని.

అత్తఱి శ్రీకాంచీకామకోటిపీఠాధిష్ఠిత జగద్గురు శ్రీశ్రీశ్రీ ౧౧౦౮ శ్రీశ్రీమచ్చం ద్రశేఖరేంద్ర సరస్వతీ శంకర భగవత్పాదులు గద్వాలసంస్థానము నందు శ్రీ చంద్ర మౌళీశ్వరాభిషేకపూజాదిపురస్సరముగ శిష్యకోటి ననుగ్రహించుచుండిరని తెలిసికొని శ్రీగురుసందర్శనార్థమచటికేగి వారిని దర్శించి తీర్థప్రసాదాది స్వీకార మొనర్చి పునీతుం డనైతినని నిశ్చయించుకొని సన్నిధియందు "నాచేరచియింపఁబడిన న్యాయసిద్ధాంతముక్తా వళీవ్యాఖ్యను వినిపించెదను. అందులకాజ్ఞకై నిరీక్షించుచుంటి"నని విజ్ఞాపనముఁజేయ శ్రీగు రువర్యులు నారాయణస్మరణపూర్వకముగ సుబోధినీవ్యాఖ్యను జదువుట కాజ్ఞనొసంగిరి. అట్టి సమయమున శ్రీగురువర్యముఖారవిందసంజాతాజ్ఞావచనమకరందపానమదమత్తభృం గాయమానమానసుండనై తదీయపదకమలసందర్శనక్షపితకల్మషుఁడనై తదీయసందర్శన సంజాతామందానందనిమగ్నుఁడనై మైమరచి మెచ్చు మెచ్చుటనో సుబోధినియందుఁ జదువ నారంభించితిని. నేను జదివి వినిపించిన స్థలములనన్నిటిని విన్న యచ్చటిపండితులందఱు "ఈస్థలములన్నియు మూలమున మనఃక్లేశముతో భేదింపఁదగినవైనను వీరు సుబోధకమగు నట్లు వ్యాఖ్యానించిరి." అని పరోక్షమునఁగూడఁ జెప్పుకొన నారంభించిరి. శ్రీపాదులును,

శిష్యపరమాణువునం దతివాత్సల్యముతో విని విని తుదకు దీని ముద్రణవిషయ మేమి చేసితి వని ప్రశ్నించిరి.

అట్టి ప్రశ్నవాక్యమును విని యానందాశ్రుసంరుద్ధగ్రీవుఁడనై గద్గదస్వరమున "శ్రీవారి యాజ్ఞ" యని పలికి యూరకుంటిని. శ్రీవారునావాక్యము వినినతోడనే భాగ్యనగరమునకు రమ్మని యాజ్ఞఁజేయ నట్టి యాజ్ఞను శిరసా వహించి భాగ్యనగరమున సందర్శింప శ్రీవారు నాచే రచియింపబడిన ముక్తావళీసుబోధినియందుఁ దమకుఁ గల యభిప్రాయమును వ్రాసి యాపత్రమునందే నీవు సర్వదా మతప్రచారమును జేయు మని యాజ్ఞను గూడ లిఖించి యాసమ్మతిపత్రమును, దగు ద్రవ్యసహాయముతోఁ గూడ నారాయణస్మరణపూర్వకానుగ్రహము నొసఁగిరి, పిమ్మట నా సమ్మతిపత్రమును సభయందు జదివి నాశక్యముకాని "మతప్రచారమును జేయు" మను నాజ్ఞను జదివి నిర్విణ్ణుఁడ నైతిని. అట్టి స్థితియందుండిన నాస్వరూపమును గుర్తించి "భయపడవలదు. మానారాయణస్మరణమే యీకార్యమును సాధించు" నని వలుక నట్టి వాక్యామృతసేకముచే వికసితవదనుఁడనై శ్రీగురుకటాక్షలబ్ధద్రవ్యసహాయాదులచే ముద్రణాలయమును వారి యాజ్ఞపై స్థాపించి క్రీ॥ శ॥ 1935 లగాయతు "సనాతనమతప్రచారిణీ" పత్రికాసంపాదకుఁడనై తన్ముఖమున మతప్రచారమును జేయుచు క్రీ॥శ॥ 1940 మార్చియందుఁ బత్రికాద్వారమునఁ బ్రచారము గొన్ని యీతిబాధలచే నిలిపి తత్ప్రభృతి శ్రీగుర్వాజ్ఞానుసారము యథాశక్తి మతసేవఁ జేయవలసియున్నదని నిశ్చయించుకొని ఆనందగిరీయవ్యాఖ్యాసహిత శ్రీభగవద్గీతాశాంకరభాష్యమునకుఁ తత్త్వబోధినియను తాత్పర్యమును అన్యూనానతిరిక్తముగ రచియించితిని. మఱియు నద్వైతమతమునకు సంబంధించిన మధుసూదనసరస్వతీవ్యాఖ్య, శంకరానందీయము, భాష్యోత్కర్షదీపిక, సదానందీయము' పరమార్థప్రపా, నీలకంఠీయము, శ్రీధరీయము, మొదలగు వ్యాఖ్యావిశేషములయందలి యగతార్థవిషయముల నాంధ్రభాషయందు సంగ్రహించితిని. ఇదే తీరున నన్యూనానతిప్రసక్తముగ సర్వదర్శనసంగ్రహము మొదలగు నద్వైతగ్రంథములను నాంధ్రీకరించుటకు గురుకటాక్షమునే యపేక్షించుచుంటిని. కాన నిది గ్రంథమాలికగ వెలిఁబుచ్చిన గాని ముద్రించుట నాశక్యము కానేర దని క్రౌన్ 1/4 సైజున 250 పేజీలు ఒక్కొక్క వాల్యుముగ ముద్రించుటకును, అట్టి వాల్యుములు రెంటికి రు 3—0—0 లు చందాగఁ గైకొనుటకు నిశ్చయించుకొంటిమి. అందువలన శ్రీజగద్గురు నాజ్ఞానుసారము నేను జేయు నీమతప్రచారమున కాంధ్రదేశీయులెల్లరు దోడ్పడుదురు గాక యని ప్రార్థించుచుంటిని.

ఇట్లు,

"తర్కరత్న, న్యాయవేదాంతవిద్యాపారీణ"

బులుసు అప్పన్నశాస్త్రి.

...త్పరమహంసపరివ్రాజక, ... జగద్గురు, శ్రీశంకరాచార్య,
...కాంచీకామకోటిపీఠాధిష్ఠిత శ్రీ ౧౧౦౮ శ్రీశ్రీశ్రీ.
శ్రీమచ్చంద్రశేఖరేంద్రసరస్వతీసంయమీంద్రాః.
సర్వవిధముల నీమహనీయుల నారాయణస్మరణపూర్వక
సంపూర్ణానుగ్రహముచే నీసంస్థ జరుపఁబడుచుండెను.

పండితాభిప్రాయము.

సంస్కృతవాఙ్మయమునఁగల గీతలలోనెల్ల శ్రీభగవద్గీత యగ్రిగణ్యము. అది యుపనిషత్సారభూతమని తత్తద్భాష్యములవల్ల వేద్యమయ్యెడిని. అందెల్ల శ్రీశాంకరభాష్య ముత్కృష్టమని లోకవిఖ్యాతిని గాంచినది. అట్టి తద్భాష్యసార మవగత మొనర్చుకొనుట జిజ్ఞాసువుల కవశ్యకర్తవ్యము, కాని యందు శాస్త్రచర్చ మెండుగా నుండుటచే సాధారణులకు దురవగాహాముగ నున్నది. అందులకే శ్రీమదానందగిరిటీక యేర్పడవలసెను. ఇంకను విశేషములు పరికించిన సుధీమణులు శ్రీమధుసూదనసరస్వతీప్రభృతులు నింకితరులు వ్రాసిన వానిలోఁ బ్రసిద్ధినిగన్నవి మఱికొన్ని గలవు.

ఏమైనను, గీర్వాణభాషానభిజ్ఞులకు దుర్బోధము లౌటచేత సుఖావబోధము కొఱకుఁ గొన్ని తెలుగుటీకలును వెలువడనైనవి. కాని, వాని కన్నిటికి నేకవాక్యత పూర్తిగా సాధింపఁబడి యుండలేదు.

ఇపుడు 'తర్కరత్న, న్యాయవేదాన్తవిద్యాపారీణులు' శ్రీవేదమూర్తులునౌ బ్రహ్మశ్రీ బులుసు అప్పన్నశాస్త్రులు గారిట్టిలోటును దీర్పనూని, "శ్రీశాఙ్కరభాష్యతత్త్వబోధిని" యను నిద్దానిని బ్రకటింప సంకల్పించినది ప్రశంసార్హము, ఇందు శ్రీశాంకరభాష్యమును శ్రీమదానందగిరివివరణమును యథాతథములుగను దక్కుంగలవానిలో నగతార్థములెల్ల నిరవశేషములుగను సేకరింపఁబడుటచేత నిందేకవాక్యత యబ్బి పాఠకులకుఁ దత్త్వము సువ్యక్తము కాఁదగియున్నది. ఇది యాస్తికాంధ్రమహాశయులకుఁ గల్పభూజమని నిస్సంశయముగా నెంచుచున్నారము

ఇట్లు,
వావిలాల వెంకటశివావధాని,
పింఛెనుసబ్జెడ్జి.
నాదెళ్ళ మేధాదక్షిణామూర్తిశాస్త్రి.
కురుగంటి శ్రీరామశాస్త్రి.

బందరు,
4—5—1941.

శ్రీ శారదాగ్రంథమాలికా మహారాజ పోషకాదులు.

ది. 25—12—1941 వరకు:—

—**మహారాజపోషకులు.**—

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్యేత్యాది బిరుదావళీ విరాజమాన శ్రీ పుష్పగిరిపీఠాధిష్ఠిత జగద్గురు శ్రీ౧౧౦౮ శ్రీ శ్రీ శ్రీ శంకరాచార్య శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీస్వాములవారు, రెంటపాళ్లఅగ్రహారం, సత్తెనపల్లితాలూకా, గుంటూరుజిల్లా.

—రాజపోషకులు—

(1) మ॥రా॥శ్రీరాజా కాండ్రేగుల శ్రీనివాసజగన్నాథరావు బహద్దూరుగారు, గజ్జవరం, కాళీపట్టణంపగైరా యస్టేటుదార్లు, కంభంవారి సత్రంవీధి, రాజమహేంద్రవరం.

(2) మ॥రా॥శ్రీహోతా వీరభద్రయ్యగారు, గంగోలుయస్టేటుప్రొప్రయిటర్, రాజమండ్రి.

(3) మ॥రా॥శ్రీ రాజా యినుగంటి వెంకటరాజగోపాల రామ సూర్యప్రకాశ రాయణం గారు, అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ధర్మకర్తలు, అన్నవరం, వయా తుని, తూర్పుగోదావరిజిల్లా.

(4) మ॥రా॥శ్రీ. శ్రీరామమోహనాయుర్వేద ధర్మవైద్యశాలాసంఘము, బెజవాడ.

(5) శ్రీగౌతమీపుష్కరపాఠశాలా, రాజవోలు.

(6) మ॥రా॥శ్రీ. డాం, సుబ్రహ్మణ్యవర్మగారు, బి. ఏ. బి. ఎల్. నరసాపురం.

—పోషకులు.—

(1) శ్రీమత్పరమహంస పరివ్రాజక, శ్రీజగద్గురు శంకరమఠాధిపతి, శ్రీబోధానందేన్ద్ర సరస్వతీస్వాములవారు, బెజవాడ.

(2) మ॥రా॥శ్రీ. వావిలాల శివావధానులుగారు, రిటైర్డ్ జడ్జి, బందరు, కృష్ణాజిల్లా.

(3) మ॥రా॥శ్రీ. పి, యం. శ్రీనివాసఅయ్యంగారు, జిల్లాజడ్జి., బందరు, కృ॥ జి॥

(4) మ॥రా॥శ్రీ. శిష్టా జానకిరామశాస్త్రీగారు, శిష్టావారిఖండిక, (జగన్నాథపురం అగ్రహారము) తెన్నేరుపోష్టు, వయా బెజవాడ.

(5) మ॥రా॥శ్రీ. కలగ గున్నేశ్వరరావుగారు, పాలకొల్లు, నరసాపురంతాలూకా.

(6) మ॥రా॥శ్రీ. పురాణం కృష్ణమూర్తిగారు, బందరు, గొడుగుపేట.

(7) మ॥రా॥శ్రీ. అద్దంకి సుబ్బారావుగారికు॥ సుబ్రహ్మణ్యశర్మగారు, బి. ఎ. ఎల్టి, పిఠాపురం.

(8) మ॥రా॥శ్రీ. రాళ్ళబండి సీతారామశాస్త్రిగారు, గొడుగుపేట, బందరు, అడ్వకేటు.

(9) మ॥రా॥శ్రీ. ఆయుర్వేదరత్నాకర, ద్వాభాష్యం వెంకటేశ్వర్లుగారు, చింతలూరు, ఆలమూరుపోష్టు, రామచంద్రపురంతాలూకా.

(10) మ॥రా॥శ్రీ. మునునూరి కొండయ్యశాస్త్రిగారు, బెజవాడ.

(11) మ॥రా॥శ్రీ. (రావుసాహేబు) మునునూరి సచ్చిదానందపంతులుగారు, రిటైర్డు అకౌంటెంటు ఆఫీసరు, పలివెల.

(12) మ॥రా॥శ్రీ. రాయప్రోలు లింగనసోమయాజులుగారు, బి. ఏ. బి.ఎల్, గుంటూరు.

(13) మ॥రా॥శ్రీ. వినపాముల లక్ష్మీనృసింహంగారు, గుంటూరు, బి. ఎ. బి. ఎల్.

(14) మ॥రా॥శ్రీ. దేశిరాజు హనుమంతరావుగారు, (అడ్వకేటు) గుంటూరు.

(15) మ॥రా॥శ్రీ. చోళవరపు దేవళరాజుగారు, బెజవాడ.

(16) మ॥రా॥శ్రీ॥ చిలుకూరి ప్రకాశశాస్త్రిగారి, కుమాళ్ళు, 1. వెంకటేశ్వరరావు, 2. వెంకటసుబ్రహ్మణ్యం, 3. లక్ష్మీపతిశాస్త్రి, 4. సూర్యనారాయణ మూర్తి, 5. కామేశ్వరశాస్త్రిగార్లు, మూర్కొండపాడు, కొవ్వూరుతాలూకా.

(17) మ॥రా॥శ్రీ. గోర్తి పళ్ళయ్యశర్మగారు, నేదునూరు.

(18) మ॥రా॥శ్రీ. చల్లా సుబ్బారాయుడుగారు, భీమలాపురం.

(19) మ॥రా॥శ్రీ. ఆ. విజయసారథి ఆచార్యులుగారు, పరానుపేట, బందరు.

(20) మ॥రా॥శ్రీ. తాడూరి రామచంద్రరావుగారు, (ప్లీడరు) ఇన్నీసుపేట, రాజమహేంద్రవరము

(21) మ॥రా॥శ్రీ. వీరఘంటల లక్ష్మీనృసింహమూర్తిగారు, (అడ్వకేటు) ఇన్నీసుపేట, రాజమండ్రి.

(22) మ॥రా॥శ్రీ. రాచకొండ వెంకటసుబ్బారావుగారు, ఇన్నీసుపేట, రాజమండ్రి.

(23) మ॥రా॥శ్రీ. న్యాపతి కామేశ్వరరావుగారు, ఇన్నీసుపేట, (అడ్వకేటు) రాజమహేంద్రవరము.

(24) మ॥రా॥శ్రీ. బులుసు పాపయ్యశాస్త్రిగారు, ఇన్నీసుపేట, రాజమహేంద్రవరం.

(25) మ॥రా॥శ్రీ. తణికెళ్ళ బుచ్చివెంకటాద్రిగారు, దానవాయిపేట, రాజమహేం॥

(26) మ॥రా॥శ్రీ. కరాగ్రి సోమేశ్వరరావుగారు, ఇన్నీసుపేట, రాజమహేం

(27) మ॥రా॥శ్రీ. ఉప్పులూరి దేవన్నగారు, కేశనకుర్రు, అమలాపురంతాలూకా.

(28) మ॥రా॥శ్రీ. (రావుసాహేబు) శ్రీమదుభయవేదాన్తప్రవర్తక, వెంకటరంగ అణవా రాచార్యులు అయ్యర్లంగారు, గూటాల, వయా, కొవ్వూరు.

(29) మ॥రా॥శ్రీ. తాడూరి శ్రీరామనృసింహరావుపంతులుగారు, కోనసీమ వాడజమీందారుగారు, ఆర్యాపురం, రాజమహేంద్రవరం.

(30) మ॥రా॥శ్రీ. వంక గవరయ్యగారు, రామారావుపేట, కాకినాడ.

(31) మ॥రా॥శ్రీ. జమలాపురపు వెంకటేశ్వరరావుగారు, (హైకోర్టువకీలు) ఖమ్మంమెట్టు నైజాం.

(32) మ॥రా॥శ్రీ. కలవాల రాజారాంగారు, (హైకోర్టువకీలు) ఖమ్మంమెట్టు, నైజాం.

(33) మ॥రా॥శ్రీ. ఇటికాల వెంకటరాజేశ్వరరావుగారు, (హైకోర్టువకీలు) ఖమ్మంమెట్టు నైజాం

(34) మ॥రా॥శ్రీ. శ్రీధర రంగారావుగారు, ఖమ్మంమెట్టు, నైజాం.

(35) మ॥రా॥శ్రీ పలివెల శేషగిరిరావుగారు, కలకోట, వయా, బొమ్మకల్లుస్టేషన్. నైజాం.

(36) మ॥రా॥శ్రీ. బొమ్మకల్లు రంగారావుగారు, బొమ్మకల్లు, నైజాం.

(37) మ॥రా॥శ్రీ. గొట్టుపర్తి సుబ్బారావుగారు, సింగరేణీకాలరీయస్, హైకోర్టువకీలు నైజాం

(38) మ॥రా॥శ్రీ అనిశెట్టిపల్లి గోపాలరావుగారు, జాగీరుదారు' అనిశెట్టిపల్లి, నైజాం.

(39) మ॥రా॥శ్రీ. చిట్టి శేషయ్యగారు, కొత్తగూడెం, నైజామ్.

(40) మ॥రా॥శ్రీ. వెదుళ్లపల్లి సత్యనారాయణమూర్తి శ్రేష్ఠిగారు, అంబాజీపేట, అమలాపురంతాలూకా.

(41) మ॥రా॥శ్రీ. గోకవరపు జగ్గన్నగారి కుమారులు (1) సత్యనారాయణ, (2) సత్తిలింగం శ్రేష్ఠిగార్లు, అంబాజీపేట, అమలాపురంతాలూకా.

(42) మ॥రా॥శ్రీ. మంగిపూడి చినగవరప్పగారు, వ్యాఘ్రేశ్వరం.

(43) మ॥రా॥శ్రీ. కొల్లూరి సూర్యనారాయణమూర్తి శ్రేష్ఠిగారు, అమలాపురం.

(44) మ॥రా॥శ్రీ కళా సుబ్బారావుగారు, బి. ఎ. బి. యల్. వకీలు, నరసాపురం.

(45) పోడూరి సూర్యనారాయణగారు, రైల్వే పి. డబ్లియు. డి. పెద్దపల్లి, యన్.యస్.

(46) మ॥రా॥శ్రీ. తాడేపల్లి సుబ్బారావుగారు, రాజమండ్రీ, ఇన్నీసుపేట. రైల్వే.

పారిభాషికపదార్థవివరణము.

అభిహితము= చెప్పఁబడెను
నిశ్శ్రేయసము= మోక్షము
అభ్యుదయము= అభివృద్ధి
నిష్ఠాద్వయము= కర్మనిష్ఠ, జ్ఞాననిష్ఠ యనురెండు
ప్రతిపాద్యము= చెప్పఁబడునది
ప్రతిపాదకము= చెప్పునది
బాహ్యకరణములు= బాహ్యేంద్రియములు
నిరతిశయసుఖము= మోక్షము
ఆప్తప్రణీతము= యథార్థమునుబలుకువానిచే రచింపఁబడినది
ప్రేక్షావత్ప్రవృత్తి= చూచువానిప్రవృత్తి
అత్యంతోపరమము= శేషములేకుండగనశించుట
కర్మసముచ్చితము= కర్మముతోగూడిన
వివిదిష= ఆత్మను దెలిసికొను కోరిక
పౌరుషేయము= జీవునిచే రచియింపఁబడినది
బుద్ధుఁడుజెప్పినధర్మద్వయము= బుద్ధునిచేబోధింపఁబడిన సత్యము, అహింస యనురెండు
ఉపాయము= సాధనము, లేక కారణము
ఉపేయము= సాధ్యము, లేక కార్యము
ఏకవాక్యత= ఏకార్థమునుఁ జెప్పుట
చిదాభాసలు= జీవులు
కూటస్థము= దాగలివలె వికారములేకుండగ నుండునది నిర్వికారము
అసంగము= సంగరహితము, సంబంధములేనిది
అవిషయము= ఏప్రమాణమునకు గోచరింపనిది
శాస్త్రప్రతిపాద్యత్వము= శాస్త్రముచే జెప్పఁబడుట
విరాట్టు= పంచీకృతపంచమహాభూతములు
హైరణ్యగర్భతత్త్వము= అపంచీకృతపంచమహాభూతములు (తన్మాత్రలు)
విశ్వుడు= జాగ్రదవస్థాభిమాని
తైజసుడు= స్వప్నావస్థాభిమాని
ప్రాజ్ఞుడు=సుషుప్త్యవస్థాభిమాని
మాయ= మూలప్రకృతి, అవిద్య, అవ్యక్తము, ప్రధానము
పంచతన్మాత్రలు= అపంచీకృతమగు పృథివ్యప్తేజో వాయ్వాకాశములు
మహత్తత్త్వము= పంచతన్మాత్రజన్యము, మోక్షపర్యంతస్థాయినగు హిరణ్యగర్భలింగదేహము
అహంకారము= పంచతన్మాత్రజన్యము మోక్షపర్యంతస్థాయియగు జీవలింగదేహము
లింగదేహము= పంచకర్మేంద్రియములు,పంచజ్ఞానేంద్రియములు,పంచప్రాణవాయువులు మనోబుద్ధులు ఈ17

పంచకర్మేంద్రియములు= వాక్కు, పాణులు, పాదములు, పాయువు, ఉపస్థయు

పంచజ్ఞానేంద్రియములు= త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములు

పంచప్రాణవాయువులు= ప్రాణాపానవ్యానోదాన సమానములు

ఈశ్వరుఁడు= మాయావిశిష్టచైతన్యము

ఈశ్వరసాక్షి= మాయోపహితచైతన్యము

జీవుడు= అంతఃకరణవిశిష్టచైతన్యము

జీవసాక్షి= అంతఃకరణోపహితచైతన్యము

బ్రహ్మము= రజోగుణప్రధానమాయావిశిష్టచైతన్యము

విష్ణువు= సత్త్వగుణప్రధానమాయావిశిష్టచైతన్యము

రుద్రుడు= తమోగుణప్రధానమాయావిశిష్టచైతన్యము

మూర్తిత్రయము= బ్రహ్మము, విష్ణువు, రుద్రుఁడనుమువ్వురు

హిరణ్యగర్భుఁడు= ప్రథమజీవుఁడు

మనస్సు=సంశయాత్మకవృత్తితోఁగూడినయంతఃకరణముపంచతన్మాత్రజన్యము, చంద్రుఁడధిష్ఠానదేవతగాఁగలది

బుద్ధి= నిశ్చయాత్మకవృత్తితోఁగూడినయంతఃకరణముపంచతన్మాత్రజన్యము అచ్యుతుఁడధిష్ఠానదేవతగాఁగలది

అహంకారము= కర్త్రాత్మకవృత్తితోఁగూడినయంతఃకరణము పంచతన్మాత్రజన్యము, చతుర్ముఖుండధిష్ఠాన దేవతగాఁగలది

చిత్తము= స్మరణాత్మకవృత్తితోఁగూడినయంతఃకరణముపంచతన్మాత్రజన్యము, శంకరుఁడధిష్ఠానదేవతగాఁగలది

శ్రోత్రేంద్రియము= శబ్దమునుగ్రహించునది, సత్త్వగుణముతోఁగూడిన యాకాశతన్మాత్రవలన జనించునది దిక్కే యధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

త్వగింద్రియము= స్పర్శను గ్రహించునది, సత్త్వగుణముతో గూడిన వాయుతన్మాత్రవలన జనించునది వాయువే యధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

చక్షురింద్రియము= రూపమును గ్రహించునది, సత్త్వగుణముతోఁగూడిన తేజస్తన్మాత్రమువలన జనించునది సూర్యుఁడధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

రసనేంద్రియము= రసమును (రుచులను) గ్రహించునది,సత్త్వగుణముతోఁగూడినజలతన్మాత్రవలనజనించునది వరుణుడే యధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

ఘ్రాణేంద్రియము= గంధమునుగ్రహించునది, సత్త్వగుణముతోఁగూడిన పృథివీతన్మాత్రవలన జనించునది అశ్వినీదేవతలేయధిష్ఠానదేవతలుగాఁగల యింద్రియము

వాగింద్రియము= శబ్దోచ్చారణకు హేతువగునట్టియు, రజోగుణముతోఁగూడినయాకాశతన్మాత్రవలనజనించునట్టియు, అగ్ని యధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

పాణీంద్రియము= ఆదానమునకు (స్వీకారమునకు) హేతువగునది, రజోగుణముతోఁగూడిన వాయుతన్మాత్రమువలనజనించునది, ఇంద్రుఁడధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

పాదేంద్రియము= గమనమునకు సాధనమగునది, రజోగుణముతోఁగూడిన తేజస్తన్మాత్రమువలన జనించునది ఉపేంద్రుఁడధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

పాయ్వింద్రియము= విసర్జనమునకు హేతువగునది, రజోగుణముతోఁగూడిన జలతన్మాత్రమువలన జనించునది మృత్యువే యధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

ఉపస్థేంద్రియము= ఆనందమునకు హేతువగునది, రజోగుణముతోఁగూడిన పృథివీతన్మాత్రమువలనజనించునది ప్రజాపతి యధిష్ఠానదేవతగాఁగల యింద్రియము

గ్రంథస్థవిషయములు

1. శ్రీబాదరాయణప్రణీత శ్రీభగవద్గీతా.
2. పదవిభాగము.
3. ప్రతిపదార్థము.
4. శ్రీజగద్గురుశంకరభగవత్పాదాచార్యప్రణీతశ్రీభగవద్గీతాభాష్యమ్.
5. "తర్కరత్న, న్యా॥ వే॥ విద్యాపారీణ" బులుసు అప్పన్నశాస్త్రి ప్రణీత శ్రీమదానందగిరిటీకానుసృతశ్రీభగవద్గీతాశాంకరభాష్యతత్త్వబోధిని.
6. మధుసూదనసరస్వతీకృత గూఢార్థదీపికకు "న్యా. వే, విద్యాపారీణ" బులుసుఅప్పన్నశాస్త్రివిరచిత తాత్పర్యబోధిని.
7. శంకరానన్దకృతతాత్పర్యబోధినికి బు, అ, శా విరచితతాత్పర్యబోధిని.
8. ధనపతిసూరికృత భాష్యోత్కర్షదీపికకు బు, అ, శా విరచిత తాత్పర్యబోధిని.
9. దైవజ్ఞ పండితసూర్యకృత పరమార్థప్రపకు బు, అ, శా విరచిత తాత్పర్యబోధిని.
10. సదానందకృత భావప్రకాశకు బు, అ, శా విరచితతాత్పర్యబోధిని.
11. నీలకంఠవిరచిత భారతభావదీపమునకు బులుసు వెంకటశాస్త్రివిరచిత తాత్పర్యబోధిని.
12. శ్రీధరస్వామికృత సుబోధినికి బు, అ, శా విరచిత తాత్పర్యబోధిని.
13. లోకమాన్య బాలగంగాధరతిలక్మహాశయవిరచితగీతారహస్యమునకు బు, అ, శా విరచితవిమర్శనము.

ర చ యి తా :

“న్యాయవేదాన్తవిద్యాపారీణః”

బులుసు అప్పన్న శాస్త్రి.

ఓమ్

ఉపోద్ఘాతము.

శ్రుత్యన్త పాథోనిధిమంథనోత్థం, జ్ఞానామృతం యేన వితీర్య లోకే ।
సంరక్షితా స్సర్వజనా స్తు మృత్యో, స్తం శ్రీనృసింహం గురు మాశ్రయేఽహమ్ ॥

ఈశ్వరుఁడు సర్వజ్ఞుఁడు. తత్సృష్టమైన యీ జంతుజాలము సకలవిధముల నతని మహోద్దేశమును యథావిధి నెఱవేర్చుటకే యేర్పడినది. జంగమస్థావరాత్మకములైన యే భూతములును తనని శాసనము నతిక్రమింపఁజాలవు. వాని వాని యవసరములను దెలిసియే వాని బాహ్యాభ్యన్తరముల నిర్మించి యున్నాఁడు. ఆనిర్మాణములో బ్రత్యణువును నీశ్వరుని యొకానొక మహోద్దేశమును నెఱవేర్చునదిగనే యున్నదనుట నేటికిని నిర్వివాదాంశముగ నున్నది. ఇదియే యతని సర్వజ్ఞత కొక గొప్పనిదర్శనము.

— మానవజన్మమునకుఁ బ్రయోజనము —

ఈశ్వరప్రపంచమున నెనుబదినాల్గులక్షల తెగలు జీవరాసులు గలవని శాస్త్రజ్ఞుల నిర్ణయము. వీనిలోఁ బశుపక్ష్యాదిజీవులు తాము పూర్వజన్మమునఁ జేసియున్న పాపకర్మములవలన నీలోకమున ధర్మాధర్మవివేకమున కేయించుక యవకాశములేని విధమున జన్మించుచున్నవి.

అవి తమ యీ వర్తమాన జన్మమున నెట్టి సుకృతదుష్కృతములను జేయఁజాలవు. పాపఫలము ననుభవించుటయే వాని యీ జన్మమున కీశ్వరోద్దేశము.

దేవతలు తాము పూర్వజన్మమున జేసియున్న యజ్ఞయాగాదిపుణ్యకర్మములకు ఫలభూతమైన కేవలసుఖము ననుభవించుటకుమాత్రమే సముచితశరీరములఁ బడసియున్నవారు. కావున వారును నాశరీరమున మఱి సుకృతవిశేషమును సంపాదించుట కనధికారులు. మఱియు నొకదుష్కృతమునకుమాత్రమే వారికవకాశమున్నది.

ఇఁక మనుష్యులు తాముచేసియున్న సుకృతదుష్కృతములకు ఫలభూతములైన సుఖదుఃఖముల ననుభవించుచు నుత్తరగతికి సాధనములైన పాపపుణ్యాత్మకములగు వివిధకర్మముల కనుకూలములైన శరీరములతో నీభూలోకమున జన్మించియున్నారు. వీరికి దాము జేసిన పాపములను నివారించుకొనుటకుఁ బ్రాయశ్చిత్తాధికారమును, విహితరీతిని ధర్మార్థ

కామమోక్షము లను పురుషార్థములను, సాధించుకొనుటకుదగిన కర్మాధికారమును గలదు.

ఇట్లు హీనోత్తమజాతులని చెప్పఁబడు తిర్యగ్దేవజాతులకంటె మర్త్యనుజాతియని చెప్పఁబడిన మనుష్యుఁడే యుత్కృష్టుఁడని నిశ్చిత మగుచున్నది.

కావున మనుష్యుడు తన పూర్వజన్మసుకృతవిశేషముచే ప్రాప్తించిన ధనవిద్యాదులవలనఁ బ్రమత్తుఁడై మైమఱచి శమదమాదిగుణసంపత్తిగల వ్యక్తివిశేషములను దూషించుచు సత్కర్మవిముఖుఁడై యకృత్యముల కలవడి యాప్తవాక్యములను, సదుపదేశములను నాదరింపక పరకాంతాపరధనాపహరణచతురతామాత్రపాండిత్యగర్వితుండై పాపములకొడిగట్టి పుణ్యములత్రోవ యెఱుంగక తాననుకొన్నదియే కర్తవ్యమని యదియు దేశసేవయని దాననే తాను కృతార్థుఁడనని విఱ్ఱవీఁగుచుండెనేని తనకంటె నికృష్టజాతులనఁబడు పశ్వాదులకంటె నధమాధముఁడని వాని నేల తలంపఁగూడదు?

ఇట్లున్నచో మానవునకుఁ దనయుత్తరగతికి నవశ్యమైన యుత్తమకర్మ మెట్టిది? అద్దాని నిరూపించుకొను సాధనమెద్ది? దానివలనగలుగు ఫలితమేమి? అను ప్రశ్నములు సాధారణముగ నెవ్వరికైనఁ గలుగకపోవు. ఇందులకు దగుసమాధానము నొలుదొలుతనే మనము నిశ్చయింపఁదగియున్నది. మనపెద్దలీ విషయమున నీశ్వరసృష్టములగు ప్రకృతిగుణభేదముల ననుసరించి యా సహజభేదములచే మానవజాతి సంతతిని నాలుగు విధములుగ గుఱుతించి మొదట వర్ణవిభాగమును, దరువాత నాయా తెగలలోని జనులకు వారి వారి స్వభావముల కనురూపమైన కర్మవిశేషములనుఁ జక్కఁగఁ బ్రతిపాదించి యున్నారు.

వారిలో మొదటి మూఁడు తెగలజనులకును యథోచితవిధిని నిత్యనైమిత్తికకామ్యములను కర్మభేదములను విధించియున్నారు. అట్టి నియతకర్మలలో "స్నానం సంధ్యా జపోహోమో దేవతానాంచ పూజనమ్। ఆతిథ్యం వైశ్వదేవంచ షట్కర్మాణి దినే దినే" స్నానము, (ఇది సర్వకర్మలకు సాధారణముగాన షట్కర్మములయందు పరిగణింపబడదు.) సంధ్య, జపము, హోమము, దేవతాపూజనము, ఆతిథ్యము, వైశ్వదేవము ఇవి నిత్యకర్మములు. (శ్రాద్ధాదులలో ప్రత్యాబ్దిక సకృన్మహాలయాదులు నిత్యములు. గ్రహణాది నిమిత్తకములగు శ్రాద్ధములు నైమిత్తికములు. అష్టకశ్రాద్ధాదులు పక్షమహాలయాదులు వాజపేయాదులు కామ్యములు. ఇవి కామ్యములైనను "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన" (గీ. 2-47) అను భగవద్వచనానుసారము ఫలాభిసంధివర్జితములై ఈశ్వరార్పణబుద్ధితో ననుష్ఠింపబడినపక్షమున నవియు "కర్మణ స్సుకృత స్యాహు స్సాత్వికం నిర్మలం ఫలం" (గీ. 14-16) అను వచనానుసారముగ ననుష్ఠాతకు సత్త్వశుద్ధిఁగలిగించి "సత్త్వాత్సం

జాయతేజ్ఞానం" (గీ. 4-17) అను భగవదుపదేశప్రకారము బ్రహ్మజ్ఞానమునకు సాధనములగుచున్నవి.

అట్టిజ్ఞానమువలన ననఁగా "బహూనాం జన్మనామంతేజ్ఞానవాన్మాం ప్రపద్యతే। వాసుదేవ స్సర్వమితి స మహాత్మా సుదుర్లభః" (గీ. 7-19) అనియు "జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్" (గీ. 7-18) అనియు భగవంతుఁడు చెప్పిన ప్రకారము క్రమముగ నా కామ్య కర్మానుష్ఠానపరుఁడు తాను శుద్ధబుద్ధముక్తస్వభావమగు పరతత్త్వ మను యథార్థము ననుభవింపఁగలుగుచున్నాఁడు. అదియే యతని మానవ నజన్మముయొక్క పరమప్రయోజనము. దానినే ముక్తియందురు.

మానవుని కర్తవ్యము.

కనుకనే "యథా దర్శే తథాత్మని యథాస్వప్నే తథా పితృలోకే। యథాప్సు పరీవ దదృశే తథా గంధర్వలోకే। ఛాయాతపయో రివ బ్రహ్మలోకే" అద్దమునం దెట్టితీరున ముఖము ప్రత్యక్షమగునో యదేతీరున సాధకున కీలోకమున బ్రహ్మము సాక్షాత్కరించును. స్వప్నమునం దెట్టితీరుగ పదార్థములు దెలియఁబడునో సాధకున కట్టితీరుగ స్వర్గమునం దాత్మ సందిగ్ధముగ దెలియఁబడును. నీటియందు ప్రతిబింబ మెట్టితీరున చలించుచు సుస్పష్టముగఁ దెలియదో యదే తీరున గంధర్వలోకమున నాత్మసాక్షాత్కారము స్పష్టము గానేరదు. ఇది యెండ యని, యిది నీడయని యెటుల దెలియఁబడునో యటులనే బ్రహ్మలోకమున బ్రహ్మ సాక్షాత్కారమగునుగాన భూలోకబ్రహ్మలోకము లితర (స్వర్గగంధర్వ) లోకములకన్న బ్రహ్మజ్ఞానము గలుగుట కుత్కృష్టస్థానములని గఠోపనిషత్తు ఘోషించుచున్నది. కానః నీలోకమున దగు దేహము ప్రాప్తించినపుడు పాపకృత్యము లాచరింపక నిత్యనైమిత్తికకర్మముల నాచరించుచు జ్ఞానమునకుఁదగు ప్రయత్నము జేసి యద్దానిని సంపాదించి మోక్షమును బడయుట మానవజన్మమునందు జీవుని కర్తవ్యము.

స్వధర్మమవశ్యకర్తవ్యము=అందలి ప్రయోజనము.

కనుకనే శ్రీకృష్ణపరమాత్మ "స్వధర్మమపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి। ధర్మాద్ధి యుద్ధా చ్ఛ్రేయోన్యత్ క్షత్రియస్య న విద్యతే[గీ. 2--31) "శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్ । స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః" (గీ. 3--35) అని యర్జునున కుపదేశించి "యది హ్యహం నవర్తేయం జాతు కర్మణ్యతంద్రితః । మమ వర్త్మాను వర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః" (గీ. 3--23) అనుచోటఁ

కర్మవలనఁదనకుఁ బ్రయోజనము లేకున్నను "నేనే కర్మములను జేయనిచో నామా
యనుసరించి యితరులుగూడఁ గర్మములనుబరిత్యజించెదరు. అటులఁబరిత్యజించిన నీలో
లన్నియు నశించిపోవు"నని కర్మముల నుపదేశించి నీచే నాచరింపఁబడుకర్మములను "
రుష్వమదర్పణం" (గీ.9--27) పరమేశ్వరుఁడనగు నాకర్పణముజేయుమని యుపదేశి
ఈయుపదేశమువలన దెలినయాశయమేమి? ఫలనిరపేక్షులై పరమేశ్వరార్పణముగఁ
ములనాచరించుటచేత నంతఃకరణము సత్త్వప్రధానమై శ్రవణాదుల కభిముఖమై (
మనన, నిధిధ్యాసములవలన జ్ఞానసిద్ధినిఁబొంది మోక్షముఁ బొందుదురని యాశ

ముక్తి విశేషముల నిరూపణము

ధర్మార్థకామమోక్షములనెడి నాలుగు పురుషార్థములయందు మోక్షవ
ష్టమని సర్వమతస్థు లంగీకరించిన విషయమే. అట్టిమోక్ష మనగానెట్టిది? అను వివ
నందు మాత్రమే యాయామతస్థులకు గల వివాదము. అందు తార్కికులు "దుఃఖ
ప్రవృత్తిదోషమిథ్యాజ్ఞానానాముత్తరోత్తరాపాయే తదనన్తరాపాయా దపవర్గః
గౌతమసూత్రానుసారము దుఃఖము, జన్మము, ప్రవృత్తి, దోషము, మిథ్యాజ్ఞానవ
నీ యయిదింటిలో గడపటిదగు మిథ్యాజ్ఞానముయొక్క వినాశముచే దోషనాశము
నాశముచే బ్రవృత్తినాశము నాప్రవృత్తినాశముచే జన్మనాశము నగుననియు, దా
దుఃఖనాశమగుననియు నదియే మోక్షమనియు, చార్వాకాదినాస్తికులు "స్వాతంత్
వ మోక్షః" స్వాతంత్ర్యమే మోక్షమనియు, వైష్ణవులు "సాయుజ్యమేవ మోక్షః
సన్నిధికేగి యచట విష్ణుసమానరూపధారులై తత్సన్నిధియందు నివసించి లక్ష్మ్యై
వక్షస్థలత్వముమాత్రము పరిత్యజించి యితరభోగములన్నిటి ననుభవించుచు వైకు
నందు శాశ్వతముగ నుండుటయే మోక్షమనియు, మాధ్వమతస్థులు జీవులలో గొ
ముక్తజీవులనియు, గొందఱు బద్ధజీవులనియు నందుబద్ధజీవులెల్లపుడు బద్ధులే,ముక్త
పుడు ముక్తులేయనియు వారుముక్తియందు వైషమ్యముగలిగి యుందురనియు, మో
నర్వోత్కృష్టమనియు జెప్పెదరు. వారు వీరననేల సర్వులుమోక్ష ముత్కృష్టమని
రింతురు. ఇట్టి మోక్షము సాధింపవలయుననిన నర్థకామములను ధర్మమనెడి పురు
న కుపయోగించుచు ఫలమునందిచ్ఛలేనివారై యీశ్వరార్పణముగఁ గర్మములు
వేదాంతశ్రవణ మొనర్పవలయును. అట్టిశ్రవణమున కాటపట్టుపనిషత్తులే. అట్టి
మదర్థమునే కురుపాండవయుద్ధప్రారంభసమయమున గురుభ్రాతృపితృపుత్రాదుల
హించి శోకమోహములచేత నితికర్తవ్యతాజ్ఞానవిమూఢుఁడగు నర్జునునకు జ్ఞానోప
చేసినఁగాని యజ్ఞానమువలనఁ బ్రాప్తించిన శోకమోహములు పోజాలవనికృష్ణపర

లోకముకొఱకు నర్జునునకు జ్ఞానము నుపదేశించెను. ఆయుపదేశవాక్యములే భగవద్గీతలను పేరఁ బ్రఖ్యాతములై యున్నవి. కాన: నీభగవద్గీత లుపనిషత్సారమును బోధించుటచేత నౌపచారికముగ నుపనిషత్తులనబడుననియు యధ్యాయాంతముల "భగవద్గీతా సూపనిషత్సు" అని శ్రీవేదవ్యాసమహర్షి వ్రాసెను.

—•శ్రీభగవద్గీత "తత్త్వమసి" అను మహావాక్యార్థబోధకము•—

ఉపనిషత్తులన్నియు జీవబ్రహ్మైక్యము నెటుల బోధించునో యటులే భగవద్గీతలుగూడ జీవబ్రహ్మైక్యమును బోధించుచున్నవి. అది యెట్లనిన నుపనిషత్తులందు జీవబ్రహ్మైక్యమును బోధించునవి "తత్త్వమసి" "అహం బ్రహ్మాస్మి" "అయమాత్మా బ్రహ్మ" "ప్రజ్ఞానం బ్రహ్మ" అనునవి మొదలుగాఁగల మహావాక్యములు. అందు "తత్త్వమసి" అను మహావాక్యము "తత్, త్వం, అసి" అను మూడుపదములు గలది. అందు "తత్" అను పదము పరమాత్మను బోధించును. "త్వం" అనుపదము జీవాత్మను బోధించును. "అసి" అనుపదము జీవబ్రహ్మల కైక్యమును బోధించును. అదేతీరున భగవద్గీత పదునెనిమిది యధ్యాయములు గలది. పదునెనిమిది యధ్యాయములను మూడుభాగములు చేసిన నొక్కొక్కభాగమున నారారధ్యాయములు. అనగా భగవద్గీత మూడు షట్కములుగా విభజింపదగినది. షట్కమనగా నారధ్యాయములు. అందు మొదటిషట్కము "నజాయతే మ్రియతే వాకదాచిత్" (గీ. 2-20) "దేహీ నిత్యమవధ్యోయం" (గీ. 2-30) "వేదా వినాశినం నిత్యం" (గీ-2-21) "అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయం" (గీ-2-24) ఇత్యాదివాక్యములచే జీవస్వరూపమును బోధించుచున్నది. రెండవషట్కము "అహం సర్వస్య జగతః ప్రభవః ప్రళయస్తథా" (గీ-7-6) "మయిసర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ" (గీ-7-7) "అహ మాదిర్హి భూతానాం" (గీ-) "అహమాత్మాగుడాకేశ" (గీ-10-20) ఇత్యాది వాక్యములచే పరమాత్మ స్వరూపమును బోధించుచున్నది. మూఁడవషట్కము "క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి" (గీ-13-2) "మమైవాంశో జీవలోకే" (గీ-15-7) "తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరం" (గీ-) ఇత్యాది వాక్యములచే జీవబ్రహ్మములయభేదమును బోధించును. కాన భగవద్గీత "తత్త్వమసి" అను మహావాక్య సమానార్థకము. ఇట్లు శ్రుత్యర్థమునే బోధించుటచే "భగవద్గీతాసూపనిషత్సు" అని యధ్యాయాంతమున నుడువుట సమంజసముగానేయున్నది.

—• భగవద్గీత సర్వశాస్త్రసమ్మతము •—

మఱియు వేదములం దచ్చటచ్చట బ్రహ్మాత్మైక్యజ్ఞానమునకుఁ గారణమగు

భక్తియోగము, అట్టి భక్తియోగమునకుఁ గారణమగు కర్మయోగము నచ్చటచ్చ విశకలితముగ వర్ణింపఁబడెను. అట్టివాక్యముల ననుసరించియే పతంజలి భక్తియో ప్రధానముగాఁగల యోగసూత్రములను, అట్టి వేదవాక్యముల ననుసరించియే జై మహర్షి కర్మయోగము ప్రధానముగాఁగల మీమాంసాశాస్త్రమును రచియించియుఁ శ్రీవేదవ్యాసమహర్షి యుపనిషత్తుల ప్రధానతాత్పర్యవిషయమగు జీవబ్రహ్మైక నుపనిషత్తు లేవిధముగ బోధించునో యారీతినిదెలుపుటకు నాలుగధ్యాయముల యుత్తరమీమాంసాశాస్త్రమును (బ్రహ్మసూత్రములను) రచియించియుండెను. కురు డవయుద్ధప్రారంభసమయమున శ్రీకృష్ణునిచే నర్జునున కుపదేశింపఁబడిన సర్వశాస్త్ర భూతములగు భగవద్గీతలయందు జీవస్వరూపమును నిర్ధారణచేయుచు జ్ఞానోత్ మొదటిసోపానమగు కర్మయోగమును మొదటిషట్కమునందును, రెండవసోపాన భక్తియోగమును రెండవషట్కమునందును, పరమపురుషార్థమగు మోక్షమునకు నప్రయోజనమగు జ్ఞానయోగమును మూడవషట్కమునందును వర్ణించుటచే భగవ శాస్త్రము శ్రుతి, పూర్వమీమాంసా, ఉత్తరమీమాంసా, యోగశాస్త్రసార మగుట జిజ్ఞాసువున కత్యంతాదరణీయమని ప్రత్యేకము వ్రాయ నవసరములేదు.

జాతులు జన్మసిద్ధములు

మఱియు వ్యవహారమునందు నిరుద్యోగసమస్య లేకుండఁగ మానవులు జీ నటుల "చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః" (గీ-4 13) అనునది లుగాఁగల స్థలములయందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రాది జాతివిభాగ తత్తజ్జాతుల కనురూపముగ వృత్తికర్మవిభాగమునుం బ్రత్యేకముగనిందుఁ జెప్పుట గీతాశాస్త్రము సర్వులకు నాదరణీయము. దీని ననుసరించి వర్తించినయెడల నిరుద్యో మస్యకు నేదేశమునను దావుండదు.

భగవద్గీతలయందు జాతులు జన్మసిద్ధములే యని చెప్పఁబడినంతమాత్ర నిరుద్యోగసమస్య తొలగిపోవునా?

జాతులుజన్మసిద్ధమను నీభగవదుద్దేశముయొక్క సత్యమును గ్రహిం ప్రాచీనభారతీయుల యీ వర్ణవిభాగముయొక్క మూలము నెఱింగియు నాయావ వారికి విధింపఁబడిన కర్మములు తత్తజ్జాతుల కనురూపములను యథార్థము నెఱిఁ నుండు మానవులలో వృత్తికర్మవిషయమగువివాదముపుట్టుట కెట్టియెడలనవకాశము అట్లుకాక కేవలము వారివారి కర్మములను బట్టియే జాతులేర్పడిన వనినచ

తత్కర్మముల విషయమున మానవులలో బోటీలును దన్మూలములైన కలహములును దన్మూలమున వృథాకాలక్షేపమును దానిచే నుభయలోక భ్రంశమును దప్ప మఱియే ప్రయోజనము నుండదు.

వృత్తి కర్మముల యెడ సమానాధికారము సర్వమానవసహజమని తలంచుమానవులకు మాంసశకలమునెడ సమానాపేక్షగల శ్యేనములకు బోలె గొందఱ కశక్యకార్యకరణపరతయు గొందఱకు బరస్పరవిరోధమును గొందఱకు నత్యల్పఫలమును ననునిట్టి యభీష్టప్రాప్తివైకల్యములే సంప్రాప్తములై లోకమర్యాద సంపూర్ణముగ జెల్లాచెదరగుట తప్పదు. కనుకనే ధర్మప్రభావము నెఱింగిన పెద్దలు సర్వజ్ఞుండగు నీశ్వరునిచే లోకానుగ్రహబుద్ధితో సృజింపబడిన భగవతియగు వేదమాత నాశ్రయించి తదుపదేశమునం దత్త్వజ్ఞులై యీవర్ణవిభాగమును గావించె ననుట నిక్కము.

ఈనిక్క మెఱింగిన మహర్షి తనమహాభారతమున ధర్మశబ్ద నిర్వచనము చేయుచు "ధారణా ద్ధర్మ ఇత్యాహు ర్ధర్మో ధారయతే ప్రజాః" అని స్పష్టముగం జెప్పియున్నాడు. ప్రజాధారణసమర్థమైన యీభారతీయధర్మమును దొల్లింటి రాజులును బ్రజలును సమానగౌరవముతో బాటించుచు వచ్చినందుననే పిమ్మట నెన్నివిప్లవములు వచ్చినను నీభారతజాతి నిరుద్యోగసమస్యలకు బాల్పడకయు దన సహజస్వభావమును గోల్పోవకయు నిలిచియున్నది. ఇట్టి సహజమును, సత్యమును, ధార్మికమునైన వర్ణాశ్రమ విభాగరూప స్వజాతీయధర్మముయొక్క పటుతరశక్తిని గమనింపక నేటిదుర్వివేక దుస్సంస్కార, దురాచార, దుర్వివాద, దుర్వేష, దుర్భాషా, దోషదూషితులగు, హైందవులు తమ పతనమునకు, దామే గోతిని ద్రవ్వుకొనుట శోచనీయము. కావుననే బ్రహ్మస్వరూపుడగు వసిష్ఠమహర్షి స్మార్తక ధర్మములలో 'నమ్లేచ్ఛభాషాం శిక్షేత' అని మున్నెవడో నీయపభాషాశిక్షణమును నిషేధించియున్నాడు.

కనుకనే శ్రీకృష్ణపరమాత్మ "బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చపరంతప!, కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవై ర్గుణైః" (గీ. 18--41) ఈజన్మమందు ఫలదానముకొఱ కభివ్యక్తమయిన పూర్వజన్మకృతకర్మసంస్కారమే స్వభావము. అదియే కారణముగా గల సత్త్వరజస్తమోగుణంబులచేతనే బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులకు శమదమాదికర్మములు వేర్వేఱుగా చెప్పబడెనని "శమో దమస్తప శ్శౌచం క్షాంతిరార్జవ మేవచ, జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రహ్మకర్మస్వభావజం" (గీ.18--42) శమ, దమ, శౌచ, శాంతి, ఋజుభావ, జ్ఞాన విజ్ఞానాస్తికతలు బ్రాహ్మణునకును, "శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనం, దాన మీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్" (గీ.18-43) శౌర్యము, ప్రాగల్భ్యము, ధారణము, దక్షత్వము, హఠాత్సంప్రా

ప్తమయిన కార్యమందు మోహము లేకుండగ బ్రవర్తించుట, యుద్ధమందు వెనుక దిరుగకుండ నిలిచియుండుట, సత్పాత్ర ప్రాప్తించినపుడు ముక్తహస్తుడగుట, తనకు డు ప్రభుశక్తిని ప్రకటించుట, అను నీకర్మములు క్షత్రియునకును, "కృషిగౌరక్ష్యవాణిజ్య వైశ్యకర్మ స్వభావజమ్" (గీ.18--44) వ్యవసాయముజేయుట, గోవులను రక్షించుట, వ కము చేయుట, అనునవి వైశ్యునకును, "పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్ (గీ.18--44) బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు శుశ్రూష శూద్రునకును, తమ తమ స్వ వప్రాప్తములైన కర్మములని వేర్వేఱుగాఁ జెప్పి "స్వే స్వే కర్మ ణ్యభిరత స్సంసిద్ధిం లభ నరః" (గీ.18--45) తనతన కర్మములయందనగా స్వధర్మమునం దభిరతుండైన మానవు జ్ఞాననిష్ఠారూపసంసిద్ధిని బడయుననియు "స్వకర్మనిరత స్సిద్ధిం యథా విందతి తచ్ఛ్రిణు (గీ.18--45) తన కర్మములయం దాసక్తుండై చరించు మానవుఁ డేతీరుగ సిద్ధిని బొందును చెప్పెద వినుమని "యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వ మిదం తతమ్, స్వకర్మ త మభ్యర్చ్య సిద్ధిం విందతిమానవః" (గీ.18--41) యెవనివలన సమస్తభూతములు జని చుచున్నవో, యెవనిచే నీప్రపంచమంతయు వ్యాపించి యుండెనో అట్టి పరాత్పరుని త జాతిసిద్ధమగు కర్మములచేఁ బూజించి మానవుఁడు జ్ఞాననిష్ఠకు యోగ్యతను పొందుననియ "శ్రేయా స్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్, స్వభావనియతం కర్మ కుర్వ నా ప్నోతి కిల్బిషమ్" (గీ.18--47) లెస్సగ ననుష్ఠింపఁబడినయితరజాతికర్మముకన్న కొంతగుణ పము గలదైనను తన జాతిసిద్ధమగు కర్మమే శ్రేష్ఠమయినది. పూర్వకర్మానుసార ప్రాప్తించిన తన జాతిస్వభావమున కనురూపంబుగ బ్రాప్తించిన శాస్త్రనియత మ కర్మమునాచరించువాఁడు పాపమునుఁ బొందనేరడనియు "సహజంకర్మ కౌంతేయ! సదో మపి నత్యజేత్, సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్ని రివావృతాః" (గీ18--48) అగ్ ధూమముచే నావరింపఁబడినటుల సర్వకర్మములు దోషములచే నావరింపఁబడి యుండు చేత పూర్వకర్మసంస్కారమువలన ప్రాప్తించిన తనజాతికి తగుకర్మ దోషయుక్తమయిన బరిత్యజింపగూడదనియు భగవంతుఁ డీగీతలయం దుపదేశించుటచే "జన్మనా బ్రాహ్మణ జ్ఞేయః" అనునట్లు జాతి జన్మసిద్ధమని స్పష్టపడుటయేకాక యాయా జాతికి దగు కర్మము కూడ ప్రత్యేకముగ నుపదిష్టములైనందున నీభారతధర్మములందు నిరుద్యోగసమస్య (వృత్త్యభావమునకు' తావు లేదనుట నిర్వివాదాంశము,

మఱియుఁ దమ జాతిధర్మముల ననుష్ఠించుటచే నంతఃకరణము శుద్ధమై మా వజన్మమునకు పరమార్థమైన జీవబ్రహ్మైక్యజ్ఞానము కలుగునను సత్యమును బ్రకటించుట భగవద్గీత సర్వులకును మోక్షోపాయమును జక్కగా బ్రదర్శించిన వ్యాప్తగ్రంథమని నీ యింపఁ దగియున్నది.

భగవద్గీత సర్వులకు సమాదరణీయమని మేము చెప్పుటయే కాదు. ఇప్పటికే యీ పవిత్రగ్రంథము ప్రాచీనులగు శంకర, రామానుజప్రభృతి వివిధమతాచార్యులకును, నేటి పాశ్చాత్యవిద్యాసంపన్నులగు ప్రాచ్యపండితులకును, బాశ్చాత్యవిద్వాంసులకును నిత్యపఠనప్రవచనవిషయమై వారివారిదేశకాలములకును, తత్తత్సంస్కారములకును, తత్తద్బుద్ధివైశద్యమునకును ననురూపములగు భావముల నుత్పన్నము సేయుచు నెల్లరిచేఁ బరమప్రమాణముగ గ్రహింపబడుచున్నది.

ఇట్టిస్థితి భగవద్గీతయొక్క యసాధారణమహిమను వెల్లడించునదియే యైనను ఇందర కిన్నివిధముల యభిప్రాయములను దోఁపించు నీగ్రంథము నిజముగా నేదైన నొక నియతాభిప్రాయము గలది యగునా? కాదా? అను సంశయమున కాస్పదమగుచున్నది.

—♦ భగవద్గీతను గూర్చి పూర్వులు ♦—

"సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః । పార్థో వత్స స్సుధీ ర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్" అని బహువిధములఁ బ్రశంసించి యుండిరి. ఈ గీతామృత ముపనిషత్తులను గోవులనుండి యర్జునుని దూడగాఁగొని శ్రీకృష్ణభగవానుఁడు తాను స్వయముగ దోగ్ధయై సుజనముయొక్క యుపభోగముకొఱకును, వారి జననజరామరణ శోకాద్యాధ్యాత్మిక తీవ్రవ్యాధినివారణకొఱకును బిదికి యిచ్చిన మహామహిమగల దుగ్ధమగునేని దానిని వికృతార్థగ్రహణవిషదోషదూషితము గావించి తమ యనుయాయులకొసంగినచో నీవ్యాఖ్యాతలును, విమర్శకులును, వారి భవరోగశాంతికిఁగాక తద్విరుద్ధమైన దురంత దుర్విష సన్నిపాతోత్పత్తికి గారకులై తత్పాపఫలము ననుభవించువారగుచున్నారు.

శ్రీమదద్వైతభాష్యకారులు తమ భాష్యరచనకుఁబూర్వమే యీ మహాగ్రంథమున కిట్టి దోషము నాపాదించు కొన్ని వ్యాఖ్యానము లున్నట్లు తమ భాష్యమునందే సూచించియుండిరి. తరువాతగూడ ననేకవ్యాఖ్యానములు పుట్టినవనుట మన మెఱుఁగుదుము, కొంతవఱకు శ్రుతిస్మృతిసంప్రదాయము వీడఁగూడదను నియమమే ప్రధానము గాఁగల ప్రాచీనవిద్వాంసుల వ్యాఖ్యానములు భక్తి, జ్ఞాన, కర్మయోగములలో నేదేని నొక్కదానిని బ్రధానీకరించు నుద్దేశముతోఁ బుట్టినవి గావునను నవి యుపాయోపేయములలో దేనికైన నొకదానికి సుసంబద్ధములై యుండినందునను వానివలనఁగలుగు నుపద్రవ మంతగాఁ బాటింపఁదగినది కాఁజాలదు.

అదియెట్లనఁ? శ్రీభగవత్పాదులు మోక్షమునకు సాక్షాత్సాధనము జ్ఞానమొక్కటియే యని సిద్ధాంతీకరించి యట్టి యా జ్ఞానమునకు భక్తియోగ, కర్మయోగము లుపాయభూతములుగా నంగీకరించిరి. ఇదియే "తత్తు సర్వకర్మ సన్న్యాసపూర్వకా దాత్మజ్ఞాననిష్ఠామాత్రా త్కేవలధర్మా ద్భవతి" అట్టిమోక్షము సర్వకర్మసన్న్యాస పూర్వకాత్మజ్ఞాననిష్ఠామాత్రధర్మమువలననే ప్రాప్తించును. అని స్వసిద్ధాంతమును వెల్లడించుటకుఁగారణము "జ్ఞాన ముత్పద్యతే పుంసాం క్షయా త్పాపస్య కర్మణః" అను ప్రాచీన నియమోక్తి ననుసరించి వారి యా సిద్ధాంతమే మిక్కిలి సమంజసముగా నున్నది. నిత్యనైమిత్తికాది విహితకర్మజాలము చిత్తశుద్ధికిని, నద్ధి జ్ఞానోత్పత్తికిని సాధనమగుననుట భగవన్మతమే యగునని గీతలలోని "కర్మణస్సుకృతస్యాహు స్సాత్త్వికం నిర్మలం ఫలం" (గీ-14-16) "సత్త్వా త్సంజాయతే జ్ఞానం" (గీ-14--17) "జ్ఞానీత్వాత్మైవ మే మతమ్" (గీ-7--18) అను భగవద్వచనముల వలననే స్పష్టమగుచున్నది. దీనిని సహింపని కర్మవాదులు పూర్వోత్తరభావ్యములైన యీ కర్మజ్ఞానములకు సముచ్చయము ననఁగా యోగపద్యావస్థతోఁగూడిన సమప్రాధాన్యము నిచ్చి తదనురూపముగ నీగ్రంథమునకు వ్యాఖ్యానము చేసి యుండిరి.

ఇట్లే భగవంతుడు "చతుర్విధా భజన్తే మాంజనా స్సుకృతినోఽర్జున! ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ!" (గీ-7-16) అనుశ్లోకమునందు "సుకృతినః" అనుటచే కృతపుణ్యులైనవారికే తనభక్తి సాధ్యమనియు నదియు ఆర్త, జిజ్ఞా, స్వార్థార్థి, జ్ఞానుల నెడు పరస్పర విశిష్టహృదయులగునాలుగు తెగల భక్తులయొక్క నాలుగువిధములగు పరమేశ్వర విషయక హార్ద్రప్రీతిభేదములచే నొప్పుచున్నదనియు జెప్పి యట్టి భక్తిచే గలుగు ఫలితమును "మచ్చిత్తా మద్గతప్రాణాః" (గీ. 10-9) (నాయందే చిత్తముగలవారలై, నన్ను బొందిన (ప్రాణములు గలవారై) అను పదియవయధ్యాయమందలి తొమ్మిదవ శ్లోకముతో దొరకొని ప్రీతిపూర్వకముగ సతతయుక్తులై తన్ను భజించు వారికి దేనిచే తన్ను బొందగలుగుదురో అట్టిబుద్ధియోగము నిత్తునని చెప్పుటయేకాక స్పష్టవచనముతో బుద్ధియోగశబ్దార్థమును వివరించువాడై యీ క్రిందిశ్లోకము ననగా "తేషామేవానుకంపార్థ మహమజ్ఞానజం తమః । నాశయా మ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా" (గీ. 10--11) అను శ్లోకమును జెప్పియున్నారు. అట్టి భక్తులయందలి పరమకారుణ్యముతో నాత్మస్వరూపము నన్న నేను వారి యజ్ఞానజనితమగు తమస్సును ప్రకాశమానమగు జ్ఞానదీపముచే నశింపఁజేయుదునని స్పష్టముగ జెప్పియున్నాఁడు. ఇందువలన భక్తియొక్క ప్రథమావతరణము స్త్రీ శూద్రాదిజాతులకు ననఁగా నజ్ఞానులకు సయితము గలిగి క్రమక్రమముగ

దానిమూలమున నీశ్వరానుగ్రహము ప్రవృద్ధమై యా యనుగ్రహమున జ్ఞానోత్పత్తియై దానిచే నజ్ఞానతమోనాశనమగునని చెప్పియున్నాడు.

మఱియు “భక్త్యా మా మభిజానాతి యావాన్య శ్చాస్మితత్త్వతః” (గీ.18-55) అని యనుటవలన భగవంతుని స్వరూపజ్ఞానమునకు భక్తి యనునది యొకసాధనమనియు వెంటనే “తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరం” (గీ.18-55) అనుట వలన పరమేశ్వరస్వరూపజ్ఞానానన్తరమే తత్ఫలభూతమైన మోక్షరూపమగు నవిద్యానివృత్తిపూర్వక బ్రహ్మప్రాప్తి యనియు భగవంతుఁ డుద్ఘోషించిన ట్లైనది. ఇందుచే కర్మజ్ఞాన వైరాగ్యములు భక్తికి సాధనములను విశిష్టాద్వైతసిద్ధాన్తముకంటె కర్మ, భక్తి, వైరాగ్యములే జ్ఞానమునకు సాధనములను నద్వైతాచార్యసిద్ధాన్తము భగవన్మతమనుట నెల్లరు గ్రహింపదగిన విషయము.

—సంస్కర్తల విమర్శనము—

ఇది యిట్లుండ నేటి నవీనవ్యాఖ్యాతలు తమ జాతీయతాప్రఖ్యాపనముకొఱకో, ప్రాకృతజనవ్యామోహనార్థమో భగవద్గీతాగ్రంథమునందలి “చాతుర్వర్ణ్యం మయా సృష్టం” (గీ. 4--13) “విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని, శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః” (గీ. 5--18) ఇంకను విచారింతుమేని “ప్రజన శ్చాస్మి కందర్పః” (గీ. 10--28) అను నిత్యాదిగాఁగల శ్లోకములకు యథామతిఁ దమకుఁ దోఁచిన దురర్థావలంబనపు భ్రాంతిచే పాతప్రవచనంబులకుఁ గడంగియు వ్యాఖ్యానవిమర్శనములు వ్రాసి ప్రకటించియు వివాహవిచ్ఛేద దాస్పృశ్యదేవాలయప్రవేశన ప్రౌఢావివాహ వితంతూద్వాహాదులైన స్వాభిమతసంఘసంస్కారములకు జనులను నిరంతరము ప్రేరేపించుచున్నారు. వారిమతములో భగవదుద్దిష్టమైన కర్మమీయుక్తసంస్కారాదికర్మమే. వారి దృష్టికి గీతాశాస్త్రము శ్రుతిస్మృత్యాది ప్రాచీనశాస్త్రసాపేక్షముగాక తమవలె నూత్న సంప్రదాయసంస్కారప్రతిష్ఠాపనము కొఱకు స్వతంత్రబుద్ధితో బుద్ధావతారమునకు ముందే యతని పురోమార్గమును జక్కఁజేయుటకు బుట్టిన యొకానొక సహజజ్ఞానసంపన్నుఁడగు గొల్లపిల్లవానిచే రచింపఁబడిన గ్రంథవిశేషమై యున్నది. గ్రంథకర్త యీకారణముచే సర్వజ్ఞుఁడనుట కాస్తికులకంటె నాస్తికులకే యెక్కుడవకాశము చిక్కినది. ఏలయన? రమారమి యిరువదియైదువందల సంవత్సరములకు ముందు జన్మించిన బుద్ధభగవానుని కార్యక్రమమునేకాక తరువాత నింతకాలమున కవతరించిన తమవంటి మహాశయులయొక్క మహత్తరకార్యక్రమమును గూడ నంతటి పూర్వకాలముననే తన భవి

వ్యాఖ్యానపాటవముతో గుఱుతించియే తాదృశగ్రంథనిర్మాణము గావించు మహాప్రజ్ఞసర్వజ్ఞశేఖరునకుఁగాక యితరులకేలకలుగునని వారియాశయము. ఎట్లైననేమి? శ్రీకృష్ణుడు సాక్షాత్పరమేశ్వరుండని తత్సర్వజ్ఞతను గొనియాడుచుండు సనాతనులవలె వీరు నతని నేకారణముననైననేమి తాదృశగౌరవముతోఁ గొనియాడు టొక్కటి మాత్రము శ్లాఘ్యతరమైన కృత్యమే.

—♦గీతారహస్య విమర్శనము♦—

ఇది యంతయు నిట్లుండనిచ్చి ప్రఖ్యాతదేశనాయకులగు శ్రీ శ్రీ శ్రీ. కీ॥ శే॥ లోకమాన్య బాలగంగాధర తిలక్ మహాశయులు వారి గీతారహస్యములో శ్రీ శ్రీ శ్రీ ౧౧౦౮ శ్రీభగవత్పాదుల భాష్యమును విషయీకరించుకొని దొరలించిన కొన్నియను పేక్ష్యములగు దూషణవాక్యములను సయితముపేక్షించి ముఖ్యాంశముల విచారింతము.

భారతయుద్ధారంభదివసమున నుభయ పక్షముల వారును సన్నాహముతోఁ గురుక్షేత్రము బ్రవేశించినపిమ్మట తత్కార్యక్రమమును గూర్చి కథకుడైన సంజయు నుద్దేశించి ధృతరాష్ట్రుఁడడిగిన "ధర్మక్షేత్రే కురుక్షేత్రే" (గీ. 1--1) ఇత్యాదిగాఁగల ప్రశ్నశ్లోకముతో గీతాగ్రంథమారబ్ధమగుచున్నది. ప్రతిపక్షసైన్యమును దాని బలీయస్త్వమునకు వెఱఁగుపడి గగ్గోలుచెందిన కౌరవనాయకుని స్వపక్షప్రోత్సాహనవాక్యములతో విషయ మారంభింపబడినది. దుర్యోధనుఁడు తన దురభిమాన, కామ, క్రోధ, లోభ, మద దూషితుడై మాయోపాయమున దాను బడసిన పరస్వత్వమును రక్షించుకొను ప్రయత్నముతోఁ దనపాపమున కనురూపముగు నష్టాశంకాసంకుల హృదయుఁడై యేదేదియో మాటలాడి తన యజ్ఞానమునకుఁ దగినట్లు పరవిధ్వంసనార్థము భీష్మద్రోణాదులకు పెద్దలు తాత్కాలికముగఁ జూపిన యుత్సాహమునకు నుప్పొంగి యంతటితో స్వస్థుడయ్యెను.

గీతలపదునాఱవ యధ్యాయములో శ్రీకృష్ణుడర్జునునకుఁ జెప్పిన యాసురసంపదభిజాతుల లక్షణములన్నియు నేకొదువయు లేకుండగ సరిపోయినవాఁడు దుర్యోధనుఁడును వాని యనుచరులు నైయున్నారు. పై లక్షణములన్నియు భగవంతుఁడర్జునునకుఁ బ్రతిపక్షస్వరూపనిరూపణముకొఱకే జెప్పియున్నాడనుట నిక్కము. ఈస్థలమున

మొట్టమొదటనే దైవసంపదభిజాతుల పవిత్రగుణములను వర్ణించి "మాశుచ స్సంపదం దైవమభిజాతోఽసి పాండవ!" (గీ. 16–5) అని తానెవ్వని యసాధారణభక్తిశ్రద్ధలకుఁ లోఁగి సారధ్యముచేయఁగడంగెనో యా శ్రోతయగు నర్జునుని యొక్కయుఁ దదుపలక్షితన్యాయమున నతని సోదరాదులయొక్కయు నుత్తమప్రకృతిని ముందుగనే వర్ణించియున్నాడు. దీనివలన ధర్మైకరతులగు తన భక్తులకే తాను సమయమునఁ దోడ్పడుదునను స్వాభిప్రాయమును భగవంతుఁడు స్పష్టపరచినట్లైనది.

"అభయం సత్త్వసంశుద్ధిః" (గీ. 16–1) ఇత్యాదిగాఁగల దైవసంపద్యోగ్యములైన మహాగుణములుఁగల కథానాయకుఁడగు నర్జునుఁడు స్వపక్షసైన్యముఖమున నిలిచి యుభయసేనామధ్యమునకుఁ దన తేరునుబోనిమ్మనియు, నందు ప్రతిపక్షవీరులలో నెవ్వరెవ్వరు సకలజగద్విజేతయగు తన్ను మార్కొన నువ్విళ్లూరుచున్నారో, లేక, తనతో యుద్ధముచేయఁదగిన యోధపుంగవులెవరో చూతుననియుఁ జెప్పినపిమ్మట భక్తవత్సలుఁడగు భగవంతుఁడు నిశ్శంకముగ నారథము నచ్చటికి దోలి "ఉవాచపార్థ! పశ్యైతా న్సమవేతాన్కురూన్" (గీ. 1–25) అనిపలికి శిష్యునకు మొదటిసంశయము నావిర్భవింపజేసి విషయము నెదుట నిలిపి సిద్ధాంతావబోధమునకుఁదగు నవకాశము వెదకు నాచార్యునట్లు తానా వినోదము చూచువానివలె నూరకుండెను.

అతండు తన యుద్దేశానుసారముగ నుభయపక్షములయందున్న పితృపితామహాచార్యమాతులశ్వశురాదులగు పూజ్యులను, సుహృద్భ్రాత్రాదులగు వయస్యులను, పుత్రపౌత్రాదులగు వాత్సల్యస్థానభూతులను, పరాధీనజీవనులగు నానాదేశసైనికులను జూచియు తన జగత్ప్రఖ్యాతవిక్రమమును నసాధారణసంపత్తిని నొక్కమాఱు స్మరించుకొనినంతమాత్రమునఁ దనబుద్ధియందు వారివిషయమై తోఁచిన ఘోరతరాపదను దలంచియు, మఱియు నవధ్యులును విఖ్యాతయోధులు నగు ప్రతిపక్షసేనానుల వీర్యవిక్రమములు దలంచికొనినమాత్రమున దోఁచు స్వపక్షవీరుల వినాశమును భావించియు నొకవంక తల్లడమును, నొకవంక దయయు, నొకవంక పశ్చాత్తాపమును గలిగి వీరపురుషోచితమైన యుత్సాహము నడలి కరుణరసమునకు మూలమైన శోకము పొంగి పొరలుచుండ యుద్ధమునందును దన్మూలమైన విజయమందును, దానంగలుగఁబోవు నిహపరసుఖములందును గాఢతరమైన విరక్తి పొడమి నిర్విణ్ణుఁడై కర్తవ్యము దోఁపక కొంతసేపు భగవంతునితో దన దుస్థితినిగూర్చి యేమేమియో యంగలార్చి తుదకాయుద్ధము తన యజ్ఞానముచే సంప్రాప్తమైనదనియు నందులకుఁ గేవలము కుక్షింభరిత్వము దప్ప వేఱొండు కారణము

లేదనియు నిందఱను జంపి దానికి ఫలితముగ ననుభవింపఁబోవు సామ్రాజ్యసుఖవాంఛల కంటె నొండు పాపిష్ఠములైన సుఖవాంఛలు లేవనియుఁ బలికి యంతటితో ధనుర్బాణాదుల నేలవైచి రథముపై శోకసంవిగ్నమానసుఁడై కూరుచుండెను.

దీనివలన నర్జునుని హృదయములోఁ గలిగిన యుద్ధవైరాగ్యమునకు హేతువు లెవ్వియో గ్రంథకర్త మనకు విశదపఱచినట్లే యయినది. ఏలన? నేటి సాధారణజనుల వలెనే యర్జునుఁడు దానెంత సత్సంస్కారశోభితుఁడైనను దనకుఁ బ్రాప్తించిన యుద్ధరూపమగు నీకర్మవిశేషము తన ప్రతిపక్ష నాయకునకువలెనే తనకునుగల రాజ్యతృష్ణయే కారణముగాఁ గలిగినదని గుర్తించెను.

ఈతృష్ణానల ముభయపక్షములలో నేప్రధాననాయకుని హృదయమునందు శాంతించినను నీఘోరతరమైన యాపద శాంతించునదియే కదా! యనియే యతని కాకస్మికముగ నప్పుడు తోఁచినభావము. దయాళువును, సాత్త్వికుఁడును, ధర్మైకరతుఁడును, వైరాగ్యశాలియు నైన యర్జునునివంటి యుత్తమ కథానాయకునకుఁ బ్రకృతమున కనురూపముగ గలుగవలసిన దిట్టిభావమే. మఱియు సాధారణధర్మశాస్త్రకోవిదునకు సయితము నింతకంటె నధికముగ నప్పటిదశలో గలుగబోవు భావాంతరమును నుండదు.

భగవద్గీత కర్మయోగమును మాత్రమే బోధించుచున్నదను తిలక్ మహాశయుని సిద్ధాంతమే భగవన్మతమైనచో స్మార్తకర్మముకన్న శ్రౌతకర్మమే యుత్కృష్టమగుటంజేసి యందఱను జంపి యల్పసంఖ్యాకులచే స్మార్తకర్మము జేయించుటకన్న వైదికధర్మానుష్ఠానరూప కర్మాచరణమే శ్రేయస్కరమని యా భగవంతు డర్జునునకుఁ దత్పూర్వమే కలిగియున్న తృష్ణానిరసనమును సహాయముగాఁగొని యతని యుద్ధవైముఖ్యమును బెంపొందించి తన్ను బుద్ధిసచివునిగా గైకొనిన యుధిష్ఠిరునకు శాంతిఁజెప్పి యతనిని సహోదరకళత్రపుత్రపరిచారముగఁ దొల్లింటి ద్వైతవనమునకో గాదేని విరాటనగరమునకో సాగనంపి తాను తన దారుకసారథికమగు రథమున ద్వారకకు బోవలసియే యుండునుగదా.

లేక తృష్ణాత్యాగరూపమయిన యీవైరాగ్యము మోక్షసాధనము కాదని భగవంతుఁడొకచోట నిరూపించియైన నుండవలెను. అట్లెచ్చటను గానరాదు. రాగద్వేషములు పరమశత్రువులనియు, పాపిష్ఠములైన కామక్రోధలోభములు నరక

ద్వారములనియు భగవంతుఁడు పలుమాఱు చెప్పియున్నాఁడు. ఇట్లనుటచే శ్రీకృష్ణ భగవానుని హృదయమున నొకయర్జునునకే కాక సకల జనసామాన్యమునకు సయితము వైరాగ్యము శ్రేయస్సాధనమను బలవత్తరాభిప్రాయము గలదని యీ గీతలయం దెచ్చటఁజూచినను గాన్పించుచున్నది.

ఇది యేమిచిత్రము! అర్జునుని యీ వైరాగ్యమును గూర్చి భగవంతుఁడు శ్లాఘించుటకు మాఱుగా దానికి కశ్మలమని పేరిడి అది విషమసముపస్థితమనియు, ననార్యజుష్టమనియు, నస్వర్గ్యమనియు, నకీర్తికరమనియు నట్టి వైరాగ్యము నవలంబింపంబూనిన నీవు క్లీబసదృశుండవనియు నట్టి క్లైబ్యము నీకుఁ దగదు కావున క్షుద్రమైన యీ హృదయదౌర్బల్యమును వదలి యుద్ధమున కభిముఖుఁడవు కమ్మనియు భగవంతుఁ డతనిని నిందాపూర్వకముగఁ బ్రోత్సహించుచున్నాఁడు.

ఇట్టి భగవద్వచనములకుఁ గారణమైనది (1) నిజముగా జగదీశ్వరుఁడనని చెప్పుకొనిన యతని హృదయమునందుగల విషమబుద్ధియు, గౌరవులయెడల నీర్ష్యాసూయలును మాత్రమే యగునా? (2) లేక యతనికి గలిగిన యీ వైరాగ్యముయొక్క దార్ఢ్యమెంతటిదియో పరీక్షింపవలయునను నుద్దేశమా? ఈరెండును గాక (3) యర్జునుని హృదయమందుఁ గలిగిన యీ యుద్ధవైముఖ్యరూపమయిన వైరాగ్యమును దానికిఁ గారణభూతములైన బంధుప్రీతి, దయా, శోకములును నయోగ్యములని భగవంతుఁడు తలంచి యుండుటయా? చూతము.

భగవంతుని యీవచనములు విన్న పిమ్మట మరల నర్జునుఁడు కొన్నిమాటల నుడివి యున్నాఁడు. (1) భీష్మద్రోణులు వారికిని నాకును గల సంబంధమునుబట్టి నాకుఁ బరమపూజ్యులని యెఱుంగుదువుగదా. పూవులఁ బూజింపఁవలసినవారికిఁ బ్రచండకాండములతోఁ బూజ నెట్లుగావింతును? పాపము వారీ ముసలిముప్పున నేదేనియు నొకస్వార్థభంగభీతిచే నన్నెదుర్కొన వచ్చియున్నారు. వారినిజంపి తద్రుధిరప్రదిగ్ధములైన భోగము లనుభవించుటకంటె నాక్షత్రియజాతికి శాస్త్రగర్హితమైనను భిక్షాటనవృత్తి సయితము నాకు శ్రేయస్కరమని భావించుచున్నాను. ఇందుల నీయభిప్రాయమేమి?

మఱియు (2) నీయుద్ధమునందుఁ దుదికిఁ జయాపజయము లేపక్షమున గలుగునో ఆజయాపజయముల వలన లాభనష్టములలో నేది యెవ్వరికి గరిష్ఠమైనదో తెలిసినది కాదుకదా. ఇట్టి స్థితిలో మనల నెదుర్కొనినవారు— మే మెవ్వరిని జంపి క్షణమైనను జీవింపఁ

ఘోరమో యట్టి కురువంశవృద్ధుఁడగు మాపెదతండ్రి (ధృతరాష్ట్రుని) కుమారులై యున్నారు. వారినిజంపి జయము గొనుటకంటె మా యపజయమునె యంగీకరించుట శ్రేయస్కరము కాదా? అని యీవిధముగ బ్రశ్నించియున్నాఁడు.

కాని యర్జునుడు తన యీ నిశ్చయము పైననే యాధారపడి యుద్ధము మానుకొనఁదలఁపలేదు. తన ధర్మసందేహములనెల్ల బాగుగాఁ దాను దెలియఁజేసినందున దన హృదయము దేటపడి భగవంతుఁడు దనకు సరియైన మార్గము నుపదేశించుననియే తలంచినట్లున్నది.

భగవంతుఁ డింతకుముందు దనకుఁజెప్పిన వచనములను గూర్చి యతనికిని మనకుఁ గలిగియున్న పూర్వోక్తసంశయత్రయములో రెండవసంశయమే (అనగా అర్జునునకు గలిగిన యావైరాగ్యముయొక్క దార్ఢ్య మెంతటిదియో? అను సంశయమే) కలిగి యుండవచ్చునని తోచుచున్నది. ఇంతటితో విడువక యర్జునుండు నాస్వభావము కార్పణ్యదోషముచేఁ జెదరిపోయినది. ధర్మమునెడ నతిమాఢ్యమును వహించినది. కావున నిన్నడుగుచున్నాను. నేను నీశిష్యుఁడను. నిన్ను శరణుఁజెందితిని. నాకిప్పట్టున యుద్ధత్యాగమే కర్తవ్యమగునో? యుద్ధమే కర్తవ్య మగునో? నిశ్చయించి సువ్యక్తముగ బోధింపుము.

నాకిప్పుడు కలిగిన సకలేన్ద్రియ శోషకమగు శోకముమాత్రము ఈభూమియందు నిస్సపత్నమగు సామ్రాజ్యము చేకూరినమాత్రమునఁ బోవునదికాదు. త్రిలోకాధిత్యము కలిగినను నా యీ శోకము దానిని నివారింపఁజాలదనియెను. ఈమాటలవలన నర్జునుని మనస్తత్త్వ మిప్పు డెట్లున్నదో మహాభారతకవి మనకుఁ జక్కగ బ్రదర్శించియున్నాఁడు.

శ్రీభగవత్పాదుల సిద్ధాంతము

ఇప్పట్టున శ్రీభగవత్పాదులు శ్రోతయగు నర్జుననకుఁ గలిగిన యవస్థను గూర్చి సంగ్రహముగఁ జెప్పుచు "శోకమోహ మహోదధౌ నిమగ్నా యార్జునాయ" అని వర్ణించి యున్నారు. మఱియు ప్రథమాధ్యాయ రూపమగు గ్రంథభాగ మంతయు శ్రోతయొక్క శోకమోహ ప్రదర్శనమాత్ర పర్యవసితమని కూడ నుడివియున్నారు.

ఈశోకమోహములే మానవుని సంసారమహాసముద్రములోఁ బడవైచు నవిద్యామయమహావృక్షమునకు బీజభూతములనియుఁ జెప్పియున్నారు. కావున నిట్టి పాపిష్ఠములగు నీ సంసారబీజముల నర్జునుని హృదయక్షేత్రమునుండి దూరము సేయుటకే భగవంతుడు "అశోచ్యా నన్వశోచస్త్వం" (గీ. 2--11) అను నిత్యాదిగానుపదేశగ్రంథము నారంభించెననియు నుపక్రమలింగముయొక్క స్వరూపమును నిర్వచించుచున్నారు. వారి యీనిర్ణయము సరియైనది కాదని త్రోసివేతమనిన మహాభారతకర్త యీగ్రంథమునకు యోగశాస్త్రమని పేరు పెట్టియున్నాడు. "భగవద్గీతాసూపనిషత్సు" అను వచనముచే నీగ్రంథ మౌపనిషదసంప్రదాయమునకు సంబంధించినదనికూడ దెలిపియున్నాఁడు.

యోగశాస్త్రమై యుపనిషదర్థావబోధకమునైన యీగ్రంథము వాని ప్రయోజనమగు శోకమోహనివృత్తిని జేయవలసియేయుండును. శోకమోహము లాత్మజ్ఞానమువలనఁగాని నివృత్తములు కావనుట సర్వసంప్రదాయ సిద్ధమైననిశ్చయము.

ఇంతేకాక మొదటియధ్యాయమునకు విషాదాధ్యాయమని శ్రీవ్యాసభగవానుఁడే పేరుపెట్టియున్నాఁడు. విషాదము మోహజనితమనుట స్పష్టము. అట్టిదిగనుకనే భగవన్ముఖమున దానిని "కశ్మలం" "క్లైబ్యం" "క్షుద్రం" "హృదయదౌర్బల్యం" అను పేర్లతో నుడివియున్నాఁడు. ఇఁక శోకమునుగూర్చియో పూర్వాధ్యాయమున బ్రదర్శించినదియేగాక యర్జునునినోటనే దుర్నివారమైనది తనశోకమనియు జెప్పించియున్నాఁడు. భగవంతుఁడును అతనిశోకమునుగూర్చియే ప్రస్తావించి యతని యజ్ఞానమును బరిహసించియున్నాఁడు. ఇట్లు భగవత్పాదులు చెప్పిన భగవద్గీతోద్దేశముయొక్క ముఖ్యస్వరూపము శోకమోహనివారణైక ప్రయోజనమనుట యెటుచూచినను స్థిరపడుచున్నది.

—♦శ్రీతిలకుగారి యాశయము♦—

ఇంక తిలకుగారు గీతోద్దేశము నిజముగా నర్జునునకుఁగలిగిన సన్న్యాసస్వీకారబుద్ధిని నివారించుటయే యనుచున్నారు. అర్జునుడు తనకు యుద్ధోచితములైన ధనుర్బాణాదులను విసరిపారవైచి వానికిమారుగ జోలెయును, కమండలువు గైకొని సన్న్యసింప సంసిద్ధుడై యుండ నతని నాతుచ్ఛమార్గమునుండి తప్పించుటకై భగవంతుఁడీ యుపదేశమును జేసినందునను దుదికి భగవంతునితో "నష్టోమోహ స్స్మృతిర్లబ్ధా కరిష్యే వచనం తవ" (గీ. 18--73) అని తనమోహము అనఁగా కర్మానుష్ఠానముకంటె సన్న్యాసము శ్రేష్ఠమని తాను "శ్రేయోభోక్తుంభైక్ష మపీహ లోకే" అని నిశ్చయించుకొనుటకుఁగారణ

మైన యజ్ఞానము నశించినదనియు, పూర్వస్మృతి అనగా తా నేయుద్దేశముతో యుద్ధము చేయదలచి వచ్చియుండెనో ఆవిషయస్మృతి మరల గలిగినదనియు నింక నీమాటను బరిపాలింతుననియు స్వయముగనే చెప్పినందునను నీగ్రంథము కర్మైకనిష్ఠాప్రతిపాదకమే కాని భగవత్పాదులు చెప్పినట్లు సర్వకర్మసన్న్యాసపూర్వకాత్మజ్ఞాననిష్ఠారూపధర్మప్రతిపాదకము కాదనియు నఖండముగ నాందోళనము సాగించియున్నారు.

ఇంకను నటు భక్తియోగ ప్రతిపాదకమని కాని, ధ్యానయోగ ప్రతిపాదకమని కాని యీభగవద్గీతయొక్క యుద్దేశనిర్ధారణము చేసియున్న వ్యాఖ్యాతలను మిక్కిలి పరిహసించియున్నారు. అబోధోపహతులైనజనులు తక్కినదేదియు దమకు దెలియకున్నను ప్రసిద్ధనాయకుని యీ పరిహాసవచనములను మాత్రము చదివి తెలిసికొని తొల్లింటి పెద్దల యసాధారణజ్ఞానసంపత్తిని విశ్వసింపక త్రోసివేసి విరుద్ధమతులగుచున్నారు.

ఇట్టి విభ్రాంతికి మూలమైన లోకమాన్యుని గీతారహస్యమును నితరవిషయములలో వారియందు మాకెట్టిగౌరవమున్నను విమర్శింపక తప్పినదికాదు.

శ్రీతిలకుగా రర్జునుని యుద్ధవైముఖ్యమును సన్న్యసనేచ్ఛాహేతుకముగా మొదట నిశ్చయించి యుండనిచో దానినే యుపక్రమలింగముగా గ్రహించి యుపదేశతాత్పర్యము నిట్లు తారుమారు చేసి యుండఁగూడదు. కాని యర్జునుఁడు తనకు సన్న్యసనేచ్ఛ యున్నట్లు వారుప్రథమభాగమని తలంచిన గ్రంథప్రథమాధ్యాయములోఁగాని, తరువాతి యర్జునుని వచనములలోఁగాని యెచ్చటను వాచ్యముగ దెలిపియుండలేదు. పోనీ వ్యంగ్యముగనైనఁ దెలిపియుండెనా? యనిన నదియుఁగానరాదు. కాని "శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే" (గీ. 2–5) అను వాక్యమువలన వారు భ్రమించినట్లు తోఁచుచున్నది. ఇట్టి భ్రమ వారికిఁగలదనుటకు వారు వ్రాసిన "అర్జునుఁడు సన్న్యసించి భిక్షాటనమునకు సంసిద్ధుడైయుండగా" అను వాక్యములే సాక్ష్యమునిచ్చుచున్నవి.

భిక్షాచర్యమనునది సన్న్యాసికి శరీరయాత్రార్థమగు వృత్తియగుట సత్యమే కాని యంతమాత్రమున నది సన్న్యసనేచ్ఛాసూచకమనుట యుపపన్నముగాదు. ఏల యన, బ్రహ్మచారికిని భిక్షావృత్తి నియతమైయున్నది. ఈయర్జునుఁడే యొకప్పుడు తన

బ్రహ్మచర్యమున నేకచక్రపురమునందు భిక్షావృత్తి నవలంబించియున్నాడు. సరి: గృహస్థుఁడైనపిమ్మట నర్జును కిట్టివృత్తి నవలంబింపఁదలంచెనను సూచనచే నతఁడు సన్న్యసింపఁ దలంచెనేని యేలచెప్పఁగూడదందురేమో! వారు. కాని యర్జునుండు దాను భిక్షాటనమును చేయుదునని యేమియుఁ జెప్పియుండలేదు. మఱియేమన్న గురువులనువధించి వారినెత్తురుకూడు భుజించుటకంటె భిక్షావృత్తితో జీవించుటయైన మేలుగదా! యని తన గురువధాత్మక కర్మమునందలి జుగుప్సను దెలిపియున్నాడు. ఇంతమాత్రముననే యతఁడు సన్న్యసింపఁదలచెనని నిశ్చయింపవలసినచో నొకానొకఁడు తనభార్యయందలి యల్పకారణకమైన కోపముతో "నీతోఁ గాపురముచేయుటకంటె మూఁడూళ్ళ ముష్టియెత్తుకొనుట మేలు" అని యనె ననుకొండు. అట్టి సామాన్యగృహస్థుని పలుకులు వినినను తిలకు గారతఁడు క్షణమాత్రములో సన్న్యాసాశ్రమమునకు సంసిద్ధుఁడై వింధ్యగుహాలకుఁ బరుగిడుచున్నాఁడని తాము తలంచెదు నంతటి దుర్బలహృదయులనక తప్పదు.

ధీరపుంగవులైన తిలకుగారట్లు చేయుదురా? పోనీ యర్జునుఁడు నుడివిన మాటలంతకంటె సన్న్యాససూచనమునెడ బ్రబలములైనవి కావే! భగవంతుఁడీమాటలకు బెదరి తనచెల్లెలయిన సుభద్రకెట్టి కడగండ్లు వచ్చునో యనియా? అతనికి నాయనా యర్జునా! అయ్యో? ఇంతమాత్రమునకు సన్న్యసింతురా? మానుముతండ్రీ! అని యతనికి కర్మయోగమునుమాత్రమే యుపదేశింప దొరకొనెననుట శ్రీతిలకుగారికి మాత్రము సమ్మతమా? ఇట్లనుటకంటె మనము మొదటివిధమునదెలిపిన సంశయమే నిజమైనదని భావించి యర్జునుఁడు తన పితృబంధువులయెడఁ జూపు నాదర, గౌరవ, దయా, వాత్సల్యములకు వెగటుపడి యసూయాగ్రస్తుఁడై భగవంతుఁడతనికి సహజముగాఁగలిగిన యావైరాగ్యమును దొలగించి యా యుద్ధమును సాగింప దృఢప్రయత్నము చేసెనవినను కొంత శ్రీకృష్ణుని ప్రజ్ఞాబలము మనచే శ్లాఘింపబడినట్లే యగునుగదా!

కానీ భగవంతునియెడ నట్టిమిథ్యాదోషము నాపాదించి తిలకుగారి వాదమునే యంగీకరించి ప్రతివాదము చేయఁజాలనిచో మూఁడూళ్ళ భిక్షమెత్తుకొనుచుఁ బొద్దుబుచ్చుటయైనను మేలేయగును.

నిజమే కాని తిలకుగారు సన్న్యాసమనగ నెట్టిదో తెలిసికొనినవారు కారు. "యదహరేవ విరజేత్తదహరేవ ప్రవ్రజేత్" అను శ్రుతిని గమనించినవారు కారు. ఇట్లనిన వారావాక్యమునే చూడలేదని కాదు. దాని తాత్పర్యమును గ్రహింపలేదని

మాత్రమే మా యభిప్రాయము. శ్రీ తిలకుగారు పాశ్చాత్యవిద్యాసంస్కార శూన్యులై యుండినచో వారికీ తత్త్వార్థము చక్కఁగా దెలిసి యుండెడిదియే.

అర్జునుని స్వవచనములచేతనే యతఁడు కార్పణ్యదోషోపహతస్వభావుఁడనియు ధర్మసంమూఢచేతస్కుఁడనియుఁ దెలియుచున్నది. అతడు స్వయముగనే తన శోకము యుద్ధవిజయమూలములైన భోగభాగ్యములవలనఁ గాని మఱియే యితరమనోరథములవలనఁగాని తీరదని స్పష్టపఱచి యున్నాఁడు. ఈ యజ్ఞానశోకములే సన్న్యాసాధికారమునకు ముఖ్యలక్షణములనియా తిలకుగారి తలంపు. అట్లైనచో "సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరా వుభౌ" (గీ. 5--2) అను శ్లోకమునకుఁ దామువ్రాసిన టీకయైనఁ దగియుండదు. ఏలయన, సన్న్యాసముసయితము కర్మయోగముతోపాటు శ్రేయస్కరమని వ్రాసినటీక యెట్లుసమంజసమగును? పక్షాంతరముగనైన శోకమోహహేతుకమైనమూర్ఖసన్న్యాసమును దెచ్చి పరమప్రియమైన తమ కర్మయోగముతో సదృశమని భగవంతుఁడు చెప్పినయడల నా కర్మయోగము కూడ గొంచె మించుమించుగా నట్టి యగౌరవము నే పొం ద దా?

తిలకు గారు చెప్పిన గ్రంథోద్దేశమునకు నిట్లు సర్వవిధములు వారి యుపక్రమ లింగము నిరుపయుక్తము కాఁగా తుదికి నిలిచినది శ్రీభగవత్పాదులు చెప్పినట్లు శోకమోహనివారణప్రయోజనమే నిలిచినది. కావుననే తదర్థము గ్రంథప్రవృత్తి యనకతప్పదు. తిలకుగారువ్రాసిన తాత్పర్యనిర్ణయసాధనములును జక్కఁగా విచారించినచో భగవత్పాదులయభిప్రాయమునే స్థిరపఱపగలవై యున్నవి. అవి "ఉపక్రమోపసంహారా వభ్యాసోఽపూర్వతా ఫలమ్। అర్థవాదోపపత్తీ చ లింగం తాత్పర్యనిర్ణయే" అను శ్లోకమునఁ జెప్పఁబడినవి. ఉపదేశమున కుపక్రమము తదారంభశ్లోకమగును గాని తిలకుగారు చెప్పినట్లు గీతాప్రథమాధ్యాయమో, తత్పూర్వకథాభాగమో కాఁజాలదు.

అర్జునుఁడు తన శోకము దుర్నివారమనియెను. భగవంతుడది యజ్ఞానజల్పితమని పరిహసించెను. ఈపరిహాసముతో భగవదుపదేశ మారంభమైనది. శోకింపఁదగని యనఁగా నశపన్నులైనవారిని, లేక విపదభిముఖులుగానివారినిఁ గూర్చి శోకించితివి. ప్రజ్ఞావంతుఁడు వోలెఁ బలుకుచున్నాఁడవు. పండితుఁడు గతాసువులవిషయమునఁగాని, యగతాసువుల విషయమునఁ గాని శోకింపఁడు అని ప్రారంభించెను. గతాసుత్వాగతాసుత్వములు మిథ్యారూపములనియు, ఆత్మ నిత్యసత్యస్వరూపమనియు స్పష్టపఱచుటకే

తత్త్వవేత్తలైనపండితుల శోకరాహిత్యమును భగవంతుఁడట్లు ప్రస్తావించియున్నాడు. దానికనురూపముగనే "ఏషా తేఽభిహితా సాంఖ్యే" (గీ. 2--39) అనునంతవఱకు నాత్మనిత్యత్వమును గూర్చి యర్జునునకుఁ జక్కఁగా బోధించియున్నాఁడు.

దీనివలన భగవదభిప్రాయములో దిలకుగారు చెప్పినట్లు కర్మప్రోత్సహానము కానరాదు. శోకాపాయమునకు వలయు నుపాయమే యిందుఁ బ్రశంసింపఁబడినది. కావుననే సర్వజ్ఞులగు భగవత్పాదు లాత్మజ్ఞాననిష్ఠారూపధర్మము వలననే శోకమోహవినాశమగునని భగవన్మతమైనట్లు స్థిరపఱచియున్నారు.

ఇక భాష్యకారులయొక్క యాత్మజ్ఞానవిషయముగ నీయఁబడిన సర్వకర్మసన్న్యాసపూర్వకమైన యనువిశేషణమే తిలకుగారికి విద్వేషస్థానమయినది. ఏలయనఁగా భాష్యకారుల సన్న్యాసశబ్దము వారు పరిహసించి విడచిన సన్న్యాసాభావమునే బోధించునని వారిభయము. తిలకుగారు సన్న్యాసమనిన నేమనుకొన్నారు? ఇల్లు వాకిలివిడచుట శిఖాయజ్ఞోపవీతములు విసర్జించుట, పొయ్యి రాజవేసుకొనక పరులయిండ్లపైఁబడి తెగదినుట, మఱియెట్టిపాటును బడక నిష్ప్రయోజనముగ "గ్రామైకరాత్రం దినమేవ భుక్త్వం" అని తిరుగట అను నీలక్షణములే తిలకుగారు తమ యుపోద్ఘాతగ్రంథముననేమి, శ్లోకవ్యాఖ్యాన వివరణములయందైననేమి మిక్కిలి పట్టుదలతో నుడివిన సన్న్యాసలక్షణములు. మఱి భగవద్భాష్యకారులు సన్న్యాసమో బ్రహ్మాత్మైక్యజ్ఞానలక్షణమైనది "జ్ఞానం సన్న్యాసలక్షణమ్" అను నభియుక్తవచనముగూడ దీనినే తెలుపుచున్నది.

తిలకుగారి యుపక్రమలింగ మిట్లు విపర్యస్తమైపోవుటయే కాక వారనుకొనిన సన్న్యాసలక్షణములకు భగవత్పాదప్రోక్త సన్న్యాసలక్షణములకుఁ దమఃప్రకాశములకుఁబలెఁ బరస్పరవిరుద్ధస్వభావ మున్నదని స్పష్టమయినది.

ఇఁక వారి యుపసంహారలింగమో, యర్జునుని "నష్టో మోహః" ఇత్యాదిగాగల వాక్యములును, తదనంతరీయ తద్యుద్ధ ప్రవృత్తియు నైయున్నది. కాని తాత్పర్యలింగమగు నుపసంహారభాగము నుపదేశగ్రంథమునుండియే గ్రహింపవలయుననుట శాస్త్రీయమగు పద్ధతి. (అనగా నుపక్రమోపసంహారములు సమాన కర్తృకములనుట) "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ। అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః" (గీ. 18--66) అనునదియే యుపదేశగ్రంథముయొక్క యంతిమ శ్లోకము. తిలకుగారు భగవద్గీతపై వ్యాఖ్యానము చేయునప్పుడే క్లిష్టకల్పనలకుఁ బోక

సరళముగా శ్లోకముల నన్వయించుకొనినచోఁ దమయభిప్రాయమే భగవదుద్దిష్టమని తోచుననియు పూర్వాచార్యులట్లు చేయక తమయభీష్టార్థమును లాగుకొనుటకై యనేక శబ్దములకు క్లిష్టవిధమున నర్థము చెప్పిరనియు నిందించియున్నారుగదా. మనమీ యుప సంహారశ్లోకమును వారు విధించిన సరళ పద్ధతితోడనే యన్వయించి వారియభిప్రాయము యొక్క ప్రబలదోషమును నిరూపింతము.

“సర్వధర్మాన్ పరిత్యజ్య” అనగా “యెల్లధర్మములను బరిత్యజించి” “మామేకం శరణం వ్రజ” “నన్నొకనినే శరణుఁజెందుము” అనునది పూర్వార్థములోని విషయము. ఇందు రెండువిధులు శ్రోతృవిషయములుగాఁ గానవచ్చుచున్నవి. మొదటిది “యెల్లధర్మములను వదలివేయుము” అని. రెండవది “నన్నొకనినే శరణుఁజెందుము” అని. ఇట్లైనచో సర్వధర్మములనగా తిలకుగారి కర్మయోగములోని కర్మవిశేషములైనట్లా? కావా? అయినచో కర్మయోగమును బరిత్యజింపుమనియే భగవంతుఁడు చెప్పినట్లైనది. కానిచో కర్మయోగమునకును, ధర్మమునకును యేసంబంధమును లేదని చెప్పవలసివచ్చుచున్నది.

అట్లైనచో భగవంతుఁడు సర్వధర్మములను బరిత్యజింపుమనుటలో సధర్మములనన్నిటిని జేయుమని చెప్పినట్లగుచున్నది. ఇది తిలకుగారి యభిమతమే యగునా?

ఇది యిట్లుండ రెండవవాక్యములో నన్నొకని శరణుఁ జెందుమనియుఁ జెప్పుచున్నాఁడు. “నన్నొకనినే” అనుటవలన నధర్మములను శరణుఁజెందకుమనియుఁ జెప్పినట్లగుచున్నది. ఏలయన? నన్నొకనిని శరణుజెందుమనుటలో నీకితరాశ్రయమేదియు నక్కరలేదనియేకదా తాత్పర్యము. దీనివలన నర్జునునకు ధర్మాధర్మములలో దేనిని సయిత మాశ్రయింప నవసరములేదని భగవంతుఁడు నిశ్చయించినట్లైనది. కర్మములెల్ల నిటు ధర్మమునకో, అటు అధర్మమునకో సంబంధించియే యుండును. కావునఁ గర్మయోగమనగా తిలకుగారు చెప్పిన యర్థముప్రకారము కర్మానుష్ఠానయుక్తియై యున్నది. అట్లైనచో భగవంతుడు చెప్పిన “నన్నొక్కనినే” శరణుఁజెందుము. అనువిధివాక్యము వలన నాకర్మములుగాని, వానిని జేయుటకు నవలంబింపవలసిన యా యుక్తిగాని యతఁడాశ్రయింపకుండునట్లు భగవంతుడు ముందుగనే జాగ్రత్తపడినట్లున్నది. అనగానేమి? ఆకర్మములతోఁగాని, దానికిసంబంధించు నాయుక్తితోఁగాని నీకెట్టిప్రయోజనమునులేదు. అనుటలోఁ బ్రయోజనకారియైనది యొక్క భగవచ్ఛరణాగతియే, అని భగవదుద్దేశము గదా. ఆశరణాగతివలనప్రయోజనమును నిర్దేశించుట కీశ్లోకముయొక్క యుత్తరార్థము

ప్రారంభింపఁబడినది. "అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః" (గీ. 18--66) నేను నిన్ను సకలపాపములనుండి విముక్తునిఁజేసెదను. శోకింపకుము. అని యీయుత్తరార్ధమున భగవంతుఁ డర్జునున కభయ మొసంగి "మాశుచః" అని యోదార్చుచున్నాఁడు. ఇట్లుపదేశోపక్రమశ్లోకమున "అశోచ్యా నన్వశోచః" (గీ.2--11) అని యుపక్రమించి యుపదేశాంతిమశ్లోకమున "మాశుచః" (గీ. 18--66) అని యీ విధముగఁ జెప్పినందున నీయుపదేశోపక్రమోపసంహారలింగములు శోకనిరాసముకై యీగీత యుపదేశింపఁ బడినదనియు నంతకుముం దర్జునున కుదయించిన యుద్ధజన్యపాపశంకానివృత్తి యగుటకు భగవంతుఁడు పరమేశ్వరశరణాగతి యొక్కటియే ముఖ్యసాధనముగ నిర్దేశించె ననియు స్పష్టపడినది.

శంకరభగవత్పాదులును దమ యుపోద్ఘాతగ్రంథమున గ్రంథతాత్పర్యనిర్ణయార్థ మీయుపసంహారశ్లోకమునే గ్రహించియున్నారు.

జ్ఞానము, తద్ద్వారమున శోకనాశము అను నీయుద్దేశము భగవన్మతమున నున్నట్లు పలుమాఱు నచ్చటచ్చట గానవచ్చుచునేయున్నది. అట్టి బహువారోక్తమునే యభ్యాసలింగ మందురు.

—♦అభ్యాసలింగములు♦—

"మాశుచ స్సంపదం దైవీం" (గీ. 13--5--) "నైవం శోచితు మర్హసి" (గీ. 2--26--) "నానుశోచితుమర్హసి" (గీ. 2 -25--) "న త్వం శోచితుమర్హసి" (గీ. 2--27--) "తస్మాత్సర్వాణిభూతాని న త్వం శోచితుమర్హసి" (గీ. 2--30--) "తత్రకా పరిదేవనా" (గీ. 2--2౮--) శోకకారణమైన పాపశంకను వారించుచు "నైవం పాప మవాప్స్యసి" (గీ. 2--38--) "కర్మబంధంప్రహాస్యసి" (గీ. 2--౩9--) అను నభ్యాసము లున్నవి.

—♦జ్ఞానాభ్యాసలింగములు♦—

"జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం" (గీ. 4--19--) జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే (గీ. 4--37) శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాజ్జ్ఞానయజ్ఞః పరంతప! సర్వం కర్మాఖిలంపార్థ జ్ఞానే పరిసమాప్యతే" (గీ.4--33) "తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా। ఉపదేక్ష్యంతి తే జ్ఞానం" [గీ.4--34) "సర్వం జ్ఞాన ప్లవేనైవ వృజినం సంతరిష్యసి" (గీ. 4--36) "నహిజ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే" (గీ. 4--38) "యోగసంన్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయం। ఆత్మవన్తం నకర్మాణి నిబధ్నంతి ధనంజయ!" (గీ. 4--41)

"తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థంజ్ఞానాసినాత్మనః! ఛిత్వైనం సంశయంయోగమాతిష్ఠోత్తిష్ఠ భారత!" (గీ. 4-42) "జ్ఞానీత్వాత్మైవ మే మతమ్" (గీ 7--18) ఇవన్నియు శోకనిరసన జ్ఞానప్రధానతా నిర్ణయలింగములు.

—♦అపూర్వతాలింగము♦—

అపూర్వతయనగా శాస్త్రాంతరమునఁ జెప్పఁబడని క్రొత్తపద్ధతి. అర్జునుఁడు క్షత్రియుడైనందున నతనికి బ్రత్యక్షముగఁ గర్మత్యాగము చేయు నధికారము లేదు. కావున భగవంతుఁడు బాహ్యకర్మవిధిని జేయుచు నంతస్సన్న్యాసమున నతఁడు ముక్తిఁ డగుటకు రెండుక్రొత్తమార్గములు అనగా శాస్త్రాంతరమున స్పష్టరూపమున వివేచింపఁబడని మార్గములిందుఁ జూపియున్నాడు. అదియే కర్మయోగము "అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతియః। ససన్న్యాసీచ యోగీచ ననిరగ్ని ర్న చాక్రియః" (గీ. 6--1) "యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాండవ!" (గీ. 6--2) "ఆరురుక్షోర్మునే ర్యోగం కర్మకారణముచ్యతే" (గీ. 6--4) "సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే" (గీ. 6--4) "జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా" (గీ. 6--8) బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతమ్" (గీ. 4--24) "యస్య సర్వే సమారంభాః కామసంకల్ప వర్జితాః" (గీ.4--19) "త్యక్త్వా కర్మ ఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః। కర్మణ్యభి ప్రవృత్తోపి నైవకించి త్కరోతిసః" (గీ 4--20) (యోగారూఢస్యాపి) "లోకసంగ్రహ మేవాపి సంపశ్య న్కర్తుమర్హసి" (గీ. 3--20) అనునవి యీ యపూర్వత్వమునే ప్ర దర్శిం చు చు న్న వి.

—♦ఫలలింగము♦—

ఫలలింగము లేవనిన "య ఇమం పరమంగుహ్యం మద్భక్తే ష్వభిధాస్యతి। భక్తిం మయి పరాం కృత్వా మామేవై ష్యత్యసంశయః" (గీ. 18-68) అని యంతిమ భాగమునందును "మద్భక్త ఏత ద్విజ్ఞాయ మద్భావా యోపపద్యతే" (గీ.13-19) 'శరీరస్థోపి కౌంతేయ నకరోతి నలిప్యతే' (గీ. 13--32-) 'ఇమంజ్ఞాన ముపాశ్రిత్య మమసాధర్మ్య మాగతాః" (గీ. 14--2) "గుణేభ్యశ్చాపరంవేత్తి మద్భావం సోధిగచ్ఛతి" (గీ.14--1) అనునవి యీ ఫలమునే ప్రదర్శించుచున్నవి.

—♦అర్థవాదలింగములు♦—

అర్థవాదమనఁగా స్తుతిప్రధానమైన వాక్యవిశేషము. అవి యేవనిన? "అపిచేదసి పాపేభ్యస్సర్వేభ్యః పాపకృత్తమః। సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి" (గీ.4-36) "అపిచేత్సుదురాచారో భజతే మామనన్యభాక్। సాధురేవ స మన్తవ్య స్సమ్యగ్వ్యవసితో హిసః" (గీ. 9--30) "యస్యనాహం కృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే। హత్వాపిసఇమాన్లోకా న్నహంతి ననిబధ్యతే" ఇవి యర్థవాదలింగములు. అనఁగా, నెట్టిపాపములు చేసినవాఁడైనను, యెట్టిదురాచారములు గలవాఁడైనను, ఈలోకములనన్నిటిని జంపువాఁడైనను ఒక్కజ్ఞానము కలవాఁడైనచో నాజ్ఞానమువలన సర్వపాపములను దాను నశింపఁజేసికొని ముక్తుఁడగునని పైవాక్యములు జ్ఞానమును స్తుతి జేయుచున్నవి.

"నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన। నచాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః" (గీ.7--18) "కర్మణైవహిసంసిద్ధి మాస్థితా జనకాదయః" "నమేపార్థాస్తి కర్తవ్యంత్రిషులోకేషుకించన।నానవాప్తమవాప్తవ్యంవర్త ఏవచకర్మణి" (గీ.3--22) "యస్త్వాత్మరతిరేవస్యా దాత్మతృప్తశ్చమానవః।ఆత్మన్యేవచసంతుష్టస్తస్యకార్యం నవిద్యతే" (గీ.3--14)ఇవియన్నియునుపపత్తిలింగవాక్యములు. ఇట్టియుపపత్తిలింగములవలన క్షత్రియోచితమైన కర్మమును జేయుచునే తొంటి క్షత్రియులు స్వోపదిష్టజ్ఞానమువలన ముక్తులైరని భగవంతుఁ డర్జునునకుఁ జెప్పుట, కర్మయోగమనగా సన్న్యాసానధికారులగు క్షత్రియాదుల యంతస్సన్న్యాసమును సూచించుటకేయని గ్రహింపనగును.

మఱియు భగవంతుఁ డీకర్మయోగముయొక్క సంప్రదాయమును జెప్పుచు "ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహమవ్యయమ్। వివస్వాన్మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్" [గీ.4--1)అని ప్రారంభించి "ఇమం రాజర్షయోవిదుః"(గీ.4--2)"స ఏవాయం మయాతేఽద్య యోగఃప్రోక్తః పురాతనః".(గీ4.3) అను వచనముతో రాజర్షియోగ్యమగు సన్న్యాసమే కర్మయోగమని భగవంతుఁడు నిరూపించి యున్నాఁడు.

శ్రీభగవత్పాదులును జనకాదుల కర్మయోగమునుగూర్చి "ఏక మేవేదం సర్వం బ్రహ్మకర్తృ చేతి యస్యజ్ఞానముత్పన్నం తస్యకర్మణి, కర్మప్రయోజనేచ నివృత్తేఽపి లోకసంగ్రహార్థం యత్నపూర్వం యథాప్రవృత్తిః తథైవ కర్మణి ప్రవృత్తస్య యత్ప్రవృత్తిరూపం దృశ్యతే న తత్కర్మ యేన బుద్ధేస్సముచ్చయస్స్యాత్" అని బ్రహ్మైకత్వదర్శియొక్క లోకసంగ్రహార్థప్రవృత్తిరూపకర్మముకర్మమే కాదనియు, దానితో జ్ఞాననిష్ఠకుఁ

బొత్తుపొసఁగదనియుఁ జెప్పి యందులకు శ్రీకృష్ణభగవానుని జ్ఞాత్రకర్మచేష్టితమునే యుదాహరణముగ నిచ్చియున్నారు. జనకాదుల కర్మవిషయమునుగూడ నిట్లే యన్వయించినారు.

కావున బాహ్యదృష్టికి గోచరించు తత్త్వవేత్తయొక్క కర్మ వాస్తవస్థితిలోఁ గర్మమే కాదని యనఁగా సన్న్యాసమే యని వారు సిద్ధాంతీకరించుచున్నారు. మఱియు వారు తత్త్వవేత్తలు గాకయే యీశ్వరసమర్పితముగఁ గర్మముఁజేసియుందురేని "యోగినః కర్మ కుర్వన్తి సంగం త్యక్త్వాఽఽత్మశుద్ధయే" అనియు "స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః" అనియుఁ జెప్పఁబడియున్నవిధమున వారికర్మము సత్త్వశుద్ధిద్వారమున జ్ఞాననిష్ఠాయోగ్యతకు సాధనమగుననియు నిర్ణయించియున్నారు.

ఇట్లు భాష్యకారుల యభిప్రాయముఁ దెలిసికొనిన పిమ్మట మనమిప్పుడు భగవన్మతానుసారముగఁ గర్మయోగమన నెట్టిదో నిశ్చయింపవచ్చును. ఎట్లనఁగాఁ గర్మయోగము రెండువిధములు, ఒకటి అతత్త్వవిత్కర్మానుష్ఠానరూపము, రెండు తత్త్వవిత్కర్మానుష్ఠానరూపము. అతత్త్వవిత్కర్మానుష్ఠానరూపమైన కర్మయోగము (ఫలనిరపేక్షమును, నీశ్వరార్పితమునైన కర్మానుష్ఠానము) జ్ఞాననిష్ఠాప్రాప్తి కవశ్యమైన చిత్తశుద్ధికుపాయభూతము. రెండవదియగు తత్త్వవిత్కర్మానుష్ఠానరూపకర్మయోగము (కేవల లోకసంగ్రహార్థమైన కర్మాచరణము) ముఖ్యసన్న్యాసానధికారులకుఁ జెప్పఁబడిన గౌణసన్న్యాసము.

కావున శ్రీమచ్ఛంకరభగవత్పాదుల యుపోద్ఘాతమెఱుంగక వారి సర్వకర్మసన్న్యాసపూర్వకాత్మజ్ఞానప్రయోజననిర్దేశకసన్న్యాసశబ్దముచే భ్రాంతులయ్యు సన్న్యాసమనఁగ మఱియేదో బైరాగిచర్యయను నయోగ్యనిశ్చయముతో శ్రీతిలకుగారు వృథాగ్రంథమును బెంచిరని ఫలితార్థము.

మఱియు నేతద్భ్రాంతినిమిత్తకములైన వ్యాఖ్యాదోషములను నాచే రచయింపఁబడు తత్తచ్ఛ్లోకశాంకరభాష్యతత్త్వబోధినియను వివరణములయందే చూపింతును.

ఓం తత్సత్.

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

—॥ శుభ మస్తు ॥—

గీతా మాహాత్మ్యమ్.

ధరోవాచ:—

శ్లో॥ భగవన్పరమేశాన భక్తి రవ్యభిచారిణీ, ప్రారబ్ధం భుజ్యమానస్య కథం భవతి హేప్రభో! .౧.

విష్ణు రువాచ:—

ప్రారబ్ధం భుజ్యమానోఽపి గీతాభ్యాసరతస్సదా, స ముక్త స్స సుఖీ లోకే కర్మణా నోపలిప్యతే .౨.
మహాపాపాదిపాపాని గీతాధ్యానం కరోతిచేత్, క్వచిత్ స్పర్శం నకుర్వంతి నళినీదళమంభసా .౩.
గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే, తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్రవై .౪.
సర్వే దేవాశ్చ ఋషయో యోగినః పన్నగాశ్చ యే, గోపాలగోపికా వాపి నారదోద్ధవపార్షదైః,
సహాయో జాయతే శీఘ్రం యత్రగీతాప్రవర్తతే .౫.
యత్ర గీతావిచారశ్చ పఠనం పాఠనం శ్రుతం, తత్రాహం నిశ్చితం పృథ్వి నివసామి సదైవహి .౬.
గీతాశ్రయోహం తిష్ఠామి గీతా మే చోత్తమంగృహమ్, గీతాజ్ఞానముపాశ్రిత్య త్రీన్లోకాన్పాలయామ్యహం
గీతా మే పరమా విద్యా బ్రహ్మరూపా న సంశయః అర్ధమాత్రాక్షరా నిత్యా స్వనిర్వాచ్యపదాత్మికా.౮
చిదానందఘనే కృష్ణే నోక్తా స్వముఖతోఽర్జునమ్, వేదత్రయీపరానంద తత్త్వార్థజ్ఞానమంజసా .౯.
యోఽష్టాదశ జపేన్నిత్యం నరో నిశ్చలమానసః, జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరం పదమ్ .౧౦.
పాఠేఽసమర్థ స్సంపూర్ణే తదర్ధం పాఠమాచరేత్, తదా గోదానజం పుణ్యం లభతే నాత్రసంశయః .౧౧
త్రిభాగం పఠమానస్తు గంగాస్నానఫలం లభేత్, షడంశం జపమానస్తు సోమయాగఫలం లభేత్ .౧౨.
ఏకాధ్యాయం తు యో నిత్యం పఠతే భక్తిసంయుతః, రుద్రలోకమవాప్నోతి గణో భూత్వా వసేచ్చిరమ్.
అధ్యాయశ్లోకపాదం వా నిత్యం యః పఠతే నరః, స యాతి నరతాం యావ న్మనుకాలం వసుంధరే.౧౪
గీతాయా శ్లోకదశకం సప్తపంచ చతుష్టయం, ద్వౌత్రీనేకం తదర్ధం వా శ్లోకానాం యః పఠేన్నరః.౧౫
చంద్రలోక మవాప్నోతి వర్షాణా మయుతం ధ్రువం, గీతాపాఠసమాయుక్తో మృతోఽమానుషతాం వ్రజేత్
గీతాభ్యాసం పునః కృత్వా లభతే ముక్తిముత్తమాం, గీతేత్యుచ్చారసంయుక్తో మ్రియమాణో గతిం లభేత్.
గీతార్థశ్రవణాసక్తో మహాపాపయుతోఽపివా, వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే .౧౮.
గీతార్థం ధ్యాయతే నిత్యం కృత్వా కర్మాణి భూరిశః, జీవన్ముక్త స్స విజ్ఞేయో దేహాంతే పరమం పదం.౧౯
గీతామాశ్రిత్య బహవో భూభుజో జనకాదయః, నిర్ధూతకల్మషా లోకేగీతాయాతాః పరంపదం .౨౦.
గీతాయాః పఠనం కృత్వా మాహాత్మ్యం నైవ యః పఠేత్, వృథా పాఠో భవేత్తస్య శ్రమ ఏవహ్యుదాహృతః
ఏతన్మాహాత్మ్యసంయుక్తం గీతాభ్యాసం కరోతియః, స తత్ఫల మవాప్నోతి దుర్లభాం గతి మాప్నుయాత్

సూత ఉవాచ:—

మాహాత్మ్య మేత ద్గీతాయా మయా ప్రోక్తం సనాతనం, గీతాంతే చ పఠేద్యస్తు యదుక్తం తత్ఫలం లభేత్

ఇతి శ్రీ వరాహపురాణే భగవద్గీతామాహాత్మ్యం సంపూర్ణం.

అంగన్యాసకరన్యాసౌ.

అస్య శ్రీభగవద్గీతాశాస్త్రమహామంత్రస్య భగవాన్ వేదవ్యాస ఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీకృష్ణః పరమాత్మా దేవతా.

అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే—ఇతి బీజమ్.

సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ—ఇతి శక్తిః.

అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః—ఇతి కీలకమ్.

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః— ఇత్యంగుష్ఠాభ్యాం నమః.

న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః — ఇతి తర్జనీభ్యాం నమః.

అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య ఏవచ—ఇతిమధ్యమాభ్యాం

నిత్యస్సర్వగతస్థాణు రచలోయం సనాతనః— ఇత్యనామికాభ్యాం నమః.

పశ్య మే పార్థ! రూపాణి శతశోథ సహస్రశః— కనిష్ఠికాభ్యాం నమః.

నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ— ఇతి కరతలకరపృష్ఠాభ్యాం నమః.

ఏవం హృదయాదిన్యాసః ॥

అథ ధ్యానమ్ :—

ఓమ్: పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయమ్
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతమ్,
అద్వైతామృతవర్షిణీం భగవతీ మష్టాదశాధ్యాయినీ
మంబ! త్వా మనుసందధామి భగవద్గీతే! భవద్వేషిణీమ్ ॥౧॥
నమోఽస్తు తే వ్యాస! విశాలబుద్ధే ఫుల్లారవిందాయతపత్రనేత్ర,
యేన త్వయా భారతతైలపూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః ॥౨॥
ప్రపన్నపారిజాతాయ తోత్రవేత్త్రైకపాణయే,
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతదుహే నమః ॥౩॥
వాచకః ప్రణవో యస్య క్రీడావస్త్వఖిలం జగత్,
శ్రుతి రాజ్ఞావపు ర్జ్ఞానం తం వందే దేవకీసుతమ్ ॥౪॥
సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః,
పార్థో వత్సః సుధీ ర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్ ॥౫॥
వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్,
దేవకీపరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ॥౬॥
భీష్మద్రోణతటా జయద్రథజలా గాంధారనీలోత్పలా
శల్యగ్రాహవతీ కృపేణ వహనీ కర్ణేన వేలాకులా,
అశ్వత్థామవికర్ణఘోరమకరా దుర్యోధనావర్తినీ
సోత్తీర్ణా ఖలు పాండవై రణనదీ కైవర్తకే కేశవే ॥౭॥
పారాశర్యవచ స్సరోజ మమలం గీతార్థగంధోత్కటమ్

ధ్యానశ్లోకాః

నానాఖ్యానక కేసరం హరికథాసద్భానునా బోధితమ్,
లోకే సజ్జనషట్పదై రహ రహః పేపీయమానం ముదా
భూయా ద్భారతపంకజం కలిమలప్రధ్వంసి న శ్శ్రేయసే ॥౮॥
మూకం కరోతి వాచాలం పంగుం లంఘయతే గిరిమ్
యత్కృపా తమహం వందే పరమానందమాధవమ్ ॥౯॥
యం బ్రహ్మ వరుణేంద్రరుద్రమరుతః స్తున్వంతి దివ్యై స్తవై
ర్వేదై స్సాంగపదక్రమోపనిషదై ర్గాయంతి యం సామగాః,
ధ్యానావస్థితతద్గతేన మనసా పశ్యంతి యం యోగినో
యస్యాంతం న విదు స్సురాసురగణా దేవాయ తస్మై నమః ॥౧౦॥
కరకమలనిదర్శితాత్మముద్రః పరికలితోన్నతబర్హిబర్హచూడః,
ఇతరకరగృహీతవేత్రతోత్రో మమ హృది సన్నిధి మాతనోతు కృష్ణః ॥౧౧॥
ఆతామ్రపాణికమలప్రణయప్రతోద మాలోలహారమణికుండలహేమసూత్రమ్,
ఆవిశ్శ్రమాంబుకణమంబుదనీల మవ్యాదాద్యం ధనంజయరథాభరణంమహోనః ॥
అగ్రే కృత్వా క మపి చరణం జాను నైకేన తిష్ఠన్
పశ్చాత్పార్థం ప్రణయసజుషా చక్షుషా వీక్షమాణః,
సవ్యే తోత్రం కరసరసిజే దక్షిణే జ్ఞానముద్రా
మాబిభ్రాణో రథ మధివసన్ పాతు న స్సూతవేషః ॥౧౨॥
వందే కృష్ణార్జునౌ వీరౌ నరనారాయణౌ విభూ,
ధృతరాష్ట్రసుతోన్మత్త గజారోహణవల్లభౌ ॥౧౩॥

శాంతిపాఠః।

శ్లో॥ శివనామ్ని విభావితేంతరంగే మహతి జ్యోతిషి మానిసీమయార్థే।
దురితాన్యపయాన్తి దూరదూరం ముహు రాయాన్తి మహాంతి మఙ్గళాని ॥
శ్లో॥ స్మృతే సకలకల్యాణభాజనం యత్ర జాయతే।
పురుష స్త మజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥

✓ హరిః ఓమ్ — శంనో మిత్ర శ్శం వరుణః। శంనో భవ త్వర్యమా। శంన
ఇంద్రో బృహస్పతిః। శంనో విష్ణు రురుక్రమః। నమో బ్రహ్మణే। నమస్తే వాయో।
త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి। త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి। ఋతం వదిష్యా
మి। సత్యం వదిష్యామి। తన్మా మవతు। తద్వక్తార మవతు। అవతు మాం। అవతు
వక్తారం। ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥౧॥

✓ సహనా వవతు। సహనౌ భునక్తు। సహవీర్యం కరవావహై। తేజ
ధీత మస్తు మావిద్విషావహై। ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥౨॥

యశ్ఛందసా మృషభో విశ్వరూపః । ఛందోభ్యోధ్యమృతాత్సంబభూవ । సమేంద్రో మేధయా స్పృణోతు । అమృతస్య దేవధారణో భూయాసం । శరీరం మే విచర్షణం । జిహ్వా మే మధుమత్తమా । కర్ణాభ్యాం భూరి విశ్రువం । బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహితః శ్రుతం మే గోపాయ । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః .౩.

అహం వృక్షస్య రేరివా । కీర్తిః పృష్ఠం గిరే రివ । ఊర్ధ్వపవిత్రో వాజినీవ స్వమృత మస్మి । ద్రవిణగ్ం సవర్చసం । సుమేధాఽమృతోక్షితః । ఇతి త్రిశంకోర్వేదానువచనం । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః .౪.

పూర్ణమదః పూర్ణ మిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే । పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణ మేవావశిష్యతే । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః .౫.

ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణ శ్చక్షు శ్శ్రోత్ర మథోబల మింద్రియాణి చ సర్వాణి । సర్వం బ్రహ్మౌపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మామా బ్రహ్మ నిరాకరో దనిరాకరణ మస్త్వనిరాకరణం మేఽస్తు । తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః .౬.

వాఙ్మే మనసి ప్రతిష్ఠితా । మనో మే వాచి ప్రతిష్ఠితం । ఆవి రావీ ర్మ ఏధి । వేదస్య మ ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీః । అనేనాధీతే నాహోరాత్రా న్సం దధామి । ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మా మవతు । తద్వక్తార మవతు । అవతు మాం । అవతు వక్తారం । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః .౭.

ఓం భద్రం నో అపి వాతయమనః । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః .౮.

ఓం భద్రం కర్ణేభి శ్శృణుయామ దేవాః । భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః । స్థిరై రంగై స్తుష్టువాగ్ం సస్తనూభిః । వ్యశేమ దేవ హితం యదాయుః । స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవాః । స్వస్తినః పూషా విశ్వవేదాః । స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః । స్వస్తినో బృహస్పతి ర్దధాతు । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః .౯.

యో బ్రహ్మణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై తగ్ం హ దేవ మాత్మబుద్ధిప్రకాశం ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే । ఓం శాంతిః

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యాసంప్రదాయకర్తృభ్యో వంశఋషిభ్యో నమో గురుభ్యః ।

సర్వోపప్లవరహితః, ప్రజ్ఞాన ఘనః, ప్రత్యగర్థో, బ్రహ్మైవాహ మస్మి బ్రహ్మైవాహ మస్మి । అధీహి భో భగవః ॥

శ్లో॥ సదాశివసమారంభాం శంకరాచార్య మధ్యమాం,
అస్మ దాచార్య పర్యన్తాం వందే గురుపరంపరామ్ ॥

శ్లో॥ నారాయణం పద్మభువం వశిష్ఠం శక్తించ తత్పుత్రపరాశరంచ,
వ్యాసం శుకం గౌడపదం మహాన్తం గోవిన్దయోగీన్ద్ర మథాస్య శిష్యమ్ ॥

శ్రీదక్షిణామూర్తిస్తోత్రమ్.

శ్లో॥ శ్రీశంకరాచార్య మథాస్య పద్మపాదంచ హస్తామలకంచ శిష్యమ్,
తంతోటకం వార్త్తికకార మన్యా నస్మద్గురూ న్సంతత మానతోఽస్మి ॥

శ్లో॥ శ్రుతిస్మృతిపురాణానా మాలయం కరుణాలయమ్,
నమామి భగవత్పాదశంకరం లోకశంకరమ్ ॥

శ్లో॥ యదవిద్యావిలాసేన భూతభౌతికసృష్టయః,
తన్నామి పరమాత్మానం సచ్చిదానంద విగ్రహమ్ ॥

శ్లో॥ శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణం,
సూత్రభాష్యకృతౌ వన్దే భగవన్తౌ పునః పునః ॥

దక్షిణామూర్తిస్తోత్రమ్.

శ్లో॥ మౌనవ్యాఖ్యాప్రకటితపరబ్రహ్మతత్త్వం యువానం
వర్షిష్ఠాంతేవసదృషిగణై రావృతం జ్ఞాననిష్ఠైః,
ఆచార్యేంద్రం కరకలితచిన్ముద్ర మానందమూర్తిం
స్వాత్మారామం ముదితవదనం దక్షిణామూర్తి మీడే ౧.

శ్లో॥ విశ్వందర్పణదృశ్యమాననగరీతుల్యం నిజాంతర్గతమ్
పశ్యన్నాత్మని మాయయా బహి రివోద్భూతం యదా నిద్రయా,
యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మాన మేవాద్వయమ్
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౨.

శ్లో॥ బీజస్యాంత రివాంకురో జగ దిదం ప్రాఙ్నిర్వికల్పం పున
ర్మాయాకల్పితదేశకాలకలనావైచిత్ర్యచిత్రీకృతమ్,
మాయావీవ విజృంభయత్యపి మహాయోగీవ యః స్వేచ్ఛయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౩.

శ్లో॥ యస్యైవ స్ఫురణం సదాత్మక మసత్కల్పార్థగం భాసతే
సాక్షాత్తత్త్వమసీతి వేదవచసా యో బోధయత్యాశ్రితాన్,
యత్సాక్షాత్కరణా ద్భవే న్న పున రావృత్తి ర్భవాంభోనిధౌ
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౪.

శ్లో॥ నానాచ్ఛిద్రఘటోదరస్థితమహాదీపప్రభా భాస్వరమ్
జ్ఞానం యస్యతు చక్షురాదికరణద్వారా బహిస్స్పందతే,
జానామీతి త మేవ భాంత మనుభాత్యేత త్సమస్తం జగ
త్తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౫.

శ్లో॥ దేహం ప్రాణ మపీంద్రియా ణ్యపి చలాం బుద్ధించశూన్యం విదుః
స్త్రీబాలాంధజడోపమా స్త్వహ మితి భ్రాంతా భృశం వాదినః,
మాయాశక్తివిలాసకల్పితమహావ్యామోహసంహారిణే

దక్షిణామూర్తి స్తోత్రమ్.

తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౬.

శ్లో॥ రాహుగ్రస్తదివాకరేందుసదృశో మాయాసమాచ్ఛాదనా
త్సన్మాత్రః కరణోపసంహరణతో యోఽభూత్సుషుప్తః పుమాన్,
ప్రాగస్వాప్స మితి ప్రబోధసమయే యః ప్రత్యభిజ్ఞాయతే
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౭.

శ్లో॥ బాల్యాదిష్వపి జాగ్రదాదిషు తథా సర్వాస్వవస్థాస్వపి
వ్యావృత్తాస్వనువర్తమాన మహ మిత్యంతస్స్ఫురంతం సదా,
స్వాత్మానం ప్రకటీకరోతి భజతాం యో భద్రయా ముద్రయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౮.

శ్లో॥ విశ్వం పశ్యతి కార్యకారణతయా స్వస్వామిసంబంధత
శ్శిష్యాచార్యతయా తథైవ పితృపుత్రాద్యాత్మనా భేదతః,
స్వప్నే జాగ్రతి వా య ఏష పురుషో మాయాపరిభ్రామిత
స్తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౯.

శ్లో॥ భూరంభాంస్యనలోఽనిలోఽంబర మహర్నాథో హిమాంశుః పుమా
నిత్యాభాతి చరాచరాత్మక మిదం యస్యైవ మూర్త్యష్టకమ్,
నాన్యత్కించన విద్యతే విమృశతాం యస్మాత్పరస్మాద్విభో
స్తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే ౧౦.

శ్లో॥ సర్వాత్మత్వ మితి స్ఫుటీకృత మిదం యస్మా దముష్మింస్తవే
తేనాస్య శ్రవణా త్తదర్థమననా ద్ధ్యానాచ్చ సంకీర్తనాత్,
సర్వాత్మత్వమహావిభూతిసహితం స్యా దీశ్వరత్వం స్వత
స్సిద్ధ్యే త్తత్పున రష్టధా పరిణతం చైశ్వర్య మవ్యాహతమ్ ౧౧.

శ్లో॥ వటవిటపిసమీపే భూమిభాగే నిషణ్ణం
సకలమునిజనానాం జ్ఞానదాతారమారాత్,
త్రిభువనగురు మీశం దక్షిణామూర్తి దేవం
జననమరణదుఃఖచ్ఛేదదక్షం నమామి ౧౨.

శ్లో॥ చిత్రం వటతరోర్మూలే వృద్ధా శ్శిష్యా గురు ర్యువా,
గురోస్తు మౌనవ్యాఖ్యానా చ్ఛిష్యాస్తు ఛిన్నసంశయాః ౧౩.

శ్లో॥ అంగుష్ఠతర్జనీయోగముద్రావ్యాజేన సేవినామ్,
శ్రుత్యర్థం బ్రహ్మజీవైక్యం దర్శయ న్నోఽవతా చ్ఛివః ॥

శ్లో॥ సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్,
మన్నాథం పరమాత్మానం ప్రణతోఽస్మి సదాశివమ్ ॥

శుభమస్తు.

శ్రీమహాగణాధిపతయే నమః ।

శ్రీభువనేశ్వర్యై నమః ॥

శ్రీభగవద్గీతా

శాంకరభాష్యతత్త్వబోధిని

శ్రీభగవద్గీతాశాంకరభాష్యమ్.

శ్లో॥ నారాయణః పరోఽవ్యక్తా దండ మవ్యక్తసంభవమ్ ।
అండస్యాన్తస్త్విమే లోకా స్సప్తద్వీపాచ మేదినీ ॥

—♦శాంకరభాష్యతత్త్వబోధిని♦—

"ఉపాయోపేయభూతములగు (సాధనసాధ్యములగు) కర్మనిష్ఠ, జ్ఞాననిష్ఠ" అను రెండింటి నుద్దేశించి గీతాశాస్త్రము ప్రవృత్తమయ్యెను. అట్టి గీతాశాస్త్రమును వ్యాఖ్యానింపఁ దలఁచి భగవద్భాష్యకారులు తొలుత విఘ్నోపప్లవశాంతికై యాస్తిక వ్యవహారానుప్రాప్తమగు నిష్టదేవతా తత్త్వానుస్మరణరూపమంగళాచరణముం జేయువారై యితిహాసపురాణములకును, వ్యాకృతగీతాశాస్త్రమునకు నేకవాక్యత నంగీకరించుచు నంతర్యామివిషయకమగు నీశ్లోకము నుదహరించిరి.

ఇందలి నారాయణశబ్దము స్థూలదృష్టితో "ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపోవై నరసూనవః। అయనం తస్య తాః పూర్వం తేన నారాయణ స్స్మృతః" అను పౌరాణిక వచనానుసారము జలధశయనుండగు నారాయణుం దెల్పునదని కొందరు చెప్పుచున్నారు. సూక్ష్మదృష్టితోఁ బరికించువారు "నరశబ్దము చరాచరాత్మకములగు శరీరములను జెప్పుచున్నదనియు, వానియందు నిత్యసన్నిహితములగు చిదాభాసజీవులు "నారాః" అనఁబడుదురనియు, ఆజీవులకు "అయనఁ" ఆశ్రయము; అనఁగా: నియామకుఁడగు నంతర్యామి నారాయణుఁడు" అనియు జెప్పుచున్నారు. అట్టి నారాయణు నుద్దేశించియే "యః పృథివ్యాం తిష్ఠన్నంతరో యమయతి" అనునది మొదలగు నంతర్యామి

బ్రహ్మణమును, నారాయణమంత్రామ్నాయమును బఠింపఁబడుచున్నవి. కావునఁ నీ నారాయణశబ్దముచే గీతాశాస్త్రమువలన ప్రతిపాదింపఁబడు విశిష్టతత్త్వముఁ జెప్పబడుచున్నది.

కూటస్థము, అసంగము, అవిషయము, అద్వితీయము నగు పరతత్త్వమునకు మాయాసంబంధములేనిచో అంతర్యామిత్వము, శాస్త్రప్రతిపాద్యత్వమును సంభవములు కావు. కాన: శాస్త్రోదియం దనుస్మృతమగు తత్త్వము శబలబ్రహ్మమగును. అట్టి శబల దేవతాస్మరణమున నభీష్టఫలసిద్ధి కలుగనేరదని శంకింపరాదు.

కావుననే "పరోఽవ్యక్తాత్" అను విశేషణము విన్యసింపఁ బడినది. అవ్యక్త మన నవ్యాకృతమగు మాయ. దానికి పరమనఁగా "అక్షరాత్పరతః పరః" అను శ్రుతి సిద్ధమగు శుద్ధబ్రహ్మము. ఆశుద్ధబ్రహ్మమునకు మాయాసంబంధము నిజముగ లేకున్నను కల్పితమగు మాయాసంబంధమును బురస్కరించుకొని, అంతర్యామిత్వ శాస్త్ర ప్రతిపాద్యత్వము లూహింపఁ బడుచున్నవి. అందువలన నిచట శుద్ధపరదేవతాతత్త్వానుస్మరణమే సిద్ధమగును. కాన: నిష్టఫలప్రాప్తి కెట్టి యాటంకము లేదు.

"పై విశేషణవ్యాఖ్యానమువలన నవ్యక్తము ప్రకృతానుస్మృతమగు శుద్ధ బ్రహ్మముకంటె వ్యతిరిక్తమై యున్నదని నిరూపింపఁ బడుచున్నది. అది సాక్షిసిద్ధ (సాక్షివలన జీవానుభూత) మైనను ప్రమాణాంతర సిద్ధమగునా? " యను శంకకు సమాధానముగ "అండమవ్యక్త సంభవం" అని వివరింపఁబడినది.

అపంచీకృతపంచమహాభూతాత్మకమగు (తన్మాత్రస్వరూపమగు) హైరణ్యగర్భతత్త్వ మిచట నండమని చెప్పఁబడెను. ఆ యండము పూర్వోక్తావ్యక్తమువలన జనించెడిని. ఈ విషయము శ్రుతిస్మృతిసిద్ధము. కార్యమాత్రము సజాతీయకారణసాపేక్షమగుటంబట్టి యీయండరూపకార్యము సజాతీయకారణము నపేక్షించును. ఆ కారణము మాయాపదవాచ్యమగు నవ్యాకృతతత్త్వ మనక తప్పదు. కాన: నీ యవ్యక్తము కార్యలింగకానుమానసిద్ధమగునని గ్రహింపనగును.

పూర్వోక్తహైరణ్యగర్భతత్త్వము శ్రుతిస్మృతులచే సిద్ధించుచున్నను, అనుమాన ప్రమాణముచే గాని పరితోషము నందనేరని శుష్కనైయ్యాయికులం దనియించఁబూని "అండస్యాన్తస్త్విమేలోకా స్సప్తద్వీపాచ మేదినీ" అనిచెప్పుట యవసరమయ్యెను.

సప్తద్వీపవిశిష్టమేదినీస్వరూపములగు నీలోకము లాయండములోన నిమిడియున్నవని దీనియర్థము. ఇచట లోకశబ్దము పంచీకృతపంచభూతాత్మకమగు విరాట్టును

శాంకరభాష్యమ్‌:— (1) సభగవాన్ సృష్ట్వేదం జగత్తస్య చ స్థితిం చికీర్షుర్మరీచ్యాదీన్ అగ్రే సృష్ట్వా ప్రజాపతీన్ ప్రవృత్తిలక్షణం ధర్మం గ్రాహయామాస వేదోక్తం।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జెప్పుచున్నది. ఈవిరాట్టు కార్యమగును. కార్యము సజాతీయకారణసాపేక్షము గాన: సజాతీయకారణ మనుమేయమగుచున్నది. అట్టి కారణము విలక్షణమగు నీకార్యమునెడ హైరణ్యగర్భతత్త్వము దక్క వేఱొండు గాఁజాలదు. ఇట్లనుమానప్రమాణముచే సైతము హైరణ్యగర్భతత్త్వము సిద్ధించుచున్నది.

—:పర్యవసితార్థము:—

దృశ్యమానజగద్రూపకార్యమగు విరాట్టువలనఁ గారణమగు హిరణ్యగర్భతత్త్వ మూహింపఁబడుచున్నది. హైరణ్యగర్భాండమువలనఁ దత్కారణమగు మాయ యని పేర్కొనంబడు నవ్యక్త మనుమిత మగుచున్నది. అట్టి యవ్యక్తమునకు పరమాత్మ యతీతమనియు, కావుననే శుద్ధమనియు, ఆ శుద్ధబ్రహ్మమే స్వవిషయకాజ్ఞానద్వారమున నీ సకలలోకముల నుత్పాదించి, తనయందే యిమిడించుకొని యఖండైకసచ్చిదానందాత్మకమై తనమహిమయందే తాను నెలకొనియున్నది. అట్టి పరమాత్మ కల్పితమాయాసంబద్ధుఁడై యంతర్యామిత్వ, శాస్త్రప్రతిపాద్యత్వపురస్సరముగ ననుస్మృతుఁడగుచున్నాడు. కాన: ఇష్టఫలప్రదాత యీ గుఁగాకయని యాశయము.

(1) "భూదేవి ప్రార్థనము ననుసరించి పరమేష్ఠి ప్రార్థింప భూభారాపనయనార్థము దేవకీవసుదేవులకుఁ బుత్రుఁడై భగవంతుఁడగు వాసుదేవుఁ డుదయించెను. కావున: స్వప్రయోజనానురూపముగ నర్జునుని యుద్ధకర్మమునఁ బ్రోత్సహించుట భగవంతుని కవసరమయ్యెను. తత్ప్రసంగానుసారము నిష్ఠాద్వయ మక్షువదింపఁ బడెనే కాని యుపాయోపేయభావముచే నీశాస్త్రమున నానిష్ఠాద్వయ ముపదేశింపఁ బడుటలేదు." అని శకింపరాదు.

భగవదవతారప్రయోజనము ధర్మస్థాపనమే కాని భూభారహరణము కాదు. స్వభావానుసారముగ భగవంతున కదియే నిర్వర్తనీయమగుచున్నది. స్వప్రయోజనానుసారము ప్రకృతశాస్త్రమునక కధికారియగు నర్జునుని నిమిత్తముగాఁ జేకొని కర్మజ్ఞాననిష్ఠలను భగవంతుఁ డుపదేశింప నద్దానివలన భూభారపరిహార మానుషంగికముగ సిద్ధించుచున్నది. ప్రకృతోపదేశమువలన విశిష్టాధికారియగు నర్జునుని స్వధర్మప్రవృత్తి ప్రేరణద్వారమున జ్ఞాననిష్ఠ యందవతరింపఁ జేయుచు నధికారిసామాన్యమును సైతము నందవత

తతోఽన్యాంశ్చ సనకసనందనాదీ నుత్పాద్య నివృత్తిలక్షణం ధర్మం జ్ఞానవైరాగ్యలక్షణం గ్రాహయామాస।

(2) ద్వివిధోహి వేదోక్తో ధర్మః, ప్రవృత్తిలక్షణో, నివృత్తిలక్షణశ్చ। జగతస్థితికారణం ప్రాణినాం సాక్షా దభ్యుదయనిశ్శ్రేయసహేతు ర్యస్స ధర్మో బ్రాహ్మణాద్యై ర్వర్ణిభి రాశ్రమిభిశ్చ శ్రేయోర్థిభి రనుష్ఠీయమానో దీర్ఘేణ కాలే నానుష్ఠాతౄణాం

శాంకరభాష్యతత్త్వబోధిని—

రింపఁజేయుట యీగీతాశాస్త్రమున కుద్దేశము. కాన: ఇందు కర్మజ్ఞాననిష్ఠలు సాధనసాధ్యరూపమున విషయము లగుచున్నవి. కావునఁ బూర్వోక్తాశంకావకాశ మించుకయును లేదు. ఈవిషయమునే శ్రీమద్భాష్యకారులు, "సభగవాన్" అని ప్రారంభించి, "ఉపదిదేశ" అనుట యంతముగాఁగల గ్రంథముచే నుపపాదించుచున్నారు.

సర్వజ్ఞుఁడగు సర్వేశ్వరుండీ జంగమస్థావరాత్మక జగత్తును సృజించెను. తనచే సృజింపఁబడిన జగత్తునకు వ్యవస్థాపకుఁడు లేనియెడల నాజగత్తు సుస్థితమగుట దుర్ఘటము. తానే వ్యవస్థాపకుఁడైనచో వ్యవస్థితమగు జగత్తునందలి విషమభావమునుఁబట్టి యీశ్వరు నెడ వైషమ్యమును, జగత్తునందలి శోకబాహుళ్యమునుఁ బట్టి నిర్దయత్వమును నారోపితములు కావలసివచ్చును. కావున భగవంతుఁడు జగద్వ్యవస్థాపనార్థము ప్రవృత్తిరూపధర్మము నుత్పాదించెను. తాదృశధర్మము సాధ్యరూపమగుటంజేసి సాధకుఁడు లేనిచో నప్రవృత్తమగును గాన: తత్సాధకులగు మరీచ్యాదిప్రజాపతులను దొలుత సృజించి యీవేదోక్తధర్మమును వారి కుపదేశించెను.

ఇంతమాత్రమున నశేష జగద్వ్యవస్థాపనము సాధ్యము కానేరదు. పూర్వోక్తధర్మముచేఁ నియతమగు ప్రవృత్తిమార్గమున జగద్వ్యవస్థాపనము సాధింపఁ బడినను నివృత్తిమార్గమునఁ జేయఁదగు జగద్వ్యవస్థాపన మాధర్మముచేఁ జేయ నశక్యమగుటంజేసి నివృత్తిధర్మము నుత్పాదించి, పిమ్మట సనకసనందనసనత్కుమారసత్సుజాతులను సృజించి, జ్ఞానవైరాగ్యలక్షణమగు నానివృత్తిధర్మము నుపదేశించెను.

(2) "ధర్మవిషయమున వాదిభేదమునుఁబట్టి వివాదములు గనుపట్టెడివి. కాన: జగత్తుయొక్కస్థితికి హేతువగు ధర్మాంతరము సైతము సృజింపఁ దగియున్న" దని తలంపరాదు, ప్రాణుల యభ్యుదయ నిశ్శ్రేయసములకు సాక్షాద్ధేతువగునదియే ధర్మ మనఁబడును. జగత్తుయొక్కస్థితికి హేతువగు నావేదోక్తధర్మము ప్రవృత్తిరూపము, నివృత్తిరూపమును గాక వేఱొండు సంభవింపదు. అందుఁ బ్రవృత్తిరూపధర్మము సాక్షాదభ్యు

నాద్ధీయమానవివేకవిజ్ఞానహేతుకేనాధర్మేణాభిభూయమానేధర్మేప్రవర్ధమానే జగతః స్థితిం పరిపిపాలయిషుస్స ఆదికర్తా నారాయణాఖ్యో విష్ణుర్భౌమస్య

తత్త్వబోధినీ—

కను సత్త్వశుద్ధిద్వారమున జ్ఞానసాధనమై నిశ్శ్రేయసమునిడను హేతువగు నివృత్తిరూపధర్మము నిశ్శ్రేయసమునకు సాక్షాద్ధేతు వగుచున్నది. పూర్వో భ్యుదయనిశ్శ్రేయసహేతువగు నాధర్మద్వయము పురుషార్థాభిలాషులగు నెల్ల శ్రేయమగును. కాన: ననుష్ఠాతృనియమము సిద్ధింపదయ్యెను. అట్టియెడ బ్రాహ్మ శ్రమములకును, దదితరులకును బురుషార్థాభిలాష తుల్యమైనను శ్రుతిస్మృతిపర్యా నాయా వర్ణాశ్రమములకే యా యా ధర్మానుష్ఠాన మభిహితమగుటంబట్టి యను మము సిద్ధించుచునే యున్నది.

అట్టి నియమానుసారము శ్రేయోర్థులగు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర తను, ఆశ్రమములచేతను ప్రవృత్తినివృత్తిరూపధర్మద్వయ మనుష్ఠింపఁ బడు కృతత్రేతాద్వాపరావసానపర్యంత మనుష్ఠించుటచే గ్రమక్రమమున ననుష్ఠా మక్రోధాదు లుద్భవించుటంబట్టి వివేకవిజ్ఞాననాశహేతువగు నధర్మము ప్రబలి, శింప, నధర్మము క్రమక్రమముగాఁ బ్రవర్ధమానమయ్యెను. అట్టి యధర్మము ర్మిత జగముయొక్క మర్యాద నశించుచుండ జగత్స్థితికి హేతువగు మర్యా పఁ దలచి యాదికర్తయగు నానారాయణుండు బ్రాహ్మణత్వరక్షణార్థమై దేవకీ వసుదేవుని వలన స్వేచ్ఛానిర్మితంబగు మాయామయస్వరూపముతో చెను.

“యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత ! అభ్యుత్థాన మధర్మస్య త్మానంసృజామ్యహమ్” అను భగవద్వచనానుసారము వైదికధర్మద్వయరక్షణార్థమే డవతరించెనని స్పష్టముగాఁ గనఁబడుచుండ *బ్రాహ్మణత్వమును మాత్రము కావిర్భవించె ననుట బరమేశ్వరుఁడు విషమప్రవృత్తిగలవాఁడు గాఁడా? యని దు.

యాజనాధ్యాపనములు బ్రాహ్మణాధీనములగుటంబట్టి బ్రాహ్మణులు స్వకర్మ అట్టి బ్రాహ్మణుల నుపదేశకులుగ గ్రహించి క్షత్రియాదులు స్వవర్ణాశ్రమా యందు బ్రవర్తింతురు. బ్రాహ్మణులే స్వవర్ణాశ్రమాచారదూరులైనయెడ రున బురుగుపట్టిన చెట్టుయొక్క శాఖాదులు యథాస్థితియందుండని విధమున

బ్రహ్మణో బ్రాహ్మణత్వస్య రక్షణార్థం దేవక్యాం వసుదేవా దంశేన కిల సంబభూవ। బ్రాహ్మణత్వస్యహి రక్షణేన రక్షితస్స్యా ద్వైదికో ధర్మస్తదధీనత్వాద్వర్ణాశ్రమధర్మాణాం।

(3) సచ భగవాన్ జ్ఞానైశ్వర్యశక్తిబలవీర్యతేజోభి స్సదా సంపన్న స్త్రిగుణాత్మికాం వైష్ణవీం స్వాం మాయాం మూలప్రకృతిం వశీకృత్యాఽజోఽవ్యయో భూతానామీశ్వరో నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావోఽపి స న్స్వమాయయా దేహవానివ జాత ఇవచ లోకానుగ్రహం కుర్వన్నివ లక్ష్యతే।

(4) స్వప్రయోజనాభావేఽపి భూతానుజిఘృక్షయా వైదికం హి ధర్మద్వయ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

క్షత్రియాదు లుపదేశకులు లేమిం జేసి స్వవర్ణాశ్రమాచారాదుల యందుండ జాలరు. కానఁ బ్రథమమున రక్షణీయమగు బ్రాహ్మణత్వమును రక్షించినఁ దదుపదేశములవలన క్షత్రియాదులు స్వవర్ణాశ్రమాచారనిష్ఠులగుదురనియు, నందువలన వైదికధర్మరక్షణ మగునని యు, బ్రాహ్మణత్వరక్షణార్థము శ్రీకృష్ణజననమని నిర్ధారింపవలసియున్నది.

(3) భగవంతుఁడగు నారాయణునకు శరీరసంబంధమున్నను శరీరసంబంధము గల జీవులకువలె ననీశ్వరత్వము సంభవింపదు. ఏలయన: నారాయణుఁడు: – జ్ఞానము, ఈశ్వరత్వము, అర్థనిర్వర్తనసామర్థ్యము, బలము, (సహాయసంపత్తి) పరాక్రమము, అప్రధృష్యత్వము (ఇతరులచే పరిభవింపబడకుండుట) అను నీ యాఱు గుణములును గలవాడు. కాన శరీరసంబంధమున్నను నతనికి జీవులవలె ననీశ్వరత్వము ప్రాప్తింపదు.

"ప్రాజ్ఞుఁడెవఁడును ననర్థమును దెలిసికొని యనర్థమునఁ బ్రవేశింపఁడు గదా! నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుడును, స్వతన్త్రుఁడు నగు నీశ్వరుఁడనర్థరూపశరీరము నెట్లు గ్రహియించెను? అట్లనర్థరూపశరీరమును గ్రహించుటవలన నేమిప్రయోజనమని శంకింపరాదు.

శ్రీనారాయణుఁడు సత్త్వరజస్తమోగుణాత్మకమైనట్టియు, సర్వవ్యాపకమైనట్టియు, స్వాధీనమైనట్టియు, స్వకీయమగునట్టి, ప్రతిభాసరూపమగు, మాయ యనునట్టియు, నానావిధకార్యాకార పరిణామియగు, మూలప్రకృతిని స్వాధీనమొనర్చుకొని యెల్లపుడు నిత్యుడు, (కార్యాకారవిరహితుడు) శుద్ధుడు, (కారణరహితుడు) బుద్ధుడు, (జాడ్యరహితుడు) ముక్తుడు (అవిద్యాకామకర్మపారతంత్ర్యరహితుడు) నైనను తనమాయచే దేహవంతునివలె జన్మించినవానివలె లోకానుగ్రహమును చేయువానివలెఁ గానఁబడుచున్నాడు. పరమేశ్వరుని దేహాదులు వాస్తవికములుకావనియు, గల్పితములనియు గ్రహింపవలయును.

(4) "ప్రయోజన మనుద్దిశ్య న మన్దోఽపి ప్రవర్తతే" అను న్యాయానుసార

మర్జునాయ శోకమోహమహోదధౌ నిమగ్నా యోపదిదేశ గుణాధికైర్హి గృహీతోఽనుష్ఠీయమానశ్చ ధర్మః ప్రచయం గమిష్యతీతి।

(5) తం ధర్మం భగవతా యథోపదిష్టం వేదవ్యాసస్సర్వజ్ఞో భగవాన్గీతాఖ్యైస్సప్తభి శ్శ్లోకశతై రుపనిబబంధ॥

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

ముగ కృతకృత్యుఁడును, నాప్తకాముఁడును నగు పరమేశ్వరునకుఁ బ్రయోజనమేమియు లేకుండుటయు, నద్వైతవాదమున ననుగ్రహింపఁదగిన దేదియు గానరానందునను ధర్మద్వయోపదేశము లోకానుగ్రహబుద్ధితోడనే యొనరించెనని చెప్పుట యెట్లు సమంజస మగుననిన:—

స్వప్రయోజనము వాస్తవముగ లేకున్నను, తనకంటె నితరమగునది లేకున్నను గల్పితభేదముగల భూతములయందు దయ కలవాఁడై పరమేశ్వరుఁడు ప్రవృత్తి, నివృత్తిరూపధర్మద్వయమును శోకమోహమహోదధియందు మునిగియుండి కర్తవ్యము దోపక యాతురత బొందియున్న యర్జునున కుపదేశించెను. ఇట్టివార లనేకులుండ నర్జునున కేల యుపదేశింప వలయుననిన:— గుణాధికుల కుపదిష్టమై వారిచే గృహీతమగు ధర్మద్వయము వారలచే ననుష్ఠింపబడి యభివృద్ధిని పొందును. కాన: నీయర్జునుడే గుణాధికుడగుటంజట్టి యతనికి ధర్మద్వయము నుపదేశించెను.

(5) "బుద్ధో నామ్నా జినసుతః కీకటేషు భవిష్యతి" అను పురాణవచనానుసారము బుద్ధుడును భగవదవతారమే. అట్టి బుద్ధభగవానునిచే బోధింపబడిన ధర్మద్వయము ప్రామాణికులచే గ్రహింపఁ బడలేదు. ఆవిధమున భగవదవతారమగు శ్రీకృష్ణునిచే బోధింపఁ బడిన ప్రవృత్తినివృత్తిరూప ధర్మద్వయము పరిత్యజింపఁ దగినదే యగునని శంకింపరాదు.

బుద్ధుడుచెప్పిన ధర్మద్వయము శ్రుతివిరుద్ధం బగుటంజేసి శిష్టులు గ్రహింపరైరి. ఈధర్మద్వయము వేదోక్తంబగుటంజేసి ప్రామాణికగృహీతము. గాన: అర్జునునకు శ్రీకృష్ణుఁ డేక్రమము ననుసరించి యేధర్మద్వయ మునుపదేశించెనో యా క్రమము ననుసరించి యాధర్మద్వయమును బోధింప "కృష్ణద్వైపాయనం విద్ధి వ్యాసం నారాయణం ప్రభుమ్" అను స్మృత్యనుసారము సాక్షాన్నారాయణ స్వరూపుఁడైన సర్వజ్ఞుఁడగు వేదవ్యాసుఁడు గీత లను పేర నేడునూరుల శ్లోకములచే గ్రంథమును రచియించెను.

(6) తదిదం గీతాశాస్త్రం సమస్తవేదార్థసారసంగ్రహభూతం దుర్విజ్ఞేయార్థం। తదర్థావిష్కరణాయానేకై ర్వివృతపద, పదార్థ, వాక్యార్థ, న్యాయ మప్యత్యన్త విరుద్ధానేకార్థత్వేన లౌకికై ర్గృహ్యమాణ ముపలభ్యాహం వివేకతోఽర్థనిర్ధారణార్థం సంక్షేపతో వివరణం కరిష్యామి ॥

(7) తస్యాస్య గీతాశాస్త్రస్య సంక్షేపతః ప్రయోజనం పరం నిశ్శ్రేయసం సహేతుకస్య సంసార స్యాత్యన్తోపరమలక్షణమ్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(6) "ఈగీతాశాస్త్రము పౌరుషేయము. పౌరుషేయమునకు, మూలమగు వేదమును బట్టియే ప్రామాణ్య మంగీకరింపవలయును. అట్టివేదము గానరాదు. కాన నీగీతాశాస్త్రము ప్రమాణము కానేర" దని శంకింపరాదు.

ఈగీతాశాస్త్రము సమస్తవేదార్థసారసంగ్రహము కాన వేదమూలక మగుటచే ప్రమాణము. ఇట్టి గీతాశాస్త్రముయొక్క యర్థము మూలమాత్రముచే గ్రహింపశక్యముగాదు, దీనికిఁ బూర్వులు గొందరు (వృత్తికారాదులు) "పదచ్ఛేదః పదార్థోక్తి ర్విగ్రహో వాక్యయోజనా। ఆక్షేపోఽథ సమాధానం వ్యాఖ్యానం షడ్విధం మతమ్" అనున్యాయము ననుసరించి పదచ్ఛేదము, పదార్థోక్తి, విగ్రహము, వాక్యసమన్వయము, ఆక్షేపము, సమాధానరూపము నగు వ్యాఖ్యలను జేసియుండిరి. ఆవ్యాఖ్యానములు విరుద్ధమగు ననేకార్థములు గలవగుటచే యజ్ఞానులు విరుద్ధముగనే గ్రహించుచుండిరి. అట్టి విరుద్ధార్థగ్రహణమును మాన్పుటకు నేను విరోధములు లేకుండ స్పష్టముగ దెలియునటుల సంక్షేపముగ నీగీతాశాస్త్రమును వివరింతును.

(7) ఈగీతాశాస్త్ర మాప్తప్రణీతమైనను ప్రేక్షావత్ప్రవృత్త్యంగమగు విషయ, ప్రయోజన, సంబంధాధికారిరూపమగు ననుబంధచతుష్టయ మిందు కానరానందున నీగ్రంథము శాస్త్రముకానేరదు. కాన నిది వ్యాఖ్యానయోగ్యము కాదని తలంపరాదు.

ఈగీతాశాస్త్రమునకు సంక్షేపముగ (సంగ్రహముగ) ననఁగానేకవాక్యతచే నుత్కృష్టమగు నిశ్శ్రేయస్సు ప్రయోజనము.

నిశ్శ్రేయస్సనగా నిరతిశయసుఖావిర్భావ మనియు, నిశ్శేషముగ ననర్థవినాశ మనియు, నర్థద్వయము గ్రహింపనగును. అందెట్టి నిశ్శ్రేయస్సు ప్రాప్తించుననిన; మూర్ఛాస్వాపాదులయందుఁబునరావృత్తికి హేతువగు మూలావిద్యగలదు. అట్టిమూలావిద్యాసహితంబగు సంసారముయొక్క యత్యంతోపరమమగు నిశ్శ్రేయస్సు, నిరతిశయానందావిర్భావరూపము నగు నిశ్శ్రేయస్సును ప్రయోజనములు.

(8) తచ్చ సర్వకర్మసంన్యాసపూర్వకా దాత్మజ్ఞాననిష్ఠారూపా ద్ధర్మా ద్భవతి

(9) తథేమ మేవ గీతార్థధర్మ ముద్దిశ్య భగవతైవోక్తమ్ "సహి ధర్మస్సుపర్యాప్తో బ్రహ్మణః పదవేదనే" ఇత్యనుగీతాసు । తత్రైవచోక్తమ్ "నైవ ధర్మీ న చాధర్మీ న చైవ హి శుభా శుభీ । య స్స్యా దేకాసనే లీన స్తూష్ణీం కించి దచిన్తయన్" "జ్ఞానం సంన్యాస లక్షణమ్" ఇతిచ ।

శాంకరభాష్య తత్త్వబోధిని :—

(8) ఇట్టి నిశ్శ్రేయసము జ్ఞానసముచ్చితమగు కర్మవలనగాని, కేవలకర్మవలన గాని, ప్రాప్తింపనేరదు. వేలనిన: సర్వకర్మ సంన్యాసపూర్వకంబగు నాత్మజ్ఞాననిష్ఠా మాత్రమువలననే ప్రాప్తించును. అనఁగా సర్వకర్మసంన్యాసద్వారమునఁ బెక్కుసార్లనుష్ఠింప బడిన శ్రవణాదులవలననే జ్ఞాననిష్ఠసిద్ధించును. కర్మవలన చిత్తశుద్ధియు, చిత్తశుద్ధివలన వివిదిషయు, దానివలన వైరాగ్యము, తన్మూలమున శ్రవణాదులును వానివలన జ్ఞాననిష్ఠయును గలుగును. గానఁ గర్మము జ్ఞాననిష్ఠకు పరంపరయా కారణము.

(9) "యజ్ఞ దాన తపః కర్మ న త్యాజ్యం కార్యమేవ తత్" యజ్ఞ దాన తపో రూపకర్మలను వదలఁగూడదు. అట్టికర్మతప్పక చేయవలయునని యీగీత చెప్పుటవలన నిశ్శ్రేయస్సునకు కర్మసముచ్చితజ్ఞానముకారణ మగుననియు,సర్వకర్మసంన్యాసపూర్వకజ్ఞాన నిష్ఠామాత్ర మిందుఁ జెప్పబడలేదనియు శంకింపరాదు.

నిశ్శ్రేయస్సునుగూర్చి కారణమగు సర్వకర్మసంన్యాసపూర్వకజ్ఞాననిష్ఠామాత్రము నుద్దేశించి భగవంతుఁడగు శ్రీకృష్ణపరమాత్మ యనుగీతలయందు "బ్రహ్మయొక్క స్థానమగు నిశ్శ్రేయస్సునుఁబొందుటకు సర్వకర్మసంన్యాసపూర్వకమగు జ్ఞాననిష్ఠయొక్కటియే సమర్థమైనది" అనిచెప్పియుండెను. మఱియు నాయనుగీతలయందే యెవఁడు వాగాది బాహ్యకరణవ్యాపారశూన్యుఁడై, యంతఃకరణవ్యాపారశూన్యుఁడై (అనగా బాహ్యాభ్యంతరకరణవ్యాపారశూన్యుఁడై) కేవలబ్రహ్మమునందే అవస్థానము (బ్రహ్మరూపముగనవస్థితి) నొంది (యనఁగా నసంప్రజ్ఞాతసమాధినిష్ఠుఁడై) యుండునో వాఁడు ధర్మియుగాఁడు, నధర్మియుగాఁడు, శుభాశుభములు లేనివాఁడు (అనగా సర్వకర్మసంన్యాసపూర్వకాత్మజ్ఞాననిష్ఠామాత్రుఁడగు) నని చెప్పఁబడినది. "జ్ఞానము సర్వకర్మసంన్యాసరూప" మనియుఁగూడ నచ్చటనే వచింపబడెను. కాన సర్వకర్మసంన్యాసపూర్వకాత్మజ్ఞాననిష్ఠామాత్రముచేతనే మోక్షముప్రాప్తించును. "యజ్ఞదానతపఃకర్మ" అనువచనమున కర్థము ప్రకృతార్థమునకు విరోధములేకుండునట్లు యీగీతావాక్యవివరణమునందే చూపుదుము.

శాంకరభాష్యమ్ :—

(10) ఇహాపి చాన్తే ఉక్త మర్జునాయ:— "సర్వధర్మా న్పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ" ఇతి। (గీ-18-66-)

(11) అభ్యుదయార్థోపి యః ప్రవృత్తిలక్షణో ధర్మో వర్ణాశ్రమాంశ్చోద్దిశ్య విహిత స్స దేవాదిస్థానప్రాప్తిహేతు రపి స న్నీశ్వరార్పణబుద్ధ్యాఽనుష్ఠీయమాన స్సత్త్వశుద్ధయే భవతి ఫలాభిసంధివర్జితః। శుద్ధసత్త్వస్య చ జ్ఞాననిష్ఠాయోగ్యతాప్రాప్తిద్వారేణ జ్ఞానోత్పత్తి హేతుత్వేన చ నిశ్శ్రేయసహేతుత్వ మపి ప్రతిపద్యతే। తథా చేమ మేవార్థ మభిసంధాయ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(10) ఈవిషయ మనుగీతలయందే గాక యీ భగవద్గీతాశాస్త్రసమాప్తియం దుఁగూడ శ్రీకృష్ణభగవానుఁడు సర్వధర్మములను వదలి నన్నొకనినే శరణుఁజెందుమని చెప్పెను. (అనగా సర్వకర్మసంన్యాసపూర్వకాత్మజ్ఞాననిష్ఠామాత్రుఁడవుకమ్మని బోధించెను) కాన భగవద్గీత సర్వకర్మసంన్యాసపూర్వకజ్ఞాననిష్ఠామాత్రమువలననే మోక్షప్రాప్తి యని బోధించుచున్నదని గ్రహింపనగును. (విశిష్టాద్వైతులు చెప్పినట్లు కర్మసముచ్చిత జ్ఞానమువలన మోక్షము ప్రాప్తించునని కాని, తిలకుగారు చెప్పినటుల జ్ఞానసముచ్చిత మగు కర్మవలన మోక్షము ప్రాప్తించుననికాని బోధింపదని గ్రహింపవలయును.)

(11) ఈగీతాశాస్త్రమునందు యథోక్తజ్ఞానముమాత్రమే చెప్పఁబడుటలేదు. "కురుకర్మైవతస్మాత్త్వం" ఇత్యాదిస్థలములయందు కర్మనిష్ఠగూడ విధానముగాఁజెప్ప బడుచున్నది. అందువలన నిశ్శ్రేయసమునుగూర్చి కర్మకూడ కారణమనక తప్పదని శంకింప రాదు. అభ్యుదయార్థమగు ప్రవృత్తిరూపధర్మము కామనతో ననుష్ఠింపబడిన పక్షమున దేవాదిస్థానప్రాప్తికిహేతువగును. ఈశ్వరార్పణముగ ఫలనిరపేక్షులైయాకర్మనేయాచరించి నచో నట్టికర్మ సత్త్వశుద్ధికి హేతువై జ్ఞాననిష్ఠాయోగ్యతను గలిగించి క్రమముగ శ్రవ ణాదులయందు ప్రవృత్తినిఁజనింపజేసి జ్ఞానమును గలిగించును. దానివలన శ్రేయః ప్రాప్తి యగును.

కనుకనే "బ్రహ్మణ్యాధాయ కర్మాణి" తాను జేయుకర్మలను పరమేశ్వరార్ప ణముజేసి, "యోగినః కర్మ కుర్వన్తి సంగం త్యక్త్వాఽఽత్మశుద్ధయే" యోగులు (కర్మ నిష్ఠావరులు) అంతఃకరణపరిశుద్ధికొఱకు ఫలపరిత్యాగమొనరించి కర్మలను జేయుదురు. అని శ్రీకృష్ణుడు చెప్పియుండెను. కాన: ప్రవృత్తిమార్గముగూడ సత్త్వశుద్ధిద్వారమున

శాంకరభాష్యమ్ :—

వక్ష్యతి "బ్రహ్మ ణ్యాధాయ కర్మాణి" (-గీ-5-10-) "యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయె" (-గీ-5-11-) ఇతి ।

(12) ఇమం, ద్విప్రకారం ధర్మం నిఃశ్రేయసప్రయోజనం పరమార్థతత్త్వంచ వాసుదేవాఖ్యం పరం బ్రహ్మాభిధేయభూతం విశేషతోఽభివ్యఞ్జయ ద్విశిష్టప్రయోజన సమ్బన్ధాభిధేయవ ద్గీతాశాస్త్రమ్ । యత స్తదర్థే విజ్ఞాతే సమస్తపురుషార్థసిద్ధి రిత్యత స్త ద్వివరణే యత్నః క్రియతే మయా ॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

జ్ఞానమునకు హేతువగును. కాన: నీగీతలయందు "కురు కర్మైవ తస్మాత్త్వం" అనునది మొదలుగాగల స్థలములయందు ప్రవృత్తిమార్గ ముపదేశింపఁబడెను.

(12) "ఈద్వివిధమగు కర్మనిష్ఠ, జ్ఞాననిష్ఠ" యను ధర్మములు నిశ్రేయసమునకు హేతువులు. కాన: నిష్ఠాద్వయద్వారమున గీతాశాస్త్రమునకు నిశ్రేయసము (మోక్షము) ప్రయోజనము. గీతాశాస్త్రముచే జీవునకు పరమార్థతత్త్వమగు వాసుదేవుఁడను పరబ్రహ్మము చెప్పబడును. కాన విషయము పరబ్రహ్మము, గీతాశాస్త్రమునకు, నిశ్రేయసమునకు (మోక్షమునకు) నిష్ఠాద్వయద్వారమున సాధ్యసాధనభావము సంబంధము. పరమార్థతత్త్వమగు పరబ్రహ్మమునకు, గీతాశాస్త్రమునకు విషయవిషయిభావము (ప్రతిపాద్య ప్రతిపాదక భావము) సంబంధము. పరమపురుషార్థియగు జిజ్ఞాసువు అధికారి. కాన: నీగీతాశాస్త్రము విషయ, ప్రయోజన, సంబంధాధికారులగు ననుబంధచతుష్టయము కలది. అట్టి గీతాశాస్త్రార్థమును దెలిసికొనిన సమస్త పురుషార్థసిద్ధి కలుగుటంబట్టి యీగీతాశాస్త్రమును వివరింతును.

హరిః ఓం తత్సత్.

సంబంధగ్రంథము ముగిసెను.



శ్లో॥ సేనయో రుభయో ర్మధ్యే రథం స్థాపయ మేచ్యుత।
యావ దేతా న్నిరీక్షేఽహం యోద్ధుకామా నవస్థితాన్॥

ఓమ్

భగవద్గీతాసు

ప్రథమోఽధ్యాయః

ధృతరాష్ట్ర ఉవాచ:—

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః।
మామకాః పాణ్డవా శ్చైవ కి మకుర్వత సంజయ! ॥౧॥

పదవిభాగము:—

ధృతరాష్ట్రః—ఉవాచ । ధర్మక్షేత్రే—కురుక్షేత్రే—సమవేతాః—యుయుత్సవః—మామకాః—పాణ్డవాః—చ—ఏవ—కిం—అకుర్వత—సంజయ! ॥

ప్రతిపదార్థము:—

ధృతరాష్ట్రః=ధృతరాష్ట్రుఁడు; ఉవాచ=పలికెను; హేసంజయ!=ఓసంజయుడా!; ధర్మక్షేత్రే, ధర్మ= ధర్మమునకు, ధర్మజ్ఞానమునకును ; క్షేత్రే=అభివృద్ధికారణమైన ; కురుక్షేత్రే= కురుక్షేత్రమునందు; యుయుత్సవః= యుద్ధముచేయ నిచ్ఛ గలవారలై; సమేతాఏవ=కలిసికొనినట్టి;మామకాః= నాకొమరులగు దుర్యోధనాదులును;పాండవాః= పాంఁడురాజుకొమరులగు ధర్మరాజాదులును ; కిం=దేనిని; అకుర్వత=చేయుచుండిరి.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ధర్మరాజాదులు రాజసూయయాగానంతరమున దుర్యోధనాదులచే ద్యూతమున కాహ్వానింపఁబడి, కపటద్యూతమున రాజ్యము నోడిపోయి, పదురెండువత్సరము లరణ్యవాస మొనర్చి, పదమూఁడవ వత్సరమున విరాటుని కొలువు జేరి, యజ్ఞాతస్వరూపులై యా వత్సరమును గడిపిరి.

౧. వ శ్లోక వ్యాఖ్యావిశేషములు.

శంకరానందీయము:—

ఈగీతాశాస్త్రాధ్యయన, తదర్థగ్రహణ, తచ్ఛ్రవణజన్యజ్ఞాన, తత్ఫలప్రాప్తులయం దధికారిగఁ జేయఁబడిన యర్జునుని యందలి సదసద్వివేచనము, ఇహాముత్రఫలభోగవిరాగము, శమాదిషట్క సంపత్తి, ముముక్షు మొదలగు నధికారిలక్షణములను సూచించుటకుఁబ్రథమాధ్యాయ మారంభింపఁబడెను.

"ధర్మక్షేత్రే" ధర్మము ప్రధానముగాఁ గలదగుటచే— లేక, ధర్మమునిచ్చునదగుటచే— లేక ధర్మక్షయమునుండి రక్షించునదగుటచే ధర్మక్షేత్రము.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

తరువాత శ్రీకృష్ణభగవానుని ధృతరాష్ట్రుని కడకు అయిదు గ్రామములనైన నిమ్మని రాయబారము నంప దాని కంగీకరింపక సూదిమోపునంత భూమినైన నివ్వనను దుర్యోధనుని వాక్యములను విని, శ్రీకృష్ణుఁడత్యాగ్రహముతో వచ్చి, ధర్మరాజాదులకు జెప్పనది విని ధర్మరాజాదులు దుర్యోధనాదులను యుద్ధమున కాహ్వానించ యిరువురు కురుక్షేత్రమునందు యుద్ధసన్నద్ధులై యుండిరి.

ఇట "యుయుత్సవః" అనెడివిశేషణబలమున యుద్ధము నిశ్చితపూర్వమగుటచే "యుద్ధరంగసమేతులైన పాండవధార్తరాష్ట్రులేవిధముగ యుద్ధమును మొదలిడిరి?" అనిప్రశ్నింపవలయునుగాని "ఏమిచేసిరి?" అనిధృతరాష్ట్రుఁడు ప్రశ్నించుట యనుపపన్నమని శంకింపఁజనదు. ఏలన: "ధర్మక్షేత్రే" అనుటవలన క్షేత్రమహిమచే దుర్యోధనుడే స్వయముగ ధర్మరతుడై తత్పితృప్రమగు నర్ధరాజ్యమును పాండవుల కిచ్చియుండవచ్చును. లేక, ప్రవృద్ధధర్ముడై ధర్మజుఁడు స్వజనవధము నరకహేతువని యూహించి యుద్ధవిరతుఁడు కావచ్చును. లేక, అందఱును గలసి యుద్ధమునే చేయుచుండవచ్చును. కాన ననిశ్చితయుద్ధవిషయకవిశేషప్రశ్నమే యనుపపన్నము. కనుకనే "కిమకుర్వత" "ఏమిచేసిరి?" యని ప్రశ్నించుటయే యుపపన్నము.

భాష్యోత్కర్షదీపిక:—

"ధర్మక్షేత్రే" ధర్మాభివృద్ధికి గారణమగు "స్వీయధర్మమగు ధర్మయుద్ధమునేచేసిరా? లేక, అధర్మయుద్ధమునుజేసిరా?" అనుప్రశ్నము "ధర్మక్షేత్రే" అను విశేషణముచే బోధింపఁబడెను. "నావారగు దుర్యోధనాదు లధార్మికులగుటవలన ధర్మక్షేత్రమగుటంజేసి హింసాప్రధానమగు యుద్ధమునకనర్హమగు కురుక్షేత్రమునం దధర్మయుద్ధమును చేసెడివారైనను, పరమధార్మికులగు పాండవులు భీష్మపతనము నెట్లు జేసిరి?" అని సూచించుటకు "పాండవాః" అని చెప్పఁబడెను.

"పాండవుల బహువిధమగు జయ కారణమును ధృతరాష్ట్రుడు విని, స్వపుత్రరాజ్యచ్యుతి నాశంకించి "ధర్మక్షేత్రే" మొదలుకొని పూర్వయుయుత్సానుసారము యుద్ధమునే చేసిరా? లేక, శోక కారణముచే నపగతయుద్ధేచ్ఛులై కెలోండెద్దియేని చేసియుండిరా? అనిప్రశ్నించెను.

ఇట యుయుత్సానివృత్తికి భీమార్జునాదివీరపురుషనిమిత్తకమగు దృష్టభయము కారణము. "ధర్మక్షేత్రే" అనుటచే నదృష్టభయరూపకారణముగూడ సూచింపఁబడెను. ధర్మక్షేత్రమగు కురుక్షేత్రమందున్న పాండవులు వస్తుతః పరమధార్మికులుగాన నుభయపక్షహింసాకారణమగు నధర్మమునకు భీతిల్లి యుద్ధోపరతులైనచో, నాపుత్రులు ప్రాప్తరాజ్యులేయగుదురు. లేక, "స్వతః పాపులగు నాపుత్రులు ధర్మక్షేత్రమాహాత్మ్యముచే నిర్మలమనస్కులై, యనుతప్తులై, కపటోపాత్తమగు రాజ్యమును పాండవులకిచ్చినచో యుద్ధమును చేయనివారైనను మృతప్రాయులే యగుదురు," అను నీవిధమగు వికల్పకల్పనచే సంశయితుఁడై స్వపుత్రరాజ్యప్రాప్తికిని, పాండవరాజ్యప్రాప్తికిని దృఢతరోపాయమును గనుఁగొనఁజాలని ధృతరాష్ట్రుని యపరిమితోద్వేగమే యిటప్రశ్నబీజము" అని కొందరి (మధుసూదనసరస్వతి) యభిప్రాయము

కాని "అథ గావల్గణి ర్ధీమా న్సంగరా దేత్య సంజయః । ప్రత్యక్షదర్శీ సర్వస్య భూతభవ్యభవిష్యతః ॥ ధ్యాయతో ధృతరాష్ట్రస్య సహసోపేత్య దుఃఖితః । హతో భీష్మ శ్శాంతనవో భరతానాం పితామహః" అనునది మొదలుకొని "స శేతే నిహతో భూమౌ వాతరుగ్ణ ఇవ ద్రుమః" అనునది యంతముగా గల

శాంకరభాష్యతత్త్వబోధిని :—

అత్రాతి చర్మచక్షువులు లేమింజేసి ప్రజ్ఞాచక్షువగు ధృతరాష్ట్రుండు కురుక్షేత్రమునందు జరుగనున్న యుద్ధమును తెలిసికొనంగోరి తనకు హితమును గోరునట్టియు, సమీపమునందుండిన సంజయునిగూర్చి యిట్లు ప్రశ్నించెను.

సంక్షేపోక్తిపరమును, యుద్ధనిశ్చాయకము నగు పూర్వగ్రంథమునకు విరోధము వాటిల్లునుగాన పూర్వోక్తాభిప్రాయ ముపేక్షణీయము. ఈప్రశ్నము పూర్వగ్రంథావిరుద్ధముగ నేను నుడివినరీతిని నుపపన్న మగుచుండుటచే "సంక్షేపోక్తి పరమగు పూర్వగ్రంథమును వినియు మోహముచే విస్మృతినిం బొందిన ధృతరాష్ట్రుం డీవిధముగం బ్రశ్నించె" ననుటయు నసంగతము.

ఇట కురుక్షేత్రపదప్రయోగముచే "అవిముక్తం వై కురుక్షేత్రం" అనుటచే నవిముక్తక్షేత్ర ప్రతీతి గాకుండుటకు "ధర్మక్షేత్రే" అను విశేషణమని కొందరి (నీలకంఠుని) యభిప్రాయము. కాని ప్రస్తుతప్రసక్తమగు కురుక్షేత్రమునుండి తిరిగివచ్చిన సంజయునకు "ముక్తిక్షేత్రమునందెట్లు కలిసికొనిరి?" అను సంశయమే కలుగదుగాన నీయభిప్రాయముగూడ నసంగతమే యగును.

"భీష్మపతనముచే నీయుద్ధ మనర్థదాయకమని చెప్పిన నీవాక్యమునకు లెస్సగ జయము కలిగె"నని సూచించుటకు "సంజయ!" అని సంబోధించెను.

స్వాభిప్రాయము :—

వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పినట్లు వ్యాసమహాముని భారతేతిహాసమును రచించెను. అందు "హతో భీష్మ శ్శాంతనవో భరతానాం పితామహః" ఇత్యాది సంక్షేపోక్తిపరగ్రంథమును సంజయుండు ధృతరాష్ట్రునకుం జెప్పినట్లు వైశంపాయనుండు జనమేజయునకు సంగ్రహముగం జెప్పి, విపులముగం జెప్పనెంచి "ధృతరాష్ట్ర ఉవాచ" ఇత్యాదిగ్రంథమును జెప్ప మొదలిడెను. కనుకనే పైసంక్షేపోక్తిపరగ్రంథము జనమేజయునకు యుద్ధనిశ్చాయకముగాని; ధృతరాష్ట్రునకు యుద్ధనిశ్చయమును కలుగంజేయునదిగాదు. అందువలననే ధృతరాష్ట్రుడు యుద్ధసంశయితుండై యట్లు వికల్పముగం బ్రశ్నించె నను మధుసూదనసరస్వత్యభిప్రాయమే సమంజసము. భాష్యోత్కర్షదీపికాకారాభిప్రాయ మనుపపన్నమనియు మాయాశయము.

పరమార్థప్రపా :—

ఉభయసేనాసన్నాహసమయమున నాచార్య, గోత్ర, సుహృదాదివధాశంకచే "కులక్షయకృతం దోషం" "ఆచార్యా స్మాతులా న్భ్రాతౄన్" మొదలగు వాక్యములచే నిర్విణ్ణుండును, ఆవిధముగనే నిత్యానిత్యవస్తువివేకముచే స్వీయ (కృష్ణ) చరణైకశరణుండును, మఱియు "అపి త్రైలోక్యరాజ్యస్య" మొదలగువాక్యములచే నిహాముత్రఫలభోగవైరాగ్యవంతుడును, అట్లే "శిష్య స్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నం" అనుటచే గురుదైవతవాక్యవిశ్వాసముతో మోక్షార్థియునగు యర్జునునింగూర్చి వర్ణధర్మోచితకర్మోపదేశావసరము కలిగెను. ఆసమయముననే "న కాంక్షే విజయం కృష్ణ!" అనియు అట్లే "ఏతాన్న హంతు మిచ్ఛామి" అనియు, "శ్రేయో భోక్తుం భైక్ష్య మపీహ లోకే" ఇత్యాదివాక్యార్థపర్యాలోచనచే శ్రీకృష్ణభగవాను డర్జునుని జ్ఞానాధికారిగ నిశ్చయించి, స్వరూపమును (బ్రహ్మాత్మభావ [illegible]) [illegible] నుపదేశించెను

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఓసంజయా! ధర్మమునకు, ధర్మజ్ఞానమునకును నభివృద్ధికారణమగు కురుక్షేత్రమునందు యుద్ధము చేయ నిచ్ఛ గలవారై కలిసికొనిన నాకొమరులగు దుర్యోధనాదులును, పాండవులగు ధర్మరాజాదులు నేమి చేయుచుండిరి? ॥౧॥

సదానందీయము:—

ఈగీతాశాస్త్రాదిమశ్లోకమునందు రూపకప్రదర్శనము సేయఁబడెను. అదెట్లన:— కురువులనగా కరణములు (ఇంద్రియములు) వానికి క్షేత్రము దేహము. ఈదేహమే సర్వధర్మసాధకముగాన ధర్మక్షేత్రము. అదెట్లన:— శరీరసంబంధముచే ముముక్షువు లాత్మజ్ఞానరూపమగు పరమధర్మము నొందుచుండిరి. లేక, మోక్షైకలాభముచే సమస్తధర్మము లీశరీరమునందు నశించునుగాన ముముక్షువును శారీరకధర్మక్షయరూప కారణముచే రక్షించునదిగాన ధర్మక్షేత్రము. క్షేత్రములలో నుత్కృష్టమగు నీశరీరమునందు పరస్పర బాధ్య బాధక భావముతో రాగ వైరాగ్య సంతోష తృష్ణాదులు యుయుత్సువులై కలిసికొనియుండును. "మామకాః" నాయను భ్రాంతిని కలిగించునవిగానఁ గామక్రోధాదులు మామకము లనంబడును. కనుకనే మహామోహుని సంతాన మనియు. కూరములనియుఁ జెప్పనొప్పును. "పాండుః" అనగా శుద్ధియని యర్థము. తత్పుత్రులు "పాండవాః" పాండవులనంబడు. అనగా క్షమా, వైరాగ్య, సంతోషాదులు. వీరలు విద్యామయులగు సౌమ్యులు. ఇటఁ బ్రశ్నకుడు జాత్యంధుడగు ధృతరాష్ట్రుఁడు (అనగా విజ్ఞానచక్షూరహితుడగు ముముక్షువు) అని యర్థము. సంజయుఁడు (లెస్సగ నింద్రియములజయించినవాఁడగు జ్ఞాని) కథకుఁడు. ప్రశ్నకుఁడగు ముముక్షువు కథకుఁడగుజ్ఞానినిఁగూర్చి ధర్మక్షేత్రమగు నీశరీరమునందు మమకారాభినివేశకములు, యాసురప్రవృత్తులు నగు కామక్రోధాదులు, సాత్త్వికములు దైవప్రవృత్తులు నగు క్షమావైరాగ్యాదులు కలిసి సంఘర్షించుకొను సమయమున వేనిని ఎవ్వి జయింపగల్గును? అని ప్రశ్నించెనని యాశయము. ఇట ప్రశ్నార్థకముగనే "కిమకుర్వత" అని నుడువఁబడెను.

లేక; యిట ప్రశ్నకుడు మహామోహుడు "మామకములగు క్రోధాదులు, తద్విపక్షులు సాత్త్వికులునగు క్షమావైరాగ్యాదులు యుయుత్సువులై దేహమునందు సమావేశమై యెవ్వరిని యెవ్వి జయింపగలిగెను?" అని సర్వేంద్రియార్థసంబంధముకల (సర్వేంద్రియములను స్వాధీనమొనర్చుకొనిన) మనస్సును బ్రశ్నించెను. కనుకనే గ్రంథాంతమున ధృతరాష్ట్రునిఁగూర్చి "యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః" ఇత్యాదికముచే యోగీశ్వరుఁడగు శ్రీకృష్ణభగవానులు భక్తియోగాదులచే నేదేహదేవాలయమునందు సమారాధింపఁబడుచుండునో యచ్చట పార్థుఁడు (క్షమాదిదైవీసంపత్తి) ధనుర్ధరుఁడై (విజయసామగ్రికలవాఁడై) యుండునో ఆదేహమునందు "శ్రీః" మోక్షసాధనసంపత్తి మొదలగునవి నెలకొనియుండును. అని చెప్పఁబడెను. ఇటఁజెప్పఁబడిన యింద్రియవృత్తులే ఛాందోగ్యోపనిషత్తునందు దైవీవృత్తులుగాను, ఆసురీవృత్తులుగాను జెప్పఁబడినవి. స్వభావప్రవృత్తములు, శాస్త్రసిద్ధార్థప్రకాశనముచేఁ బరాభూతములగు నింద్రియవృత్తులే యాసురములనఁబడును. ఇవియే కామక్రోధాదులు. శాస్త్రానుసృతములై వెడలెడి యింద్రియప్రవృత్తులు దైవికములనఁబడును. ఇవియే శాంతిదాంత్యాదులు. అనాదికాలమునుండియు ప్రతిమానవదేహమునందును నీదేవాసురసమ్మేళనమై యుద్ధముజరుగుచుండును. ఈయుద్ధపర్యవసానవివిదిషయే యిట ప్రశ్నబీజము. ఈవివిదిషానివృత్తికొఱకు నీగ్రంథోపక్రమోపసంహారములు సమర్థములగుచున్నవి. కాన నిదియే వ్యాసభగవానుని తాత్పర్యము. ॥౧॥

సంజయ ఉవాచ:—

దృష్ట్వా తు పాండవానీకం వ్యూఢం దుర్యోధన స్తదా ।
ఆచార్య ముపసంగమ్య రాజా వచన మబ్రవీత్ ॥ ॥౨॥

పదవిభాగము:—

సంజయః — ఉవాచ ॥ దృష్ట్వా — తు — పాండవానీకం — వ్యూఢం — దుర్యోధనః — తదా — ఆచార్యం — ఉపసంగమ్య — రాజా — వచనం — అబ్రవీత్ ॥ ॥౨॥

ప్రతిపదార్థము :—

సంజయః=సంజయుడు ; ఉవాచ=సమాధానమును జెప్పెను. ॥ తదా=అట్టిసమయమున ; రాజా=ప్రభువగు ; దుర్యోధనః=దుర్యోధనుఁడు ; వ్యూఢం=గారుడాదివ్యూహముగఁ బన్నఁబడిన ; పాండవానీకం=పాండవసైన్యమును ; దృష్ట్వా=చూచి ; ఆచార్యం=ద్రోణాచార్యులను ; ఉపసఙ్గమ్య=కలిసికొని ; వచనం=వాక్యమును ; ఉవాచ=పలికెను.

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ప్రథమమున ధర్మరాజాదులు యుద్ధము నంగీకరింపమికి రెండుకారణములు. మొదటిది, భీష్మద్రోణకృపాచార్యాశ్వత్థామాదిమహావీరులచే వ్యాప్తమైయున్న మన సైన్యమును జూచునంతమాత్రముచేత భయము గలుగుట, రెండవది, ఉభయపక్షనాశనమూలకమగు పాపభయము.

—♦ ౧వ. అధ్యాయము — ౨వ. శ్లోకవ్యాఖ్యావిశేషములు. ♦—

మధుసూదనసరస్వతీయము♦—

ఓరాజా! "నీపుత్రుఁడు రాజ్యమును వారల కర్పించెనేమో" యని భీతిల్లవలదు. ఏమన? అందుకు మన దుర్యోధనుని దౌష్ట్యమే ప్రతిబంధకము. అని తెల్పుటకు "దృష్ట్వాతు" అనుశ్లోకమును మొదలిడెను.

"ధర్మక్షేత్రమునందు పాండవులకు దృష్టభయ మూహించుటకైనను లేదు. ఇక నదృష్టభయము మాత్ర మర్జునునకు జనించెను, అదియు శ్రీకృష్ణభగవానునిచేఁ దొలగింపఁబడెను. అని సూచించుటకు యీ శ్లోకమునందున్న "తు" అను శబ్దముచే పాండవుల యుత్కర్ష సూచింపఁబడెను.

ఆచార్యుని తనదగ్గరకు రప్పింపక తాను రాజైయుండియు "స్వయముగ నాచార్యుని సమీపించి" అనుటచే దుర్యోధనునకుఁ బాండవసైన్యదర్శనముచే భయము కలిగెనని సూచితమయ్యెను.

భయముచే స్వీయరక్షణనిమిత్త మాచార్యుని సమీపించినను యాచార్యునియందలి గౌరవప్రదర్శనవ్యాజమున భయమును కప్పిపుచ్చెనని రాజనీతికుశలత్వద్యోతకమగు "రాజా" అను పదముచే ధ్వనితమయ్యెను.

గీ॥ పశ్యైతాం పాండుపుత్రాణా మాచార్య! మహతీం చమూమ్।
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా ॥3॥

పదవిభాగము:—

పశ్య—ఏతాం—పాండుపుత్రాణాం—ఆచార్య—మహతీం—చమూమ్—వ్యూఢాం—ద్రుపదపుత్రేణ—తవ—శిష్యేణ—ధీమతా

ప్రతిపదార్థము:—

హేఆచార్య! = ఓగురువగు ద్రోణాచార్య! ద్రుపదపుత్రేణ = ద్రుపదరాజు కొమరుడును; తవ = నీయొక్క; శిష్యేణ = శిష్యుడునైన; ధీమతా = బుద్ధిమంతుఁడగు ధృష్టద్యుమ్నుచే; వ్యూఢాం = పన్నఁబడిన మహతీం = అనేకాక్షౌహిణీసంఖ్యాకమగు; పాండుపుత్రాణాం = ధర్మరాజాదులయొక్క; ఏతాం = మనసమీపమున తమబోటి మహాపురుషులను గూడ లెక్కజేయక నిలచియున్న యీ; చమూం = సైన్యమును; పశ్య = చూడుము.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈరెంటిలో నేకారణము చేతనైనను ధర్మరాజాదులు యుద్ధమును జాలించెదరా ? యనువిషయమును దెలిసికొనుటకు పుత్రప్రేమాకులుఁడగు ధృతరాష్ట్రునిచే చేయబడిన ప్రశ్నకు సంజయుఁడు సమాధానముఁ జెప్పుచున్నాడు.

పాండవులకెంతమాత్రము భయప్రసక్తియే లేదు. మఱియు నీకుమారుడగు దుర్యోధనునకే ధృష్టద్యుమ్నాదిమహారథికాధిష్ఠితమగు పాండవసైన్యమును జూచినతోడనే భయ మావిర్భవించెను. అట్టిభయము గలిగియు పరాక్రమవంతుఁడగుటంబట్టి యుద్ధప్రారంభ సమయమునందనకు శిక్షకుఁడు, రక్షకుఁడునైన ద్రోణాచార్యుని సమీపమునకు వినయపూర్వకముగ నేగి సర్థసహితమగు నొక వాక్యమును బలికెను. ॥౨॥

శంకరానందీయము:—

పాండవబలోత్కర్ష వర్ణనచే తనసైన్యమునకు శౌర్య, బల, పౌరుష, త్సాహోద్రేకములను వృద్ధిఁజేయుట కాచార్యుని సమీపించి వక్ష్యమాణవాక్యమును బలికెను.

సదానందీయము:—

ప్రియశిష్యులగు పాండవులతో యుద్ధముచేయుట కాచార్య డిచ్ఛగింపడేమో యను భయముచే నాచార్యుని ప్రోత్సహించుటకు సమీపించి యీవాక్యమును బలికెను.

భాష్యోత్కర్షదీపిక:—

"వీరశిరోమణియు, పరమకారుణికుఁడు నగు యర్జునుఁడు హింసాప్రధానమగు యుద్ధము నుండి విరతుఁడైనను భూభారసంజిహీర్షువగు శ్రీకృష్ణునిచే నుపదిష్టుఁడై తిరిగి యుద్ధమునే చేసెను. ధర్మరాజాదులు క్షాత్రధర్మకోవిదులగుటచే యుద్ధమును జేసిరి. ఇక నీవారగు దుర్యోధనాదులన్ననో క్రూరస్వభావులై యుద్ధమును" జేసిరి అని తెల్పుటకు "దృష్ట్వాతు" అను శ్లోకమును సంజయుఁడుపక్రమించెను. (ఈవ్యాఖ్యాత ప్రథమశ్లోక స్వీయవ్యాఖ్యానరీతిగ యుద్ధనిశ్చయముగల ధృతరాష్ట్రుఁడు జేసిన ప్రశ్నమునకు సమాధానముగ వ్యాఖ్యానించెను. ॥౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"పరసైన్యము గొప్పదైనను బరపక్షబలము నీసంబధమైనదని సూచించుచు ద్రోణాచార్యులకుఁ గోపోద్రేకముఁ గలిగింప దుర్యోధనుఁడిట్లు పలికెను. ద్రోణాచార్య! నీకుఁ బ్రబలశత్రువగు ద్రుపదరాజకుమారుండా నీకు శస్త్రాస్త్రవిద్యలయందును శిష్యుఁడు! అట్టివాడయ్యు నీయెదుట నిర్భయముగ నిన్నెదుర్కొన సైన్యమును వ్యూహముగఁ బన్ని నిలిచియుండ నెట్లు సహించుచుంటివి! దృష్టద్యుమ్నుచే వ్యూహితమైనట్టియు, తమబోట్లను లెక్కజేయక నిర్భయముగ నిలిచియున్న అనేకాక్షౌహిణీసంఖ్యాకమైన నీ పాండవసైన్యమును జూడుము. ॥3॥

—♦ 1వ. అధ్యాయము 3వశ్లోకవ్యాఖ్యావిశేషములు. ♦—

మధుసూదనసరస్వతీయము ♦—

ఓ యాచార్య! "నీబోటిమహానుభావులు సమీపవర్తులై యున్నను మిమ్ములను లెక్కింపక నిర్భీకముగ నిలిచియున్న యీ పాండవసైన్యమును చూడుము." అని పాండవస్నిగ్ధుఁడగు నాచార్యుడు వారితో యుద్ధము జేయఁడేమో యను సంశయముతో నాచార్యునకుఁగ్రోధోద్దీపనార్థమై పాండవకృతము, ఆచార్యవిషయకమునగు నవమానమును దుర్యోధనుఁడీశ్లోకమున సూచించెను.

"నేను శిష్యుఁడనగుటచే "చూడుము" అనిప్రార్థించుచుంటిని" అని సూచించుటకు "ఆచార్య" అని సంబోధించెను.

ఇట "తవ శిష్యేణ వ్యూఢాం" అనుటచే నీశిష్యునిచే వ్యూఢముగాన: ఈసేనను జయించుట నీకు సుకరము. కాబట్టి యుపప్రీతికార్యమని యూహింపఁజనదు. అని సూచితమైనది.

"ద్రుపదపుత్రేణ" అనుటచే క్రోధోద్దీపనార్థము ద్రుపదపూర్వవైరము సూచనము చేయఁబడెను.

"ధీమతా" అనుటచే "బుద్ధిమంతుఁడగు నీదృష్టద్యుమ్నుఁ డనుపేక్షణీయుడుసుమా" యని సూచితమయ్యెను.

లేక "హే పాండుపుత్రాణా మాచార్య"! ఓపాండవగురువా! అని సంబోధనముచే "వారలయం దధికానురాగవంతుడవగుటంజేసి వారలకే గురుఁడవు" అని సూచించెను.

"ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ" అనుటచే "నీశత్రుపుత్రుఁడును, త్వద్వధార్థసంజాతుడు నయ్యు నీచే నధ్యాపితుఁడయ్యె. ఇట్టినీమౌఢ్యమే నాకు మహానర్థకారణమయ్యె" అని సూచింపఁబడెను.

"శత్రువగు నీవల్లనే త్వద్వధోపయోగియగు యస్త్రవిద్య గ్రహింపఁబడెను. కనుకనే వీనిబుద్ధి శ్లాఘ్యము" అని "ధీమతా" అను విశేషణముచే సూచితమయ్యెను.

"ఈసేనాదర్శనముచే సానందము భ్రాంతచిత్తుఁడవగు నీకే కలుగును. కాన దీనిని నీవు చూడుము." అని యీవిధముగ నాసైన్యమును జూపుచు దుర్యోధనుఁ డాచార్యునకు నిగూఢమగు ద్వేషమును రగుల్గొలుపుచుండెను. కాన ధర్మక్షేత్రగతుఁడైనను దుష్టబుద్ధియగు నీకుమారుఁ డనుతప్తుఁ డెట్లగును? అని సంజయుఁడు ధృతరాష్ట్రునకు సూచించెనని యాశయము.

గీ ॥ అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాట శ్చ ద్రుపద శ్చ మహారథః ॥౪॥

గీ ॥ ధృష్టకేతు శ్చేకితానః కాశీరాజ శ్చ వీర్యవాన్ ।
పురుజి త్కుంతిభోజ శ్చ శైబ్య శ్చ నరపుంగవః ॥౫॥

గీ ॥ యుధామన్యు శ్చ విక్రాంత ఉత్తమౌజా శ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయా శ్చ సర్వ ఏవ మహారథాః ॥౬॥

పదవిభాగము:—

అత్ర -- శూరాః -- మహేష్వాసాః -- భీమార్జునసమాః -- యుధి -- యుయుధానః -- విరాటః -- చ -- ద్రుపదః -- చ -- మహారథః ॥౪॥ ధృష్టకేతుః -- చేకితానః -- కాశీరాజః -- చ -- వీర్యవాన్ -- పురుజిత్ -- కుంతిభోజః -- చ -- శైబ్యః -- చ -- నరపుంగవః -- ॥౫॥ యుధామన్యుః -- చ -- విక్రాంతః -- ఉత్తమౌజాః -- చ -- వీర్యవాన్ -- సౌభద్రః -- ద్రౌపదేయాః -- చ -- సర్వే -- ఏవ -- మహారథాః ॥౬॥

భాష్యోత్కర్షదీపిక:—

తనకు రక్షకుఁడు విద్యాశిక్షకుఁడు నగు నాచార్యుని సమీపించి నమస్కారపురస్సరముగ యుద్ధార్థము ప్రార్థించు దుర్యోధనునకు "లేక" అని మొదలుకుని తెలిపిన పై మధుసూధనసరస్వత్యభిప్రాయము ప్రకృతాసంగతము గాన నుపేక్షణీయము.

స్వాభిప్రాయము:—

దుర్యోధనుఁడాచార్యుని దనకభిముఖునిగ, పాండవులయెడ విముఖునిగ జేయనెంచెను. అందున స్వీయాభిముఖ్యసంపాదనార్థము నమస్కారపురస్సరముగ స్వయముగ నాచార్యుని సమీపించి విజ్ఞాపించుకొనెను. ఇకఁ బాండవవైముఖ్యసంపాదనార్థము పాండవకృతావమాననిరూపణమును, పాండవపక్షపాతుల యెడను, పాండవుల యెడను నాచార్యునకుగల ప్రియశిష్యత్వభ్రాంతియొక్క నిరసనమును జేయుట ప్రస్తుతప్రసక్తమగును. కనుకనే "నీశత్రుపుత్రునకు ప్రియశిష్యత్వభ్రాంతిచే స్వీయవధోపయుక్తమగు విద్య నుపదేశించి త్వత్పోషకుఁడ నగుటయే కాక శిష్యుఁడను గూడనగు నాకును, మీకును గూడ మహానర్థమును దెచ్చిపెట్టితిరి. కాన నిప్పుడైనను నీప్రియశిష్యత్వభ్రాంతిని విడువఁ బ్రార్థించుచున్నాఁడ" నను మధుసూదనసరస్వతీవ్యాఖ్యాపర్యవసితభావమువలన నాచార్యునకుఁ బాండవకృతావమాన, పూర్వవైరస్మృతులచే వారియెడ ప్రియశిష్యత్వభ్రాంతి తొలఁగి, పాండవవైముఖ్యము స్వాభిముఖ్యము కలుగునని దుర్యోధనుఁడూహించుట యసమంజసము కానేరదు. అట్లే ఏతదర్థద్యోతకముగ బలుకుటయు ప్రస్తుతప్రసక్తము కాకపోదు.

మఱియు స్వయముగ సమీపించి నమస్కారపురస్సరముగ ప్రహ్వీభూతశిష్యభావమును గార్యరూపముగఁ జూపుచు, "హే పాండుపుత్రాణా,మాచార్య" అని "నమమ". నాకు కావు. అను నర్థమును ధ్వనింపఁ జేసినంతమాత్రమున విచక్షణుఁడగు నాచార్యుఁడు "దుర్యోధనుఁడు నాకుశిష్యుఁడు కాఁడు పాండవులే ప్రియశిష్యులు" అని యథాశ్రుతార్థమునే గ్రహించు నేమోయని దుర్యోధనుఁడు సందేహింపవలె ననుటయు నసంగతము.

కాన: మధుసూదనసరస్వత్యభిప్రాయ ముపేక్షణీయము కాదని మా యభిప్రాయము. ॥3॥

ప్రతిపదార్థము:—

అత్ర= శత్రుభూతమగు నీసైన్యమునందు; శూరాః= స్వయముగ భయములేక శస్త్రాస్త్రములయందు నేర్పరులు; మహేష్వాసాః=గొప్పవిండ్లుగలవారు; యుధి=యుద్ధమునందు; భీమార్జునసమాః=ఎల్లరచేతను మహాపరాక్రమవంతులని కొనియాడబడుచున్న భీమార్జునులతో సమానమైన వారును గలరు; వారెవరనిన ? యుయుధానః= (విశేషేణ యుధ్యతీతి యుయుధానః) విశేషముగ యుద్ధముచేయు సాత్యకి; విరాటశ్చ= (శత్రూన్విశేషేణ రటయతీతి విరాటః) శత్రువులను విశేషముగ రోదనధ్వనిని చేయించు విరాటరాజును; మహారథః=మహారథికుఁడగు; ద్రుపదశ్చ= (ద్రుః=వృక్షః పదం=ధ్వజే చిహ్నం యస్య స ద్రుపదః;) వృక్షము ధ్వజమునందు చిహ్నగాగల ద్రుపదరాజును; ॥౪॥

ధృష్టకేతుః=ధృష్టకేతువు; చేకితానః=చేకితానుఁడును; వీర్యవాన్=పరాక్రమవంతుఁడగు; కాశీరాజః=కాశీరాజును; పురుజిత్= (యుద్ధే పురూ న్బహూ న్జయతీతి పురుజిత్) యుద్ధమునం దనేకులను జయించు పురుజిన్మహారాజును; కుంతిభోజశ్చ=(కుంతితండ్రియగు) కుంతిభోజుఁడును; నరపుఙ్గవః=నరశ్రేష్ఠుఁడగు; శైబ్యశ్చ=శైబ్యుఁడును. ॥౫॥

విక్రాంతః=పరాక్రమముగల; యుధామన్యుశ్చ = యుధామన్యువును; వీర్యవాన్=పరాక్రమముగల;ఉత్తమౌజాశ్చ=ఉత్తమౌజస్కుడును;సౌభద్రః=అభిమన్యుడును;ద్రౌపదేయాశ్చ=ఉపపాండవులును; సర్వఏవ=వీరందఱును; మహారథాః= మహారథికులు;॥౪,౫,౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఈధర్మరాజాదుల సైన్యమునందు భీమార్జునులకు సరివచ్చువారు, పిరికిపందలు కానివారు, గొప్పవిలుకాండ్రగు యుయుధాన, విరాట, ద్రుపదాది మహారథికులు గలరు . కాన నీసైన్యమెంతమాత్రము నుపేక్షింపవదగినది కాదు . ॥౪-౫-౬॥

—♦ 1వ. అధ్యాయము ౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు. ♦—

మధుసూదనసరస్వతీయము♦—

“ఒకద్రుపదపుత్రాధిష్ఠితమగుటచేతనే యీసైన్య మజేయమని శంకింపవలదు. మనసేనలలో నొక్కొక్కఁడైనను జయింప సమర్థుడు. ” అనిఅందువేమో ? అట్లు కాదు. మనప్రతిపక్షసేనయం దనేకులు మహారథులు యుద్ధమునందు భీమార్జనసములు కలరని వారలను వేర్వేఱుఁజెప్పుట కుపక్రమించెను.

భాష్యోత్కర్షదీపిక♦—

శత్రుసైన్యవిషయమై యనుపేక్షణీయత్వమను నిరూపించుటకు“అత్రశూరాః” అనిచెప్పమొదలిడెను.

ఇచట “మహారథః” అని ఏకవచన స్వారస్యముచే సన్నిహితుఁడగు ద్రుపదునకే విశేషణమగును. ఇదేతీరున ముందు “సర్వ ఏవ మహారథాః” అని బహువచనస్వారస్యమున సాత్యకి మొదలగువారలకు మహారథికత్వ మూహింపనగును.

సదానందీయము♦—

భీష్మపరిగణితులగుటచే సాత్యకి, విరాటు, ద్రుపదులకు “మహారథః” అనువిశేషణము వర్తించును॥౪॥

గీ॥ అస్మాకం తు విశిష్టా యే తా న్నిబోధ ద్విజోత్తమ! ।
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తా న్బ్రవీమి తే ॥౭॥

పదవిభాగము:—

అస్మాకం—తు—విశిష్టాః—యే—తాన్—నిబోధ—ద్విజోత్తమ!—నాయకాః—మమ—సైన్యస్య—సంజ్ఞార్థం—తాన్—బ్రవీమి—తే ॥౭॥

ప్రతిపదార్థము:—

హేద్విజోత్తమ!=ఓబ్రాహ్మణోత్తమ!; అస్మాకంతు=ఇఁక మనలో; యే=ఎవరు; విశిష్టాః=పరాక్రమాదిగుణమహత్తరులో; తాన్=వారలను; నిబోధ= తెలిసికొనుము; మమ=నాయొక్క; సైన్యస్య=సైన్యమునకు; యే=యెవరు; నాయకాః=నాయకులో; తాన్=వారలను; తే=నీకొఱకు; సంజ్ఞార్థం=గుర్తుకొఱకు; బ్రవీమి=చెప్పెదను;॥౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"ధర్మరాజాదుల బలము మహత్తరముగా నున్నదని తెలిసికొని భీతుడవైనట్లు పలుకుచుంటివి. అట్లైని నీయుద్ధము నందింత పట్టుదలయేల? ధర్మరాజాదులతో సంధి జేసికొను"మని యాచార్యుని కభిప్రాయము గలదేమోయని దుర్యోధనుఁడు తనకు గలిగిన భయమును కప్పిపుచ్చి, తనప్రౌఢిని వెలిబుచ్చుచు ద్రోణాచార్యునకిట్లు జెప్పఁదొడఁగెను.

నీవు బ్రాహ్మణులలో నుత్తముఁడవు. త్రైవర్ణికుల నీవు వృద్ధుఁడవు నగుటం జేసి నేను చెప్పఁబోవు విషయము నీకుఁదెలిసినను మన సైన్యమున నెవరు పరాక్రమశాలురో వారలను నీకొఱకు గుర్తునిమిత్తము చెప్పెదను తెలిసికొనుము. ॥౭॥

—♦ ౧వ. అధ్యాయము — ౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

భాష్యోత్కర్షదీపిక :—

అతిరథుడవగు నీకు మహారథులగు వీరలనంతఱను జయించుట సులభమని తెలిపి యాచార్యున కుత్సాహము పుట్టించుటకు పరసైన్యమునం దతిరథులున్నను వారలను గప్పిపుచ్చి మహారథికులనే జెప్పెను.

—♦ ౧వ. అధ్యాయము — ౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూధనసరస్వతీయము ♦—

ఈసమృద్ధమగు పరసైన్యమును జూచి భయమునొందితివా? అట్లైన వారితో సంధిని చేసుకొనరాదా? అను యాచార్యాభిప్రాయము నాశంకించుకొని "అస్మాకంతు" అని చెప్ప నారంభించెను. ఇట 'తు' శబ్దముచే లోనగలిగిన భయమును గప్పిపుచ్చుకొనుటకు స్వీయధార్ష్ట్యమును తెలిబుచ్చెను. స్వకార్యమునందాచార్యాభిముఖ్యమును సంపాదించుటకు "ద్విజోత్తమ!" అనిసంబోధించెను. ప్రియశిష్యులగు పాండవులసైన్యము "జూచుటతోడనేహర్షవ్యాకులితమానసు" డవగు నీవు స్వీయవీరులను మఱచిపోకుండుటకు నేనిట్లు చెప్పుచుంటినని తెల్పుటకు "సంజ్ఞార్థం" అనెను.

గీ॥ భవాన్భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః ।
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తి స్తథైవ చ ॥౮॥

పదవిభాగము:—

భవాన్—భీష్మః—చ—కర్ణః—చ—కృపః—చ—సమితింజయః—అశ్వత్థామా—వికర్ణః—చ—సౌమదత్తిః—తథా—ఏవ—చ ॥౮॥

ప్రతిపదార్థము:—

భవాన్=నీవును; భీష్మశ్చ=భీష్ముఁడును; కర్ణశ్చ=కర్ణుఁడును; కృపశ్చ=కృపాచార్యుఁడును; సమితింజయః=శత్రుసంఘమును జయించునట్టి; అశ్వత్థామా=అశ్వత్థామయు; వికర్ణశ్చ=వికర్ణుఁడును; తథైవ=అటులనే; సౌమదత్తిశ్చ=భూరిశ్రవస్సును. ॥౮॥

లేక దుర్యోధనునకు ధార్ష్ట్యమును నిరూపించెడి పక్షమున "బ్రాహ్మణుఁడ వగుటంజేసి యుద్ధాకుశలుఁడవు గాన నీవు యుద్ధవిముఖుఁడ వైనను భీష్మాదిక్షత్రియశ్రేష్ఠు లుండుటంజేసి నాకేమియుఁ గొఱఁత లేదని తెల్పుటకు "ద్విజోత్తమ" అని సంబోధించెను.

స్వీయాభిప్రాయము:—

ఈశ్లోకమునకు ముందున్న "భవాన్భీష్మశ్చ" అను శ్లోకమున ప్రప్రథమమున ద్రోణుని తరువాత కృపాశ్వత్థామలను యుద్ధవిశారదులుగఁ బరిగణింపఁబోవు దుర్యోధనుఁడు దుష్టుఁడైనను రాజనీతికోవిదుఁ డగుటంజేసి "లేక" అని మొదలుకొని పైఁజూపిన మధుసూదనసరస్వత్యభిప్రాయానుసారము "ద్విజోత్తమ" అని సంబోధించెననుట యుత్తరగ్రంథవిరుద్ధముగాన యుపేక్షణీయము.

తత్త్వప్రకాశిక:—

"ద్విజోత్తమ" అనునది స్తుతిబోధకమైనను "నీవు యుద్ధమును జేయనిచో నీబ్రాహ్మణోత్తమత్వము "బ్రాహ్మణో భోజనప్రియః" అను న్యాయానుసారము భోజనప్రియత్వమాత్ర పర్యవసాయియే యగును" అను గూఢార్థమును ధ్వనింపఁజేయును.

—♦ ౧వ. అధ్యాయము — ౮వశ్లోక వ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము ♦—

పూర్వశ్లోకమునందుఁ జేసిన ప్రతిజ్ఞ ననుసరించి యీశ్లోకమునందు ద్రోణ, భీష్మ, కర్ణ, కృపాచార్యులను దన సైన్యము నందు విశిష్టులుగను అశ్వత్థామ వికర్ణ భూరిశ్రవసులను నాయకులుగను నిరూపించెను. కర్ణానంతరస్వీయపరిగణనముచే కృపాచార్యుఁడు కోపగించునేమో యను భయమునఁ దన్నివారణార్థము కృపాచార్యునకు "సమితింజయః" అను విశేషణమును విన్యసించెను.

భాష్యోత్కర్షదీపిక ♦—

కర్ణపరిగణనానంతరము తమ్ము లెక్కించుటంజేసి కృపాశ్వత్థామలకుఁ గోపము రాకుండుటకై మధ్యమణిన్యాయముగ నిద్దరకు వర్తించునట్లు "సమితింజయః" అను విశేషణమును విన్యసించెను.

గీ ॥ అన్యేచ బహవ శ్శూరా మదర్థే త్యక్తజీవితాః ।
నానాశస్త్రప్రహరణా స్సర్వే యుద్ధవిశారదాః ॥౯॥

పదవిభాగము:—

అన్యే—చ—బహవః—శూరాః—మదర్థే—త్యక్తజీవితాః—నానాశస్త్రప్రహరణాః—సర్వే—యుద్ధవిశారదాః ॥౯॥

ప్రతిపదార్థము:—

అన్యేచ=ఇతరులు; బహవః=అనేకులు; శూరాః=శూరులు; మదర్థే=నానిమిత్తము; త్యక్తజీవితాః=త్యక్త=విడచిపెట్టబడిన; జీవితాః=జీవనముకలవారు; సర్వే=అందరును; నానాశస్త్రప్రహరణాః=అనేకశస్త్రములు ప్రహరణసాధనముగాగలవారు; యుద్ధవిశారదాః=యుద్ధ=యుద్ధమునందు; విశారదాః=నేర్పరులు. ॥౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

తనభయము పోవుటకై దుర్యోధనుడు తనసైన్యమునందుఁగల మహావీరులను లెక్కింప మొదలిడెను. మనసైన్యమునఁ దమరు, భీష్ముడును, కర్ణుండును, అశ్వత్థామయు వికర్ణుడును, భూరిశ్రవస్సుయు, కలరు. ఇంతమాత్రమే కాదు. ఇంక నసంఖ్యాకులగు శూరులు నానిమిత్తము ప్రాణత్యాగము సేయుటకు సిద్ధముగానున్నారు. వీరందఱుననేక(శస్త్రాస్త్ర) భిండివాల తోమరముసలముద్గరాదిప్రహరణసాధనములు గలవారు. ఎన్నిసాధనములున్న వానిని వినియోగించు శక్తిలేనిచో యవియన్నియు నిష్ఫలములు కాదా! యని శంకింపరాదు. వీరందరు యుద్ధమునందాఱితేఱినవారు కాన మనకెంతమాత్రము భయము లేదు. ॥౮-౯॥

—♦ ౧వ. అధ్యాయము — ౯ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము ♦—

“సింధురాజు, జయద్రథుఁడు మొదలగువారు కలరుకదా! వారుమాత్రము నాయకులుగారా? నీచేఁ బూర్వబరిగణితులగు వీరే నాయకులా?” అని యాచార్యుఁడాశంకించునని యా యాశంకకు సమాధానముగ నీశ్లోకమును జెప్పుచున్నాఁడు. శల్య, కృతవర్మప్రభృతులు, నాప్రయోజనమునిమిత్తమై జీవితమును గూడ విడుచుటకు సిద్ధముగా నున్నారని భావము. “త్యక్తజీవితాః” అనుటచే దనయందు వారలకుఁ గల యనురాగము సూచించబడెను. మఱియు నట్లే “నానాశస్త్రప్రహరణాః” “సర్వే యుద్ధవిశారదాః” అను విశేషణములచే తన సైన్యబాహుళ్యము, ఆసైన్యమునకు దనయందుగల భక్తి, వారి శౌర్యము, యుద్ధోద్యోగము, యుద్ధకౌశలము సూచింపఁబడెను.

భాష్యోత్కర్షదీపిక♦—

శత్రురాజులు “మహేష్వాసాః” గొప్పధనుస్సులు గలవారు. అని పూర్వమందు జెప్పి స్వీయపక్షరాజులు “నానాశస్త్రప్రహరణాః” నానావిధములగు శస్త్ర, ఖడ్గాదులు, “ప్రహరణాః” గదాదులు కలవారయని చెప్పుటచే తనవారి సముత్కర్ష చూపఁబడెను.

గీ॥ అపర్యాప్తం త దస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ ।
పర్యాప్తం త్విద మేతేషాం బలం భీమాభిరక్షితం ॥ ॥౧౦॥

గీ॥ అయనేషు చ సర్వేషు యథాభాగ మవస్థితాః ।
భీష్మ మేవాభిరక్షన్తు భవన్త స్సర్వ ఏవ హి ॥ ॥౧౧॥

పదవిభాగము :—

అపర్యాప్తం--తత్--అస్మాకం--బలం--భీష్మాభిరక్షితం--పర్యాప్తం--తు--ఇదం--ఏతేషాం--బలం--భీమాభిరక్షితం ॥ ॥౧౦॥

అయనేషు--చ--సర్వేషు--యథాభాగం--అవస్థితాః--భీష్మం--ఏవ--అభిరక్షంతు--భవన్తః--సర్వే--ఏవ--హి ॥ ॥౧౧॥

ప్రతిపదార్థము :—

అస్మాకం=మనసంబధమై, తత్=పదునొకండక్షౌహిణులగు ; బలం=సైన్యము ;భీష్మాభిరక్షితం=భీష్మ=భీష్మునిచేత;అభిరక్షితం=రక్షింపఁబడినదై ;పర్యాప్తం=శత్రువులను జయించుటయందు సమర్థమైయున్నది ; ఏతేషాం=ఈధర్మరాజాదులయొక్క ; ఇదం=ఈయేడు అక్షౌహిణుల సైన్యము ; భీమాభిరక్షితం=భీమునిచే రక్షింపఁబడినదై ; అపర్యాప్తం=మనలను జయించుటకు సమర్థము కాదు . ॥౧౦॥

లేక :— తత్=ఆ; అస్మాకం=మనసంబధమగు ; బలం=బలము ; భీష్మాభిరక్షితం=భీష్మునిచేరక్షింపఁబడినదై ; అపర్యాప్తం=అసంఖ్యాకమైనది; లేక, పరులచేజయించుటకు శక్యమైనది కాదు ; లేక, పరులచే క్షోభపెట్టబడుటకుశక్యమైనదికాదు; ఏతేషాం=ఈపాండవులదైన ; ఇదం=ఈ; బలం=బలము ; భీమాభిరక్షితం=భీమునిచేరక్షింపఁబడినదై; పర్యాప్తం=ఏడక్షౌహిణుల మాత్రమే ; లేక, మనలచే జయింపబడుటకు సమర్థమైనది; లేక, మనసైన్యముచే క్షోభపెట్టఁబడుటకు సమర్థమగుచున్నది. ॥౧౦॥

సర్వఏవ=సమస్తమైన ; భవన్తోహి=తామందరు ; సర్వేషు=సమస్తమైన; అయనేషు=అయనములయందు (అనగా యుద్ధప్రారంభసమయమున ప్రధాననాయకు లేయే స్థలములయందుండవలెనో నాయాస్థలములయందు ;) యథాభాగం=ఎవ్వరికి యేయే స్థానములు నియమితములో యాయాస్థానములయందు ; అవస్థితాః=ఉన్నవారలై ; భీష్మమేవ=భీష్మునినే ; అభిరక్షన్తు=అంతటను రక్షింతురుగాక .

శాంకరభాష్యతత్త్వబోధిని :—

మనబలము పదునొకొండక్షౌహిణులసైన్యము. ఉత్కృష్టమహిమగల సూక్ష్మబుద్ధియగు భీష్మునిచే రక్షింపఁబడుటచే ధర్మరాజాదులను జయించుటకు సమర్థమైనది.

ధర్మరాజాదుల బల మేడక్షౌహిణుల సైన్యము. స్వల్పమైనది. చపలబుద్ధిగల భీమునిచే రక్షింపబడుచున్నది గాన మనలను జయించుటకు సమర్థమైనది కాదు.

మనసైన్యము అసంఖ్యాకమైనది. మఱియు యుద్ధము నందలినైపుణ్యము గలిగినట్టియు, సూక్ష్మబుద్ధిగల భీష్మునిచే రక్షింపఁబడు చున్నది. కాన మనసైన్యమును జయించుటకు ధర్మరాజాదుల సైన్యము సమర్థమైనది కాదు. ధర్మరాజాదులసైన్య మల్పసంఖ్యాకము. పాండవులసైన్యము చపలబుద్ధియు, దుర్బలుడునగు భీమునిచే రక్షింపఁబడుచున్నది. కాన మనసైన్యము ధర్మరాజాదులసైన్యమును జయించుటకు సమర్థమైనది. ॥౧౦॥

మనసర్వసైన్యమున కధిపతి భీష్ముడు. కాన నాభీష్ముని రక్షించిన మనలను రక్షించుకొనిన వారల మగుదుము. కావునఁదామందఱు దత్తన్నియతస్థానములందుండి సేనాధిపతియై సేనామధ్యముననున్న భీష్ముని రక్షింతురు గాక. ౧౧

—౧వ. అధ్యాయము—౧౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము:—

"అస్మాభిః భీష్మః య త్పాండవసైన్యనివృత్త్యై అభిరక్షితః తత్ భీష్మాభిరక్షితం"

మనలచే భీష్ముఁడే పాండవసైన్యనివృత్తికొఱకు రక్షింపఁబడుచుండునో అట్టి పాండవసైన్యము మనలను జయించుటకు సమర్థమైనది కాదు. "తైః భీమః య ద్ధార్తరాష్ట్రసైన్యనివృత్త్యై అభిరక్షితః తత్ భీమాభిరక్షితం" వారలచే నే మనసైన్యనివృత్తికొఱకు భీముఁడు పాండవులచే రక్షింపబడుచుండెనో యట్టి మనసైన్యము వారలను పరిభవించుటకు సమర్థము. మలనను జయించుట కత్యంతదుర్బలహృదయుఁడగు భీముని రక్షించుచుండుటం జేసి పాండవసైన్యమునకు నే నెంతమాత్రము జంక నని యాశయము. అట్లైనను కర్తవ్యశేషమున్న దని దెలుపుట కిట "తు" శబ్దము ప్రయోగింపఁబడెను.

శ్రీధరీయము:—

"తత్" అట్టి వీరపురుషాధిష్ఠితమైనను, భీష్మాభిరక్షితమైనను మన బలము వారలను జయించుట కసమర్థమైనది. "ఇదంతు" ఈ యల్పసంఖ్యాకమగు వారిసైన్యము భీమాభిరక్షితమైనను మనలను జయించుటకు సమర్థమైది. ఎలన? భీష్ము డుభయపక్షపాతి గావునను, భీముఁ డేకపక్షపాతిగావునను ఇట్లు తోచుచున్నదని యభిప్రాయము.

॥ ౧౦ ॥

శ్లో॥ తస్య సంజనయ న్హర్షం కురువృద్ధః పితామహః।
సింహనాదం వినద్యోచ్చైః శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్॥ ||౧౨||

పదవిభాగము:—

తస్య—సంజనయన్—హర్షం—కురువృద్ధః—పితామహః—సింహనాదం—వినద్య—ఉచ్చైః—శ్శంఖం—దధ్మౌ—ప్రతాపవాన్॥ ||౧౨||

ప్రతిపదార్థము:—

ప్రతాపవాన్=ప్రతాపవంతుడును; పితామహః=తాతయు; కురువృద్ధః=కురువంశరాజులయందు వృద్ధుడును నగు భీష్ముడు; తస్య=తాను ప్రభువైనను ద్రోణాచార్యుని సమీపమునకేగి భీతుడై యేమేమో పలుకుచున్న దుర్యోధనునకు; హర్షం=సంతోషమును (శత్రువులను జయించుటచేదనకు ప్రాప్తించు విజయము వలనఁగలుగు సంతోషమును;) సంజనయన్=పుట్టించుచు; ఉచ్చైః=గట్టిగ; సింహనాదం=సింహనాదమును; వినద్య=పలికి; శంఖం=శంఖమును; దధ్మౌ=పూరించెను. ||౧౨||

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇవ్విధమున భీతుఁడై ద్రోణాచార్యునివద్ద నేమేమో మాటలాడుచున్న దుర్యోధనునకుఁ బ్రతాపశాలియు, కురువృద్ధుడును, తాతయు, నగు భీష్ముఁడు శత్రువులను జయించి సంతోషింపఁజేయుటకై గట్టిగ సింహనాదమునుజేసి శంఖమును పూరించెను. ||౧౨||

—♦౧వ అధ్యాయము—౧౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము♦—

"ఈదుర్యోధనుఁడు స్తుతించుగాక, లేక, నిందించుగాక వీరినిమిత్త మీశరీరత్యాగ మవశ్య కర్తవ్యము కదా" యని యూహించి భీష్ముఁడాదుర్యోధనున కుత్సాహ జనకమగు నట్లు సింహనాదమును జేసి శంఖమును పూరించెనని యాశయము. ఇట దుర్యోధనుఁడు పరసైన్యనిరీక్షణముచే భీతిలుటను, అవిధముగ భయభ్రాంతుఁడగు దుర్యోధనుని విషయమై యాచార్యుఁ డుపేక్షించుటను గమనించె నని దెల్పుటకు "కురువృద్ధః" అనియు, అట్టి దుర్యోధనుని విషయమైయుపేక్షింపలేదని దెల్పుటకు "పితామహః" అనియు శత్రుభయంకరమగు నట్లు సింహనాదమును జేసె నని తెల్పుటకు "ప్రతాపవాన్" అనియు భీష్మునకు విశేషణత్రయవిన్యాసము చేయఁబడెను. || ౧౨ ||

భాష్యోత్కర్ష దీపిక♦—

"భీష్మునే మీరందరు ప్రధానముగా రక్షింపవలెను. అయనను రక్షించినచో మీరందరు సురక్షితులై యుండగలరు" అని దుర్యోధనుడు చెప్పినతోడనే ద్రోణాచార్యులు భీష్మునికంటె దన యప్రాధాన్యమును దెలిసికొని తూష్ణీంభూతుడయ్యెను. అట్టి ద్రోణుని గని ఖిన్నుడైనట్టియు తనయందత్యంతము భక్తియుక్తుడైన దుర్యోధనుని జూచి భీష్ముడు దుర్యోధనునికి హర్షోత్పాదనార్థమై ప్రవర్తించెనని చెప్పుట కీశ్లోకమ్ము జెప్పుచున్నాడు. ||౧-

గీ॥ తత శ్శంఖా శ్చ భేర్య శ్చ పణవానకగోముఖాః ।
సహ సైవాభ్యహన్యన్త స శబ్ద స్తుములో౽భవత్ ॥ ॥౧౩॥

గీ॥ తత శ్శ్వేతై ర్హయై ర్యుక్తే మహతి స్యన్దనే స్థితౌ ।
మాధవః పాండవ శ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥ ॥౧౪॥

పదవిభాగము:—

తతః--శంఖాః--చ--భేర్యః--చ-- పణవానకగోముఖాః-- సహసా--ఏవ-- అభ్యహన్యన్త--సః--శబ్దః--తుములః--అభవత్ ॥ ౧౩॥

తతః--శ్వేతైః--హయైః--యుక్తే--మహతి--స్యన్దనే--స్థితౌ--మాధవః--పాండవః--చ--ఏవ--దివ్యౌ--శంఖౌ--ప్రదధ్మతుః ॥ ॥౧౪॥

ప్రతిపదార్థము:—

తతః=భీష్మునిచే సింహనాదము, శంఖధ్వని చేయఁబడిన పిమ్మట; శంఖాశ్చ=శంఖములు; భేర్యశ్చ=భేరులు; పణవానకగోముఖాః=పణవములు, ఆనకములు, గోముఖములనెడి వాద్యవిశేషములు; సహసైవ=శీఘ్రముగ; అభ్యహన్త=వాయింపబడెను; సః=అట్టివాద్యవిశేషములవలనఁబుట్టిన; శబ్దః=శబ్దము; తుములః=సంకులమై; (అనగా ధర్మరాజాదుల సైన్యమునకు భయముచేయునదై;) అభవత్=ఆయెను. ॥౧౩॥

తతః=దుర్యోధనుని సైన్యమునందిట్టి గొప్పశబ్దము బయలువెడలిన పిమ్మట; మాధవః=శ్రీకృష్ణపరమాత్మయు; పాండవః=అర్జునుడును; శ్వేతైః=తెల్లనైన; హయైః=గుఱ్ఱములచే; యుక్తే=కూడిన; మహతి=గొప్ప; స్యన్దనే=రథమునందు; స్థితౌ=ఉన్నవారై; దివ్యౌ=దివ్యములగు; శంఖౌ=శంఖములను; ప్రదధ్మతుః=పూరించిరి. ॥౧౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దుర్యోధను నభిప్రాయము దెలిసికొని దుర్యోధనునకుఁగలిగిన భయముతొలఁగి సంతోషము గలుగుటకు భీష్ముఁడు సేసిన సింహనాదమును, శంఖధ్వనిని విని దుర్యోధనపక్షీయులగు రాజులు శత్రువులకు భయము కలుగునటుల భేరులు మొదలుగాగల వాద్యవిశేషములను వాయించిరి. వానివలన శత్రుభయంకరమగు మహాశబ్దము బయలు వెడలెను కాని పాండవులు కొంచమైనను క్షోభించలేదు. ॥౧౩॥

ఇవ్విధమున దుర్యోధనసైన్యమునందు గలిగిన ప్రవృత్తిని జూచి కేశవార్జును లతిబలపరాక్రమములు గల శ్వేతాశ్వములు కట్టిన రథమునఁగూర్చుండి తమదివ్యశంఖ పూరించిరి. ॥౧౪॥

గీ॥ పాఞ్చజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః।
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః॥ ॥౧౫॥

పదవిభాగము:—

పాంచజన్యం-హృషీకేశః-దేవదత్తం-ధనంజయః-పౌండ్రం-దధ్మౌ-మహాశంఖం-భీమకర్మా-వృకోదరః॥ ॥౧౫॥

ప్రతిపదార్థము:—

హృషీకేశః=మాయకు ప్రభువగు శ్రీకృష్ణపరమాత్మ; పాఞ్చజన్యం=పాంచజన్యమను శంకమును; ధనంజయః=దిగ్విజయసమయమున సకలదేశాధీశ్వరులను జయించి ధనంజయుడను పేరునుబడసిన యర్జునుడు; దేవదత్తం=దేవదత్తమనుశంఖమును; భీమకర్మా=యుద్ధమునందు భయంకరమగు కర్మను జేయునట్టియు; వృకోదరః=అంగుష్ఠప్రమాణముగల జఠరాగ్ని కల భీముడు; పౌండ్రం=పౌండ్రమను పేరుగల; మహాశంఖం=గొప్పశంఖమును; దధ్మౌ=పూరించెను. ॥౧౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

శ్రీకృష్ణపరమాత్మ తన పాంచజన్యమును, అర్జునుడు తనదేవదత్తమును, భీముడు తన పౌండ్రమను శంఖమును పూరించెను. ॥౧౫॥

—౧వ అధ్యాయము—౧౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము:—

ఇతరులు గూడ రథస్థులైనను కృష్ణార్జునుల రథోత్కర్షను సూచించుటకు ప్రత్యేకముగ "శ్వేతైర్హయై ర్యుక్తే" ఇత్యాదికముచే కృష్ణార్జునులకు రథస్థత్వమును జెప్పెను. అగ్నిదత్తరథస్థులగు కృష్ణార్జును లజేయు లని యాశయము.

భాష్యోత్కర్షదీపిక:—

ఈశ్లోకపూర్వార్థముచే ధార్తరాష్ట్రుల తుములశబ్దాకర్ణానంతరము కృష్ణార్జునులు భయప్రచలితులు గాలేదని సూచింపఁబడెను. ఇట "మాధవః" అనుటచే "లక్ష్మీవల్లభుఁడగు శ్రీకృష్ణపరమాత్మ తన శంఖారావముచేతనే నీపుత్రుల రాజ్యలక్ష్మినిఁ గైకొనె" నని సూచితమయ్యెను. "పాండవః" అనుటచే "పాండురాజు రాజ్యము పాండవులకే సంక్రమించు" నని సూచితమయ్యెను. ॥౧౪॥

—౧వ అధ్యాయము—౧౫-౧౬ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము:—

"శత్రుసైన్యములందు బ్రసిద్ధములైన శంఖములు కలవు. నీవారల సైన్యము నం దొకనికైన నట్టి శంఖము లేదు" అని పాండవుల యుత్కర్షను సూచించుటకు తత్తన్నామనిర్దేశపురస్సరముగ పాండవుల శంఖములను పేర్కొనెను.

గీ॥ అనంతవిజయం రాజా కున్తీపుత్త్రో యుధిష్ఠిరః ।
నకుల స్సహదేవ శ్చ సుఘోషమణిపుష్పకౌ ॥ ॥౧౬॥

పదవిభాగము:—

అనంతవిజయం—రాజా—కుంతీపుత్రః—యుధిష్ఠిరః—నకులః— సహదేవః—చ— సుఘోషమణిపుష్పకౌ ॥ ॥౧౬॥

ప్రతిపదార్థము:—

రాజా=ప్రభువగు ; కున్తీపుత్రః=కున్తీకుమారుడగు ; యుధిష్ఠిరః=ధర్మరాజు; అనన్తవిజయం=అనంతవిజయమను పేరిశంఖమును ; నకులః=నకులుడును; సహదేవశ్చ=సహదేవుడును ; సుఘోషమణిపుష్పకౌ=సుఘోషము, మణిపుష్పకము ననెడి శంఖములను ; ప్రదధ్మతుః=పూరించిరి. ॥౧౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కృష్ణార్జునాదుల ప్రవృత్తిని దెలసికొని పరిపాలనావకాశమిదియేయని ప్రభువగు ధర్మరాజు అనంతవిజయశంఖమును, నకులుడు సుఘోషముపేరి శంఖమును, సహదేవుడు మణిపుష్పకముపేరి శంఖమును పూరించిరి . ॥౧౬॥

"సర్వేంద్రియప్రేరకుఁడగు పరమాత్మ వారలకు సహాయకారి" అని సూచించుటకు "హృషీకేశః" (ఇంద్రియములకు ప్రభువు) అను శబ్ద ముపయోగింపఁబడెను.

"దిగ్విజయమందు సమస్తరాజలోకమును జయించి భూరిధనమును సేకరించిన వాఁడగుటచే నర్జునుఁ డజేయు" డని సూచించుటకు "ధనఁజయః" అను పద ముపయోగింపఁబడెను.

"హిడింబవధాదిభీకరకార్యకారియగు భీముఁడు మహాబలిష్ఠు" డని సూచించుటకు "భీమకర్మా" అని చెప్పఁబడెను.

"గొప్పతపస్సుచే ధర్ముని వలన కుంతికి లభించినట్టియు, స్వయముగ రాజసూయయాగకర్తయగుటచే ముఖ్యముగ రాజగు ధర్మజుఁడే యుద్ధమునందు జయమును బొందువాఁడై స్థిరుఁడగు" నని సూచించుటకు "రాజా కున్తీపుత్రో యుధిష్ఠిరః" అని చెప్పఁబడెను.

భాష్యోత్కర్ష దీపిక:—

"సర్వేంద్రియములకుఁ బ్రభువగుటంజేసి శ్రీకృష్ణపరమాత్మ పాండవుల, యింద్రియములకు బలప్రదాతయు, ధార్తరాష్ట్రులయింద్రియముల బలమును హరించువాఁడగు" ననియు సూచించుటకు "హృషీకేశః" అను పదముపయోగింపఁబడెను.

"అతిరౌద్రమగు దుశ్శాసనరక్తపానాదులందు సమర్థుఁడగు భీమసేనుఁడు త్రాగిన యారక్తమును తన వృకప్రమాణమగు నాదరాగ్నిచే జీర్ణముచేసికొనఁగలుగు" నని సూచించుటకు "భీమకర్మా, వృకోదరః" అను పదముల నుపయోగించెను. ॥౧౫-౧౬॥

గీ॥ కాశ్య శ్చ పరమేష్వాస శ్శిఖండీ చ మహారథః ।
ధృష్టద్యుమ్నో విరాట శ్చ సాత్యకి శ్చాపరాజితః ॥ ॥౧౭॥

ద్రుపదో ద్రౌపదేయా శ్చ సర్వశః పృథివీపతే ।
సౌభద్ర శ్చ మహాబాహు శ్శంఖా న్దధ్ముః పృథ క్పృథక్ ॥ ॥౧౮॥

పదవిభాగము:—

కాశ్యః-చ-పరమేష్వాసః-శిఖండీ-చ-మహారథః-ధృష్టద్యుమ్నః-విరాటః-చ-సాత్యకిః-చ-అపరాజితః ॥ ॥౧౭॥

ద్రుపదః-ద్రౌపదేయాః-చ-సర్వశః-పృథివీపతే-సౌభద్రః-చ-మహాబాహుః-శంఖాన్-దధ్ముః-పృథక్-పృథక్ ॥ ॥౧౮॥

ప్రతిపదార్థము:—

హేపృథివీపతే!=భూమికిప్రభువగు ఓధృతరాష్ట్రుడా! ; పరమేష్వాసః=గొప్ప ధనస్సుగల ; కాశ్యశ్చ=కాశీరాజును ; మహారథః=మహారథికుడగు ; శిఖండీచ=శిఖండియు; ధృష్టద్యుమ్నః=ధృష్టద్యుమ్నుడును ; విరాటశ్చ=విరాటరాజును ; అపరాజితః=యుద్ధమునందుపరాజితుడుకానట్టి ; సాత్యకిశ్చ=సాత్యకియు; ద్రుపదః=ద్రుపదమహారాజును; ద్రౌపదేయాశ్చ=ద్రౌపదికుమారులగు నుపపాండవులును ; మహాబాహుః=గొప్పబాహువులుగల ; సౌభద్రః=సుభద్రకుమారుండగు నభిమన్యుడును ; పృథక్పృథక్=వేర్వేరుగా ; సర్వశః=అంతటను ; శంఖాన్=శంఖములను ; దధ్ముః=పూరించిరి . ॥౧౭-౧౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

పైనఁజెప్పబడిన వారలే గాక యితరులగు తత్పక్షీయులగురాజుల కైకమత్యము గలదు. కాన నోధృతరాష్ట్రుడా! నీవు ఆశను వదలుకొనుమని సూచనఁజేయుచు సంజయుండు ధృతరాష్ట్రునిఁగూర్చి యిట్లుపలికెను. ఓప్రభువా! వీరలే గాక శత్రువులకు మార్కొనరాని గొప్పధనస్సుగల కాశీరాజును, మహారథికుఁడగు శిఖండియు, (శిఖండంశ్మశ్రుశూన్యతా) మీసములేనివాడు) ధృష్టద్యుమ్నుడును, విరాటుఁడును, యుద్ధమునందజేయుఁడగు సాత్యకియు, ద్రుపదమహారాజును, ఉపపాండవులును, అభిమన్యుఁడు మొదలగు వారలందరును తమ శంఖములను పూరించిరి. ॥౧౭-౧౮॥

గీ॥ స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ ।
నభ శ్చ పృథివీం చైవ తుములో౽భ్యనునాదయన్ ॥ ॥౧౯॥
గీ॥ అథ వ్యవస్థితా న్దృష్ట్వా ధార్తరాష్ట్రా న్కపిధ్వజః ।
ప్రవృత్తే శస్త్రసంపాతే ధను రుద్యమ్య పాండవః ॥ ॥౨౦॥
హృషీకేశం తదా వాక్య మిద మాహ మహీపతే ॥
సేనయో రుభయో ర్మధ్యే రథం స్థాపయ మే౽చ్యుత ॥ ॥౨౧

పదవిభాగము:—

✓ సః—ఘోషః—ధార్తరాష్ట్రాణాం—హృదయాని—వ్యదారయత్—నభః—చ—పృథివీం—చ—ఏవ—తుములః—అభ్యనునాదయన్ ॥ ॥౧౯॥

అథ—వ్యవస్థితాన్—దృష్ట్వా—ధార్తరాష్ట్రాన్—కపిధ్వజః—ప్రవృత్తే—శస్త్రసంపాతే—ధనుః—ఉద్యమ్య—పాండవః ॥ ॥౨౦॥

హృషీకేశం—తదా—వాక్యం—ఇదం—ఆహ—మహీపతే ।
సేనయోః—ఉభయోః—మధ్యే—రథం—స్థాపయ—మే—అచ్యుత ॥ ॥౨౧॥

ప్రతిపదార్థము:—

సః=ధర్మరాజాదులచే నొనర్పబడిన; తుములః=సంకులమైన; ఘోషః=ఆశంఖధ్వని; నభశ్చ=అంతరిక్షమును; పృథివీంచైవ; భూలోకమును; అనగాముల్లోకములను; అభ్యనునాదయన్=ప్రతిధ్వనింపఁజేయుచు; ధార్తరాష్ట్రాణాం=దుర్యోధనాదుల యొక్క; హృదయాని=అంతఃకరణములను; వ్యధారయత్=వ్రయ్యలించెను. ॥౧౯॥

అథ=ఇవ్విధమున శంఖశబ్దము బయలువెడలిన పిమ్మట; హేమహీపతే! =ఓ ప్రభువగు ధృతరాష్ట్రుండా; కపిధ్వజః=జండాపైఁగపిరాజుగల; పాండవః=అర్జునుండు; వ్యవస్థితాన్=ఎదుటనిలచియున్న; ధార్తరాష్ట్రాన్=దుర్యోధనాదులను; దృష్ట్వా=చూచి;

—:౧వ అధ్యాయము—౨౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

శంకరానందీయము:—

"తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే, సస్య మివ మర్త్యః పచ్యతే । సస్య మివాజాయతే పునః, అష్టాదశోక్త మవరం యేషు కర్మ। ఏత చ్ఛ్రేయో యే౽భినందన్తి మూఢా జరామృత్యుం పునరే వాపి యన్తి, శ్వో భావా మర్త్యస్య యదంత కైతత్, పరాచః కామా ననుయన్తి బాలాః కర్మణా పితృలోకో విద్యయా దేవలోకః, అంధం తమః ప్రవిశన్తి యే౽విద్యా ముపాసతే। తతో భూయ ఇవ తే తమో య ఉ విద్యాయాగ్ం రతాః" ఇవి మొదలగు శ్రుతులచేతను "జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ, మోఘాశా మోఘకర్మాణః, క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి" ఈ మొదలగు స్మృతులచేతను "ఏది పుట్టునో యది గిట్టును" ఏది చూడఁబడునో యది నశించును" అను యుక్తులచేతను మోక్షమునే యర్థించు పండితుడు తా నారాధించు దేవతలను, దేవతోద్దేశముగఁ జేయఁబడు కర్మలను, ఆకర్మల ఫలమును విచారింపవలయును; కాన: పరమార్థియగు

శస్త్రసంపాతే=బాణపాతము ; ప్రవృత్తేసతి=సిద్ధముగానుండగా ; తదా=అత్తరి ; ధనుః= గాండీవమును ; ఉద్యమ్య=ఎత్తి ; హృషీకేశం=మాయకు ప్రభువగు శ్రీకృష్ణపరమాత్మను గూర్చి ; ఇదం= ఈ ; వాక్యం=వాక్యమును ; ఆహ=పలికెను. ॥౨౦॥

హేఅచ్యుత! = ఓ శ్రీకృష్ణుడా ! ; మే=నాసంబంధమగు ; రథం=రథమును ; ఉభయోః=రెండయిన ; సేనయోః=సేనలయొక్క ; మధ్యే=మధ్యయందు ; స్థాపయ =నిలుపుము. ॥౨౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ధర్మజుని సైన్యమొనర్చిన శంఖధ్వని ముల్లోకములను మార్మ్రోగించుచు దుర్యోధనాదుల హృదయములను బ్రద్దలుజేసెను.

అట్టిశంఖధ్వనిని వినినతోడనే ముల్లోకములు బెదరి బెదరి గగ్గోలు పొంద దుర్యోధనాదుల హృదయములు జెదరి పోవుట యక్కజము (ఆశ్చర్యము) కాదు. ॥౧౯॥

ఓధృతరాష్ట్రుడా! కపిధ్వజుండగు యర్జునుని శంఖధ్వని హృదయవిదారకమగుట చేఁగడుంగడు భయపడి నీపుత్రులు యుద్ధమును వదలి పారిపోవలసి యుండెను. అట్లుగాక ధైర్యముతో యుద్ధము జేయుటకు నెదుట నిలచిన నీకుమరులగు దుర్యోధనాదులను జూచి శస్త్రాస్త్రప్రయోగమునకుసిద్ధపడి గాండీవమెత్తి యర్జునుడు శ్రీకృష్ణపరమాత్మనుగాంచి యొకవాక్యమును బలికెను. ॥౨౦॥

స్వరూపమువలన నెన్నడును నాశములేని యో శ్రీకృష్ణ ! నారథము నుభయ సేనలమధ్య నిలుపుమని యర్జునుడు పలికెను.

పరమేశ్వరుఁడు భక్తవశుఁడు. భక్తులనియోగము నవశ్యముజేయువాడగు పరమేశ్వరుకుండ భక్తుల కశక్యమయిన దేమికలదు? కాన నర్జునుఁడిట్టి సారథ్యమునందు శ్రీకృష్ణుని నియోగించుట సమంజసమే. ॥౨౧॥

యర్జునునకు కర్తవ్యమును, యుద్ధయోగ్యమును, యుద్ధమును జేసెడి వారలయొక్క విచారమును, యుద్ధముయొక్క విచారమును, యుద్ధమువలన బ్రాప్తించెడి ఫలముయొక్క విచారమును, ఆట్టి విమర్శనము వలన కలిగెడి వైరాగ్యమును బ్రతిపాదించుటకు " అథ వ్యవస్థితా న్దృష్ట్వా " అను శ్లోకము మొదలుకొని ప్రకరణ మారంభింపఁబడెను. ॥౨౦॥

—♦ ౧వ అధ్యాయము—౨౧వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూదనసరస్వతీయము♦—

" నే నీరథము నాపుదమన్నను శత్రువులు శస్త్రాస్త్రప్రహారణములచేన నీరథమునుండి క్రిందికి బడదోయుదు రంచు నేమందువు?" అని శ్రీకృష్ణుఁ డాశంకించు నని యూహించి " దేశకాల వస్తు

గీ॥ యావ దేతా న్నిరీక్షేఽహం యోద్ధుకామా నవస్థితాన్ ।
కై ర్మయా సహ యోద్ధవ్య మస్మి న్రణసముద్యమే ॥ ॥౨౨॥

పదవిభాగము:—

యావత్— ఏతాన్— నిరీక్షే—అహం— యోద్ధుకామాన్— అవస్థితాన్— కైః—మయా—సహ—యోద్ధవ్యం—అస్మిన్—రణసముద్యమే ॥ ॥౨౨॥

ప్రతిపదార్థము:—

ఏతాన్=ఈశత్రుపక్షమందున్న ; యోద్ధుకామాన్=యుద్ధముచేయుటకు కోరికగల ; అవస్థితాన్=ఎదురుగ నిలిచియున్న భీష్మద్రోణాదులను ; యావత్=ఏప్రదేశము నందుండి ; అహం=నేను ; నిరీక్షే=చూడఁగలనో అట్టిప్రదేశమునందు నారథమును నిలుపుము ; అని పూర్వశ్లోకముతో సమన్వయము ; అస్మిన్=ఈ; రణసముద్యమే=యుద్ధప్రారంభమునందు ; కైస్సహ=ఎవరితో ; మయా=నాచేత ; యోద్ధవ్యం=యుద్ధము చేయఁదగినది ? ॥౨౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దుర్యోధన పక్షమున యుద్ధము చేయఁగోరి వచ్చి యెదుట నిలిచి యున్న భీష్మద్రోణాదులను జూడఁగల ప్రదేశమున రథమును నిలుపుము. ఈయుద్ధప్రారంభమున ననేకరాజులు యుద్ధభూమియందు నిలిచియుండిరి. నాగమనమున కెచ్చటను యడ్డులేదు. కాన వీరలలో నెవరితో నేను యుద్ధము చేయవలెను? ఎవరును యిచట నాతో యుద్ధము చేయందగిన వారు కానరారు. ॥౨౨॥

పులయందు చ్యుతిరహితుఁడవగు నిన్నీరథమునుండి యెవడును క్రిందికిఁద్రోయజాల ”దని సూచించుటకు “ అచ్యుత ! ” అని సంబోధించెను.

“ ధర్మరాజాదులు విమర్శించి చేయువారలు ; కాన: నీతిధర్మకుశలులు ; విమర్శింపక నీవు వారి రాజ్యము నపహరించితివి, కాన జయము వారలకే ప్రాప్తించును. నీతిధర్మదూరమగు మహీపతిత్వముకల నీకు ప్రాప్తింపనేరదు.” అని సూచించుటకు “ మహీపతే ” అని సంబోధించెను.

భాష్యోత్కర్షదీపిక:—

“ వాక్ప్రవర్తకుఁడగు శ్రీకృష్ణునిచేఁ బ్రేరేపితుఁడై యర్జునుఁడు పల్కె ” నని తెల్పుటకు “ హృషీకేశం ” (ఇంద్రియములకుప్రభువు)అని చెప్పఁబడెను.

“బలహీనులు, బుద్ధిహీనులు, నగు మీచే కపటముగ నార్జింపఁబడిన మహీపతిత్వము, మహాశూరులు, దైవానుగ్రహవంతులు, బుద్ధిమంతులు, నగు పాండవులకే ప్రాప్తించును ; కాన: నిట్టి రాజ్యలోభమును వదలుకొను” మని సూచించుటకు సోల్లుంఠనముగ “ మహీపతే! ” అని సంబోధించెను.

“నేను రథము నాపినను శత్రువులు నిలువనీయరు కదా! అందు కేమందువు ” అను శ్రీకృష్ణభగవానుని ప్రశ్న నాశంకించుకొని “చ్యుతిరహితుఁడవగు నీవీరథమును కూడ నచలముగఁ జేయసమర్థుఁడవే” అని సూచించుటకు “ అచ్యుత!” అని సంబోధించెను. పరమేశ్వరుఁడు గూడ ప్రాకృతునివలె యెవరికి సారథి యయ్యెనో యట్టియర్జునునకు విజయము ప్రాప్తించుననిన యాశ్చర్యమేమి యని యాశయము॥౨౧॥

శ్లో॥ యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః ।
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః ॥ ॥౨౩॥

పదవిభాగము:—

యోత్స్యమానాన్—అవేక్షే—అహం—యే—ఏతే—అత్ర—సమాగతాః—ధార్తరాష్ట్రస్య—దుర్బుద్ధేః—యుద్ధే—ప్రియచికీర్షవః ॥ ॥౨౩॥

ప్రతిపదార్థము:—

దుర్బుద్ధేః=తనరక్షణోపాయమును గుర్తెఱుంగనట్టి; ధార్తరాష్ట్రస్య=ధృతరాష్ట్రుని కుమారుఁడగు దుర్యోధనునకు; యుద్ధే=యుద్ధమునందు; ప్రియచికీర్షవః=ప్రియమును జేయ నిచ్ఛ గలవారలై; యే, ఏతే=ఏ, ఈరాజులు; అత్ర=ఈయుద్ధభూమియందు; సమాగతాః=కలిసికొనిరో; యోత్స్యమానాన్=యుద్ధముచేయుట కిచ్ఛగల వారలను; అహం=నేను; నిరీక్షే=చూచెఁగలను. ॥౨౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యుద్ధము చేయుటకు దగిన వారీయుద్ధభూమినిఁగాన రారని బలికితివి. అట్టి ప్రతిపక్షులు లేనప్పుడు యుద్ధమునందౌత్సుక్యము నిష్ఫలము కాదా యని శంకింపరాదు. తనరక్షణోపాయమును గూడ గుర్తెఱుఁగని దుర్యోధనునకుఁ బ్రియముఁ గూర్పఁదలఁచి యీ యుద్ధభూమియందు నిలిచి యుద్ధమునకుఁదగు ప్రహారణోపాయములతో సన్నద్ధులై యున్న వీరలను చూచెదను. అఁనగాఁ బ్రత్యేకవ్యక్తి ప్రతిపక్షిగ లేకున్నను సంఘము నా యుద్ధౌత్సుక్యమును సార్థకము జేయును. అట్టిసంఘము పూర్వవైరము లేక, యెట్లు సంభవించు నన్నఁ బూర్వవైరము గల దుర్బుద్ధియగు దుర్యోధనునకు యుద్ధమునందు సహాయమొనర్చుటమూలమున సంభవించును. ॥౨౩॥

—♦౧వ అధ్యాయము—౨౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము:—

నేను జేసెడి యుద్ధమున కెవరు ప్రతియోగులు? ఎవరు జేసెడి యుద్ధమునకు నేను ప్రతియోగి నగుదును? ఈవిషయమును తెలుసుకొనుటయే యీరథస్థాపనమునకుఁ బ్రయోజన మని యర్థము. ॥౨౨॥

—♦౧వ అధ్యాయము—౨౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

భాష్యోత్కర్ష దీపిక:—

దుష్టబుద్ధియగు దుర్యోధనున కీయుద్ధమునందు తాము సమర్థులు కాకపోయిన నెవరెవరు మేలును కూర్పనిచ్ఛగించిరో వారిని చూచెదనని యర్థము. ఇట "ధార్తరాష్ట్రస్య" అనుటచే ధృతరాష్ట్రుని కుమారులగు దుర్యోధనాదులే గాక ధృతరాష్ట్రుఁడు గూడ దుర్బుద్ధి కలవాడె యని సూచింపఁబడెను. ॥౨౩॥

గీ॥ సంజయఉవాచ :—

ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత! ।
సేనయో రుభయో ర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥ ॥౨౪॥

భీష్మద్రోణప్రముఖత స్సర్వేషాం చ మహీక్షితామ్ ।
ఉవాచ పార్థ! పశ్యైతా న్సమవేతా న్కురూ నితి ॥ ॥౨౫॥

పదవిభాగము:—

సంజయః-- ఉవాచ॥ ఏవం--ఉక్తః-- హృషీకేశః-- గుడాకేశేన-- భారత-- సేనయోః-- ఉభయోః--మధ్యే--స్థాపయిత్వా--రథోత్తమం ॥ ॥౨౪॥

భీష్మద్రోణప్రముఖతః--సర్వేషాం--చ--మహీక్షితాం-- ఉవాచ--పార్థ--పశ్య--ఏతాన్--సమవేతాన్--కురూన్--ఇతి ॥ ॥౨౫॥

ప్రతిపదార్థము :—

సంజయః=సంజయుడు ; ఉవాచ=పలికెను ; హేభారత! =భరతవంశమునందు జనించిన ఓధృతరాష్ట్రుడా !; గుడాకేశేన=(అంగుష్టతర్జనుల మధ్యభాగముచేఁ గొలువదగిన కేశపాశముగల) అర్జునునిచే ; హృషీకేశః=శ్రీకృష్ణపరమాత్మ ; ఏవం=ఈరీతిగ ; ఉక్తః=చెప్పబడినవాడై ; ఉభయోః=రెండగు ; సేనయోః=సేనలయొక్క ; మధ్యే=మధ్యయందు ; భీష్మద్రోణప్రముఖతః=భీష్మద్రోణాచార్యులయెదుట ; సర్వేషాం=సమస్తమైన ; మహీక్షితాం=రాజులయొక్క ; (అంతికే అనుపద మధ్యాహార్యము;) అంతికే=సమీపమునందు ; రథోత్తమం=శ్రేష్ఠమగు రథమును ; స్థాపయిత్వా=నిలిపి ;

హేపార్థ=ఓఅర్జునుఁడా; సమవేతాన్; కలిసియున్న; ఏతాన్=శత్రువులగు నీ; కురూన్=కురువంశమునందు జనించిన దుర్యోధనాదులను ; పశ్య=చూడుము ; ఇతి=ఈవిధమున ; ఉవాచ=పలికెను. ॥౨౪-౨౫॥

—౧వ అధ్యాయము—౨౪-౨౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము—

"భరతవంశ మర్యాదను జూచియైన జ్ఞాతులవిషయమై ద్రోహచింతను మాను" మని సూచించుటకు సంజయుడు ధృతరాష్ట్రుని "భారత" అని సంబోధించెను.

"గుడాకాయాః=నిద్రాయాః, ఈశః, గుడాకేశః" (నిద్రను జయించినవాడు) "హృషీకేశః"

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"ఇట్లర్జుననిచేఁ బ్రేరితుడగు శ్రీకృష్ణపరమాత్మ యహింసారూపధర్మము నాశ్రయించి శతవిధముల నర్జునుని యుద్ధమునుండి విరతునిఁ జేయఁగలఁడు. అట్లైన యుద్ధప్రసక్తి లేకయే నాకుమారులకు రాజ్యము లభింపఁగలదు" అను ధృతరాష్ట్రుని దురభిప్రాయమును తొలగింపఁదలఁచి సంజయుడు ధృతరాష్ట్రునితో నిట్లనియె.

భూభారహరణార్థము ప్రవృత్తుఁడైన శ్రీకృష్ణపరమాత్మ యర్జునుని యభిప్రాయమును దెలుసుకొనినపిమ్మట తనయభీష్టమును నెరవేర్చుకొనఁ దలఁచి యర్జునుని వాక్యముననుసరించి తనయభిప్రాయానుసార ముభయసేనలమధ్యకు రథమునుఁ బోనిచ్చి భీష్మాదులగు సర్వరాజన్యుల యెదుట నిలపి ఓయర్జున! ఈసైన్యమున శస్త్రాస్త్రసంపన్నులగు నీరాజు లుపేక్షింప దగినవారు కారు. కాన సారథ్యమున నామనన్నును, ఖేదపెట్టక ఎవరెవరితో నీకుయుద్ధముచేయవలయునని కోరికగలదో వారలను చూచుకొనుము. ॥౨౪॥౨౫॥

అందరియొక్క నిగూఢాభిప్రాయమును తెలిసికొను వాడగుటచే శ్రీకృష్ణుఁ డర్జునుని శోక మోహముల దెలిసికొనియే పల్కెనని యభిప్రాయము.

"పార్థ!" అనుటచేఁ గుంతికి శోకమోహములు స్త్రీస్వభావసిద్ధములు; కాన: నామెపుత్రుఁడవగుటచే నవి నీకుఁగూడ ప్రాప్తించె ననియు, నామేనత్త కొమరుఁడవగు నీకు నేను సారథ్యమును జేయుచుండ నీకేమి కొదువ? కాన, నిశ్చితబుద్ధితో నిశ్శంకగ వీరలను చూడు" మనియు, సూచితమయ్యెను.

శంకరానందీయము:—

"గుడో గోళేక్షుపాకయోః" అను కోశానుసారము గుడమన గోళమని యర్థము; గుడం=బ్రహ్మాండగోళం + ఆకతి=వ్యాప్నోతీతి గుడాకః సః ఈశః యస్యసః గుడాకేశః" ఎవనికి, బ్రహ్మాండ గోళమంతటను "విశ్వస్యైకం పరివేష్టితారం జ్ఞాత్వాశివం" అను శ్రుత్యుక్తరీతిని వ్యాపించియున్న పరమశివుఁడు పాశుపతాస్త్రప్రదానరూపమున రక్షకుఁడో యట్టి యర్జునుఁడు గుడాకేశుఁడనఁబడును. లేక, "రసో వైసః" అను శ్రుత్యుక్తరీతిని బెల్లమువలె మధురమై భక్తులను పొందువాడగు శివుఁడు రక్షకుఁడు గాఁగలవాఁడగుటంజేసి యర్జునుఁడు గుడాకేశుఁడనబడును.

భాష్యోత్కర్షదీపిక:—

ఎవని యాజ్ఞ ననుసరించి పరమేశ్వరుఁడగు శ్రీకృష్ణుడుగూడ రథము నాపి శత్రువులను జూడమని జెప్పెనో యట్టి యర్జునుని మాహాత్మ్య మేమిచెప్పుదునని యీశ్లోకమున కభిప్రాయము. భరతవంశ్యులు విషమావస్థయందు దుఃఖింపనట్టి ధీరులు; అట్టి భరతవంశోద్భవుఁడవగు నీవుగూడ "పరమేశ్వరుఁడగు శ్రీకృష్ణుఁడు నాపుత్రులకు ప్రతికూలుఁ డగుటయేగాక పాండవుల కనుకూలుఁడయ్యె" నని దుఃఖింపవలదని సూచించుటకు "భారత" అని సంబోధించెను.

"గుడాకాయాః=అజ్ఞానరూప నిద్రాయాః + ఈశః, గుడాకేశః" అజ్ఞానరూపమగు నిద్రను జయించినవాఁడని యర్థము ॥౨౪-౨౫॥

గీ॥ తత్రాపశ్యత్ స్థితా న్పార్థః పితౄ నథ పితామహాన్ ।
ఆచార్యా న్మాతులా న్భ్రాతౄ న్పుత్రా న్పౌత్రా న్సఖీం స్తథా
శ్వశురా న్సుహృద శ్చైవ సేనయో రుభయో రపి । ॥౨౬॥

పదవిభాగము :—

తత్ర--అపశ్యత్--స్థితాన్--పార్థః--పితౄన్--అథ--పితామహాన్--ఆచార్యాన్--మాతులాన్--భ్రాతౄన్--పుత్రాన్--పౌత్రాన్--సఖీన్--తథా
శ్వశురాన్--సుహృదః--చ--ఏవ--సేనయోః--ఉభయోః--అపి । ॥౨౬॥

ప్రతిపదార్థము :—

తత్ర=యుద్ధమారంభింప శ్రీకృష్ణపరమాత్మయొక్క యాజ్ఞ కాగానే; పార్థః=అర్జునుఁడు; ఉభయోః=రెండయిన; సేనయోః=సేనలయందు; స్థితాన్=ఉన్న; పితౄన్=పితృస్థానీయులను; అథ= (అథశబ్దమునకు తథాశబ్దార్థము) అట్టి; పితామహాన్=తాతలను; ఆచార్యాన్=విద్యాగురువులను; మాతులాన్=మేనమామలను; భ్రాతౄన్=అన్నదమ్ములను; పుత్రాన్=కుమారులను; పౌత్రాన్=మనుమలను; తథా=అట్లు; సఖీన్=స్నేహితులను; (ప్రత్యుపకారము నపేక్షింపక యుపకారమొనర్చువారు సఖులు) శ్వశురాన్=మామలను; సుహృదశ్చైవ=స్నేహితులను; (ప్రత్యుపకార మపేక్షించి యుపకారమొనర్చువారలు సుహృత్తులు) అపశ్యత్=చూచెను. ॥౨౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

శ్రీకృష్ణునివలన యుద్ధమున కాజ్ఞను గొన్నపిమ్మట నుభయసేనలయందున్న పితృస్థానీయులను, పితామహులను, విద్యోపదేశకులగు నాచార్యులను, మేనమామలను, సోదరులను, కుమారులను, మనుమలను, ప్రత్యుపకార మపేక్షింపక యుపకార మాచరించెడి మిత్రులను, మామలను, ప్రత్యుపకారమపేక్షించి యుపకారము నాచరించెడి స్నేహితులను జూచెను. ॥౨౬॥

—౧వ అధ్యాయము—౨౬--౨౭--౨౮--౨౯--౩౦ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

మధుసూదనసరస్వతీయము:—

"యుద్ధరూపమగు హింస యధర్మము" అనెడి విపరీతబుద్ధియే మోహమనబడును. దీనివల్ల మమకార నిబంధనమగు చిత్తవైక్లబ్యము జనించును. దీనినే శోకమోహము లందురు. ఈచిత్తవైక్లబ్యమే "శాస్త్రవిహితముగాన యుద్ధము క్షత్రియధర్మము" అనెడి జ్ఞానమును ప్రతిబంధించును. ఇట్టి చిత్తవైక్లబ్యముచేఁ గప్పబడిన వివేకముగల యర్జునునకు మహానర్థకారియగు "యుద్ధమునుండి విరమించవలె" ననెడి యిచ్ఛ గలిగెనని "తాన్సమీక్ష్య సకౌన్తేయః" అనునది మొదలుకొని చెప్పుచున్నాడు.

స్వ దేహమునందాత్మాభిమానమును, పరదేహమునం దాత్మీయాభిమానమును గలవాఁడగుటచే ననాత్మవిదుఁడగునట్టియు కనుకనే యుద్ధమువలన తనదేహము, పరదేహములు నశించునేమో యని దుః

గీ॥ తా న్సమీక్ష్య స కౌంతేయ స్సర్వా న్బంధూ నవస్థితాన్ ॥౨౭॥
కృపయా పరయాఽఽవిష్టో విషీద న్నిద మబ్రవీత్ ।

గీ॥ అర్జునఉవాచ :—
దృష్ట్వేమం స్వజనం కృష్ణ! యుయుత్సుం సముపస్థితం ॥ ॥౨౮॥
సీదన్తి మమ గాత్రాణి ముఖంచ పరిశుష్యతి ।
గీ॥ వేపథు శ్చ శరీరే మే రోమహర్ష శ్చ జాయతే ॥ ॥౨౯॥
గాండీవం స్రంసతే హస్తా త్త్వ క్చైవ పరిదహ్యతే ॥
గీ॥ న చ శక్నో మ్యవస్థాతుం భ్రమ తీవ చ మే మనః॥ ౩౦॥

పదవిభాగము:—

తాన్-- సమీక్ష్య--సః--కౌంతేయః--సర్వాన్--బంధూన్--అవస్థితాన్--॥౨౭॥
కృపయా--పరయా--ఆవిష్టః--విషీదన్--ఇదం--అబ్రవీత్ ॥ అర్జునః=ఉవాచ ॥
దృష్ట్వా--ఇమం--స్వజనం--కృష్ణం--యుయుత్సుం--సముపస్థితం ॥ ॥౨౮॥
సీదన్తి మమ--గాత్రాణి--ముఖం--చ--పరిశుష్యతి ।
వేపథుః--చ--శరీరే--మే--రోమహర్షః--చ--జాయతే ॥ ॥౨౯॥
గాండీవం--స్రంసతే--హస్తాత్--త్వక్--చ --ఏవ--పరిదహ్యతే-- న-చ-శక్నోమి--
అవస్థాతుం--భ్రమతి--ఇవ--చ-మే-మనః-- ॥౩౦॥

ప్రతిపదార్థము:—

సః=ఆ; కౌంతేయః=కుంతీపుత్రుఁడగు యర్జునుఁడు; అవస్థితాన్=ఉభయసేనల యందున్న; తాన్=ఆ; సర్వాన్=సమస్తమైన; బంధూన్=పితృపితామహాదులను; సమీక్ష్య=దేటపాటుఁ జూచి; పరయా=గొప్ప; కృపయా=దయతో; ఆవిష్టః=కూడుకొన్న వాఁడై; విషీదన్=దుఃఖించుచు; కృష్ణంప్రతి=శ్రీకృష్ణునిఁ గూర్చి; ఇదం=ఈవాక్యమును; అబ్రవీత్=పలికెను. ॥౨౭॥

అర్జునః=అర్జునుడు ; ఉవాచ=పలికెను.

హేకృష్ణ! =ఓశ్రీకృష్ణుఁడా! ; యుయుత్సుం=యుద్ధముచేయనిచ్ఛగల; సముపస్థితం= (యుద్ధభూమియందు) కూడిన; ఇమం=ఈ; స్వజనం= నాపితృపుత్రాదులను; దృష్ట్వా=చూచి; మమ=నాయొక్క; గాత్రాణి=అవయవములు; సీదన్తి=విలవిలపోవుచున్నవి; ముఖంచ=నోరును; పరిశుష్యతి=ఎండుచున్నది. ॥౨౮॥

మే=నాయొక్క; శరీరే=శరీరమునందు; వేపథుశ్చ=కంపమును; రోమహర్షశ్చ= గగ్గురుపాటును;జాయతే=పుట్టుచున్నది;హస్తాత్=హస్తమునుండి; గాండీవం=గాండీవము; స్రంసతే=జాఱుచున్నది; త్వక్చైవ=ఒడలును; పరిదహ్యతే=అంతటనుమండుచున్నది;౨౯॥

ప్రతిపదార్థము :—

హే కేశవ! =ఓకృష్ణా! అవస్థాతుంచ=నిలుచుటకు; నశక్నోమి=సమర్థుడను గాకున్నాను; మే=నాయొక్క; మనః=మనస్సు; భ్రమతీవ=తిరుగుచున్నట్లున్నది; ||30||

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఓధృతరాష్ట్ర! అర్జునుఁ డుభయసేనలయందున్న పూజ్యులగు పితృపితామహాదులను, వాత్సల్యభూతులగు పుత్రాదులను, పరాధీనజీవనులగు సేనలను జూచి కృపాపరవశుఁడై యిందరను హింసించుట ధర్మమా? యని దుఃఖించుచు శ్రీకృష్ణపరమాత్మను గూర్చి యిట్లు పలికెను. ||౨౮||

అట్టియెడ శ్రీకృష్ణుని గూర్చి యర్జును డిట్లు వచించెను. ఓశ్రీకృష్ణ ! యుద్ధముచేయఁగోరి యుద్ధభూమియందుఁగూడిన నాపితృపుత్రాదులను జూడఁగా అయ్యో! వీరిని హింసింప వలయునే! యని నాయవయవములు విలవిల పోవుచున్నవి. నో రెండుచున్నది.

దేవాంశ సంభూతుడగు నర్జునునకును నాత్మయాథాత్మ్యజ్ఞానములేకుండుటంబట్టి తనదేహమునందాత్మజ్ఞానము పరదేహములయం దాత్మీయజ్ఞానమును నుంటఁజేసి యుద్ధారంభసమయమున మృత్యుప్రసంగదర్శనమువలన బెద్దయలజడి గలిగెను. ||౨౮||

ఓశ్రీకృష్ణా ! భయకారణమగు కంపము. రోమాంచములు నాశరీరమునందుదయించుచున్నవి. ఇంతియేకాదు. గాండీవము కూడ హస్తమునుండి జారిపోవుచున్నది, నఖశిఖాంతము నాయొడలుమండుచున్నది. ||౨౯||

ఓశ్రీకృష్ణా! భయహేతువులేకావు. అధైర్యముకూడ కలుగుచున్నది. నిలుచుటకు శక్తి చాలకున్నది. మోహము గలుగుచున్నది. నామనసు తిరుగుచున్నట్లున్నది. ||30||

లొందుచున్న యర్జునునకు స్వధర్మప్రవృత్తికిఁ గారణమగు తత్త్వజ్ఞానమును ప్రతిబంధించు శోకము కలిగెనని "తన్మే క్షేమతరంభవేత్" అ॥ శ్లో॥ ౧౮॥ అనునది యంతముగాగల గ్రంథముతో నిరూపించదలచి ప్రథమమున "దృష్ట్వేమం స్వజనంకృష్ణ!" అను శ్లోకము మొదలుకొని "భ్రమతీవచమే మనః" అనునంతవఱకు నగు మూడుశ్లోకములచే తల్లింగనిరూపణమును జేయుచుండెను.

శంకరానందీయము:—

ముముక్షువు తానారాధించు దైవమును పరిశీలింపవలెను; కానఁ నట్టి యర్జునునకు యష్టవ్యదేవతారూపమైన సైనికులను బరిశీలించుటను "తత్రాపశ్యత్" అనునది మొదలుకొని రెండు శ్లోకములతోఁ జెప్పుచుండెను.

"తస్మాచ్చ దేవా బహుధాసంప్రసూతాః", "ముఖాదింద్రశ్చాగ్నిశ్చ" ఇత్యాదిశ్రుతులచే దేవతలకుఁగూడ పుట్టుక శ్రూయమాణ మగుచుండుటచే వార లనిత్యులనియు, కనుకనే యాగంతు కైశ్వర్యవంతులనియు, సంసారులనియు, ఫలదాతలగుటచే బంధకులనియు నిత్యసుఖార్థియగు ముముక్షువు తెలిసికొని యాయాదేవతల నారాధింపక "ఈదుఃఖాంతమగు కర్మలతో నేమిప్రయోజనము" అని పరితపింపవలయును; కానఁ నట్టి యర్జునునికి స్వకర్తృక బంధుజనవధనిమిత్తమగు పరితాపమును "దృష్ట్వేమం స్వజనంకృష్ణ" అనుశ్లోకము మొదలుకొని యధ్యాయాంతమువరకు జెప్పుచున్నాడు.. ౨౬—౨౭—౨౮—౨౯—30

॥ నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ! ।
నచ శ్రేయోనుపశ్యామి హత్వా స్వజన మాహవే ॥౩౧॥

విభాగము :—

నిమిత్తాని--చ--పశ్యామి--విపరీతాని--కేశవ!--న--చ--శ్రేయః-- అనుపశ్యామి--త్వా--స్వజనం--ఆహవే ॥౩౧॥

ప్రతిపదార్థము :—

హే కేశవ!=ఓ శ్రీకృష్ణా!; విపరీతాని=విరుద్ధములైన; నిమిత్తానిచ=శకునములను; పశ్యామి=చూచుచున్నాను; ఆహవే=యుద్ధమునందు; స్వజనం=నావారిని; హత్వా=హరించి; శ్రేయశ్చ=ఎట్టిమేలును; నానుపశ్యామి=చూడను ॥౩౧॥

శంకరభాష్యతత్త్వబోధినీ—

ఓ శ్రీకృష్ణా! ఈరణభూమియందు వామనేత్రము దురుట, నక్కలు కూయుట, గ్రధవాయసాదులు యప్రదక్షిణముగ సంచరించుట మొదలగు దుర్నిమిత్తములును గానవచ్చుచున్నవి. యుద్ధమునందు నావారలను జంపుటవలన నాకెట్టిమేలునుకానరాదు ॥౩౧॥

—౧వ అధ్యాయము—౩౧వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము—

నేనాత్మజ్ఞానిని గానందున దుఃఖించు స్వభావము కలవాడను. కనుకనే యీదుఃఖజన్యమగు ము ననుభవించుచుంటిని. ఇక నీవన్ననో సదానందస్వరూపుడవు గాన శోకసంబంధము లేనివాడవు. నదర్శనము మనమిరువురులకు సమానమైనను శోకసంబంధము లేని నీవు నన్ను శోకరహితుని జేయుమని సము. శోకరాహిత్యమును జేయు సామర్థ్యము "కేశవ!" అను సంబుద్ధిచే సూచితమయ్యెను. (కః=బ్రహ్మ, సృష్టికర్తా, ఈశః=రుద్రః సంహర్తా తౌ వాత్యనుకంప్యతయా గచ్ఛతీతి కేశవః) సృష్టికర్తయగు బ్రహ్మను, సంహర్తయగు రుద్రుని, యనుగ్రహించెడివాడు కేశవుడనంబడును. ఈరీతిగ హేతుపుర సముగ యోగ్యప్రవృత్తిహేతువగు తత్త్వజ్ఞానమునకు ప్రతిబంధకమగు శోకమును జెప్పి ఆశోకకృతమును రీతప్రవృత్తిహేతువు నగు విపరీతబుద్ధిని "నచ శ్రేయో నుపశ్యామి" అను శ్లోకముచే జెప్పుచున్నాడు.

"ద్వావిమౌ పురుషౌ లోకే సూర్యమండలభేదినౌ । పరివ్రాడ్యోగయుక్తశ్చ రణే చాభిముఖో హతః" అను వాక్యానుసారము యుద్ధమునందు మృతినొందినవానికే శ్రేయోవిశేషము చెప్పఁబడినది. స్వీయులు కాని వారినైనను జంపి శ్రేయస్సునుఁబొందఁజాలను. ఇఁక స్వజనమును జంపి యేమి ప్రయోజనము" అని సూచించుటకు "స్వజనం" అని జెప్పఁబడెను. ॥ ౩౧ ॥

గీ ॥ న కాంక్షే విజయం కృష్ణ! నచ రాజ్యం సుఖానిచ ।
కిం నో రాజ్యేన గోవింద! కిం భోగై ర్జీవితేన వా ॥౩౨॥

యేషా మర్థే కాంక్షితం నో రాజ్యం భోగా స్సుఖానిచ ।
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ ॥౩౩॥

ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః ।
మాతులా శ్శ్వశురాః పౌత్రా స్స్యాలా స్సంబన్ధిన స్తథా ॥౩౪॥

పదవిభాగము:—

న--కాంక్షే--విజయం--కృష్ణ!--న--చ--రాజ్యం--సుఖాని--చ--కిం--నః--రాజ్యేన--గోవింద!--కిం--భోగైః--జీవితేన--వా ॥౩౨॥

యేషాం--అర్థే--కాంక్షితం--నః--రాజ్యం--భోగాః--సుఖాని--చ--తే--ఇమే--అవస్థితాః--యుద్ధే--ప్రాణాన్--త్యక్త్వా--ధనాని--చ ॥౩౩॥

ఆచార్యాః--పితరః--పుత్రాః--తథా--ఏవ--చ--పితామహాః--మాతులాః--శ్వశురాః--పౌత్రాః--స్యాలాః--సంబంధినః--తథా ॥౩౪॥

ప్రతిపదార్థము :—

హేకృష్ణ!=భక్తజనహృదయములయందుండు పాపముల నాకర్షించు నో శ్రీకృష్ణపరమాత్మా!; విజయం=యుద్ధమునందు జయమును; నకాంక్షే=కోరను; రాజ్యం=రాజ్యమును; సుఖానిచ=సుఖములను; నచకాంక్షే=కోరను; హేగోవిన్ద!=ఇంద్రియములకు సాక్షిభూతుఁడవగునో శ్రీకృష్ణ!; నః=మనకు; రాజ్యేన=రాజ్యముచేత; కిం=ఏమిప్రయోజనము?; భోగైః=భోగములచేఁగాని; జీవితేనవా=జీవనముచేతగాని; కిం=ఏమిప్రయోజనము?; యేషాం=యెవరియొక్క; అర్థే=నిమిత్తము; నః=మనకు; రాజ్యం=రాజ్యము; కాంక్షితం=అభిలషితమయ్యెనో; భోగాః=భోగములు; కాంక్షితాః=అభిలషితములో; సుఖానిచ=సుఖములును; కాంక్షితాని=అభిలషితములో; తే=ఆ; ఇమే=వీరు; ప్రాణాన్=ప్రాణములను; ధనానిచ=ధనములను; త్యక్త్వా=విడచి; యుద్ధే=యుద్ధమునందు; అవస్థితాః=ఉండిరి. ॥౩౨-౩౩॥

ఆచార్యాః=విద్యోపదేష్టలగు ద్రోణాచార్యాదులు, పితరః=పితృసములు; పుత్రాః=అభిమన్యాదులు; తథైవ=అట్లే; పితామహాః=భీష్మాదులు; మాతులాః=శల్యాదులు; శ్వశురాః=ద్రుపదాదులు; పౌత్రాః=మనుమలు; స్యాలాః=భార్యతోబుట్టిన ధృష్టద్యుమ్నాదులు; తథా=అట్లే; సంబంధినః=పరంపరాసంబంధులు; సంతి=కలరు ॥౩౪॥

శాంకరభాష్యతత్త్వబోధినిః—

ఓ(శ్రీ)కృష్ణ! శ్రేయస్సు (మోక్షము) ను గోరు నేను యుద్ధమువలన గలుగ బోవు తుచ్ఛమైన విజయమునుం గాని, దానివలన ప్రాప్తించు రాజ్యమును గాని, రాజ్యమువలన ప్రాప్తించు విషయసుఖములను గాని కోరను. "చక్షుషశ్చక్షుః" ఇత్యాదిశ్రుతులచే సర్వేంద్రియములకు సాక్షిభూతుండవగు నోశ్రీకృష్ణా! ఎవరినిమిత్తము రాజ్యము, భోగములు, సుఖములును మనము కోరుచున్నామో అట్టి పితృపితామహాచార్యస్యాలకాదులు ధనప్రాణములను లెక్కసేయక యుద్ధమునందు నిలచియుండిరి. అట్టివారు మరణింప మన కీరాజ్యమువలనగాని, భోగములవలనగాని, జీవితమువలనగాని యేమిప్రయోజనము గలదు? ॥౩౨-౩౩॥

ఎవరు లేనిచో రాజ్యభోగాదులు వ్యర్థమో వారెవ రనిన? పితృసములు ద్రోణాచార్యకృపాచార్యాదులు, అభిమన్యుప్రభృతిపుత్రులు, తాతయగు భీష్ముఁడు, మేనమామలగు శల్యాదులు, మామలగు ద్రుపదాదులు, మనుమలు, స్యాలకులగు ధృష్టద్యుమ్నాదులు, మఱియు నితరులగు సంబంధులు ఇందఱను జంపియా మనమీతుచ్ఛరాజ్యభోగాదులను గైకొనుట? ॥౩౪॥

—౧వ అధ్యాయము — ౩౨-౩౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము—

యుద్ధమువలన యదృష్టఫలము లేకున్నను విజయ, రాజ్య సుఖాదిదృష్టఫలమున్నను దానిని నేను గోరను. అని తెల్పుటకు "నకాంక్షే" అని పూర్వార్థము చెప్పఁబడెను. ప్రయోజనము లేకపోవుటచే నట్టింటిసని దెల్పుటకే "కింనో రాజ్యేన" అనిచెప్పఁబడెను. రాజ్యాదు లక్కఱలేకపోవుటకు హేతువును "యేషా మర్థే" అనునదిమొదలుకొని జెప్పెను. "సర్వేంద్రియ ప్రవర్తకుడవగు నీకే నాయైహిక ఫల వైరాగ్యము నెరుగుదువు" అని దెల్పుటకు "గోవింద!" అని సంబోధించెను. "గాః ఇంద్రియాణి విందతీతి గోవిందః" సర్వేంద్రియసాక్షియని గోవిందశబ్దమున కర్థము.

శంకరానందీయము—

"అప్యకార్యశతం కృత్వా భర్తవ్యా మను రబ్రవీత్" అను వచనముచే నీవు స్వజనపోషణకొఱకు తప్పక యుద్ధము చేయవలయునందువా? అట్లు కాదు, ఎవరినిమిత్తము రాజ్యాదులాకాంక్షితములో, ఎవరు ఆకార్యములను జేసియైన బోషింపఁదగినవారో వారే నాతో యుద్ధము జేయుటకు సంసిద్ధులై యుండిరి" అని జెప్పుటకు "యేషామర్థేకాంక్షితం" ఇత్యాదికము నుపక్రమించెను.

భాష్యోత్కర్షదీపిక—

"హేకృష్ణ" అను సంబోధనచే "వాసుదేవే మనో యస్య జపహోమార్చనాదిషు। తస్యాన్తరాయో మైత్రేయ! దేవేన్ద్రత్వాదికం ఫలం" అను వచనానుసారము పరమేశ్వరునియందు భక్తికి

గీ ॥ ఏతా న్న హంతు మిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన!।
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కింను మహీకృతే ॥౩౫॥

పదవిభాగము :—

ఏతాన్—న—హంతుం—ఇచ్ఛామి—ఘ్నతః—అపి—మధుసూదన— అపి—త్రైలోక్య రాజ్యస్య—హేతోః—కిం—ను—మహీకృతే ॥౩౫॥

ప్రతిపదార్థము :—

ఈశ్లోకమున "అహం" అనుపదమధ్యాహార్యము. అహం=నేను; హేమధుసూదన! మధు యను రాక్షసుని సంహరించిన యోశ్రీకృష్ణ!; ఘ్నతోఽపి=నన్ను కొట్టుచున్న వారైనను; ఏతాన్=ఈదుర్యోధనాదులను; త్రైలోక్యరాజ్యస్య=త్రైలోక్యరాజ్యముయొక్క; హేతో రపి=హేతువుకొఱకైనను; హంతుం=చంపుటకు నేచ్ఛామి=కోరను, మహీకృతే=భూమిని మిత్తము; కింను=ఏమిచెప్పవలెను. ॥౩౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

తన రాజ్యమునకు శత్రువు లగుట నవశ్యవధ్యులగువారియందు జాలిగొని మోహవశుడై స్వధర్మమగుయుద్ధమునుండి వైరాగ్యముబొంది యర్జునుడిట్లనెను. "జిఘాంసంతం జిఘాంసీయాత్" చంపగోరుచున్నవానిని చంపదలపవలెను. అను న్యాయమున ననుసరించి దుర్యోధనాదుల వధ యధర్మఫలకము గాకున్నను, ఓశ్రీకృష్ణా! నన్ను చంపను న్న దుర్యోధనాదులను త్రిలోకాధిపత్యము నాకొసంగినను జంపజాలను. ఇక నీభూరాజ్య మునిమిత్తము వీరలను జంపుదునే? ॥౩౫॥

యంతరాయములగు విజయ, రాజ్యాదులను హరించుటయే నీకుగల యనుగ్రహమని సూచించి "యస్యానుగ్రహ మిచ్ఛామి తస్య విత్తం హరా మ్యహం" అను భగవద్వచనానుసారము విజయరాజ్యాదులను నీయందుగల భక్తి కంతరాయములని యాలోచించితివైన వాటినిగోరను" అని "నకాంక్షే విజయం' అను వాక్యముచే సూచించెను. ॥ 3_33-॥

—౧వ అధ్యాయము—3౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

భాష్యోత్కర్ష దీపిక :—

"మధుసూదన" అను స్థలమున మధుపదము కైటభాసురునికి గూడ నుపలక్షణము. మధుకైటభు లనగ రజస్తమస్సులు. వాటిని నశింపజేసెడి నీవు నీభక్తుడనగు నన్ను రజస్తమోరూపము, స్వజనహింసారూపము నగు నీఘోరకర్మయందు నియోగించుట తగదని "మధుసూదన" అను సంబోధనముచే సూచించెను. ॥౩౫॥

గీ || నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతి స్స్యా జ్జనార్దన! ।
పాప మేవా(శయే దస్మా న్హత్వైతా నాతతాయినః ||౩౬||

పదవిభాగము—

నిహత్య--ధార్తరాష్ట్రాన్--నః--కా--ప్రీతిః--స్యాత్-- జనార్దన!-- పాపం-- ఏవ--ఆశ్రయేత్--అస్మాన్--హత్వా--ఏతాన్--ఆతతాయినః ||౩౬||

ప్రతిపదార్థము—

హేజనార్దన!=ఓశ్రీకృష్ణ!; ధార్తరాష్ట్రాన్=దుర్యోధనాదులను;నిహత్య=చంపి; నః=మనలకు; ప్రీతిః=సంతోషము; కా=ఏమిటి?; అస్మాన్=నిర్దోషులగు మనలను; హత్వా=చంపి; ఏతాన్=ఈ; ఆతతాయినః= "అగ్నిదో గరదశ్చైవ" అన్నరీతి నిప్పటికే యాతతాయులయిన దుర్యోధనాదులను; పాపమేవ=నిర్దోషులగు స్వజనమును హింసించుట వలన ప్రాప్తించు పాపమే; ఆశ్రయేత్=ఆశ్రయింపనిమ్ము ||౩౬||

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఓశ్రీకృష్ణా! శత్రువులగు దుర్యోధనాదులను సంహరించిన యెడల ప్రీతి సంభవించును గాన యుద్ధమే కర్తవ్యమనెదవేమో కూ. పెదతండ్రి ధృతరాష్ట్రుని పుత్రులగు దుర్యోధనాదులగు స్వజనమును హింసించుటవలన మన కెట్టి ప్రీతి కలుగును? మనము దుర్యోధనాదులను హింసింపమేని వారే మిమ్ములను హింసించెద రనెదవా? అట్లేని నిర్దోషులగు మనలను హింసించి ఇదివరకే ఆతతాయులగు ("అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణిర్ధనాపహృత్ । క్షేత్రదారహరశ్చైవ షడైతే హ్యాతతాయినః" ఇండ్ల కగ్నిని పెట్టువాడు, విషమును బెట్టువాడు, నిష్కారణముగ శస్త్రాస్త్రములను ధరియించువాడు, పరధనముల నపహరించెడివాడు, పరక్షేత్రముల నపహరించువాడు, పరదారల నపహరించువాడు, నీయార్గురు నాతతాయులనబడుదురు.) నీదుర్యోధనాదులు మఱియు పాపిష్టులగుదురు గాక.

లేక: ఈదుర్యోధనాదు లాతతాయిలు గాన నవశ్యవధ్యులే కాని యతిదీనులగుటచే శోచ్యులు గాన నిట్టివారిని హింసించిన యెడల స్వజనులను హింసించుట వలన గలుగు పాపము మనలనే యాశ్రయించును.

లేక:— గురుభ్రాతృపుత్రసుహృద్బాంధవులగు వీరలనే హింసింతుమేని మనమే యాతతాయుల మగుదుము. గాన నట్టి గురుభ్రాత్రాదుల హింసవలన పాపము మనలనే యాశ్రయించును. కాన మనకు యుద్ధమును విరమించుకొనుటయే శ్రేయస్కరము ||౩౬||

శ్లో॥ తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాంధవాన్ ।
స్వజనం హి కథం హత్వా సుఖిన స్స్యామ మాధవ ! ॥ ॥౩౭॥

పదవిభాగము :—

తస్మాత్—న—అర్హాః—వయం—హన్తుం—ధార్తరాష్ట్రాన్—స్వబాంధవాన్—స్వజనం—హి—కథం—హత్వా—సుఖినః—స్యామ—మాధవ ! ॥ ॥౩౭॥

ప్రతిపదార్థము :—

హేమాధవ!=ఓశ్రీకృష్ణ; తస్మాత్=ఆకారణమువలన (స్వజనమును సంహరించుటవలన ఫలములేకపోవుట, మఱియు ననర్థము సంభవించుటవలన;) స్వబాంధవాన్=మనబంధువులగు; ధార్తరాష్ట్రాన్=దుర్యోధనాదులను; హన్తుం=సంహరించుటకు; వయం=మనము; నార్హాః=తగినవారలము కాము; స్వజనం=మనవారలను; హత్వా=చంపి; కథం=ఎవ్విధమున; సుఖినః=సుఖవంతులము; స్యామ=కాఁగలము? ॥౩౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దుర్యోధనాదులను సంహరించుటవలన ఫలము లేకపోగా ననర్థప్రాప్తియు గలుగుచున్నది. కాన మన బంధువులగు దుర్యోధనాదులను సంహరించు టర్హాకృత్యము కాదు. స్వజన మున్నఁగదా రాజ్యసుఖము. అట్టి స్వజనమును సంహరించి మనమెట్లు సుఖమును బొందుదుము. ॥౩౭॥

—౧వ అధ్యాయము—౩౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము—

ఇట "జనార్దన!" అను సంబోధనమువలన "ఓశ్రీకృష్ణ! నీవు ప్రళయకాలమందున సర్వజనసంహారకుఁడవైనను ని న్నే పాప మంటకుండును. ; కాన నేనుకాక నీవే యీబంధువధను జేయదగుదువు" అని సూచింపఁబడెను.

ఆతతాయులుగాన నీదుర్యోధనాదులు వధ్యులే యందువా? "స్మృత్యోర్విరోధే న్యాయస్తు బలవా న్వ్యవహారతః । అర్థశాస్త్రాత్తు బలవద్ధర్మశాస్త్ర మితిస్థితిః" అను యాజ్ఞ్యవల్క్యోక్తిచే "ఆతతాయినం హన్యాత్" అను అర్థశాస్త్రముకంటె "మాహింస్యా త్సర్వభూతాని" అను ధర్మశాస్త్రము బలమైనది. కాన; ఆతతాయులైనను వీరలను జంపిన మమ్ములనే పాప మాశ్రయించును గాని దృష్టాదృష్టరూపమగు మఱియొకప్రయోజన మేమియు లేదనిభావము.

శంకరానందీయము—

ఆతతాయిని జంపుట "ఆతతాయిన మాయాంతం" అను యర్థశాస్త్రముచే పాపకార్యము కాకపోయినను ఇట్టి యర్థశాస్త్రముకంటె "స ఏవపాపిష్ఠతమోయః కులనాశనః" అను ధర్మశాస్త్రము బలవత్తరముగాన వీరినిజంపినచో మేమే పాపిష్ఠులమగుదుమని భావము.

భాష్యోత్కర్షదీపిక—

"అపకారియైనను వృద్ధుడగు ధృతరాష్ట్రుని విషయమై యపకారము జేయుదగదు" అని సూచించుటకు "ధార్తరాష్ట్రాః"అని ధృతరాష్ట్రసంబంధమును జూపెను. ॥౩౭॥

గీ॥ యద్యప్యేతే న పశ్యన్తి లోభోపహతచేతసః ।
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ ॥ ॥౩౮॥

గీ॥ కథం న జ్ఞేయ మస్మాభిః పాపా దస్మా న్నివర్తితుమ్ ।
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భి ర్జనార్దన ! ॥౩౯॥

పదవిభాగము:—

యది- అపి--ఏతే--న--పశ్యన్తి--లోభోపహతచేతసః--కులక్షయకృతం-- దోషం-- మిత్రద్రోహే--చ--పాతకమ్ ॥ ॥౩౮॥

కథం--న--జ్ఞేయం--అస్మాభిః-- పాపాత్--అస్మాత్-- నివర్తితుం-- కులక్షయకృతం--దోషం--ప్రపశ్యద్భిః--జనార్దన ! ॥౩౯॥

ప్రతిపదార్థము:—

యద్యపి=విచారింపఁగ; ఏతే=ఈదుర్యోధనాదులు; లోభోపహతచేతసః=రాజ్యలోభముచే కొట్టబడిన చిత్తము గలవారై; కులక్షయకృతం=స్వకులనాశనము వలన గలుగు; దోషం=దోషమును; మిత్రద్రోహే=మిత్రద్రోహమునందుగల; పాతకంచ=పాతకమును; నపశ్యన్తి=తెలుసికొనకున్నారు. ॥౩౮॥

హేజనార్దన!=ఓశ్రీకృష్ణ! ; కులక్షయకృతం=కులక్షయము వలనగలుగు; దోషం=దోషమును(పాపమును;) ప్రపశ్యద్భిః=తెలిసికొన్న; అస్మాభిః=మనచేత; అస్మాత్=ఈ(ఈకులక్షయమువలన, మిత్రద్రోహమువలన ప్రాప్తించిన;) పాపాత్=పాపమునుండి; నివర్తితుం=మళ్ళుటకు; కథం=ఎట్లు; నజ్ఞేయం=తెలుసుకొనబడతగదు? ॥౩౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అర్జున దుర్యోధనాదులకు మాత్రము కులక్షయమునందు, స్వజనహింస యందు ప్రవృత్తియేల? అందువేమో! వారు రాజ్యలోభముచే యుక్తాయుక్తజ్ఞానము లేనివారు. కాన వారు కులక్షయమునలన ప్రాప్తించిన దోషమును, మిత్రద్రోహమునగల దోషమును తెలిసికొన కున్నారు. కావుననే దుర్యోధనాదులకు స్వజన హింసారూపమగు యుద్ధమునందు బ్రవృత్తి కలిగినది. ॥౩౮॥

"దుర్యోధనాదుల కెట్లు యుద్ధప్రవృత్తి గలదో మనకును యట్లేయుద్ధప్రవృత్తి యందు నమ్మకముండుఁగాక" యని యనెదవేమో మిత్రద్రోహము వలనఁబ్రాప్తించెడి పాపమును, కులక్షయము వలన ప్రాప్తించెడి పాపమును తెలిసికొనజాలని దుర్యోధనాదులకు తత్పరిహారము సంభవింపకపోయినను, దద్వివేకము గల మనకట్టి పాప పరిహార మెట్లు తెలియకపోవును? ॥౩౯॥

—౧వ అధ్యాయము—౩౯వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము:—

"ఆహూతో ననివర్తేత ద్యూతాదపి రణాదపి" అనియు "విజితం క్షత్రియస్య" అను,

శ్లో॥ కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మా స్సనాతనాః ।
ధర్మే నష్టే కులం కృత్స్న మధర్మో ఽభిభవ త్యుత ॥ ॥౪౦॥

పదవిభాగము:—

కులక్షయే— ప్రణశ్యన్తి— కులధర్మాః— సనాతనాః— ధర్మే— నష్టే— కులం— కృత్స్నం—అధర్మః—అభిభవతి—ఉత ॥ ॥౪౦॥

ప్రతిపదార్థము:—

కులక్షయే=కులమునశింపఁగా; సనాతనాః=ప్రాచీనమైన; కులధర్మాః=కులధర్మములు; ప్రణశ్యన్తి=నశించుచున్నవి; ధర్మే=కులధర్మము; నష్టే=నశించినచో; కృత్స్నం=సమస్తమైన; కులం=కులమును; అధర్మః=అధర్మము; అభిభవతి=తిరస్కరించుచున్నది. ॥౪౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మనకు యుద్ధమునందు ప్రవృత్తిలేకపోవుటకు హేతువగునట్టి కులక్షయమునందుగల దోషమెట్టిదనిన?

కులక్షయమైనయెడల కులధర్మములను పాలించువారు నశించెదరు. వారులేనియెడల చిరంతనములగు కులధర్మములు (అగ్నిహోత్రాదికర్మలవలన సాధింపఁదగిన ధర్మములు) నశించిపోవును. అట్టిధర్మము నశించెనేని నశింపఁగా మిగిలిన కులము నధర్మము వ్యాపించుచున్నది. అనఁగా నష్టావశిష్టమగు కులమంతయు నగ్నిహోత్రాది ధర్మముల నాచరించు వారులేమిచే నధర్మభూయిష్టము కాఁగలదు. ॥౪౦॥

వాక్యములప్రకారము క్షత్రియులకు యుద్ధము ధర్మమనియు, యుద్ధార్జితమగు ధనము ధర్మ్యమనియును శాస్త్రములు నిశ్చయించుచున్నవి. కాన ధార్తరాష్ట్రులు లుబ్ధచిత్తులైనను వారిచే యుద్ధమున కాహ్వానింపబడినమీరు యుద్ధమునందు ప్రవర్తింపకుండుటయనుచితము" అని శ్రీకృష్ణుఁడనునని యర్జునుడాశంకించుకొని "పాపాదస్మాన్నివర్తితుం" (ఈబంధువధరూపమైనపాపమునుండి మరలుటకుమనమెందుకు తెలుసుకొనఁగూడదు) అనిచెప్పెను. అనఁగా "ఈ కార్యము శ్రేయస్సాధనము" అనుజ్ఞానము ఆయా కార్యములయందు ప్రవర్తకమగును. యెయ్యది యశ్శ్రేయస్సునుగూర్చనిదో యది శ్రేయస్సాధనమగును. అట్లుకానిచో శాస్త్రోక్తమగు శ్యేనయాగముగూడ ధర్మము కావలసియుండెడిని. ఈవిషయమునే "ఫలతోఽపి చ యత్కర్మ నానర్థే నానుబధ్యతే। కేవలప్రీతిహేతుత్వా త్తద్ధర్మ ఇతి కథ్యతే" అను వాక్యముగూడ తెలుపుచున్నది. అందుచే శాస్త్రప్రతిపాదితమైనను, అశ్శ్రేయస్సును గూర్చునదిగాన శ్యేనయాగమునందువలె యుద్ధమునందు ప్రవర్తించుట మనకనుచితము గాదు అనిభావము. ॥ ౩౮ ॥

॥ అధర్మాభిభవాత్కృష్ణ! ప్రదుష్యన్తి కులస్త్రియః ।
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ! జాయతే వర్ణసఙ్కరః ॥ ॥౪౧॥
॥ సఙ్కరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ ।
పతన్తి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః ॥ ॥౪౨॥

పదవిభాగము :—

అధర్మాభిభవాత్--కృష్ణ!--ప్రదుష్యన్తి--కులస్త్రియః--స్త్రీషు--దుష్టాసు--వార్ష్ణేయ!--జాయతే--వర్ణసఙ్కరః ॥ ॥౪౧॥

సంకరః--నరకాయ--ఏవ--కులఘ్నానాం--కులస్య--చ--పతన్తి--పితరః--హి--ఏషాం--లుప్తపిండోదకక్రియాః ॥ ॥౪౨॥

ప్రతిపదార్థము :—

హేకృష్ణ!=భక్తహృదయస్థనిఖిలపాపములను నశింపజేయు శ్రీకృష్ణ!; అధర్మాభిభవాత్=అధర్మముచేనైన తిరస్కారమువలన; కులస్త్రియః=కులస్త్రీలు; ప్రదుష్యన్తి=చెడుచున్నారు; హేవార్ష్ణేయ!=ఓవృష్ణికులసంభూతుడవగు శ్రీకృష్ణ!; స్త్రీషు=స్త్రీలు; దుష్టాసు=దుష్టులైనచో; వర్ణసఙ్కరః=వర్ణసంకరము; జాయతే=కలుగుచున్నది. ॥౪౧॥

సంకరః=సంకరము; కులఘ్నానాం=కులనాశము చేసినవారికిని; కులస్యచ=అట్టివారి కులమునకు; నరకాయైవ=తప్పక నరకముకొరకు; ("భవతి" అనుపదమధ్యాహార్యము) భవతి=అగుచున్నది; ఏషాం=ఇట్టి వర్ణసంకరకారకులయొక్క; పితరోహి=పితరులు; లుప్తపిండోదకక్రియాః=లుప్త=లోపించిన, పిండ=పిండములయొక్కయు; ఉదక=ఉదకములయొక్కయు; క్రియాః=క్రియలుకలవారై; పతన్తి=నరకములందుఁ బడుచున్నారు ॥౪౨॥

శాంకరభాష్యతత్త్వబోధినీ :—

నష్టాపశిష్టమగు కుల మధర్మభూయిష్ఠమగునేని యేమిదోషము ప్రాప్తించు ననిన? అగ్నిహోత్రాది కర్మలనాచరించు వారు లేమి నధర్మము కులమునావరించును. దాన కులస్త్రీలు వ్యభిచారాది దోషదూషితలగుదురు. అట్లు కులస్త్రీలు దుష్టులైనచో వర్ణసాంకర్య మేర్పడును. ॥౪౧॥

కులమును నశింప జేయువారును, వారికులమును, కులనాశము వలన గలుగు సాంకర్యదోషముచే నరకమును బొందుదురు. ఇంతేకాదు: కులక్షయకారకుల వంశము నశించుటచే పితరుల కుత్తరక్రియలు జేయు వారలులేమింజేసి పిండోదకక్రియలులేక ప్రేతత్వనివృత్తి కాజాలదు. ప్రేతత్వము పోకున్న నాపితరులు శాశ్వతముగ నరకమున మ్రగ్గుచుందురు. ॥౪౨॥

గీ॥ దోషైరేతైః కులఘ్నానాం వర్ణసఙ్కరకారకైః ।
ఉత్సాద్యన్తే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥౪౩॥

గీ॥ ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన! ।
నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ ॥ ॥౪౪॥

పదవిభాగము:—

దోషైః--ఏతైః--కులఘ్నానాం--వర్ణసంకరకారకైః--ఉత్సాద్యన్తే--జాతిధర్మాః--కులధర్మాః--చ--శాశ్వతాః ॥ ॥౪౩॥

ఉత్సన్నకులధర్మాణాం--మనుష్యాణాం-- జనార్దన!-- నరకే--నియతం-- వాసః--భవతి--ఇతి--అనుశుశ్రుమ ॥ ॥౪౪॥

ప్రతిపదార్థము:—

ఏతైః=ఈ; వర్ణసంకరకారకైః=వర్ణసంకరమును జేయునట్టి; దోషైః=దోషములచేత; కులఘ్నానాం=కులనాశకులయొక్క; శాశ్వతాః=శాశ్వతములగు; జాతిధర్మాః=జాతిధర్మములు; కులధర్మాశ్చ=కులధర్మములును; ఉత్సాద్యన్తే=నశింపజేయబడుచున్నవి. ॥౪౩॥

హేజనార్దన!=ఓశ్రీకృష్ణపరమాత్మ! ఉత్సన్నకులధర్మాణాం=నశించిన కులధర్మములుగల; మనుష్యాణాం=మనుష్యులకు; నరకే=నరకమునందు; నియతం=నియతమగు; (తప్పని) వాసః=నివాసము; భవతి=అగుచున్నది; ఇతి=ఈరీతిని; అనుశుశ్రుమ=స్మృతిరహస్యముల నెఱిగిన పెద్దలవలన వినుచుంటిమి; ॥౪౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

వర్ణసంకరమునకు కారణమగు పైనిఁజెప్పఁబడిన పాపములచేత కులమును గూల్చివేసినవారి శాశ్వతములగు జాతిధర్మములు,కులధర్మములు నశించిపోవుచున్నవి. ఇట్టిమహోపద్రవమునకు యుద్ధము హేతువు. కాన మనమట్టి మహోపద్రవహేతువగు యుద్ధమును మానుటయే శ్రేయస్సాధనము. ॥౪౩॥

జాతిధర్మములు, కులధర్మములు నశించెనేని వాని నాచరించు వారుండరు. అట్టి శాశ్వతమగు జాతిధర్మములను, కులధర్మముల నాచరింపని వారికి నరకమునందు నివాసము తప్పదు. అని ధర్మశాస్త్రవేత్తల వలన వినుచుంటిమి. కానఁ నిట్టి మహానర్థమూలమగు యుద్ధము మానుటయే మేలు. ॥ ౪౪ ॥

—౧వ అధ్యాయము—౪౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

శ్రీధరీయము:—

"ప్రాయశ్చిత్త మకుర్వాణాః పాపేషు నిరతా నరాః । అపశ్చాత్తాపినః కష్టా న్నిరయాన్ యాన్తి దారుణాన్" ఇత్యాది వచనములచే నుత్సన్నకులధర్ములకు నియతముగ నరకమునందు నివాసము సంభవించునని వినుచుంటిమి. ॥౪౪॥

గీ॥ అహో! బత! మహ త్పాపం కర్తుం వ్యవసితా వయమ్ ।
యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజన ముద్యతాః ॥౪౫॥
గీ॥ యది మా మప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః ।
ధార్తరాష్ట్రా రణే హన్యు స్తన్మే క్షేమతరం భవేత్ ॥౪౬॥

పదవిభాగము:—

అహో!— బత!— మహత్— పాపం— కర్తుం— వ్యవసితాః— వయం— యత్— రాజ్యసుఖలోభేన— హన్తుం— స్వజనం— ఉద్యతాః ॥ ౪౫ ॥

యది— మాం— అప్రతీకారం— అశస్త్రం— శస్త్రపాణయః— ధార్తరాష్ట్రాః— రణే— హన్యుః— తత్— మే— క్షేమతరం— భవేత్ ॥ ౪౬ ॥

ప్రతిపదార్థము:—

యత్=ఏకారణమువలన; లేక ("యత్" అనునది లుప్తతృతీయాంతపదము) యత్=ఏ; రాజ్యసుఖలోభేన=రాజ్యసుఖమునందుగల లోభముచేత; స్వజనం=స్వజనమును;హంతుం=సంహరించుటకు; ఉద్యతాః=ఉద్యుక్తులమో; తత్ (ఈపదమధ్యాహార్యము) ఆకారణమువలన, వయం=మనము; మహత్=గొప్ప; పాపం=పాపమును;కర్తుం=చేయుటకు; వ్యవసితాః=పూనుకొన్నారము; అహో!=ఎంతఆశ్చర్యము; బత!=ఎంతకష్టము!

శస్త్రపాణయః=శస్త్రహస్తులగు;ధార్తరాష్ట్రాః=దుర్యోధనాదులు; అశస్త్రం=శస్త్రములు లేనట్టియు; అప్రతీకారం=ప్రతిక్రియచేయనట్టి; మాం=నన్ను; రణే=యుద్ధమునందు; హన్యుర్యది=సంహరించినయెడల; తత్=అది; మే=నాకు; క్షేమతరం=అతిశ్రేష్ఠమై; భవేత్=అగును. ॥౪౫॥ ౪౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"గుణదోషవిభాగము తెలిసిన మనకు రాజ్యప్రాప్తివలన గలుగు సుఖోపభోగములందుగల లోభముచే స్వజనుల హింసించుటయందు కల ప్రవృత్తి యతికష్టమైనది" [మంచిదికాదు) అని తెలిసియున్నను రాజ్యసుఖలోభముచే స్వజనహింసా స్వరూపదోషమునందు ప్రవర్తించుచుంటిమి. ఎంతఆశ్చర్యము! ఎంతకష్టము ప్రాప్తించెను. ॥౪౫॥

"శత్రువులను బరిభవింప జాలిన శస్త్రాస్త్రములను వదలి శత్రుభూతుడవై యుద్ధమునందు విముఖుడవై యున్నచో శస్త్రపాణులగుశత్రువులు నిన్ను సంహరింపరా?" అని యనెదవేమో? శస్త్రాస్త్రసంపన్నులగు దుర్యోధనాదులు శస్త్రములను విడచి యుద్ధవిముఖుడనగు నన్ను యుద్ధమునందు సంహరించినయెడల యది నాకు మిక్కిలి క్షేమము. ఏలయన? మనుష్యులకు ప్రాణములను రక్షించుటకన్న నహింసారూపధర్మముత్కృష్టము. కాన: ప్రాణసంరక్షణధర్మముకన్న గొప్పదగు నహింసాధర్మము నాచే నాచరింప బడినదగును. ॥ ౪౬ ॥

గీ॥ సంజయ ఉవాచ:—

ఏవ ముక్త్వాఽర్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్ ।
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః ॥౪౭॥

పదవిభాగము:—

ఏవం— ఉక్త్వా— అర్జునః— సంఖ్యే— రథోపస్థః— ఉపావిశత్— విసృజ్య— సశరం— చాపం— శోకసంవిగ్నమానసః. ॥౪౭॥

శ్రీపదార్థము:—

సంజయః=సంజయుడు; ఉవాచ=పలికెను.

అర్జునః=అర్జునుడు; శోకసంవిగ్నమానసః= శోక=దుఃఖముచేత; సంవిగ్న=వ్యాప్తమైన; మానసః=మనస్సుకలవాడై; ఏవం=ఈరీతిని; ఉక్త్వా=పలికి సంఖ్యే=యుద్ధమునందు; సశరం=బాణములతోగూడిన; చాపం=విల్లును; విసృజ్య=విడచి; రథోపస్థః=రథమునందున్నవాడై; ఉపావిశత్ =కూరుచుండెను. ॥౪౭॥

—౧వ అధ్యాయము—౪౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

శంకరానందీయము:—

కులమును నశింపజేయుటవలన గలిగెడి దోషము, దానివలన గలిగెడి నరకపతనము, అపకీర్తి మొదలగుయనర్థములు లేకుండుటయు, పురాకృతపుణ్యము నశించకుండుటయు క్షేమతరశబ్దార్థము ॥౪౬॥

—అధ్యాయసముదాయార్థము—

పరమార్థప్రపా:—

శ్లో॥ "సద్యో మోక్షాధికారీ స భవతి ఖలు యః పాపభీరు ర్వితృష్ణః
తాదృ క్పార్థోఽస్తి తస్మా న్నిజకులదమనా ద్రాజ్యభోగా న్నివృత్తః ।
మత్త్వైవం యాదవేశోఽ ప్యనుపద మకరో ద్బ్రహ్మవిద్యోపదేశం
భూభృద్ధర్మానురూపం త దిద మభిహితం త్వాదిమాధ్యాయకృత్యమ్ ॥

ఎవడు పాపభీరువో, ఆశారహితుడో వాడు మోక్షాధికారి యగును. ప్రస్తుతము స్వీయకులహింసనుండియు, రాజ్యభోగము నుండియు విముఖుడైన యర్జునుని యట్టి మోక్షాధికారిగ నూహించి శ్రీకృష్ణభగవానులు వెంటనే క్షత్రియధర్మానురూప మగు బ్రహ్మవిద్య నుపదేశించెను.

ఇదియే యీ ప్రథమాధ్యాయసముదాయార్థము.

ప్రథమాధ్యాయశ్లోకవ్యాఖ్యావిశేషములుముగిసెను.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సంజయుడు ధృతరాష్ట్రునిగూర్చి చెప్పుచుండెను.

ఓధృతరాష్ట్ర! అర్జునుడీవిధముగ శోకమోహావ్యాకులుడై యుద్ధరంగమధ్యమున రథసమీపమునందు [రథమధ్యమున) బాణములను, గాండీవమును విసర్జించి నేను యుద్ధ మొనర్చనని కూర్చుండెను. ॥౪౭॥

ఇతిశ్రీ మహాభారతే శతసాహస్ర్యాం సంహితాయాం వైయాసిక్యాం భీష్మపర్వణి
శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం। యోగశాస్త్రే శ్రీకృ
ష్ణార్జునసంవాదేఽర్జున విషాదయోగోనామ ప్రథమోఽధ్యాయః.

ఓం తత్సత్.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఇట్లు నూరువేలసంఖ్యగలిగి వ్యాసప్రోక్తము, సంహితారూపమునగు మహాభారతమునంద
ంతర్గతమైన భీష్మపర్వమునందున్న యుపనిషద్రూపము, బ్రహ్మవిద్యారూపమును
యోగశాస్త్రమునగు భగవద్గీతలయందున్న శ్రీకృష్ణార్జున సంవాదమం
దుగలయర్జునవిషాదమను పేరి ప్రథమాధ్యాయము,

సమాప్తము.

శుభమస్తు.

శ్రీభగవద్గీతా

శాంకరభాష్యతత్త్వబోధిని

శ్రీభగవద్గీతాశాఙ్కరభాష్యమ్.

ద్వితీయోఽధ్యాయః.

గీ॥ సంజయ ఉవాచ :—

తం తథా కృపయాఽఽవిష్ట మశ్రుపూర్ణాకులేక్షణమ్ ।
విషీదన్త మిదం వాక్య మువాచ మధుసూదనః ॥ ॥౧॥

పదవిభాగము :—

సంజయః--ఉవాచ—తం--తథా--కృపయా--ఆవిష్టం--అశ్రుపూర్ణాకులేక్షణం--విషీదన్తం--ఇదం--వాక్యం--ఉవాచ--మధుసూదనః ॥ ॥౧॥

ప్రతిపదార్థము :—

సంజయః=సంజయుండు; ఉవాచ=పలికెను.— మధుసూదనః=మధ్వాసురుని సంహరించిన శ్రీకృష్ణపరమాత్మ; విషీదన్తం=దుఃఖించుచున్నట్టియు; తథా=స్వజనమరణ ప్రసక్తిజ్ఞానముచే; కృపయా=దయచేత; ఆవిష్టం=వ్యాప్తమైనట్టియు; అశ్రుపూర్ణాకులేక్షణం, అశ్రు=కన్నీటితో, పూర్ణ=నిండిన, ఆకుల=కలఁతవడిన, ఈక్షణం=కన్నులుగల; తం=అయర్జునిఁగూర్చి; ఇదం=ఈచెప్పఁబోవు; వాక్యం=వాక్యమును; ఉవాచ=పలికెను. ॥౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

అహింసయు, భిక్షాటనమును బరమధర్మములని తలంచి యర్జునుఁడు యుద్ధవిముఖుఁడాయెనని సంజయునివలన విని ధృతరాష్ట్రుఁడు తనకుమారులగు దుర్యోధనాదుల రాజ్యమప్రచలితమని నిశ్చయించుకొని స్వస్థచిత్తుఁడై యుండెను. అట్టి ధృతరాష్ట్రునిఁగాంచి సంజయుఁడీధృతరాష్ట్రుని దుర్బుద్ధిని దొలఁగించు నూహతో నిట్లు పలికెను.

ఓధృతరాష్ట్ర! శ్రీకృష్ణపరమాత్మ మాటిమాటికినిఁ గృత్యాకృత్యములను జ్ఞాపకము చేయుచున్నను నర్జునుఁడు దృఢతరమగు మోహమువలనఁ గల్గిన విపరీతజ్ఞానముచే

శాంకరభాష్యతత్త్వబోధిని :—

జనించిన శోకము కలవాఁడగుటంబట్టి కృత్యాకృత్యములనుస్మరింపకపోఁగా దిరిగి శ్రీకృష్ణుఁడు :— కన్నీరు రాల్చుచుఁ దిక్కుదిక్కులు చూచుచుఁ దనవారు మరణింతురే యని కనికరించి దుఃఖించుచున్న యర్జునునిఁగూర్చి యిట్లు పలికెను. ॥౧॥

—♦౨వ అధ్యాయము— ౧ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము♦—

ఈశ్లోకమున "కృపయాఽఽవిష్టం" అని కృపనుఁ గర్తగాను, అర్జునునిఁ గర్మగాను జేయుటచే నర్జునునకుఁ గృప స్వాభావసిద్ధమనియు, "విషీదంతం" అని యర్జునునిఁ గర్తగాను, విషాదమునుఁ గర్మగాను జేయుటచే నర్జునునకు విషాద మాగంతుకమనియు సూచిత మయ్యెను.

"మధుసూదనః" అనుటచేస్వయముగ మధ్వాసురాదిదుష్టనిగ్రహకర్తయగు శ్రీకృష్ణుఁడర్జునునిఁ గూడ దుష్టనిగ్రహమందు నియోగించుట కుపక్రమించె నని సూచితమయ్యెను.

శంకరానందీయము♦—

సదసద్వివేకముచేతను, తీవ్రవైరాగ్యముచేతను, మోక్షేచ్ఛచేతను సర్వకర్మలను సంన్యసించిన బ్రాహ్మణునకు మోక్షసాధనసంపత్తియొక్కయు, బ్రాహ్మణత్వముయొక్కయు సాఫల్యముకొఱకు "తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్" అను నీమొదలగు శ్రుతులుజెప్పినరీతిని శ్రోత్రియుఁడు, బ్రహ్మనిష్ఠుఁడు నగు సద్గురువు నాశ్రయించి "ఆత్మావారే ద్రష్టవ్య శ్రోతవ్యః" "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" అను శ్రుతిస్మృతులు జెప్పిన విధమున బ్రహ్మజ్ఞానము కొఱకు వేదాంతవిచారమును జేయవలె నను యర్థమును సూచించుటకును, సదసద్వివేకము, పరమార్థాపేక్షగల యర్జునుని "శిష్య స్తేఽహం శాధి మాంత్వాం ప్రపన్నం" అనురీతిని జెప్పఁబడిన యీశ్వరప్రపత్తిని, భగవత్కృతమగు నాత్మానాత్మోపదేశమును ప్రతిపాదించుటకీద్వితీయాధ్యాయ మారంభింపఁబడెను.

"సర్వేషాం దేహే మధువ దిష్టత్వా న్మధు రహంకారః త మాత్మప్రకాశనేన సూదయతి నాశయతీతి మధుసూదనః" సర్వదేహములయందు తేనెవలె నిష్టమగునది గాన నహంకారము మధు వనంబడును. అట్టి యహంకారము నాత్మప్రకాశనముచే నశింపజేయువాడు కాన శ్రీకృష్ణుడు మధుసూదను డనబడును.

లేక, "ఇయం పృథివీ సర్వేషాం మధు" అను శ్రుత్యుక్తప్రకారము స్వరూపానందమును, నపరోక్షానుభూతి కలవారలకు స్ఫురింపఁజేయువాఁడు కాన శ్రీకృష్ణుఁడు మధుసూదనుఁ డనఁబడును.

ఈశ్లోకమున "కృపయాఽఽవిష్టం" అని చెప్పుటచే ముముక్షు వగువాఁడు కృప మొదలగు నెనిమిది యాత్మగుణములు కలవాఁడై యుండవలెనని స్పష్టమగుచున్నది. కనుకనే: ఇట "కృపయా" అను పద మాత్మనిష్ఠమగు క్షాంత్యాదిగుణాష్టకమున కుపలక్షణము. "దయా సర్వేషు భూతేషు క్షాంతి, రనసూయా, శుచి; రనాయాసో, మాంగల్య, మకార్పణ్య, మస్పృహా చేత్యష్టా ఽవాత్మగుణాః" సర్వభూతములయందును దయ, ఓర్మి, అసూయలేకపోవుట, పవిత్రత, అలసటలేకపోవుట, మాంగల్యము, కార్పణ్యము లేకపోవుట, కోరికలేకపోవుట" అను గౌతమప్రతిపాదిత మగు నీగుణములు కలవారలకే లెస్సగ జ్ఞానము కలుగును.

"సోఽహంభగవశ్శోచామి" అను శ్రుతిప్రకార "మీసంసారము నెట్లు తరించగలను" అనిశోచిం

గీ॥ శ్రీభగవా నువాచ :—

కుత స్త్వా కశ్మల మిదం విషమే సముపస్థితమ్ ।
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున! ॥ ॥౨॥

పదవిభాగము:—

శ్రీభగవాన్—ఉవాచ।—కుతః—త్వా—కశ్మలం—ఇదం—విషమే—సముపస్థితమ్—అనార్యజుష్టం—అస్వర్గ్యం—అకీర్తికరం—అర్జున ! ॥ ॥౨॥

ప్రతిపదార్థము:—

శ్రీభగవాన్=శ్రీకృష్ణపరమాత్మ; ఉవాచ=పలికెను।— హే అర్జున!=ఓయర్జునుఁడా!; అనార్యజుష్టం=శాస్త్రార్థపరిజ్ఞానములేనివారలచే సేవింపఁబడినదియు; అస్వర్గ్యం=పాపకారణమగుటంజేసి స్వర్గానర్హమైనట్టియు; అకీర్తికరం=అపఖ్యాతికరమైనట్టియు; ఇదం=ఈ; కశ్మలం=(శిష్టులచే నిందింపబడిన) యుద్ధపరాఙ్ముఖత్వము; విషమే=విషమస్థానమునందు; (భయస్థానమునందు;) త్వా=సర్వక్షత్రియశ్రేష్ఠుఁడవగు నిన్ను; కుతః=ఏకారణమువలన; సముపస్థితం=పొందెను. ॥౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఓధృతరాష్ట్ర! శ్రీకృష్ణపరమాత్మ యర్జునునిఁ గూర్చి యిట్లు పలికెను.

ఓ యర్జునా! ఈయుద్ధపరాఙ్ముఖత్వమును శాస్త్రార్థసంప్రదాయము దెలియనివారు సేవించిరి. ఇయ్యది పాపహేతువగుటంజేసి స్వర్గప్రాప్తికి ప్రతిబంధకము, నివాతకవచాది రాక్షసులను జయించి ప్రఖ్యాతి వడసిన నీవంటి యుత్తమక్షత్రియున కపఖ్యాతినిఁ బుట్టించునది. ఇట్టి కశ్మలము (శిష్టగర్హితమగు యుద్ధపరాఙ్ముఖత్వము) విషమస్థానము (అసమయము) నందు సర్వశ్రేష్ఠుఁడవగు నిన్నే కారణముచే నాశ్రయించెనో తెలియకున్నది. ॥౨॥

చు (తపించు) వానినే గురువు, ఈశ్వరుఁడు ననుగ్రహించును. అట్టివాఁడేయర్జునుడు" అని సూచించుటకు "విషీదంతం" "అశ్రుపూర్ణాకులేక్షణం" అను విశేషణము లుపయోగించబడెను.

నీలకంఠీయము:—

"ఈశ్లోకమున "మధుసూదనః" అనుటచే దుష్టులను సంహరించెడివాఁడు కావుననే శ్రీకృష్ణుఁడు యర్జునుని నిమిత్తముగా జేసికొని నీశత్రువులను సంహరింపఁగలఁడు. కాన: నీపుత్రులకే జయముప్రాప్తించునని యాశించకుము" అని సూచితమైనది.

—౨ వ అధ్యాయము — ౨ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు —

మధుసూదనసరస్వతీయము:—

"శ్రీభగవా నువాచ" అనుచోట "భగవాన్" అనగా: "ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసశ్శ్రియః । వైరాగ్యస్యాథ మోక్షస్య షణ్ణాం భగ ఇతీంగనా" సంపూర్ణమగు నైశ్వర్యము, ధర్మము,

గీ॥ క్లైబ్యం మా స్మ గమః పార్థ! నైతత్త్వ య్యుపపద్యతే।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరన్తప! ॥　　॥3॥

పదవిభాగము :—

క్లైబ్యం-మా-స్మ-గమః-పార్థ!-న-ఏతత్-త్వయి-ఉపపద్యతే-క్షుద్రం-హృదయదౌర్బల్యం-త్యక్త్వా-ఉత్తిష్ఠ-పరన్తప! ॥　　॥3॥

ప్రతిపదార్థము :—

హే పార్థ!=కుంతికొమరుడవగు నోయర్జునా; క్లైబ్యం=నపుంసకధర్మమును; (అధైర్యమును;) మాస్మగమః=పొందకుము; ఏతత్=ఈయధైర్యము; త్వయి=(మహేశ్వరునితో యుద్ధము జేసిన) నీయందు; నోపపద్యతే=సమంజసము (మంచిది) కాదు; హేపరన్తప!=శత్రుతాపనుడవగు నోయర్జునా!; క్షుద్రం=నీచమైన; హృదయదౌర్బల్యం=మనోదుర్బలత్వమును; త్యక్త్వా=వదలి; ఉత్తిష్ఠ=లెమ్ము (యుద్ధమును ప్రారంభింపుము.)　　॥3॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

మఱియు శ్రీకృష్ణపరమాత్మ యర్జునునిఁగూర్చి యిట్లుపలికెను.

ఓయర్జునా! అధైర్యమును (క్లీబత్వమును) పొందకుము. శంకరునితో యుద్ధమొనర్చి యతనిచే గొనియాడఁబడిన పౌరుషము గల నీకీ యధైర్యము తగదు. నీచత్వమునకుఁ గారణమగు నీయధైర్యమును వదలి యుద్ధము చేయుటకు సన్నద్ధుఁడవు కమ్ము.　　॥3॥

కీర్తి, సంపత్తు, వైరాగ్యము, ననెడి నీయారింటిని దెలిసికొనువాడని యర్థము.

శిష్టగర్హిత మగు నీయుద్ధపరాఙ్ముఖత్వ మసమయమందు నీకట్లు ప్రాప్తమైనది. అనగా: మోక్షేచ్ఛచేతనా? లేక: స్వర్గేచ్ఛచేతనా? లేక; యశఃకామనచేతనా? అనిప్రశ్నించుట.

మోక్షేచ్ఛచేతనందువా? "స్వధర్మాచరణముచే నంతఃకరణపరిశుద్ధి నొంది మోక్షమును గోరునపక్వకషాయులు స్వధర్మమును విడనాడరు. కాన: మోక్షేచ్ఛచే నీయుద్ధపరాఙ్ముఖుఁడ వైతి ననుట పొసగదు" అని సూచించుటకు "అనార్యజుష్టం" అని చెప్పఁబడెను. ఇఁక: స్వర్గేచ్ఛచే నందువా? క్షత్రియులకు స్వర్గహేతువు స్వధర్మ మగు యుద్ధము. కాన: నట్టి యుద్ధపరాఙ్ముఖత్వమునీకు తగ" దని చెప్పుటకు "అస్వర్గ్యం" అని చెప్పఁబడెను. కీర్తికామనచే నందువా? క్షత్రియులకు యుద్ధము స్వధర్మము. అట్టి స్వధర్మాచరణ వలన కీర్తి వృద్ధినొందును. నీవట్టి స్వధర్మ మగు యుద్ధమునుఁ బరిత్యజించిన నపకీర్తియే వాటిల్లును కాని కీర్తి ప్రాప్తింపనేరదని సూచించుటకు "అకీర్తికరం" అని చెప్పఁబడెను.

భాష్యోత్కర్షదీపిక :—

స్వధర్మ మగు నీయుద్ధమును జేయనిచో శుద్ధస్వభావుఁడ వగు నీకుఁ బాపము ప్రాప్తించునని సూచించుటకు "అర్జున!" అని సంబోధించెను.　　॥౨॥

—౨ వ అధ్యాయము — 3 వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము :—

ఇట "పార్థ" అను సంబోధనచే "కుంతిచే నారాధింపఁబడిన మహేంద్రుని వలన జన్మించిన

గీ॥ అర్జున ఉవాచ:—

కథం భీష్మ మహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన!।
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హా వరిసూదన! ॥ ॥౪॥

పదవిభాగము :—

అర్జునః—ఉవాచ—కథం—భీష్మం—అహం— సంఖ్యే— ద్రోణం— చ— మధుసూదన!— ఇషుభిః—ప్రతియోత్స్యామి—పూజార్హౌ—అరిసూదన! ॥ ॥౪॥

ప్రతిపదార్థము :—

అర్జునః=అర్జునుండు; ఉవాచ=పలికెను॥—హే అరిసూదన!=అప్రియత్నముగ సర్వశత్రుసంహారమొనర్చిన; హేమధుసూదన=ఓశ్రీకృష్ణ; పూజార్హౌ=పూలఁ బూజింపఁ దగిన; భీష్మం=(తాత యగు) భీష్మునిని; ద్రోణంచ=(అస్త్రవిద్యాగురువగు) ద్రోణాచార్యులను; సంఖ్యే = యుద్ధమునందు; ఇషుభిః = బాణములతో; కథం = ఎట్లు; ప్రతియోత్స్యామి=ఎదుర్కొని యుద్ధముచేసెదను; ॥౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఇవ్విధముగ భగవంతుఁడు తెలియఁజెప్పినను శోకాభిభూత మనస్కుఁడగుటచే నర్జునుఁడు ప్రకృతమగు తన యభిప్రాయమును భగవంతుని కిట్లెఱింగించెను.

అప్రియత్నముగ సర్వశత్రువులను నశింపఁజేసిన యోశ్రీకృష్ణ! తాతయగు భీష్ముఁడు, శస్త్రాస్త్రవిద్యాగురువగు ద్రోణాచార్యులు పూల బూజింపవలసినవారు. అట్టి వారలనెదిర్చి యుద్ధమునందుఁ బ్రచండకాండములతో నెటులయుద్ధము చేయఁగలను ॥౪॥

నీకీక్లీబభావ మనర్హము" అని సూచిత మయ్యెను. "త్వయి" అనుటచే యుద్ధమునందు మహేశ్వరు నోడించి ప్రసిద్ధి వడసిన నీకీక్లీబభావము తగదు" అని సూచిత మయ్యెను. "పరంతప" అను సంబోధనముచే "శత్రుతాపనుఁడ వగుటంచేసి యుద్ధోన్ముఖుఁడ వగుటకు తగుదువు" అని సూచిత మయ్యెను.

భాష్యోత్కర్ష దీపిక :—

"నామేనత్తకొమరుఁడ వగు నీకు మాకుండు ధైర్యముండుట యుచితము" అని సూచించుటకు "పార్థ" అని సంబోధించెను. "శత్రువులను దపింపఁజేయుము కాని యుద్ధోపరతుఁడవై నీకు హితమునుఁ జేకూర్చు స్వజనమును బాధింపకుము" అని సూచించుటకు "పరంతప" అని సంబోధించెను. ॥౩॥

—౨వ అధ్యాయము— ౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

నీలకంఠీయము :—

"శత్రువులనుగాని, స్వభావదుష్టులనుగాని, హింసించుటయుక్తమేయగును. కాని బంధువులు దోషరహితులు నగు వారినెట్లు హింసింపఁదగును" అని యర్జును డీశ్లోకమున ప్రశ్నించుచున్నాడెను.

"మధుసూదన!" అను సంబోధనముచే దుష్టులగువారిని "అరిసూదన" అను సంబోధనముచే శత్రువులగువారినే హింసించెడి నీవుగూడ పూజార్హులు, దోషరహితులు నగు భీష్మద్రోణులను హింసించుమని యుపదేశించుట యసంగతమని సూచితమయ్యెను.

(వక్తయగు యర్జునుడు శోకవ్యాకులుడగుటచే "మధుసూదన" "అరిసూదన" అని సంబోధన

గీ॥ గురూ నహత్వా హి మహానుభావా । న్ఛ్రేయో భోక్తుం భైక్ష మపీహ లోకే ।
హత్వా౽ర్థకామాం స్తు గురూ నిహైవ భుంజీయ భోగా న్రుధిరప్రదిగ్ధాన్ ॥

పదవిభాగము :—

గురూన్ - అహత్వా— హి— మహానుభావాన్— శ్రేయః— భోక్తుం— భైక్షం— అపి— ఇహ— లోకే - హత్వా— అర్థకామాన్— తు— గురూన్— ఇహ— ఏవ— భుంజీయ— భోగాన్— రుధిరప్రదిగ్ధాన్ ॥౫॥

ప్రతిపదార్థము :—

మహానుభావాన్=శ్రుతశీలాధ్యయన సంపన్నులగు; గురూన్=భీష్మద్రోణాచార్యాదులను; అహత్వా=సంహరింపక; ఇహ=ఈ; లోకే=లోకమునందు; (అనగా నీ భూలోకమునందు) భైక్షమపి=భిక్షాశనమునైనను; భోక్తుం=భుజించుట; శ్రేయః=శ్రేష్ఠతరము; గురూన్=గురువులను; హత్వా=వధించి; ఇహైవ=ఈభూలోకమునందుమాత్రమే; రుధిరప్రదిగ్ధాన్=రక్తముచేఁ బూయఁబడిన పదార్థములనువలె; (అనగా నతితుచ్ఛమైనట్టి) భోగాన్=భోగరూపములగు; అర్థకామాంస్తు=శబ్దస్పర్శరూపరసగంధాత్మకములగు నర్థములను; స్రక్చందన వనితాది భోగములను; భుంజీయ=అనుభవించెదను. ॥౫॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఏకర్మమునకు నిహలోకమున జీవికావృత్తిమాత్రము ఫలమో యట్టి కర్మ పాపహేతువు. క్షత్రియులకు యుద్ధము ధర్మకారణమైనను గుర్వాది వధాత్మకమగు నీకర్మము జీవికావృత్తిమాత్రహేతువగుటంజేసి పాపహేతువని తలంచి యర్జునుఁడు శ్రీకృష్ణ పరమాత్మనుగూర్చి యిట్లుపలికెను. శ్రుతశీల వేదాధ్యయనాదులచే గొప్పవారలగు భీష్మద్రోణకృపాచార్యాదులను సంహరించుటకన్న నీలోకమున భిక్షాశనమును భుజించుట మేలు. గురువులను వధియించి మన మనుభవించునది యీలోకమున నతితుచ్ఛమగు

పదద్వయము సమానార్థకమేయైనను పౌనరుక్త్యదోషము నాపాదింపదని కొందరి (మధుసూదనసరస్వతి) యభిప్రాయము)

“పూజ్యులగు భీష్మద్రోణులతో వాక్కలహము నైన జేయుట యనుచితమైన నింక బాణములతో నెదుర్కొనవలెనననిన నేమి చెప్పుదు”నని సూచించుటకు “ఇషుభిః” అను పదము నిర్దేశింపఁబడెను.

—◆ ౨వ అధ్యాయము— ౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ◆—

మధుసూదనసరస్వతీయము :—

భీష్మద్రోణకృపాచార్యాదులు గురువులైనను యుద్ధగర్వముచే నవలిప్తులును, అన్యాయముగ రాజ్యమును స్వీకరించుటచేతను, శిష్యద్రోహముచేతను కార్యాకార్యవివేకశూన్యులై న్యాయమార్గము నతిక్రమించినవారలు. కాన: “గురోర ప్యవలిప్తస్య కార్యాకార్య మజానతః । ఉత్పథం ప్రతిపన్నస్య

శాంకరభాష్యతత్త్వబోధిని:—

భోగరూపములైన నర్థకామములే కాని మఱియొండు మోక్షమనుభవింపఁబోము. అట్టి యీ లోకమునమాత్రమే యనుభవించు నీయర్థకామముల నిమిత్తము మీగురువధాత్మక కర్మ పాపహేతువు. ॥౫॥

పరిత్యాగో విధీయతే" అను న్యాయానుసారము వీరలు వధ్యులే యని శంకింపజనదు. వీరలు "మహానుభవాన్" అనగా: "హిమం జాడ్య మపహన్తీతి హిమహో౽గ్నిః తస్యేవ అనుభావః సామర్థ్యం యేషాంతే తథోక్తాః" జాడ్యము నపహరించు యగ్నివలె సామర్థ్యము గలవారలు యని యర్థము. అనగా: అతితేజస్విలు. గాన: "ధర్మవ్యతిక్రమోదృష్ట ఈశ్వరాణాం చ సాహసం। తేజీయసాం న దోషాయ వహ్నే స్సర్వ భుజో యథా" సమర్థులగు పెద్దలు సాహసముగ ధర్మమును కదాచిత్ అతిక్రమించెదరు. అట్టి ధర్మవ్యతిక్రమము:—పవిత్రాపవిత్ర వస్తువులను దహించుటవలన నగ్నికి యేదోషముంటనట్టుల నట్టిపెద్దలయెడ దోషము నాపాదింపదు" కాన: భీష్మద్రోణకృపాచార్యాదులయెడ యవలిప్తత్వాది దోషము సంభవింపదు.

భీష్ముడు స్వయముగ ధర్మరాజునుగూర్చి "అర్థస్య పురుషో దాసో దాసస్త్వర్థో నకస్యచిత్। ఇతి సత్యం మహారాజ బద్ధోస్మ్యర్థేన కౌరవైః ॥ ఓ ధర్మరాజా! పురుషుడు ధనమునకు దాసుడు. ధనమెవ్వనికిని దాసుడు కాదు; కానీ ధనమెన్నడు బురుషునకు దాసభావమును బొందదు. కాన: కౌరవులచేత నేను నిత్యము ధనముచే గట్టబడితిని" అని జెప్పుటవలన భీష్మద్రోణాదు లర్థవిక్రీతులుగాన వీరికట్టి మాహాత్మ్యము లేదందువా?

అట్లుకాదు. ఏలన:— వీరర్థకామములను గోరువారలైనను నాకు గురువులేయగుదురు. కాన: వీరలు నాయెడ యెంతమాత్రము దోషులు కారని సూచించుటకు తిరుగ నీశ్లోక ద్వితీయార్థమునందు "గురూన్" అని చెప్పెను. (ఈయర్థమున "అర్థకామాన్" అనునది గురువులకు విశేషణము)

శంకరానందీయము:—

"మహాన్=అనర్గలః; అనుభావః=ధర్మబ్రహ్మవిషయకో బోధః; యేషాంతాన్ మహానుభావాన్" అడ్డులేని ధర్మబ్రహ్మవిషయక జ్ఞానము గలవారుగాన భీష్మద్రోణాదులు మహానుభావు లనఁబడుదురు.

"అకృత్వా పరసంతాప మగత్వా ఖలమందిరమ్। అక్లేశయిత్వా చాత్మానం య దల్ప మపి తద్బహు" పరసంతాపమును జేయక, దుర్మార్గుల గృహముల కేగక, శరీరమును క్లేశపెట్టక స్వల్పము ప్రాప్తించినను అది విస్తారమైనది" అను న్యాయమున గుర్వాదిహింసారహితమగు భిక్షాశనమే మాకు శ్రేయస్కరము" అని సూచించుట కీశ్లోకమునందు "హి" అను శబ్దము ప్రయోగించబడెను.

"అర్థాన్=ధర్మాదిపురుషార్థాన్; శిష్యేభ్యః కామయన్తి=బోధయన్తీతి; అర్థకామాన్" ధర్మార్థకామమోక్షములనెడి పురుషార్థచతుష్టయమును శిష్యుల కుపదేశించువారలుగాన గురువు లర్థకాము లనంబడుదురు.

పరమార్థప్రపా:—

"తస్మా ద్బ్రాహ్మణాయ నాపగురేత న నిహన్యా న్న లోహితం కుర్యాదేతావతా హ్యేనసా భవతి" (అత్ర చతుర్థీ ద్వితీయార్థే విపరిణేయా) అనగా: బ్రాహ్మణుని:— దిట్టుటయు, హస్తపాదాదులచే కొట్టుటయు, ఖడ్గాదులచే రక్తవంతునిగ జేయుటయు, కూడదు. అట్లు చేసినేని పాపియగును" అను నీయాపస్తంబ సంహితానుసారము బ్రాహ్మణులగు ద్రోణాచార్యాది గురువులను హింసించి పాపినై నేనీభోగముల నెట్లనుభవింతు. నని పర్యవసితార్థము. ॥౫॥

న చైతద్విద్మః కతరన్నో గరీయో యద్వా జయేమ యది వా నో జయేయుః।
యానేవ హత్వా న జిజీవిషామ స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥౬॥

విభాగము:—

న— చ— ఏతత్— విద్మః— కతరత్— నః— గరీయః— యద్వా— జయేమ— యది— వా— నః— జయేయుః— యాన్— ఏవ— హత్వా— న— జిజీవిషామః— తే— అవస్థితాః— ప్రముఖే— ధార్తరాష్ట్రాః ॥౬॥

ప్రతిపదార్థము:—

కతరత్=("కతరం" అని పాఠభేదము) భిక్షాశనయుద్ధములలో నేదైన నొకటి; నః=మనలకు; గరీయః=గొప్పదో; ఏతత్=దీనిని; నవిద్మః=గుఱుతింపము; యద్వా=అట్లుకానిచో; వయం=(ఈపదమధ్యాహార్యము) మనము; జయేమ=జయించెదమో?; యదివా=అట్లుకానిచో; తే=(ఈపదమధ్యాహార్యము) ఆదుర్యోధనాదులు; నః=మనలను; జయేయుః=జయించెదరో?; యానేవ=ఎవరలను; హత్వా=సంహరించి; వయం=(ఈపదమధ్యాహార్యము) మనము; నజిజీవిషామః=బ్రతుకఁగోరమో; తే=అట్టి; ధార్తరాష్ట్రాః= మాపెదతండ్రి ధృతరాష్ట్రుని కుమారులగు దుర్యోధనాదులు; ప్రముఖే=ఎదుట; అవస్థితాః=ఉండిరి. ॥౬॥

శంకరభాష్యతత్త్వబోధిని:—

క్షత్రియులకు స్వధర్మ మగుటంజేసి నీకుయుద్ధమే కర్తవ్య మనినచో నిట్టి గురువధాత్మకయుద్ధము హింసాత్మకమును, పాపహేతువు నగుటంబట్టి యీయుద్ధము కర్తవ్యమో? హింసాశూన్యమగుటచే భిక్షాశనము కర్తవ్యమో? తోఁపకున్నది. యుద్ధమువలన జయము చేకూరుననెదవా? అదియు సందిగ్ధమే. ఏలయన జయపరాజయములు నిర్ణయించుటకు నెట్టివానికి వీలుకావు. కాన: మనమే దుర్యోధనాదులను జయించెదమో? దుర్యోధనాదులు మనలనే జయించెదరో?

మనమే దుర్యోధనాదులను జయించెద మనెదవా? యెవరలను జయించి క్షణమాత్రము మనము జీవింపఁగోరమో యట్టి మాపెదతండ్రి కుమారులగు దుర్యోధనాదులే యెదుటయుండిరి. కాన: నిట్టి దుర్యోధనాదులను జంపి జయమును గైకొనుట కన్న హింసారహితమగు భిక్షావృత్తితో జీవించుట మేలుకాదా? ॥౬॥

—♦౨వ అధ్యాయము—౬వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము♦—

ఇంతకు పూర్వమునందు జెప్పఁబడిన గ్రంథముచే సంసారదోషనిరూపణపురస్సరముగ నధికారివిశేషణములు జెప్పఁబడెను. అది యెట్లన: "న చ శ్రేయో నుపశ్యామి హత్వా స్వజన మాహవే" ను శ్లోకమున యుద్ధనిహతునకు:—"ద్వావిమౌ పురుషౌ లోకే సూర్యమండల భేదినౌ! పరివ్రాడ్యోగ

గీ॥ కార్పణ్యదోషోపహతస్వభావః, పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః।
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే, శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్॥ ౭॥

పదవిభాగము:—

కార్పణ్యదోషోపహతస్వభావః — పృచ్ఛామి — త్వా — ధర్మసంమూఢచేతాః — యత్ — శ్రేయః — స్యాత్ — నిశ్చితం — బ్రూహి — తత్ — మే — శిష్యః — తే — అహం — శాధి — మాం — త్వాం — ప్రపన్నం ॥ ॥౭॥

ప్రతిపదార్థము:—

కార్పణ్యదోషోపహతస్వభావః= కార్పణ్య=దైన్యమనెడి; దోష=దోషముచే; ఉపహత=కొట్టఁబడిన; స్వభావః=అంతఃకరణముగల; ధర్మసంమూఢచేతాః=ధర్మ= ("ధరతీతి ధర్మః" జగమును ధరించునది బ్రహ్మము) అట్టి జగద్ధారణసమర్థమగు బ్రహ్మమునందు; సంమూఢ=అవివేకత్వమును బొందిన; చేతాః=చిత్తముగల నేను; త్వా=నిన్ను; పృచ్ఛామి=అడుగుచుంటిని; యత్=ఏది; నిశ్చితం=ఆపేక్షికముకాని; శ్రేయః=శ్రేయస్సో; తత్=అట్టిమోక్షమును; మే=నాకొఱకు; బ్రూహి=చెప్పుము; అహం=నేను; తే=నీకు; శిష్యః=శిష్యుఁడను; త్వాం=నిన్ను; ప్రపన్నం=శరణుఁజెందిన; మాం=నన్ను; శాధి= అనుశాశింపుము; (నాకాత్మోపదేశము చేసి శిక్షింపుము.) ॥౭॥

యుక్తశ్చ రణేచాభిముఖో హతః" అను వాక్యానుసారము పరివ్రాట్టుతో సమానమగు యోగక్షేమములను జెప్పుటచే "అన్యచ్ఛ్రేయో అన్యదుతైవ ప్రేయః" అను శ్రుతిసిద్ధమోక్షము జెప్పఁబడెను. అందువలన మోక్షముకంటె వేరగునది శ్రేయస్సు కానేరదు" అని నిత్యానిత్యవివేకము జూపఁబడెను. "నకాంక్షే విజయం కృష్ణ" అనుచోట నైహికఫలభోగవిరాగము "అపి త్రైలోక్య రాజ్యస్య హేతోః" అను స్థలమున ఆముష్మికఫలభోగ వైరాగ్యము "నరకే నియతం వాసః" అను శ్లోకమున స్థూలదేహముకంటె నతిరిక్తమగు నాత్మకలదనియు, కింనో రాజ్యేన" అనుదానిచే నే వ్యాఖ్యానించినరీతిని శమము, "కింభోగైః" అనుటచే దమము, "యద్యప్యేతే నపశ్యన్తి" అనుదానిచే లోభములేకుండుట, "తన్మే క్షేమతరం భవేత్" అనుదానిచేదితిక్షయు, జూపఁబడెను. ఇదియే ప్రథమాధ్యాయ సంగ్రహార్థము. ఇక "శ్రేయోభోక్తుం భైక్ష్యం" అనుచోట సంన్యాససాధనమగు భిక్షాచర్యము, తదుపలక్షిత సంన్యాసము ఈ యధ్యాయమున జూపఁబడెను.

—♦౨వ అధ్యాయము—౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము♦—

సంసారమునందలి దోషముల బూర్తిగ దెలిసికొని యత్యంతము నిర్విణ్ణుఁడై శాస్త్రోక్తమార్గమున గురువునుజేరి యర్థించినవానికే మోక్షవిద్యయం దధికారము కలదు. కాన: భీష్మాదివిషయకమగు సంకటమువలన "వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి" అను శ్రుతిసిద్ధమగు భిక్షాచర్యను నర్జునుని కభిలాషఁ జూపి శాస్త్రోక్త గురూపసదనమును గూడ భీష్మాదివిషయకసంకటవ్యాజముననే యీశ్లోకమున జూపుచున్నాడు. "ధర్మసమ్మూఢచేతాః" ధర్మవిషయమున నొకనిశ్చయమును దేల్చెడి ప్రమాణము కనబడక పోవుటచే "వీరిని వధించుట ధర్మమా? లేక వీరిని పాలించుట ధర్మమా? అట్లే యీపృథివీపరిపాలనము ధర్మమా? లేక పూర్వానుభూతమగు వనవాసమే ధర్మమా? అను నీమొదలగు సంశయములచే వ్యాప్తమైన మనస్సుకలవాడనై" అనియర్థము.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జ్ఞాననిష్ఠునకు భిక్షావృత్తి చెప్పఁబడినను నిత్యానిత్యవస్తువివేకాదులే లేని నీకు భిక్షావృత్తి శాస్త్రగర్హితము. కాన: స్వధర్మమగు యుద్ధమే నీకుఁ గర్తవ్య మనెదవా? అట్లైనచో స్వధర్మానుష్ఠానము వలన ప్రాప్తించునది దేవాదిజన్మములు కదా! స్వధర్మపరిత్యాగపాపముచే నీచమగు శ్వసూకరాదిజన్మములు ప్రాప్తించును గదా. అట్టి సూకరజన్మమును, దేవజన్మమును బొందిన వారలకుఁగల విశేషమేమియుఁగానరాదు. ఇరువురు స్వదేహముల యందాత్మభ్రాంతి గలవారలే. స్వదేహమునందు మమత గలిగి తత్పోషణరతు లగుచుండిరి. అట్టి జీవులెన్ని జన్మము లెత్తినను మోక్షమును బొందలేరు. మఱియు సంసారసాగరముననే మునుఁగు చుందురు. కాన: బుణ్యమైనను, బాపమైనను సంసారమునకే హేతువులగుచున్నవి. కనుకనే: ధర్మముకూడ సంసారమునకు హేతువగుటంబట్టి యధర్మమేయని శాస్త్రజ్ఞులనిర్ణయము. కాన: నాస్వధర్మమగు యుద్ధరూపకర్మకూడ ననేకానర్థసంకలితసంసారముకుఁగారణము. అట్టి తుచ్ఛమగు సంసారమునఁబడుటకన్న మోక్షమును సంపాదించుట న్యాయము. కాన: నేను ముముక్షువును, సంసారవిరక్తుఁడను,ఆత్మోపదేశసంగ్రహణాధికారి నని సూచించుచు నర్జునుఁడిట్లు శ్రీకృష్ణభగవానునితోఁ బలికెను.

ఎవఁడు స్వల్పమైనను స్వనాశనమును సహింపఁడో అట్టివాడు కృపణుఁడు. వాఁడనాత్మజ్ఞుఁడు. "యో వా ఏత దక్షరం గార్గ్యవిదిత్వా ఽస్మా ల్లోకా త్ప్రైతి స కృపణః" మానవజన్మము ప్రాప్తించినను యెవఁడు నాశరహితమగు నిత్యశుద్ధ బుద్ధముక్త బ్రహ్మమును దెలిసి కొనక మరణించునో వాడు కృపణుఁడు. అట్టివాని ధర్మము కార్పణ్యము (అనగా దైన్యము) అట్టి దైన్యరూపదోషముచే హతమగు నంతఃకరణము కలవాఁడనగుటచే జగద్ధారణసమర్థమగు బ్రహ్మమును తెలిసికొనలేకుంటిని. కాన: రోగనివృత్తివలె వ్యభిచారికానట్టియు, స్వర్గాదులవలె కర్మసాపేక్షము కానట్టియుఁ శ్రేయస్సును (మోక్షమును) గూర్చి నిన్నడుగుచుంటిని. "నాపుత్రాయాశిష్యాయ ప్రబ్రూయాత్" పుత్రుఁడు కానివానికి, శిష్యుఁడుకానివానికి నట్టి బ్రహ్మవిద్యనుపదేశింపఁగూడదను శాస్త్రనియమముచే నీవు పుత్రుఁడవుకావు, శిష్యుఁడవుకావు. అట్టి నీకెట్లుపదేశింపవలయు ననెదవా? నేను నీశిష్యుండను; నిన్ను శరణుజెందితిని. నన్ను బ్రహ్మవిద్యోపదేశముచే శిక్షింపుము ॥౭॥

ఈశ్లోకమునందు "తద్విజ్ఞానార్థం సగురు మేవాభిగచ్ఛే త్సమిత్పాణి శ్శ్రోత్రియంబ్రహ్మనిష్ఠం" "భృగుర్వై వారుణిః। వరుణం పితర ముపససార। అధీహి భగవో బ్రహ్మేతి" ఇత్యాది శ్రుతులచే జెప్పఁబడు గురూపసదనము బోధింపఁబడెను.

భాష్యోత్కర్ష దీపిక:—

"ధర్మసమ్మూఢచేతాః" భిక్షాశనము ధర్మమా? లేక యుద్ధము ధర్మమా? అని సందిగ్ధమనస్సు కలవాడనై నిన్నడుగుచుంటినని యర్థము.

శ్లో॥ న హి ప్రపశ్యామి మమాపనుద్యాద్యచ్ఛోకముచ్ఛోషణమిన్ద్రియాణామ్।
అవాప్య భూమావసపత్నమృద్ధం రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥౮॥

పదవిభాగము:—

న — హి — ప్రపశ్యామి — మమ — అపనుద్యాత్ — యత్ — శోకం — ఉచ్ఛోషణం ఇన్ద్రియాణాం — అవాప్య — భూమౌ — అసపత్నం — ఋద్ధం — రాజ్యం — సురాణాం — అపి — చ — ఆధిపత్యం.

ప్రతిపదార్థము:—

భూమౌ=భూమియందు; అసపత్నం=శత్రురహితమగునట్టియు; ఋద్ధం=సమృద్ధమైనట్టియు; రాజ్యం=క్షత్రియకర్మయగు ప్రజారక్షణపాలనాదికమును; సురాణాం=దేవతలయొక్క; ఆధిపత్యమపి=ప్రభుత్వమునైనను; అవాప్య=పొంది; యత్=ఏది; మమ=నాయొక్క; శోకం=దుఃఖమును; ఇన్ద్రియాణాం=ఇంద్రియములయొక్క; ఉచ్ఛోషణం=తాపమును; అపనుద్యాత్=పోఁగొట్టునో; తత్=(ఈపదమధ్యాహార్యము) అట్టిదానిని; నహిప్రపశ్యామి=చూడను. ॥౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దేనిని బొందుటవలన నిప్పట్టున నాకుఁగలిగిన శోకమును, సర్వేంద్రియతాపమును దొలఁగునో యట్టిదానిని నేను గనుఁగొనఁజాలను. నిస్సపత్నమగు, సమృద్ధమైన నీభూలోకాధిపత్యమువలన నీశోకతాపాదులు నివృత్తములు కాఁజాలవా? యనెదవేమో! త్రిలోకాధిపత్యము చేకూరిన నీశోకతాపములు నివృత్తములు కావు. పరిమితమగు నీభూలోకాధిపత్యమువలన నాశోకతాపము లెట్లు తొలఁగును. ॥౮॥

— ౨వఅధ్యాయము — ౮వశ్లోకవ్యాఖ్యావిశేషములు: —

మధుసూదనసరస్వతీయము:—

నిస్సపత్నమగు నీభూలోకాధిపత్యమును, దేవతాధిపత్యమును బొందినను గూడ నాకీశోకము పోజాలదు.” అని యీశ్లోకపర్యవసితార్థము. అనగా! “తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే” ఈలోకమున కృష్యాదులవలన సంపాదితమగు ధాన్యాదులెతీరున నశించునో యదేతీరున పరలోకమున పుణ్యములవలన సంపాదితమగు స్వర్గాదులు, నశించునను శ్రుతిచేతను “ఎయ్యది కార్యమో అది యనిత్యము” అను అనుమాన ప్రమాణముచేతను, ఐహికమగు ప్రతివస్తువు నశించుచుండుటను మనము చూచుచుండుటచేతను ఐహికభోగము కాని ఆముష్మికభోగము కాని నశించునవగుటచే శోకనివర్తకములు కావు.

మఱియు నవి తాముండుకాలమున భోగపారతంత్ర్యముచేతను వినాశకాలమున వియోగముచేతను శోకజనకములే యగుచున్నవి. కాన: నీయుద్ధము శోకనివృత్తికొరకనుష్ఠింపదగినదికాదు. అని యర్థము. ఇట్లనుటచే నధికారి విశేషణమగు నిహాముత్ర ఫలభోగ విరాగ మర్జునునకు జూపఁబడెను. ॥౮॥

గీ॥ సంజయ ఉవాచ :—

ఏవ ముక్త్వా హృషీకేశం గుడాకేశః పరన్తపః ।
న యోత్స్య ఇతి గోవిన్ద ముక్త్వా తూష్ణీం బభూవ హ ॥ ॥౯॥

గీ॥ త మువాచ హృషీకేశః ప్రహస న్నివ భారత! ।
సేనయో రుభయో ర్మధ్యే విషీదన్త మిదం వచః ॥ ॥౧౦॥

పదవిభాగము :—

సంజయః--ఉవాచ।—ఏవం--ఉక్త్వా--హృషీకేశం-- గుడాకేశః-- పరన్తపః-- న-- యోత్స్యే--ఇతి--గోవిన్దం--ఉక్త్వా--తూష్ణీం--బభూవ--హ ॥ ॥౯॥

తం--ఉవాచ--హృషీకేశః--ప్రహసన్--ఇవ--భారత!-- సేనయోః-- ఉభయోః-- మధ్యే--విషీదన్తం--ఇదం--వచః ॥ ॥౧౦॥

ప్రతిపదార్థము :—

సంజయః=సంజయుఁడు; ఉవాచ=పలికెను ।—పరంతపః=శత్రువులను దపింపఁ జేయునట్టి; గుడాకేశః=అర్జునుడు; హృషీకేశం=శ్రీకృష్ణునిఁగూర్చి; ఏవం=ఈప్రకారముగ; ఉక్త్వా=పలికి; గోవిందం=శ్రీకృష్ణునిఁగూర్చి; అహం=(ఈపదమధ్యాహార్యము) నేను; నయోత్స్యే=యుద్ధము చేయను; ఇతి=ఈతీరున; ఉక్త్వా=పలికి; తూష్ణీంబభూవహ=ఊరకుండెనట; ("హ" అనుశబ్దము "కిల" అనుపదపర్యాయము.) ॥౯॥

హృషీకేశః=మాయకుఁబ్రభువగు; (మాయాతీతుఁడగు) శ్రీకృష్ణపరమాత్మ; ఉభయోః=రెండయిన; సేనయోః=సేనలయొక్క; మధ్యే=మధ్యయందు; తం=ఆ; విషీదన్తం=దుఃఖించుచున్న యర్జునునిఁగూర్చి; హేభారత!="ఓభరతాన్వయసంభూతుఁడా!"అని యర్జునునిసంబోధించి; ప్రహసన్నివ=మందహాసముచేయుచు; ఇదం=ఈచెప్పఁబోవువాక్యమును; ఉవాచ=పలికెను. ॥౧౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ధృతరాష్ట్రునిఁగూర్చి సంజయుఁడిట్లుపలికెను. ఓధృతరాష్ట్ర! శత్రుతాపనుఁడగు నర్జునుడు శ్రీకృష్ణపరమాత్మనుగూర్చి తన శోకమును, సకలేంద్రియతాపమును వెలిబుచ్చి నేను యద్ధముఁ జేయనని యూరకుండెను. ॥౯॥

ఉభయసేనలమధ్యయందు శోకమోహములచే నాకులుఁడైన యర్జునునిఁగూర్చి

శాంకరభాష్యతత్త్వబోధిని :—

శ్రీకృష్ణపరమాత్మ మందహాసము చేయుచు ఓభరతాన్వయసంభూతా! యనిఁబిలచి యిట్లు పలికెను. ॥౧౦॥

—: ౨వ అధ్యాయము—౯వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము :—

“గుడాకేశః” ఆలస్యమును జయించినవాడు. ఇది యర్జునునికి విశేషణము “హృషీకేశం” సర్వేంద్రియ ప్రవర్తకుడగుటచే నంతర్యామియగు. ఇది శ్రీకృష్ణునకు విశేషణము. “గోవిందం” వేదరూపమగు వాణిని దెలిసికొనువాడని శ్రీకృష్ణునకు విశేషణము. సర్వజ్ఞత్వ, సర్వశక్తిమత్వ సూచకములగు “గోవింద, హృషీకేశ” పదములచే భగవంతున కర్జునుని మోహమును బోఁగొట్టుట యనాయాససాధ్య మని సూచింపఁబడెను. ॥౯॥

—: ౨వ అధ్యాయము—౧౦వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము :—

“ప్రహసన్నివ” “అనుచితాచరణప్రకాశనముచే లజ్జను పుట్టించువాడువలె” అనియర్థము. అర్జునుడు భగవత్కృపాపాత్రుడుగాన యనుచితాచరణప్రకాశనము వివేకోత్పత్తికి హేతువగుటచే నిటుగాణమైన ప్రహసనమే గ్రాహ్యమని దెల్పుటకు “ఇవ” అనుశబ్దము ప్రయోగింపఁబడెను.

శంకరానందీయము :—

“తత్రకో మోహః కః శోక ఏకత్వ మనుపశ్యతః” అను శ్రుతిప్రసిద్ధమగు బ్రహ్మాత్మైకత్వజ్ఞానము కలిగినకాని యీ యర్జునుడు ద్వైతభ్రమప్రవర్తకమగు భేదబోధకశాస్త్రముచే బోధింపఁబడి భ్రమమూలకమగు సంసారమును తరింపఁజాలడని యూహించి “త్వం” పదార్థ “త” త్పదార్థశోధన పురస్సరముగ స్వస్వరూపజ్ఞానము నుపదేశింప నిశ్చయించి ప్రథమమున “త్వం” పదార్థశోధన మవతరింపఁ జేయుటకు “ఓహో! నీవు పండితుడవనుకొంటిని నీపాండిత్య మింతటిదా” అని పరిహసించువాడువలె ముందువాక్యమును పలికెను.

భాష్యోత్కర్షదీపిక :—

“ప్రహసన్నివ” “మదాజ్ఞావశవర్తివగు నీవిషయమై నేను బ్రసన్నుడ నైతిని” అని ప్రకటన చేయువాడువలె అని యర్థము. ॥౧౦॥

గీ॥ శ్రీభగవానువాచ:—

అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే।
గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితాః ॥౧౧॥

పదవిభాగము:—

శ్రీభగవాన్--ఉవాచ।--అశోచ్యాన్--అను--అశోచః-- త్వం-- ప్రజ్ఞావాదాన్--చ--భాషసే--గతాసూన్--అగతాసూన్--చ--న--అను--శోచన్తి--పణ్డితాః। ॥౧౧॥

ప్రతిపదార్థము:—

హే భారత!=ఓ భరతాన్వయసంభూతుఁడవగు యర్జున!; త్వం=నీవు; అశోచ్యాన్=(సద్వృత్తులగుటచే, లేక, సద్రూపులగుటవలన నిత్యులగుటంబట్టి) దుఃఖింపఁదగని భీష్మద్రోణాదులను గూర్చి; అన్వశోచః=దుఃఖించుచుంటివి; ప్రజ్ఞావాదాంశ్చ=ప్రజ్ఞావంతుల వాక్యములను; భాషసే=పలుకుచుంటివి; పండితాః=ఆత్మజ్ఞానులు; గతాసూన్=మరణించినవారలనుగూర్చి; అగతాసూంశ్చ=మరణింపనివారలనుగూర్చి; (లేక:—గతాసూన్=విపదభిముఖులనుగూర్చి; అగతాసూంశ్చ=విపదభిముఖులు కానివారలను గూర్చి; (లేక: – ఇట చకారము ఇవార్థకము) అగతాసూంశ్చ=అగతాసులనుగూర్చివలె; గతాసూన్=మరణించినవారలనుగూర్చి;) నానుశోచన్తి=దుఃఖింపరు. ॥౧౧॥

శాంకరభాష్యమ్:—

(1) అత్ర చ "దృష్ట్వాతు పాణ్డవానీకం" (గీ. 1-2) ఇత్యారభ్య "న యోత్స్య ఇతి గోవింద ముక్త్వా తూష్ణీం బభూవహ" (గీ. 2-9) ఇత్యేతదన్తః ప్రాణినాం శోకమోహాదిసంసారబీజ దోషోద్భవకారణప్రదర్శనార్థత్వేన వ్యాఖ్యేయో గ్రన్థః।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(1) ఈ గీతాశాస్త్రము మూఁడువాక్యములుగా విభజింపఁదగియున్నది.

ఒకటి "ధర్మక్షేత్రే కురుక్షేత్రే" అను మొదటి శ్లోకము:— ప్రకృతగీతాశాస్త్రము మహాభారతాంతర్గతము" అని వ్యక్తము చేయునుగానఁ బ్రథమ శ్లోకమొక వాక్యము.

"దృష్ట్వాతు పాండవానీకం" అను ప్రథమాధ్యాయ ద్వితీయశ్లోకము మొదలు "ఏవముక్త్వా హృషీకేశం—ఉక్త్వా తూష్ణీం బభూవహ" అను ద్వితీయాధ్యాయ నవమ శ్లోకమువఱకు నొకవాక్యము.

—౨వ అధ్యాయము —౧౧వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము:—

యుద్ధభూమియం దర్జునునకు స్వధర్మమగు యుద్ధమునందు స్వతః ప్రవృత్తి గల్గియుఁ, నది ద్వివిధమగు మోహముచేతను, తన్నిమిత్తమగు శోకముచేతను నిరుద్ధమైనది. కాన యర్జునుని యాద్వివిధమగు మోహ

శాంకరభాష్యమ్ :—

(2) తథా హ్యర్జునేన రాజ్యగురుపుత్రమిత్రసుహృత్స్వజనసంబంధిబాంధవేష్వహ మేతేషాం మమైత ఇత్యేవం ప్రత్యయనిమిత్తస్నేహవిచ్ఛేదాదినిమిత్తా వాత్మనశ్శోకమోహౌ ప్రదర్శితౌ "కథంభీష్మ మహంసంఖ్యే" (గీ. 2-4) ఇత్యాదినా శోకమోహాభ్యాం హ్యభిభూతవిజ్ఞాన స్స్వతఏవ క్షత్రియధర్మే యుద్ధే ప్రవృత్తోఽపి తస్మా ద్యుద్ధాదుపరరామ పరధర్మంచ భిక్షాజీవనాదికం కర్తుం ప్రవవృతే ॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

"తమువాచ—ఇదంవచః" అను ద్వితీయాధ్యాయ దశమశ్లోకము మొదలు గ్రంథసమాప్తిపర్యంత మొకవాక్యము(తృతీయవాక్యము) గీతాశాస్త్రమునకు మహాభారతాంతర్గతత్వద్యోతకమగుటచే మొదటిశ్లోకమున కేకవాక్యత్వము సమంజసము. "తమువాచ...ఇదంవచః" అనునది మొదలుగాగల గీతాశాస్త్ర మర్జునుని యాశ్వాసననిమిత్తము ప్రవృత్త మగుటచే నేకవాక్యత్వము న్యాయము. "దృష్ట్వాతు పాండవానీకం" అనునది మొదలు "తూష్ణీం బభూవహ" అనునంతవఱకు నగు గ్రంథమున కేకవాక్యత్వ మెట్లనిన? "దృష్ట్వాతు పాండవానీకం" అనునది మొదలుగాగల "తూష్ణీం బభూవహ" అను నంతవఱకు నగు నీగ్రంథము ప్రాణులకు (జీవులకు) దుఃఖాత్మకమగు సంసారమునకు హేతువగు శోకమోహ (మనస్తాప, వివేకాభావ) ములనెడి దోషము జనించుటకుఁగారణమగు నహంకారమమకారములును తద్ధేతువగు నవిద్యయొక్కయు, ప్రదర్శనార్థమగుటం జేసి యేకార్థప్రతిపాదకమగుటచే నేకవాక్యత్వము సిద్ధించును.

(2) అదియెట్లనిన? "కథం భీష్మ మహం సంఖ్యే" అనునది మొదలుగాఁగల గ్రంథముచే క్షత్రియధర్మమగు ప్రజాపరిపాలనము, పూజార్హులగు గురువులు భీష్మద్రోణాదులు, అభిమన్యుఁడు మొదలగు పుత్రులు, (వీరలు యితరసంబంధము లేని మిత్రులు) ప్రత్యుపకారము నపేక్షింపక నుపకారము నాచరించు భగవత్ప్రముఖులగు సుహృత్తులు, దుర్యోధనాదులగు స్వజనులు,ద్రుపదధృష్టద్యుమ్నాది సంబంధులు,(పితృపితామహాదులయందనురాగముగల బంధువులు,) వీరలయందు యర్జునునకు "నేను వీరల సంబంధిని. వీరలు

ము పోఁగొట్టఁదగియున్నది. అందు, స్వప్రకాశపరమానందరూపము, సర్వసంసారధర్మసంగరహితము నగు పరమాత్మయందు స్థూల, సూక్ష్మ, కారణ రూపోపాధిత్రయావివేకముచే మిథ్యాభూతసంసారమును సత్యముగాను, ఆత్మధర్మముగాను దలఁచుట యొకవిధమగు మోహము. ఇది సర్వప్రాణిసాధారణము. స్వధర్మమగు యుద్ధమును హింసాబాహుళ్యముచే నధర్మముగ భ్రమయుట రెండవవిధమగు మోహము. ఇది యర్జునుని కరుణాదిదోషముచే పుట్టినదిగాన నసాధారణమగును.

శాంకరభాష్యమ్ :—

(3) తథాచ సర్వప్రాణినాం శోకమోహాదిదోషావిష్టచేతసాం స్వభావత ఏవ స్వధర్మపరిత్యాగః ప్రతిషిద్ధసేవాచ స్యాత్ । స్వధర్మే ప్రవృత్తానా మపి తేషాం వాఙ్మనఃకాయాదీనాం ప్రవృత్తిః ఫలాభిసంధిపూర్వికైవ సాహంకారాచ భవతి ॥

శాంకరభాష్యతత్త్వబోధినీ—

నాసంబంధులు'' అను జ్ఞానముచే జనించునవి బంధుస్నేహము, వారితోవిచ్ఛేదము, వీరలను జంపుటవలనపాతకము,లోకమునందునింద మొదలగునవి. వానికిహేతువులగునట్టియు,సంసార హేతువులగునట్టియు, శోకమోహములుజెప్పఁబడెను.

"ప్రసిద్ధమగు మహామహిమయు, వివేకవిజ్ఞానము గలిగి స్వధర్మమునందు ప్రవృత్తుడైన యర్జునున కీశోకమోహములు సంభవించె'' నని యెటులూహింపవలెననిన: శోకమోహములచేఁగప్పఁబడిన వివేకవిజ్ఞానము గలవాఁడగు యర్జునుఁడు స్వయముగా క్షత్రధర్మమునందుఁ బ్రవృత్తుఁడైనను దన ధర్మమగు యుద్ధమునువదలుకొని పరధర్మమగు భిక్షాజీవనాదికము నాచరించుటకుఁ బ్రవృత్తుఁ డగుటంజేసి శోకమోహము లర్జునునకు గల వని యూహింపనగును.

(3) అర్జునునియందుండు శోకమోహములు సంసారమునకెట్లుహేతువులగుననిన: అజ్ఞానులగు నస్మదాదినిఖిలప్రాణులయందుండు శోకమోహములు స్వభావమువలన(శోకమోహాత్మకములగుటంజేసి)సంసారమున కెట్లుహేతువులగునో, యట్లే యర్జునునియందుండు శోకమోహములు స్వధర్మపరిత్యాగప్రతిషిద్ధాచరణపూర్వకముగ సంసారహేతువులగును.

శోకమోహములుగల కొందఱు స్వధర్మరతులై జరించుచుండిరి. ప్రతిషిద్ధసేవా స్వధర్మపరిత్యాగములుకన్పట్టుటలేదు. కాన: నిరుక్తానుమానప్రమాణము బాధితమనిశంకింపరాదు. అట్టివారియెడ స్వధర్మానుష్ఠానము గాన్పించినను వారిప్రవృత్తి యాధర్మమునెడ ఫలాభిసంధిపూర్వకముగను, సాహంకారముగను యగుచున్నది. కాన: అట్టిధర్మము సంసార హేతువే యగుటంబట్టి * బాధదోషము ప్రాప్తించనేరదు. అందువలన యనుమానప్రమాణము నిష్కళంకము.

మొదటిదియగు మోహ ముపాధిత్రయవివేకముచేఁ గలుగు శుద్ధాత్మస్వరూపజ్ఞానమువలనఁ దొలఁగును. రెండవదియగు మోహము, "యుద్ధము హింసాభూయిష్ఠమైనను స్వధర్మము'' అనెడిజ్ఞానముచేనివర్తించును. ఈమోహద్వయనిబంధనమగు శోకము మోహద్వయనాశముచే నశించును. అనియూహించి శ్రీకృష్ణభగవానుడీమోహద్వయమును నిరూపించుటకు "అశోచ్యా నన్వశోచస్త్వం''ఇత్యాదికముపక్రమించెను.

* పక్షమునందు సాధ్యముండక పోవుట బాధదోషము.

శాంకరభాష్యమ్ :—

(4) తత్రైవం సతి ధర్మాధర్మోపచయా దిష్టానిష్టజన్మసుఖదుఃఖసంప్రాప్తిలక్షణ స్సంసారోఽనుపరతో భవతీత్యత స్సంసారబీజభూతౌ శోకమోహౌ । తయోశ్చ సర్వకర్మ సంన్యాసపూర్వకా దాత్మజ్ఞానా న్నాన్యతో నివృత్తి రితి తదుపదిదిక్షు స్సర్వలోకసంగ్రహార్థ మర్జునం నిమిత్తీకృత్యాహ భగవా న్వాసుదేవః— అశోచ్యానిత్యాది।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(4) పూర్వోక్తరీతిని శోకమోహములు సంసారహేతువులగుచో వేలిన యాశ యమేమన? ధర్మానుష్ఠానమువలన ధర్మము వృద్ధినొంది "పుణ్యేన పుణ్యం లోకం నయతి" అను శ్రుత్యనుసారము దేవాదిజన్మ ప్రాప్తించి దానివలన సుఖప్రాప్తియు, నిషిద్ధకర్మా చరణవలన నధర్మము వృద్ధినొంది దానివలన "పాపేన పాపం లోకం నయతి" అను శ్రుత్యనుసారము శ్వసూకరాదితిర్యగ్జన్మములు ప్రాప్తమై వానివలన దుఃఖప్రాప్తియు, మిశ్రకర్మానుష్ఠానమువలన "ఉభాభ్యామేవ మనుష్యలోకం" అను శ్రుత్యనుసారము మానవ జన్మయు దానివలన సుఖదుఃఖములు గలుగును ఇట్టి సుఖదుఃఖాత్మక సంసారమెల్లపు డను వర్తించుచునే యుండును.

కాన; "కథం భీష్మ మహం సంఖ్యే" అనునది మొదలు గాఁగల ప్రథమాధ్యాయ గ్రంథముచేతను, ద్వితీయాధ్యాయాంతర్గతము గు "తూష్ణీం బభూవహ" అనునంతవఱకు నైన గ్రంథభాగముచే నాత్మాజ్ఞానజనితమగు సంసారబీజభూతములైన శోకమోహములు ప్రకటీకృతములు. (కాన; ప్రథమాధ్యాయము, ద్వితీయాధ్యాయమున "తూష్ణీం బభూ వహ" అనునంతవరకగు గ్రంథభాగము శోకమోహరూపైకార్థప్రతిపాదకమగుటచే నొక వాక్యము.)

అట్టి సంసారబీజభూతములగు శోకమోహములు సర్వకర్మసంన్యాసపూర్వకాత్మ జ్ఞాననిష్ఠామాత్రమువలననే నివృత్తములగును. మఱియే యితర కారణముల వలనను నివృ త్తములు కాజాలవు. అను విషయమును శ్రీకృష్ణపరమాత్మ యుపదేశింపఁదలఁచి సర్వలోక సంగ్రహము కొఱకర్జునుని నిమిత్తముగాఁ జేసికొని "అశోచ్యా నన్వశోచ స్త్వం" అనునది మొదలుగాగల గ్రంథభాగముచే సహేతుక శోకమోహ నివృత్తికి వలయు నుపాయమగు జ్ఞాన ముపదేశింప దొరకొనెను.

ఆత్మస్వరూపు లగుటఁజేసి యశోచ్యులగు భీష్మాదుల విషయమై శోచ్యత్వభ్రమ పండితుఁడవగు నీకుఁదగదు. అట్టిది పశ్వాది సాధారణమని యర్థము. "ప్రజ్ఞావాదాంశ్చభాషసే" "ప్రజ్ఞానాం, అవా దాన్" ప్రాజ్ఞులు పలుకుట కనర్హమగు "కథంభీష్మ మహంసంఖ్యే" ఇత్యాదివాక్యములను పలుకుచుంటివి. "ఇంతకన్న యనుచిత మేదికలదు?" అని సూచించుటకిట చకార ముపయోగింపఁబడెను. క్షత్రియుల

శాంకరభాష్యమ్:—

(5) తత్ర కేచిదాహుః:— సర్వకర్మసంన్యాసపూర్వకా దాత్మజ్ఞాననిష్ఠామాత్రాదేవ కేవలాత్ కైవల్యం న ప్రాప్యత ఏవ। కిం తర్హ్యగ్నిహోత్రాది శ్రౌతస్మార్తకర్మసహితాద్ జ్ఞానాత్ కైవల్యప్రాప్తిరితి సర్వాసు గీతాసు నిశ్చితోర్థ ఇతి। జ్ఞాపకం చాహు రస్యార్థస్య:—"అథచేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి" (గీ2--33) "కర్మణ్యేవాధికారస్తే" (గీ.2--47) "కురుకర్మైవ తస్మాత్త్వం" (గీ 4--15) ఇత్యాది॥

(6) హింసాదియుక్తత్వా ద్వైదికం కర్మాధర్మా యేతీయ మప్యాశంకా న కార్యా। కథం క్షాత్రం కర్మ యుద్ధలక్షణం గురుభ్రాతృపుత్రాదిహింసాలక్షణ మత్యన్త

శాంకరభాష్యతత్త్వబోధిని:—

—♦ వృత్తికారపూర్వపక్షము ♦—

(5) సర్వకర్మసంన్యాసపూర్వకమగు నాత్మజ్ఞాననిష్ఠామాత్రము కైవల్యసాధన మనునదియే సిద్ధాంతము. వృత్తికారు లీసిద్ధాంతమునకు విరుద్ధముగ నిట్లు నుడివియుండిరి.

వైదికకర్మతోను, స్మార్తకర్మతోను సముచ్చితముకాని కేవలజ్ఞాననిష్ఠామాత్రమువలన కైవల్యము ప్రాప్తింపనేరదు. మఱేమనిన? ప్రయాజములు, అనూయాజము లనెడి అంగయాగములతోఁగూడిన దర్శపూర్ణమాసాదియాగములు స్వర్గసాధనమైనట్లు అగ్నిహోత్రాదిశ్రౌతస్మార్తకర్మసముచ్చితమగు బ్రహ్మజ్ఞానము మోక్షసాధనమగును. అనగా: ప్రయాజానూయాజాదీతికర్తవ్యతాకముతోఁగూడిన దర్శపూర్ణమాసాదులు స్వర్గాదిఫలమునకుఁ గరణ(సాధన)ములగునట్లు బ్రహ్మజ్ఞానము కరణమగుటంజేసి యది శ్రౌతస్మార్తకర్మసహితంబై మోక్షమునకు సాధనము.

ఇట్టి కర్మసముచ్చితజ్ఞానమువలననే మోక్షము ప్రాప్తించునని "అథచేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి" "కర్మణ్యేవాధికారస్తే" "కురు కర్మైవ తస్మాత్త్వం" అనునవి మొదలుగాఁగల గీతావాక్యములే తెల్పుచున్నవి.

—♦ సాంఖ్యపూర్వపక్షము ♦—

(6) "న హింస్యాత్సర్వభూతాని" ఏభూతములను హింసింపవల దనుశ్రుతిచే నిషిద్ధమగు హింస యధర్మరూపానర్థహేతువు. అట్టి హింసచేతను, ఉచ్ఛిష్టభక్షణముచేతను కూడిన వైదికకర్మ ననుష్ఠించుటకు శక్యము కానందున మోక్షప్రయోజకమగు జ్ఞానమునకు కర్మతో సముచ్చయము పొసగ"దని యాక్షేపింపవలదు.

కధర్మమగు భిక్షాటనాదులయందు ధర్మత్వభ్రాంతియు, స్వధర్మమగు యుద్ధమునం దధర్మత్వభ్రాంతియుఁ బండితుఁడవగు నీకుఁ దగదనిభావము.

బంధువిచ్ఛేదసమయమున దుఃఖించుట యనుచిత మెట్లగును? మహానుభావులగు వశిష్ఠాదులు

శాంకరభాష్యమ్॥:—

క్షాత్రమపి స్వధర్మ ఇతి కృత్వా నాధర్మాయ, తదకరణే చ "తతః స్వధర్మం కీర్తించ హిత్వా పాప మవాప్స్యసి" (గీ.2-33) ఇతి బ్రువతా యావజ్జీవాదిశ్రుతిచోదితానాం పశ్వాదిహింసా లక్షణానాంచ కర్మణాం ప్రాగేవ నాధర్మత్వమితి సునిశ్చిత ముక్తం భవతీతి।

శాంకరభాష్యతత్త్వబోధిని ♦ —

—♦ వృత్తికారసిద్ధాంతము ♦—

ఎట్లనిన? యుద్ధమనునది గురుభ్రాతృపుత్రాదిహింసాయుక్తమైనను క్షత్రియ ధర్మము. అట్టి యుద్ధము నాచరింపనిచో క్షత్రియుఁడు పాపి యగునను స్మృతివలన యుద్ధ రూపకర్మము క్షత్రియునకు నిత్యకర్మయని యొప్పుకొనవలయును. అట్టి నిత్యకర్మ గురు భ్రాతృపుత్రాది హింసాయుక్తమైనను నిత్యకర్మయగుటచే నవశ్యకర్తవ్యమగుటంబట్టియు, అట్టి స్వధర్మమగు యుద్ధము బరిత్యజించిన "తతః స్వధర్మం కీర్తిం చ హిత్వా పాప మవాప్స్యసి" స్వధర్మమును, సంపాదితకీర్తినిఁ బరిత్యజించి పాపమును బొందుదువని శ్రీకృష్ణపరమాత్మయే బోధించుటవలనను, హింసాదియుక్తమైన స్మృతిచోదిత యుద్ధరూప కర్మ యధర్మమునకు కాదని సిద్ధమగుచున్నది. స్మృతిచోదితమగు నత్యంతక్రూర మైన యుద్ధ మధర్మము కానిచో "అగ్నీషోమీయం పశుమాలభేత" "వాయవ్యగ్ంశ్వేత మాలభేత" ఇత్యాది శ్రుతిచోదితపశ్వాదిహింసాయుక్తయాగరూపకర్మ యెట్లధర్మ కారణమగును? మరియు ధర్మకారణమే యగును. "నహింస్యాత్సర్వాభూతాని" అను శ్రుతి సామాన్యశాస్త్రము. తదపవాదమగు "అగ్నీషోమీయం పశు మాలభేత" అను శ్రుతి ననుసరించి సామాన్యశాస్త్రమునకు। "న హింస్యా త్సర్వాభూతాని" అనుశాస్త్రము "శ్రుతిచోదితహింసావ్యతిరిక్తజీవహింసానిషేధపర"మని యర్థము సిద్ధమగుచున్నది. కానః శ్రౌతకర్మ ప్రత్యవాయజనకము కాకపోవుటవలన శ్రౌతకర్మతోసముచ్చయము జ్ఞానమునకు సంభవించును.

దుఃఖించిరి కాదా? యను నాశంకమీఁద "గతాసూ నగతాసూంశ్చ నానుశోచన్తి పండితాః" అని చెప్పెను. "మృతులగు వీరు సర్వోపకరణహీనులై గతించి యేమి చేసెదరు? ఎక్కడనుందురు? అనియు, జీవించియున్నవీరు బంధువియోగముతో నెట్లు జీవింపఁగలరు?" అనియుఁబండితులు దుఃఖింపరు. ఏలన? సమాధిసమయమునఁ బండితులకు బంధుప్రతిభాసమే యుండదు. ఇక సమాధివ్యుత్థానకాలమందన్నను బంధుప్రతిభాసమున్నను "యన్మిథ్య" అను నిశ్చయముండుటచేఁ బండితులు దుఃఖించుట కవకాశము లేదు. ఎట్లన "ఇదిరజ్జువు" అనురజ్జుతత్త్వ సాక్షాత్కారముచే సర్పభ్రాంతి తొలఁగఁదన్నిమిత్తమగు భయ కంపాదులు సంభవింపనట్లు సమాధియందున్న బ్రహ్మతత్త్వసాక్షాత్కారవంతుల కెట్టివ్యామోహము

శాంకరభాష్యమ్॥:—

(7) తదసత్, జ్ఞానకర్మనిష్ఠయో ర్విభాగవచనా ద్బుద్ధిద్వయాశ్రయయోః "అశోచ్యాన్" (గీ.2-11) ఇత్యాదినా భగవతా యావత్ "స్వధర్మ మపి చావేక్ష్య" (గీ.2-31) ఇత్యేత దన్తేన గ్రన్థేన యత్పరమార్థాత్మతత్త్వనిరూపణం కృతం తత్సాంఖ్యం తద్విషయా బుద్ధి రాత్మనో జన్మాదిషడ్విక్రియాభావా దకర్తాఽఽత్మేతి ప్రకరణార్థ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

—♦ భగవద్భాష్యకారసిద్ధాంతము ♦—

(7) స్వర్గాదులకు కరణములగు దర్శపూర్ణమాసము లనెడి యాగములు ప్రయాజానూయాజయాగములనెడి యితికర్తవ్యతాకములతో గూడి స్వర్గసాధనములయినట్లు కరణమగుటచే బ్రహ్మజ్ఞానము శ్రౌతస్మార్తకర్మసముచ్చితమై మోక్షమునకు సాధనమను యనుమానము సంభవింపనేరదు.

ఏలనన? ఇది శుక్తిక (ముత్యపుచిప్ప) అను జ్ఞానమువలన నిది రజిత మను భ్రాంతి నివృత్తమగును. అట్టి భ్రాంతి నివృత్తమైన పిదప రజతభ్రాంతివలన గలుగు ప్రవృత్త్యాదులు నివృత్తము లగుచున్నవి. అట్టి ప్రవృత్త్యాదులు శుక్తిజ్ఞానమువలన నివృత్తము లగుటకు మఱియొకసాధనము నపేక్షించుటలేదు. అనఁగాఁ గర్మవలన ఫలము సిద్ధించు నపుడు కర్మ మఱియొకసాధనము నపేక్షించునట్లు జ్ఞానమువలన ఫలము ప్రాప్తించునపుడు జ్ఞానము సాధనాంతరము న పే క్షిం చు ట లేదు. కాన: *వ్య భి చా రి య గు ట వలన కరణత్వహేతువు బ్రహ్మజ్ఞానమునందు శ్రౌతస్మార్తకర్మసముచ్చితత్వమును సాధింపనేరదు.

కరణత్వహేతువు బ్రహ్మజ్ఞానమునందు శ్రౌతస్మార్తకర్మ సముచ్చితత్వమును సాధింపలేకున్నను ఈగీతాశాస్త్రమునందు "కర్మణ్యేవాధికారస్తే" "కురుకర్మైవ తస్మాత్త్వం" అనునవి మొదలుగాఁగల స్థలములయందు కర్మ చెప్పఁబడుటచే గీతాశాస్త్రమునందుఁ గర్మజ్ఞానసముచ్చయ ముపపాదితము. అనగా ననుమానప్రమాణములేకున్నను శబ్దప్రమాణమువలనఁ గర్మజ్ఞానసముచ్చయము సిద్ధించునని శంకింపవలదు.

ఏలన? నీగీతాశాస్త్రమునందు సాంఖ్యబుద్ధియని, యోగబుద్ధియని రెండు బుద్ధులు జెప్పఁబడెను. అందు సాంఖ్యబుద్ధి నాశ్రయించి జ్ఞాననిష్ఠయు, యోగబుద్ధి నాశ్ర

గలుగ నేరదు. పిత్తదోషదూషితరసనావంతున కొకప్పుడు బెల్లము చేదుగ నగుపడినను దానియందు మధురత్వనిశ్చయ ముండుటచే బెల్లమునందు చేదుకొఱకుఁ బ్రవృత్తి గలుగనట్లు పండితునకు సమాధివ్యుత్థానసమయమున బంధుప్రతిభాసయున్నను దానియందు మృషాత్వనిశ్చయముండుటచే మోహమును బొందడు. కాన నాత్మస్వరూపజ్ఞానముచే దత్స్వరూపాజ్ఞానము తొలఁగ నాత్మస్వరూపాజ్ఞానముచేఁగలుగు శోచ్యత్వభ్రమ తొలఁగునని భావము.

* దేనిని సాధించుచుంటిమో అది సాధ్యము. అట్టి సాధ్యము లేనిచోట హేతు వుండిన నాహేతువు వ్యభిచారి యనంబడును.

శాంకరభాష్యమ్:—

నిరూపణా ద్వారా జాయతే సా సాంఖ్యబుద్ధి స్సా యేషాం జ్ఞానినా ముచితా భవతి తే సాంఖ్యాః।

(8) ఏతస్యా బుద్ధే ర్జన్మనః ప్రాగాత్మనో దేహాదివ్యతిరిక్తత్వ కర్తృత్వభోక్తృత్వాద్యపేక్షో ధర్మాధర్మవివేకపూర్వకో మోక్షసాధనానుష్ఠానలక్షణో యోగః, తద్విషయా బుద్ధి ర్యోగబుద్ధిః। సా యేషాం కర్మిణా ముచితా భవతి తే యోగినః।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యించి కర్మనిష్ఠయు భిన్నపురుషాశ్రితములుగఁ జెప్పఁబడెను. అట్టి భిన్నపురుషాశ్రితములగు జ్ఞానకర్మనిష్ఠలకు సముచ్చయము పొసఁగదు. అట్లైని "జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం" అను విభాగవచనమునకు విరోధము ప్రాప్తించును. కాన: శబ్దప్రమాణమువలనగూడఁ గర్మజ్ఞానములకు సముచ్చయము పొసగదు.

సాంఖ్యమనగ నేమనిన? "అశోచ్యా నన్వశోచస్త్వం" అనునది మొదలు "స్వధర్మమపి చావేక్ష్య" అనునంతవరకునగు గ్రంథభాగముచే నేపరమార్థాత్మతత్త్వము నిరూపింపఁబడెనో యది సాంఖ్యము. ఎట్లనిన? "సమ్యక్ఖ్యాయత ఇతిసంఖ్యా" లెస్సగఁ బ్రకాశింపఁబడు వైదికమగు సమ్యగ్జ్ఞానము "సంఖ్యా" అని యనబడును. అట్టిబుద్ధిచే బ్రకాశ్యమగు ప్రకృతాత్మతత్త్వము సాంఖ్యమనబడును. అట్టి పరమార్థాత్మతత్త్వజ్ఞానము అనగా: "నజాయతే మ్రియతేవా కదాచిత్" అనునది మొదలైన ప్రకరణార్థనిరూపణ ద్వారమున జనించునట్టిదియు "పుట్టుట, జన్మవలన ప్రాప్తించుయస్తిత్వము, వృద్ధిబొందుట పరిణమించుట, కృశించుట, నశించుట" అను నీ షడ్భావవికారము లాత్మకు లేనందున "ఆత్మ కర్తకాదు" అనుబుద్ధి సాంఖ్యబుద్ధి. అట్టి "ఆత్మా అకర్తా" అను సాంఖ్యబుద్ధి కలవారలు సాంఖ్యులు. (పరమహంసపరివ్రాజకులు).

(8) యోగమనగనేమి? "నేనుకర్తనుకాను; భోక్తనుకాను; పరమాత్మస్వరూపుడను" అను జ్ఞానము కర్మప్రవృత్తికి విరోధి. గాన: నిట్టి జ్ఞానోత్పత్తికి పూర్వమునందుండునదియు "దేహాదులకంటె నేను వేరు; కర్తను; భోక్తను" అను జ్ఞానము కలవాఁడై యిది ధర్మము, ఇది యధర్మమని గుర్తించి ఫలమునం దిచ్ఛలేనివాఁడై యీశ్వరార్పణముగ నేకర్మ నాచరించునో యట్టికర్మ సత్త్వశుద్ధిద్వారా జ్ఞానోత్పత్తికి హేతువగును. అట్టికర్మ "యుజ్యతే అనేనేతి" దీనిచే మోక్షరూపపురుషార్థమునకు యోగ్యుడగునుగాన యోగమనబడును. అట్టి కర్మజ్ఞానము యోగబుద్ధి. అట్టియోగబుద్ధికల కర్ములు యోగులనంబడుదురు.

ఇక వశిష్టాదులు ప్రారబ్ధకర్మప్రాబల్యముచే నట్లు దుఃఖము ననుకరించిరి. శిష్టులు ధర్మబుద్ధితోన నుష్ఠించు నలౌకికవ్యవహారమే శిష్టాచారమనఁబడును. కనుక వారి దుఃఖము శిష్టాచారమై యితరానుష్ఠేయ

శాంకరభాష్యమ్ :—

(9) తథాచ భగవతా ద్వే బుద్ధీ నిర్దిష్టే "ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు" (గీ-2-31) ఇతి తయోశ్చ సాంఖ్యబుద్ధ్యాశ్రయాం జ్ఞానయోగేన నిష్ఠాం సాంఖ్యానాం విభక్తాం వక్ష్యతి— "పురా వేదాత్మనా మయా ప్రోక్తా"(గీ) ఇతి తథాచ యోగబుద్ధ్యాశ్రయాం కర్మయోగేన నిష్ఠాం విభక్తాం వక్ష్యతి— "కర్మయోగేన యోగినాం" (గీ-3-3) ఇతి। ఏవం సాంఖ్యబుద్ధిం యోగబుద్ధిం చాశ్రిత్య ద్వే నిష్ఠే విభక్తే భగవతైవోక్తే జ్ఞానకర్మణోః కర్తృత్వాకర్తృత్వైకత్వానేకత్వబుద్ధ్యాశ్రయయో రేకపురుషాశ్రయత్వాసంభవం పశ్యతా।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(9) "ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధి ర్యోగే త్విమాం శృణు" అనువాక్యముచే సాంఖ్యబుద్ధి, యోగబుద్ధులు వేర్వేరుగాఁ జెప్పఁబడెను. ఆ రెండింటిలో "పురా వేదాత్మనా మయా ప్రోక్తా" అను గీతావచనముచే సాంఖ్యులకు సాంఖ్యబుద్ధ్యాశ్రయమగు జ్ఞానయోగముచే నిష్ఠను భగవంతు డుపపాదించెను. ("యుజ్యతే ఆపాద్యతే బ్రహ్మణా తాదాత్మ్యమనేనేతి యోగః. జ్ఞానమేవ యోగః జ్ఞానయోగః" అనువ్యుత్పత్తి ననుసరించి జ్ఞానమను సాధనము జీవునకు బ్రహ్మతో తాదాత్మ్యము నాపాదించునది. గాన: జ్ఞానము యోగమనంబడును.) "కర్మయోగేన యోగినాం" అను వచనముచే శ్రీకృష్ణపరమాత్మ:—యోగబుద్ధ్యాశ్రయమగు కర్మయోగముచే నిష్ఠను కర్ములకు వేరుగ నుడివెను. (కర్మయోగమనగ "యుజ్యతేఽనేనేతి యోగః కర్మైవ యోగః కర్మయోగః" అను వ్యుత్పత్తిననుసరించి బుద్ధిశుద్ధిద్వారమున దేనివలన మోక్షసామ్రాజ్యము చేకూరునో యట్టి నిష్కామకర్మయే కర్మయోగమనంబడును)

ఇట్టిరీతిని జ్ఞానులకు జ్ఞానయోగముచే నిష్ఠయు, కర్ములకుఁగర్మయోగముచే నిష్ఠయు, వేర్వేరుగఁజెప్పుటకు హేతువేదియనిన? కర్మయనునది కర్తృత్వానేకత్వబుద్ధి నాశ్రయించునది. (అనగా: "శరీరముకన్న నేను వేరు, నిత్యుడను, కర్తను, భోక్తను, నాకు కర్మఫలప్రదాత యీశ్వరుఁడు" అను జ్ఞానముకల మానవుఁడే కర్మనుజేయును. వానికే కర్మనిష్ఠ) ఎవనికి "నేను కర్తనుగాను, భోక్తనుగాను ఆత్మస్వరూపుఁడను" అను జ్ఞానము సంభవించునో వానికి జ్ఞాననిష్ఠ. కాన: గర్మప్రవృత్తికి ప్రతిబంధకమగు జ్ఞాననిష్ఠ గలవానికి కర్మయోగము సంభవింపదని శ్రీకృష్ణపరమాత్మ:— సాంఖ్యులకు జ్ఞాననిష్ఠయనియు, యోగులకుఁ గర్మనిష్ఠయనియు వేర్వేరుగఁ జెప్పెను.

త్వము నాపాదింపదు. అట్లు కానిచో శిష్టకృతమగు నిష్ఠీవనాదికముగూడ నాచరణీయ మయ్యెడిని. కానఁ బండితుఁడవగు నీవు దుఃఖింపవలదని భావము.

శాంకరభాష్యమ్:—

(10) యథేత ద్విభాగవచనం తథైవ శాతపథీయే బ్రాహ్మణే—"ఏత మేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛంతో బ్రాహ్మణాః ప్రవ్రజంతి" ఇతి సర్వకర్మసంన్యాసం విధాయ తచ్ఛేషేణ "కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయ మాత్మాఽయం లోకః" (బృహ-4-4-22) ఇతి । తత్రైవచ ప్రాగ్దారపరిగ్రహా త్పురుష ఆత్మా ప్రాకృతో ధర్మజిజ్ఞాసోత్తరకాలం లోకత్రయసాధనం పుత్రం ద్విప్రకారంచ విత్తం మానుషం దైవంచ,

---

శాంకరభాష్యతత్త్వబోధినీ—

(10) భగవద్గీత స్మృతి యగుటవలన శ్రుతిసాపేక్ష కలదై 'యుండును. కాన: నీ భగవద్గీతయం దే జ్ఞాననిష్ఠాకర్మనిష్ఠులకు విభాగము దెలిపియుండెనో యది శతపథ బ్రాహ్మణమునందు "ఏత మేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛన్తో బ్రాహ్మణాః ప్రవ్రజన్తి" అని కానవచ్చుచున్నది. (అనగా: నిత్యవిజ్ఞానరూపమగు నాత్మస్వరూపమును తెలిసికొనదలచి త్రివిధకర్మఫలమునందు తృష్ణను వదలి విరక్తులై సర్వకర్మలను బరిత్యజించి బ్రాహ్మణులు జ్ఞాననిష్ఠులగుచుండిరి) అని సంన్యాసమును విధించి యనంతర యర్థవాదవాక్యమునందలి "కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయ మాత్మాఽయంచ లోకః" అని సంతతిచే నేమిప్రయోజనమని సంతతిని దిరస్కరించెను.

"పుత్రేణైతల్లోకం జయతి" కుమారునిచే నీలోకజయము ప్రాప్తించుచుండఁ బుత్రతిరస్కారముఁజేయుట యయుక్తముకాదా? యని శంకింపఁజనదు.

"యేషాం నోఽయ మాత్మాఽయంచ లోకః" "ఇది యాత్మ; ఈలోకమాత్మస్వరూపము" అని జ్ఞానముగల విద్వాంసున కాత్మవ్యతిరిక్తమగు ప్రజాసాధ్యలోకమే లేనందునఁ బుత్రతిరస్కారము యుక్తమే" అని జ్ఞానము జూపఁబడెను. (చెప్పఁబడెను)

ఆశతపథబ్రాహ్మణవాక్యమునందే కర్మనిష్ఠావిషయమున "ప్రాగ్దారపరిగ్రహాత్పురుష ఆత్మా ప్రాకృతో ధర్మజిజ్ఞాసోత్తరకాలం లోకత్రయసాధనం పుత్రం; ద్విప్రకారంచ విత్తం మానుషం దైవంచ; తత్ర మానుషం విత్తం కర్మరూపం పితృలోకప్రాప్తిసాధనం; విద్యాంచ దైవం విత్తం దేవలోకప్రాప్తిసాధనం సోఽకామయత" భార్యను పరిగ్రహించుటకు పూర్వము ప్రాకృతజనుడు (అజ్ఞాని) ధర్మజిజ్ఞాసను దెలిపినపిదప ఇహలోకమున తగు పుత్రుఁడు, పితృలోకప్రాప్తికి సాధనమగు కర్మరూపమానుషవిత్తము, దేవ

శంకరానందీయము—

"ప్రజ్ఞానా మావాదాః, ప్రజ్ఞావాదాః" సదసత్పదార్థస్వరూపమును వివేచన పూర్వకముగ నెవరు లెస్సగఁ దెలిసికొనెదరో వారు ప్రజ్ఞులు. వారియొక్క "ఆవాదాః" శాస్త్రమునంతటను వ్యాపించిన

శాంకరభాష్యమ్ :—

తత్ర మానుషం విత్తం కర్మరూపం పితృలోకప్రాప్తిసాధనం విద్యాం దైవం విత్తం దేవలోకప్రాప్తిసాధనం "సోఽకామయత" ఇత్యవిద్యావత ఏవ సర్వాణి కర్మాణి శ్రౌతాదీని దర్శితాని । "తేభ్యో వ్యుత్థాయ ప్రవ్రజంతి" ఇతి వ్యుత్థాన మాత్మాన మేవ లోక మిచ్ఛతోఽకామస్య విహితం । త దేత ద్విభాగవచన మనుపపన్నం స్యా ద్యది శ్రౌతకర్మజ్ఞానయో స్సముచ్చయోఽభిప్రేత స్స్యా ద్భగవతః ।

(11) న చార్జునస్య ప్రశ్న ఉపపన్నో భవతి "జ్యాయసీ చే త్కర్మణ స్తే" (గీ-3-1-) ఇత్యాదిః । ఏకపురుషానుష్ఠేయత్వాసంభవం బుద్ధికర్మణో ర్భగవతా పూర్వ మనుక్తం కథ మర్జునోఽశ్రుతం బుద్ధే శ్చ కర్మణో జ్యాయస్త్వం భగవత్యధ్యారోపయే న్మృషైవ "జ్యాయసీ చే త్కర్మణ స్తే మతా బుద్ధి ర్జనార్దన!" (గీ-3-1-)

శాంకరభాష్యతత్త్వబోధిని :—

లోకప్రాప్తికి సాధనమగు విద్య (ఉపాసనా) వీనినిగోరి "జాయా మే స్యాత్" నాకుభార్య ప్రాప్తించుగాక యని కోరునని చెప్పుటవలన నవిద్యాకామములు గలవానికే శ్రౌతాది నిఖిలకర్మలును జెప్పఁబడెను. "తేభ్యో వ్యుత్థాయప్రవ్రజన్తి" ఇట్టికర్మలయందు విరక్తుఁడై సంన్యాసమును స్వీకరించుచుండిరి. అనగా: సర్వకర్మసంన్యాసపూర్వకాత్మజ్ఞాననిష్ఠులగుచుండిరి. అని ఆత్మజ్ఞానమును గోరెడివారలకు దారైషణా పుత్రైషణా ధనైషణారూపైషణాత్రయ పరిత్యాగులకే జ్ఞాననిష్ఠ జెప్పఁబడెను. కాన: శ్రౌతకర్మతో సముచ్చయము జ్ఞానమునకుఁజెప్పిన శతపథబ్రాహ్మణమునందు జెప్పఁబడిన సర్వకర్మసంన్యాసికి జ్ఞాననిష్ఠ అవిద్యాకామవంతునికి కర్మనిష్ఠయను విభాగము బాధితమగును. కాన: శ్రుతివిరోధము వలనఁగర్మజ్ఞానసముచ్చయము పొసఁగదు. కావున శ్రుతికి విరుద్ధముగ శ్రీకృష్ణపరమాత్మ యుపదేశించి యుండలేదు.

(11) కర్మజ్ఞానములకు సముచ్చయము భగవదభిప్రాయమైనచో "జ్యాయసీచేత్కర్మణస్తే మతా బుద్ధి ర్జనార్దన!" (ఓ శ్రీకృష్ణ నీకు కర్మకంటె జ్ఞానమే యుత్కృష్టమని సమ్మతమైనచో) అనిభగవంతునిచేఁ బూర్వమునందుఁగర్మజ్ఞానముల కేకపురుషానుష్ఠేయత్వము పొసగదని చెప్పఁబడనియెడలఁదాను వినకున్నఁ గర్మకంటె బుద్ధికి జ్యాయస్త్వము భగవత్సమ్మతమని భగవంతునియం దెట్లారోపించును? కాన: నర్జునప్రశ్న పర్యాలోచనముచేఁ గర్మజ్ఞానసముచ్చయ మభిప్రేతముకాదు.

శాస్త్రసమ్మతమైన) వాక్యములను బలుకుచుంటివి. అశోచ్యులను గూర్చి దుఃఖించుచుంటివి. విరుద్ధములగు రెండు వొక్కచో నుండనేరవు. కాన: నీవు పరమమూఢుఁడవని భావము.

శాంకరభాష్యమ్ :—

(12) కించ బుద్ధికర్మణో స్సర్వేషాం సముచ్చయ ఉక్త స్స్య దర్జునస్యాపి స ఉక్త ఏవేతి "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితం" (-గీ5-1) ఇతి కథ మన్యతరవిషయ ఏవ ప్రశ్న స్స్యాత్ ॥ నహి పిత్తప్రశమనార్థినో వైద్యేన మధురం శీతంచ భోక్తవ్య మిత్యుపదిష్టే తయో రన్యతర త్పిత్తప్రశమనకారణం బ్రూహీతిప్రశ్నో భవతి ॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(12) బుద్ధికర్మలకు సముచ్చయము భగవదభిప్రేతమై యట్టి సముచ్చయమే శ్రీకృష్ణుఁడుపదేశించిన నట్టి కర్మజ్ఞానములను దానుసరింపవలసియుండఁ బంచమాధ్యాయ ప్రారంభమున "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మేబ్రూహి సునిశ్చితమ్" కర్మ, కర్మసన్యాసములలో యేది శ్రేయస్సాధనమో దానినిఁ జెప్పుమని ప్రశ్నించుట ఎటుల సమంజసమగును?

శ్రీకృష్ణపరమాత్మ సర్వులకుఁ గర్మజ్ఞానసముచ్చయముఁజెప్పెను. కాని యర్జునునకు మాత్రమట్టి కర్మజ్ఞానసముచ్చయమును చెప్పనందున "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్" అని యర్జునుని ప్రశ్న మేల సమంజసము కాదని ప్రశ్నింపరాదు.

సర్వులకు బుద్ధి కర్మసముచ్చయముచెప్పఁబడినచో నది యర్జుననకుఁగూడఁ జెప్పఁబడినదే. కాన: నట్టి కర్మజ్ఞానసముచ్చయమును దెలిసికొని "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్" అని ప్రశ్నించుట యెట్లు సమంజసమగును?

శ్రీకృష్ణపరమాత్మ సర్వులకును గర్మజ్ఞానసముచ్చయముపదేశించినను గర్మకంటె జ్ఞాన ముత్కృష్టమని తలఁచి "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మేబ్రూహి సునిశ్చితమ్" అని ప్రశ్నించె నందురా? పైత్యరోగశాంతినిఁగోరి యొకానొకఁడు వైద్యునికడ కేగి పైత్యరోగశాంతి కౌషధముఁజెప్పమనిన నది విని వైద్యుఁడు మధురమును, జల్లని పదార్థములను భక్షింపుమని చెప్ప నది గమనించిన రోగి మధురపదార్థము భుజింపఁదగినదా? చల్లని పదార్థము భుజింపఁదగినదా? యని ప్రశ్నించునా? ప్రశ్నింపఁడు. అట్లే కర్మజ్ఞానములకు సముచ్చయము శ్రీకృష్ణభగవానుఁడు జెప్పియుండ వాటి ననుష్ఠింపవలసినదియేకాని "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్" అని ప్రశ్నించుట తగదు. (అందువలన నర్జునుని ప్రశ్నపర్యాలోచనముచే కర్మజ్ఞాన సముచ్చయము పొసగదని యాశయము.)

"అట్లగుచో నిట్టిసమయమున బండితు లేమి చేసెదరు?" అను నాశంకమీఁదఁజెప్పుచున్నాఁడు కేవల మూఢులు "నాపుత్రులు మడిసిరి" అని మృతులను గూర్చియే దుఃఖింతురు- ఇఁక శాస్త్రజ్ఞులు "పుత్రా

శాంకరభాష్యమ్ :—

(12) కించ బుద్ధికర్మణో స్సర్వేషాం సముచ్చయ ఉక్త స్స్యా దర్జునస్యాపి స ఉక్త ఏవేతి "య చ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితం" (-గీ5-1) ఇతి కథ మన్యతరవిషయ ఏవ ప్రశ్న స్స్యాత్ ॥ నహి పిత్తప్రశమనార్థినో వైద్యేన మధురం శీతంచ భోక్తవ్య మిత్యుపదిష్టే తయో రన్యతర త్పిత్తప్రశమనకారణం బ్రూహీతిప్రశ్నో భవతి ॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(12) బుద్ధికర్మలకు సముచ్చయము భగవదభిప్రేతమై యట్టి సముచ్చయమే శ్రీకృష్ణుఁడుపదేశించిన నట్టి కర్మజ్ఞానములను దానుసరింపవలసియుండఁ బంచమాధ్యాయ ప్రారంభమున "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మేబ్రూహి సునిశ్చితమ్" కర్మ, కర్మసన్యాసములలో యేది శ్రేయస్సాధనమో దానినిఁ జెప్పుమని ప్రశ్నించుట ఎటుల సమంజసమగును?

శ్రీకృష్ణపరమాత్మ సర్వులకుఁ గర్మజ్ఞానసముచ్చయముఁజెప్పెను. కాని యర్జునునకు మాత్రమట్టి కర్మజ్ఞానసముచ్చయమును చెప్పనందున "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్" అని యర్జునుని ప్రశ్న మేల సమంజసము కాదని ప్రశ్నింపరాదు.

సర్వులకు బుద్ధి కర్మసముచ్చయముచెప్పఁబడినచో నది యర్జునునకుఁగూడఁ జెప్పఁబడినదే. కాన: నట్టి కర్మజ్ఞానసముచ్చయమును దెలిసికొని "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్" అని ప్రశ్నించుట యెట్లు సమంజసమగును?

శ్రీకృష్ణపరమాత్మ సర్వులకును గర్మజ్ఞానసముచ్చయముపదేశించినను గర్మకంటె జ్ఞాన ముత్కృష్టమని తలఁచి "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మేబ్రూహి సునిశ్చితమ్" అని ప్రశ్నించె నందురా? పైత్యరోగశాంతినిఁగోరి యొకానొకఁడు వైద్యునికడ కేగి పైత్యరోగశాంతి కౌషధముఁజెప్పుమనిన నది విని వైద్యుఁడు మధురమును, జల్లని పదార్థములను భక్షింపుమని చెప్ప నది గమనించిన రోగి మధురపదార్థము భుజింపఁదగినదా? చల్లని పదార్థము భుజింపఁదగినదా? యని ప్రశ్నించునా? ప్రశ్నింపఁడు. అట్లే కర్మజ్ఞానములకు సముచ్చయము శ్రీకృష్ణభగవానుఁడు జెప్పియుండ వాటి ననుష్ఠింపవలసినదియేకాని "యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్" అని ప్రశ్నించుట తగదు. (అందువలన నర్జునుని ప్రశ్నపర్యాలోచనముచే కర్మజ్ఞాన సముచ్చయము పొసగదని యాశయము.)

"అట్లగుచో నిట్టిసమయమున బండితు లేమి చేసెదరు?" అను నాశంక మీఁదఁ జెప్పుచున్నాఁడు
కేవల మూఢులు "నాపుత్రులు మడిసిరి" అని మృతులను గూర్చియే దుఃఖింతురు. ఇఁక శాస్త్రజ్ఞులు "పుత్రా

శాంకరభాష్యమ్ :—

(13) అథార్జునస్య భగవదుక్తవచనార్థవివేకానవధారణనిమిత్తః ప్రశ్నః కల్ప్యేత, తథాపి భగవతా ప్రశ్నానురూపం ప్రతివచనం దేయం మయా బుద్ధికర్మణో స్సముచ్చయ ఉక్తః కిమర్థ మిత్థం భ్రాన్తోసీతి । నతు పునః ప్రతివచన మననురూపం పృష్టా దన్యదేవ "ద్వే నిష్ఠే మయా ప్రోక్తే" ఇతి వక్తుం యుక్తం ॥

(14) నాపి స్మార్తే నైవ కర్మణా బుద్ధే స్సముచ్చయేఽభిప్రేతే విభాగవచనాది సర్వ ముపపన్నమ్ ॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(13) శ్రీకృష్ణపరమాత్మచే బుద్ధికర్మసముచ్చయము చెప్పఁబడినను నర్జునుఁడది దెలిసికొనక "వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే । తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహ మాప్నుయామ్" అని ప్రశ్నించె ననినను, శ్రీకృష్ణపరమాత్మ యందులకుఁదగు సమాధానము "నాచే బుద్ధికర్మసముచ్చయము జెప్పబడియుండ నీవిట్లెందులకు భ్రాంతినొందితి" వని పలుకుటకు మాఱుగా ప్రశ్నాననురూపముగ "లోకేఽస్మిన్ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ! । జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్" ఓ యర్జున! సాంఖ్యులకు జ్ఞానయోగముచే నిష్ఠయు, యోగులకుఁ గర్మయోగముచే నిష్ఠయనియు నాచే పూర్వము రెండు నిష్ఠలు వచింపఁబడినవి" అని జ్ఞానకర్మలు భిన్నపురుషాశ్రయములుగఁ జెప్పెను ప్రశ్నయొకటి ప్రత్యుత్తరము వేరొకటియా? అట్టితీరున భగవంతునికిఁగూడ మిథ్యావాదిత్వకల్పనముఁజేయుట న్యాయము కాదు. కాన: శ్రౌతకర్మ జ్ఞానములకు సముచ్చయ మెట్లు చూచిన సరిపడదు.

(14) బుద్ధికి స్మార్తకర్మ సముచ్చయముఁజెప్పినచో బుద్ధికర్మలకు భిన్నపురుషానుష్ఠేయత్వమును బోధించు శతపథబ్రాహ్మణమునకు, "జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్" అనునది మొదలుగాఁగల గీతాశాస్త్రమునకు "జ్యాయసీచేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన!" అను వాక్యముచే బుద్ధియం దుపపాదితజ్యాయస్త్వమునకుఁ, బంచమాధ్యాయ ప్రథమమునందు "సంన్యాసం కర్మణాం కృష్ణ! పునర్యోగంచ శంససి। యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మేబ్రూహి సునిశ్చితమ్" అను వాక్యముచేఁ జేయఁబడిన ప్రశ్నకు "సంన్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరావుభౌ। తయోస్తు కర్మసంన్యాసాత్కర్మయోగో విశిష్యతే" అను శ్లోకముచేఁ జెప్పఁబడిన, లేక "జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మ

దులు మూఢులు దుర్వ్యసనులు వైరి అని బతికియున్నవారలనుగూర్చియే దుఃఖింతురు. పండితులన్ననో గతాసువులు, నగతాసువులుగూడ నవిద్యాకారములుగాన స్వాప్నికపదార్థమువలె నసత్పదార్థముగ నెంచి వారిద్దరియందును బ్రహ్మమునే చూచెదరు. కాన: వారలనుగూర్చి దుఃఖింపరు. "బ్రాహ్మణః పాండిత్యం నిర్వి

శాంకరభాష్యమ్॥:—

(15) కించ క్షత్రియస్య యుద్ధం స్మార్తం కర్మ స్వధర్మ ఇతి జానతః "తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి" (గీ.3-1-) ఇత్యుపాలంభోఽనుపపన్న స్తస్మా ద్గీతాశాస్త్రే ఈషన్మాత్రేణాపి శ్రౌతేన స్మార్తేనవా కర్మణా ఆత్మజ్ఞానస్య సముచ్చయో న కేనచిద్దర్శయితుం శక్యః ॥

(16) యస్య త్వజ్ఞానా ద్రాగాదిదోషతో వా కర్మణి ప్రవృత్తస్య యజ్ఞేన, దానేన, తపసా వా విశుద్ధసత్త్వస్య జ్ఞాన ముత్పన్నం పరమార్థతత్త్వవిషయ మేక మేవేదం సర్వం బ్రహ్మాకర్తృచేతి తస్య కర్మణి కర్మప్రయోజనేచ నివృత్తేఽపి లోకసంగ్ర

శాంకరభాష్యతత్త్వబోధిని :—

యోగేన యోగినామ్" అనువాక్యముచే జెప్పఁబడిన భగవత్ప్రతివచనమునకు నిరుక్తరీతిని విరోధము ప్రాప్తించును.

(15) మఱియు క్షత్రియునకు యుద్ధము స్మార్తకర్మయని తెలిసిన యర్జునుఁడు:- కర్మజ్ఞానములకు సముచ్చయమే భగవదభిప్రేతమైనచో యుద్ధమవశ్యకర్తవ్యమైయుండ "తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ!" కర్మకన్న జ్ఞానమే యుత్కృష్టమైనచో ఘోరమగు నీయుద్ధమునం దెందులకు నియోగించెదవను నుపాలంభము సరిపడనేరదు కాన:—గీతాశాస్త్రమునందు జ్ఞానమునకు ఈషన్మాత్రమగు శ్రౌతకర్మతో గాని, స్మార్తకర్మతోగాని సముచ్చయ మెవరిచేతను జూపించుటకు శక్యముకాదు.

(16) "కుర్యా ద్విద్వాం స్తథా సక్త శ్చికీర్షు ర్లోకసంగ్రహమ్" అజ్ఞాని యెట్లు కర్మల నాచరించునో యటులనే విద్వాంసుఁడుగూడ కర్మలయందాసక్తి లేకయే లోకసంగ్రహమును గోరి కర్మల నాచరింపవలయునని యీగీతలయందు జెప్పబడుటచే గర్మజ్ఞానసముచ్చయము సిద్ధించుచున్నదని శంకింపరాదు.

ఎవ డజ్ఞానమువలన జనించు రాగాదిదోషముచేఁ గర్మలయందు బ్రవృత్తుఁడై యజ్ఞదానతపస్సులచే శుద్ధాంతఃకరణుఁడై "ఏకమేవేదం సర్వం బ్రహ్మాకర్తృచ" ఈనిఖిలప్రపంచము అకర్తయు, సజాతీయ విజాతీయ స్వగతభేదశూన్యుఁడు నగు బ్రహ్మస్వరూపమను పరమార్థతత్త్వవిషయకజ్ఞానము కలిగెనో అట్టివానికిఁ గర్మ, కర్మప్రయోజనములు నివృత్తమైనను ప్రయత్నపూర్వకముగ నజ్ఞానావస్థయందువలె లోకసంగ్రహార్థము

ద్య "అనుశ్రుతిచే నెవరు సర్వథా యంతటను యసత్తును విడచి సత్పదార్థమునే గ్రహించెదరో" వారు పండితులు.

శాంకరభాష్యమ్ :—

హార్థం యత్నపూర్వం యథాప్రవృత్త స్తథైవ కర్మణి ప్రవృత్తస్య యత్ప్రవృత్తిరూపం దృశ్యతే న తత్కర్మ యేన బుద్ధేస్సముచ్చయస్స్యాత్ ।

(17) యథా భగవతో వాసుదేవస్య క్షాత్రకర్మచేష్టితం న జ్ఞానేన సముచ్చీయతే పురుషార్థసిద్ధయే తద్వ త్ఫలాభిసంధ్యహంకారాభావస్య తుల్యత్వా ద్విదుషః। తత్త్వవిత్తు నాహం కరోమీతి మన్యతే, నచ తత్ఫల మభిసంధత్తే తథాచ స్వర్గాదికామార్థినోఽ

శాంకరభాష్యతత్త్వబోధినీ —

కర్మయందుగల యేప్రవృత్త్యాభాసముకలదో యది బుద్ధికి సముచ్చితమగు (మోక్షకారణమగు బుద్ధికి సహకారి) * కర్మము కాదు.

(అనగా "చోదనాలక్షణోఽర్థో ధర్మః" అను జైమిని సూత్రానుసారము విధివిహితకర్మమే ధర్మము. క్రియామాత్రము ధర్మముకానేరదు. కాన: వర్ణాశ్రమాభిమానశూన్యున కధికారము లేమింజేసి యవిద్యాలేశమువలన జ్ఞానిచే ననుష్ఠింపఁబడు కర్మలు కర్మాభాసములు గాన: "కుర్యాద్విద్వాన్" అను వాక్యము కర్మజ్ఞానసముచ్చయమును బోధింపనేరదని యాశయము)

(17) ఫలాభిసంధి శూన్యప్రవృత్తి యగుటవలన, లేక అహంకారశూన్యప్రవృత్తి యగుటవలనఁగాని భగవత్ప్రవృత్తి ఫలవిషయమున జ్ఞానమునకు నెట్లు సహకారికానేరదో యదేరీతిని "నేను కూటస్థబ్రహ్మను" అను జ్ఞానముగల విద్వాంసుని ప్రవృత్తిగూడ ఫలాభిసంధి శూన్యమగుటంజేసి మోక్షవిషయమున నట్టి విద్వాంసునిప్రవృత్తి జ్ఞానమునకు సహకారి కానేరదు. లేక విద్వత్ప్రవృత్తి యహంకారాభావపూర్వకమగుటవలన ఫలవిషయమున జ్ఞానమునకు సహకారి కానేరదు. భగవానునికి ఫలాభిసంధికాని యహంకారము

పరమార్థప్రపా —

"ప్రజ్ఞయా నాదాః ప్రజ్ఞావాదాః" వచనచాతుర్యమాత్రముచే వాక్యములను బలుకుచుంటివి. ఇట్టి యజ్ఞాతప్రలపనము నీకుఁదగదని యర్థము.

(*) బుద్ధికర్మసముచ్చయ మనగ మోక్షమునకు కర్మయను సహకారికారణముతో గూడిన జ్ఞానమే కారణము. (అనగా జ్ఞానమునకు పూర్వమునం దాచరించిన కర్మము చిత్తశుద్ధికి కారణమై యద్దానివలన జ్ఞానముకలుగును. కాని జ్ఞాన కాలమున కర్మము ననుష్ఠింపనిచో నాజ్ఞానము మోక్షమునకుఁ గారణము కానేరదు. కాన: జ్ఞాన కాలమునఁ గర్మ నాచరించిన నాకర్మయు, జ్ఞానమును బరస్పరసహకారులై మోక్షమును గలిగించును. అనునదియే సముచ్చయవాదము) జ్ఞానిచే లోకసంగ్రహార్థ మాచరింపబడిన కర్మకు లోకసంగ్రహమే ప్రయోజనము. మోక్షము ప్రయోజనము కాదు. కాన: నాకర్మతో జ్ఞానమునకు సముచ్చయము సంభవింపదు. అని యాశయము.

శాంకరభాష్యమ్ :—

గ్నిహోత్రాదికామసాధనానుష్ఠానా యాహితాగ్నేః కామ్య ఏవాగ్నిహోత్రాదౌ ప్రవృత్తస్య సామి కృతే వినష్టేఽపి కామే తదేవాగ్నిహోత్రాద్యనుతిష్ఠతోఽపి న తత్కామ్యమగ్నిహోత్రాది భవతి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

కాని లేవటుల విద్వాంసుడు ఫలము నపేక్షింపఁడు. "నేను జేయుచుంటి" నని యహంకారమును బొందఁడు. అది యెట్లనిన? "నేను కూటస్థబ్రహ్మస్వరూపుడ" నను జ్ఞానముకల విద్వాంసుఁడు దృశ్యములగు (చూడబడు) రూపాదులు ద్రష్ట్ర (చూచువాని) ధర్మములు కానందున ప్రవృత్తినిగాని, తత్ఫలమునుగాని స్వనిష్ఠములుగ (ఆత్మనిష్ఠములుగఁ) జూడఁడు. కానః తత్త్వవేత్తకు వ్యాఖ్యానమునం దహంకారము, భిక్షాటనమునందుఁ దృప్తియు నాభాసములేయగును. కానఁబూర్వోక్తహేతుద్వయము విద్వత్ప్రవృత్తియందుండుటచే స్వరూపాసిద్ధముకాదు.

జ్ఞానోత్పత్తికిఁ బూర్వమునం దెట్టితీరున జ్ఞానికిఁ బ్రవృత్తికలదో యదేరీతిని నియమముగఁ గర్మప్రవృత్తి కన్పట్టుటచే జ్ఞానప్రవృత్తి యాభాసము కానేరదని శఁకింపరాదు. కామ్యమగు స్వర్గాదులయందుఁ గోరిక గలవాఁడై తత్సాధనమగు నగ్న్యాధానము గావించి యగ్నిహోత్రాదులు సేసిన నాయగ్నిహోత్రము కామ్యాగ్నిహోత్రమనంబడును. అట్టి యగ్నిహోత్రాదుల గొంతకాలమువఱకు నాచరించుచుండ నొకానొక కారణముచే నా కామన వినష్టమైపోవ నాయగ్నిహోత్ర మాచరించుచుండినను యాయగ్నిహోత్రము నిత్యాగ్నిహోత్రమనంబడును. ఏలయన? కామ్యత్వనిత్యత్వములు స్వాభావికములుకావు. కామనతో నాచరించిన నాకర్మ కామ్యమని, కామనాపరిత్యాగముతో నాచరించిన నాకర్మయే నిత్యమనియు యనంబడును. అదే విధమున జ్ఞానోత్పత్తికిఁ బూర్వమాచరింపఁబడిన కర్మప్రవృత్తి ఫలాభిసంధిపూర్వకమై జ్ఞానోత్పత్త్యనంతరమున నాకర్మప్రవృత్తి జ్ఞానికి విధియందధికారము లేమింజేసి కర్మాభాసరూపమగును.

బ్ర॥ వే॥ జయంతి భాగీరథిశాస్త్రులవారి యభిప్రాయము॥—

"ప్రజ్ఞావాదాంశ్చ భాషసే" ప్రకర్షేణ జానఁతీతి ప్రజ్ఞాః, ప్రజ్ఞాం వాదాః ప్రజ్ఞావాదాః" అని విగ్రహము. ఇచ్చట ప్రజ్ఞాశబ్దము అకారాంతపుల్లింగముగాని స్త్రీలింగముకాదు. "అతో మనిన్ క్వనిబ్వనిపశ్చ" అను సూత్రముచే "విచ్" అను ప్రత్యయము వచ్చినది. ఈవిచ్ ఛాందసముకాదు. "కీలాలప అగతం" అని "విభాషాపూర్వాహ్ణ—" అను సూత్రభాష్యమున లౌకికవిగ్రహమునందు ప్రయోగించబడినది. కావున లోకమునందుగూడ నిది యుండవచ్చును. ఇచ్చట "క్విప్చ" అను సూత్రముచే "క్విప్" అను ప్రత్యయముఁగూడఁ జేయవచ్చును. ఈవిషయము లఘుశబ్దేందుశేఖరమునందు స్పష్టముగనున్నది. ఈ పద్ధతిగ "ప్రజ్ఞావతాం బుద్ధిమతాంవాదాంశ్చ" అని యున్న శాంకరభాష్యము అకారాంతపుల్లింగముచే సమర్థితమగుచుండగా ననేకవిధములగు విగ్రహములవ్రాసి క్లిష్టముగ సమర్థించు వ్యాఖ్యాత లుపేక్ష్యులు.

శాంకరభాష్యమ్:—

(18) తథాచ దర్శయతి భగవాన్ "కుర్వన్నపి" (గీ-5-7) "నకరోతి న లిప్యతే" (గీ-13-31) ఇతి తత్ర తత్ర। యచ్చ "పూర్వైః పూర్వతరం కృతమ్"(గీ-4-51) "కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః" (గీ-3-20) ఇతి తత్తు ప్రవిభజ్య జ్ఞేయమ్। తత్కథం యది తావ త్పూర్వే జనకాదయ స్తత్త్వవిదోఽపి ప్రవృత్తకర్మాణ స్స్యు స్తే లోకసంగ్రహార్థం "గుణాగుణేషు వర్తన్తే" (గీ 3-28) ఇతి జ్ఞానేనైవ సంసిద్ధి మాస్థితాః, కర్మసంన్యాసే ప్రాప్తేఽపి కర్మణా సహైవ సంసిద్ధి మాస్థితా న కర్మసంన్యాసం కృతవన్త ఇత్యేషోఽర్థః।

(19) అథ న తే తత్త్వవిద ఈశ్వరసమర్పితేన కర్మణా సాధనభూతేన సంసిద్ధిం సత్త్వశుద్ధిం జ్ఞానోత్పత్తిలక్షణాం వా సంసిద్ధిమాస్థితా జనకాదయ ఇతి వ్యాఖ్యేయం।

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

(18) "కుర్వన్నపి" "నకరోతి న లిప్యతే" జ్ఞాని కర్మను జేసినను జేయనివాఁడే. కర్మము ననుష్ఠించినను దానిచే లేపమును బొందడని శ్రీకృష్ణపరమాత్మ యాగీతలయం దచ్చటచ్చట స్పష్టముగ నుడివెను.

విద్వాంసుని వ్యాపారముకూడ కర్మశబ్దముచే వ్యవహరింపఁబడుటచే నదియు కర్మయే యగును. కార్మాభాసము కానేరదని శంకింపరాదు. ఎట్లనిన? ప్రాచీనులగు జనకాదులు తత్త్వవేత్తలా? కారా? తత్త్వవేత్తలగునేని గర్మయందుఁ బ్రవృత్తులైనచో గర్మసంన్యాసము ప్రాప్తించినను "గుణాగుణేషు వర్తన్తే" అను భగవద్వచనానుసారము లోకసంగ్రహముకొఱకు కర్మనాచరించుచునే తత్ఫలాభిసంధి వర్జితులై జ్ఞానముచేతనే సంసిద్ధిని (మోక్షమును)ఁ బొందిరి.

(19) జనకాదులు తత్త్వవేత్తలు కానిచో నంతఃకరణశుద్ధికి కారణమైన నీశ్వరార్పితకర్మము ననుష్ఠించి యంతఃకరణపరిశుద్ధినిఁబొందిరి. లేక నిష్కామపురస్సరముగ నీశ్వరార్పితమగు కర్మను జేయుచు నద్దానివలన సత్త్వశుద్ధిమూలమున జ్ఞానమును బొందిరని "కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయః" అను శ్లోకమును వ్యాఖ్యానించవలెను.

రాఘవేంద్రవృత్తిః—

పండితులు "అగతాసూంశ్చ" జీవించియున్నవారినిఁగూర్చివలె "గతాసూన్" అసన్నవినాశవంతులను గూర్చి దుఃఖింపరు.

బ్ర॥ వే॥ శ్రీపాద లక్ష్మీనృసింహ శాస్త్రులవారి యభిప్రాయము :—

పామరు లెట్లగతాసువులను గూర్చి దుఃఖింపరో యట్లేపండితులు గతాసువులనుగూర్చిదుఃఖింపరు ఇట పామరశబ్ద మధ్యాహార్యము. చకారము ఇవార్థకము.

శాంకరభాష్యమ్:—

(20) ఏత మేవార్థం వక్ష్యతి భగవా న్సత్త్వశుద్ధయే కర్మ కుర్వన్తీతి "స్వకర్మణా త మభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః" (గీ-18-46) ఇత్యుక్త్వా సిద్ధిం ప్రాప్తస్య చ పునః జ్ఞాననిష్ఠాం వక్ష్యతి "సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ" (గీ-18-50) ఇత్యాదినా ।

(21) తస్మా ద్గీతాసు కేవలా దేవ తత్త్వజ్ఞానా న్మోక్షప్రాప్తి ర్న కర్మసముచ్చితా దితినిశ్చితోऽర్థః। యథా చాయమర్థ స్తథా ప్రకరణశో విభజ్య తత్ర తత్ర ప్రదర్శయిష్యామః॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(20) శ్రీకృష్ణపరమాత్మ "స్వకర్మణా త మభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః" అను గీతావాక్యముచే నంతఃకరణపరిశుద్ధికొఱకుఁ గర్మలు సేయుదు రను విషయమును నుప న్యసించి యట్టి యంతఃకరణపరిశుద్ధినిఁ బొందినవానికి "సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ" అనునది మొదలుకొని జ్ఞాననిష్ఠను జెప్పఁగలఁడు. అనగా కోరికలేనివాఁడై యీశ్వరార్ప ణముగ నెవఁడు కర్మల నాచరించునో వానియందు భగవదనుగ్రహము ప్రవృద్ధమై యుద్దానివలన జ్ఞాననిష్ఠాయోగ్యతను బొంది శ్రవణమనననిదిధ్యాసనములవలన బ్రహ్మసా క్షాత్కారమును బడసి ముక్తుఁడగును. కాన: కర్మలు చిత్తశుద్ధిద్వారమున పూర్వమునందు చెప్పఁబడినరీతిని మోక్షమునకుఁ బ్రయోజనములుగాని, సాక్షాత్తు గారణములు కానేరవని మున్ముందు స్పష్టము కాఁగలదు.

(21) కాన: భగవద్గీతలయందు సర్వకర్మసంన్యాసపూర్వకాత్మజ్ఞాననిష్ఠామాత్ర మువలననే మోక్షప్రాప్తియగుననియు, కర్మసముచ్చితజ్ఞానమువలన మోక్షప్రాప్తి కాద నియు నిశ్చితమగుచున్నది.

గీతాశాస్త్రము తత్త్వజ్ఞానప్రాధాన్యమున నేకవాక్యతను బొందియున్నను దత్త్వజ్ఞానమధ్యమున గర్మలను నుపపాదించెను. కావున దత్త్వజ్ఞానప్రకరణమునం దుండు టచే "శ్రుతి, లింగ, వాక్య, ప్రకరణ, స్థాన, సమాఖ్య" లను షట్ప్రమాణాంతర్గతప్రకర ణమను ప్రమాణముచేఁ గర్మజ్ఞానసముచ్చయవాద మంగీకరింపవలయు నని శంకింపరాదు. ఏయేప్రకరణములయం దిట్టి విషయ ముపపాదితమో యట్టి ప్రకరణముల యందే విడదీసి కర్మజ్ఞానసముచ్చయ మెట్లు సంభవింపనేరదో, సర్వకర్మసంన్యాసపూర్వ కాత్మజ్ఞాననిష్ఠామాత్రమువలననే మోక్షప్రాప్తియను విషయమును జూపఁగలము.

నీలకంఠీయము:—

అర్జునునకు దేహమే యాత్మయని జ్ఞానము కలుటచే దేహమునశించినచో నాత్మనశించునని జ్ఞానము గలిగెను. ఇదియొకవిధమగు మోహము. స్వధర్మమగు యుద్ధ మధర్మమని భ్రమయుట రెండవవిధమగు మోహము. ఈరెంటిలో మొదటిమోహమును తొలగించుటకు బ్రహ్మవిద్యాసూత్రభూతములగు నీశ్లోకము మొదలు నిరువది శ్లోకములకు జెప్పుచున్నాఁడు.

శాంకరభాష్యమ్॥:—

(22) తత్రైవం ప్రతిపన్నమ్మ చేతసో మహతి శోకసాగరే నిమగ్న స్యార్జున స్యాన్యత్రాత్మజ్ఞానా దుద్ధరణ మపశ్య న్భగవా న్వాసుదేవ స్తతోఽర్జున ముద్దిధారయిషు రాత్మజ్ఞానా యావతారయ న్నాహ—అశోచ్యా నిత్యాది । న శోచ్యా అశోచ్యా భీష్మద్రోణాదయ స్సద్వృత్తత్వా త్పరమార్థరూపేణ చ నిత్యత్వాత్ । తా నశోచ్యా నన్వశోచోఽనుశోచితవా నసి తే మ్రియన్తే మన్నిమిత్త మహం తై ర్వినాభూతః కిం కరిష్యామి రాజ్యసుఖాదినేతి । త్వం ప్రజ్ఞావతాం బుద్ధిమతాం వాదాంశ్చ వచనానిచ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(22) "ఈ గీతాశాస్త్రము మూడుషట్కములుగా విభజింపఁబడినది. షట్కమనగా నారధ్యాయములు. ఈ మూఁడు షట్కములు మూఁడు కాండములు. అందు ప్రథమ షట్కాత్మకప్రథమకాండముచే "త్వం" పదార్థము, ద్వితీయషట్కాత్మక ద్వితీయకాండముచే "తత్" పదార్థము, తృతీయషట్కాత్మక తృతీయకాండముచే "అసి" పదార్థములు బోధింపఁబడుచున్నవి. తత్ప్రసంగానుప్రసంగముగఁ దత్త్వజ్ఞానసాధనము లాయా స్థలములయందు బోధింపఁబడెను. మొత్తము గీతాశాస్త్రము మోక్షసాధనమగు సర్వకర్మసంన్యాసపూర్వకాత్మజ్ఞానమునే బోధించుచున్నది." అని గీతాశాస్త్రార్థము నిశ్చితమైయుండ ధర్మవిషయమై కర్తృత్వాకర్తృత్వజ్ఞానశూన్యుఁడై అహంకారమమకారములు గలిగి దాటశక్యముకాని దుఃఖసాగరమునందుఁ బ్రవేశించి క్లేశమును బొందిన యర్జునునికి నాత్మజ్ఞానమును విడనాడి మఱియొ యుపాయమువలన సముద్ధరణము సంభవింపదని తలఁచి యతిభక్తుఁడును, శిష్యుఁడును, నగు నర్జునుని శోకసాగరమునుండి యుద్ధరింపదలచి శ్రీకృష్ణ పరమాత్మ యర్జునుని పదార్థపరిశోధనమునఁ బ్రవర్తింపజేయుచు మొట్టమొదట "త్వం" పదార్థమును శోధనఁజేయుటకు "అశోచ్యా నన్వశోచ స్త్వం" అనువాక్యము నుపక్రమించెను.

ఎవరి కజ్ఞానమో వానికే భ్రాంతి. ఎవనికి భ్రమయో వానికిఁ బదార్థశోధన పూర్వకమగు సమ్యగ్జ్ఞానము వాక్యమువలన జనించును. కాన నర్జునుఁడు జ్ఞానమున కధికారియని తలఁచి యర్జునునిఁ గూర్చి శ్రీకృష్ణపరమాత్మ యిట్లు పలికెను.

ఓయర్జున! నీవు భీష్మద్రోణపదవాచ్యులనుగూర్చి దుఃఖించుచుంటివా? భీష్మద్రోణపదలక్ష్యార్థముల నుద్దేశించి దుఃఖించుచుంటివా? భీష్మద్రోణపదవాచ్యులు శ్రుతిస్మృతిశిష్టాచారపరిపాలనతత్పరులుగానఁ దేహాభిమానగతించిన నితోధికమగుదేహమునేపొందెద

"జీవాపేతం వావ కిలేదం మ్రియతే న జీవో మ్రియతే" అను ఛాందోగ్యశ్రుత్యుక్తప్రకారము పాధిభూతములగు దేహాదులు నశించినను యాకాశమువలె నాత్మ నశించునదికాదు. కాన నీభీష్మాదు

శాంకరభాష్యమ్ :—

భాషసే। త దేతన్మౌఢ్యం పాండిత్యంచ విరుద్ధ మాత్మని దర్శయ స్యున్మత్త ఇవేత్యభిప్రాయః। యస్మా ద్గతాసూ న్గతప్రాణా న్మృతా నగతాసూ నగతప్రాణా ఞ్జీవతశ్చ నానుశోచన్తి పండితా ఆత్మజ్ఞాః పండా౽౽త్మవిషయా బుద్ధి ర్యేషాం తేహి పండితాః "పాండిత్యం నిర్విద్య" (బృ. 3-5-1) ఇతి శ్రుతేః। పరమార్థతస్తు నిత్యా నశోచ్యా ననుశోచస్యతో మూఢో౽సీత్యభిప్రాయః॥ ॥౧౧॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దరు. కాన: వారలు దుఃఖింపఁ దగనివారలు. లేదా! భీష్మద్రోణపదలక్ష్యార్థముల నుద్దేశించి దుఃఖించుచుంటినంటివా? అట్టి లక్ష్యార్థము లాత్మస్వరూపమే. కాన: పరమార్థముగా నిత్యము. నిత్యమగు నాత్మ జననాదిషడ్భావవిక్రియాశూన్యమగుటం జేసి హననాదిక్రియాకర్మత్వము సంభవింపనేరదు. కాన: నట్టి భీష్మద్రోణశబ్దలక్ష్యార్థము కూడ దుఃఖింపఁ దగనదే. అట్టి భీష్మద్రోణకృపాచార్యాదుల నుద్దేశించి నీవు రజతభిన్నమునందు రజితజ్ఞానమువలె "నానిమిత్తము వీరలు మరణించుచుండిరి. ఇట్టి వారలను విడిచి నాకీ రాజ్యసుఖాదులతో నేమిప్రయోజన"మని భ్రాంతిచే దుఃఖించుచుంటివి.

మఱియు బుద్ధిమంతులయొక్క (ప్రజ్ఞావంతులయొక్క) "ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన! నరకే నియతం వాసో భవతీ త్యను శుశ్రుమః" అనునవి మొదలుగాఁగల వాక్యములను బలుకుచుంటివి. ఎందువలననిన? అనాత్మజ్ఞులు బ్రతికియున్నవారలను గూర్చి నేనులేనిచో వీర లెట్లు జీవించెదరో యనియు,మృతులనుగూర్చి వీరు మరణించిరే యనియు దుఃఖించెదరు. ఆత్మజ్ఞానసంపన్నులు మరణించినవారలనుగూర్చిగాని, జీవించినవారలనుగూర్చిగాని దుఃఖింపరు. నీవటులగాక దుఃఖింపదగనివారలయందు శోచ్యత్వబుద్ధి కలిగియుంటివి. కాన: మౌఢ్యము,ప్రజ్ఞావంతుల వాక్యములను బలుకుటచేఁ బాండిత్యమునను నీవిరుద్ధధర్మాశ్రయత్వమును నీయం దున్మత్తునివలెఁ బ్రకటించితివి.

పాండిత్యమన సూక్ష్మబుద్ధియే. ఆత్మజ్ఞానము కానేరదు. కాన: నాయందట్టి సూక్ష్మబుద్ధియు నిరుక్తమౌఢ్యము యుంటుటయందేమియు విరోధము లేదనెదవా? పాండిత్యమనగ" పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ " ఆత్మజ్ఞానమును బొంది బాల్యావస్థనే నుండవలెను. అనగా నాత్మజ్ఞాని మాతృస్తన్యమును ద్రావి యానందభరితుడై యుండు బాలునివలె నుండవలెనని బృహదారణ్యకోపనిషత్తు పాండిత్యమను శబ్దమున కాత్మజ్ఞాన మను యర్థమును బోధించుచున్నది. కాన: అట్టి పాండిత్యమును, పరమార్థముగా దుఃఖింపఁదగని వారల నుద్దేశించి దుఃఖించుటవలన మౌఢ్యమును బ్రకటించుటచే నీవు మూఢుఁడవు॥౧౧॥

అశోచ్యులు. అట్టి వీరినిగూర్చి "వీరు నాకు గురువులు, వీరల నెట్లు చంపగలను, వీరలను విడచి నేనెట్లు జీవింపగల" నని దుఃఖించుచుంటివి. ఈవిధముగ మూఢుడవయ్యు "ప్రజ్ఞావాదాన్" దేహాఁకంటె

గీ॥ న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః ।
న చైవ న భవిష్యామ స్సర్వే వయ మతః పరం ॥౧౨॥

పదవిభాగము :—

న— తు— ఏవ— అహం— జాతు— న— ఆసం— న— త్వం— న— ఇమే— జనాధిపాః— న— చ— ఏవ— న— భవిష్యామః— సర్వే— వయం— అతః— పరమ్ ॥౧౨॥

ప్రతిపదార్థము :—

జాతు=ఒకానొకప్పుడు; అహం=నేను; నాసమితిన=లేననునదియులేదు; త్వం=నీవు; నాసీరితిన=లేవనునదియులేదు ఇమే=ఈ; జనాధిపాః=భీష్మాదులు; నాసన్నితిన=లేరనునదియు లేదు; సర్వే=సమస్తమయిన; వయం=మనము; అతఃపరం=ఈశరీరపతనానంతరము; న భవిష్యామ ఇతి న=ఉండమను మాటయు లేదు ॥౧౨॥

శాంకరభాష్యమ్॥:—

కుతస్తర్హి శోచ్యా యతో నిత్యాః । కథం?— న త్వేవ జాతు కదాచిదహం నాసం కిం త్వాస మేవాతీతేషు దేహోత్పత్తివినాశేషు నిత్య ఏవాహ మాసమిత్యభిప్రాయః । తథా న త్వం నాసీః కిం త్వాసీ రేవ । తథా నేమే జనాధిపా నాస

శాంకరభాష్యతత్త్వబోధిని :—

భీష్మద్రోణాదులు పరమార్థరూపముచే నిత్యులు గాన దుఃఖింపఁదగనివారలని చెప్పఁబడెను ప్రమాణము లేమిఁజేసి వారు నిత్యులు కానేర రని శంకింపరాదు.

నేను, నీవు, భీష్మద్రోణాదులు పూర్వమునందు గూడ నుండినవారలమే.

సాత్మ వేరని తెలిసికొనువారు బలికెడి "పతన్తి పితరో హ్యేషాం లుప్తపిణ్డోదకక్రియాః" అను మొదలగు వాక్యములను బలుకుచుంటివి. కాన: నీవు ప్రజ్ఞావంతుడవు కావు. ఏలన? పండితులగువారు తమవారి ప్రాణము లుత్క్రమించినచో నట్టివారి దేహములనుగూర్చి దుఃఖింపరు. కనుకనే దేహముకంటె ప్రాణమే యిష్టమైనదందురు. ఈవిషయమునే "ప్రాణోహపితా, ప్రాణోమాతా, ప్రాణ ఆచార్యః" అను శ్రుతి గూడఁ జెప్పుచున్నది. మఱియు లోకమున జీవించియున్న తల్లిదండ్రులను లెక్కసేయక నెవడు తిరస్కరించునో అట్టిపుత్త్రుని "వీడు పితృహంతయనియు, తల్లిదండ్రులు మరణించినపిమ్మట నాదేహములకు దహనాది సంస్కారములు చేయుచో సత్పుత్త్రుని యట్లు నిందించకుండుటయు లోకవేదప్రసిద్ధమై పొసగుచున్నది, కావున:ఆత్మ చేతనముగుటంజేసి దేహముకంటె వేరు. "ఘట ఘటము చేతనము కానందున నాత్మ స్వరూపము కానేరదు" అని వ్యతిరేకముగ దృష్టాంతము చూపవగును. మఱియు దృశ్యమగు ఘటమెట్లు చేతనము కానేరదో అట్లే దృశ్యమగు శరీరాదులు చేతనములు కానేరవు. అట్లుకాక దేహాదులు చేతనములే యయినచో మరణించినవానియందుగూడ చైతన్యము గన్పట్టెడిని. గాన: దేహముకంటె యాత్మ వేరని పర్యవసితము. కనుకనే దేహనాశము నే నాత్మనాశము నూహించెడినీవు మూర్ఖుడవే యగుదువని యాశయము.

శాంకరభాష్యమ్ :—

నిత్యం త్వాస న్నైవ। తథా నచైవ న భవిష్యామః, కింతు భవిష్యామ ఏవ సర్వే వయ మతోఽస్మా ద్దేహవినాశా త్పర ముత్తరకాలేఽపి త్రిష్వపి కాలేషు నిత్యా ఆత్మస్వరూపే ణేత్యర్థః। దేహభేదానువృత్త్యా బహువచనం నాత్మభేదాభిప్రాయేణ ॥౧౨॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

అనగా: భావకార్యమును గూర్చి యాకార్యప్రాగభావము కారణము. ఎట్లనిన? ఘటము నుగూర్చి ఘటప్రాగభావము గారణము. అనగా ఘటోత్పత్తికి పూర్వమునందు ఘటము లేనందున ఘటాభావముండును. అట్టి ఘటాభావము "ప్రాక్" ఘటోత్పత్తికి పూర్వము నందుండును. గాన ఘటప్రాగభావ మనఁబడును. ఇదేతీరున ప్రతిభావకార్యోత్పత్తికి

—: ౨వ అధ్యాయము—౧౨వశ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము :—

"స్వధర్మమపిచావేక్ష్య" అను శ్లోకము మొదలుకొని యెనిమిదిశ్లోకములచే "ప్రజ్ఞావాదాంశ్చ భాషసే" అనుదానివలన నిరూపింపఁబడిన యర్జునుని మోహద్వయమును నిరాకరించునుగానఁ దత్పూర్వ గ్రంథమగు "నత్వేవాహం" అనుశ్లోకము మొదలుకొని యిరువదియొక్క శ్లోకములచే "అశోచ్యా నన్వశో చస్త్వం" అనుశ్లోకమును వివరించుచున్నాడు.

స్థూలశరీరముకంటెనాత్మ వేఱనితెల్పుటకు నీశ్లోకమున నాత్మకు నిత్యత్వమును సాధించు చున్నాడు. ఇట "తు" అనుశబ్ద మాత్మకు దేహాదివ్యతిరేకమును సూచించును. "నే నొకానొకప్పుడును లేననునదిలేదు. అట్లేనీవును. అట్లేవీరును, కాన మన ప్రాగభావమును జెప్పుటకు వీలుపడదు. ఇక ఘటాది ప్రాగభావములకు మనము ప్రతియోగులము కాము. అట్లే మనమీపైన నొకానొకప్పుడును నుండమను నదియు లేదు. (ఈపైన నెప్పుడును నుందుము) కాన మనవినాశనము ను జెప్పుటకు వీలుపడదు. ఇకఘటాది ధ్వంసములకు మనము ప్రతియోగులము కాము. కాన నిత్యత్వసాధకమగు ప్రాగభావాప్రతియోగిత్వ, ధ్వంసాప్రతియోగిత్వము లాత్మయందుండుటచే నాత్మ త్రికాలాబాధ్యమనియుఁ గనుకనే యనిత్యమగు శరీరాదుల కంటె వేరనియు సిద్ధించినదని యర్థము.

శంకరానందీయము :—

"అశోచ్యాన్" అనుశ్లోకముచే భీష్మాదివిషయకమగు నశోచ్యత్వమును ప్రతిపాదించుటవలన భీష్మాదిపదలక్ష్యార్థమగు నాత్మ దేహేంద్రియాదులకంటె వేఱనియు, నిత్యమనియు సూచింపఁబడెను. ఈ యర్థమును దెలిసికొనని యర్జునున కీయర్థములు సహేతుకముగ నుపదేశించుటకు శ్రీకృష్ణభగవానుఁడు సం కల్పించెను. అందుకు "అజము (పుట్టువులేనిది) కాన ఆత్మనిత్యము" అని యందమన్నఁ బుట్టువులేని తుచ్ఛములగు శశవిషాణాదులుగూడ నిత్యములు కావలసివచ్చును. కాన శశవిషాణాదివ్యావృత్తికై "భావము, యజము నగునది నిత్యము" అని చెప్పఁదగును. అట్లైన శశవిషాణాదు లజములైనను నప్రసిద్ధములగుటచే భావములు కావు గాన నిత్యములు కాఁజాలవు. కావున భావము, అజము నగునది నిత్యమునిజెప్పఁదగును. మఱియుఁగాలత్రయమునందును నేదియుండునో యది భావము నిత్యమునగును. ఏది రే కాలమునందైనను లేదో

శాంకరభాష్యతత్త్వబోధిని :—

పూర్వమునందు ఆయాకార్యముల ప్రాగభావముండును. అనగా పూర్వమునందులేనిభావ కార్యమే పుట్టునని యాశయము. అట్టి భావకార్యమునుగూర్చి ఆయాభావకార్యప్రాగభావ ము కారణమని తాత్పర్యము. నరవిషాణప్రాగభావము లేమింజేసి నరవిషాణము పుట్టన

(కాలత్రయ వ్యభిచారియో) యది భావము (సత్తు) కాదు. మఱియు ననిత్యము. కాన నాత్మకు కాల త్రయసత్త్వమును నిరూపించి తద్ద్వారా ననిత్యదేహేంద్రియాదులకంటె వేఱగుటను, నిత్యత్వమును సూచించుటకును త్వంపదార్థమగు జీవునకు నిశ్శేషసాంసారికదుఃఖనివృత్తిద్వారమున నిత్యము, నిరతిశయము నఖండము నగు నానందము ప్రాప్తించుటకును; అట్లే తత్పదార్థమగు పరమాత్మకుఁ బరోక్షత్వ, పరిచ్ఛి న్నత్వరూపానర్థనివృత్తిద్వారా నద్వితీయాఖండరసైకత్వము సిద్ధించుటకును తత్త్వం పదార్థశోధనను, శోధించిన వారెంటికి నైక్యము జెప్పుటకు నీశ్లోకము నుపక్రమించుచున్నాఁడు.

“అహం” తత్పదార్థమగు సర్వజ్ఞుఁడు, సర్వశక్తిసంకలితుఁడు నగు పరమేశ్వరుఁడు (నేను) యెకానొకప్పుడును లేఁడ(న)నునది లేదు. ఏలన? “జన్మాద్యస్యయతః” (బ్ర-1-1-2) “యతోవా ఇమాని భూతాని జాయన్తే” “యతోజాతాని భువనాని విశ్వా” “స ఈక్షత లోకాన్ను సృజా ఇతి। స ఇమాంల్లోకా న సృజత” ఇత్యాది శ్రుతిస్మృతులచే నావల్లనే జగదుత్పత్తియు, అట్లే “యేన జాతాని జీవన్తి” “వ్యక్తావ్యక్తం భరతే విశ్వ మీశః” “స దాధార పృథివీం ద్యా ముతేమాం” “భీషాఽస్మా ద్వాతః పవతే,” “ఇతరేఽతు జీవన్తి యస్మిన్నేతా వుపాశ్రితా। తస్మింల్లోకాశ్శ్రితా స్సర్వే” ఇత్యాది శ్రుతిస్మృతులచే నావల్లనే జగత్స్థితియు, అట్లే “య త్ప్రయ న్త్యభిసంవిశన్తి. తథాక్షరా ద్వివిధా స్సోమ్య! భావాః ప్రజాయన్తే తత్ర చైవాపి యన్తి, యస్మిన్నేతే సంహరత్యేవ దేవః” ఇత్యాది శ్రుతులచే నావల్లనే జగల్లయము శ్రూయమాణమగుచున్నది. నిరుక్తశ్రుతిబలముచే జగత్సృష్ట్యాదులు మదేకకర్తృ లనియు ఆసృష్ట్యాదు లెన్నిమాఱులు ప్రాప్తించినను వానికి నేనే కర్తననియు నధిష్ఠాతనై యెప్పుడు నుందుననియు స్పష్టమగుచున్నది.

ఇట్లనుటచే మేఘ, తదాగమన, స్థితి, నిర్గమనముల కాధారమగు నాకాశమువలె ప్రపంచ, తదుత్పత్త్యాదులకు నధిష్ఠానమును, తత్పదార్థమునగు పరమాత్మ, స్వరూపతః నిష్కలమగుటచేతను, నిష్క్రియ మగుటచేతను బ్రపంచ, తద్ధర్మ, తత్కర్మలేశ సంబంధరహితుఁడనియు, తద్భిన్నుఁడనియు, నిత్యుఁడనియు సూచితమయ్యెను.

స్వతంత్రుఁడగు పరమేశ్వరునకుఁ గాలత్రయసద్భావముండుఁగాక, మర్త్యుఁడనగు నాకు నిత్యత్వ మెట్లు సిద్ధించును? అను నాశంకమీఁద “త్వం” అని చెప్పుచున్నాఁడు. త్వంపదలక్ష్యార్థభూతుఁడ వగు నీవో కానొకప్పుడును లేవనునదిలేదు. జాగ్రదవస్థయందున్న నీకు స్వప్నసంబంధము స్వప్నావస్థ యందున్న నీకు సుషుప్తిసంబంధము సుషుప్త్యవస్థయందున్న నీకు జాగ్రదావస్థాసంబంధ మెట్లు కలదో, యట్లే గతదేహమునందున్ననీకు నీదేహసంబంధము, ఈదేహమందున్న నీకు భావిదేహసంబంధమును లేదు. అట్లు కానిచో కర్మవైచిత్ర్యముచేఁ బ్రాప్తించు నీసుఖదుఃఖవైచిత్ర్యము నీయందు కనఁబడకపోయెడిని, మఱియుఁ గృతములగు సుకృతదుష్కృతకర్మల ఫలము ననుభవింపకపోవుటయు, అకృతములగు సుకృత దుష్కృతకర్మల ఫలము ననుభవించుటయు సంభవించెడిని. “యత్కర్మ కురుతే తదభిసంపద్యతే” అని యు, జన్మాంతరకృతం కర్మ భుంజతే జన్తవోఽధునా। ఇత్యాది పూర్వజన్మకృతకర్మఫల మవశ్య

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ట్లాత్మ పూర్వకాలమునందెల్లపుడు నుండుటచే నద్దాని ప్రాగభావము సంభవింపనేరనందున నెన్ని దేహముల కుత్పత్తివినాశములు సంభవించినను యాత్మ జనించునదికాదు.

భోక్తవ్యమని చెప్పెడి శ్రుతిస్మృతులకు విరోధము సంభవించెడిని. "ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయం। తస్మాల్లోకాత్పునరేత్యస్మై లోకాయ కర్మణే" అను శ్రుతిచే పూర్వకృతమగు కర్మను నీజన్మమున దేహి యనుభవించునని చెప్పుటయేకాక యీజన్మయందు జేసినకర్మను భావిజన్మయందనుభవించునని చెప్పుచున్నది. కాన జాగ్రదాద్యవస్థలయందువలె గతదేహములందును, వర్తమానదేహములందును, భావిదేహములందును నీసత్త్వము నొప్పుకొనవలయును. ఇట్లనుటచే త్వం పదలక్ష్యార్థమగు నాత్మ యనిత్యదేహాదులకంటె వేరనియు నిత్యమనియు సూచింపఁబడెను.

"ఈరాజు లొకానొకప్పుడును లేరనునదిలేదు" త్వం పదలక్ష్యార్థావిశేషులుగాన నీరాజులు గూడ కాలత్రియమునందుఁ గలరు. నేనెట్లో యట్లే వీరును నిత్యసిద్ధ సత్స్వభావులని యర్థము.

ఇట "జనాధిపాః" అను బహువచనము వారల యవిద్యావృత్తిభేదసూచనపరము. కాని ఆత్మభేద ముండుటకుఁ బ్రమాణములేదుగాన నాత్మభేదమును జెప్పునదికాదు.

ఆత్మతత్త్వమును విచారించుచో బ్రత్యక్షాది ప్రమాణములకు విరోధము వాటిల్లునుగాన నాత్మైక్యమునుజెప్పుటకు వీలుపడదు. ఎట్లన?

"నేను" అనెడి జ్ఞానము వేఱు వేఱుగ ప్రతిదేహమందును ప్రత్యక్షముగఁ గన్పట్టుచున్నందున నిట్టి "అహంప్రత్యయ భేదముండు ప్రతిదేహమందును నాత్మవేఱు" అను యనుభవముచే నాత్మ ప్రతిదేహమునందును వేఱు. అట్లుకాక యాత్మయొక్కటియే యన్నచో "నేను, వీఁడు" అనువ్యవహారము లోపించెడిని. కాన నాత్మ అనేకము లనుటకుఁ బ్రత్యక్షము ప్రమాణము. మఱియు నిట్టి యాత్మభేదము నొప్పనిచో "నేను, వీడు" అను వ్యవహారము మఱొకవిధమున సిద్ధింపనందున నర్థాపత్తి ప్రమాణముచేఁ గూడ నాత్మభేదము సిద్ధించుచున్నది.

శరీరము లనేకములు గాన గవాదులవలె వానియందుండు నాత్మలనేకము, లేక, ప్రతిశరీరమునందును "నేను, నేను" అనెడి జ్ఞానము వేఱువేఱుగనుండుటచే నాత్మ ప్రతిశరీరమునందును వేఱుగనుండును. లేక, ప్రతివ్యక్తి జ్ఞానము వేఱువేఱుగ నుండుటచే ఘటాదులవలె నాత్మలు వేఱు, అను యనుమానప్రమాణముచేగూడ నాత్మభేదము సిద్ధించుచున్నది.

"అదితి, ర్దేవా, గంధర్వా, మనుష్యాః, పితరో, ఽసురాః" "దేవ, దానవ, గంధర్వా, యక్ష రాక్షస, కిన్నరాః" అను శ్రుతి పురాణవచనములుగూడ నాత్మభేదమునే బోధించుచున్నవి.

మఱియు నాత్మైకత్వమునే యంగీకరించిన సర్వదేహములయందుండు నాత్మయొక్కటియేగాన నొకడు దుఃఖించినను, సుఖించినను నందఱు దుఃఖించుటయు సుఖించుటయు సంభవించెడిని. అట్లే దేవాదిసర్వదేహముల యందుండు నాత్మ యొక్కటియేగాన దేవతలు సర్వజ్ఞులగుటంజేసి మనముగూడ సర్వజ్ఞులము కావలసివచ్చును. అందుచే విధినిషేధశాస్త్రములు గూడ వ్యర్థములయ్యెడిని. ఒక్కడు బద్ధుడైనచో నందఱము బద్ధులము కావలయును. అట్లే యొక్కడు ముక్తుడైనచో నందఱకు మోక్షము సంభవించెడిని. కానఁబ్రమాణసిద్ధమగు నాత్మానేకత్వమును నీవుగూడ నొప్పుకొనవలయునందువేమో అట్లు కానేరదు. ఏలన?

కౌమారావస్థయందున్నవానికి శైశవభావజన్యమగు "నేను శిశువను" అను జ్ఞానముండక "నేను

శాంకరభాష్య తత్త్వబోధిని:—

ఇకముందు (ఈదేహవినాశానంతరమున) మనమందఱము జన్మించువారలము కాము. భూతభవిష్యద్వర్తమానకాలములు మూటియందును నుండువారలమే. అనగా నీశ్లోకపూర్వార్ధమువలన నాత్మ కజన్యత్వము సిద్ధించుచున్నది. అట్టి యజన్యత్వ మాత్మకు నిత్యత్వసాధకము. అదియెట్లనిన? ఆత్మ యుత్పత్తిలేనిభావపదార్థమగుటచే నిత్యము. ఇందు లకు వ్యతిరేక దృష్టాంతము "ఘటము జన్యభావపదార్థమగుటచేత ననిత్యము" అని యను

గుమారుఁడను" అను జ్ఞానమేయుండును. ఇట్లే యౌవనావస్థయందును, వార్ధకమునందును యహం ప్రత్యయభేదము తత్తదవస్థానుసారము వేఱువేఱుగనుండును. అట్లగుటచే నొకనికే తత్తదవస్థలయందు "నేను శిశువును, కుమారుడను, యువకుడను, వృద్ధుడను" అను యహంప్రత్యయము వేఱువేఱుగ నున్నను, తా ననేకము కాక యొక్కఁడే యగుచుండెను. కావున "అహంప్రత్యయభేదమున్న ప్రతిదేహమున నాత్మ భేదముండు" నను వ్యాప్తి నిరుక్తస్థలమునఁ గన్పట్టుటలేదు. కాన నహంప్రత్యయభేదమున్నను శైశవాద్యవస్థలు కలిగియు నహంప్రత్యయార్థము నగు యాత్మకు భేదము కన్పట్టుటలేదు. కనుకనే యాత్మానేకత్వసిద్ధికిఁ బ్రత్యక్షము ప్రమాణము కాదు.

"విశేషణము భిన్నమైనచో విశిష్టముగూడ భిన్నమేయగును" అను న్యాయము ననుసరించి విశేషణములగు శైశవాద్యవస్థల భేదముచేఁ దద్విశిష్టమగు నాత్మలుగూడ వేఱనిచెప్పుటయు నసంగతము. ఏలన? శైశవాద్యవస్థాభేదకృతమగు నీభేదమును శిశుత్వాద్యభిమానముగల యహంకారమునకుఁ జెప్పిన యుపపన్నమగుమంత నిత్యమగు నాత్మకాపాదించుట యసంగతము.

ఒకనిచే ననుభూతమగు దానిని మఱియొకడు స్మరింపకపోవుటయు, తాననుభవించినదానిని తానే స్మరించుటయు ననుభవసిద్ధము. అందుచే యాత్మ. యవస్థాభేదముచే ననేకమన్నచో "బాల్యమునందు నేను గందుకముచే క్రీడించితిని" అని వృద్ధుఁడు స్మరింపకపోయెడిని. కానఁ ప్రత్యయ(జ్ఞాన)భేదమున్నను ప్రత్యయార్థము వేఱగునను ప్రత్యక్షప్రమాణమువలన నాత్మభేదము సిద్ధింపదు.

స్థూల, సూక్ష్మ, కారణశరీరములు, అట్లే జాగ్రత్స్వప్నదేహములు వేఱైనను నహంప్రత్యయార్థమగు యాత్మకు భేదము లేదు. కాన "శరీరములు భిన్నములు గాన యాత్మలనేకము" అనుయనుమాన ప్రమాణముగూడ యాత్మానేకత్వసాధకము కాదు.

ఎట్లు స్థూలసూక్ష్మ కారణదేహభేదముచే నొక్కటియగు యాత్మయొక్క భోగము వేఱువేఱుగ నుండెనో యట్లే దేవాదిదేహభేదముచేగూడ యాత్మయొక్క భోగము వేఱు వేఱుగ నుండును. కను కనే దేవాదిదేహములు భోగాయతనములుగాని యాత్మభేదద్యోతకములుగావు. ఆదేహములయందే రూప తేజస్స్వభావములభేద మగుపడుచున్నది. కాని చేతనభేద మగుపడ నందున యాత్మవిషయకమగు "నేను" అను జ్ఞానమెప్పుడును నొక్కవిధముగనే యుండును. కనుక "అదితిర్దేవా గధర్వాః" అను శ్రుతి శరీరభేదప్రతిపాదనపరమేగాని యాత్మభేదమును జెప్పునదికాదు.

ఒకశరీరమునందే యవయవభేదము నాశ్రయించి శిరస్సు, హస్తము, పాదము అనెడి వ్యవహార మెట్లుకలుగుచున్నదో యట్లే యాత్మ యొక్కటియైనను శరీరభేదము నాశ్రయించి నీవు, నేను అనియు, దేవతలు, దానవులు అనియు వ్యవహారము కలుగుచున్నది. కాని యాత్మభేదము ననుసరించి కాదు. కనుక "దేవదానవ" అనునదిమొదలుగాగల పురాణవచనముగూడ నాత్మభేదమును బోధింపనేరదు.

శాంకరభాష్యతత్త్వబోధిని:—
శాస్త్రప్రమాణమువలన పరమార్థమగు నాత్మస్వరూపు లగుటచే భీష్మద్రోణాదులు నిత్యులని సిద్ధించుచున్నది.

గీతలయందంతటను నాత్మయాథాత్మ్యము జెప్పఁబడుచుండుటచే "న త్వేవాహం" "దేహినోఽస్మిన్" "మాత్రాస్పర్శాస్తు" "యంహి నవ్యథయన్త్యేతే" అను నీనాల్గుశ్లోకములు మాత్రమాత్మయాథాత్మ్యప్రకాశకము లను కొందఱివాక్యములు విశ్వసింపరాదు.

ఇట్లే "నీవు, నేను" అను వ్యవహారము శరీరభేదము నాశ్రయించి యుపపన్నమగుటచే నేకాదృశ వ్యవహారాన్యథానుపపత్తి సంభవింపనందున నాత్మానేకత్వసాధనమున నర్థాపత్తియుఁ బ్రమాణము కాదు.

పుణ్యపాపముల వలన సుఖదుఃఖములు ప్రాప్తించును. అవియనేకవిధములు. అట్టి పుణ్యపాపములకుఁ గర్మ కారణము" "యత్కర్మ కురుతే తదభిసంపద్యతే, యథాకారీ యథాచారీ తథా భవతి" అను శ్రుతులచే తత్తత్కర్మలు, తత్కర్మఫలభోక్తలు, ననేకవిధములని బోధింపఁబడుటవలన కర్మవైచిత్ర్యముచే సుఖదుఃఖాదివైచిత్ర్య ముపపన్నమగుచుండ— "ఆత్మైకత్వము నొప్పిననొకఁడు దుఃఖించిన నందఱు దుఃఖింపవలయుననియు, నొకడు సుఖించిన నందఱు సుఖింపవలయు"ననియు నాపత్తి సంభవింపదు.

అంతటను నాత్మయే స్వయముగఁ దత్తద్బుద్ధుల ననుసరించి విషయములను దెలిసికొనును. దేహములనేకములు గాన దేహములయందుండు బుద్ధులుగూడ ననేకమగును దానివలన బుద్ధివృత్తియగు జ్ఞానము కూడ బ్రతిదేహమునందును వేఱువేఱుగనుండును. ఆజ్ఞానము [illegible]వలె స్వసంబద్ధమగు విషయమునుమాత్రమే భాసింపఁజేయును. పరిచ్ఛిన్నమగుటచే సర్వపదార్థసంబంధము నాబుద్ధివృత్తికి సంభవింపదు. కాన నొకఁడు సర్వజ్ఞుఁడైన నందఱకు సర్వజ్ఞత్వము ప్రాప్తింపదు. ఎట్లు? శబ్దోత్పత్తికారణమును, విభువగు నాకాశమునకు నంతటను భేర్యాదులతో సంయోగమున్నను నెచ్చట భేరి దండముచే కొట్టఁబడునో యచ్చటనే శబ్దము పుట్టుచున్నది. కాని భేర్యాదులున్న సర్వప్రదేశమునందు శబ్దము పుట్టుటలేదు. అట్లే యాత్మ పరిపూర్ణమైనను, ఏకమైనను, ఏదేహమునందు బుద్ధివృత్తికి బహ్యార్థసంబంధముండునో యక్కడనే (ఆదేహావచ్ఛేదముగ) జ్ఞానము కలుగును కాని మఱియొకస్థలమునఁ (ఇతరదేహావచ్ఛేదముగ) కలుగనేరదు. కనుకనే బుద్ధివృత్తు లనేకములగుటచే వ్యాపకములు కావు. కాన "యాత్మైకత్వమొప్పిన నొకఁడు సర్వజ్ఞుఁడగుచో నందరు సర్వజ్ఞులు కావలె" నను నాపత్తియు సంభవింపదు.

కనుకనే కించిజ్ఞులకుఁ బ్రవృత్తినివృత్తిహేతువులు కాన విధినిషేధశాస్త్రముల కానర్థక్యము సంభవింపదు.

ప్రాణులకు సర్వజ్ఞత్వము లేదని చెప్పుటచే "తద్యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తదభవత్ తథర్షీణాం తథా మనుష్యాణాం" అను శ్రుతి ననుసరించి వేదాంతశ్రవణజన్యజ్ఞానముచేఁ బ్రత్యగభిన్నమగు పరమాత్మను దేవఋషిమనుష్యులలో నెవఁడు తెలిసికొనునో వాఁడే ముక్తుఁడగును. అందువలననే యాత్మయొక్కటైనను "జ్ఞానాదేవ తు కైవల్యం" అను నియమశ్రవణమున నాత్మజ్ఞానముచేతనే ముక్తుఁడగును. కనుకనే ఆత్మైక్యము నొప్పినచో నొకఁడు ముక్తుఁడైనను బద్ధుఁడైనను నందఱు ముక్తులుగాని బద్ధులు కాని కావలె" నను నాపత్తియు సంభవింపదు.

మఱియు నాత్మలు పూర్ణములు, ననేకములని చెప్పు నీపక్షమునందు యీదోషములన్నియు సంభవిం

శాంకరభాష్యతత్త్వబోధిని :—

"చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్" (బ్ర-అ-2పా-3-సూ-16-అధి-10)అనున్యాయానుసారము జన్మవినాశము లుపాధిభూతశరీరనిష్ఠము లనియు నిరుపాధికమగుటచే నాత్మకు జన్మవినాశములు సంభవింపవనియు గ్రహింపనగును.

దేహోత్పత్తివినాశముల వలన గలుగు జన్మవినాశము లాత్మకు లేకున్నను మహాసర్గ మహాప్రళయములయందు "యథాఽగ్నే ర్విస్ఫులింగాః" అగ్నివలన మిణుగురులు

చును ఏలన? సర్వవ్యాపకములు, ననేకములు నగు నాత్మలు పరస్పరము పరస్పరమనోబుద్ధ్యాదులతో నన్ని దేహములయందుం గలసికొనుటచే నొకండు దుఃఖించిన నందరు దుఃఖించుటయు, నొకడు సుఖించిన నందరు సుఖించుటయు, నొకడు బద్ధుండైన నందరు బద్ధులగుటయు, నొకడు ముక్తుండైన నందరు ముక్తులగుటయు సంభవించును. ఇదియునుంగాక "ఏయేవస్తు వితర వస్తువులకంటె వేరుగనుండునో ఆయావస్తువు పరిచ్ఛిన్నమనంబడును." అను న్యాయముచే నాత్మల నేకమైనచో వానికి నితరభేదము ప్రాప్తించును గాన నాత్మలన్నియుం బరిచ్ఛిన్నము లగుటచే వానికిం బూర్ణత్వ మెట్లు పొసంగును. పూర్ణత్వమేయున్నచో ననేకత్వ మెట్లు సమకూరును. పరస్పరవిరుద్ధములగు నీరెంటికి నాత్మలయందు సమావేశమును బ్రహ్మకూడ నిర్వహింపంజాలండు. కాన నాత్మైకత్వ మవశ్యాంగీకార్యము.

"ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః, ఏక స్తథా సర్వభూతాంతరాత్మా, ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః ఏక స్స బహుధా విచచార, ఏక ఏవ హి భూతాత్మా, నిరపేక్ష ఏక ఏవ, సాక్షీ ఏక స్తే నేదం పూర్ణం పురుషేణ సర్వం, అశరీరం శరీరే ష్వనవస్థే ష్వవస్థితమ్। మహాంతం విభు మాత్మానం మత్వా ధీరో న శోచతి" ఇత్యాద్యాత్మైకత్వనిత్యత్వపూర్ణత్వబోధక శ్రుతులచేతను, "నిత్యస్సర్వగతస్స్థాణుః, నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః। ఏక స్సన్భిద్యతే భ్రాంత్యా మాయయా న స్వరూపతః" ఇత్యాది స్మృతులచేతను ఘటాదులయందున్న యాకాశమువలె సర్వశరీరములయందున్న యాత్మ పూర్ణుడగుటచే నొక్కండేయని నిర్ణయింపబడినందున "పూర్ణములు కాకపోయినను నాత్మలు పరిచ్ఛిన్నములు ననేకములు చిద్రూపములు" అనుపక్షముగూడ నిరస్తమైనది.

మఱియు నాత్మ యంశరహితమగుటవలనను, సర్వప్రకాశకమగుటచేతను, సర్వసాక్షి యగుటచేతను, యంతటను యహంప్రత్యయార్థమగుటచేతను, ఇంకను యిట్టి యనేక యుక్తులచే నాత్మ పరిపూర్ణమని నిశ్చయింపం బడుచున్నందున నాత్మ పూర్ణోపదర్శకశ్రుతి, స్మృతి యుక్తి ప్రామాణ్యముచే నొక్కటనియే సిద్ధాంతము.

ఏకారణముచే నేను, నీవు, వీరను భూతభవిష్యద్వర్తమానకాలములయందెన్నడును నుండమనునదియు లేదో (అనగా కాలత్రయమునందుందుము) యాకారణముచే బ్రపంచ తదభిమానాది సర్వదృశ్యకల్పనాధిష్ఠానము, సంగరహితము నిష్క్రియము, అనంతము, నిత్యశుద్ధబుద్ధముక్తసత్యజ్ఞానానందాద్వయరూపమగు బ్రహ్మమే యైయున్నాము. "భోక్తా భోజ్యం ప్రేరితారంచ మత్వా సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మ ఏతత్, బ్రహ్మైవేదం సర్వం, అను శ్రుతుల ననుసరించి నన్నును, నిన్నును వీరల నందరను గూడ బ్రహ్మము గాదెలిసికొనుమని యర్థము.

పరమార్థప్రభా:—

శోకమనునది జీవనిమిత్తకమా? శరీరనిమిత్తకమా? జీవులు నిత్యులగుటచే జీవనిమిత్తకము శోక

శాంకరభాష్యతత్త్వబోధిని:—
మానప్రమాణమువలన పరమార్థమగు నాత్మస్వరూపు లగుటచే భీష్మద్రోణాదులు నిత్యులని సిద్ధించుచున్నది.

గీతలయందంతటను నాత్మయాథాత్మ్యము జెప్పఁబడుచుండుటచే "న త్వేవాహం" "దేహినోఽస్మిన్" "మాత్రాస్పర్శాస్తు" "యంహి న వ్యథయన్త్యేతే" అను నీనాల్గుశ్లోకములు మాత్రమాత్మయాథాత్మ్యప్రకాశకము లను కొందఱివాక్యములు విశ్వసింపరాదు.

ఇట్లే "నీవు, నేను" అను వ్యవహారము శరీరభేదము నాశ్రయించి యుపపన్నమగుటచే నేతాదృశవ్యవహారాన్యథానుపపత్తి సంభవింపదందున నాత్మానేకత్వసాధనమున నర్థాపత్తియుఁ బ్రమాణము కాదు.

పుణ్యపాపముల వలన సుఖదుఃఖములు ప్రాప్తించును. అవియనేకవిధములు. అట్టి పుణ్యపాపములకుఁ గర్మకారణము" యత్కర్మ కురుతే తదభిసంపద్యతే, యథాకారీ యథాచారీ తథా భవతి" అను శ్రుతులచే తత్తత్కర్మలు, తత్కర్మఫలభోక్తలు, ననేకవిధములని బోధింపఁబడుటవలన కర్మవైచిత్ర్యముచే సుఖదుఃఖాదివైచిత్ర్య ముపపన్నమగుచుండ— "ఆత్మైకత్వము నొప్పిననొకఁడు దుఃఖించిన నందఱు దుఃఖింపవలయుననియు, నొకడు సుఖించిన నందఱుసుఖింపవలయు"ననియు నాపత్తి సంభవింపదు.

అంతటను నాత్మయే స్వయముగఁ దత్తద్బుద్ధుల ననుసరించి విషయములనుదెలిసికొనును. దేహములనేకములు గాన దేహములయందుండు బుద్ధులుగూడ ననేకమగును. దానివలన బుద్ధివృత్తియగు జ్ఞానము కూడ బ్రతిదేహమునందును వేఱువేఱుగనుండును. అజ్ఞానము చక్షురింద్రియమువలె స్వసంబద్ధమగు విషయమునుమాత్రమే భాసింపఁజేయును. పరిచ్ఛిన్నమగుటచే సర్వపదార్థసంబంధము నాబుద్ధివృత్తికి సంభవింపదు. కాన నొకఁడు సర్వజ్ఞుఁడైనను నందఱకు సర్వజ్ఞత్వము ప్రాప్తింపదు. ఎట్లు? శబ్దోత్పత్తికారణమును, విభువగు నాకాశమునకు నంతటను భేర్యాదులతో సంయోగమున్నను నెచ్చట భేరి దండముచే కొట్టఁబడునో యచ్చటనే శబ్దము పుట్టుచున్నది. కాని భేర్యాదులున్న ప్రతిప్రదేశమునందు శబ్దము పుట్టుటలేదు. అట్లే యాత్మ పరిపూర్ణమైనను, ఏకమైనను, ఏదేహమునందు బుద్ధివృత్తికిఁ బదార్థసంబంధముండునో యక్కడనే (ఆదేహావచ్ఛేదముగ) జ్ఞానము కలుగును కాని మఱియొక స్థలమునఁ (ఇతరదేహావచ్ఛేదముగ) కలుగనేరదు. కనుకనే బుద్ధివృత్తు లనేకములగుటచే వ్యాపకములుకావు. కాన "యాత్మైకత్వమొప్పిన నొకఁడు సర్వజ్ఞుఁడగుచో నందరు సర్వజ్ఞులు కావలె" నను నాపత్తియు సంభవింపదు.

కనుకనే కించిద్జ్ఞులకుఁ బ్రవృత్తి నివృత్తిహేతువులు కాన విధినిషేధశాస్త్రముల కానర్థక్యము సంభవింపదు.

ప్రాణులకు సర్వజ్ఞత్వము లేదని చెప్పుటచే "తద్యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తదభవత్తథర్షీణాం తథా మనుష్యాణాం" అను శ్రుతి ననుసరించి వేదాంతశ్రవణజన్యజ్ఞానముచేఁ బ్రత్యగభిన్నమగు పరమాత్మను దేవఋషిమనుష్యులలో నెవడు తెలిసికొనునో వాఁడే ముక్తుఁడగును. అందువలననే యాత్మయొక్కటైనను "జ్ఞానాదేవతు కైవల్యం" అను నియమశ్రవణమున నాత్మజ్ఞానముచేతనే ముక్తుడగును. కనుకనే ఆత్మైక్యము నొప్పినచో నొకడు ముక్తుఁడైనను బద్ధుఁడైనను నందఱు ముక్తులుగాని బద్ధులు కాని కావలె" నను నాపత్తియు సంభవింపదు.

మఱియు నాత్మలు పూర్ణములు, ననేకములని చెప్పు నీపక్షమునందె యీదోషములన్నియు సంభవిం-

శాంకరభాష్యతత్త్వబోధిని :—

"చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్" (బ్ర-అ-2పా-3-సూ-16-అధి-10)అనున్యాయానుసారము జన్మవినాశము లుపాధిభూతశరీరనిష్ఠము లనియు నిరుపాధిక ;మగుటచే నాత్మకు జన్మవినాశములు సంభవింపవనియు గ్రహింపనగును.

దేహోత్పత్తివినాశముల వలన గలుగు జన్మవినాశము లాత్మకు లేకున్నను మహాసర్గ మహాప్రళయములయందు "యథాఽగ్నే ర్విస్ఫులింగాః" అగ్నివలన మిణుగురులు

చును. ఏలన? సర్వవ్యాపకములు, ననేకములు నగు నాత్మలు పరస్పరము పరస్పరమనోబుద్ధ్యాదులతో నన్ని దేహములయందుఁ గలసికొనుటచే నొకఁడు దుఃఖించిన నందరు దుఃఖించుటయు, నొకడు సుఖించిన నందరు సుఖించుటయు, నొకడు బద్ధుఁడైన నందరు బద్ధులగుటయు, నొకడు ముక్తుఁడైన నందరు ముక్తులగుటయు సంభవించును. ఇదియునుగాక "ఏయేవస్తు వితర వస్తువులకంటె వేరుగనుండునో ఆయా వస్తువు పరిచ్ఛిన్నమనఁబడును." అనున్యాయముచే నాత్మలనేకమైనచో వానికి నితరభేదము ప్రాప్తించును గాన నాత్మలన్నియుఁ బరిచ్ఛిన్నము లగుటచే వానికిఁ బూర్ణత్వ మెట్లు పొసఁగును. పూర్ణత్వమేయున్నచో ననేకత్వ మెట్లు సమకూరును. పరస్పరవిరుద్ధములగు నీరెంటికి నాత్మలయందు సమావేశమును బ్రహ్మకూడ నిర్వహింపఁజాలఁడు. కాన నాత్మైకత్వ మవశ్యాంగీకార్యము.

"ఆకాశవ త్సర్వగత శ్చ నిత్యః, ఏక స్తథా సర్వభూతాంతరాత్మా, ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః ఏక స్స స్వమహిమ్నా విచచార, ఏక ఏవ హి భూతాత్మా, నిరపేక్ష ఏక ఏవ, సాక్షీ ఏక స్తే నేదం పూర్ణం పురుషేణ సర్వం, అశరీరం శరీరే ష్వనవస్థే ష్వవస్థితమ్। మహాంతం విభు మాత్మానం మత్వా ధీరో న శోచతి"ఇత్యాద్యాత్మైకత్వనిత్యత్వపూర్ణత్వబోధక శ్రుతులచేతను, "నిత్యస్సర్వగతస్థాణుః, నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః। ఏక స్సన్భిద్యతే భ్రాంత్యా మాయయా న స్వరూపతః" ఇత్యాది స్మృతులచేతను ఘటాదులయందున్న యాకాశమువలె సర్వ శరీరములయందున్న యాత్మ పూర్ణుడగుటచే నొక్కఁడేయని నిర్ణయింపఁబడినందున "పూర్ణములు కాకపోయినను నాత్మలు పరిచ్ఛిన్నములు ననేకములు చిద్రూపములు" అనుపక్షముగూడ నిరస్తమైనది.

మఱియు నాత్మ యంశరహిత మగుటవలనను, సర్వప్రకాశకమగుటచేతను, సర్వసాక్షి యగుటచేతను, యంతటను యహంప్రత్యయార్థమగుటచేతను, ఇంకను యిట్టి యనేక యుక్తులచే నాత్మ పరిపూర్ణమని నిశ్చయింపఁ బడుచున్నందున నాత్మ పూర్వోపదర్శితశ్రుతి, స్మృతి యుక్తి ప్రామాణ్యముచే నొక్కటనియే సిద్ధాంతము.

ఏ కారణముచే నేను, నీవు, వీరును భూతభవిష్యద్వర్తమానకాలములయందొకానొకప్పుడును సుండమనునదియు లేదో (అనగా కాలత్రయమునందుందుము) యాకారణముచేఁ బ్రపంచ తదభిమాన్యాది సర్వదృశ్యకల్పనాధిష్ఠానము, సంగరహితము నిష్క్రియము, అనంతము, నిత్యశుద్ధబుద్ధముక్తసత్యజ్ఞానానందాద్వయరూపమగు బ్రహ్మమే యైయున్నాము. "భోక్తా భోజ్యం ప్రేరితారంచ మత్వా సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మఏతత్, బ్రహ్మైవేదం సర్వం, అను శ్రుతుల ననుసరించి నన్నును, నిన్నును వీరల నందఱను గూడ బ్రహ్మము గాదెలిసికొనుమని యర్థము.

పరమార్థప్రహ:—

శోకమనునది జీవనిమిత్తకమా? శరీరనిమిత్తకమా? జీవులు నిత్యులగుటచే జీవనిమిత్తకము శోక

శాంకరభాష్యతత్త్వబోధిని :—
బయలు వెడలిన చందమున సృష్టిసమయమున పరమాత్మస్వరూపమునుండి జీవులు బయలు వెడలెద రను శ్రుత్యనుసారము జీవులకు జన్మవినాశము లెందులకు సంభవింపవు? అని శంకింపరాదు.

"నాత్మాఽశ్రుతే ర్నిత్యత్వాచ్చ తాభ్యః" (బ్ర-అ-2-పా-3-సూ-17-అధి-11) అను న్యాయమున మూఁడుకాలములయం దవ్యభిచారిగనున్న యాత్మకు జన్మవినాశములు సంభవింపనేరవు.

మనుట వీలుపడదు. శరీరనిమిత్తకమందమా? అదియు సంభవింపనేరదు. ఎదుట నివసించుచున్న వానివలె శరీరము చూడబడుచుండుటచే శరీరనిమిత్తకమగు మోహమూ సంభవము కాదు. అని శంకించుకుని యశోచ్యత్వమును హేతువును జెప్పుచున్నాడు. ఏరీతిగ నీశ్వరుఁడనగు నేను ఒకానొకసమయమున స్వేచ్ఛచే శరీరమును ధరించినను ఆట్టిశరీరము తిరోభావమును బొందినను, ఆవిర్భావమును బొందినను అనాదిసిద్ధుడ నగుటచే నొకానొకప్పుడును లేననునదిలేదు. ఆదేతీరున నేను, నాయంశమగుటంజేసి నీవు, ఈరాజులును ముందును వుండువారలమే. అనగా త్రికాలాబాధ్యుల మగుటంజేసి నిత్యులము. కాన: నీవు, భీష్మాదులను గూర్చి దుఃఖింపదగదని యాశయము.

జీవస్వరూప నిరూపణప్రసంగమున గమనాగమనరహితంబగు నీశ్వరునకు "అహం" అను పదముచే బ్రసక్తి యెటులసంభవించును? అనిన పరమార్థత, విచారించిన జీవుడును యీశ్వరాంశ యగుటం జేసి నిత్యుడు, అనాది, యని తెలిసికొని పండితులు శోకింపరని చెల్పుట కిచట జీవస్వరూప నిరూపణప్రస్తావమునందు "అహం" అనుపదముచే నీశ్వరుఁడు గ్రహింపఁబడెను.

నీలకంఠీయము :—

"శరీముకంటె నాత్మ వేరైనను, యెట్లు పట్టుపురుగు తనచుట్టు అవరకమైయున్న పట్టుకాయ నశించినచో నదియు నశించునో, యట్లే యాత్మగూడ నశించదా? యను నాశంకమీద నీశ్లోకమును జెప్పుచున్నాడు. "నీవు, నేను, వీరు నందరముగూఁడ నాద్యంతశూన్యులము" అనియర్థము. "ఒకానొకప్పుడును నేను లేననునదిలేదు. అనగా —యెల్లప్పుడునుయుంటిని. అట్లే నీవును లేవనునదిలేదు. అనగా యెల్లప్పుడును యుంటివి. ఈరాజులును" (*ఇది ఉపలక్షణవాక్యము.) ఈసమస్తజంతుజాలము లేదనునది లేదు. అనఁగా ఎల్లప్పుడును కలదు" అనియే తదర్థక గీతాపదములను సమన్వయింపదగును. అనాదులముగనుకను అనంతులముగనుకను ఇకముందుగూడ మనమందరము నుండమనునదియులేదు. అనగా: మనమందరము నెల్లప్పుడునుందుము. అని యీగీతోక్తార్థమును సమన్వయింప దగును.

ఒకానొక శరీరమునందు యక్షుఁడు (బ్రహ్మరక్షస్సు) ప్రవేశించినపుడాశరీరమును బాధించినచో నాబ్రహ్మరక్షస్సు కాదేహమునం దభిమాన ముండుటచే నది బాధనొందును. కాని యాదేహపతి కాదేహమునం దభిమానము లేకపోవుటచే నితఁడు బాధనొందుటలేదు. ఇది లోకానుభవసిద్ధము. పైయనుభవమునుబట్టి దేహాత్మకంటె వేరైనను దేహము బాధింపఁబడిన నాదేహమునందున్న యభిమానమాత్రముచే నాదేహాశ్రితమగు నాత్మకుగూఁడ నాబాధ సంభవించుచున్నదని సిద్ధమగుచున్నది. కాన: "దేహముకంటె

---

* చెప్పతగినదానియం దేకదేశకథనము (ఉపలక్షణం)

శాంకరభాష్యతత్త్వబోధిని:—

*"యావద్వికారస్తు విభాగో లోకవత్"(బ్ర-అ-2-పా-3సూ-7అధి1)అనున్యాయమున నాత్మభిన్నమగుటచే వికారత్వమూహింపఁబడుననియు,"నేమే జనాధిపాః"(గీ.2--12) అనుబహువచనముచే నాత్మలకు భిన్నత్వమూహింపఁబడుననియు శంకింపరాదు.

ఆత్మభేదాభిప్రాయముచే నీబహువచనము ప్రయుక్తము కాదు. మఱేమనిన? ఉపాధులభేదము ననుసరించియే "నేమే జనాధిపాః" "వయం" అనుచోట్ల బహువచనము ప్రయుక్తము. కాన: బహువచనమువలన నాత్మభేదము సిద్ధింపనేరదు. ॥౧౨॥

నాత్మ లేనిచో నాదేహము పీడింపఁబడినచో నాదేహపతి యెట్లు పీడింపబడును?" అను ప్రశ్నమునకవకాశము లేదు.

మఱియు, కృతహానాకృతాభ్యాగమప్రసంగముఁ (చేసిన కర్మయొక్కఫలము ననుభవింపక పోవుటయు, చేయనికర్మయొక్కఫలము ననుభవించుటయు) సంభవించుటచే పురాకృతకర్మ లేకుండగ జీవించుటయే సంభవింపనేరదు. కనుకనే యెట్లు మనజీవనము పాకాదిక్రియాపూర్వకమో యట్లే స్థావరములగు వృక్షాదుల జీవనముగూడఁ జీవిత్వము కలదిగాన పూర్వకర్మ పూర్వకమే యగుచున్నది. అందువలన వృక్షాదిస్థావరములకుఁగూడ ప్రాక్కర్మమున్నదనియూహింపఁదగును. అట్టిపూర్వకర్మ యనేకవిధములుగానుండును గాన దానిఁబట్టి సుఖదుఃఖములుగూడ ననేకవిధములుగ నుండును. యెట్లన? కుమ్మరి ఘటము పుట్టుట కనుకూలమగు క్రియ నారంభించినచో నాక్రియానుసారముగ ఘటమే పుట్టుచున్నది. అట్లే మాకుడు పుట్టుట కనుకూలమగు క్రియనారంభించినచో నాక్రియానుసారము మాకుడు పుట్టుచున్నది. కాన క్రియావైచిత్ర్యమునుబట్టి కార్యవైచిత్ర్య మనుభవసిద్ధము. అట్లే పూర్వకర్మవైచిత్ర్యమునుఁబట్టి సుఖదుఃఖవైచిత్ర్యము నూహింపదగును. అట్లే తత్కాలమునబుట్టిన గోవత్సమునకు స్తన్యపానమునందు ప్రవృత్తియు, జంతుమాత్రమునకు మరణమువలన భయము ప్రాక్కర్మానుభవజనితమగు సంస్కారము వలన కలుగుచున్నవి. భోజనాదిప్రవృత్తి యుచ్ఛ్వాసాదులవలె కల్గుచున్నది. కనుక ప్రాచీనకర్మము కలదని సిద్ధించుచున్నది. మఱియు నీవిషయము లౌకికశాస్త్రప్రసిద్ధమైనది. యెట్లన: దేవదత్తుని శరీరమునందొక ముల్లుతో గ్రుచ్చిన యాతఁడు ఖేదపడును. అట్లు ఖేదించుట యుక్తమే యగును. ఇట్లే ఆతని శరీరప్రతిమను కొందరు శత్రువులు మట్టితో చేసి దాని నొక సూదెతో నవమానచికీర్షతో గ్రుచ్చినను యాతఁడు ఖేదపడును. ఇట ఆభ్యంతర మగు ధాతువైషమ్యము గాని. బహిరంగ మగు కంటకవేధగాని యాతనికి ఖేదహేతువులు కావు. గనుక కేవల ప్రాక్కర్మమాత్రమే యాతనికి ఖేదహేతు వని తప్పక చెప్పవలయును. కనుక యీయుపపత్తిసమూహముచే జంగమస్థావరాత్మకనిఖిలప్రాణులకు పూర్వకర్మ కలదని సిద్ధించును. ఇంతకు పర్యవసిత మేమి? (బీజాంకురన్యాయముగ విత్తునుండి వృక్షము, వృక్షమునుండి బీజములు పుట్టుట) కర్మనుండి సంస్కారములు, సంస్కారముల వలన కర్మములు జనించుచుండును. ఇట్టి సంస్కారకర్మపరంపరచే సంస్కార మనాదియని తెలిసికొనదగును. కనుక దేహములు నశించినను యాత్మ నశించునది కాదు. కనుకనే యాత్మస్వరూపుల మగు మన మెల్లపుడు నుందు మని భావము. పూర్వశ్లోకమున దేహముకంటెనాత్మ వేఱని చెప్పఁబడెను. ఈశ్లోకమందు సూక్ష్మశరీరవిశిష్టాత్మకు వ్యావహారికనిత్యత్వము సాధింపబడెను ఇదియే ఈరెండుశ్లోకములకు గలభేదము.

గీ॥ దేహినోఽస్మిన్యథా దేహే కౌమారం యౌవనం జరా।
తథా దేహాన్తరప్రాప్తి ర్ధీర స్తత్ర న ముహ్యతి॥ ॥౧౩॥

పదవిభాగము :—

దేహినః-అస్మిన్-యథా-దేహే-కౌమారం-యౌవనం-జరా-తథా-దేహాన్తరప్రాప్తిః-ధీరః-తత్ర-న-ముహ్యతి॥ ॥౧౩॥

ప్రతిపదార్థము :—

దేహినః=దేహసంబంధముగల జీవునకు; అస్మిన్=ఈ; దేహే=దేహమునందు; కౌమారం=బాల్యావస్థయు; యౌవనం=మధ్యమావస్థయు; జరా=వార్ధక్యావస్థయు; యథా=ఎట్లు; దృశ్యన్తే=(ఈపదమధ్యాహార్యము) చూడఁబడుచున్నవో; తథా=తత్ప్రకారముననే; దేహాన్తరప్రాప్తిః=మఱియొక దేహము ప్రాప్తించుచున్నది; ధీరః=ధీరుఁడు; తత్ర=అట్టివిషయమునన; నముహ్యతి=మోహపడఁడు. ॥౧౩॥

శాంకరభాష్యమ్ :—

తత్ర కథ మివ నిత్య ఆత్మేతి దృష్టాన్త మాహ:— దేహిన ఇతి। దేహోఽస్యాస్తీతి దేహీ తస్య దేహినో దేహవ దాత్మనోఽస్మిన్వర్తమానే దేహే యథా యేన ప్రకారేణ కౌమారం కుమారభావో బాల్యావస్థా, యౌవనం యూనో భావో మధ్యమావస్థా, జరా వయోహాని ర్జీర్ణావస్థే త్యేతా స్తిస్రోఽవస్థా అన్యోన్యవిలక్షణా స్తాసాం ప్రథమావస్థానాశే న నాశో ద్వితీయావస్థోపజననే నోపజననమాత్మనః కిం తర్హ్య వికి్రియస్యైవ ద్వితీయతృతీయావస్థాప్రాప్తి రాత్మనో దృష్టా యథా తథా తద్వదేవ దేహాదన్యో దేహాన్తరం తస్య ప్రాప్తి ర్దేహాంతరప్రాప్తి రవిక్రియ స్యైవాత్మన ఇత్యర్థః। ధీరో ధీమాం స్త త్రైవం సతి న ముహ్యతి నమోహ మాపద్యతే॥ ॥౧౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

భీష్మద్రోణాదులు పారమార్థికరూపముచే నిత్యులు. కాన: శోచింపఁదగనివారలని పూర్వమునందుఁ జెప్పఁబడెను. పూర్వదేహమును విడచి దేహాంతరమును బొందుచున్న యాత్మ వికారి యగుచుండ నెట్లాయాత్మ నిత్యమగుననిన? నీదేహమునందు జీవుఁడు "**అహం, మమ**" అను యభిమానముగలవాఁడై బాల్యావస్థ, యౌవనావస్థ, వార్ధకావస్థయను అన్యోన్యవిలక్షణములగుమూఁడవస్థలను జూచుచుండెను. అందువలన బ్రథమమగు బాల్యావస్థ నశించిన నాత్మకు నాశము లేదు. ద్వితీయమగు యౌవనావస్థ పుట్టుటవలన

—♦౨వ అధ్యాయము— ౧౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము :—

"నేను స్థూలమయినవాఁడను, నేను గౌరవర్ణము కలవాఁడను, నేను వెళ్లుచుంటిని" అను ప్రతీతి

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నాత్మ పుట్టుట లేదు. మఱేమనిన: అవిక్రియమగు నాత్మకే ద్వితీయతృతీయావస్థలు ప్రాప్తించుచున్నవి. "యోఽహం బాల్యే య దద్రాక్షం సోఽహ మిదానీం స్మరామి" ఏనేను బాల్యమందు దేనినిఁ జూచితినో యానేనే దానిని యౌవనావస్థయందు స్మరించుచుంటిని" అని

లను బట్టి చైతన్యవిశిష్టములగు దేహములనే యాత్మలని లోకాయతికు (నాస్తికు) లందురు. కాన: దేహముకంటె నాత్మ వేఱెట్లగును? అట్లైనను "దేవదత్తుడు పుట్టెను, దేవదత్తుడు మరణించెను" అను ప్రతీతివలన దేహముయొక్క జన్మనాశములతోఁగూడ నాత్మకును జన్మనాశములు సంభవించుచున్నందున యాత్మ నిత్యమెట్లగును? అను నాశంకమీద "దేహినోఽస్మి న్యథా దేహే" అను శ్లోకమును జెప్పుచున్నాడు.

"దేహినః" జగన్మండలవర్తులును, భూతభవిష్యద్వర్తమానకాలికములునగు సకలదేహములయొక్క సంబాధముకల యాత్మకు, ఎట్లు వర్తమానదేహమునకు బరస్పరవిరుద్ధములగు కౌమార యౌవన వార్ధకావస్థలు ప్రాప్తించునో యట్లే యీదేహముకంటె విలక్షణములగు దేహములు ప్రాప్తించును. కనుకనే దేహభేదముచే నాత్మ వేఱనుటకు వలనుపడదు. ఒకటియగు నాత్మ విభువుగాన సర్వేంద్రియసంబంధము కలదనియు, కనుకనే యంతటను చేష్టాదిక ముపపన్న మగుచున్నదనియు, కావుననే ప్రతిదేహమునందు నాత్మ వేరని జెప్పుటకు బ్రమాణము లేదనియు "దేహినః" అను స్థలమునందు గల యేకవచనముచే సూచితమయ్యెను.

కౌమారాద్యవస్థలు వేఱగుటచే దేహముగూడ వేఱేయగును. అట్టిదేహములే యాత్మ లందువేమో? అట్లు కానేరదు. ఏలన? "బాల్యమున దల్లిదండ్రులచే సుఖించిన నేనే వార్ధకమున మనుమల జూచి యానందించుచుంటిని" అను ప్రత్యభిజ్ఞ యొకనికే గలుగుచుండుటవలనను, ఒకనికిగలిగిన ప్రత్యక్షాద్యనుభవసంస్కారములవలన మఱొకనికి బ్రత్యభిజ్ఞాదులు గలుగకపోవుటవలనను యవస్థాభేదమునుబట్టి యాత్మ భిన్నము కాదు. అట్లే స్వప్నమునందును, యోగమహిమ యున్నపుడును యొకనికే దత్తద్దేహభేదజ్ఞానమున్నను "వాడినే నేను" అను ప్రత్యభిజ్ఞ యొకనికే గలుగుచుండుటచే నవికారియు సద్రూపము నగునాత్మకే యీదేహముకంటె నత్యంతవిలక్షణమగు దేహము ప్రాప్తించుచున్నది.

కౌమారాద్యవస్థ లత్యంతవిలక్షణమైనను "ప్రత్యభిజ్ఞ యున్నంతవఱకు నొకేవస్తువుండును" అను న్యాయ మనుసరించి యట్టియవస్థలుగల దేహ మొక్కటియే యని యందమన్న స్వప్నయోగమహిమల యందు దేహ, తద్ధర్మభేదముండుటచే "వాడినే నేను" అను ప్రత్యభిజ్ఞ కలుగకపోయెడిని. కాన: వాస్తవికముగ మరుమరీచికాదు లుదకము కానందున వానియందు దకబుద్ధివలె వాస్తవముగ నాత్మ స్థూలము కానందున దానియందు "నేను స్థూలుడను" అను మొదలగు బుద్ధి భ్రమాత్మకమే యగును. ఈ విషయము "నజాయతే" అను శ్లోకమున వివరింపఁబడును. ఈచెప్పుటవలన నాత్మ దేహముకంటె వేఱని సిద్ధించినది.

కౌమారాద్యవస్థలు వేఱయినను దేహమొక్కటియే యగుటచే "వాడినే నేను" అను ప్రత్యభిజ్ఞ యుపపన్నమైనను స్వాప్నికదేహములు, యోగమహిమవలన బొందెడి దేహములు వేఱగుటచే "వాడినే నేను" అను ప్రత్యభిజ్ఞ సంభవింపనేరదు. కాన: ఆత్మ దేహముకంటె వేఱని యొప్పుకొనవలయును. అట్లు వేఱైనను దేహముపుట్టునపుడు పుట్టుననియు దేహము నశించునపుడు నశించుననియు జెప్పుటయు నసంగతము.

మఱియు నెట్లవికారియు, నేకము నగు నాత్మకు కౌమారాద్యవస్థలు ప్రాప్తించుచున్నవో

శాంకరభాష్యతత్త్వబోధిని:—

బాల్యమునందు గల దర్శనమునకు, యౌవనమునందుఁగల స్మరణమునకు సామానాధికరణ్య (ఏకాధికరణవృత్తిత్వ)ము అనగా నొకదానియందుండుట కన్పట్టుటవలన ఒకరిచే జూడఁబడినది మరొకరికి స్మరణమునకు రానందున నవస్థాత్రయమునం దనుస్యూతమైన యాత్మ

యట్లే నీదేహోత్క్రమణానంతర మింకొక దేహము ప్రాప్తించుచున్నది. అట్లు దేహాంతరప్రాప్తిలేనిచో నీదేహమునుండి యుత్క్రమించి యన్యదేహమును బ్రవేశించినయాత్మకు "సోఽహం" (వాడినే నేను) అను ప్రత్యభిజ్ఞ లేకపోయినను యప్పుడే జన్మించిన బాలునకు నదృష్టమాత్రమువలన జనించెడి యిష్టసాధనతాజ్ఞాన (ఇది నాకిష్టసాధనము లనెడిజ్ఞానము, ఇది యనిష్టసాధనము లనెడిజ్ఞాన)మువలన నుద్బుద్ధమగు పూర్వసంస్కారమువలన జనించెడి హర్షశోకాదులు లేకపోయెడిని. అట్లే స్తన్యపానాదులయందు బ్రవృత్తియు లేకపోయెడిని. కాన; అట్టి స్తన్యపానాది ప్రవృత్తికి హేతువగు సంస్కారమునంగీకరింపవలయు. అట్టిసంస్కారమనుభవపూర్వక మగుటంజేసి యట్టియనుభవశాలియగు నాత్మ యీశరీరోత్పత్తికి పూర్వము నందు శరీరధారియని యొప్పుకొనవలయును. కావున పూర్వాపరదేహసంబంధముగల యాత్మ దేహముకన్న వేఱనియు నొక్కటనియు సిద్ధించుచున్నది. మఱియు నట్లుకానిచో కృతహానాకృతాభ్యాగమము (చేసినకర్మనిష్ఫలమగుటయు, తానెట్టి సుకృతమును జేయకున్నను మంచిభోగము లనుభవించుటయు) ప్రాప్తింపవలసివచ్చును. కాన దేహాదులకంటె యాత్మవేఱని నిశ్చితమగుచున్నది.

అట్టియాత్మ శరీరపరిమాణకమన్న యెడల మధ్యమపరిమాణముకల వస్తువు ఘటాదులవలె సావయవ మగుటంజేసి నశింపవలసివచ్చును. అట్లైన కృతహానాకృతాభ్యాగమములు ప్రాప్తింపవలసివచ్చును. అందువలన మధ్యమ (శరీర) పరిమాణకము కానేరదు. అణుస్వరూపమన్న నదియు సంభవము కాదు. అట్లైనచో అణురూప మగు నాత్మ దేహమునందేకదేశమునందుండును. కాని సర్వదేహమునందుండజాలదు. అట్లేకదేశమునం దుండాత్మకు సర్వశరీరమునం దనులిప్తమగు చందనమువలన బ్రాప్తించెడి శైత్యప్రత్యక్షము గలుగకపోయెడిని. అందుచే నాత్మ సర్వవ్యాపకమని యొప్పుకొనవలయును. అట్లైన యోగమహిమచే నొక్కమారుగ ననేకదేహముల సంబంధము ప్రాప్తించును. దేహగతబాల్యాద్యవస్థల యుత్పత్తివినాశము లున్నను నిత్యుడు నొకడే యాత్మయగుటంజేసి యాత్మ నిత్యమనియు ఏకమనియు సిద్ధించుచున్నది. ఇట్లుండ నోయర్జునా! నీవుధీరుడవు కాకపోవుటవలన వీరలుఁజంపబడువారు. నేనుజంపువాడనని కల్పన జేసుకొని నీవు మోహమును బొందుచుంటివి. ధీరులు "ఏకోదేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వ భూతాంతరాత్మా" అను శ్రుతిసిద్ధమగు నాత్మను సర్వవ్యాపకముగను నిత్యముగను దెలిసికొని వధ్య ఘాతకభావకల్పనను విడచి మోహమును బొందరు. ఈచెప్పుటవలన దేహమాత్రమే యాత్మయను చార్వాకమతము, ఇంద్రియములు మనస్సు ప్రాణము యాత్మయను చార్వాకైకదేశులమతము, క్షణిక విజ్ఞానమాత్మయనెడి బౌద్ధులమతము, దేహముకంటెవేఱుస్థిరుడుదేహపరిమాణముకలవా డాత్మయను దిగంబరమతము, నిత్యుడు అణుస్వరూపుడు అను విశిష్టాద్వైతమతము (లేక దిగంబరైకదేశిమతము)లు ఆత్మ నిత్యము, విభువని సిద్ధాంతీకరించుటచే నిరస్తములు.

శంకరానందీయము:—

ఈవిధముగ శ్రుతియుక్తులచే శోధింపఁబడిన తత్త్వం పదార్థముల కైక్యము ప్రతిపాదింపఁబడినను, త్వంపదార్థమగు నాత్మ యవిద్యాతత్కార్యకోటులచే దిరోహితమగుటంబట్టి యతిసూక్ష్మమగుటచేతను, దుర్విజ్ఞేయ మగుటచేతను మందప్రజ్ఞుడు ముముక్షువు నగు శ్రోత కెంతలోపల బ్రతిబంధరహితమగు నపరోక్షజ్ఞానము కలుగునో యంతవఱకు "ఆవృత్తిరసకృదుపదేశాత్" అను బ్రహ్మసూత్రన్యాయము నను

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యొక్కటే యని యొప్పుకొనక తప్పదు. అదే విధమున నీదేహమునువదలి దేహాంతరమును బొందినను, దేహపరంపరయం దనుస్యూతమైన యాత్మ యొక్కటే. కాన: యాత్మ నిత్య

సరించి పౌనఃపున్యముగ తత్త్వంపదార్థశోధనమే లెస్సగ జేయదగినదని సూచించుట కత్తరగ్రంథము నారంభించుచుండెను.

ఇంతకుముందు త్వంపదార్థమగు నాత్మ కాలత్రయ మందుండునని ప్రతిపాదించినను యీదేహము నశించిన తఱువాత యుండుటలేదుగనుక కాలత్రయ సద్భావ మెట్లు పొసగును? అను సంశయముగలవానిగ నర్జును నూహించి యాత్మ దేహాంతర మందుగూడ నుండునని సదృష్టాంతముగను ప్రత్యక్షానుమానప్రమాణములతో నీశ్లోకమున నిరూపించుచున్నాడు.

"దేహినః=దేహోపాధికమగు నాత్మకు; వపుః= (ఈపదమధ్యాహార్యము) కౌమారావస్థతో గూడినశరీరము, యౌవ్వనావస్థతోగూడినశరీరము, వార్ధకావస్థతోగూడినశరీరము అని యన్వయింపదగును. దేహాంతరప్రాప్తిః=ఈస్థూలదేహమును విడచినను నశించనియాత్మకు మఱియొకదేహము ప్రాప్తించుచుండును. "జీవాపేతం వావకిలేదం మ్రియతే న జీవోమ్రియతే" అను శ్రుత్యర్థ మీశ్లోకమున జెప్పఁబడెను. జాగ్రదవస్థలోనున్న దేహము, స్వప్నావస్థలోనున్న దేహము సుషుప్త్యవస్థయందు నశించినను యాత్మ యున్న దని దెలిసికొనలేము. అట్లైనను జాగ్రవస్థయందున్నమనుజుడు "ఏనేను స్వప్నమునుగంటినో సుఖముగనిద్రించితినో అట్టి నేనిపుడు మేల్కొంటిని" అను ప్రత్యభిజ్ఞాబలముచే జాగ్రత్స్వప్నసుషుప్తులయం దాత్మ సత్తనియు, నిత్యమనియు నెట్లు దెలిసికొనునో యట్లే దేహనాశానంతర మందు గూడ నాత్మ సత్తనియు, నిత్యమనియు దెలిసికొని ధీరుడు మోహమునుబొందడని భావము.

"ఈ శిశువు ప్రస్తుతమున నెవరు నుపదేశింపకుండఁగనే స్తన్యపాన మందు బ్రవృత్తి కలవాఁడయ్యెను. కనుక నే పూర్వజన్మమున నన్నాద్యాహారములుకలవాఁడు. ఇఁక ప్రతిమాదుల కీజన్మయందు స్తన్యపానప్రవృత్తియు లేదు. కనుక నే పూర్వజన్మమున నన్నాద్యాహారములు కలవియు కావు." అని వ్యతిరేకముగ నూహింపఁదగును. కాన ననేకజన్మలయం దనేకదేహములు నశించినను యాత్మ నిత్యము. కాన: అనేకదేహములు బ్రాప్తించినను యాత్మ నశించక యుండును. ఎట్లన? కౌమారాదిదేహములుప్రాప్తించినను యెట్లాత్మ నిత్యమై యున్నదో (నశించక యున్నదో) అట్లే యనేకదేహములు ప్రాప్తించినను, పూర్వ మందుఁ జెప్పఁబడిన ప్రత్యక్షానుమానప్రమాణములచే జన్మాంతరమునందు గూడ నాత్మసద్భావము నెఱిఁగి నిత్య మనియే నిశ్చయించి "యాత్మ కలదా? లేదా?" అని పండితుఁడు సంశయింపఁడని తాత్పర్యము.

పరమార్థప్రపా:—

పూర్వశ్లోకమందుశోకము జీవనిమిత్తకము గాదని జెప్పి యీశ్లోక మందు దేహనిమిత్తకము గూడ గాదని జెప్పుచున్నాఁడు,

దేహాభిమానవంతుఁ డగు జీవునిదేహ మందెట్లు కౌమారయౌవనజరావస్థలు సంభవించుచున్నను, దేహ మొక్కటియే యగుచున్నదో యట్లే జీవుని కీదేహనాశానంతర మింకొక దేహము ప్రాప్తించుచుండును. కనుక నాత్మ యొక్కటియే యగును. అట్లగుటచే నెట్లు పుత్రునకు బాల్యము నశించి యౌవనము బ్రాప్తించినచో తండ్రి శోకింపడో యటులే ధీరుఁ డీదేహనాశానంతర మింకొక దేహము ప్రాప్తించినను దుఃఖింపడు.

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ము. కావుననే యాత్మ యవిక్రియమగుటచే నిత్యమైయుండ శ్రుతిస్మృతియుక్తులచే **నాత్మ** నిత్యమని దెలిసిన ధీరుడు మోహమును బొందనేరఁడు. ॥౧౩॥

నీలకంఠీయము :—

"ఇష్టమగు దేహముయొక్క వియోగమువలన శోకముజనించునుగాదా?" యను నాశంకకు సమాధానముగ "దేహినోఽస్మిన్యథాదేహే" అనుశ్లోకమును చెప్పుచుండెను. "దేహినః, దేహౌ స్థూలసూక్ష్మౌ విద్యేతేఽస్యేతి" స్థూలసూక్ష్మ దేహములుగల చిదాత్మ దేహి యనఁబడును. అట్టిజీవునకేతీరున స్థూలశరీరమున కౌమారాద్యవస్థలయందు దేహభేదమున్నను "నేనొకడనే పూర్వమునందు బాలుడను, ఇప్పుడు వృద్ధుడను" అను యభేదప్రత్యయమువలన బాల్యాద్యవస్థలయందుండు నాత్మ కభేదము, బాలాది శరీరముకంటె భేదము సిద్ధించుచున్నదో అదేతీరున "వ్యావృత్తేభ్యోఽనువృత్తం భిన్నం కుసుమేభ్యస్సూత్రమివ" పరస్పరభిన్నములగు కుసుమములయందనువృత్తమగు సూత్రము (దారము) కుసుమములకన్న భిన్నమగునటుల "దేహాంతరప్రాప్తిః" స్థూలశరీరముకన్న వేఱగునట్టియు, స్థూలశరీరానుకారులగునట్టి లింగదేహములాత్మకు సంభవించును. అనగా ఒక్కటగు స్థూలదేహము కౌమారాద్యవస్థాభేదముచే ననేకములైనటుల (ముక్త్యవస్థాపర్యంతము) నిత్యమగు లింగదేహముగూడ (ప్రాణుల కర్మవైచిత్ర్యమున సుర, నర తిర్యగాద్యవస్థాభేదములచే ననేకవిధములగును. కాన, నుక్తన్యాయమున నవస్థాభేదములచే భిన్నమగునట్టియు, (పరస్పరవ్యావృత్తములగు) లింగదేహములయందనువృత్తమగు నాత్మ పరస్పరభిన్నమగు కుసుమములయందనువృత్తమగు సూత్రమువలె నొక్కటియే. కనుక శోకమోహాదుల కాశ్రయమగు లింగదేహముకంటె వేఱగు నీకిష్టవియోగమువలనఁ గలిగెడి శోకముగూడ న్యాయముకాదు. కనుకనే యీవిషయమునందు ధీరుడు మోహమునుబొందడు. పర్యవసితభావమేమి? దేహద్వయాభిమానముచే జనించునవి శోకమోహములు. అట్టిశోకమోహములు, దేహద్వయాభిమానమును బరిత్యజించిన ధీరుని బాధింపవు. కనుక; నీవుగూడ దేహద్వయాభిమానమును బరిత్యజించి ధీరుడవు కమ్మని యాశయము.

"గతాసూన్"-"నత్వేవాహం-నయమతఃపరం" అనుశ్లోకములయందు "గతాసూన్, వయం" అను బహువచన ముపాధిగతబహుత్వమునసరించి జెప్పఁబడెను. ఇట "దేహినః" అను నేకవచనమాత్మాభేదాభిప్రాయకము. ఈవిషయమునే "యథాహ్యయం జ్యోతిరాత్మా వివస్వానపో భిన్నా బహుధైకోఽనుగచ్ఛన్। ఉపాధినా క్రియతే భేదరూపో దేవః క్షేత్రేష్వేవ మజోఽయమాత్మా" ఏతీరున జ్యోతిస్స్వరూపుడగు సూర్యుడు భిన్నములగు జలముల ననుసరించుచు ననేకవిధములుగ గన్పట్టునో యదేరీతిగ నొక్కడగు నాత్మగూడ ననేకములగు స్థూలసూక్ష్మదేహరూపోపాధులననుసరించుచు నుపాధులచే భిన్నుడుగ జేయబడును. అనియు, "ఏకో దేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా" సర్వభూతములయందు నిగూఢమైనట్టియు, సర్వవ్యాపియగునట్టియు, సర్వభూతాంతరాత్మయగునాత్మ యొక్కడే అనియు యీశ్రుతి యాత్మ కేకత్వమును జెప్పుచున్నది. ఏకత్వమువలన నాత్మకు విభుత్వము సిద్ధించుచున్నది. అందువలన ననిత్యములును, అవిభువులును నగు శరీరాదుల కాత్మత్వము సంభవింపనేరదని చార్వాకాది మతములు నిరస్తములు. ॥౧౩॥

గీ॥ మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ! శీతోష్ణసుఖదుఃఖదాః ।
ఆగమాపాయినో౽నిత్యా స్తాం స్తితిక్షస్వ భారత! ॥ ॥౧౪॥

పదవిభాగము :—

మాత్రాస్పర్శాః—తు—కౌన్తేయ—శీతోష్ణసుఖదుఃఖదాః—ఆగమపాయినః—అనిత్యాః—తాన్—తితిక్షస్వ—భారత! ॥ ॥౧౪॥

ప్రతిపదార్థము :—

హే కౌన్తేయ!=ఓయర్జున!; మాత్రాస్పర్శాస్తు=(మీయన్తే ఆభిశ్శబ్దాదయ ఇతి మాత్రాః) త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణము లనెడి యింద్రియముల యొక్క; స్పర్శాః=శబ్దస్పర్శరూపరసగంధములతో గల సంయోగాది సంబంధములు; శీతోష్ణసుఖదుఃఖదాః=శీత=శీతమును; ఉష్ణ=ఉష్ణమును; సుఖదుఃఖదాః=సుఖదుఃఖములను యిచ్చునవి; లేక, మాత్రాస్పర్శాః=మాత్రా=ఇంద్రియములు; స్పర్శాః=శబ్దాదివిషయములు; శీతోష్ణసుఖదుఃఖదాః=ఒకప్పుడు శీతమువలనసుఖమును, ఒకప్పుడు శీతమువలనదుఃఖమును, ఒకప్పుడు ఉష్ణమువలనసుఖమును, ఒకప్పుడు ఉష్ణమువలనదుఃఖమును యిచ్చునవి; తే=ఆ మాత్రాస్పర్శలు; ఆగమాపాయినః=వచ్చిపోవుస్వభావముగలవికనుక; అనిత్యాః= అనిత్యములు; అతః=(ఈపదమధ్యాహార్యము) ఈహేతువువలన; తాన్=ఆశీతోష్ణాదులను; తితిక్షస్వ=సహింపుము. ॥౧౪॥

శాంకరభాష్యమ్ :—

యద్యప్యాత్మవినాశనిమిత్తో మోహో న సంభవతి నిత్య ఆత్మేతి విజానతస్తథాపి శీతోష్ణసుఖదుఃఖప్రాప్తినిమిత్తో మోహో లౌకికో దృశ్యతే సుఖవియోగనిమిత్తో దుఃఖసంయోగనిమిత్తశ్చ శోక ఇత్యేత దర్జునస్య వచన మాశంక్యాహ:—మాత్రాస్పర్శా ఇతి । మాత్రా ఆభి ర్మీయన్తే శబ్దాదయ ఇతి శ్రోత్రాదీ నీంద్రియాణి మాత్రాణాం స్పర్శా శ్శబ్దాదిభి స్సంయోగాస్తే శీతోష్ణసుఖదుఃఖదా శ్శీత ముష్ణం సుఖం దుఃఖం చ ప్రయచ్ఛంతీతి ।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

శ్రుతిస్మృత్యాదులవలనను, అనుమానప్రమాణమువలనను ఆత్మ నిత్యమని తెలిసినవానికి యాత్మ నాశప్రసక్తివలనఁగలుగు శోకమోహములు సంభవింపనేరవు. కాని

—♦ ౨వ అధ్యాయము - ౧౪వ శ్లోకవ్యాఖ్యావిశేషములు ♦—

మధుసూధనసరస్వతీయము ♦—

“బుద్ధి సుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్న ధర్మాధర్మసంస్కార రూపవిశేషగుణములు గలవియై ప్రతిదేహమునందు వేఱు వేఱుగ గనబడుచున్నవి గాన నాత్మలు శరీరమున కొక్కొకటి చొప్పున వేర్వేరుగ

శాంకరభాష్యమ్ :—

అథవా స్పృశ్యన్త ఇతి స్పర్శా విషయా శ్శబ్దాదయః, మాత్రా శ్చ స్పర్శా శ్చ శీతోష్ణసుఖదుఃఖదా శ్శీతం కదాచి త్సుఖం కదాచి ద్దుఃఖం తథోఽష్ణ మప్యనియత రూపం సుఖదుఃఖే పున ర్నియతరూపే యతో న వ్యభిచరతోఽత స్తాభ్యాం పృథక్శీతోష్ణయో ర్గ్రహణమ్। యస్మా త్తే మాత్రాస్పర్శాదయ ఆగమాపాయిన ఆగమాపాయశీలా స్తస్మా దనిత్యా అత స్తా న్శీతోష్ణాదీం స్తితీక్షస్వ ప్రసహస్వ తేషు హర్షం విషాదం చ మాకార్షీ రిత్యర్థః ॥ ॥౧౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—
శీతోష్ణములప్రాప్తిచేతను, శీతకాలమునందు శీతమువలన దుఃఖప్రాప్తియు, వేసవియందు శీతమువలన సుఖప్రాప్తియు, శీతకాలమునం దుష్ణమువలన సుఖప్రాప్తియు, వేసవియం దుష్ణమువలన దుఃఖప్రాప్తియు వానివలనఁగలుగు లౌకికమోహము, సుఖవియోగమువల

నుండును. ఆత్మనిత్యము, విభువు నగుగాక. ఆవిషయమున మాకెట్టి వివాదయులేదు. కాని సర్వశరీరముల యందు నొక్కటియే యాత్మ యుండుననుటను సహింపము'' అని వైశేషికులందురు. ఈపక్షమునే తార్కికులు, (గౌతమీయులు) పూర్వమీమాంసకులుగూడ నాశ్రయించిరి. సాంఖ్యమతమునగూడ కొద్దిమార్పున్నను యాత్మ గుణముకలదనుటయందు, ప్రతిశరీరమునందు, వేర్వేరుగ నుండుననుటయందును పైమతములతో నామతమేకీభవించును. ఆత్మ సర్వశరీరములయందు యొక్కటియే యన్నచో నొకడు సుఖ మనుభవించిన నందరు సుఖమనుభవింపవలయుననియు, నొకడు దుఃఖిమనుభవించిన నందరు దుఃఖమనుభవింప వలయు ననుయాపత్తి సంభవించెడిని. కాన: ప్రతిశరీరమందుండాత్మలు వేఱనిన నట్టి సుఖదుఃఖ సాంకర్యము సంభవింపదు. అందువలన ప్రతిశరీరమందాత్మలు వేఱులని పై వైశేషికాదుల యాశయము. కాన: "భీష్మాదులకంటె భిన్నుడనైన నేను నిత్యుడనైనను, విభువునైనను నాకు సుఖదుఃఖసంబంధముండును. కనుక భీష్మాదుల శరీరములు నశించినచో సుఖవియోగము, దుఃఖసంయోగము నాకు సంభవించును. వాటి వలన బాధింపించు శోకమోహములను నేనెట్లు విడువగల'' నను యర్జునాభిప్రాయ మాశంకించుకొని లింగ శరీరవివేకముకొఱకీశ్లోకమును జెప్పుచుండెను.

"మీయన్తే ఆభి ర్విషయా ఇతిమాత్రాః'', వీటిచే విషయములు బరిచ్ఛిన్నములగును గాన నింద్రియములు మాత్రలనఁబడును. వాటికి శబ్దాదులతోనగు సంయోగాది సంబంధములుగాని, లేక నట్టి యింద్రియములద్వారా బయలువెడలెడి విషయాకారమగు నంతఃకరణపరిణామరూపములగు వృత్తులుగాని స్పర్శలనఁ బడును. అవి "ఆగమాపాయినః'' (ఇది షష్ఠ్యంతము) ఉత్పత్తివినాశములు గల యంతఃకరణమునకే "శీతోష్ణసుఖదుఃఖదాః'' శీతోష్ణములద్వారా సుఖదుఃఖముల నిచ్చునవి. కాని: నిత్యుడు, విభువునగునాత్మకు సుఖదుఃఖములను గలిగింపవు. ఎట్లన? విమర్శించుచో (ధర్మి సత్త్వమననుసరించియే ధర్మమునకు సత్త్వము గన్పట్టుటవలనను, ధర్మిసత్త్వము లేనిచో ధర్మమునకు సత్వము గన్పట్టుటలేనందునను, ధర్మికంటె ధర్మము వేఱు కానందున) ధర్మమునకును ధర్మికిని మఱొకసంబంధము జెప్పుటకు వీలులేదు. కాన: నభేదసంబంధ

శాంకరభాష్య తత్త్వబోధిని:—

నగలుగు శోకము, దుఃఖసంయోగమువలన ప్రాప్తించు శోకము ప్రత్యక్షమే కదా యెన దవా? ఓయర్జున! కుంతీపుత్ర! భరతాన్వయ సంభూత! త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణముల నెడి యింద్రియములకు శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములతోఁగల సంబంధమువల న శీతోష్ణసుఖదుఃఖములు ప్రాప్తించును. (లేక, త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములను నింద్రియములవలనను, శబ్దస్పర్శరూపరసగంధములను విషయములవలనను శీతోష్ణసుఖదుఃఖ ములు ప్రాప్తించును) విషయేంద్రియములవలన శీతోష్ణములు ప్రాప్తించునని చెప్పుటచే

మునే చెప్పనగును. అనగా: ఘటసత్త్వము ననుసరించియే ఘటత్వమునకు సత్త్వము గన్పట్టుటవలనను ఘట సత్త్వములేనిచో ఘటత్వమునకు సత్త్వము కన్పట్టుటలేనందునను ఘటఘటత్వముల యాథార్థ్యమును విమ ర్శించుచో ఘటత్వ మనునది ఘటముకన్న వేఱలేనందున ఘటఘటత్వముల కభేదము సంబంధము. అనిత్య మగు ఘటమునందభేదముచే నంతర్భావము నొందిన ఘటత్వముకూడ ఘటముతోఁబాటునశించును. దీని వలన పర్యవసితమేమి? అనిత్యమగువస్తు వనిత్యధర్మమున కాశ్రయమగును. అట్లే నిత్యమగునది నిత్యధర్మముల కాశ్రయమగును. కావున నిత్యమగు నాత్మ యనిత్యమగు సుఖదుఃఖాది గుణముల కాశ్రయము కానేరదు. కనుకనే వాని ననుభవించుట యనుక్రియయు నాత్మకు పొసగదు. అందువలననే యాత్మ నిర్గుణము. నిష్క్రి యమునగును. కనుకనే ఆత్మకుశీతోష్ణాదిద్వారా విషయేంద్రియసంబంధములు సుఖదుఃఖములనిచ్చునవికావు.

మఱియు సాక్ష్యము (జ్ఞేయము) సాక్షి (జ్ఞాత) ధర్మము కానేరదు. అనగాఁ దెలియబడు ఘటాదికము దెలిసికొను యాత్మధర్మము కానేరదని యాశయము. కాన: జ్ఞేయములగు సుఖదుఃఖాదులు జ్ఞాతయగు నాత్మయందుండు ధర్మములు కావు. కనుక సుఖదుఃఖాదుల కాశ్రయ మంతఃకరణము. అట్టి యంతఃకరణము ప్రతిదేహమందును భిన్నము. అట్టి యంతఃకరణభేదము నాశ్రయించి వైశేషికాదుల చేఁ జెప్పఁబడిన బుద్ధిసుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నధర్మాధర్మభావనాఖ్యసంస్కారవైచిత్ర్య ముపపన్నమగు చుండ సద్రూపముచేతను, స్ఫురణ(ప్రకాశ)చేతను, సర్వత్ర నేకరూపముగ భాసించుచున్నట్టియు, నిర్వికా రుడు, సర్వావభాసకుడు నగు యాత్మ ప్రతిదేహమందు వేఱని జెప్పుట నిర్యుక్తికము.

సుఖదుఃఖాదులను గూర్చి యాత్మ యుపాదానకారణము. కార్య ముపాదానకారణనిష్ఠమగుటం జేసి సుఖదుఃఖాశ్రయత్వ మాత్మకు దప్పదు. అట్టి సుఖదుఃఖాదుల వైచిత్ర్యమును బట్టి యాత్మ లనేకము లనక తప్పదు’’ అని శంకింపవలదు.

ఏలన? వైశేషికులు మనస్సునకు సుఖదుఃఖాదినిమిత్తకారణత్వమును మాత్రమే యంగీకరించియే యుండిరి. మే మన్ననో యుపాదానత్వ మంగీకరించితిమి. కాన: నుభయులము సుఖదుఃఖకామనాదులను గూర్చి మనస్సు కారణమే యని యొప్పుకొనియుంటిమి. ఇఁక వివాద మెచ్చటనిన? మనస్సు సుఖదుః ఖాదులను గూర్చి యుపాదానకారణ మగునా కాదా? యను సంశయము మాత్ర ముభయులకు వివాదాం శము. సుఖదుఃఖాదికారణత్వము మనస్సున కుభయుల మంగీకరించినపుడు ముఖ్య మగు నుపాదానకారణ త్వమును వైశేషికులుగూడ యంగీకరించుట న్యాయము. అట్లంగీకరించినచో “కామ, స్సంకల్పో, విచికిత్సా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

తనే తద్ద్వారమున సుఖదుఃఖములు ప్రాప్తించుచుండ శీతోష్ణములకంటె వేరుగ సుఖదుఃఖములను వేఱుగా నేల చెప్పవలయునని శంకింపరాదు. శీత మొకానొకప్పుడు సుఖమును, నొకప్పుడు దుఃఖమును, ఉష్ణము మొకప్పుడు సుఖమును, నొకప్పుడుదుఃఖమును గలుగఁజేయుటచే ననియతరూపములగుచున్నవి. సుఖదుఃఖము లెల్లపుడు నియతములేయని సూచించుటకుఁ గాను శీతోష్ణములకన్న వేఱుగ సుఖదుఃఖములు జెప్పఁబడెను.

శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములకంటె వేఱుగ శీతోష్ణముల నెందులకీగీతయందుఁజెప్పిననిన? విషయము లధ్యాత్మమగు ననుకూలశీతమునుగాని, అనుకూలమగు యుష్ణమునుగాని సంపాదించి సుఖమునిచ్చును. ప్రతికూలమగు నుష్ణమునుగాని ప్రతికూలమగు శీతమునుగాని సంపాదించి దుఃఖమును గలుగజేయునని సూచించుటకు విషయములకంటె వేఱుగ శీతోష్ణములు జెప్పఁబడెనని గ్రహింపనగును.

విషయేంద్రియసంయోగ మాత్మయందు నియతము. అట్టి నియతమగు విషయేంద్రియసంయోగమువలన శీతోష్ణసుఖదుఃఖములు నియతములు. అట్టి నియత శీతో

శ్రద్ధా,౽-శ్రద్ధా, ధృతి, రధృతి, హ్రీ, ధీ, ర్భీ రిత్యేతత్సర్వం మన ఏవ'' కామసంకల్పము మనస్సే యని యభేదనిర్దేశద్వారమున కామసుఖదుఃఖాదికమును గూర్చి యుపాదానము మనస్సే యని బోధించుచున్న శ్రుతి కూడ యనుకూల మగును. కనుక సుఖాదుల కుపాదానకారణము మనస్సు. అందువలన సుఖాదుల కాశ్రయము మనస్సు యగును. అట్టి మనస్సులు ప్రతిదేహమందును వేఱగుటచే సుఖదుఃఖాదివైచిత్ర్య ముపపన్నమగు చుండ శ్రుతిప్రతిపాదితస్వప్రకాశానందాత్మక మగు నాత్మకు కామాద్యాశ్రయత్వము సంభవింపదు. కావున వైశేషికాదులు భ్రమచేతనే యాత్మకు వికారిత్వమును, భేదమును యంగీకరించిరి.

అంతఃకరణ ముత్పత్తివినాశశాలి యగుటవలనను, దృశ్యమగుటవలనను, జడమగుటవలనను దృగ్రూప మగు నీకంటె వేరు. అట్టి యంతఃకరణమందు సుఖదుఃఖాదిజనకము లగు మాత్రాస్పర్శములు గూడ ననిత్యములు. కాన: నత్యంతస్థిరమగు నీకంటె వేరును, వికారియు నగు నంతఃకరణమును సుఖదుఃఖాదుల నిచ్చునట్టియు భీష్మాదిసంయోగవియోగరూపములు నగు మాత్రాస్పర్శలను సహింపుము. అనగా నీమాత్రాస్పర్శాదులు నాకేమియు హానిచేయునవి కావని వివేకబుద్ధితో నుపేక్షింపుము. దుఃఖమున కాశ్రయ మగు నంతఃకరణయొక్క తాదాత్మ్యాధ్యాసముచే నాత్మను దుఃఖము కలదానిగా దలిసికొనవలదని యాశయము. "కౌన్తేయ!, భారత" అను సంబోధనంబులచే నుభయకులవిశుద్ధుడ వగు నీ కజ్ఞానంబు దగ దని సూచింపఁబడెను.

శంకరానందీయము:—

ప్రత్యక్షా, నుమాన, శ్రుతి, స్మృతులచే త్వం పదలక్ష్యార్థమగు నాత్మ నిత్యమేయని నేనెరుంగుదును. అయినను భీష్మాదపద వాచ్యార్థములు మరణించుచుండ తద్వియోగమువలన జనించెడి దుఃఖము

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ష్ణసుఖదుఃఖములవలన హర్షవిషాదములు నియతముగ బ్రాప్తించుచునేయుండునని శంకింపరాదు.

విషయేంద్రియసంయోగము లాగమాపాయులు. కావున నవి యనిత్యములు. కాన: ననిత్యములగు విషయేంద్రియసంయోగాదులవలనఁ బ్రాప్తించు శీతోష్ణసుఖదుఃఖములను సహింపుము. అనఁగా శీతోష్ణములవలన సుఖము ప్రాప్తించునపుడు హర్షమును గాని, దుఃఖము ప్రాప్తించునపుడు విషాదమునుగాని పొందకుము. అనఁగా "అశోచ్యా నన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే। గతాసూ నగతాసూంశ్చ నానుశోచన్తి పండి

సహించుటకు శక్యము కాదు. అను నాశయము గలవానినిగ నర్జునుని యూహించి బ్రహ్మవేత్త లనాత్మ విషయకదుఃఖానుసంధానముఁ జేయఁదగదు. మరేమనిన? శరీరాంతరానుసరణచే ప్రారబ్ధకర్మవశము వలన ప్రాప్త మగు నాధ్యాత్మికాధిభౌతికాధిదైవికరూపంబగు త్రివిధదుఃఖములను సహించి తీవ్రమగు ముముక్షచే నెల్లపుడు బ్రహ్మానుసంధానమునే జేయవలయునని ఈశ్లోకమును చెప్పుచుండెను. "చక్షురాదిజ్ఞానేంద్రియై స్సామాన్యేన మీయంత ఇతి మాత్రాః। వాగాద్యుభయేంద్రియై స్పృశ్యంతే గృహ్యంత ఇతి స్పర్శాః। శబ్దాదయో భోగ్యపదార్థాః" చక్షురాదీంద్రియములచే సామాన్యముగ పరిచ్ఛేద్యము లగు (కొలువబడు) నవి మాత్రము లనఁబడును. వాక్పాదపాణిపాయూపస్థాదులచే గ్రహించబడునవి స్పర్శము లనఁబడును. ఇవియే శబ్దస్పర్శరూపరసగంధము లనెడి భోగ్యపదార్థములు. ఇవి స్వయముగ శీతోష్ణముల వలె సుఖదుః ఖముల నిచ్చునవి. శీతోష్ణము లనుకూలములై యేతీరున సుఖమును, ప్రతికూలములై దుఃఖము నొసంగునో యావిధముననే శబ్దాదులు గూడ యనుకూలములై సుఖమును, ప్రతికూలములై దుఃఖము నొసంగు నని యర్థము. లేక శబ్దాదులు ప్రతికూలము, ననుకూలము నగునట్టి శీతమునుగాని, యుష్ణమునుగాని శరీరము నను సరించి పుట్టించి తద్ద్వారమున గాని సాక్షాత్తుగగాని సుఖదుఃఖముల నొసంగును. గాన శబ్దాదులు శీతోష్ణసు ఖదుఃఖదము లని చెప్పనొప్పును.

"విషయేంద్రియసంయోగము నిత్య మగుటంజేసి తన్నిమిత్తకము లగు సుఖదుఃఖములు నిత్యమగు చుండ నాత్మవేత్తకు నట్టి సుఖదుఃఖానుసంధానమును విడచి బ్రహ్మానుసంధాన మెటుల సిద్ధించు"నను యాశంకకు సమాధానముగ నీశ్లోకముయొక్క యుత్తరార్థము అనగా "ఆగమాపాయినోఽనిత్యాః" అని చెప్ప బడెను. ఆగమ మనగా నుత్పత్తి. అపాయ మనగ వినాశము. అట్టి యుత్పత్తివినాశములు కలవి శబ్దాదివిషయ ములు, అట్టి యనిత్యశబ్దాదివిషయజన్యసుఖదుఃఖములు శబ్దాదులవలె యనిత్యములు. అట్టిక్షణికములగు విషయ ములను తత్సంయోగములను సహింపుము.— "భాయాం రమత ఇతి తస్య సంబుద్ధిః హేభారత" బ్రహ్మ విద్యయందు క్రీడించునట్టి ఓయర్జునా! ముముక్షు వగు నిత్యసుఖార్థికి ప్రారబ్ధకర్మవశమున బ్రాప్తమగు సుఖదుఃఖాదులను సహించుట యవశ్యకర్తవ్యము. కాన నీ వట్టి సుఖదుఃఖాదులను సహింపుము. అటుల సహించిన వేదాంతశ్రవణము, అట్టి శ్రవణమువలన జనించెడి అపరోక్షానుభూతి, దత్ఫలమగు మోక్షమును సిద్ధించును. ముముక్షువుకు బ్రాప్తమగు సుఖదుఃఖములను ప్రతిక్రియాచింతావిషాదములు లేకుండగ సహిం చుటయే యుక్తమధర్మము. ఈవిషయమునే "వృక్ష ఇవ తిష్ఠాసే ఛిద్యమానో న కుప్యేత నకంప్యేత। ఉప ల ఇవ తిష్ఠాసే ఛిద్యమానో న కుప్యేత నకంప్యేత" ఛేదింపఁబడుచున్నను వృక్షమువలె, రాయివలె నుండ వలెను. కోపమునుఁ బొందవలదు. కంపింపఁవలదు. అని శ్రుతి బోధించుచున్నది. ఉత్పత్తివినాశములు

శాంకరభాష్యతత్త్వబోధిని :—

త్వా" అను చోట నెట్టి వాఁడు విద్యాధికారియని సూచింపఁబడెనో. అట్టి వానికి "తితిక్షు స్సమాహితో భూత్వా" అను శ్రుతివలన బోధింపఁబడు దితిక్షను (శీతోష్ణాది ద్వంద్వసహనమును) నీవుబొందుము. శీతోష్ణాది ద్వంద్వసహనములేనివాఁడు జ్ఞాని కానేరఁడు.

ఈశ్లోకమున "కౌన్తేయ!" "భారత!" అని రెండు సంబోధనలు గలవు. వాని వలన మాతృవంశమువలనను, పితృవంశమువలనను పరిశుద్ధమైనవాఁడే విద్యాధికారియని సూచితమగుచున్నది. ॥౧౪॥

గల వగుటంజేసి దేహేంద్రియాదులు శబ్ద, స్పర్శ, రూప, రసగంధములు అనిత్యములు. ఉత్పత్తివినాశములకు సాక్షియగుటంజేసి ఆత్మ నిత్యము. ఇట్లనుమానప్రమాణముచే దేహేంద్రియశబ్దాదులకు యనిత్యత్వము, వాట్లకు సాక్షియగు నాత్మకు నిత్యత్వము యీశ్లోకమునందు సూచిత మయ్యెను.

పరమార్థప్రపా :—

నేను భీష్మద్రోణాదులను గూర్చి దుఃఖించను. మఱియును వారి తద్వియోగము వల్ల జనించెడిదుఃఖముకలవాఁడనైతిని. అను యభిప్రాయమునుఁ దొలగించుట కీశ్లోకమును ప్రారంభించెను. పుత్రులు, పౌత్రులు మొదలగు విషయములు దేహార్థము సంపాదింపబడును. కాన దేహము సర్వోత్కృష్టమగు విషయము. ఇట్టి దేహమును గూడ వీరులు రణము నందు తృణీకరింతురు. అట్టి దేహమునే తృణీకరించుచుండ శీతోష్ణాదితుల్య మగు క్షణభంగురమైనట్టి సుహృద్వియోగమును తృణీకరించుట యాశ్చర్యమా? కాన, "హే భారత" భరతవంశోత్పన్నుఁడవగు నీవు వీరుఁడవు. అందువలన నిట్టి బంధువియోగజన్యమగు దుఃఖమును సహింపు మని యాశయము.

నీలకంఠీయము :—

"ఆత్మ లింగశరీరముకంటె వేరైనను" అహం దుఃఖీ" (నేను దుఃఖవంతుఁడను) అను యనుభవమువలన నాత్మ దుఃఖాదిధర్మముల కాశ్రయమే యగును. కనుకనే భీష్మాదిబంధువర్గము నశించినచో నాకు దుఃఖము ప్రాప్తించక తప్పదు" అను నాశంకమీద నీశ్లోకమును జెప్పుచున్నాఁడు "మీయంతేఅభిరితి మాత్రాః ఇంద్రియప్రవృత్తయః" వీటిచే విషయములు బరిచ్ఛిన్నము లగును. కాన మాత్రలనగ నింద్రియప్రవృత్తులు. లేక, కాశీతకీ బ్రాహ్మణప్రసిద్ధము లగు నింద్రియవిషయరూపములు నగు వాగాదులగు పది ప్రజ్ఞామాత్రములు, నామాదులగు పదిభూతమాత్రములు మాత్రాశబ్దముచేఁ జెప్పఁబడును. వాటియొక్క "స్పర్శాః" పరస్పరము విషయవిషయిభావముతో నైన సంబంధములు "మాత్రాస్పర్శాః" అనంబడును.

లేక, "మాత్రా, స్పర్శాః" అని వ్యస్తపదములు, మాత్రాసహ ప్రమాత (జీవుని) తో నైన స్పర్శాః" విషయేంద్రియసంబంధములు, ఇవి "శీతోష్ణసుఖదుఃఖదాః" శీతోష్ణములవలె నుత్పత్తినాశములు కలవియై యనిత్యములైవాటివలెనె సుఖదుఃఖముల నిచ్చునవి. కాన: వాటిని సహింపు మనియర్థము. "కౌన్తేయ, భారత" అను సంబోధనములచే "నుత్తమవంశ్యుండ వగు నీయెడ ధైర్యము నవలంబింపఁదగు" నని సూచితమైనది.

ప్రమాతృ (జీవ)త్వము సుషుప్త్యవస్థయందును, సమాధ్యవస్థయందును, గ్రహావేశసమయమునందును, భాసించకపోవుటచేతను, జాగ్రత్స్వప్నావస్థలయందు భాసించుచుండుటచేతను కాదాచి

గీ॥　యం హి న వ్యథయం త్యేతే పురుషం పురుషర్షభ!
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే　॥౧౫॥

పదవిభాగము :—

యం—హి—న—వ్యథయన్తి—ఏతే—పురుషం—పురుషర్షభ!—సమదుఃఖసుఖం—ధీరం—సః—అమృతత్వాయ—కల్పతే　॥౧౫॥

ప్రతిపదార్థము :—

హేపురుషర్షభ!=ఓ పురుషశ్రేష్ఠుండవగునర్జునుఁడా! ; ఏతే=ఈ శీతోష్ణసుఖదుఃఖములు; సమదుఃఖసుఖం=సమ=సమానమగు, దుఃఖసుఖం=దుఃఖసుఖములుగల, (అనగా సుఖదుఃఖములు ప్రాప్తించునపుడు హర్షవిషాదములు లేనట్టి ;) యం హి=ఏ; ధీరం=బుద్ధిమంతుఁడగు; పురుషం=పురుషుని; నవ్యథయన్తి=చలింపఁజేయవో; సః=ఆపురుషుడు; అమృతత్వాయ=మోక్షముకొఱకు; కల్పతే=సమర్థుఁడగును.　॥౧౫॥

శాంకరభాష్యమ్ :—

శీతోష్ణాదీ న్సహతః కిం స్యా దితి శృణు:—యం హీతి। యం హి పురుషం సమదుఃఖసుఖం సమే దుఃఖసుఖే యస్య తం సమదుఃఖసుఖం సుఖదుఃఖప్రాప్తౌ హర్షవిషాదరహితం ధీరం ధీమంతం న వ్యథయన్తి న చాలయన్తి నిత్యాత్మదర్శనా దేతే యథోక్తా శ్శీతోష్ణాదయ స్స నిత్యాత్మదర్శననిష్ఠో ద్వన్ద్వసహిష్ణు రమృతత్వాయ అమృతభావాయ మోక్షాయ కల్పతే సమర్థో భవతి　॥౧౫॥

త్వము. గాన యాత్మయందు ప్రతీయమానమైనను, రజ్జుసర్పమువలె నాప్రమాతృత్వము మిథ్యాస్వరూపము. కనుకనే యది యాత్మధర్మము కానేరదు. అనగా: ఏది దేనియందొకప్పు డభిన్నముగా భాసించి, యొకప్పుడు భాసింపకుండునో యది దానియందు, రజ్జువునందు సర్పమువలె నధ్యస్తమై యుండును. కనుక: ప్రత్యక్కు (ఆత్మ) యందు ప్రమాత (జీవుఁడు) జాగ్రత్స్వప్నములయందు భాసించుచుండుటవలనను, సుషుప్త్యాదులయందు బ్రత్యగభిన్నముగ భాసించకపోవుటచేతను, రజ్జువునందు సర్పమువలె బ్రత్యగాత్మయందు బ్రమాత యధ్యస్తుఁడు. రజ్జువునం దధ్యస్తమగు సర్పమువలె బ్రత్యగాత్మయం దధ్యస్తమగు ప్రమాత గూడ మిథ్యయగును. కనుక సత్యమగు రజ్జువునకును, మిథ్యాభూతమగు సర్పమునకును వాస్తవసంబంధము లేనట్లు, సత్యమగు బ్రత్యగాత్మకు, మిథ్యయగు ప్రమాతకు వాస్తవసంబంధము లేదు. కాన: బ్రమాతృధర్మములగు దుఃఖాదులు బ్రత్యగాత్మయందెట్లు సంభవించును? సంభవింప వని యాశయము.

ఆత్మయందు దుఃఖాదులు సంభవింపనిచో "అహం దుఃఖీ" (నేను దుఃఖవంతుఁడ)నను యనుభవ మెట్లు పొసగు ననిన: "కామ స్సంకల్పో విచికిత్సా శ్రద్ధాఽశ్రద్ధా ధృతి రధృతి ర్హ్రీ ర్ధీ ర్భీ రిత్యేత త్సర్వం మన ఏవ" అను శ్రుతివలన దుఃఖాదుల కుపాదానకారణము మనస్సు. కనుకనే దుఃఖాదులు మనోధర్మములు. తాదృశదుఃఖాద్యాశ్రయీభూతమనోరూపోపాధితాదాత్మ్యాధ్యాసచేనాత్మయందు దుఃఖిత్వాదిభ్రాంతి కలుగును. కాని వాస్తవముగ దుఃఖాదు లాత్మధర్మములు కావు. కాన నిష్టజనవియోగమువలన గలిగెడి దుఃఖాదులను సహింపు మని భావము.　॥౧౪॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

శీతోష్ణాది ద్వంద్వసహనరూప తితిక్ష యనునది యాత్మజ్ఞానాధికారసంపాదనమునకు హేతువులగు శమదమాదులలో నొకటి. అట్టి తితిక్షామాత్రమున నేమి పురుషార్థ లాభమగుననిన?

—:౨వ అధ్యాయము—౧౫వ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

మధుసూదనసరస్వతీయము:—

అంతఃకరణము సుఖదుఃఖాదుల కాశ్రయమనినయెడల యట్టి అంతఃకరణమునకే కర్తృత్వభోక్తృత్వము లంగీకరింపవలయును. అట్లయిన, చేతనత్వముగూడ యట్టి యంతఃకరణమునకే యంగీకరింపవలయును. అట్లంగీకరించినచో నంతఃకరణముకంటె వ్యతిరిక్తమగునట్టియు, తద్భాసకమగునట్టియు భోక్త మరొకడు కల డనుటయందు ప్రమాణము లేమింజేసి యట్టిభోక్తకు నామమాత్రమునందు, అనగా నట్టిచేతనమునకు అంతఃకరణమనియా? ఆత్మయనియా? పేరిడవలెననిమాత్రము వివాదము కలిగెడిని.

అట్లు కాక నంతఃకరణముకంటె వేరుగ నాత్మయనునది యున్నదని యంగీకరించినచో కర్తృత్వభోక్తృత్వరూపసంబంధము లంతఃకరణమునకును, మోక్షమనునది యాత్మకును, సంభవింపవలసి వచ్చునని యర్జునుని యాశంకను తొలిగించుటకు శ్రీకృష్ణపరమాత్మ "యంహి నవ్యథయం త్యేతే" అనునది జెప్పుటకు మొదలిడెను.

"అత్రాయం పురుషః స్వయం జ్యోతిర్భవతి" అను శ్రుత్యుక్తప్రకారము స్వప్రకాశమగుటచే స్వతః ప్రసిద్ధమైనట్టియు, "సవా౽యం పురుషః సర్వాసుపూర్షు పురి శయో నైతేన కించనానావృతం నైతేన కించనా సంవృతం" అను శ్రుత్యుక్తప్రకారము శరీరరూపములగు సర్వపట్టణములందు నివసించి యుండుటచే పూర్ణుడైనట్టియు, "ఏష నిత్యో మహిమా బ్రాహ్మణస్య నకర్మణా వర్ధతే నో కనీయాన్" అను శ్రుతిచే వృద్ధికనీయస్త్వరూపములగు సుఖదుఃఖములయొక్క నిషేధములవలన నంతఃకరణపరిణామములగు సుఖదుఃఖాదుల ననాత్మధర్మములుగాను, భాస్యములుగాను సమానముగ తలచునట్టియు, "ధీరం, ధియం ఈరయతీతి" చిదాభాస (జీవ) ద్వారమున బుద్ధి తాదాత్మ్యాధ్యాసముచే బుద్ధిప్రేరకుడైనట్టియు (అనగా బుద్ధిసాక్షియగునట్టియు) నాత్మకు ఈచెప్పుటవలన "యతో మానాని సిద్ధ్యంతి జాగ్రదాది త్రయం తథా। భావాభావవిభాగశ్చ స బ్రహ్మాస్మీతి బోధ్యతే" అను స్మృత్యనుసారము బంధప్రసక్తి చూపబడెను. సుఖదుఃఖము లిచ్చునట్టి యింద్రియములు, శబ్దస్పర్శ రూపరసగంధములు ఏ కారణమువలన నాత్మ సర్వవికారావభాసకమగుటంజేసి వికారముల కయోగ్యమగుటచే నట్టిపురుషుని వ్యథపెట్టజాలవో యట్టిపురుషుడు స్వస్వరూపబ్రహ్మాత్మైక్యజ్ఞానముచే సర్వదుఃఖోపాదానమగు నాత్మాజ్ఞాననివృత్తిపూర్వకంబగు నిఖిలద్వైతశూన్యంబగు స్వప్రకాశపరమానందరూపమోక్షముకొరకు సమర్థుడగుచున్నాడు.

ఆత్మకు బంధము స్వాభావికమనినయెడల "ఆత్మా కర్త్రాదిరూపశ్చేన్మా కాంక్షీ స్తర్హి ముక్తతాం। నహిస్వభావో భావానాం వ్యావర్తే తౌష్ణ్యవద్రవేః" సూర్యునియొక్క స్వాభావికమగు నుష్ణత్వ మెన్నడును సూర్యునివిడువనటుల భావపదార్థములయొక్క స్వభావ మెన్నడు భావపదార్థమును విడువనేరదు. కాన నాత్మకు కర్తృత్వాదిరూపబంధము స్వాభావికమనిన నదియెన్నడు నాత్మను విడువనేరదు. కాన మోక్షము నెన్నడు కోరవలదను న్యాయానుసార మాత్మకు మోక్షమే లేకపోయెడిని.

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఎవనికి సుఖదుఃఖములు సమానములో ననగా: సుఖము ప్రాప్తించినపుడు హర్షమును, దుఃఖము ప్రాప్తించినపుడు విషాదమును నెవఁడు బొందఁడో (అనగా: శమదమాది సాధనసంపత్తి గలవాఁడో) ఎవడు ధీరుఁడో (ధీమంతుఁడో) (అనగా: నిత్యానిత్య

అందువలన నాత్మకు బంధము స్వాభావికము కాదు. బుద్ధ్యాద్యుపాధికృతము. ఈవిషయమునే "ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః" అను శ్రుతికూడ బోధించుచున్నది. అట్టి బుద్ధ్యాదికృతమగు బంధము ధర్మియగు నాత్మయుండినను నివృత్తము కావచ్చును. కాన నాత్మకు మోక్షముపపన్నమగును. అనగా నేది, తనధర్మము నన్యధర్మముగ భాసింపజేయునో యది యుపాధియనఁబడును. బుద్ధ్యాదులు స్వధర్మమగు దుఃఖాదుల నాత్మనిష్ఠముగ భాసింపజేయునుగాన బుద్ధ్యాదులుపాధులనఁబడును. అనగా తేలిన యాశయమేమి? స్ఫటికమునందు జపాకుసుమసాన్నిధ్యమువలన లౌహిత్యము (ఎరుపు) గాన్పించును. అది సత్యము కానేరదు. అదే తీరున బుద్ధ్యాదిసాన్నిధ్యమువలన నాత్మయందు బంధము భాసించుచుండును. అట్టిబంధము అసత్యము. కాన నట్టిబంధము స్వస్వరూపజ్ఞానముచే స్వరూపాజ్ఞాన తత్కార్యబుద్ధ్యాదులు నివృత్తము లగుచుండ, అట్టి బుద్ధ్యాదినిమిత్తకములగు సకలభ్రమలు నివృత్తములై ఏభాస్యసంబంధము లేనిదగుటచే శుద్ధము స్వప్రకాశపరమానందాత్మకమగుటచే పూర్ణమైనట్టియాత్మకు స్వతః కైవల్యము (మోక్షము) సంభవించునుగాన నెవరికి బంధమో వారికే మోక్షమనున్యాయ ముపపన్నమగును.

భాస్యమగు జగత్తునకు, భాసకమగు నాత్మకు నేకత్వము సంభవింపనేరనందున "నామ (పేరు) మాత్రమునందు వివాద" యనెడి పైయాశంకగూడ నిరస్తమైనది.

ఘటాదులవలె భాస్యమగుటఁజేసి దుఃఖముగలపదార్థము దనకంటె భిన్నమగుధానిచేత భాసించును. అను యనుమానప్రమాణమువలన భాస్యమగు యంతఃకరణాదులకు భాసకత్వము సంభవింపకపోవుటవలనను, నొకేవస్తువు కర్తయు, కర్మయు, కానందునను భాస్యత్వ భాసకత్వము లొకదానికి సంభవింపక పోవుటచేతను, భాస్యమగు నంతఃకరణాదులు భాసకములు కానేరవు. ఇఁక నాత్మయన్ననో "అహందుఃఖీ" అనెడి వృత్తిసహితాహంకారభాసకమగుటచే భాస్యకోటియందెన్నడును ప్రవేశింపనందున నెల్లప్పుడు భాసకమేగాని భాస్యము కానేరదు.

"నహి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాత్, ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః మహద్భూత మనంత మపారం విజ్ఞానఘన ఏవ, తదేత ద్బ్రహ్మా పూర్వ మనపర మనంతర మబాహ్య మయ మాత్మా బ్రహ్మసర్వానుభూః" ఇత్యాదిశ్రుతులు, విభుత్వ నిత్యత్వ స్వప్రకాశత్వ జ్ఞానరూపత్వము నాత్మకుఁ జెప్పుచున్నవి. ఈజెప్పుటవలన నవిద్యాస్వరూపమగు నుపాధికంటెభేద మాత్మకు సిద్ధించుచున్నది. అందుచే నసత్యోపాధి నిబంధనమగు బంధభ్రమ, సత్యమగు నాత్మయొక్క జ్ఞానమువలన నివృత్తమై మోక్షముసిద్ధించును. ఈశ్లోకమున "పురుషర్షభ!" అని యర్జునుని సంబోధించుటచే స్వప్రకాశచైతన్యరూపమగుటచే బురుషుడగుటఁజేసి పరమానందస్వరూపమగుటచే నాత్మకు ఋషభత్వము (సర్వద్వైతాపేక్షయా ఆత్మకుగలశ్రేష్ఠత్వము)ను గుర్తింపక దుఃఖించుచుంటివి. కాన: స్వరూపజ్ఞానమువలన నీవు శోకనివృత్తి సుకరము. అని సూచితమయ్యెను.

ఈశ్లోకమున "పురుషం" అని ఏకవచనముచే పురుషబహుత్వము నంగీకరించు సాంఖ్యపక్షము

శాంకరభాష్యతత్త్వబోధిని:—
వస్తువివేకము గలవాఁడో) వైరాగ్యాది గుణసంపత్తి గలవాఁడో అట్టివాఁడు త్వంపదార్థజ్ఞానము కలవాఁడు. అట్టి సాధనసంపన్నుఁడగు నా ద్వంద్వసహిష్ణువు "తత్త్వమసి" అను వాక్యార్థజ్ఞాననిష్ఠాద్వారమున మోక్షమునొందుటకు సమర్థుఁడగును. ॥౧౫॥

శంకరానందీయము:—

వివేక, వైరాగ్య, శమ, దమ, సంన్యాససహితంబగు తితిక్షయే (శీతోష్ణాది ద్వంద్వసహనమే) శ్రవణాదులకు సాధనమై శ్రవణాదులవలన జనించెడిజ్ఞానద్వారమున మోక్షఫలము నిచ్చునదని "యంహినవ్యథయన్త్యేతే" అను శ్లోకముచే జెప్పుచుండెను. సర్వదుఃఖసహనపూర్వకముగ నిరంతరము బ్రహ్మనిష్ఠుడై యెవఁడు మోక్షమును సంపాదించునో వాఁడు పురుషోత్తముఁడని సూచించుటకిట "హే పురుషర్షభ" అను సంబోధన ముపయోగింపఁబడెను.

"విషయగ్రహణేభ్యో ధియం రాతి నిగృహ్ణాతీతి ధీరః" శబ్దస్పర్శరూపరసగంధము లనెడివిషయములనుండి బుద్ధిని నిగ్రహించువాఁడు ధీరుఁడనఁబడును. సర్వదా ఆత్మనిష్ఠుఁడు. అట్టివాఁడు కనుక నేసమానమగు సుఖదుఃఖములుగలవాఁడు. (అనగా సుఖదుఃఖములు ప్రాప్తించినను యవికారియగు నాత్మస్వరూపమున నుండువాఁడు) లేక "సమే 'సమభావం బ్రహ్మభావం గమితే సుఖదుఃఖేయస్యతం" సుఖదుఃఖములను బ్రహ్మస్వరూపముగ నెఱిఁగినవాఁడు. అట్టి బ్రహ్మవేత్తయగు యేపురుషుని శీతోష్ణాదులు జ్ఞాననిష్ఠవలన జలింపఁజేయఁజాలవో, అట్టిపురుషుఁడు ఏబ్రహ్మముయొక్క అజ్ఞానమువలన మరణమును జన్మలను బొందుచుండెనో యమృతరూపమగు నాబ్రహ్మముయొక్క భావ(స్వరూప)మునొందుటకు సమర్థుఁడగుచున్నాఁడు,

శాంతో, దాంత, ఉపరత, స్తితిక్షు, స్సమాహితో, భూత్వాఽఽత్మన్యేవాత్మానం పశ్యతి అభయంవై బ్రహ్మ అభయం హివై బ్రహ్మ భవతి" అంతరింద్రియ నిగ్రహము, బహిరింద్రియ నిగ్రహము, సంన్యాసము, శీతోష్ణాదిద్వంద్వసహనము, చిత్తసమాధానము గలవాఁడాత్మయందే యాత్మను దెలిసికొనును. అట్టితీరున దెలిసికొని భయరహితమగు బ్రహ్మభావమును బొందును. అనగా మోక్షమును బొందుననుశ్రుతి ప్రసిద్ధిని సూచించుటకు "యంహి న వ్యథయన్త్యేతే" అనుచోట "హి"అనుశబ్ద ముపయోగింపఁబడెను.

నీలకంఠీయము:—

శీతోష్ణాదిద్వంద్వసహనరూపమగు తితిక్షవలన గలుగు ఫలము ప్రత్యక్షసిద్ధమే యని యీశ్లోకమున జెప్పుచున్నాఁడు. "యం" ఏ, అష్టాసు పూర్షు వసతీతి పురుషః తం పురుషం" అనగా "శ్లో॥ కర్మేన్ద్రియాణి ఖలు పంచ తథాపరాణి జ్ఞానేంద్రియాణి మన ఆది చతుష్టయంచ । ప్రాణాదిపంచక మథో వియదాదికంచ కామశ్చ కర్మచ తమః పుర మష్టమీపూః" పంచకర్మేంద్రియములు, (వాక్పాణిపాదపాయూపస్థలు) పంచ జ్ఞానేంద్రియములు, (త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములు) మనశ్చతుష్టయము, (మనోబుద్ధిచిత్తాహంకారములు) ప్రాణాదిపంచకము (ప్రాణాపానవ్యానోదానసమానములు) వియదాదిపంచకము, (పృథివ్యప్తేజోవాయ్వాకాశములు) కామము, కర్మ, మూలాజ్ఞానము అను నీయెనిమిది పురము లనఁబడును. వీటియందుండు డాత్మ పురుషుఁ డనంబడును. లేక, స్థూలదేహసూక్ష్మదేహములయందు పైన జెప్పిన వన్నియు నంతర్భావమును బొందును గాన నట్టి స్థూలసూక్ష్మదేహములకు గారణోపాధి యగు మూలావిద్య పురమనంబడును. దానియదుండు డాత్మ పురుషుఁ డనంబడును. ఇట్లనుటచే (గారణోపాధి యగు మూలావిద్యకంటె నాత్మ వేఱని జూపఁబడెను.) అట్టి పురుషుడు స్థూలసూక్ష్మకారణోపాధులయం దభిమానమును విడచినచో

గీ॥ నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః।
ఉభయో రపి దృష్టోఽంత స్త్వనయో స్తత్త్వదర్శిభిః ॥౧౬॥

పదవిభాగము :—

న--అసతః--విద్యతే--భావః--న--అభావః--విద్యతే--సతః--ఉభయోః--అపి--దృష్టః--అంతః--తు--అనయోః--తత్త్వదర్శిభిః ॥౧౬॥

ప్రతిపదార్థము :—

అసతః=మిథ్యాభూతమగు మూలావిద్యావిశిష్టశీతోష్ణాది రూపజగమునకు; భావః=సత్త్వము; నవిద్యతే=లేదు; సతః=సద్రూపమగు నాత్మకు; అభావః=అసత్త్వము; నవిద్యతే=లేదు; తత్త్వదర్శిభిః=("తత్" అను పదము సర్వనామము. సర్వము బ్రహ్మము. కాన: "తత్" అనుపదమునకు బ్రహ్మయర్థము) బ్రహ్మయాథాత్మ్యమును దెలిసిన జ్ఞానులచేతను; అనయోః=ఈ; ఉభయోరపి=ఆత్మానాత్మలయొక్క; (సదసత్తులయొక్క;) అంతః=నిశ్చయము; (సత్తు సత్తే, అసత్తు అసత్తే యనునిశ్చయము) దృష్టః=చూడఁబడెను.

శాంకరభాష్యమ్ :—

(1)ఇతశ్చ శోకమోహౌ వకృత్వా శీతోష్ణాదిసహనం యుక్తం యస్మాత్ :— నాసత ఇతి। నాసతోఽవిద్యమానస్య శీతోష్ణాదేః సకారణస్య న విద్యతే నాస్తి భావో భవన మస్తితా। నహి శీతోష్ణాది సకారణం ప్రమాణై ర్నిరూప్యమాణం వస్తు సంభవతి। వికారో హి సః। వికారశ్చ వ్యభిచరతి, యథాఘటాదిసంస్థానం చక్షుషా నిరూప్యమాణం

శాంకరభాష్యతత్త్వబోధినీ :—

(1) అధికారి విశేషమగు దితిక్షు (శీతోష్ణాదిద్వంద్వసహనము) యీచెప్పబోవు కారణమువలన నవశ్యకర్తవ్యము. ఎట్లనిన? మిథ్యాభూతమగు నవిద్య మొదలు శీతోష్ణముల వఱకునగు ప్రపంచమంతయు నసద్రూపము. (లేనిది) అనగా వస్తువుకానేరదు. నిర్వికారమగుటంజేసి యొకయాత్మమాత్ర మేకరూపము, నిత్యవస్తువు, సద్రూపము గాన నసద్రూ

వాఁడు స్థూలసూక్ష్మకారణోపాధులను విడచినవాఁ డగును. సమాధినిష్ఠుఁడగునట్టి పురుషునికి శీతోష్ణములు సుఖమును గాని, దుఃఖమును గాని కలుగజేయుటకు సమర్థములు గావు. కాన: "సమదుఃఖసుఖం" సమములగు సుఖదుఃఖములు కలవాఁ డగును అట్టి "ధీరః" ధ్యానయోగనిష్ఠుని "ఏతే" పూర్వోక్త వ్యాఖ్యానరీతిని త్రివిధము లగు మాత్రాస్పర్శములు జాగ్రదవస్థయందు గాని, స్వప్నావస్థయందుగాని, యసంప్రజ్ఞాత సమాధ్యవస్థయందుగాని "నవ్యథయన్తి" స్వాస్థ్యమునుండి ప్రచ్యుతునిఁజేయవు. "సోఽమృతత్వాయకల్పతే" అట్టి సమదుఃఖసుఖియు, ధ్యాననిష్ఠావంతుఁడు నగుపురుషుడే మోక్షమున కర్హుఁడగుచున్నాడు. కాన: నీవుగూఁడనట్టి తితీక్షనాశ్రయింప దగుదువని యాశయము. "పురుషర్షభ!" అనుసంబోధనముచే సర్వపురుష శ్రేష్ఠుఁడవగుటచే నీవుగూడనట్టి తితిక్షాఫలము ననుభవించుటకుఁ దగుదువని సూచితమైనది. ॥౧౫॥

శాంకరభాష్యమ్ :—

మృద్వ్యతిరేకే ణానుపలబ్ధే రసత్త్వం తథా సర్వో వికారః కారణవ్యతిరేకే ణానుపలబ్ధే రసన్। జన్మప్రధ్వంసాభ్యాం ప్రాగూర్ధ్వం చానుపలబ్ధేః। మృదాదికారణస్య చ తత్కారణవ్యతిరేకే ణానుపలబ్ధే రసత్త్వం॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

పములగు శీతోష్ణాదులవలన బ్రాప్తించు సుఖదుఃఖములచే హర్షవిషాదాదులను బొందుట యుచితముకాదు. అందువలన శీతోష్ణాదిద్వంద్వసహన మావశ్యకము.

ఈశ్లోకమున "నాసతో విద్యతేభావః" అసత్తునకు సత్త్వములేదని చెప్పుట యసమంజసము. అసత్తునకు సత్త్వము ప్రసక్తమే కానప్పుడు తన్నిషేధ మప్రసక్తప్రతిషేధయగును. అట్టినిషేధముజెప్పుట శాస్త్రీయమార్గముకాదని శంకింపరాదు. కారణవిశిష్టశీతోష్ణాదులు రజ్జుసర్పమువలె సప్రామాణికము లగుటంజేసి యథార్థములుకావు. విషయమగు శీతోష్ణాదులను కారణముతోగూడ నేవిధముగను నిరూపించుటకు వీలుకానందున శీతోష్ణాదిరూపధర్మినిగ్రహించు ప్రత్యక్షాదులకు యాథార్థ్యమును స్థాపించుప్రామాణ్యమును కల్పించుటకు వీలులేదు. విషయములగు శీతోష్ణాదులు నిరూపించుటకు శక్యము కానందుననే నావిషయమగు ద్వైత మనిర్వాచ్యమని యర్థము.

ప్రత్యక్షసిద్ధమగు శీతోష్ణాదిద్వైతము నిరూపించుటకు శక్యముకానందున ననిర్వాచ్య మెట్లగునని శంకింపరాదు. "వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవసత్యం" అనుశ్రుతివలన వికారమంతయు మిథ్యాభూతమేయగును. మఱియు వికారమగు రజ్జుసర్ప మాగమాపాయియగుటవలన మిథ్యాభూతమైనట్లు శీతోష్ణాదులగు వికారములాగమాపాయులగుటంబట్టి మిథ్యాభూతములు.

మఱియుఁ గార్యము కారణముకన్న భిన్నమా? అభిన్నమా? భిన్నమగుచో ఘటాదులు చక్షురిన్ద్రియముచే లోపల వెలుపల బాగుగ బరిశీలించినచో మృత్తుకన్న వేరుగ గాన్పింపవు. కాన కార్యములైన ఘటాదులు కారణమగు మృత్తుకన్న వేరుకావు. అదేవిధమున గార్యము లగుటంబట్టి శీతోష్ణాదులు నిజముగాఁ గారణముకన్న వేరుకావు.

మఱియు "ఆదావంతేచ య న్నాస్తి వర్తమానేపి త త్తథా" అనువచనానుసార ముత్పత్తికి బూర్వమునందు నాశమునకుఁ బరమందు లేమింజేసి వర్తమానకాలమునందుఁగూడ నవిలేనివే (అసత్తులే)

కార్యము కారణస్వరూపమే యైనచో కారణముకన్న కార్యమనునది వేరు లేకుండుటంజేసి కార్య మసత్తే యగును.

శాంకరభాష్యమ్ :—

(2) తదసత్త్వే చ సర్వాభావప్రసక్తి రితి చేత్ । న, సర్వత్ర బుద్ధిద్వయోపలబ్ధే స్సద్బుద్ధి రసద్బుద్ధి రితి । యద్విషయా బుద్ధి ర్న వ్యభిచరతి త త్సత్ । యద్విషయా

శాంకరభాష్యతత్త్వబోధిని :—

మఱియు భేదాభేదరూపమగు తాదాత్మ్యముచేఁ గారణమందుఁ గార్యముండు నేని నదియు గార్యకారణవిభాగముతో శూన్యమగు వస్తువునందుఁ గార్యకారణపరంపర భ్రమరూపమగుటంజేసి కారణముకన్న వేఱుకానేరదు. కాన మృదాదికార్యములుగూడ తత్కారణములకన్న వేఱుగ కానరానందున నవియు నసద్రూపములే. కాన నసద్రూపములగు శీతోష్ణాదిద్వంద్వసహనము కర్తవ్యము.

(2) కార్యకారణములు రెండును నసత్తులేయైనచోఁ గార్యమును, గారణమును గాని వస్తువులేమింజేసి సర్వాభావప్రసక్తిఁ (శూన్యవాదప్రసక్తి) యగునని శంకింపరాదు. ఏలన? సర్వత్ర సద్బుద్ధి, అసద్బుద్ధి యని రెండుబుద్ధులు గోచరించుచున్నవి. అందు సద్బుద్ధి యనువృత్తబుద్ధి, అసద్బుద్ధి వ్యావృత్తబుద్ధి, అది యెట్లనిన? "ఘటస్సన్" "పటస్సన్" "దండస్సన్" అను బుద్ధులయన్నిటియందు సత్తనువృత్తము. కాన: సద్బుద్ధి యనువృత్తబుద్ధి, "పటస్సన్" అను బుద్ధియందు ఘటము వ్యావృత్తము. "ఘటస్సన్" అను బుద్ధియందుఁ బటము వ్యావృత్తము. "దండస్సన్" అను బుద్ధియందు ఘటపటములు వ్యావృత్త

—♦౨వ అధ్యాయము—౧౬వశ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము♦—

"ఆత్మైకత్వము నంగీకరించుగాక. అయినను సత్యమగునాత్మకు జడమగు బ్రపంచద్రష్టృత్వమనెడి సంసారము సత్యము. అట్లయిన శీతోష్ణసుఖదుఃఖకారణము సంభవించునపుడట్టి శీతోష్ణ సుఖదుఃఖానుభవమవశ్యము సంభవించును. కాన: సత్యమగు జడప్రపంచద్రష్టృత్వమునకు జ్ఞానమువలన నివృత్తి సంభవింపనేరనందున నెటుల తితిక్ష (శీతోష్ణాది ద్వంద్వసహనము) సంభవించును? సంభవింపనేరదు. తితిక్ష సంభవింపనిదే మోక్షమెటుల ప్రాప్తించును? మోక్షము ప్రాప్తింపనేర"దని శంకింపవలదు.

శుక్తియందు కల్పితమగు రజతమునకు, శుక్తిజ్ఞానముచే నాశము సంభవించునటుల యాత్మయందు కల్పితమగు నిఖిలప్రపంచమున కాత్మజ్ఞానమువలన నివృత్తిసంభవించును. కాన నాత్మయందజ్ఞానపరికల్పిత కర్తృత్వ భోక్తృత్వాదిక,—మాత్మయాథాత్మ్యజ్ఞానమువలన నాత్మాజ్ఞానము తొలఁగ నశించును. అందుచే నాత్మజ్ఞాని మోక్షము కొఱకు సమర్థుఁడగును.

ఆత్మానాత్మవిషయక ప్రతీతు (జ్ఞానము)లు సమముగ నగుపడుచుండ నాత్మవలె యనాత్మ యెందులకు సత్యముకాదు? సత్యము కాదందువా? అట్లైన యనాత్మవలె నాత్మ యెందులకు మిథ్యకాదు? ఆత్మానాత్మల ప్రతీతులు సమానమైయుండ నాత్మ సత్యమనియు ననాత్మ యసత్యమని (మిథ్య యని) జెప్పుట యసంగతముకాదా? అను నాశంకపై నాత్మానాత్మలకు విశేషములు గలవని జెప్పుటకు శ్రీకృష్ణ పరమాత్మ "నాసతో విద్యతే" అని జెప్పుటకు మొదలిడెను.

శాంకరభాష్యమ్ :—

బుద్ధి ర్వ్యభిచరతి త దస దితి సదసద్విభాగే బుద్ధితంత్రే స్థితే సర్వత్ర ద్వే బుద్ధీ ఉపలభ్యేతే సమానాధికరణే।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ములు. "ఘటస్సన్" పటస్సన్" అను బుద్ధులయందు దండము వ్యావృత్తము. అవ్యభిచారియగుటచే వ్యావృత్తములగు రజ్జుసర్పపరంపరయం దనువృత్తమగు నిదమంశమువలె వ్యావృత్తములయం దనువృత్తమగునది పరమార్థసద్రూపము, వ్యభిచారియగుటచే వ్యావృత్తమగు రజ్జుసర్పపరంపరవలె వ్యావృత్తమగునది మిథ్యాభూతము. కాన: ఘటపటాదుల బుద్ధులు వ్యావృత్తబుద్ధులనఁబడును. కాన: ననువృత్తమునందు వ్యావృత్తము కల్పితము. అనువృత్త మకల్పితము. అందుచే సర్వభేదకల్పనాధిష్ఠానము, కార్యకారణములకన్న భిన్నమునగు సత్తు కలదు. అందుచే శూన్యవాదము సంభవింపనేరదు.

సమస్తద్వైతప్రపంచమునకు మిథ్యాత్వమును వాదించు నద్వైతులమతమునందు సద్రూపబ్రహ్మముకన్న వేఱొండువస్తు వేలేనందున దృష్టాంతములేమింజేసి పూర్వోక్తానుమానద్వయము సంభవింపనేరదని శంకింపరాదు. 'సత్, అసత్, అను విభాగము సదసద్బుద్ధ్యధీనము. కాన ప్రాతిభాసికవిభాగము ననుసరించిన ప్రాతిభాసికమగు రజ్జుసర్ప, శుక్తిరజతాదులు దృష్టాంతములుగ సంభవించుటచే నిరుక్తానుమానద్వయము నిష్కళంకము.

ఏది కాలమువలనను, దేశమువలనను, వస్తువులనను పరిచ్ఛిన్నమగునో అది యసత్తనంబడును. ఎట్లనిన? ఉత్పత్తివినాశములు గల ఘటాదికము పుట్టుటకు పూర్వకాలమునందు బరకాలమునందు లేనిదగుటచే నట్టికాలములచే నాఘటాదికము బరిచ్ఛిన్నమగును. (అనగా నిన్నటిరోజు మొదలుకొని నేటివరకు ఘటము కలదనియు యుత్పత్తికిబూర్వము, నాశమునకు బరమందును లేదని యాశయము) కాన: ఘటాదికము కాలపరిచ్ఛిన్న మనఁబడును. అదేవిధమున నాఘటాదికమే క్రియావత్తగుటంజేసి సర్వదేశములయందుండక పోవుటవలన దేశపరిచ్ఛిన్నమగును. (అనగా కొన్నిప్రదేశములయందుండక కొన్నిప్రదేశములయందుండునదని యాశయము) కాలపరిచ్ఛిన్నమగు వస్తువు దేశపరిచ్ఛిన్నమైనను దేశపరిచ్ఛిన్నములగు పరమాణువులకు తార్కికులు కాలపరిచ్ఛిన్నత్వము నంగీకరింపక పోవుటవలన కాలపరిచ్ఛిన్నత్వము, దానికంటె వేఱుగ దేశపరిచ్ఛిన్నత్వ మిచట జెప్పఁబడెను. దేశపరిచ్ఛేదమనగ నొకానొక దేశమునందుం డత్యంతాభావము. (ఘటాదికముయొక్క యత్యంతాభావము ఘటము లేనిచోటయుండును.) కాన: దానిచే ఘటాదికము దేశపరిచ్ఛిన్నమగును. ఇదేతీరున ఘటాదికము వస్తువులననను బరిచ్ఛిన్న మగును. ఎట్లనిన? సజాతీయభేదమనియు, విజాతీయభేదమనియు, స్వగతభేదమనియు వస్తుపరిచ్ఛేదము మూడువిధములు. అందు వృక్షమునకు, మఱియొకవృక్షమునకు గల భేదముసజాతీయభేద మనఁబడును. వృక్షాదులకు. శిలాదులకుగలభేదము విజాతీయభేదమనఁబడును. వృక్షాదులకు, తనసంబంధమగు పత్రపుష్పాదులతో గల భేదము స్వగతభేదమనఁబడును. లేక, జీవేశ్వరభేదము, జీవజగద్భేదము, జీవులకుగల పరస్పరభేదము, ఈశ్వరజగద్భేదము, జగత్తునకు పరమాత్మకు గల భేదమనియు, వస్తుపరిచ్ఛేదము యైదువిధములు. కాలదేశములచే నపరిచ్ఛిన్నమగు నాకాశాదులకు వస్తుపరిచ్ఛేదమును తార్కికు లంగీకరించుటచే కాలదేశపరిచ్ఛేదముకంటె వేఱుగ వస్తుపరిచ్ఛేదము

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సత్తు, అసత్తులవిభాగము బుద్ధ్యధీనము. అట్టి బుద్ధివిభాగము జగన్మిథ్యాత్వ వాదియగు నద్వైతికి సంభవించుట దుర్ఘటముకాదా? యనిన కల్పితమగు సదసద్బుద్ధివిభాగము తద్విషయ సదసద్విభాగప్రతిభాసమునకు వ్యవహారభూమియందు హేతువగును. కాన: వ్యావహారికసదసద్బుద్ధివిభాగము సంభవించును. దాని ననుసరించి ప్రాతిభాసిక దృష్టాంతమువలన నిరుక్తానుమానము సమంజసము.

సద్బుద్ధి, అసద్బుద్ధియను బుద్ధిద్వయము ననుసరించి సత్తు, అసత్తు అను సదసద్విభాగమన్నచో సత్తు సామాన్యరూపమగుటఁజేసి విశేషాకాంక్ష కలుగును. అట్టి విశేషాకాంక్షానివర్తకమగు విశేషవస్తువు నంగీకరింపవలయును. అట్లైన సామాన్యవిశేషరూపములగు రెండువస్తువులు సిద్ధించుచున్నవి. అట్లంగీకరింపక కార్యకారణభిన్నమగు సత్తారూపవస్తువుకన్న భిన్నమగు విశేషవస్తువు నంగీకరించినఁ గార్యకారణరూపమగునట్టి నవిద్యతోఁగూడిన శీతోష్ణాదిదృశ్యప్రపంచ మెట్లు సద్రూపమని శంకింపరాదు.

జెప్పఁబడెను. కాన: నిట్టి త్రివిధపరిచ్ఛేదములుగల (దేశకాలవస్తువులవలన బరిచ్ఛిన్నమగు) యసద్రూపమగు శీతోష్ణాది నిఖిలప్రపంచమునకు భావము (విరుద్ధములగుటంజేసి ఘటత్వ, అఘటత్వములకు నొకదానియం దునికి సంభవింపనటుల) త్రివిధపరిచ్ఛేదములుగల శీతోష్ణాది నిఖిలప్రపంచమునందు (త్రివిధపరిచ్ఛేదరాహిత్యము) సంభవింపనేరదు. దృశ్యపదార్థమంతటను యనుగతము కాకపోవుటచే నిప్పుడు ఘటములేదనియు, నీదేశమునందు ఘటములేదనియు, నీవస్తువునందు ఘటములేదనియు దృశ్యపదార్థము నిషేధింపఁబడును. సత్పదార్థమున్ననో, యంతటను యనుగతమగుటవలన నొకదేశమునందుగాని, కాలమునందుగాని, వస్తువునందుగాని నిషేధింపబడుటలేదు. కాన నంతటను యనుగతమగు సద్వస్తువునం దననుగతమగు (వ్యభిచారియగు) దృశ్యవస్తువు,— అనుగతమగు రజ్జుఖండమునందు వ్యభిచారియగు సర్పధారవలె గల్పితమని యాశయము.

అననుగతమగు (వ్యభిచారియగు) వస్తువునకు గల్పితత్వము నంగీకరించినచో దుచ్ఛములగు శశశృంగాదులయం దనువృత్తము గాకపోవుటచే సద్వస్తువగు నాత్మగూడ గల్పితము కావలసివచ్చునను యాశంకను దొలగించుటకు “నాఽభావో విద్యతేసతః” అనిజెప్పెను.

సత్తుయందుండుభేదమునకు బ్రతియోగియగుట వస్తుగతపరిచ్ఛిన్నత్వము. అనగా: ఘటమునందు పటభేదము గలదు. అట్టిపటభేదమునకు బటము ప్రతియోగిగాన పటము పరిచ్ఛిన్నమనఁబడును. యిట్లే దృశ్యప్రపంచ రూపములగునన్నియు దనుతమభేదములకు ప్రతియోగులుగాన పరిచ్ఛిన్నము లనంబడును. ఇఁక శశవిషాణాదులన్ననో యప్రసిద్ధము లగుటంజేసి శశవిషాణాదుల భేదమునెచ్చటను జెప్పుటకువీలులేదు కాన భేదప్రతియోగిత్వ రూపపరిచ్ఛిన్నత్వము శశవిషాణాదులకు సంభవింపనేరదు. కాన: శశవిషాణాదులయందు వ్యావహారికసత్యత్వముగూడ లేనందున శశవిషాణమునం దాత్మభేదము జెప్పుటకు వీలుపడదు. అందువలన నాత్మకు బరిచ్ఛిన్నత్వ కల్పితత్వములు ప్రాప్తింపనేరవు. ఈజెప్పుటచే పర్యవసితమైన యాశయమేమనిన: ఏకము, స్వప్రకాశము, నిత్యము, సర్వవ్యాపకము నగు సత్పదార్థము సర్వానుభూతమగుటచే నట్టి సత్పదార్థభేదము సంభవింపనేరదు. ఘటమునందు సద్భేదము సంభవించుననెదవా “సన్ఘటః” అను సర్వానుభూతప్రతీతివలన సత్పదార్థఘటములకు సామానాధికరణ్య (అభేద) మనుభూతమగుచుండ నదియు సంభవము

శాంకరభాష్యతత్త్వబోధిని :—

సర్వత్ర వ్యవహారావస్థయందు 'సన్ఘటః, సన్పటః, అను సమానాధికరణములగు సద్బుద్ధి, ఘటాదిబుద్ధులు ప్రత్యక్షసిద్ధములు. సామానాధికరణ్యమనఁగ నేకార్థప్రతిపాదకత్వము. అదియెట్లనిన? "ద్రవ్యం, ఘటః" అనుపదములు యేకార్థప్రతిపాదకము లగుటంజేసి ద్రవ్యఘటపదములు సమానాధికరణము లనంబడును. అట్టి పదనిష్ఠసామానాధికరణ్య మౌపచా

గాదు. అభావమనగ బరిచ్ఛిన్నత్వము. అది దేశమువలన, కాలమువలన, వస్తువువలన మూడువిధములు. సత్పదార్థము సర్వవ్యాపక మగుటంజేసి దానికి దేశమువలన బరిచ్ఛిన్నత్వము బ్రాప్తింపనేరదు. నిత్యమగుటచే కాలమువలన పరిచ్ఛిన్నత్వము బ్రాప్తింపదు. సద్వ్యతిరిక్తమగు వస్తువులేమింజేసి వస్తువువలన బరిచ్ఛిన్నత్వము బ్రాప్తింపదని "నాభావో విద్యతేసతః" అనువాక్యమున కర్థము.

దేశకాలవస్తుపరిచ్ఛేదము దేనికి లేదని చెప్పుచుంటివో, యట్టి సత్పదార్థ మను వస్తువే లేదు. ఏమన? సత్త్వ మనునది తర్కశాస్త్రప్రసిద్ధమగు పరసామాన్యము. అట్టి సత్త కాశ్రయ మగుటంజేసి ద్రవ్యగుణకర్మలు "సద్ద్రవ్యం, సన్గుణః, సత్కర్మ, అని సద్రూపములుగ వ్యవహరింపఁబడుచున్నవి. అట్టి సత్తుతో ద్రవ్యగుణకర్మ లనెడి యేకాధికరణము నందుండుటచే సామాన్య, విశేష, సమవాయములు సత్తావత్తులుగ వ్యవహరింపబడుచున్నవి. గాన నుత్పత్తికి పూర్వమునం దసత్తగు (ప్రాగభావప్రతియోగి యగు)ఘటాదికమునకు మృదాదికారణవ్యాపారము వలన సత్త్వమును, అట్టి సత్తావిశిష్ట మగు ఘటమునకు కారణనాశముచే నభావము సంభవించుచుండ "నా౽సతో విద్యతే భావో నా౽భావో విద్యతే సతః" అసత్తునకు సత్త్వము లేదనియు, సత్తున కభావము లేదనియుఁ జెప్పుట యెటుల సమంజస మగును? అను శాంకకు సమాధానముగ "ఉభయోరపి దృష్టోంత స్త్వనయో స్తత్త్వదర్శిభిః" అని జెప్పుచున్నాఁడు. "ఉభయోరపి" సదసత్తులయొక్క "అంతః" మర్యాద (యేది సత్తో యది యెల్లప్పుడు సత్తే. యనియు, ఎది యసత్తో యది యెల్లపు డసత్తే యనియు వస్తుయాథాత్మ్యము)ను డెలిసికొను స్వభావముగల బ్రహ్మవేత్తలు శ్రుతిస్మృతియుక్తులచే విచారపూర్వకముగ నిశ్చయించిరి. కాన: కుతార్కికుల నిశ్చయము (ఉత్పత్తికి బూర్వమునందు ఘట మసద్రూపమై కారణవ్యాపారమున సద్రూప మగుచున్నదనియు, అఘటమే నాశానంతరమున నసద్రూప మగుచున్న దనునట్టి నిశ్చయము) భ్రమయే యగుచున్నందున నట్టి విపరీతనిశ్చయ మసత్తునకు సద్రూపత్వమును, సద్వస్తువున కసద్రూపత్వమును సాధింపనేర దని యాశయము. ఈవిషయమునే "సదేవ సోమ్యేద మగ్ర ఆసీ దేక మేవాద్వితీయం" ఇత్యుపక్రమ్య "ఐత దాత్మ్య మిదగ్ం సర్వం। తత్సత్యం స ఆత్మా। తత్త్వమసి శ్వేతకేతో" అను శ్రుతి ఒక్కటగునట్టియు, సజాతీయవిజాతీయస్వగతభేదశూన్యమైనట్టి సద్రూపమునే సత్యముగ జెప్పుచున్నది. "వాచారమ్భణం వికారో నామధేయం" అను ఛాందోగ్యశ్రుతి వ్యభిచారి యగు వికారమాత్రము వాఙ్మాత్రముచేఁ జెప్పబడుటచే నసత్య మనియుజెప్పుచున్నది. "అన్నేన సోమ్య! శుంగే నాపో మూల మన్విచ్ఛాద్భి స్సోమ్య! శుంగేన తేజో మూలమన్విచ్ఛ తేజసా సోమ్య, శుంగేన సన్మూల మన్విచ్ఛ స్సన్మూలా స్సోమ్యేమా స్సర్వాః ప్రజా స్సదాయతనా స్సత్ప్రతిష్ఠాః" అను శ్రుతి సర్వవికారములు సత్తుయందు కల్పితము లని బోధించుచున్నది.

సత్త్వ మన తార్కికపరికల్పితం బగు బరసామాన్యము కానేరదు. ఎందువలననగ? ఏకాకారమగు "సద్ద్రవ్యం, సన్గుణః, సత్కర్మ, సత్సామాన్యం" అను ప్రతీతులచే ద్రవ్యగుణకర్మసామాన్యములయందు సామాన్య మనునది సమానముగ భాసించుచుండ ద్రవ్యగుణకర్మలయందు పరసామాన్యము సమవాయసంబంధముచే భాసించుననియు, సామాన్యాదులయం దేకాధికరణవృత్తిత్వసంబంధముచే భాసించునని

శాంకరభాష్యతత్త్వబోధిని :—

రికముగఁ బ్రస్తుతము సద్బుద్ధి, ఘటాదిబుద్ధులయందుఁ జెప్పఁబడుచున్నది. అనఁగా నేమి? సదసద్బుద్ధులయందుఁ గల సామానాధికరణ్య మేకార్థవిషయకత్వము. అట్టి వస్తువు శ్రుత్యనుమానాదులవలనఁ బ్రసాధితమగు సద్రూపమే. కాన నట్టి సద్రూపాతిరిక్త వస్తువు మిథ్యయే (యసద్రూపమే) యగును కనుకనే శ్రీకృష్ణపరమాత్మ "నాసతో విద్యతే భావః" అని నుడివియుండెను. అట్లుకాక "సన్ఘటః" "సన్పటః" అను బుద్ధివిషయములు భిన్నములైనచో ఘటపటముల కువలె సామానాధికరణ్యము కుదరనేరదు.

యు జెప్పుట యసంగతము. మఱియు "సద్ద్రవ్యం" అనుచోట "సత్" అనునది ప్రథమావిభక్త్యంతము. "ద్రవ్యం" అనునదియు ప్రథమావిభక్త్యంతము. సమానవిభక్త్యంతపదప్రతిపాదితము లగు నర్థముల కభేదము భాసించును. కాని సమవాయము భాసింపనందున నొకచోట సమవాయసంబంధముచేతను, మఱొకచోట ఏకాధికరణవృత్తిత్వసంబంధముచేత నుండు పరసామాన్యము సిద్ధింపనేరదు.

మఱియు "ద్రవ్యం సత్, గుణస్సన్" ఇత్యాదిప్రతీతులచే సర్వాభేదము సత్తకు సిద్ధించును. ద్రవ్యగుణకర్మ లను భేదమే లేనందున నట్టి ధర్మిలగు ద్రవ్యగుణకర్మలయందు సత్త్వము కల్పించుటకు వీలుపడనందున సద్రూపమునందే ద్రవ్యగుణాదులు కల్పితములు. కాన ద్రవ్యగుణాదుల కాశ్రయము సద్రూప మగుచుండ ద్రవ్యగుణాదులయందు పరసామాన్య ముండు నని జెప్పుట యసంగతము. ఈవిషయమునే "సత్తాతోపి న భేద స్స్యా ద్ద్రవ్యత్వాదేః కుతోఽన్యతః । ఏకాకారాహి సంవిత్తి స్సద్ద్రవ్యం సద్గుణ స్తథా" అని వార్తికకారులు జెప్పియుండిరి. అసత్పదార్థ మప్రసిద్ధ మగుటఁజేసి సత్తయు నసత్పదార్థముకంటె భిన్నము కాదు. ద్రవ్యత్వాదికము సద్ధర్మ మగుటంజేసి సత్తుకంటె భిన్నము కాదు. కనుకనే ఘటపటతద్భేదములు సదభేదముచే నేకములు కాన "ఘటా ద్భిన్నః పటః" అను ప్రతీతి ఘటపటముల భేదసాధకము కానేరదు. తార్కికులు కాల మను పదార్థము సర్వాత్మక మని యొప్పుకొనిరి. అట్టి కాలముచేతనే సర్వవ్యవహారము లుపపన్న మగుచుండ తద్వ్యతిరిక్త పదార్థకల్పనయందు ప్రమాణము లేమింజేసి సర్వానుస్యూతం బగు నాకాలమునకే సద్రూపముచేతను, స్ఫురణముచేతను, సర్వతాదాత్మ్యముచేతను ప్రతీతి కలుగుచుండ పరసామాన్య మనెడి సత్తనంగీకరించుట నిర్యుక్తికము. స్ఫురణయు సర్వానుస్యూతమగుటచే నేకము. అట్లగుటచే నాత్మ నిత్యమని ముందు శ్లోకమునందు విస్తరముగ జెప్పఁబడును.

ఏవిధమున నొకానొక దేశమందు గాని, నొకానొక కాలమునందు గాని యుండు ఘటమునందుండు ఘటత్వము దేశాంతరమునందు గాని, కాలాంతరమునందు గాని పటమునందుండ నేరదో ఆవిధముగనే పదార్థస్వభావమును భంగపరచుటకు వీలు లేనందున నొకానొక దేశమునందు గాని, యొకానొక కాలమునందు గాని ఘటమున కఘటత్వమును సంపాదించుట కింద్రునకు కూడ శక్యము కాదు. ఇదేవిధమున నొకానొక దేశమునందు గాని, కాలమునందు గాని యసత్తగు దానికి దేశాంతరమునందు గాని, కాలాంతరమునందు గాని సత్త్వమును, ఒకానొక దేశమునందు గాని కాలమునందు గాని సత్తగు పదార్థమునకు దేశకాలాంతరములయందసత్త్వమును, సంపాదించుటకు శక్యము కాదు. కాన సదసత్తులకు నియతరూపత్వము. (సత్తు సత్తే, అసత్తు యసత్తే యగునని యాశయము) ఇంకను యీవిషయ మద్వైతసిద్ధియందు విస్తరముగ జెప్పబడెను.

కాన సద్వస్తువే—మాయాకల్పిత మగు నసత్పదార్థముయొక్క నివృత్తిచే నమృతత్వము కోఱకు సమర్థమగుచున్నది. కనుక సన్మాత్రదృష్టిచే దితిక్షయు యుపపన్న మగునని యాశయము.

శాంకరభాష్యమ్ :—

(3) న నీలోత్పలవత్ సన్ ఘటః సన్ పటః సన్ హస్తీతి। ఏవం సర్వత్ర తయో ర్బుద్ధ్యో ర్ఘటాదిబుద్ధి ర్వ్యభిచరతి। తథాచ దర్శితం। నతు సద్బుద్ధిః। తస్మా ద్ఘటాది

శాంకరభాష్యతత్త్వబోధినిః—

(3) బుద్ధులయందుఁగలసామానాధికరణ్యము రెండువిధములు. ఒకటిఏకార్థవిషయకత్వము, రెండు ధర్మధర్మివిషయకత్వము, "నీలం ఉత్పలం" (నల్లనిదికలువ) అనుచోట నలుపుధర్మము, కలువధర్మి; ఈరెండునుధర్మధర్ములనఁబడును. ఈరెండుజ్ఞానములు "నీలం ఉత్పలం" (నల్లనిదికలువ) అనుజ్ఞానములు. ఈజ్ఞానములకు సామానాధికరణ్యము ధర్మధర్మి విషయకత్వము. అదేవిధమున "సన్ ఘటః" అనుబుద్ధులయందుఁగల సామానాధికరణ్యము. సత్తుధర్మము, ఘటముధర్మిగాన ధర్మ ధర్మివిషయకస్వరూపసామానాధికరణ్యమేయగుచట సంభవించును. అందుచే ధర్మమగు సత్తుకన్న వ్యతిరిక్తముగ ఘటాదివస్తువు ప్రాప్తించుచుండ ఘటాదులెట్లువస్తువులగును (అసత్తులగును) అనిశంకింపరాదు.

శంకరానందీయముః—

"అంతటనుయుండు శబ్దస్పర్శరూపరసగంధముల యనుసంధానము నత్యంతము విడచి యెల్లప్పుడు బ్రహ్మానుసంధానమునుఁ జేయుట శక్యము కాదు" అనుశంకను బరిహరించుటకు—బ్రహ్మాతిరిక్తవస్తువు లేనందున నేబ్రహ్మముపూర్ణమగుటవలనను, నిత్యమగుటవలనను, నిరంతరముగుటవలన నెల్లప్పుడు నాబ్రహ్మమే యనుసంధానము జేయదగినదని సూచించుటకు బ్రహ్మమునకు సత్త్వమును, తద్వ్యతిరిక్తమగుదాని కసత్త్వమును "నాసతో విద్యతేభావః" అను శ్లోకముచే నుపపాదించుచుండెను.

ఏవస్తువు (సత్) అస్తితామాత్రస్వరూపమై, సర్వగతమై, సూక్ష్మమై, ఏకమై, ఏకరసస్వరూపమై నిత్యమై, నిరవయవమై, నిరంజనమై, విజ్ఞానమై సర్వవేదాంతములవలన దెలియబడుచుండెనో యట్టి బ్రహ్మముకంటె విలక్షణముగునట్టి యసచ్ఛబ్ద ప్రతిపాదితమగు జగత్తునకు సత్త్వములేదు. ఏలన? స్వరూపముచే సద్రూపమగు వస్తువునందు సత్తయుండును. ఈజగత్తు స్వరూపతః సద్రూపముగానందున నసత్స్వరూపమగు జగత్తునకు సత్త్వముండుటయందు ప్రమాణములేమింజేసి సత్త్వము సంభవింపనేరదు.

జగత్తునందు సత్త్వముండుటయందు బ్రత్యక్షాదులు ప్రమాణములనెదవా? యావిషయమున నిన్నిట్లు ప్రశ్నింపవలసియున్నది. జగత్తునందు సత్త్వముండుటయందు ప్రత్యక్షము ప్రమాణమా? లేక ననుమానమా? లేక నుపమానమా? లేక శబ్దముప్రమాణమా? ప్రత్యక్షము ప్రమాణమందువా? శుక్తినిజూచి "ఇది రజతము" అనుస్థలమునందును, చంద్రునిజూచి "ప్రాదేశమాత్ర శ్చంద్రః" (చంద్రుడు జానెడుతుడు పరిమాణముకలవాడు) అనుస్థలమునందును ప్రత్యక్షప్రమాణములగు నింద్రియములకు యాథార్థ్యజ్ఞానజనకత్వము లేమింజేసి జగత్సత్త్వమునందు బ్రత్యక్షముప్రమాణముగాదు. "ఇదం రజతం" (ఇదిరజతము) "ప్రాదేశమాత్ర శ్చంద్రః" చంద్రుడు ప్రాదేశమాత్ర పరిమాణకుడు) అను స్థలములయందింద్రియములకు జంద్రాదులకు యోగ్యసంబంధము లేనందున బ్రత్యక్షప్రమాణమగు చక్షురింద్రియమువలన యథార్థజ్ఞానము గలుగక పోయినను, మరొకస్థలమునందు విషయేంద్రియములయొక్క యోగ్యసంబంధమువలన యథార్థజ్ఞానము కలుగును. అట్టి జ్ఞానజనకంబులగుటచే బ్రత్యక్షరూపములగు నింద్రియములు ప్రమాణము లగునని శంకింప

శాంకరభాష్యమ్ :—

బుద్ధివిషయోఽస వ్యభిచారాత్। న తు సద్బుద్ధివిషయోఽవ్యభిచారాత్ । ఘటే వినష్టే ఘటబుద్ధౌ వ్యభిచరన్త్యాం సద్బుద్ధి రపి వ్యభిచరతీతిచేత్। న, పటాదా వపి సద్బుద్ధిదర్శ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

భేదము, అభేదము, విరుద్ధములుగాన "సన్ఘటః" అను స్థలమున సామాన్య రూపమగు సత్తకు విశేషరూపమగు ఘటమునకు భేదము, అభేదము, ప్రాప్తింపనేరదు. గాన: ఘటధర్మము సత్త కానేరదు. కనుక "నీల ముత్పలమ్" (నల్లనిది కలువ) అను చోట ధర్మధర్మివిషయకమగుటచే నది గౌణమగుసామానాధికరణ్యము. "సన్ఘటః" అను చోట అనువృత్తమునందు వ్యావృత్తము కల్పితమగుటంబట్టి జాతివ్యక్తులకుగల సామానాధికరణ్యము ఏకవ్యక్తి విషయకత్వరూపము.

ఈ తీరుననే యంతటను గుణగుణిస్థలములయందు చూచుకొనవలయును.

"సన్ఘటః" అను బుద్ధిద్వయమునందుండు సామానాధికరణ్యము ఉపపన్నము కాదని సామాన్యవిశేష రూపములను రెండువస్తువులు సంభవింపవు. కాన: సత్తారూపమగు సామాన్యమే యంగీకరింపవలెనని యెందుకుఁజెప్పవలయును? సామాన్యవిశేషములలో విశేషములే వస్తువులని శంకింపరాదు.

"సన్ఘటః" అను స్థలమునందు సద్బుద్ధి; ఘటబుద్ధి యను రెండు బుద్ధులు గలవు. అందు ఘటబుద్ధి "సన్పటః" అను స్థలమునందు లేకపోవుటచే ఘటబుద్ధి వ్యభిచారి. ఘటబుద్ధి వ్యభిచరించినఁ దద్విషయమగు ఘటము కూడ వ్యభిచారి యగుచున్నది. ఈరీతిగనే పటాదులు కూడ వ్యభిచారులు. అనగా వ్యావృత్తము లనఁబడును. కాన: వ్యావృత్తములగు విశేషము లన్నియు వికారము లగుటంబట్టి యాగమాపాయులు. ఆగమాపాయులగుటచే మిథ్యాభూతములు, (విశేషములకు వస్తుత్వము లేదనుట.)

"సన్ఘటః" "సన్పటః" "సన్హస్తీ" అను ఘట, పట, హస్తి విషయకబుద్ధులయందు సర్వస్థలములయందు సద్బుద్ధి గోచరించుటచే సద్బుద్ధి యవ్యభిచారి. కాన: సద్విషయమగు సత్తయు యవ్యభిచారియే. అట్టి సత్త ఒకటియే యగుటంబట్టి ద్విరూపత్వప్రాప్తి

జనదు. గజాకారముగ జేయబడిన దారువువందు గజబుద్ధియు, మృత్తునందు ఘటబుద్ధియు, యోగ్యసంబంధ ద్వారముననే చక్షురింద్రియమువలనఁ గలుగుచుండెను? అట్టివిపరీతబుద్ధిని జనింపజేయు చక్షురాదీంద్రియములు జగత్సత్త్వమునుంగూర్చి యెట్లు ప్రమాణములగును? ప్రమాణములు కానేరవు.

ఇక జగత్సత్త్వమునుగూర్చి యనుమానము ప్రమాణమందువా? ప్రపంచము ప్రత్యక్షసిద్ధమను నీమతమునందనుమాన ముపయుక్తము కానందున జగత్సత్త్వమునం దనుమానముగూడ ప్రమాణము కానేరదు.

జగత్సత్త్వమునం దుపమానము ప్రమాణమందువా! నదియు సంభవింపదు. ఏలన: సాదృశ్య వాక్యమగు "గోసదృశో గవయః" అనువాక్యముచేజనించెడి (గవయమృగము గోసదృశము) అనుజ్ఞాన ముప

శాంకరభాష్యమ్ :—

నాత్ । విశేషణవిషయైవ సా సద్బుద్ధిః । సద్బుద్ధివ ద్ఘటబుద్ధి రపి ఘటాన్తరే దృశ్యత ఇతి చే న్న, పటాదా వదర్శనాత్ ।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

లేమింజేసి సామాన్యవిశేషాత్మకము కానేరదు. కాన: సద్బుద్ధివిషయమగు నొక్క సత్తయే వస్తువనంబడును. ఇందువలన ఘటాదిబుద్ధివిషయములగు ఘటాదివిశేషములు వ్యభిచారులగుటంబట్టి యసత్తులనంబడును. సద్బుద్ధివిషయమగు సత్త యవ్యభిచారియగుటచే సద్రూపము (వస్తువు) యనంబడును.

ఘటము నశించినపుడు ఘటబుద్ధి గ్రహింపఁబడకుండుటంజేసి ఘటబుద్ధి వ్యభిచరించుచున్నది. అదేవిధమున "సద్ఘటః" అను సద్బుద్ధికూడ వ్యభిచరించుచున్నది. కాన: సద్బుద్ధి వ్యభిచరించుటచే "నవ్యభిచారియగుట" యనుహేతువుసద్బుద్ధికి సంభవింపనేరదు. కాన: సద్బుద్ధివిషయమగు సత్తకూడ వ్యభిచారి యగుటంజేసి ఘటాదులవలె సత్తగూడ కల్పితము. (అనగా నవస్తువు, అసత్తు) యని శంకింపరాదు.

ఘటము నశించినపుడు ఘటబుద్ధి వ్యభిచరించినను "సన్పటః" అను స్థలములయందు సద్బుద్ధి విశేషణవిషయ మగుటంజేసి విశేష్యాంతరము నవలంబముఁజేసికొని గ్రహింపఁబడుటంజేసి సద్బుద్ధికి వ్యభిచారములేదు. అందువలన సత్తు అనువృత్తము. అనువృత్తమునందు వ్యావృత్తము కల్పితము. కాన: వ్యావృత్తములగు ఘటాదిప్రపంచము కల్పితము. (వస్తువుకాదు,అసత్తు) అనువృత్తమగుసత్త యకల్పితము. (వస్తువు)అస్తిత్వముకలది.

సద్బుద్ధివలెనె యొకఘటము నశించినను ఘటాంతరమునందు ఘటబుద్ధి గ్రహింపఁబడుటఁజేసి ఘటబుద్ధికూడయవ్యభిచారియే. కాన: వ్యభిచారులుగాని ఘటబుద్ధులయందు ఘటాదు లనువృత్తములగుటజేసి ఘటాదిప్రపంచము వస్తువు (అస్తిత్వముకలది) యని శంకింపరాదు.

ఘటబుద్ధి ఘటాంతరమునందు గ్రహింపఁబడినను పటమునందు సద్బుద్ధి గ్రహింపఁబడినటుల గ్రహింపఁబడుటలేదు కాన: ఘటాదిబుద్ధులు వ్యభిచారులు. తద్విషయములు వ్యావృత్తములు. వ్యావృత్తములు కల్పితములు. అసత్తులనంబడును. (అనగా మిథ్యాభూతములు.)

మానప్రమాణమనఁబడును. ఆట్టి పురుషు డొకయరణ్యమునకేగి యటనుండు గోసదృశమగు నొకజంతువును జూచి "గవయమ్మృగము గోసదృశము" అను పూర్వవాక్యార్థస్మరణము గలవాఁడై "ఈమృగము గవయపదవాచ్య" మని దెలిసికొనును. ఈజ్ఞానమునే యుపమితియందురు. ఇట్టి యుపమితికి సాధన ముపమానము.

శాంకరభాష్యమ్ :—

(4) సద్బుద్ధి రపి నష్టే ఘటే న దృశ్యేత ఇతి చేత్। న్న, విశేష్యాభావాత్। సద్బుద్ధిః విశేషణవిషయా సతీ విశేష్యాభావే విశేషణానుపపత్తౌ కిం విషయా స్యాత్; న

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(4) ఘటాదినాశదేశమునందు ఘటాకారముగ సత్తు భాసింపకపోవుటచే ఘటమునశించినపుడు సద్బుద్ధి ఘటోపరక్తాకారముగ గ్రహింపబడుటలేదు. కాన: సద్బుద్ధికూడ వ్యభిచారియే యగుటంజేసి సత్తు వ్యావృత్తము. వ్యావృత్తమగుటచే కల్పితము అని శంకింపరాదు.

ఘటాదికమునశించినపుడు ఘటాదివిశేష్యము లేమింజేసి ఘటోపరక్తాకారమగు సత్తు భాసింపకున్నను ఘటాభావాధిష్ఠానముగ సత్తు భాసించుచునే యున్నది. గోత్వజాతి నిఖిలగోవులయందున్నను వ్యంజకమగు ఖండముండాదిగోవ్యక్తి లేనపుడు గోత్వమున్నను భాసించుటలేదు. అదేవిధమున సద్బుద్ధి విశేషణవిషయకము. అట్లు విశేషణమగు సత్తు

ఈవిధముగ జగత్తునకు దేనితో సాదృశ్యమునుం జెప్పవలయునో యట్టివస్తువు లేనందున నైవిధమగు నుపమానప్రమాణము సంభవింపనేరదు. "జగత్తు స్వప్నసదృశము"అని స్వప్నసాదృశ్యము సంభవించునందువా? అట్లైన స్వప్నము మిథ్యయగునట్లు స్వప్నసాదృశ్యమువలనజగత్తుగూడ మిథ్యయే యగును. కానజగత్సత్త్వమునందుపమానము ప్రమాణము కానేరదు.

శ్రుతులవలన జగత్తునకసత్త్వము శ్రూయమాణ మగుటంజేసియు, శ్రుతులవలన జగత్తు సత్త్వమనిశ్రూయమాణము గాకపోవుటవలన నీజగత్సత్త్వమునందు శబ్దము ప్రమాణము కానేరదు.

"ఆత్మన ఆకాశ స్సంభూతః" (ఆత్మవలన యాకాశము పుట్టెను.) "యతోవా ఇమాని భూతాని జాయన్తే" (ఏబ్రహ్మవలన నిఖిలభూతములు జనించుచున్నవో) అని శ్రుతులు జెప్పుటవలన జగత్తు బ్రహ్మకార్యమగుటంజేసి జగత్తునకు సత్త (అస్తిత్వ) ముండుటయందు శ్రుతి ప్రమాణమనెదవా? ఈవిషయమున నిన్ను బ్రశ్నింపవలసియున్నది. బ్రహ్మకార్యమగు జగత్తు (1) బ్రహ్మకంటెభిన్నమా? లేక (2) బ్రహ్మాభిన్నమా? లేక, (3) బ్రహ్మకంటె భిన్నము నభిన్నముగూడనగునా?

(1) జగద్రూపకార్యము బ్రహ్మకంటె భిన్నమనుపక్షమున నట్టిజగద్రూపకార్యము (1) సద్రూపమా? లేక, (2) అసద్రూపమా? (3) సదసద్రూపమా? సద్రూపమందువా? అట్టికార్యమందుండు సత్త (1) కారణసత్తారూపమా? లేక, (2) కార్యసత్తారూపమా? (1) కారణసత్తారూపమందువేని కారణసత్తకంటె వ్యతిరిక్తమగు సత్త లేకపోవుటచే గార్యమునకసత్త్వమే సంభవించును. (2) కారణసత్తకంటె వ్యతిరిక్తమగుసత్త కార్యమునందు గలదందువా? అట్టి కార్యసత్త (1) సద్రూపమా? లేక, (2) అసద్రూపమా? (1) సద్రూపమను పక్షమందు సద్రూపమగు కార్యసత్త, కారణసత్తకంటె (1) భిన్నమా? లేక, (2) కారణసత్తాస్వరూపమా? బ్రహ్మము పూర్ణమగుటంజేసి నిరంతర మగుటచేతను కార్యమునకు కారణసత్తావ్యతిరిక్తమగు సత్త సంభవింపకపోవుటచే సద్రూపకార్యసత్త కారణసత్తకంటె భిన్నమగునను పక్షమునగూడ కార్యమునకసత్త్వమే ప్రాప్తించును. సద్రూపకార్యసత్త కారణసత్తాస్వరూపమేయనివచో నట్టికార్యకారణముల యందుండు సత్తలకు సద్రూపముచే నేకత్వమే నిశ్చితమగుటచే గార్యమునకు కారణభిన్నత్వము సంభవింపకపోవుటవలన కార్యమునకసత్త్వమే ప్రాప్తించును. కార్యసత్త యసద్రూ

శాంకరభాష్యమ్ :—

తు పున స్సద్బుద్ధే ర్విషయాభావాత్ । ఏకాధికరణత్వం ఘటాదివిశేష్యాభావే న యుక్త మితి చేన్న । ఇద ముదక మితి మరీచ్యాదా వన్యతరాభావేఽపి సామానాధికరణ్యదర్శనాత్ । తస్మా ద్దేహాదే ర్ద్వంద్వస్యచ సకారణ స్యాసతో న విద్యతే భావ ఇతి ।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

నకు వ్యంజకము. (భాసకము) విశేషములగు ఘటాదులు. అట్టివ్యంజకములగు ఘటాదులు లేనితఱి విశేషణమగు సత్తు యున్నను భాసింపనేరదు. కాన:సత్తుఅనువృత్తము. అనువృత్తమునందు వ్యావృత్తములు కల్పితములు. అనువృత్తమగు సత్తు వస్తువు (అస్తిత్వముకలది.) విశేషణవిశేష్యము లుభయములు సత్తులైనపుడే సామానాధికరణ్య మనుభ

వమునెదవా? అసద్రూపముచే భిన్నమగుకార్యసత్తకు స్వతః స్వరూపము లేమింజేసి కార్యమునకు శూన్యత్వము సంభవించెడిని.

కార్యమసత్తను పక్షమందు జగత్తు. శశవిషాణమువలె స్వరూపశూన్యమగుటంజేసి జగత్తునకు బ్రహ్మకార్యత్వము సంభవింపకపోయెడిని.

ఉత్పత్తికిపూర్వమం దసద్రూపమగు ఘటాదిప్రధ్వంసాభావమునకు గార్యత్వమువలె నుత్పత్తికి బూర్వమం దసద్రూపమగు జగత్తునకు గార్యత్వము సంభవించునని శంకింపవలదు. కారణసంబంధము కల దానికే కార్యత్వ మనుభవసిద్ధము. ఎట్లన: కర్తయగు కులాలునియొక్కయు, కరణాదికమగు దండచక్ర మృదాదులయొక్కయు సంబంధముండునపుడే జనిక్రియయుండుటచే ఘటాదులకు కార్యత్వ మనుభవ సిద్ధము. ఆవిధముగనే ప్రధ్వంసాభావమునకు భావరూపకర్తృకారక సంబంధమున్నచో ప్రధ్వంసము గూడ భావపదార్థమే యయ్యెడిని. అట్లైనచో ప్రధ్వంసకు "అభావము" అనునిర్దేశము లేకపోయెడిని. అట్లుకానందున ప్రధ్వంసాభావమునకు కర్తృకారకసంబంధము లేదనిచెప్పవలయును. అట్టి ప్రధ్వంసాభావమునకు కార్యత్వము సంభవింపనేరదు. కార్యము కానట్టి ప్రధ్వంసాభావమును దృష్టాంతముగఁ గైకొని ప్రధ్వంసాభావమువలె నుత్పత్తికి పూర్వమం దసద్రూపమగు జగత్తున కుత్పత్త్యనంతరమున కార్యత్వము సంభవించునని జెప్పుటయు నసంగతము.

జగత్తు సదసద్రూపమను పక్షముగూడ సంభవింపనేరదు. ఏలన: సత్త్వమనునది. భావపదార్థనిష్ఠధర్మము. అసత్త్వమనునది యభావనిష్ఠధర్మము. కాన నీసత్త్వాసత్త్వము లత్యంతవిరుద్ధధర్మము లగుటఁ జేసి యీసత్త్వాసత్త్వముల కేకాధికరణ్యము సంభవింపకపోవుటవలన నాదృశ విరుద్ధధర్మములతోఁ గూడి యుండుట జగత్తున కెన్నడును సంభవింపనేరదు. కాన, జగత్తు బ్రహ్మకార్యము కానేరదు. ఇంతవరకు జెప్పిన గ్రంథముచే గార్యము కారణముకంటె భిన్నము. అనుపక్షము నిరస్తమైనది.

ఇఁక గార్యము కారణస్వరూపమనుటయు సంభవింపనేరదు. అట్లగుచో జడమగు కార్యరూప జగత్తు కారణమగు బ్రహ్మస్వరూప మగుటచే బ్రహ్మకు దృశ్యత్వము, అనిత్యత్వము, అప్రకాశత్వము, దుఃఖరూపత్వము, సావయవత్వము మొదలగు దోషములు సంభవించెడిని. అట్టి దోషములు బ్రహ్మమునకు బ్రాప్తించుట యిష్టమేయన్నచో "అహం, మమేదం" (నేను, ఇదినాసంబంధమైనది) అను వ్యవహారము లోపించెడిని. అట్లగుచో నీవుగూడ జడరూపుఁడవగుటచే నీకు జ్ఞానము సంభవించకపోయెడిని. అందుచే మోక్షమే లేకపోయెడిని. మోక్షములేదనియన్నచో "తరతిశోక మాత్మవిత్" అనుశ్రుతికి వైయర్థ్యము బ్రాప్తించెడిని. అది యిష్టమేయన్న బ్రహ్మానందమును గోరెడివారలకు ముక్తియందు ప్రవృత్తి లేకపోయెడిని.

శాంకరభాష్యతత్త్వబోధిని :—

తము కాన ఘటాదు లసద్రూపములైనచో "సన్ఘటః" అను సద్బుద్ధి ఘటబుద్ధులకు సామానాధికరణ్య మెట్లు పొసగునని శంకింపరాదు.

విశేషణవిశేష్యములలో నేదైన నొకటియగు నుదకములేనిసమయమున మఱు మరీచికలయందు "ఇదముదకం" ఇది యుదకమని సామానాధికరణ్య మనుభూయమాన మగుటచే సామానాధికరణ్యము విశేష్యవిశేషణోభయసత్యత్వము నపేక్షింపదు. అందువలన దేహేంద్రియాదులు, శీతోష్ణాది ద్వంద్వములు, వానికి కారణమగు నవిద్యయు సత్యములుకావు (మిథ్యాభూతములు, అసత్తులు)

మరియు, "యత్తదదృశ్య మగ్రాహ్యం" "అజోనిత్య శ్శాశ్వతః" ఇత్యాది శ్రుతులకుగూడ విరోధము ప్రాప్తించును. కాన: బ్రహ్మ కార్యమగుజగత్తు కారణమగు బ్రహ్మకంటె నభిన్నమని జెప్పుటయసంగతము.

ఇంక గార్యమగు జగత్తు కారణమగు బ్రహ్మకంటె భిన్నాభిన్నము నగు నను తృతీయ పక్షముకూడ—భిన్నత్వాభిన్నత్వము లన్యోన్యవిరుద్ధము లగుటంజేసి యేకవ్యక్తి యందుండవు కాన నిరస్తము. ఈజెప్పుటవలన దేలిన యాశయమేమి? జగత్తునకు బ్రహ్మకార్యత్వము సిద్ధించదనుటచే "జగత్తునకు సత్త్వము శ్రుతసిద్ధ" మను శంక దొలిగింపఁబడెను.

అట్లైనచో జగత్తు బ్రహ్మకార్యమని బోధించు "యతోవా ఇమాని భూతాని జాయన్తే, ఆత్మన ఆకాశ స్సంభూతః" అనుశ్రుతులు యథార్థబోధకములగుటంజేసి యట్టి శ్రుతుల కప్రామాణ్యము ప్రాప్తించునని శంకింపవలదు.

తార్కికులు "పరమాణువులు జగత్కారణ" మనియు, సాంఖ్యులు "ప్రకృతిజగత్కారణ" మనియుం జెప్పెదరు. అట్టి యామతసిద్ధాంతమునే యంగీకరించినచో కారణమగు పరమాణ్వాదుల కంటెను, కార్యమగు జగత్తుకన్నను బ్రహ్మము వేరగుటంబట్టి బ్రహ్మ మద్వితీయమగును. అట్లైన శ్రుతి ప్రసిద్ధమగు నద్వితీయత్వము బ్రహ్మమునకు బ్రాప్తించకపోయెడిని. అట్టి విషయమును సహింపనిదై బ్రహ్మమున కద్వితీయత్వము జెప్పుటకై "యతోవా ఇమాని భూతాని జాయన్తే" అనునది మొదలగుశ్రుతులు జగదుపాదానత్వమును బ్రహ్మమునకు జెప్పుచున్నవి. కాన "యతోవా ఇమాని భూతాని జాయన్తే" ఇత్యాదిశ్రుతులు బ్రహ్మకద్వితీయత్వ ప్రతిపాదనపరమగుటవలన ప్రమాణములు.

ఉపాదానమనఁగ పరిణామియనిగదాయర్థము. పూర్వోక్తవిధమున జగత్తునకు కార్యకారణభావమే లేనిచో జగదుపాదానము బ్రహ్మమెట్లగును? నుపాదానమనఁగ బరిణామియని యర్థముకాదు. మఱేమనిన? వివర్తమనియర్థము. కాన కార్యకారణభావనియతమగు బరిణామిత్వము బ్రహ్మమునకు లేకున్నను వివర్తోపాదానత్వ మవ్యాహతముగ బ్రాప్తించును. వివర్తోపాదానత్వమనఁగ నధిష్ఠానమున కన్యథాభానము. అట్టి యన్యథాభానము గ్రహీతయొక్క గ్రహణదోషకృతము. ఎట్లనిన? గ్రహీతయొక్క గ్రహణదోషముచే శుక్తి (ముత్యపుచిప్ప) కెట్లు రజతాకారముగ బ్రతీతికలుగునో యట్లే గ్రహీతయొక్క గ్రహణదోషముచే నాత్మకు జగదాకారముగ బ్రతీతిగల్గును. "ఇది శుక్తి" యను శుక్తియాథాత్మ్యజ్ఞానముచే రజతాకారభానము శుక్తిమాత్ర మెట్లగునో యటులనే బ్రహ్మస్వరూప సాక్షాత్కారముచే ప్రతీతి (జ్ఞాన) మాత్రస్వరూపమగు జగత్తునకు "తదనన్యత్వ మారంభణశబ్దాదిభ్యః వాచారంభణం వికారోనామధేయం" ఇత్యాది శ్రుతి సూత్ర ప్రామాణ్యమువలన బ్రహ్మమాత్రత్వము సిద్ధించును. కాన

శాంకరభాష్యమ్ :—

(5) తథా సత శ్చాత్మనోఽ భావోఽవిద్యమానతా న విద్యతే సర్వత్రా వ్యభిచారా దిత్యవోచామ। ఏవ మాత్మానాత్మనో స్సదసతో రుభయోరపి దృష్ట ఉప

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(5) సద్రూపమగు నాత్మ సత్యము. ఆత్మసంబంధమగు విశేషములు దేహేంద్రియ శీతోష్ణాదులునశించుచుండఁ దదుపరక్త (అట్టివిశేషములతోఁగూడిన)మగునాత్మకు కూడ వినాశ మెందులకు ప్రాప్తింపదనిన? ఆత్మ సర్వత్ర యనువృత్తమగుటచే నవ్యభిచారి యగుటంబట్టి వ్యావృత్తములగుటచే వ్యభిచారులగు దేహేంద్రియాదులగు విశేషములు నశించినను నాత్మ నశింపదు. కనుక నిత్యము(సత్యము)

బ్రహ్మ కద్వితీయత్వ మవ్యాహతము. అందువలన బూర్వోక్తదోషముల కవకాశ మిందు లేదని యాశయము. కార్యమాత్రము నామమాత్రమే యగుటచే వస్తుతః శబ్దాదిప్రపంచముండుటయందు శ్రుతి (శబ్దము) ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము ప్రమాణములు కావని సిద్ధమగుచున్నది.

ఈవిధముగ నసద్రూపమగు శబ్దాది ప్రపంచకమునకు సత్తాభావముం జెప్పి "నాభావో విద్యతే సతః" అనువాక్యముచే స్వస్వరూప బ్రహ్మమునకు సత్త్వముం జెప్పుచున్నాఁడు. సామాన్య విశేషభావము లేనట్టియు, నఖండైకచిదేకరస మగునట్టియు, సర్వవిక్రియారహితమగునట్టి "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యాది శ్రుతిప్రసిద్ధంబగునట్టి కార్యకారణవిలక్షణమగునట్టి యేసద్రూపమగు యాత్మకలదో యట్టియాత్మకు యేదేశమునందును యేకాలమునందును అభావము లేదు. జాగ్రత్స్వప్నసుషుప్త్యాదులయందాత్మకు సద్భావము గన్పట్టుటవలన నాత్మయెల్లపుడుండుటయందు ప్రత్యక్షము ప్రమాణము. ఆత్మ జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థాత్రయసాక్షి యగుటవలన నిత్యసత్త్వముకలది. "దేహాదులనిత్యములుగాన నవస్థాత్రయసాక్షులును యగుటలేదు" అని వ్యతిరేకముగ దృష్టాన్తము నూహింపదగు. ఇట్లనుమానప్రమాణముగూడ యాత్మనిత్యసత్తావత్త్వనట యందు ప్రమాణము. "అయమాత్మా నిత్యశ్శుద్ధో బుద్ధః, అజో నిత్యశ్శాశ్వతః, తథాఽరసం నిత్య మగంధవచ్చ" ఇత్యాదిశ్రుతులు గూడ నాత్మకు నిత్యసత్త్వముండుటయందు ప్రమాణములు. ఈవిధముగ సర్వప్రమాణములచే నిర్ధారితమగు నిత్యసత్త్వముగల ప్రత్యగభిన్నమగు బ్రహ్మకభావమెన్నఁడు సంభవింపదని బ్రహ్మయొక్క సత్యజ్ఞానానందాత్మకమగు యాథాత్మ్యమును దెలిసికొనిన బ్రహ్మవేత్తలచే సదసత్తులయొక్క నిశ్చయము (సర్వత్ర) నెల్లపుడు బ్రహ్మ మేకమే కలదు. బ్రహ్మముకంటెవేరగునది లేదను నిష్కర్ష చేయబడెను. యీచెప్పుటచే నోయర్జునా నీవుగూడ నాత్మకనిత్యత్వభ్రాంతిని విడచి శోకరహితుఁడవై "సర్వం ఖల్విదం బ్రహ్మ" అను శ్రుత్యర్థము ననుసరించి యాతటను బ్రహ్మము నేజూచువాడ వగుమని సూచితమైనది.

నీలకంఠీయము :—

"సుషుప్త్యవస్థయందును, సమాధ్యవస్థయందు నాత్మకుపాధిసంబంధముండదుగాన నాయవస్థలయందు సుఖదుఃఖములననుభవింపకుండుట న్యాయమే యగును కాని, జాగ్రత్స్వప్నావస్థలయందాత్మకుపాధిసంబంధముండునుగాన: దప్తాయః పిండమునకు దగ్ధృత్వముండునట్లు ఆయవస్థలయందాత్మకు సుఖదుఃఖములుండుటతప్పదు. సర్వవ్యాపకమగు మూలావిద్యయొక్క యంశమే యుపాధియగునుగాన, నామూలావిద్యయున్నపుడీసంసారము సమూలముగ నశించక నేయుండును. అట్టిసంసారి మోక్షముకొరకు సమర్థుఁడగునని చెప్పుట య

శాంకరభాష్యమ్ :—

లబ్ధో అంతో నిర్ణయః, సత్సదేవాసదసదేవేతి త్వనయో ర్యథోక్తయో స్తత్త్వదర్శిభిః। తదితి సర్వనామ సర్వం చ బ్రహ్మ తస్య నామ తదితి తద్భావ స్తత్త్వం బ్రహ్మణో

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఒకానొకసమయమున నసత్తుగూడ సత్తుగావచ్చును. అది యెట్లనిన? ఘటము పుట్టుటకుపూర్వ మసత్తు. పుట్టినపిదప సత్తని యనఁబడును. అదేవిధమున నొకానొక సమయమున సత్తు అసత్తు కావచ్చును. అదియెట్లన? స్థితికాలమున ఘటముసత్తు, నాశానంతర మసత్తు యనియనంబడును కాన: సత్త్వాసత్త్వము లవ్యవస్థితములు. కావున సామాన్యవిశేషములగు సత్ప్రపంచముయం దుభయములయందు సత్త్వాసత్త్వములు సమానముగనే యుండునని శంకింపరాదు.

నుపపన్నము.'' అని యాశంకించుకొని ఈశ్లోకమునుఁ జెప్పుచున్నాఁడు. ప్రమాతాదిక (జీవాదిక)ము వచ్చిపోవు స్వభావముకలది. కాన: నది కాదాచిత్కము. కనుకనే రజసర్పమువలె నసత్తు. అట్టి "అసతః" అసత్తుకు: "భావః" సత్త్వము: "నాస్తి" కాలత్రయమునందును లేదు. అనగా: బ్రమాతాదిక "జీవాదిక"ము మూలావిద్యచే జిదాత్మయందు గల్పితము. ఆమూలావిద్య యాత్మజ్ఞానముచే నివృత్తమగును. అట్టి మూలావిద్యారూపకారణము లేనందున బ్రమాత్రాదిక ముండదు. కాన: నిర్విఘ్నముగ నాత్మజ్ఞానము సిద్ధించునని భావము. ప్రమాతాదికము రజ్జూరగమువలె నసత్తుగాన సర్వదా ప్రతీయమాన మగుటలేదు. అందువలన బ్రమాతాదికమును మిథ్యగా నొప్పుకొనవలయును. అట్లొప్పుకొన్నచో నట్లే యాత్మగూడ సుషుప్త్యాదులయం దప్రతీయమానమగుటచే నుభయమునకు విశేషమేమియు గన్పట్టక పోవుటవలన బ్రమాతాదికము, నాత్మగూడ మిథ్యలేకావలయును. లేక, రెండును సత్యములే కావలయునుగాని బ్రమాతాదికము మిథ్యయు, నాత్మ సత్యము నెట్లగును'' అను నాశంకమీద "నాభావో విద్యతే సతః" అని జెప్పుచున్నాఁడు. సద్వస్తువగు నాత్మకు అసత్త్వము కాలత్రయమందును లేదు అని యర్థము. అనగా నిద్రనుండి మేల్కొనినవానికి, "నేను సుఖముగ నిద్రించితిని, దేనిని దెలిసికొనలేదు'' అని జ్ఞానము గల్గుచున్నది. ఈజ్ఞానము,—సుషుప్తియందతఁడు సుఖమును నజ్ఞానము ననుభవింపనిచో నాతనికిసంభవింప నేరదు. కాన:నట్టిజ్ఞానమునకు కారణమగు సుఖాజ్ఞానానుభవము సుషుప్తియం దాత్మకుండుటచే నట్టి యనుభవమును బట్టి సుషుప్తియందుగూడ నాత్మ ప్రతీయమానమే యగుచున్నది. కాన: నసత్తగు బ్రమాతాదికముకంటె సత్తగు నాత్మకు బ్రతీయమానత్వరూపవిశేష మున్నదిగాన "బ్రమాతాదిక మునిత్యమగుచో నాత్మగూడ ననిత్యమే కావలయు'' నను నాశంకయు నిరస్తమైనది. అందువలన సత్పదార్థమగునాత్మ కసత్త్వములేదు. సుషుప్తిస మాద్యవస్థలయందు ప్రమాతాదిక ముండదనియు, దృగ్రూపమగునాత్మ సత్యమనియు, "యద్వై త న్నపశ్యతి పశ్యన్వైతన్నపశ్యతి న హిద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో విద్యతే ఽవినాశిత్వాన్నతు తద్ద్వితీయమస్తి తతోఽన్య ద్విభక్తం య త్పశ్యేత్'' అను శ్రుతిగూడ జెప్పుచున్నది.

ప్రమాతాదికము సత్యమైనచో సుషుప్త్యాదులయందు ప్రమాతృజ్ఞానము కలుగకబోవుటకు హేతువు ప్రమాతృసాన్నిధ్యము లేకపోవుటయా? లేక, ద్రష్టయొక్క దృగ్లోపమా? (జ్ఞానాభావమా) మొదటిపక్షమున ఆత్మయందు దృష్టనష్టస్వభావముగల ప్రమాతాదికమున కాత్మకంటె మరొకస్థలమునందు స్థితికల్పన సంభవింపకపోవుటవలన "సాన్నిధ్యములేకపోవుట'' యనెడిహేతువు సంభవింప నేరదు. ఇంక ద్రష్టయొక్క దృష్టి (జ్ఞాన) లోపమనెడి హేతువుగూడ "నహిద్రష్టు ర్దృష్టే ర్విపరిలోపో విద్యతే''

శాంకరభాష్యమ్ :—

యాథాత్మ్యం తద్ద్రష్టుం శీలం యేషాం తే తత్త్వదర్శినస్తైస్తత్త్వదర్శిభిః। త్వమపి తత్త్వదర్శినాం దృష్టిమాశ్రిత్య శోకం మోహంచ హిత్వా శీతోష్ణాదీని నియతాని

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆత్మయాథార్థ్యమును తెలిసినవారు సత్తెల్లపుడు సత్తే, అసత్తెల్లపుడు నసత్తే యని సదసత్తులయొక్క నిశ్చయమును గ్రహించిరి. అనగా: నుత్పత్తికి పూర్వమునం దసత్తగు ఘటాదులు ఉత్పత్త్యనంతరమున సత్తులు కానేరవు. సత్త్వాసత్త్వములు విరుద్ధములుగాన నసత్త్వమున్న సమయంబున సత్త్వము ప్రాప్తింపనేరదు. అసత్త్వము నివృత్తమైన పిదప సత్త్వము ప్రాప్తించుననిన వెట్టికుదిరిన బెండ్లియగును పెండ్లియైన వెట్టికుదురునన్నట్లు సత్త్వము ప్రాప్తించినఁగాని యసత్త్వము నివృత్తము కానేరదు. అసత్త్వము నివర్తించినగాని సత్త్వము ప్రాప్తింపనేరదు. కాన నన్యోన్యాశ్రయదోషము ప్రాప్తించును. దాన నసత్తగు నీశరీరేంద్రియ శీతోష్ణాదు లెల్లపుడు నసత్త్వములే. సత్యమగుబ్రహ్మము త్రికాలములయందు సత్యమేయని గ్రహింపనగును.

ద్రష్టకు దృష్టి(జ్ఞాన) లోపము లేదను శ్రుతిచే ద్రష్టకు దృష్టి సంభవమగుచుండ ద్రష్టయొక్క దృష్టి (జ్ఞాన) లోపమువలన సుషుప్త్యాదికమునందు ప్రమాతృత్వము తెలియబడుటలేదు. అనుపపత్తిము సంభవింపనేరదు. కాన: "నాత్మ, ప్రమాతయు (జీవభావము) ననెడి యుభయము సమానమగుటంజేసి సత్యమయ్యెడిని. లేక, మిథ్యయయ్యెడిని" అను నాపత్తి సంభవింపనేరదు.

విమర్శించినచో సద్రూపమగు నాకాశముయొక్క భావమొకానొకదేశమునందును, ఒకానొక కాలమందు లేకపోయినను, సద్రూపమగు పరమాణువుయొక్క యభావము అపరమాణువుండు ప్రదేశముకంటె మరొకప్రదేశమందు గలదు. అట్లే యుత్పత్తికి బూర్వమునం దసద్రూపమగు ఘటాదికమున కుత్పత్త్యనంతరమున సత్త్వము కనబడుచుండ "నాఽసతో విద్యతేభావో నాఽభావో విద్యతేసతః" అసత్తునకు సత్త్వము లేదనియు, సత్తునకు అసత్త్వము లేదనియు జెప్పుట యెట్లుపపన్నమగు" నను యాశంకను విద్వదనుభవముచే "ఉభయోరపి" అను యుత్తరార్థముచే దొలగించుచున్నాడు:—"అంతః" యాథాత్మ్యము; ఎట్లు స్వప్నమునందు ఆకాశము, ఘటము, రజ్జువు, సర్పము మొదలగునవి, నిత్యత్వ, అనిత్యత్వ, సత్యత్వ, అసత్యత్వాది ధర్మవిశిష్టములుగ నిశ్చితములై, జాగ్రదవస్థయందు స్వాప్నికములగు నాయాకాశాదికము బాధింపబడునో (లేకుండునో) యట్లే జాగ్రదవస్థయందుఁ జూడబడు పదార్థములన్నియు నసంప్రజ్ఞాతసమాధ్యవస్థయందు; దత్త్వజ్ఞానముచే బాధింపఁబడును.

ఎట్లు జాగ్రద్వాసనావశమున స్వప్నగతనిత్యత్వాదినిశ్చయము భ్రమాత్మకమగుచున్నదో యట్లే యనాదికాలప్రవృత్త ప్రాగ్భవీయ సంస్కారమువలన జాగ్రదవస్థయందు భాసించు గగనాదినిష్ఠ నిత్యత్వాదినిశ్చయముగూడ భ్రమయేయగును. అనగా! నాత్మయందు గగనాదు లధ్యస్తములని పర్యవసితము.

స్వరూపతః సద్రూపమగు నాపణస్థ రజతాదికమునకు శుక్త్యాదులయం దధ్యాస యనుభవసిద్ధము. కాని యసద్రూపమగు శశశృంగాదుల కధ్యాసము లోకమున బ్రసిద్ధము కానందున దేనియం దేది యధ్యస్తమగునో దాని సామాన్యరూపమునకును, అధ్యస్త విశేషాంశమునకు గల యైక్యముయొక్క యథార్థజ్ఞానము

శాంకరభాష్యమ్:—

యతరూపాణి ద్వంద్వాని వికారో౽యం మన స్నైవ మరీచిజలవ న్మిథ్యా౽వభాసత ఇతి మనసి నిశ్చిత్య తితిక్ష స్వేత్యభిప్రాయః ॥౧౬॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

సత్తుసత్తుగను, అసత్తునసత్తుగను గనుపించుచున్నది. కొందఱు సత్తునసత్తుగను, అసత్తునుసత్తుగను తెలిసికొనుచుండిరి. మఱికొందఱు ఆత్మను సత్తుగను, శరీరాదుల నసత్తుగను తెలిసికొనుచుండిరి. గాన: నే నేపక్షమునవలంబింపవలెననెదవా? నీవాత్మయాథాత్మ్యమును తెలిసికొనినవారల దృష్టి నవలంబించి శోకమోహములను వదలి నియతరూపములగు సుఖదుఃఖాది ద్వంద్వములు, అనియతరూపములగు శీతోష్ణాదిద్వంద్వములు వికారములుగాన మరుమరీచిజలమువలె మిథ్యాభూతములని నిశ్చయించుకొని శీతోష్ణాదులను సహింపుము. ॥౧౬॥

వలన జనించెడి సంస్కారము, పురోవర్తివస్తుగత చాకచక్యాది సందర్శనమువలన నుద్బుద్ధమై యధ్యాసను గూర్చి గారణమగును. అనగా: అధిష్ఠానమగువస్తువు, శుక్తి, తత్సామాన్యరూపము ఇదమ. ఆరోప్యమాణ విశేషము రజతము. ఈరెంటికాపణమునందు "ఇదం రజతం" ఇదిరజతము అను యథార్థజ్ఞానము గలుగును. అట్టి యథార్థజ్ఞానమువలన జనించెడి సంస్కారము పురోవర్తి శుక్తిగతచాకచక్యసందర్శన సముద్బోధితమై "ఇదం రజతం" ఇదిరజతము" అనుభ్రమను (అధ్యాసను) గలిగించును. శశశృంగాదిక మప్రసిద్ధమగుటంజేసి పూర్వోక్త యథార్థజ్ఞానజన్య సంస్కారము సంభవింపకపోవుటచే శశశృంగాధ్యాస యెట్లు సంభవింపనేరదో యట్లే గగనాదికముగూడ నీదృష్టిచే స్వరూపతః నసద్రూప మగుటంజేసి యనాత్మయగు గగనాదికమునకు, సద్రూపమగు నాత్మకు, తమః ప్రకాశములకువలె నైక్యము సంభవింపనందున యాత్మానాత్మైక్యప్రమాజన్య సంస్కారము లేమింజేసి యాత్మయం దనాత్మరూపమగు గగనాద్యధ్యాసము సంభవింపనేరదని శంకింపరాదు.

లఘుధర్మపురస్సరముగ గారణత్వము సంభవించుచుండ గురుధర్మపురస్సరముగ గారణత్వము జెప్పదగదు" అనునియమానుసార మధ్యాసమునుగూర్చి యధిష్ఠానసామాన్యమునకు, ఆరోప్యవిశేషమునకు, నైన యైక్యానుభవమువలన జనించెడి సంస్కారమే కారణము. అనగా! అధిష్ఠానసామాన్యమగు ఇదమునకు ఆరోప్యవిశేషమగు రజతమునకు నగు యైక్యానుభవము "ఇదంరజతం" ఇదిరజతము" అను యనుభవము. అట్టి అనుభవము యథార్థరూపమనియు, భ్రమరూపమనియు విశేషాంశము నపేక్షింపక దజ్జన్యసంస్కారము, శుక్త్యాదులయందుగల్గు, "ఇదంరజతం" ఇదిరజతము అనుభ్రమను (అధ్యాసమును) యెట్లు గల్గించునో అట్లే యాత్మానాత్మల కైక్యము లేకున్నను, శశశృంగాదులవలె దుచ్ఛము (అత్యంతాప్రసిద్ధము) లుగాక వ్యావహారిక సద్రూపములగు గగనాది ప్రపంచమునకు, నాత్మకు. భ్రమాత్మకమగు పూర్వైక్యానుభవమువలన జనించెడి సంస్కారమువలన యాత్మయందు గగనాదుల యధ్యాసము సంభవించును. కనుకనే గగనము నందు నైల్యము స్వరూపతః లేకున్నను, దర్పణప్రతిబింబితమగు గగనమందు నైల్యాధ్యాస సంభవించు చున్నది. కాన జాగ్రదవస్థయందు స్వప్నద్రష్టలచే స్వాప్నికపదార్థములయొక్క యాథాత్మ్య మెట్లు దెలిసికొనబడునో యట్లే మనచే జూడబడిన సదసత్తుల యాథాత్మ్యము దత్త్వవేత్తలచే దెలిసికొనబడును. ఈవిషయమునే "నేహ నానా౽స్తి కించన, అస్తీత్యే వోపలబ్ధవ్యః, అతో౽న్యదార్తం" అను శ్రుతు లనాత్మలకసత్త్వమును ఆత్మకు సత్త్వమును బోధించుచున్నవి. కాన సద్రూపజ్ఞానముచే నసత్తు బాధింపఁబడుచుండ కైవల్యముసిద్ధించునని యాశయము. ॥౧౬॥

గీ॥ అవినాశితు తద్విద్ధి యేన సర్వ మిదం తతమ్ ।
వినాశ మవ్యయస్యాస్య న కశ్చి త్కర్తుమర్హతి ॥౧౭॥

పదవిభాగము :—

అవినాశి—తు—తత్—విద్ధి—యేన—సర్వం—ఇదం—తతం—వినాశం—అవ్యయస్య—అస్య—న—కః—చిత్—కర్తుం—అర్హతి ॥౧౭॥

ప్రతిపదార్థము :—

యేన=ఏసదూపబ్రహ్మముచేత; ఇదం=ఈ; సర్వం=సర్వజగత్తు; తతం=వ్యాప్తమైనదో; తత్=ఆసదాఖ్యబ్రహ్మమును; అవినాశితు=నాశరహితముగ; విద్ధి=తెలిసికొనుము; కశ్చిత్=ఒకానొకడును; అస్య=ఈ; అవ్యయస్య=ఉపచయాపచయములు(వృద్ధిక్షయములు)లేనట్టిబ్రహ్మకు; వినాశం=నాశమును; కర్తుం=చేయుటకు; నార్హతి=తగడు॥౧౭॥

శాంకరభాష్యమ్ :—

కిం పున స్తద్యత్సదేవ సర్వదైవాస్తీత్యుచ్యతే—అవినాశీతి। అవినాశి న వినష్టుం శీల మస్యేతి। తుశబ్దో ఽసతో విశేషణార్థః। త ద్విద్ధి విజానీహి। కిం యేన సర్వ మిదం జగ త్తతం వ్యాప్తం సదాఖ్యేన బ్రహ్మణా సాకాశ మాకాశేనేవ ఘటాదయః। వినాశ మదర్శన మభావ మవ్యయస్య న వ్యే త్యుపచయాపచయౌ న యాతీ త్యవ్యయం త స్యావ్యయస్య। నైత త్సదాఖ్యం బ్రహ్మ స్వేన రూపేణ వ్యేతి వ్యభిచరతి నిరవయవత్వా ద్దేహాదివత్। నా ప్యాత్మీయే నాత్మీయాభావా ద్యథా దేవదత్తో ధనహాన్యా వ్యేతి న త్వేవంబ్రహ్మ వ్యే త్యతోఽ వ్యయ స్యాస్య బ్రహ్మణో వినాశం నకశ్చి త్కర్తు మర్హతి న కశ్చి దాత్మానం వినాశయితుం శక్నో తీశ్వరోఽపి! ఆత్మాహి బ్రహ్మ స్వాత్మని చ క్రియావిరోధాత్ । ॥౧౭॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

సత్తనగనేమి? సామాన్యమా? స్వరూపమా? సామాన్యస్వరూపమైనచో సామాన్యము విశేషసాపేక్షకలదగుటచే ప్రలయదశయందు సర్వవిశేషములు నశించుచుండ విశేషసాపేక్షితంబగు సామాన్యముగూడ నశింపవలెను. సామాన్యమున నాత్మవిశేషము. అట్టియాత్మ ప్రళయమునందుండ సామాన్యమెట్లు నశించుననిన: ఆత్మాతిరిక్తవిశేషములన్నియు కార్యరూపమగుటచేఁ బ్రళయావస్థయందుండవు. ఆత్మ ధర్మిస్వరూపమగుటచే సామాన్యరూపము విశేషము కానేరదు. కాన: పూర్వదోషము ప్రాప్తించుచునే యున్నది.

సత్తు స్వరూపమనిన నది వ్యావృత్తమా?అనువృత్తమా?వ్యావృత్తమనిన నది కల్పితమగుటంజేసి సత్తు నశింపవలసివచ్చును. అనువృత్తమనిన ననువృత్తము సామాన్యరూపము

శాంకరభాష్యతత్త్వబోధిని:—
గాన సామాన్యము విశేషాపేక్షితమగుటంజేసి విశేషములు ప్రలయకాలమునందు నశించుటచే సామాన్యము నశింపవలసివచ్చును. కాన సర్వదా అస్తిత్వముగల యాసత్తనఁగ నేమని శంకింపరాదు.

—:౨వ అధ్యాయము—౧౭వ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

మధుసూదనసరస్వతీయము:—

సద్రూపమగునాత్మ యజ్ఞానముకన్న భిన్నమైనచో నాత్మకుఁ బరిచ్ఛిన్నత్వము ప్రాప్తించెడిని. అట్లైన నాత్మకు జ్ఞానస్వరూపత్వ మంగీకరింపఁదగును. అట్టి జ్ఞానస్వరూపత్వ మాధ్యాసికముకానేరదు. ఆధ్యాసికమేయన్నచో జడత్వము ప్రాప్తించెడిని. కాన నాధ్యాసికముకానట్టి జ్ఞానస్వరూపమగు సద్రూపము జ్ఞాతాత్వర్థమగుటంబట్టి "ఘటజ్ఞానము పుట్టినది, ఘటజ్ఞానము నశించినది" అను ప్రతీతులచే నుత్పత్తి వినాశము నంగీకరింపవలెను. అట్లైన "నేను ఘటమును దెలిసికొనుచుంటిని" అను ప్రతీతులచే జ్ఞానరూపమగు సత్తుకు సాశ్రయత్వము, స్వవిషయత్వముఁ బ్రాప్తించును. కనుక స్ఫురణరూపము, సద్రూపము నగు నాత్మకు దేశకాలవస్తుపరిచ్ఛిన్నత్వము ప్రాప్తించుచుండ సత్తుకు దేశకాలవస్తుపరిచ్ఛేదము లేదని చెప్పుటెట్లు సమంజసమగునను శంకకు సమాధానముగ "అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతం"అని చెప్పెను. స్ఫురణరూపము, నిత్యము, విభువు, నేకమునగు నేసద్రూపముచే దృశ్యమగు నీసకలప్రపంచము వ్యాపింపఁబడెనో యట్టి సత్తును దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యముగఁ దెలిసికొనుము.

ఎందువల ననిన "కశ్చిత్" ఒకానొక యాశ్రయము కాని, విషయము కాని విషయేంద్రియసంబంధము కాని దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యము, అపరోక్షము, నిఖిలప్రపంచానుస్యూతము, స్ఫురణరూపము నగు సత్తుకు "వినాశం" పరిచ్ఛేదమును జేయుటకు సమర్థమైనది కాదు. ఏలయన? ఆశ్రయము, విషయము, విషయేంద్రియసన్నికర్ష మొదలగునవి కల్పితములు. అట్టి కల్పితములు అకల్పితమగు సత్తుకుఁ బరిచ్ఛేదకములు కానేరవు. దేశకాలవస్తుపరిచ్ఛిన్నత్వ మాత్మయం దారోపితమనెదవా? అదిసమ్మతమే. "అహం ఘటం జానామి" (నేను ఘటమును దెలిసికొనుచుంటిని) అను ప్రతీతియం దహంకారమాశ్రయముగను ఘటము విషయముగను భాసించుచుండెను. అందు నుత్పత్తి వినాశములుగల యహంకారవృత్తి సర్వత్ర వ్యాపించియున్న సత్తాస్ఫూర్తికి వ్యంజకముగ నుండును. తార్కికులుకూడ నాత్మమనస్సంయోగమును జ్ఞానహేతువుగ నంగీకరించియుండిరి. కనుక నహంకారవృత్త్యుత్పత్తివినాశములచేత నే-ధ్వన్యవచ్ఛేదముగ శబ్దవత్తును, ఘటాద్యవచ్ఛేదముగ నాకాశవత్తునగు మహాకాశమువలె నహంకారవృత్త్యుపహితమగునట్టియు, స్ఫురణరూపమగు సత్తునం దుత్పత్తివినాశము లుపపన్నము లగుచుండ నేకము స్ఫురణాత్మకముగు సత్తును స్వాభావికముగ నుత్పత్తివినాశములయొక్క కల్పన సంభవింపనేరదు. అహంకార మట్టి సత్తునందధ్యస్తమైనను దానియందుండు తాదాత్మ్యాధ్యాసముచే సత్తునకాశ్రయముగ భాసించుచుండెను.

సుషుప్తియం దహంకారము లేకపోయినను దధ్యాసనావాసితమగు నజ్ఞానమునకు భాసకమగు చైతన్యము స్వతః స్ఫురణచే సుషుప్తియందు స్వప్రకాశస్ఫురణయొక్క సద్భావమును సద్రూపమునకు నిత్యత్వముచేఁ దెలుపుచున్నది. అట్లు కానియెడల (అనగా సుషుప్తియందు సత్తు లేదనినచో) సుప్తోత్థితుండగు పురుషునకు "ఏతావంతం కాలమహం కిమపి నాజ్ఞాసిషం"(ఇంత కాలము నేను దేనినెఱుగను) అను స్మరణము లేకపోయెడిని. సుప్తోత్థితపురుషునకుఁ గలిగెడి యాజ్ఞానము స్మరణరూపము గానేరదు, మఱేమ

శాంకరభాష్యతత్త్వబోధిని :—

"సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్" అను శ్రుతిప్రమితము, సామాన్యవిశేషరహితము, సర్వవిక్రియారహితము, నఖండైకరసము నగు వస్తువే ప్రకృతమున సచ్ఛబ్దముచే నుడువఁబడును. ఆత్మకు వినాశము స్వయముగనా? (తనవలనా?) పరునివలనా? తనవల్లననిన ఘటమఠాదు లవకాశముతోఁగూడునట్లుగ నాకాశముచేత వ్యాప్తమైన ట్లీజంగమస్థావరా

నిన "సుషుప్తికాలమందు నాసంబంధమగుజ్ఞానము లేదు"అని సుషుప్తినుండి మెలకువగాంచినపురుషుఁడూహించుననుటయు సంభవింపనేరదు. (పర్వతమునందు ధూమమువలన వహ్ని నూహించుటకుఁ బక్షవగుపర్వతజ్ఞానమెట్లపేక్షితమో)అట్లే సుషుప్తికాలమందు జ్ఞానాభావము నూహించుటకుఁ బక్షమగుసుషుప్తికాలముయొక్క-జ్ఞానమపేక్షితము. అట్టిజ్ఞానము జాగ్రత్కాలమందు సంభవింపక పోవుటచే సుషుప్తికాలమందు జ్ఞానాభావము నూహించుట వలనుపడదు. మఱియుఁ బర్వతమునందు వహ్నినూహించుటకు ధూమ మెట్లు హేతువగునో యట్లే సుషుప్తికాలమందు జ్ఞానాభావము నూహించుటకు హేతువు సంభవింపనేరదు.

సుషుప్తియందు జ్ఞానముండినయెడల సుప్తోత్థితపురుషుఁడు (నిద్రనుండి మెలఁకువ గాంచినవాఁడు) "నాకు సుషుప్తియందు జ్ఞానము గల"దని స్మరించెడిని. అట్లు స్మరింపకపోవుటవలన (స్మరణాభావమనెడి హేతువుచే) సుషుప్తియందు జ్ఞానాభావము కలదని యూహించుటకు వలనుపడు ననెదవా? అదియు సంభవముకాదు. జాగ్రదవస్థయందే గతదివసమున నొకదానిని జూచియుండినను అది నేటిదివసమున స్మరణకు రానంతమాత్రమున నావస్తువును నిన్నటిరోజున దెలిసికొన లేదనుటకు వీలుపడునా? వీలుపడదు. కనుక: గతదివసమందు గలిగిన జ్ఞానముయొక్క-స్మరణ మిప్పుడు లేకున్నను గతదివసమందు జ్ఞానముకలదు. కనుక స్మరణాభావమనెడిహేతువు వ్యభిచారి యగుటఁజేసి సుషుప్తియందు జ్ఞానాభావమును సాధింపనేరనందున సుప్తోత్థితపురుషునికిఁ గలిగిన "ఏతావన్తం కాలం కిమపి నాజ్ఞాసిషం"(ఇంతకాలము సుషుప్తియందు నేనేమియు గురుతెరుగ)నను జ్ఞానము స్మరణరూపమేకాని యనుమితిరూపము కానేరదు.

జ్ఞానమును గలిగించెడిసామగ్రి లేనందున సుషుప్తియందు జ్ఞానము లేదనియూ యూహించుటకు వలనుబడదు. అట్లైన—సుషుప్తియందు జ్ఞానము లేదనిదెలిసికొని జ్ఞానసామగ్రి లేదనికదా దెలిసికొనదగినది. అట్టి జ్ఞానము లేదనిదెలిసికొనుటకు ముందుగ జ్ఞానసామగ్ర్యభావమును దెలిసికొనవలెను. అనగా జ్ఞానాభావజ్ఞానమునుగూర్చి జ్ఞానసామగ్ర్యభావజ్ఞానము కారణము. అట్టి జ్ఞానసామగ్ర్యభావజ్ఞానమునుగూర్చి జ్ఞానాభావజ్ఞానము కారణము. కనుక—(పెట్టికుదిరినగాని పెండ్లికుదరదు. పెండ్లికుదిరినగాని పెట్టికుదరదనునటుల) అన్యోన్యాశ్రయదోషము ప్రాప్తించును. అందువలన జాగ్రదవస్థయందు గలిగిన "సుషుప్తియందు నేను దేనిని గురుతెరుగను" అను జ్ఞానము స్మరణమేయని యొప్పుకొనవలయును.

ఈవిషయమునే అనగా: జాగ్రదవస్థయందుగల "నేను సుషుప్తియందు దేనిని దెలిసికొనలే"దను స్మరణమువలన సుషుప్తియందహంకారము లేకున్నను యహంకారవాసనావాసితం బగు నజ్ఞానమునకు భాసకమగు చైతన్యము కలదని "యద్వైతన్న పశ్యతి పశ్యన్వైతద్ద్రష్టవ్యం న పశ్యతి। నహి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాత్" అను శ్రుతియు బోధించుచున్నది.

ఈవిధముగనే "యఏవ మయా ప్రాగజ్ఞాత స్స ఏ వేదానీం మయాజ్ఞాతః"(ఏఘటాదికము పూర్వమందు నాచేదెలియబడలేదో యట్టి ఘటాదిక మిపుడు నాచే దెలిసికొనబడె) ననుప్రత్యభిజ్ఞవలన ఘటాద్యజ్ఞానావభాసకమగు స్ఫురణయందే ఘటాదివిషయముగూడ గల్పితము.

శాంకరభాష్యతత్త్వబోధిని.—

త్మకనిఖిలప్రపంచము సద్రూపబ్రహ్మముచే వ్యాప్తమైనది. కనుకనే యా సద్రూపబ్రహ్మము స్వయముగా నాశములేనిదని గ్రహింపుము. ఆత్మకుఁ బరునివలన వినాశము ప్రాప్తించుననెదవా? వినాశమనునది సావశేషత్వ, నిరవశేషత్వములచే రెండు విధములు. (అనగా కొంతమిగిలియుండి నశించుట, అంతయు నశించుట) అది యెట్లనిన? దేవదత్త

ప్రామాణ్యమనగ నజ్ఞాతజ్ఞాపకత్వము (దెలియనిదానిని దెలుపుట) యనిగదా సర్వశాస్త్ర సిద్ధాంతము. ఇట్టి యజ్ఞాతజ్ఞాపకత్వమే ప్రామాణ్యమును నిశ్చయముచేతనే తార్కికులు దెలిసికొనిన పదార్థమునుదెలుపు స్మృతియొక్క వ్యావృత్తినిమిత్తమై "యథార్థానుభవము ప్రమ" అనుప్రమాలక్షణమం దనుభవ పదమును బ్రవేశపెట్టిరి. కాన నీప్రామాణ్యము తార్కికులకుగూడ సమ్మతమే. కనుక నజ్ఞాతములగు ఘటాదులకు జ్ఞాపక మగుటం జేసి స్ఫురణాత్మక మగు నాత్మ ప్రమాణము.

అట్టి యాత్మయందే ఘటాదిప్రపంచము కల్పితము. చక్షురాదీంద్రియముల కజ్ఞాతత్వజ్ఞానమును గలుగ జేయుటయం దసామర్థ్య ముండుటచేసి ఘటాదులయందు నజ్ఞాతత్వము చక్షురాదీంద్రియములచే గ్రహింపఁబడదు. హేతువులేమింజేసి యనుమానప్రమాణముచేతను గ్రహింపఁబడదు. ఇప్పుడు ఘటాదికము గ్రహింపబడుటచే ప్రాక్కాలమందు ఘటాదిక మజ్ఞాతమని యూహింపఁదగుననెదవా, ధారావాహికబుద్ధిస్థలమున (ఇది ఘటము, ఇది ఘటము, ఇదిఘటమని విరామములేకుండగ ఘటజ్ఞానములు జరుసగ గలిగినస్థలమందు) తృతీయజ్ఞానకాలము నవలంబించి యట్టికాలమున జ్ఞాతత్వము ఘటమునందుండినను యా ఘటము పూర్వకాలమందు (ద్వితీయజ్ఞానసమయమందు) జ్ఞాతమే యగుటచే పూర్వకాలమం దజ్ఞాతత్వము లేమింజేసి "యిప్పుడు దెలియఁబడుటచే" అను హేతువు వ్యభిచారిగాన నట్టి హేతువుచే ఘటాదులయందు పూర్వకాలమునం దజ్ఞాతత్వ మూహించుట సంభవింపదు.

"ఇదానీమేవ జ్ఞాతత్వం" (ఇప్పుడే దెలియబడుట) హేతు వనినచో ధారావాహికబుద్ధిస్థలమునందు ప్రథమద్వితీయజ్ఞానవిషయమగుటంజేసి తృతీయజ్ఞానసమయముననే ఘటము దెలియబడ కుండుటచే నట్టి ఘటాదులయం 'దిపుడే దెలియబడె' నను హేతువు లేమింజేసి వ్యభిచారి కానందున "ఇదానీమేవజ్ఞాతత్వం" (ఇపుడే తెలియఁబడుట) అను హేతువుచే ఘటాదుల యం దజ్ఞాతత్వ మూహింపశక్య మగునందువా? అదియు సంభవింపనేరదు. ఎట్లనిన? "ఇపుడే దెలియఁబడుట" అన పూర్వమునందు దెలియబడక, ఇపుడు దెలియఁబడుట యని యర్థము. ఇందు పూర్వమునందు తెలియబడక యనునది విశేషణము. తద్విశిష్టమగు విశేష్యమునకే 'ఇపుడే దెలియఁబడుట' యనియర్థము. అట్టి విశిష్టము హేతు వనఁబడును. అందు "దెలియబడుట" యను విశేష్యము పక్షమగు ఘటాదులయందుండు సమయమున విశేషణమగు "పూర్వమందు దెలియబడక పోవుట" అనునది సాధ్యముగాన నట్టి సాధ్యముతో గూడిన "నిపుడు దెలియంబడుట" అను హేతువే సంభవము కాదు. కాన: 'నిపుడే దెలియుట' అనునది ఘటాదులయం దజ్ఞాతత్వము నూహించుటకు హేతువు కానేరదు. హేతుసాధ్యములకు సామానాధికరణ్యము (ఒకచోట నుండుట) సంభవము. కాన నట్టి హేతువు సంభవ మగు ననెదవా? అట్లైన పక్షమగు ఘటాదులయందు "ఇపుడే దెలియఁబడుట" అను హేతుజ్ఞానమే ఘటాదులయందు "పూర్వమందు దెలియఁబడక పోవుట" అను సాధ్యనిశ్చయరూప మగుటంజేసి సిద్ధసాధన మనెడి దోషము ప్రాప్తించును. సిద్ధసాధన మనగ పక్షమందు సాధ్యనిశ్చయ మున్నను సాధ్యము నూహించుటకు హేతుపురస్సరముగ బ్రవర్తించుట.

శాంకరభాష్యతత్త్వబోధిని:—
దేహము ప్రాణములను విడనాడినపుడు నిరవశేషముగ నశించును, ప్రాణములుండినను దేవదత్తసంబంధమగు ధనము నశించినపుడు "దేవదత్తోనష్టః" దేవదత్తుడు నశించెనని యనెదరు. ఈ నాశము దేవదత్తస్వరూపముండినను ధనసంబంధము నశించుటచే బ్రాప్తించు

"ఘటం న జానామ్యహం" (నేను ఘటమును గురుతెరగ) నను సార్వజనీనానుభవమువలన భాసమానం బగునట్టియు, యజ్ఞాతమగునట్టి స్ఫురణమే స్వస్వరూపమునం దధ్యస్తమగు ఘటాదికమును భాసింపజేయుచున్నది. అట్లైనచో ఘటాదుల కజ్ఞానమందు కల్పితత్వము సిద్ధించుచున్నది. ఘటాదు లజ్ఞానమందుకల్పితములు కానిచో ఘటాదులు జడములు గానట్టి ఘటాదుల కజ్ఞాతత్వము, ఘటాదుల యందుండజ్ఞాతత్వమును భానము లేకపోయెడిని. స్ఫురణము—తనయం దధ్యస్తమగు నజ్ఞానముచేతనే యజ్ఞాతమని శ్రీకృష్ణపరమాత్మ గూడ "అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః" అని ముందు చెప్పఁగలఁడు. ఈయుపన్యాసమువలన దేలిన యాశయమేమి? ఆత్మ విభు వని సిద్ధము. "మహద్భూత మనంత మపారం విజ్ఞానఘన ఏవ, సత్యం జ్ఞాన మనంతం" అను శ్రుతులుకూడ జ్ఞానరూపమగు నాత్మ కనంతత్వమును, మహత్వమును దెలుపుచున్నవి. ఆత్మయందుండు మహత్వ మన నేమనిన? తనయం దధ్యస్తమగు సర్వకార్యములసంబంధము గలుగుట. అనంతత్వ మనగ దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యత్వమని గ్రహింపనగును. ఈజెప్పుట వలన యధిష్ఠానము లేనిదే భ్రమ సంభవింపనందునను, ఒకదాని నొకదానియందే నిషేధించుటసంభవించును గాని అధిష్ఠానము లేనిదే నిషేధము గూడ సంభవింపనందునను(సర్వము శూన్య మనుటవలనసర్వనిషేధముగదా ప్రాప్తించును. అట్టి సర్వనిషేధమును యెచ్చట జెప్పవలెను? అధికరణమంగీకరించక నిషేధించుట యెట్లు సంభవించును? సంభవింప నేరదు. గృహమునందు ఘటము లేదనిచెప్పుట సమంజసమగును గాని, అధికరణమును జెప్పక ఘటములేదని జెప్పుట సమంజసమగునా? కాదు. అట్లే నిషేధాధికరణము లేనిదే "సర్వము శూన్య" మని జెప్పుట యసంగత మగుటవలనను) సర్వము శూన్యమను బౌద్ధైకదేశియగు మాధ్యమికుని మతము తొలగింపఁబడెను. "ఆత్మయందే సర్వము నిషేధింపఁబడును. ఆత్మ సర్వనిషేధాధిష్ఠానము సత్యమను విషయమును "పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరాగతిః" అను శ్రుతియు జెప్పుచున్నది. ఇదేవిషయమును శ్రీమద్భగవద్భాష్యకారులును "సర్వం హి నశ్య ద్వస్తుజాతం పురుషాన్తం వినశ్యతి। పురుషో వినాశ హేత్వభావా న్న వినశ్యతి" (నశించు నిఖిలదృశ్యప్రపంచము పురుషునివరకు నశించును. వినాశహేతువు లేమింజేసి పురుషుడు నశింపడని జెప్పియుండిరి.

పురుషుడునిత్యుడని జెప్పుటచే క్షణికవిజ్ఞానమే యాత్మయను బౌద్ధైకదేశియగు యోగాచారుని మతము నిరస్తము. క్షణికవిజ్ఞానమే యాత్మయన్నచో "బాల్యమునందు యేనేను కందుకముతో క్రీడించితినో ఆనేను వార్ధకమునందు మునిమనుమలను జూచుచుంటిని" అని బాల్యావస్థయందు వార్ధకమునందుండాత్మైకత్వమును దెలిపెడి ప్రత్యభిజ్ఞము కలుగకపోయెడిని. సిన్ననుభవించిన పురుషుడు క్షణికమే యయినచో వానికే నేడు స్మరణము గలుగకపోయెడిని. కనుక నాత్మ నిత్యమే కాని క్షణికము కానేరదని క్షణికవిజ్ఞానవాదము నిర్యుక్తికమని గ్రహింపవలయును.

కనుక నేను, సర్వానుస్యూతము, స్వప్రకాశస్ఫురణరూపము, నగు సత్తు సర్వవిధముల బరిచ్ఛేదశూన్య మగుటంజేసి "నాభావో విద్యతేసతః" సత్తునకభావము లేదని జెప్పుట మిక్కిలి సమంజసము.

శాంకరభాష్యతత్త్వబోధిని :—
నాశము సావశేషనాశము. ఇట్టి రెండువిధములగు నాశములలో నాత్మనాశము సావశేష నాశమా? నిరవశేషనాశమా? నిరవశేషనాశమనినచో నది యాత్మకు సంభవింపనేరదు.
ఏలన? సద్రూపబ్రహ్మము దేవదత్తశరీరమువలె వృద్ధిక్షయములు లేనిది. కను

శంకరానందీయము:—

సత్తు సత్తనుచుంటివి. అసత్తనునది (1) సామాన్యమా? (2) లేక, స్వరూపమా? సామాన్య రూపమగుచో సామాన్యము విశేషము నపేక్షించును గాన విశేషములు కార్యము లగుటంజేసి ప్రళయ కాలము నందట్టి విశేషములు నశించుచుండ విశేషధర్మ మగుటంజేసి సామాన్యము కూడ నశించును. అందువలన సత్తు సామాన్యము కాదు. స్వరూపమే యందువా? ఆట్టి స్వరూపము (1) వ్యావృత్తమా? (2) అనువృత్తమా వ్యావృత్తమందువా? వ్యావృత్తము కల్పిత మగుటంజేసి స్వరూపమునకు నాశమే ప్రాప్తించును. అందువలన ననువృత్తమందువా? సర్వానువృత్తము సామాన్యమే కనుక నది విశేషము నపేక్షించియుండుటంజేసి విశేషములు ప్రళయకాలమందు నశించుచుండ సామాన్యము గూడ నశించుననుపూర్వోక్త దోషమున కుదాదవస్థ్యమే ప్రాప్తించునను యాశంకయందు సత్తు సామాన్యవిశేషరూపము గానందున నాశము సంభవింపదని "అవినాశితు తద్విద్ధి యేన సర్వమిదం తతం" అనుశ్లోకమును జెప్పుచుండెను.

"ఇదం" ఈపరిదృశ్యమానము, అవిద్యాకార్యము, అసద్రూపము నగు నిఖిలప్రపంచము "యేన" అతిసూక్ష్మము, విభువు నగు నేసద్రూపముచే-మరుప్రదేశమందుండు సూర్యకిరణములచే జలప్రవాహమువలె "తతం" లోపల, వెలుపల వ్యాప్తమైనదో "తత్" ఆట్టి సచ్ఛబ్దముచే జెప్పఁబడు వస్తువు "అవినాశి" ఏవిధముగ నసత్తు నశించునో యట్టి వినాశక్రియావిషయత్వమును బొందుట కనర్హ మగుస్వభావము (సత్త) గలది కనుక నవినాశి యనంబడును. అనగ నతిసూక్ష్మము, అతిమహత్తు యగుటం జేసి స్వయముగ వినాశక్రియ నతిక్రమించి నిత్యమే యగునని యర్థము.

ఆత్మ పూర్ణ మగుటంజేసి గగనమువలె నిత్యమైన దను యనుమానప్రమాణ మాత్మకు నిత్యత్వమును సాధించుచున్నది. సర్వప్రకాశక మగు సూర్యు డుండినచో సర్వపదార్థములు గోచరించున ట్లొక దేహమందాత్మ యుండినచో నంతటను సర్వపదార్థములు దెలియఁబడును. ఆత్మ లేనిచో నట్టి యుపలబ్ధికి యన్యథానుపపత్తి ప్రాప్తించును కనుక నర్థాపత్తిప్రమాణముచే గూడ నాత్మకు నిత్యత్వము సిద్ధించుచున్నది.

ఆత్మకు నాశమును జెప్పెడి వారిని గూర్చి ఇట్లు ప్రశ్నింపవలెను. ఏమనిన? (1) ఆత్మ స్వయముగ నశించునా? (2) లేక, మఱియొకదానిచే నశించునా? (3) లేక, ఆశ్రయనాశముచే నశించునా? (4) లేక స్వసంబంధినాశముచే నశించునా (5) లేక, స్వకారణనాశముచే నశించునా (6) లేక, స్వకార్యనాశముచే నశించునా

సావయ మగు వస్తువు స్వావయవములు నశించుటచే నశించును. ఆత్మ నిరవయవముకనుక దనకు నవయవములే ప్రాప్తింపనందున నాత్మకు స్వతః నాశము ప్రాప్తించనందున ప్రథమపక్షము పేక్షణీయము.

ఆత్మకంటె వేఱనెడి వస్తువుకూడ నాత్మస్వరూపమే యగుటచే ననగా నాత్మకంటె వేరగువస్తువు లేదుకనుక స్వనాశనముకు దానే హేతువనినట్లగును. అట్లైన నొకదానికే నాశకత్వ నశ్యత్వములు ప్రాప్తింపక పోవుటచే మఱియొకదానిచే నాత్మకునాశము ప్రాప్తించునను ద్వితీయపక్షముకూడ నిరస్తము.

శాంకరభాష్యతత్త్వబోధిని :—

కనే యక్రియము. కావుననే సద్రూపబ్రహ్మము శరీరాదులవలె స్వరూపముచే నాశములేనిది. (అనగా నిరవశేషనాశ మాత్మకు ప్రాప్తింపనేరదనుట)

నిరవశేషనాశము ప్రాప్తింపకపోయినను దనసంబంధమగు ధనహానిచే దేవదత్తునకు బ్రాప్తించిన సావశేషనాశ మెట్లు ప్రాప్తింపదనెదరా? నదియు దుర్ఘటమే.

"కస్మిన్ను భగవః ప్రతిష్ఠిత ఇతి స్వేమహిమ్ని" అను శ్రుతిచే నాత్మాతిరిక్తమగు నాశ్రయ మాత్మకు లేదని స్పష్టపడుటచే నాశ్రయనాశముచే నాత్మకు నాశమనెడి తృతీయపక్షముగూడ నిరస్తము.

సావయవమగు వస్తువులయందే సంయోగాదిసంబంధములచే మఱియొకటి సంబంధించును. అట్టి సంబంధవిశ్లేషముచే నాద్రవ్యము నశించును. ఆత్మయన్ననో నిరవయవ మగుటంజేసి సంయోగాదిసంబంధములచే మరియొకద్రవ్య మాత్మయందు సంబంధింపనేరదు. కనుక నాత్మకు స్వసంబంధియే లేనందున స్వసంబంధినాశముచే నాత్మ నశించునను చతుర్థపక్షమూ సంభవింపనేరదు.

"న చాస్య కశ్చి జ్జనితా న చాధిపః" (నాత్మపుట్టుటకు మరియొక కారణము లే) దని శ్రుతిచే కారణము నిషేధింపఁబడుచుండుటచే కారణనాశముచే నాత్మ నశించునను పంచమపక్షము నిరస్తము.

"న తస్య కార్యం కరణం చ విద్యతే" అను శ్రుతిచే(నాత్మ కార్యమే లేద)ని నిషేధింపఁబడుచుండ కార్యనాశముచే నాత్మ నశించునను షష్ఠపక్ష మపాస్తము.

కాన నేవిధముగను యాత్మకు నాశము లేనందున నాత్మ యవ్యయ మనఁబడును. అట్టి యవ్యయము, నిత్యసిద్ధ సత్తాకము నగు బ్రహ్మమున కభావమును జేయుటకుగాని, చెప్పుటకుగాని, యేవాఁడయు దగడు అట్లెవఁడైన నాత్మకభావమును జెప్పెనేని దా నాత్మస్వరూపమే గాన స్వీయాభావమే ప్రాప్తించెడిని. ఇది యుఁగాక నాత్మాస్తిత్వమును జెప్పెడి బహుశ్రుతులకు, ప్రత్యక్షాది ప్రమాణములకు విరోధము ప్రాప్తించెడిని. కాన నాత్మ కభావము నెవఁడు జెప్పలేడని యాశయము.

పరమార్థప్రపా :—

పూర్వమందు జెప్పఁబడిన యుక్తులవల్ల సిద్ధమగు నర్థమును యీశ్లోకముచే జెప్పుచుండెను. "యేన" అధ్యాసాశ్రయమగు నధికరణముచే నీదృశ్యప్రపంచమంతయు వ్యాపింపంబడెనో యట్టి సద్వస్తువు యవినాశియని దెలిసికొనుము. శుక్తిక యసత్యమే యగుచో రజత మెటుల భాసింపదో యట్లే సత్యమగు నాశ్రయము లేనిచో అసత్యప్రపంచము భాసింపనేరదు. కనుకనట్టి సద్రూప మవినాశియని తాత్పర్యము. కనుక నాశరహితమగు నాత్మకు వినాశమును నెవఁడును జేయుటకు సమర్థుఁడు గాజాలడు.

నీలకంఠీయము :—

"దేని యభావమే లేదో యట్టి సత్తు కల దనుటలో ప్రమాణ మేమి?" అను నాశంకమీద నీశ్లోకమునుఁ జెప్పుచున్నాఁడు. "ఘటస్సన్" "పటస్సన్" (ఘటము కలదు, పటము కలదు) అని సర్వమునందు సదభేద మనుభవసిద్ధ మగుటచే "యేన సర్వ మిదం తతమ్" సత్పదార్థముచే నీయాకాశాదిసర్వప్రపంచకము వ్యాప్తమైనది. "ఘటో మృత్; శరావో మృత్" (ఘటము మట్టి, శరావము మట్టి) అను ఘటాదులయందు మృదభేదానుభవ ముండుటచే నట్టి ఘటాదులకు మృత్తు యెట్లుపాదానకారణమో, అట్లే సర్వమునుగూర్చి సత్తు ఉపాదానకారణమని తెలియదగును.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

దేవదత్తసంబంధధననాశముచే దేవదత్తునకు సావశేషనాశము ప్రాప్తించినను, ఆత్మసంబంధమగు వస్తువు లేమింజేసి యట్టి సావశేషనాశ మాత్మకు సమకూర్చుట జగదీశ్వరునకైన శక్యముకానేరదు. ఆత్మయనగ బ్రహ్మము. ఉరివలన స్వయముగ నాత్మ నశించుననిన? స్వాత్మయందు క్రియ లేమింజేసి యాత్మయం దట్టి నాశము కూడ ప్రాప్తింపనేరదు. ॥౧౭॥

"ఆటులైన సత్తుగూడ మృత్తువలె వికారి కాదా" అను నాశంకమీద "అవినాశితు తద్విద్ధి" (అసత్తును వినాశరహితముగ దెలిసికొనుము) అని చెప్పెను. అనగా! నిట వినాశమన? పూర్వావస్థాపరిత్యాగము. మృత్తు పూర్వమందున్న పిండాకారత్వమును విడచి ఘటముగా నగుచున్నది. కాన నామృత్తు వికారధారాశ్రయ మగుటచే వినాశస్వభావ (పూర్వావస్థాపరిత్యాగ)ము కలదియై యగుచున్నది. సద్రూపమగు బ్రహ్మమన్ననో యట్లుకాక రజ్జువువలె స్వయముగ నశించకనే కార్యాకార మగుచున్నది. కనుకనే స్వీయములగు సత్తాస్ఫురణములను కార్యము నందర్పించుచున్నది. కనుక నాసద్రూప మగు నాత్మ వినాశరహితము. అట్లే "అజాయమానో బహుధా విజాయతే" (జనన మనెడి వికారమును బొందనివాఁడయ్యును, వియదాది రూపమున యావిర్భవించుచున్నాఁడు) అనియు, "జాత ఏవ న జాయతే కోన్వేనం జనయేత్పునః" లోకదృష్టిచే పుట్టుక కల ఘటాదికము పరమార్థదృష్టిచే పుట్టుటలేదు. ఏలన? స్వాప్నికమృదాదికము జాగ్రదవస్థయందెట్లు తుచ్ఛమో(లేనిదో)యటులే వ్యావహారికదశయందున్న మృదాదికము పరమార్థదశయందు తుచ్ఛమే యగును. అట్టి మృదాదికమునకు ఘటాద్యుపాదానకారణత్వము సంభవింపదు. గనుక పరమార్థదృష్ట్యా పరిణామ్యుపాదానమే లేనందున ఘటాదికము పుట్టునది కాదని జెప్పఁదగును. అందుచే నట్టి ఘటాదికము నెవఁడు పుట్టించును? (ఎవఁడును పుట్టించలేఁడు) ఆటులైన నా ఘటాదిక మెందుచే భాసించుచున్నదనిన; రజ్జుసర్పమువలె భాసించుచున్న దని యుత్తర మీయఁదగును) నను శ్రుతులు గూడ నాత్మ వినాశరహితమని జెప్పుచున్నవి. "తథా ప్రాణా వై సత్యం తేషా మేష సత్యం" (సత్తు సత్య మగుటచేతనే ప్రాణోపలక్షితమగు నీప్రపంచమునకు సత్యత్వము) అనియు, "తస్య భాసా సర్వ మిదం విభాతి" (సత్తుయొక్క భానముచేతనే యీ ప్రపంచము భాసించుచున్న దనియు) శ్రుతులచే ప్రపంచగతసత్తాస్ఫూర్తులే సత్తుయొక్క సత్త్వమం (ఉండుటయం) దు ప్రమాణ మని యర్థము. "అన్నేన సోమ్య శుంగేనాపో మూల మన్విచ్ఛ అద్భి స్సోమ్య శుంగేన తేజో మూల మన్విచ్ఛ తేజసా సోమ్య శుంగేన సన్మూల మన్విచ్ఛ సన్మూలా స్సోమ్యేమాః ప్రజా స్సదాయతనా స్సత్ప్రతిష్ఠాః" అను శ్రుతియు కార్యరూపహేతువుచే సత్తునకు జగదుపాదానత్వమును స్థిరపరుచుచున్నది. "వినాశమునకు హేతు వగున దేదియు సత్తునందు లేమింజేసి సత్తు వినాశరహితము" అని యుత్తరార్థముచే జెప్పుచున్నాఁడు. "న వ్యేతి అపక్షీయత ఇత్యవ్యయః" (అపక్షయమును బొందదుగాన సత్తగు బ్రహ్మ మవ్యయ మనఁబడును. అపక్షయము జన్మాదిసర్వవికారములు కలవానికే ప్రాప్తించును గాన నిట యపక్షయము సర్వవికారోపలక్షణముగ గ్రహింపనగును. ఈచెప్పుటచే సర్వవికారశూన్యమగు సద్రూపబ్రహ్మమునకు నాశము లేదని యర్థము. అట్టి యవ్యయమునకు "వినాశం న కశ్చిత్కర్తు మర్హతి" (ఎవఁడును వినాశమును జేయుటకు దగడు) "న కశ్చిత్" అనుటచే "ద్వితీయాద్వై భయం భవతి" అను శ్రుత్యుక్తరీతిని సద్భిన్న మగున దేదియు లేదు గాన వినాశహేతు వగు మరొక టేమియు లేదని సూచితమైనది.

గీ॥ అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తా శ్శరీరిణః।
అనాశినోఽప్రమేయస్య తస్మా ద్యుధ్యస్వ భారత! ॥౧౮॥

పదవిభాగము :—

అన్తవన్తః--ఇమే--దేహాః--నిత్యస్య--ఉక్తాః--శరీరిణః--అనాశినః--అప్రమేయస్య--తస్మాత్--యుధ్యస్వ--భారత! ॥౧౮॥

ప్రతిపదార్థము :—

అనాశినః=నాశరహితంబైన; అప్రమేయస్య=ప్రమేయముకానట్టి; (జ్ఞానవిషయము కానట్టి) నిత్యస్య=నిత్యమైన; శరీరిణః=జీవునకు; అన్తవన్తః=నాశముకల; ఇమే=ఈ; దేహాః=దేహములు; ఉక్తాః=చెప్పబడినవి; తస్మాత్=జీవుడు నిత్యుడగుటవలన; హేభారత!=ఓభరతాన్వయసంభూతుడవగు నర్జునుడా! యుధ్యస్వ=యుద్ధముజేయుము" ౧౮॥

శాంకరభాష్యమ్ :—

(1) కిం పున స్తదస ద్య త్స్వాత్మసత్తాం వ్యభిచరతీతి। ఉచ్యతే— అన్తవన్త ఇతి। అంతవన్తోఽన్తో వినాశో విద్యతే యేషాం తేఽన్తవన్తో యథా మృగతృష్ణికోదకాదౌ సద్బుద్ధి రనువృత్తా ప్రమాణనిరూపణాన్తే విచ్ఛిద్యతే స తస్యా అంత స్తథేమే దేహాః। స్వప్నమాయాదేహాదివ చ్చాంతవన్తో నిత్యస్య శరీరిణ శ్శరీరవతో ఽనాశినో ఽప్రమేయ స్యాత్మనో ఽన్తవన్త ఇత్యుక్తా వివేకిభి రిత్యర్థః।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(1) సదసత్తులగు నాత్మ శరీరేంద్రియాదులలో యాత్మ యవ్యభిచారియగుటచే "పరమార్థతః" సత్తని నిర్ధారణ చేయఁబడెను. అదేతీరున నసత్తసత్తేయని నిర్ధారణ సేయఁబడినను నసత్తనగ శూన్యముకాదని నిర్ధారణచేయుట యావశ్యకముకాన స్వాత్మసత్తను విడచు నసత్తన నేమియున? నిత్యుఁడును, నాశరహితుడు (పరిణామినిత్యుడుకానట్టియు) ప్రత్యక్షాద్యగోచరుడును, (దేహేంద్రియాదులకు గోచరుఁడు కానట్టియు) శరీరియగు జీవునకు మృగతృష్ణికోదకాదులువలె దేహాదులు "దేహస్సన్" అను సద్బుద్ధిభాక్కులైనను (దేహాదులయందు సద్బుద్ధి యనువృత్తమైనను) ప్రమాణములవలన నిరూపింప నంత

శ్రీధరీయము :—

ఇంతవ ఋపర్వగ్రంథముచే సత్స్వభావ మవినాశివస్తువని సామాన్యముగ జెప్పఁబడెను. శ్లోకమందు దానినే విశేషముగ జూపుచుండెను. "యేన" ఏసద్రూపముచే "ఇదం" ఆగమాపాయములు గల యీదేహాదికము "తతం" తత్సాక్షిగ వ్యాప్తమో "తత్తు" ఆయాత్మ "అవినాశి" నాశము లేనిదని "విద్ధి" తెలిసికొనుము. ఈవిషయమందే "వినాశ మవ్యయ స్యాస్య" అను యుత్తరార్థము హేతువు ॥౧౭॥

శాంకరభాష్యమ్ :—

(2) నిత్యస్యానాశిన ఇతి న పునరుక్తం నిత్యత్వస్య ద్వివిధత్వాల్లోకే నాశస్య చ। యథా దేహో భస్మీభూతో ఽదర్శనం గతో నష్ట ఇత్యుచ్యతే, విద్యమానో

శాంకరభాష్యతత్త్వబోధిని:—

మున నా సద్బుద్ధి లేమింజేసి దేహాదు లంతవత్తులు. (నాశముగలవి) ప్రవాహము ప్రవాహినికంటె వ్యతిరిక్తము కానందున దేహాదుల ప్రవాహము ప్రవాహియగు నాత్మకంటె వ్యతిరిక్తము కాదను శంకను దొలగించుటకే జీవునకు దేహాదు లనిత్యములని వివేకులచే నుడువఁబడెను.

(2) "నిత్యస్య" అను పదమునకు నాశములేనివాఁడని యర్థము. "అనాశినః" అను పదమునకు నాశములేనివాఁడని యర్థము" ఒకపదముచేతనే నాశములేనివాఁడనిసిద్ధించుచుండ నేకార్థమును బోధించుటకు "నిత్యస్య" "అనాశినః" అని రెండుపదములను గీతయందు బ్రయోగించుట బునరుక్తిదోషమని యాక్షేపింపరాదు. నిరవశేషనాశమనియు, సావశేషనాశమనియు నాశము రెండువిధములు. అందు దేహము భస్మీభూతమై కాన్పిం

—: ౨వ అధ్యాయము — ౧౮వ శ్లోకవ్యాఖ్యావిశేషములు :—

మధుసూదనసరస్వతీయము:—

సద్రూపమగు స్ఫురణము దేహధర్మము. దేహ మనుక్షణము నశించుచుండ తద్ధర్మమగు సద్రూపస్ఫురణమున కవినాశిత్వ మెట్లు ప్రాప్తించు నను భూతచైతన్యవాదుల వాదమును నిరాకరించుటకు "నాసతో విద్యతేభావః" అనుశ్లోకము నీశ్లోకమునందు వివరించుచున్నాఁడు.

"అన్తవన్తః" వృద్ధిక్షయరూపములు గలవగుటచే నశించు స్వభావముగల "ఇమే దేహాః" ఈపరిదృశ్యమానములగు దేహములు (ఇట "దేహాః" అను బహువచన స్వారస్యముచే సమిష్టివ్యష్టిరూపములగు విరాట్టు, సూత్రాత్మ, అవ్యాకృతము లనెడి స్థూల, సూక్ష్మ, కారణదేహములు గ్రహింపనగును.) ఇవియన్నియు నిత్యము, నవినాశియు, నాధ్యాసికసంబంధముచే "శరీరిణః" శరీరముగ్గలినట్టియు, స్వప్రకాశస్ఫురణరూపము, సజాతీయవిజాతీయ స్వగతభేదశూన్యమునగు నాత్మయొక్క సంబంధముకలవియై దృశ్యములుగను భోగ్యములుగను శ్రుతులచేతను, బ్రహ్మవేత్తలచేతను జెప్పఁబడుచున్నవి. ఈవిషయమునే తైత్తిరియోపనిషత్తునందు అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయానంద మయములనెడి యయిదు కోశములను గల్పనఁజేసి యట్టికోశముల కధిష్ఠానమగు బ్రహ్మ మకల్పితమని "బ్రహ్మపుచ్ఛంప్రతిష్టా" అనువాక్యముచే జూపఁబడెను. అందు పంచీకృతపంచమహాభూతములు, తత్కార్యములు నగునట్టి మూర్తరాశియు స్థూలసమిష్టిరూపము నగు విరాట్టు యన్నమయకోశ మనంబడును. అట్టి విరాట్టునకు గారణమగునట్టి యపంచీకృతపంచమహాభూతములు తత్కార్యములు నగునట్టియు, సూక్ష్మసమిష్టియు అమూర్తరాశియు నగు హిరణ్యగర్భుఁడు సూత్రాత్మయనఁబడును. "త్రియం వా ఇదం నామ రూపం, కర్మ" అను బృహదారణ్యక వాక్యోక్తరీతిని కర్మతో గూడినదగుటంజేసి క్రియాశక్తి ననుసరించి ప్రాణమయకోశమనియు, నామాత్మక మగుటంజేసి జ్ఞానశక్తిమాత్రము ననుసరించి మనోమయకోశమనియు,

శాంకరభాష్యమ్.—

ప్యన్యథా పరిణతో వ్యాధ్యాదియుక్తో జాతో నష్ట ఇత్యుచ్యతే తత్రానాశినో నిత్యస్యేతి ద్వివిధేనాపి నాశే నాసంబన్ధో ఽ స్యేత్యర్థః ।

శాంకరభాష్యతత్త్వబోధిని.—

పనపుడు దేహము నిరవశేషనాశము కలది. (అనగా కొంచమైనమిగులకుండగ నశించుట) దేహముండినను రోగాదులచేఁ జిక్కినప్పుడు దేహము నష్టమాయెనని చెప్పఁబడును. ఇది సావశేషనాశము. (అనగా దేహము కొంచెము మిగిలి ప్రాణావశిష్టమై యుండుట) కాన: నీరెండునాశములలోను "నిత్యస్య" అను పదముచే నిరవశేషనాశము జీవునకు లేదనియు, "అనాశినః" అను పదముచే సావశేషనాశము లేదనియుఁ జెప్పఁబడుటవలన పునరుక్తి దోషము లేదు.

రూపాత్మకమగుటంజేసి క్రియాశక్తి జ్ఞానశక్త్యాశ్రయమగుటచే కర్తృత్వమునుబట్టి విజ్ఞానమయకోశమనియు జెప్పఁబడినందున ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ స్వరూపుఁడగు హిరణ్యగర్భుఁడు త్రయాత్మక మగు లింగశరీరకోశమనఁబడును. అట్టిలింగశరీరకోశకారణ మాయోపహితచైతన్యరూపము, సర్వసంస్కారశేషములుగల నవ్యాకృత మానందమయకోశమనఁబడును. ఈసర్వశరీరములు యొక్కటగు నాత్మయొక్క సంబంధముగలవి అని "తస్యైష ఏవశారీర ఆత్మా యః పూర్వస్య" అను తైత్తిరీయశ్రుతి జెప్పుచున్న౽.

లేక మూడులోకములయందుగల సర్వప్రాణిసంబంధముకల నీసర్వదేహములు నొక్కటగు నాత్మకు సంబంధించినవిగా జెప్పఁబడుచున్నవి. ఈవిషయముననే "ఏకోదేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా। కర్మాధ్యక్ష స్సర్వభూతాధివాసస్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ" అను శ్రుతులుగూడ విభువు నిత్యుఁడునగు నొక్కయాత్మకే సర్వశరీరసంబంధము గలదనిజెప్పుచున్నవి.

నిత్యత్వమనగ యావత్కాలస్థాయిత్వము. వియదాదులవలె శరీరాదులు కాలముతో నశించినను యట్టి యావత్కాలస్థాయిత్వరూపనిత్యత్వము శరీరాదుల కప్రతిహతమను నాశంకను దొలిగించుటకు "అనాశినః" అని జెప్పెను. దేశమువలన, కాలమువలన వస్తువువలన బరిచ్ఛిన్నములగు నవిద్యాదులు కల్పితము లగుటంజేసి యావత్కాలస్థాయిత్వరూపమగు నౌపచారికనిత్యత్వము ననుసరించి యవిద్యాదులు నిత్యములని వ్యవహరింపబడుచుండెను. ఈవిషయముననే "యావద్వికారంతు విభాగో లోకవత్" (అధ్యా2పా3సూ7అ1)బ్రహ్మసూత్రముగూడబోధించుచున్నది. దేశమువలన,కాలమువలన,వస్తువువలన బరిచ్ఛేద శూన్యము అకల్పితము నగు నాత్మకు వినాశహేతువు లేమింజేసి ముఖ్యమగు కూటస్థనిత్యత్వము కాని యావత్కాల స్థాయిత్వరూపపరిణామి నిత్యత్వమాత్మకు లేదని యాశయము.

ఇట్టియాత్మ కలదనుటయందు ప్రమాణము జూపవలెను. అట్టిప్రమాణములేనియెడల యాత్మ నిష్ప్రమాణమగుటంజేసి శశశృంగాదులవలె యలీకమగును. అట్టిప్రమాణమునుజూపుటకే "శాస్త్రయోనిత్వాత్" (బ్ర. ప్ర-1-అధి-3-సూ-3-) "తం త్వౌపనిషదం పురుషం పృచ్ఛామి" (ఉపనిషద్వాక్యగమ్యుఁడు బ్రహ్మమనుప్రమాణము దెలుపు సూత్రారంభసామర్థ్యమువలన నాత్మకు వస్తుపరిచ్ఛేద మపరిహార్య) మను శంకకు సమాధానముగ "అప్రమేయస్య" అని జెప్పఁబడెను.

శాంకరభాష్యమ్॥—

(౩) అన్యథా పృథివ్యాదివ దపి నిత్యత్వం స్యా దాత్మన స్త న్మా భూ దితి నిత్య స్యానాశిన ఇత్యాహ అప్రమేయస్య న ప్రమేయస్య ప్రత్యక్షాదిప్రమాణై రపరిచ్ఛే

శాంకరభాష్యతత్త్వబోధిని॥—

(౩) లేక, "నిత్యస్యానాశినః" అను రెండిటిలోనొకేవిశేషణము జీవునకన్నచోఁ బృథివ్యాదులవలె 'జీవుడు పరిణామినిత్యుఁడు' అను నాశంక జనించును. అట్టి యాశంకను దొలఁగించుటకు "నిత్యస్య" "అనాశినః" అను రెండువిశేషణములు జీవున కీయఁబడినవి కానఁ బునరుక్తిదోషము ప్రాప్తింపనేరదు.

"తం త్వౌపనిషదం పురుషం పృచ్ఛామి" అను శ్రుతివలన నాత్మ యుపనిషద్గమ్యుఁడగుచుండఁగా (అనఁగా నుపనిషద్వాక్యమువలనఁగలుగు ప్రమావిషయుఁడగుచుండఁ) నాగమప్రవృత్తికిఁ బూర్వమునందుఁ బ్రత్యక్షాదులచే నాత్మను తెలిసికొనుటకు బ్రయత్నింప నట్టి యాత్మ తెలియబడనందున యాగమము అజ్ఞాతార్థజ్ఞాపకమగుచుండ నప్రమేయత్వ మాత్మ కెట్లుసంభవించుననిన?

"ఏకధైవాను ద్రష్టవ్య మేతదప్రమయం ధ్రువం" అప్రమయమప్రమేయం "న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽయ మగ్నిః త మేవ భాన్త మనుభాతి సర్వం తస్య భాసా సర్వ మిదం విభాతి" అను శ్రుతులవలన స్వప్రకాశచైతన్యరూప మాత్మయని సిద్ధమగుచున్నది. కాన నట్టి సర్వావభాసకమగు నాత్మకు తాను భాసించుట నిమిత్తమై తనచేఁ భాసింపఁ బడుదానియపేక్ష సంభవింపదు. మఱేమనిన? అజ్ఞానము, తత్కార్యములు తనయందు కల్పితములు. "యక్షానురూపోబలిః" (యక్షునకుదగిన బలి నివ్వవలె)నను న్యాయానుసారము కల్పితములగు నవిద్యాతత్కార్యములకు గల్పితవృత్తివిశేషమే విరోధి యగుటంబట్టి యజ్ఞాన తత్కార్యములయొక్క నివృత్తికొఱకు గల్పితమగువృత్తివిశేషము నాత్మయపేక్షించును. ఆట్టివృత్తివిశేషము "తత్త్వమసి"అనునది మొదలగు వాక్యములవలననే జనించును గాన స్వేతరకల్పితనివర్తకవృత్తి విశేషోత్పత్తి నిమిత్తము శాస్త్ర మారంభింపఁబడెను. ఆత్మ స్వతః యెల్లప్పుడు భాసించుట చేతను, సర్వకల్పనాధిష్ఠాన మగుటచేతను యాత్మకు తుచ్ఛత్వము సంభవింపదు.

అవిద్యాతత్కార్యములు కల్పితము లెట్లగునో అట్లే "ఏకమేవాద్వితీయం" "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ" ఇత్యాదిశాస్త్రము స్వప్రమేయానుసారము (స్వప్రమేయము లెటుల కల్పితమో అట్లులనే) తనకుగూడ కల్పితత్వమును దెలుపుచున్నది. అట్లుకానిచో నట్టిశాస్త్రమునకే ప్రామాణ్యము దుర్ఘటమయ్యెడిని. కల్పితమున కకల్పితపరిచ్ఛేదకత్వము సంభవింపదని పూర్వము జెప్పఁబడెను. ఆత్మకు స్వప్రకాశత్వమును శ్రీశంకరభగవత్పాదులుగూడ యుక్తివలనఁగూడఁ జెప్పియుండిరి. అదియెట్లనిన? "యత్ర జిజ్ఞాసోస్సంశయవిపర్యవ్యతిరేకప్రమాణానా మన్యతమ మపి నాస్తి తత్ర తద్విరోధి జ్ఞాన మితిసర్వత్ర దృష్టమ్। అన్యథా త్రితయాన్యతరాపత్తేః। ఆత్మని చాహం నాహం వేతి న కస్య చి త్సంశయః। నాపి నాహ మితి విపర్యయః, వ్యతిరేకః ప్రమా వేతి"వి వట జిజ్ఞాసువునకు సంశయ,విపర్యయ, వ్యతిరేకజ్ఞానములయం దొకటైన

శాంకరభాష్యమ్:—

ద్య స్యేత్యర్థః। నన్వాగమే నాత్మా పరిచ్ఛేద్యతే ప్రత్యక్షాదినా చ పూర్వం। న, ఆత్మన స్స్వత స్సిద్ధత్వాత్। సిద్ధే హ్యాత్మని ప్రమాతరి ప్రమిత్సోః ప్రమాణాన్వేషణా భవతి। న హి పూర్వ మిత్థ మహ మిత్యాత్మాన మప్రమాయ పశ్చా త్ప్రమేయపరిచ్ఛేదాయ ప్రవర్తతే। నహ్యాత్మా నామ కశ్చి దప్రసిద్ధో భవతి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"ఏతదప్రమేయం" ఈ యాత్మస్వరూపము అప్రమేయము. (ప్రమావిషయముకాదు) అని శ్రుతియే చెప్పుటవలన నాత్మ స్వతస్సిద్ధమగుటంబట్టి యప్రమేయము.

ప్రమాణములేనిదే యాత్మ యెట్లుసిద్ధించుననిన? ప్రమాతయగు నాత్మ సిద్ధించినవుడు ప్రమేయమునుగూర్చి ప్రమిత్సువగు ప్రమాత ప్రమాణాన్వేషణముఁజేయును. (అనఁగా నెవఁడు వస్తుయాథార్థ్యమును తెలిసికొనఁగోరునో వాడే ప్రమాత, అట్టిప్రమాతయే వస్తుయాథార్థ్యజ్ఞానమునకు హేతువగు ప్రమాణమును వెదకును. పూర్వమునందు నేనిట్టివాఁడనని యాత్మస్వరూపమును దెలిసికొనక యెవఁడును వస్తుయాథార్థ్యమును దెలిసికొనుటకు బ్రవర్తింపఁడు. ప్రమాతయే లేనిచో నెవనికి ప్రమాణాన్వేషణము? కానఁ ప్రమాణాన్వేషణమునకు బూర్వము ప్రమాతసిద్ధించియేయుండును. ఎవనికిని యాత్మయనునది యప్రసిద్ధము కాదు. కాన: ప్రమాణాన్వేషణమునకుఁ బూర్వమునందుసిద్ధించిన యాత్మ యప్రమేయ మనకతప్పదు.

నుండదో యచట తద్విరోధిజ్ఞానము కలదని నిశ్చయింపవలెను. అటులు కానిచో సంశయవిపర్యయవ్యతిరేక జ్ఞానములలో నేదైన నొకటి యుండెడిని. అనగా నొకస్థాణువునుజూచి "ఇదిస్థాణువు" అను నిశ్చయమున్నచో "ఇది స్థాణువా? పురుషుడా?" అను సంశయము కాని "ఇది పురుషుడు" అను విపర్యయ జ్ఞానము కాని, వ్యతిరేకప్రమ కాని యుండదు. అట్లే యాత్మయందు "నేను నేనా? నేను కానా?" అను సంశయము కాని, "నేను నేను కాను" అను విపర్యయజ్ఞానము కాని, వ్యతిరేకప్రమ కాని లేనందున సంశయ విపర్యయవ్యతిరేకములకు ధర్మియగు నాత్మయొక్క స్వరూపప్రమ (యథార్థజ్ఞానము) "ధర్మ్యంశే సర్వమభ్రాన్తం ప్రకారే తు విపర్యయః" అనున్యాయమున సర్వదా అందరికి కలదని నిశ్చయింపవలసినది. కనుకనే "ప్రమాణ మప్రమాణం చ ప్రమాభాస స్తథైవచ। కుర్వన్త్యేవ ప్రమాం యత్ర తదసంభావనా కుతః" దేనియందు ప్రమనుగాని, అప్రమనుగాని, సంశయమునుగాని పొందెదరో అట్టివస్తువ లేదని చెప్పుటకు యెట్లువీలుపడును? వీలుపడదు. కాన స్వప్రకాశము సదూపము ధర్మియు నగు నాత్మయందు ప్రామాణ్యా ప్రామాణ్యముల విశేషమేమియు లేదని యాశయము.

బాహ్యపదార్థమునందు—క్లుప్తమగు విరోధిజ్ఞానముచేతనే సంశయాది ప్రతిబంధము సంభవించుచుండ అనగా స్థాణువునందు "ఇదిస్థాణువు" అను విరోధజ్ఞాన ముండినపు "ఇది స్థాణువా? పురుషుడా?" అను సంశయము, "ఇది పురుషుడు" అను విపర్యయజ్ఞానము కలుగదు. అట్టి సంశయ విపర్యయ (భ్రమ) జ్ఞానములకు "ఇదిస్థాణువు" అను నిశ్చయము ప్రతిబంధకము. కాన బాహ్యపదార్థమగు స్థాణ్వాదులయందు

శాంకరభాష్యమ్:—

(4) శాస్త్రం త్వన్త్యం ప్రమాణ మతద్ధర్మాధ్యారోపణమాత్రనివర్తకత్వేన ప్రామాణ్య మాత్మని ప్రతిపద్యతే న త్వజ్ఞాతార్థజ్ఞాపకత్వేన। తథా చ శ్రుతిః :— "యత్సాక్షా దపరోక్షా ద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః" (బృ. 3-4-1) ఇతి। యస్మా దేవం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(4) అనాత్మలగు దేహాదులు వ్యవహారదశయం దజ్ఞాతములు. అట్టి యజ్ఞాత దేహాదిగ్రాహకము లగుటంజేసి వ్యవహారదశయందుఁ బ్రత్యక్షాదులు ప్రమాణములు. కాన నంతఃకరణోపాధి విశిష్టులయందు యథాసంభవముగఁ బ్రత్యక్షాదిప్రమాణ ప్రవృత్తియున్నను శుద్ధమునందు ప్రత్యక్షాది ప్రమాణములకు ప్రవృత్తి సంభవింపనేరదు. అయినను "ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యః" అను తద్ధితప్రత్యయశ్రుతిచే విధింపఁబడు వేదాంతశ్రవణవిషయమగు శాస్త్రమునకు శుద్ధమునందు బ్రవృత్తి సంభవించును. కాన బ్రహ్మము శాస్త్రజన్యప్రమావిషయుండగుచుండఁగా నప్రమేయత్వ మెట్లుసంభవించునని యాక్షేపింపరాదు.

క్లప్తవిరోధియగు "ఇదిస్థాణువు" అను జ్ఞానాదులచేతనే "ఇది స్థాణువా? పురుషుడా?" అను సంశయము యొక్కయు, "ఇదిపురుషుడు" అను విపర్యయముయొక్కయు ప్రతిబంధము సంభవించుచుండ అంతర పదార్థమగునాత్మయందు స్వభావభేదకల్పన (సంశయాది ప్రతిబంధకత్వకల్పన) న్యాయముకాదు. అట్లైనచో సర్వవిప్లవము ప్రాప్తించెడిని. కాన నాత్మ సర్వదా భాసమాన మగునేని "నాయందు ఘటజ్ఞానము కలిగినదా? లేదా?" అను సంశయము సంభవించెడిని.

ఆత్మమనస్సంయోగమాత్ర మాత్మసాక్షాత్కారమును గూర్చి హేతువు. అట్టి యాత్మమనస్సంయోగము జ్ఞానమాత్రమును గూర్చి హేతు వగుటంబట్టియు, ఆత్మమనస్సంయోగమువలన గలిగెడి జ్ఞానమునందు ఘటాదులు భాసించినను సమూహాలంబనన్యాయమున తార్కికసిద్ధాంతరీతిననుసరించినను నాత్మ భానముకూడదప్పదు. అనగా ఘటజ్ఞానము కలిగినపుడాజ్ఞానమునందే యాత్మ భాసించునని తార్కికులొప్పుకొనితీరవలయు నని యాశయము.

అటులైనచో నాజ్ఞానము "ఘటమును నేను దెలిసికొనుచుంటిని" అనికదా. నేను అనునది యాత్మ. అట్టి యాత్మప్రత్యక్షమందు మానసత్వ మను ధర్మ ముండును. ఘటాదిప్రత్యక్షము చక్షురింద్రియమువలన గలుగును గాన దానియందు చాక్షుషత్వ మను ధర్మ ముండును. కాన నొకజ్ఞానమందే యాత్మఘటములు భాసించినచో నాజ్ఞానమునందు మానసత్వ చాక్షుషత్వ ములనెడి ధర్మద్వయ ముండవలసివచ్చును. అట్లైన నాధర్మములకు సాంకర్య మేర్పడెడిని. అట్లు సాంకర్య మంగీకరించినచో నాధర్మములు జాతులు కాకపోయెడిని. అని శంకింపఁజనదు. చందనఖండముతో చక్షురింద్రియమునకు సంబంధాదు లుండినపుడు "ఇది చందనఖండము" అను ప్రత్యక్షము కలుగును. అట్టి ప్రత్యక్షము కలుగుటకు పూర్వమందు చందనఖండమునందుండు సౌరభస్మృతి గలిగినచో నాసౌరభస్మృతిసహకృతచక్షుస్సంయోగాదులవలన "చందనఖండం సురభి" (చందనఖండము సువాసన కలది.) అను ప్రత్యక్షము జనించును. అట్టి ప్రత్యక్షము

శాంకరభాష్యమ్ :—

నిత్యో ఽవిక్రియశ్చాత్మా తస్మా ద్యుధ్యస్వ యుద్ధా దుపరమం మాకార్షీ రిత్యర్థః। న హ్యత్ర యుద్ధకర్తవ్యతా విధీయతే। యుద్ధే ప్రవృత్త ఏవ హ్యసౌ శోకమోహప్రతిబద్ధ స్తూష్ణీ మాస్తే తస్య కర్తవ్యప్రతిబంధాపనయనమాత్రం భగవతా క్రియతే। తస్మా ద్యుధ్యస్వే త్యనువాదమాత్రం న విధిః ॥ ॥౧౮॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

శాస్త్రముచే ప్రత్యగ్బ్రహ్మము చెప్పఁబడుటంజేసి ప్రమాతాదివిభాగము తొలఁగిపోవును. కాన: శాస్త్ర మంత్యప్రమాణము. అపౌరషేయమగుటంజేసి నిర్దోషము. దోషరహితమగుటచేఁ బ్రమాణము. అయినను బ్రత్యగాత్మ స్వతస్సిద్ధమగుటవలన నవిషయుఁడు. అవిషయుమగు ప్రత్యగాత్మయందు శాస్త్ర మెట్లుప్రమాణమగు ననిన?

ప్రత్యగాత్మ స్వయముగా భాసించినను "మనుష్యోఽహం" "కర్తాఽహం" "భోక్తాఽహం" అని యాత్మయందు దద్ధర్మములుకాని కర్తృత్వ, భోక్తృత్వాదు లారోపితములు. అట్టి యాత్మధర్మములుకాని కర్తృత్వభోక్తృత్వాదులను "సిద్ధంతు నివర్తకత్వాత్" అను న్యాయమున శాస్త్ర మాత్మనుండి నివర్తింపఁజేయును. కాన: నతద్ధర్మాధ్యారోపణమాత్రనివర్తకమగుటచే శాస్త్ర మాత్మవిషయమున ప్రమాణము.

అజ్ఞాతములగు ఘటాదులయందువలె నాత్మ స్ఫురణాతిశయజనకమగుటచే శాస్త్రమాత్మయందుఁ బ్రమాణ మెట్లుకానేరదని యాక్షేపింపరాదు. ఆత్మ "యత్సాక్షాద

చందనఖండాంశమందు లౌకిక మనియు, సౌరభాంశమునం దలౌకిక మనియు జెప్పఁబడును. కాన నట్టిప్రత్యక్షమునందెట్లు "చందనఖండాంశముచే లౌకికత్వము, సౌరభాంశముచే నలౌకికత్వము" అనెడి రెండుధర్మము లుండునో అట్లే "ఘట మహం జానామి" (నేను ఘటమును దెలిసికొనుచుంటిని) అను జ్ఞానమందు "ఘటాంశముచే చాక్షుషత్వము, ఆత్మాంశముచే మానసత్వము" అను రెండు ధర్మము లుండుటయందేమియు విరోధము లేదు. సాంకర్య మను దోషము ప్రాప్తించు ననెదవా? సాంకర్యము జాతిబాధకము కానేర దని తార్కికులే యంగీకరించిరి. సాంకర్యము జాతిబాధక మన్నను చాక్షుషత్వమానసత్వాదులు జాతులు కావనియే తార్కికుల సిద్ధాంతము. కాన "ఘట మహం జానామి" అను నొక జ్ఞానమునందే ఘటము, ఆత్మయు భాసించును. ఈజెప్పుటవలన వ్యవసాయమాత్రమున నాత్మ భాసించుటకు సామగ్రి సంభవించుచుండ ననువ్యవసాయమునది ప్రత్యేకముగ నంగీకరింపవలయు నను మతము నిరస్తము. అనగ మొట్టమొదట "ఇది ఘటము అను జ్ఞానము కలుగును. దీనిని వ్యవసాయజ్ఞాన మని శాస్త్రజ్ఞులు వ్యవహరించెదరు. ఈజ్ఞాన మెట్టిదో తెలియవలె ననిన నాజ్ఞానానంతరమున "నేను ఘటమును తెలిసికొనుచుంటిని." అను జ్ఞానము కలుగును. దీనినే యనువ్యవసాయమందురు. ఇట్టి యనువ్యవసాయముచే ప్రాథమికజ్ఞానము ప్రత్యక్షముగనో, అనుమితిగనో లేక శాబ్దముగనో దెలిసికొనదగును. ఇట్టియనువ్యవసాయమునందే ఆత్మ భాసించును. ప్రాథమికజ్ఞానము (వ్యవసాయము) నందాత్మ భాసింపదు. కాన ననువ్యవసాయమను నది వ్యవసాయాత్మకజ్ఞానముకన్న భిన్నముగ నంగీకరింపవలయునని కొందరు చెప్పెదరు. పూర్వ మందు

శాంకరభాష్యతత్త్వబోధిని—
"యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః" (సర్వాంతరమగు నాత్మస్వరూపమైన పరబ్రహ్మము ప్రమాణాపేక్షను విడిచియే యపరోక్షానుభవాత్మకము.) అను శ్రుతివలన నపరోక్షరూపబ్రహ్మము స్వతస్సిద్ధమగుటచే శాస్త్ర మాత్మయం దజ్ఞాతార్థజ్ఞాపక మగుటచేఁ బ్రమాణము కానేరదు. (అనగా తెలియఁబడని విషయమును దెల్పుటచే శాస్త్రము ప్రమాణమని చెప్ప నలవికాదు.)

కాన: నాత్మ యప్రమేయ మగుటచే నిత్యము. నిత్యమగుటంబట్టి యాత్మనాశశంక ననుసరించి శోకమోహావిష్టుఁడవై స్వధర్మమగు యుద్ధమును వదలుట యుక్తము కాదు. శరీరాదులు వస్తువులు కానేరవు. అంశీవత్తులు ఆట్టియవస్తువుల నుద్దేశించి శోకమోహావిష్టుఁడవై యుద్ధము బరిత్యజించుట న్యాయముకాదు. కాన: యుద్ధమును జేయుము. యుద్ధమును బరిత్యజింపకుము.

చెప్పిన రీతిని అనగా నాత్మప్రత్యక్షమును గూర్చి ఘటాదిప్రత్యక్షమును గూర్చియు నాత్మమనస్సంయోగము కారణమని జెప్పుటచే ఘటాదిప్రత్యక్షసామగ్రీకాలమున నుభయప్రత్యక్షసామగ్రియు నుండుటవలన సమూహాలంబనాత్మకమగు "నేనుఘటమును తెలిసికొంటిని" అనుఘటాత్మవిషయకవ్యవసాయాత్మకజ్ఞానము కలుగునని జెప్పుటవలన అనువ్యవసాయమనెడి జ్ఞానాంతరమంగీకరింపవలయునను మతము నిరస్తము. మఱియు: ఘటము విషయము. ఘటాదిజ్ఞానము విషయి, ఘటమునందు విషయత్వముండుటయందు, ఘటాదిజ్ఞానమునందు విషయిత్వముండుటయందా రెంటియందు వైజాత్యము కలదు. ఎట్లనిన? ఘటమునందు ఘటత్వముండును. ఘటజ్ఞానమునందు జ్ఞానత్వముండును. ఈ రెండును భిన్నజాతులు. కాన: ఘటత్వజాతి నవలంబించుకొని ఘటమునందు విషయత్వముండును. జ్ఞానత్వజాతి నవలంబించుకొని ఘటజ్ఞానమునందు విషయిత్వముండును. అదేవిధమున "ఇది ఘటము" అనెడి వ్యవసాయజ్ఞానమునందు విషయత్వముండుటయందు "ఘటమును నేను తెలిసికొనుచుంటిని" అనెడి యను వ్యవసాయజ్ఞానమునందు విషయిత్వముండుటయందును వైజాత్యము జెప్పవలెను. అట్టివైజాత్యము కానవచ్చుటలేదు. ఏలయన? "ఇది ఘటము" అనెడి వ్యవసాయమునందు జ్ఞానత్వమేయుండును. "నేను ఘటమును తెలిసికొనుచుంటిని" అనెడి అనువ్యవసాయమునందు జ్ఞానత్వమే యుండును. అట్టిజ్ఞానత్వమునకు భేదములేనందున వ్యవసాయానువ్యవసాయములయందు విషయత్వవిషయిత్వవ్యవస్థాపకవైజాత్యము లేనందున అనువ్యవసాయమనెడి జ్ఞానాంతరమంగీకరింపవలయునను మతము దూరముగ నిరస్తము.

వ్యవసాయాత్మకజ్ఞానభానము నిమిత్త మనువ్యవసాయము నంగీకరింపవలయు ననెదవా? అదియు సంభవము కాదు. ఏలన? దీపము తనకన్న భిన్నమగుపదార్థములను భాసింపజేయును. తనచే తానూ భాసించును కాని తాను భాసించుటకు మఱియొకదీపము నెట్లపేక్షింపదో అట్లే వ్యవసాయాత్మక జ్ఞానముకూడ స్వవిషయమగు ఘటాదివ్యవహారమునకు హేతువగుచు స్వవ్యవహారమునకుకూడ హేతువగును. కాన వ్యవసాయాత్మక జ్ఞానవ్యవహారార్థ మనువ్యవసాయాత్మక జ్ఞాన మంగీకరింప నవసరము లేదు.

వ్యవహారమునందు వ్యవహర్తవ్యజ్ఞానము కారణము. అనగా "ఇది ఘటము" అనుశబ్దప్రయోగమును గూర్చి వ్యవహర్తవ్య(ఘటశబ్దార్థ) మగుఘటముయొక్క జ్ఞానము కారణము. (ఘటజ్ఞానము లేనిచో "ఇది ఘటము"

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆత్మకు నిత్యత్వాదుల నుపపాదించి "తస్మాద్యుధ్యస్వ భారత!" యని యుద్ధకర్మను విధించుటచే జ్ఞానకర్మసముచ్చయ మీగీతయందు శ్రీకృష్ణభగవానునిచే నుడువఁబడెనని శంకింపరాదు.

ఈ గీతయందు యుద్ధ కర్తవ్యత్వము విధించుటలేదు. మఱేమనిన? అర్జునుఁడు స్వధర్మమగు యుద్ధమునందు స్వతః ప్రవృత్తుఁడు. అట్టి విధమునఁ బ్రవృత్తుఁడైనను, యుద్ధప్రారంభసమయమున సైన్యములను బరికించి "కథం భీష్మ మహం సంఖ్యే" అనునది మొదలు శోకమోహములచే యుద్ధమునందుఁ బ్రతిబద్ధుఁడై ఊరకుండెను. శ్రీకృష్ణపరమాత్మ యర్జునునకుఁగల యుద్ధప్రతిబంధాపనయనముమాత్రమును చేసెను. (అనఁగా యుద్ధమునకుఁ బ్రతిబంధకమగు శోకమోహముల నివృత్తిని శ్రీకృష్ణ పరమాత్మచేసెను.

అనెడి శబ్దప్రయోగము సంభవింపనేరదనుట) అదేవిధమున ఘటజ్ఞానమును వ్యవహరించుటకు తజ్జ్ఞానరూపానువ్యవసాయాత్మకవ్యవహర్తవ్యజ్ఞాన మపేక్షితము కాన ననువ్యవసాయ మంగీకరింపవలయునని శంకింపవలదు.

వ్యవహారమునుగూర్చి వ్యవహర్తవ్యజ్ఞానము కారణమనువిషయ మంగీకార్యమే. కాని వ్యవహర్తవ్యజ్ఞానరూపకారణము వ్యవహర్తవ్యభిన్నము కావలెనను నియమములేదు. అట్లైనచో వ్యవహారమునుగూర్చి వ్యవహర్తవ్యభిన్నమగు వ్యవహర్తవ్యజ్ఞానపురస్సరముగ కారణత్వము జెప్పవలసివచ్చును. అట్టిధర్మము గురుధర్మమగును. అట్టిధర్మముకన్న లఘువగు వ్యవహర్తవ్యజ్ఞానత్వధర్మపురస్సరముగనే కారణత్వము—(లఘుధర్మపురస్సరముగ కారణత్వము సంభవించుచుండ గురుధర్మపురస్సరముగ కారణత్వము జెప్పవలదను నియమానుసారము) చెప్పవలెను. కాన లఘుధర్మమగు వ్యవహర్తవ్యజ్ఞానత్వము—స్వప్రకాశ మగుటంజేసి వ్యవహర్తవ్యమగు ఘటజ్ఞానమునందు కలదు. అందుచే వ్యవహర్తవ్యజ్ఞానత్వధర్మపురస్సరముగ ఘటజ్ఞానరూపమగు వ్యవసాయ (జ్ఞాన)ము ఈశ్వరజ్ఞానమువలె, యోగిజ్ఞానమువలె, "ప్రమేయం" అను జ్ఞానమువలె స్వవ్యవహారమునుగూర్చి హేతువగుచుండ ఘటజ్ఞానవ్యవహారనిమిత్త మనువ్యవసాయ మంగీకరింపవలయుననుయుక్తి దూరతః నిరస్తము.

అనువ్యవసాయ మనెడి జ్ఞానాంతరము కలదనువారినిగూర్చి యిట్లు ప్రశ్నింపవలయును. అనువ్యవసాయజ్ఞానము ఘటజ్ఞానవ్యవహారమునుగూర్చి ఘటజ్ఞానత్వధర్మపురస్సరముగ హేతువా? లేక ఘటజ్ఞానజ్ఞానత్వధర్మపురస్సరముగ హేతువా? అని. ఉభయమందుండునది జ్ఞానత్వమే. కాన నాధర్మద్వయము ఘటజ్ఞానమందే సంభవించుచుండ నారెంటిలో లఘుధర్మమగు ఘటజ్ఞానత్వపురస్సరముగనే ఘటజ్ఞానవ్యవహార ముపపన్నమగుచుండ ఘటజ్ఞానవ్యవహారార్థ మనువ్యవసాయాత్మకమగు ఘటజ్ఞానజ్ఞానము నంగీకరింపవలయునను వాదము నిర్యుక్తికము.

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఇచట దత్త్వమిది. అపూర్వవిధి, నియమవిధి, పరిసంఖ్యావిధియని విధి మూఁడు విధములు. అందు అపూర్వవిధియనఁగ కాలత్రయమునందు నితరప్రమాణములచేఁ బ్రాప్తింపనిదానిని విధించునది యపూర్వవిధి. "వ్రీహీన్ప్రోక్షతి" క్రతువునఁ బురోడాశమునకు వ్రీహులను (ధాన్యమును) యుదకముచేఁ బ్రోక్షణము సేయవలెను. తండుల (బియ్యము) నిమిత్తము ధాన్యమును దడుపుట యేకాలమునందు నేప్రత్యక్షాదులచేతను సిద్ధము కాదు. అట్టి యపూర్వమగు ప్రోక్షణమును "వ్రీహీన్ప్రోక్షతి" అను విధివాక్యము విధించుచున్నది. ఆవిధముగా నర్జునునకు యుద్ధము ప్రమాణాంతరముచేఁ బ్రాప్తింపని యెడల "తస్మాద్యుధ్యస్వభారత" అను వాక్యముచే యుద్ధము విధింపఁబడుచున్నదని

కనుకనే ఒక వ్యవసాయజ్ఞానమువలననే (ఘటాదిజ్ఞానమువలననే) ఘటవ్యవహారము, ఘటజ్ఞానవ్యవహారము గలుగునను విషయమును,(మితి, మాతృ, మేయ మేతత్త్రితయంవ్యవసాయే భాసతే" జ్ఞానము, జ్ఞాత, పదార్థము అనెడి యీత్రితయము వ్యవసాయ(జ్ఞాన)మునందు భాసించును) అనెడి త్రిపుటీప్రత్యక్షవాదులగు ప్రాభాకరు లంగీకరించిరి.

వేదాన్తులన్నచో ఆత్మ స్వప్రకాశజ్ఞానరూపము. కాని, జ్ఞానాశ్రయము కాదని చెప్పెదరు. అట్లుకాక జ్ఞానాశ్రయమే యన్నచో కర్తృకర్మవిరోధముచే (కర్తృత్వ కర్మత్వము లొకదానియం దుండకపోవుటచే) నాత్మభానము లేకపోయెడిని. మఱియు నాత్మ జ్ఞానముకన్న వేఱగుచో జ్ఞానభిన్నము జడమగుటంజేసి యాత్మ జడమయ్యెడిని. అట్లైనచో జడము కల్పితము కాన నాత్మ కల్పితము కావలసి వచ్చును. కాన: నాత్మ జ్ఞానస్వరూపమే యని యంగీకరింపవలయును.

ఆత్మ స్వప్రకాశజ్ఞాన స్వరూపమైనను విద్యోపహితమై సాక్షియనియు, వృత్తిమదంతఃకరణోపహితమై ప్రమాత యనియు యనంబడును. అట్టి యాత్మకు చక్షురాదులు కరణములు. అట్టి యాత్మ చక్షురాదిద్వారమున నంతఃకరణపరిణామముతో ఘటాదులను వ్యాపించి తదాకారమగును. ఒక్క యంతఃకరణపరిణామమునందే ఘటావచ్ఛిన్నచైతన్యము, అంతఃకరణావచ్ఛిన్నచైతన్యము కలిసికొనును. అనంతరమున ఘటావచ్ఛిచైతన్య మంతఃకరణావచ్ఛిన్నచైతన్య స్వరూపమగుటంజేసి ఘటాజ్ఞానమును నశింపఁజేసి ప్రత్యక్షరూపమగును. అట్టి ప్రత్యక్షము స్వావచ్ఛేదకమగు ఘటమును స్వతాదాత్మ్యాధ్యాసమువలన భాసింపఁజేయును.

అంతఃకరణపరిణామమునకు వృత్తియని పేరు. అట్టి వృత్తి యతిస్వచ్ఛమైనది. అట్టివృత్తి స్వావచ్ఛిన్నమగు చైతన్యముచేత భాసించును. కాన: నంతఃకరణమునకుఁ దద్వృత్తికి, ఘటమునకున్న యపరోక్షత్వము సంభవించును. ఇట్టి యాకారత్రయమే "ఘటమహంజానామి" (నేను ఘటమును దెలిసికొనుచుంటిని) అనునది.

భాసకమగు చైతన్య మేకరూపమైనను ఘటమును భాసింపజేయుటకు వృత్త్యపేక్ష కలది గాన ప్రమాతయనఁబడును. అంతఃకరణతద్వృత్తులను భాసింపఁజేయుటయందు వృత్తినపేక్షింపక పోవుటచే సాక్షియనంబడును. ఈవిషయ మద్వైతసిద్ధియందును, సిద్ధాంతబిందువునందును విస్తారముగ జెప్పఁబడెను.

కాన: బూర్వమునందుఁ జెప్పబడినవిధమున నాత్మ నిత్యము, విభువు, అసంసారి, యెల్లపు డేకరూప మగుటంజేసి స్వధర్మమగు యుద్ధమునందు బ్రిధమమున బ్రవృత్తుఁడ వగు నీవాత్మనాశశంకచే నా

శాంకరభాష్యతత్త్వబోధిని:—

చెప్పుటకు వీలగును. యుద్ధము క్షత్రియున కవశ్యకర్తవ్యమగు కర్మ. అట్టికర్మ మానాంతరముచేఁ బ్రాప్తమైయుండ "తస్మాద్యుధ్యస్వభారత" అనునది యపూర్వవిధి కానేరదు.

నియమవిధియనఁగఁ బక్షమునం దప్రాప్తమగు నంశమును బరిపూరణముసేయు విధి నియమవిధి యనంబడును. అది యెట్లనినఁ? బురోడాశమును జేయుటకు తీసుకొని రాఁబడిన వ్రీహుల (ధాన్యము) నుఁ బ్రోక్షణము సేసినపిదప "వ్రీహీనవహన్తి" వ్రీహులను దంచవలెను. అను విధివాక్యముచేఁ దండులనిష్పత్తికి దంచుట విధింపఁబడెను. ఇచట దడులనిష్పత్తియనునది దంచుటవలనను గలుగును, నఖముల (గోళ్ల)చే విదళించుటవలనను ప్రాప్తించును. కానఁ బురోడాశమున కుపయోగించు తఁడులనిష్పత్తి నఖవిదళనముచే

యుద్ధమునుండి విరతుఁడ వగుట యుక్తము కాదని యుద్ధమునం దర్జునున కభ్యనుజ్ఞచే శ్రీకృష్ణభగవానుడు "తస్మాద్యుధ్యస్వ భారత!" అని జెప్పెను.

స్వధర్మమగు యుద్ధమునం దర్జునుఁడు బ్రవృత్తుడయినను శోకమోహములచే నట్టి యుద్ధమునుండి విరతుడాయెను. అట్టి శోకమోహములు విచారముకలనబుట్టిన జ్ఞానముచే భాధితములు కాన "అపవాదాపవాదే ఉత్సర్గస్య స్థితిః" ఉత్సర్గమున కపవాదముజెప్పి యట్టి యపవాదమున కపవాదము జెప్పిన యడల ఉత్సర్గమే ప్రాప్తించును. అదియెట్లనిన? ఒకనిగూర్చి నీవు సర్వదేశముల యందు దిరుగు మనునది ఉత్సర్గము. రాజమహేంద్రవరమున బజారుకు పోవలదనునది అపవాదము. ఈ వేషము మార్చుకొనిపోవచ్చుననునది అపవాదాపవాదము. అట్టి యపవాదాపవాదము బ్రాప్తించినపు డుత్సర్గము ప్రాప్తించును. అనగా నీ వాబజారుకు కూడ యీ వేషము మార్చుకొని బోవచ్చునని యభ్యనుజ్ఞ బ్రాప్తించును. అట్లే యర్జునుఁడు యుద్ధమునందు బ్రథమము బ్రవృత్తుడయ్యెను. అట్టియుద్ధమున కపవాదముగ శోకమోహములు బ్రాప్తించెను. శ్రీకృష్ణుని యుపదేశమువలన తదపవాదముగ శోకమోహములు దొలగింప నుత్సర్గన్యాయమున యుద్ధమున కభ్యనుజ్ఞమాత్ర మిందు జూపఁబడెను. కాని యుద్ధకర్తవ్యతను విధించుటలేదు.

కొందఱు "యుధ్యస్వ" అని యుద్ధమును విధించుటచే జ్ఞానకర్మసముచ్చయమువలననే మోక్షము సిద్ధించునుగాని కేవలజ్ఞానమువలన మోక్షము సిద్ధింపదని ప్రేలుచుండిరి. "యుధ్యస్వ" అనుపదముచే యుద్ధ కర్తవ్యత్వము బోధింపఁబడునుకాని, మోక్షము జ్ఞానకర్మసముచ్చయసాధ్యమని బోధింపబడుటలేదు కాన జ్ఞానకర్మసముచ్చయవాదము నిర్యుక్తికమని గ్రహింపనగును. ఎటుల కర్మజ్ఞానసముచ్చయము గ్రహించుటకు వలనుపడదో యాటులనే శ్రీభగవద్గీతావచనవిరోధప్రదర్శనపూర్వకముగ మున్ముందు విస్తరముగ జూపగలము.

శంకరానందీయము:—

"అశోచ్యానన్వశోచస్త్వం" అను గీతయందు "త్వం పదవాచ్యార్థమగు దేహేంద్రియాదులు జన్మాదులు గలవిగాన ననిత్యము లగుటంజేసి యశోచ్యములు, త్వంపదలక్ష్యార్థమగు నాత్మ స్వయముగ నజమగుటంజేసి నిత్యమగుటచే నశోచ్యము" అని శరీరాత్మ లశోచ్యమగుటయందు యేశరీరాత్మ లనిత్యనిత్యములను జ్ఞానము హేతువుగ జూపఁబడెనో "శరీర మనిత్యము, ఆత్మనిత్యము" అనునట్టిజ్ఞానము నిచట స్పష్టపరచుచు నట్టిజ్ఞానముచే నివృత్తమగు శోకమోహములు గలవానిగ నర్జునుని గురుతించి యట్టి యర్జునుఁడు పూర్వ మేయుద్ధమునందు బ్రవృత్తుఁడయ్యెనో యట్టియుద్ధమునందే యర్జునుని శ్రీకృష్ణపరమాత్మ "అన్తవన్త ఇమే దేహాః" అనుశ్లోకముచే బ్రోత్సహించుచుండెను.

శాంకరభాష్యతత్త్వబోధిని.—
బ్రాప్తించినచో నవహననము (దంపుట) పక్షమున నప్రాప్తమగును. అట్టి యప్రాప్తాంశ మగు నవహననమును (దంపుటను) "వ్రీహీనవహన్తి" అను విధివాక్యము విధించుచున్నది. నఖవిదళనమువలనఁ దండులనిష్పత్తియైనను పురోడాశమున కుపయోగించు తండులనిష్పత్తి యవహననముచేతనే (దంపుటచేతనే) చేయవలెనని నియమవిధి. ఒకకార్యమునుగురించి స్వతంత్రముగఁ గారణద్వయము ప్రాప్తించునపు డవశ్యమగుహేతువు పక్షమునఁబ్రాప్తించునపుడు దానిని సంపాదించువిధి నియమవిధియని సారాంశము.

"అప్రమేయస్య" ప్రత్యక్షానుమానోపమానశబ్దాదిప్రమాణములచేదెలిసికొనుటకు శక్యము కానిది. ఎట్లనిన? లోకమునందు శబ్దస్పర్శరూపరసగంధములలో నేదైన నొకటిగల వస్తువు ప్రత్యక్షప్రమాణమునగు నింద్రియములచే దెలిసికొనఁదగును. ఆత్మ—"అశబ్దమస్పర్శమరూపమవ్యయంతథాఽరసం నిత్యమగంధవత్" అను శ్రుత్యుక్తరీతిని శబ్దాదివిహీనమగుటచే బ్రత్యక్షప్రమాణముచే దెలియబడదు. అట్లే "నైవచ తస్య లింగం" అను శ్రుతిననుసరించి యాత్మనూహించుటకు దగు హేతువేదియు లేనందున ననుమానప్రమాణము చేగూడ నాత్మ నూహించుటకు వలనుపడదు. అట్లే "హేతు దృష్టాంత వర్జితం" అను శ్రుత్యుక్తరీతిని దృష్టాంతము లేమింజేసి యాత్మను—దృష్టాంతపురస్సరముగ దెలిసికొనుటకు వీలగు నుపమానప్రమాణముచే గూడదెలిసికొనుటకు వీలులేదు. అట్లే "యత్తదద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణం" అను శ్రుత్యుక్తరీతిని నామరూపజాత్యాది విహీనమగుటంజేసి యాత్మ—నామరూపజాతిక్రియాపురస్సరముగ వస్తువునుబోధించు శబ్దమువలనగూడ దెలియబడదు.

"తంత్వౌపనిషదం పురుషం పృచ్ఛామి" అనుశ్రుతి యాత్మ యుపనిషద్గమ్యుడని బోధించుచుండ శబ్దముచే నాత్మ బోధింపదని జెప్పుట యెట్లు సమంజస మగుననిన? శబ్దప్రవృత్తికి హేతువులగు జాతి గుణక్రియలు లేమింజేసి శబ్దముచే నాత్మ జెప్పఁబడదు. కనుకనే "యతో వాచోనివర్తన్తే" అనుశ్రుతి యాత్మ వాఙ్మన సగోచరుడని జెప్పుచున్నది. అట్లైన నాత్మనుబోధించునట్టి శ్రుతులు యప్రమాణములు కావలసివచ్చునదెదవా? అట్లు కానేరవు. శ్రుతులు ఆత్మయం దధ్యస్తమగు నశేషవిశేషములను దొలగించి యధిష్ఠానము, సన్మాత్రము, నిర్విశేషమునగు నాత్మను దెలుపును. కాన శ్రుతి యప్రమాణము కానేరదు. ఆత్మ సవిశేషముగ (కర్తృత్వ భోక్తృత్వ ధర్మములుకలదిగ) జ్ఞాతమైనను యాత్మయందుండు నిర్విశేషత్వ మజ్ఞాతమగుటచే నట్టి యజ్ఞాతనిర్విశేషత్వజ్ఞాపకమగుటంజేసి శ్రుతిప్రమాణము. అయినను "ఆత్మయిది" అని సాక్షాత్తు నిర్దేశించుటకు వీలు పడనందున శ్రుతికి యాత్మ విషయము కానేరదు.

మఱియు ఆత్మవిషయమునం దన్యథానుపపత్తి లేనందున నర్థాపత్తిప్రమాణముచేతనూ యాత్మ బోధింపఁబడదు.

అనులబ్ధియనగ బ్రతియోగ్యుపలబ్ధ్యభావము. అది యభావప్రత్యక్షమును గలిగించును. యెట్లనిన? ఘటాభావముండుప్రదేశమున నా యభావమునకు బ్రతియోగియగు ఘటప్రత్యక్షముండనేరదు. అనగా బ్రతియోగ్యుపలబ్ధ్యభావమే యుండును. కాన: నట్టి ప్రతియోగ్యుపలబ్ధ్యభావరూపానుపలబ్ధిప్రమాణము చక్షుస్సహకృతమై ఘటాభావప్రత్యక్షమును గలిగించును. అనగా యనుపలబ్ధిప్రమాణమువలన నియతముగ నభావప్రత్యక్షమే గలుగును. ఆత్మ భావపదార్థము. అభావరూపము కాదు. కాన నాత్మప్రత్యక్షమును యనుపలబ్ధిప్రమాణము గలిగించనేరదు.

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

ప్రకృతమున నవశ్యము సాధింపఁదగిన యుద్ధరూపకర్మను సాధించుటకు స్వతంత్రమగు హేతుద్వయము ప్రాప్తించినపుడు ముఖ్యమగు హేతువు పాక్షికముకాఁగా నద్దానిని సంపాదించుటకుగదా నియమవిధి. ఇచట నట్లులేదు. "తస్మాద్యుధ్యస్వభారత" అని ప్రకృతయుద్ధమే చెప్పఁబడెను. కాని దానిని సాధించు మఱియొక హేతుప్రసక్తియే లేదు. కాన "తస్మాద్యుధ్యస్వ భారత!" అనునది నియమవిధి కానేరదు.

పరిసంఖ్యావిధియనఁగ? ఒక వికృతికార్యమున "ప్రకృతివద్వికృతిః కర్తవ్యః" ప్రకృతివలెనే వికృతిఁగూడఁ జేయవలెనను న్యాయానుసారము ప్రకృతియందుండు కొన్ని

"యతో వాచో నివర్తన్తే" అను శ్రుత్యనుసారము వాగవిషయమగుటంజేసి యైతిహ్యమను ప్రమాణముగూడ నాత్మను బోధింపనేరదు.

సర్వప్రమాణములకు ప్రమేయములకు దేనివలన ప్రామాణ్యము సిద్ధించుచున్నదో యట్టి యాత్మను యే ప్రమాణము బోధించును? ఏప్రమాణము బోధింపనేరదని యాశయము. ఈవిషయమునే "విజ్ఞాతారమరే! కేన విజానీయాత్" అను శ్రుతియు బోధించుచున్నది.

కాన: దనయం దధ్యస్తమగు సర్వప్రమాణప్రమేయములయొక్క సద్భావాసద్భావములకు ప్రకాశకమగుటవలనను, స్వప్రకాశ మగుటవలనను యాత్మకు స్వతః ప్రామాణ్యము సంభవించును. కానిమఱియొకదానివలన ప్రామాణ్యము సంభవింపనేరదు.

కనుకనే యాత్మ యప్రమేయ మనఁబడును. అందుచేతనే నాశరహితము. (పరిచ్ఛేదశూన్యము) అనంతమని యాశయము. అట్టిది కనుకనే యాత్మ నిత్యము.

పరిచ్ఛిన్నమగు బరమాణువు గూడ నిత్యమగుచుండ నపరిచ్ఛిన్నమగుటచే నాత్మ నిత్యుఁడని జెప్పుట యెట్లు సమంజసమగునని శంకింపఁజనదు. "సర్వగతశ్చ నిత్యః, యో వై భూమా త దమృతం" అను శ్రుతులచే నపరిచ్ఛిన్నము సర్వగతము నగు వస్తువే నిత్యమని బోధింపఁబడుటవలన బరిచ్ఛిన్నమగు బరమాణువు నిత్యము కానేరదు. మఱియు "యదల్పంతన్మర్త్యం" అను శ్రుతి యల్పమగునది నశించునని బోధించుచుండ నల్పమగు బరమాణువు నిత్యమని జెప్పుటకు బ్రమాణములేదు. కాన: నల్పమగు బరమాణువు యనిత్యమే యనిగ్రహింపనగును.

"శరీరిణః" బ్రహ్మ మొదలు స్తంబపర్యంతమగు శరీరము లెవని కుపలబ్ధిస్థానములుగ గలవో అట్టి సర్వప్రాణిశరీరాధిపుడగు నాత్మ యొక్కటియే యని దెలుపుట కిట "శరీరిణః" అని శ్రీకృష్ణపరమాత్మ యేకవచనమును, శరీరములనేకములనిదెలుపుటకు "ఇమే దేహాః" అనిబహువచనమును ప్రయోగించెను. కాన: "శరీరిణః" అనుపదముచే సర్వశరీరములయందు "అహం" (నేను) అని భాసించుచున్నట్టియు నిత్యము నేకమునగునట్టి యాత్మయొక్క సంబంధమగు "ఇమే" ఈయుభయ సేనలయందు జూడబడుచుండెడిభీష్మాదిపదవాచ్యములగు "ఆచార్యాః పితరః పుత్రాః" ఇత్యాది వాక్యములచే నీచేజెప్పఁబడిన సర్వదేహములు "అన్తవన్తః" అంతమునగ గనపడకపోవుట. జన్మాది షడ్వికారములు గలవగుటవలనను, ప్రతీతిమాత్రము లగుటచేతను యని యతసత్తాకము లని యాశయము.

ప్రమాణమువలన గ్రహింపఁబడుచుండ నేకారణమువలన నసత్తునకు సత్తాభావము "నాసతో విద్యతే భావః" అను వాక్యముచే జూపఁబడెనో యందువలన శుక్తిరజతాదులవలె యధిష్ఠానభ్రమవలన కల్పితములగు దేహాదులకు సత్యము సంభవింపదు.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

సాధనములువలె నితరసాధనములుగూడ బ్రాప్తించుచుండ వానిని నిషేధించుటకు జెప్పఁబడినవిధి పరిసంఖ్యావిధి. అది యెట్లనిన? గృహమేధీయేష్టియని యొక యాగము. నాయాగమును విధించుచు తత్ప్రకరణమున "ఆజ్యభాగౌజుహోతి" ఆజ్యభాగములను హోమములఁజేయవలెనని విధించెను. "ప్రకృతివద్వికృతిః కర్తవ్యః" అను న్యాయమునఁ ప్రకృతియాగమునందుఁగల యాజ్యభాగములు ప్రాప్తించుచుండ "ఆజ్యభాగౌజుహోతి" అనివిధించుట యెందులకనిన? ప్రకృతియందుండు ఆజ్యభాగములవలెఁ బ్రయాజానూ

కాన నోయర్జునా! నీవు—దేహాదు లనిత్యములనియు, దేహియగు నాత్మనిత్యమనియు దెలిసికొనక పూర్వమునందు "నాసంబంధమగు వీరలు నశించుచుండిరి" అని దుఃఖించితివి. ఇపుడు శ్రుతి, యుక్తి, అనుభవములచే విచారింప నాత్మ శరీరాదు లశోచ్యములని సిద్ధించినది. అట్లే నీవును దెలిసికొంటివి. కాన "హేభారత!" వివేకవిజ్ఞానసంపన్నుడవగు నోయర్జునా! "యుధ్యస్వ" యుద్ధముకొఱకు బ్రయత్నింపుము. అని పూర్వమునందే యుద్ధముకొఱకు బ్రవృత్తుఁడై భ్రాంతిచే దుఃఖించుచుండిన యర్జునునికి– యట్టిశోకమునకు గారణమగు భ్రాంతిని దొలగించి యుద్ధమును జేయుమని భోజనమునకు సిద్ధమై విషశంకచే యూరకుండినవానికి విషశంకను దొలగించి భోజనమును జేయుమని యాజ్ఞనొసగినట్లు శ్రీకృష్ణపరమాత్మ యాజ్ఞనొసంగెను. కాని "యుద్ధమును జేయుము" అనియుద్ధకర్తవ్యతను విధించుటలేదు. "నహి కర్మణి కర్మాంతరారంభః" ఒకకర్మయందు మఱియొక కర్మారంభమే వ్యర్థమగుచుండ కర్మకాండకువిరోధియగు జ్ఞానప్రకరణమునందు కర్మనువిధించుట నిరుపయుక్తము. కాన "ఒకగ్రామమునుగూర్చి వెళ్లుచుండెడిపురుషునికి "వెళ్ళుము" అని యనుమతి నొసంగినటుల యుద్ధమునకు వచ్చియున్న యర్జునునిగూర్చి యుద్ధమునుజేయుము అని యనుమతిమాత్రము "యుధ్యస్వ" అను భగవద్వచనమున కాశయము.

లేక "ఏతం వైత మాత్మానం విదిత్వా బ్రాహ్మణా వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరన్తి" (బ్రహ్మవేత్తలగు బ్రాహ్మణులు దారైషణాధనైషణా పుత్రైషణములను వదలి శరీరయాత్రార్థము భిక్షాచర్య నాచరించుచుండి)రను శ్రుతియే "జ్ఞానులు శరీరయాత్రయందుండవలె"నని బోధించుచున్నది. అట్లే యిచటను బ్రహ్మవేత్తలవశ్యమూ ప్రాణమును రక్షించుకొనవలెనని సూచించుటకు జ్ఞానప్రకరణమునందు—జ్ఞానియగు నర్జునుడు క్షత్రియుడగుటచే సంన్యాసానధికారి యగుటవలనను, యువకుడగుటవలన వానప్రస్థమున కనధికారియనియు, క్షత్రియుడు రాజ్యముచేతనే శరీరయాత్ర జేయవలెనను నియమమువలనను, రాజ్యముపరాక్రాంతమగుటంజేసి శత్రుజయముకొఱకు ప్రయత్నింపుమని యర్జునునకు శరీరయాత్ర శ్రీకృష్ణభగవానులు విధించుచుండెను. కనుకనే ముందువాక్యములలో "శరీరయాత్రాపి చ తే నప్రసిద్ధ్యే దకర్మణః" అని చెప్పఁబడును. కాన నీశ్లోకమునందు "యుధ్యస్వ" అనుపదముచే కర్మ విధింపఁబడుటలేదని గ్రహింపనగును.

భాష్యోత్కర్షదీపిక:—

దెలియబడని వస్తువువిషయమై ప్రమాణాన్వేషణము సంభవించినను—"ఏనేను బాల్యమునందు దల్లిదండ్రుల ననుభవించితినో యట్టినేను వార్ధకమునందు మునిమనవుల ననుభవించుచుంటిని" అను యనుభవముచేబాల్యావస్థవార్ధకావస్థలయందుండు శరీరములకన్న వేరుగ నాత్మ యందరిచేదెలియబడుచునేయున్నది.

స్వప్నమునందు దేవాదిశరీరములనుబొంది యందుకుదగిన భోగముల ననుభవించి స్వప్నమునుండి మెలకువగని మనుష్యదేహమునుబొంది "నేను మనుష్యుడను దేవుడనుకాను" అనుప్రత్యయముచే దేవ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

యాజలను యాగములుగూడ ప్రకృతియాగాంతర్గతము లగుటంజేసి "ప్రకృతివద్వికృతిః కర్తవ్యః" అను న్యాయముననుసరించి ప్రయాజానూయాజాదులుగూడ గృహమేధీయేష్టియందు బ్రాప్తింపవలసివచ్చునని వానిని నివృత్తిఁజేయుటకు "ఆజ్యభాగౌ జుహోతి" అని విధివాక్యము నుడువఁబడెను. ఆవిధముగా నిచటఁ బొసఁగదు. గృహమేధీయేష్టివలె యుద్ధము ముఖ్యకర్తవ్యము. దానిని సాధించుట కితరమగు నంగములు ప్రాప్తించునపుడు డావిధిని జెప్పవలెను. ఇచట నట్లు కానరానందునఁ బరిసంఖ్యావిధి "తస్మాద్యుధ్యస్వ

దేహము బాధింపఁబడినను అహమాస్పదమగు నాత్మ బాధింపఁబడకుండుటచేతను, యోగమాహాత్మ్యముచే సింహాది దేహములనుబొందినపు డాదేహములు భిన్నమైనను యాత్మ యొక్కటిగ దెలియబడుటచేతను, అట్లే "యేనేను చూచితినో యానేను వినుచుంటిని" అను ప్రత్యభిజ్ఞవలన నింద్రియాదులకంటె యాత్మ భిన్నముగ దెలియబడుటచేతను, బుద్ధిమనస్సులు కరణము లగుటచే కర్తృత్వమున కాశ్రయము కాకపోవుటచే బుద్ధిమనస్సులకంటె భిన్నముగ దెలియబడుటవలనను, మనోబుద్ధిశరీరేంద్రియాదులకంటె భిన్నముగ నొకటగు నాత్మకలదని తెలియబడుచున్నది. ప్రేమాస్పదమగు బుత్రులు వికలురైనపుడు "నేను వికలుడను" అను ప్రత్యయమువలె ప్రేమాస్పదమగు శరీరము గృశించినపుడు "నేను గృశించితిని" అను బ్రత్యయము శరీరాత్మభ్రాంతిచే గలుగుచున్నదని గ్రహింపనగును. కాన నాత్మ స్వతః తెలియబడుటచే బ్రమాణపరిచ్ఛేద్యత్వము (ప్రమాణములచే దెలియబడుట) యాత్మకు సంభవింపదు.

అట్లైనచో ప్రత్యగాత్మవిషయమై శాస్త్రమున కెట్లు ప్రామాణ్యము సంభవించుననిన? ప్రత్యగాత్మ స్వతస్సిద్ధమగుటచే జ్ఞాతమైనను ఆత్మయందధ్యస్తమగు నవిద్యయొక్కయు,తత్కార్యములగు గర్తృత్వభోక్తృత్వాద్యనాత్మరూపధర్మములయొక్కయు నిరాసకమగుటచేశాస్త్రము ప్రమాణమగును. ఈవిషయము నే శ్రీమద్భాష్యకారులుగూడ "నహిపూర్వనిత్థమహమిత్యాత్మానం ప్రమాయ" అనిమొదలుకొని "నత్యజ్ఞాతార్థజ్ఞాపకత్వేన" అనునంతవరకుగల భాష్యముచే స్పష్టపరచిరి. "యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా" (ఏదియాత్మయో యట్టిబ్రహ్మము సాక్షాత్తు యపరోక్షమని) శ్రుతిగూడ యాత్మ స్వప్రకాశజ్ఞానస్వరూపమగుటచే స్వతస్సిద్ధముగ జ్ఞాతమని జెప్పుచున్నది.

కాన నాత్మ దేనిచేతను యెన్నడును యెచ్చటను నశించునది కాదు. అందుచే నిత్యము. దేహాదులు నశించునవిగాన ననిత్యములు. అందుచే నోయర్జునా! నీవు స్వధర్మమగు యుద్ధమును జేయుము. యుద్ధమును వదలకుమని యర్థము.

పరమార్థప్రపా:—

ఎందునిమిత్తమై యీ యుపక్రమమో దానిని "అన్తవంతః" అను శ్లోకముచే జెప్పుటకు శ్రీకృష్ణపరమాత్మ మొదలిడెను.

"నిత్యస్య" ఎల్లపుడు నొకేస్వభావముగలది యాత్మ. కనుకనే "అనాశినః" నాశములేనిది. "అప్రమేయస్య" అపరిచ్ఛిన్నమునగు "శరీరిణః" ఆధ్యాసికసంబంధముచే శరీరవిశిష్టమగు బరమాత్మయొక్క సంబంధము గలవిగ "ఇమే దేహాః" సుఖదుఃఖకారణములగు నీదేహములు ఘటాన్తర్గతమగు నాకాశమునకు ఘటాదులవలె ననేకస్వరూపములతో నటించుచున్న నటునకు నాయాస్వరూపములు వలె దత్త్వవేత్తలచే "ఉక్తాః" చెప్పఁబడెను.

కాన: భీష్మద్రోణాది విషయమై విగతజ్వరుడవై "యుధ్యస్వ" యుద్ధమును జేయుము.

శాంకరభాష్యతత్త్వబోధిని:—

భారత!” అనునది కాదు. కాన: విధిత్రయము ప్రాప్తింపనందున “తస్మాద్యుధ్యస్వ భారత!” అనునది అనువాదమాత్రమేయగును. లేదా, శ్రుతిలింగవాక్య ప్రకరణస్థాన సమాఖ్యలను ప్రమాణములలో లింగాదిప్రమాణములచే “ఇమామగృభ్ణన్రశనామృతస్య” అను మంత్రము గర్దభరశనాగ్రహణమందుఁగూడఁ బ్రవర్తించుచుండ తద్వ్యావృత్తినిమిత్తము “ఇమామగృభ్ణన్రశనామృతస్యేత్యశ్వాభిధానీ మాదత్తే” అను విధివాక్యము ప్రవృత్తమాయెను. కాన: నిదియు బరిసంఖ్యావిధి. ఇట్టిది “తస్మాద్యుధ్యస్వ భారత!” అను చోటఁజెప్పుటకు రెంటినుద్దేశించి యొకటి పరిగ్రహించుటలేమింజేసి నలవికాదు॥౧౮॥

నీలకంఠీయము:—

సత్తగునాత్మ నిత్యమనియు, నసత్తగు దేహాదిక మనిత్యమనియు ని తకబూర్వమునం బ్రఁ జెప్పి యా విషయము నుపసంహరించుచు నర్జునుని యుద్ధాభిముఖుని జేయుట కీశ్లోకము నారంభించుచున్నాఁడు. “నాసతో విద్యతేభావః” అనుదానిచే నసత్తులగు దేహాదులకు కాలత్రయమందును సత్త్వములేదని పరమార్థదృష్టితో జెప్పినను ఆట్టిపరమార్థదృష్టి లేనట్టియు, నరకాదులయెడ భయముకల పురుషునికి గలుగు వ్యవహారదృష్టిచేగూడ నిత్యానిత్యవిభాగము ననుసరించి “అంతవంత ఇమేదేహాః” అనుదానిచే దేహముల కంతవత్త్వము జెప్పఁబడినదిగనుక పునరుక్తిదోషము లేదు.

నిత్యత్వమనగ కాలాపరిచ్ఛేద్యత్వము. అట్టిది యాకాశమునకుఁగూడ సంభవించును. గాన నొక యాత్మగాక నాకాశముగూడ నిత్యమగును. కాబట్టి “ఒకయాత్మయే నిత్యము” అనుసిద్ధాంత మెట్లు పొసగునను యాశంకమీద “అనాశినః” అని యాత్మకు విశేషణముగా జెప్పెను. “నాశః అదర్శనం తద్వాన్ నాశీ” నాశమనగ కనుపడకపోవుట. అట్టిధర్మముకలది యాకాశమగును. యీవిషయమునే “నభ ఆత్మని లీయతే” అనుస్మృతి యాకాశ మాత్మయందు లీనమగుచున్నది; అని చెప్పుచున్నది. ఆత్మ: యాకాశము వలె నాశి (అదర్శనవత్తు) గాక యెల్లప్పుడు బ్రకాశించునదేయని యర్థము.

“ఆత్మ: ఘటాదులవలె చక్షుర్గోచరమై భాసించునదిగాక స్వయముగ బ్రకాశించును” అని చెప్పుటకు “అప్రమేయస్య” అని యాత్మకు విశేషణముగ జెప్పఁబడెను. ఆత్మవిషయమై యేప్రమాణము ప్రసరించదుగాన నాత్మనప్రమేయముగా దెలిసికొనదగును. “యే నేదం సర్వం విజానాతి తంకేన విజానీయా ద్విజ్ఞాతార మరే కేన విజానీయాత్” అను శ్రుతిగూడ పైవిషయమునే తెలుపుచున్నది. ఇఁక నాత్మ ప్రత్యగాత్మత్వరూపముగనే ప్రసిద్ధము. ఈవిషయమునే “యత్సాక్షా దపరోక్షా ద్బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః” అనుశ్రుతిగూడ జెప్పుచున్నది. మఱియు, “ప్రమాణ మప్రమాణంచ ప్రమాభాస స్తథైవచ। యత్ప్రసాదాత్ప్రసిద్ధ్యంతి తదసంభావనా కుతః” అను నార్యోక్తి ప్రకారము సర్వావభాసకమైన యాత్మ నిత్యమై స్వతః భాసించును. కాననోభరతాన్వయసంభూత యుద్ధము జేయుము. భీష్మాదులు మిథ్యారూపులును అనిత్యులు కనుక స్వయముగనే నష్టప్రాయు లగుటంజేసి తద్ధననివృత్తిచే నీచే స్వధర్మము నశింపజేయ తగినదికాదని భావము.

గీతారహస్య విమర్శనము:—

శ్రీమద్భాష్యకారులు, మధుసూదనసరస్వతి, శంకరానందులు జెప్పినవిధమున “యుధ్యస్వ” అను చోట యేవిధియు సంభవింపనందున “యుధ్యస్వ” అను పదముచే యుద్ధకర్తవ్యత విధి పంబడెనని తిలక్మహాశయుని వాక్యము భ్రాంతిమూలకమని తత్త్వజ్ఞులు గ్రహింతురుగాక. ॥౧౮॥

గీ॥ య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే ॥౧౯॥

పదవిభాగము:—

యః — ఏనం — వేత్తి — హంతారం — యః — చ — ఏనం — మన్యతే — హతం — ఉభౌ — తౌ — న — విజానీతః — న — అయం — హంతి — న — హన్యతే ॥౧౯॥

ప్రతిపదార్థము:—

యః= ఎవఁడు! ఏనం= ఈప్రకృతమగు నాత్మను; హంతారం= సంహరించువానినిగ; వేత్తి= తెలిసికొనునో; యశ్చ= ఎవఁడు; ఏనం= ఈప్రకృతమగు నాత్మను; హతం= మరణించినదానినిగ; మన్యతే= తలఁచునో; తౌ= ఆ; ఉభౌ= ఇద్దరు; నవిజానీతః= ఆత్మస్వరూపానభిజ్ఞులు; (ఆత్మస్వరూపమును తెలియనివారలు) అయం= ఈఆత్మ; న హంతి= చంపుటలేదు; న హన్యతే= చంపఁబడుటలేదు. ॥౧౯॥

శాంకరభాష్యమ్:—

శోకమోహాదిసంసారకారణనివృత్త్యర్థం గీతాశాస్త్రం, న ప్రవర్తక మిత్యేతస్యార్థస్య సాక్షిభూతే ఋచా వానినాయ భగవాన్ ।

యత్తు మన్యసే యుద్ధే భీష్మాదయో మయా హన్యంతేఽహ మేవ తేషాం హన్తే త్యేషా బుద్ధి ర్మృషైవ తే ।

కథమ్— య ఏన మితి । య ఏనం ప్రకృతం దేహినం వేత్తి జానాతి హంతారం హననక్రియాయాః కర్తారం యశ్చైనమన్యో మన్యతే హతం దేహహననే హతోఽహ మితి హననక్రియాయాః కర్మభూతం, తా వుభౌ న విజానీతో నజ్ఞాతవంతా వవివేకేనాఽఽత్మాన మహంప్రత్యయవిషయం, హన్తాఽహం హతోఽస్మ్యహ మితి దేహహననే నాత్మాన మహంప్రత్యయవిషయం యౌ విజానీత స్తా వాత్మస్వరూపానభిజ్ఞావిత్యర్థః । యస్మా న్నాయ మాత్మా హన్తి న హననక్రియాయాః కర్తా భవతి, న హన్యతే నచ కర్మ భవతీత్యర్థః, అవిక్రియత్వాత్ । ॥౧౯॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

“శ్రీకృష్ణపరమాత్మచే నింతవర కుపపాదింపఁబడిన గీతాశాస్త్రము శోకమోహాదిసంసారకారణంబగు నవిద్యానివృత్తినిమత్తకము. ప్రవర్తకము (కర్మయందు ప్రవృత్తిగలుగఁజేయునది) కాదు” అను విషయమును శ్రీకృష్ణుండు తన బుద్ధి ననుసరించి చెప్పియుండలేదు. మఱేమనిన? కఠోపనిషత్తునందలి యీవిషయము “హన్తా చే న్మన్యతే హన్తుం హత శ్చే న్మన్యతే హతమ్ । ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే” “నజాయతే మ్రియతే వా విపశ్చి న్నాయం కుత శ్చి న్న బభూవ కశ్చిత్ । అజో నిత్య

శాంకరభాష్యతత్త్వబోధిని:—
శ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే" అను మంత్రముచే గూడ జెప్పఁబడెనని యీ మంత్రములను జెప్పఁదొడఁగెను.

ఓయర్జునా! "యుద్ధమునందు భీష్మద్రోణకృపాచార్యాశ్వత్థామాదులు నాచేఁ

—:౨వ అధ్యాయము—౧౯వ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

మధుసూదనసరస్వతీయము:—

"అశోచ్యా న న్వశోచస్త్వం" అనునది మొదలుగాగల గ్రంథముచే భీష్మాదిబంధువులవలన గలిగెడి శోకము దొలగింపఁబడినను, తద్వధకర్తృత్వమువలన గలిగెడి పాపమునకు ప్రతిక్రియలేదు. యెచట శోకము ప్రాప్తించదో యచట పాపములేదను నియమములేదు. అట్లైనచో ద్వేషియగు బ్రాహ్మణుని చంపుటయందు శోకములేమింజేసి పాపము సంభవింపకపోయెడిని. కాన నేను కర్తను, నీవు ప్రేరకుడవు. "కర్తా కారయితా చైవ ప్రేరక స్త్వనుమోదకః। సుకృతం దుష్కృతం చైవ చత్వార స్సమభాగినః" అనున్యాయమున మనయిరువురకు నీభీష్మద్రోణాది వధవలన జనించెడి పాపముతప్పదు. కాన "తస్మాద్యుద్ధ్యస్వభారత!" అనిజెప్పుట నీకయుక్తముకాదనుశంకను కఠోపనిషత్తునందు జెప్పఁబడిన "య ఏనంవేత్తి హన్తారం" అనుఋక్కుచే బరిహరించుచుండెను. అదృశ్యత్వాదిగుణములుగల యాత్మ యొకదానిఁ జంపునదికాదు. జంపఁబడునదీకాదు. కాన నట్టియాత్మ యొకదానిని జంపునదిగ దెలిసికొనువాడు, నొకదానిచే జంపఁబడుదానినిగ దెలిసికొనువాడు యీయిరువురు యాత్మస్వరూపమును శాస్త్రమువలన దెలిసికొనినవారు కారు. కావున వీరలను జంపుటయందు నీవుగర్తవుకావు. నేను ప్రేరకుడనూకాను. అందువలన "తస్మాద్యుద్ధ్యస్వభారత!" అని ప్రేరణజేసినందున నాకును వీరలను జంపుటవలన నీకును బ్రత్యవాయములేదని బ్రత్యవాయశంక నీశ్లోకముచే దొలగించెను.

ఈశ్లోకమునందు "య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్" అను పూర్వార్థమున "యః, ఏనం" అనుపదముల రెండుసార్లు జెప్పకపోయినను "య ఏనంవేత్తి హన్తారం హతం చ" అని జెప్పినను పూర్వమునఁదు జెప్పఁబడినయర్థము ప్రాప్తించుచుండ "యః ఏనం" అని దిరుగ జెప్పుట వాక్యాలంకారమని యెరుఁగవలెను.

లేక తార్కికులాత్మకు గర్తృత్వముగలదని జెప్పెదరు. "య ఏనంవేత్తి హన్తారం" అనువాక్యముచే నాత్మకు గర్తృత్వ మంగీకరించిన తార్కికులు,—అట్లే "శరీరమే చేతన మనెడి చార్వాకులు శరీరము నశించిన నాత్మ నశించు" ననెదరు. అట్టి యశ్చైనం మన్యతే హతం" అనువాక్యముచే శరీరాత్మవాదులగు చార్వాకులు ఆత్మస్వరూపమును దెలిసికొనినవారు కారనిజెప్పుటకు వాదిభేదము ననుసరించి "య ఏనం" అను రెండుపదములు దిరుగ జెప్పఁబడెనని గ్రహింపనగును.

లేక "య ఏనంవేత్తి హన్తారం" అనువాక్య మతిశూరవిషయ మనియు, "యశ్చైనం మన్యతే హతం" అనునది అతికాతరవిషయమనియు దెలిసికొనవలయును.

"య ఏనంవేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతం" అను గీతావాక్యమునకు కఠోపనిషత్తునందు "హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చే న్మన్యతే హతం" అని శ్రౌతపాఠమనియు గ్రహింపనగును.

శంకరానందీయము:—

"పాప మేవాశ్రయే దస్మాన్, సంకరో నరకాయైవ కులఘ్నానాం, కథం భీష్మ మహం

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జంపబడుచుండిరి. నేను వారలను జంపువాఁడ" నను నీకు జనించిన బుద్ధి కల్ల.

ఆత్మ యవిక్రియుఁడు అందుచే నాత్మ యొకదానిని జంపునది కాదు. ఒకదానిచే జంపఁబడునది కాదు. కాన నెవఁడు దేహము చచ్చునపు డవివేకముచే "అహం"

హం క్ష్యే" అనునవి మొదలగు శ్లోకములచే నాత్మకు నేపాపసంబంధమును, పాపఫలభోక్తృత్వమును, పాపక్రియాకర్తృత్వమును దలచితివో యది ఆత్మస్వరూపాజ్ఞానకృతము. సత్యమగునాత్మ తత్త్వము దెలిసి చో నేవికల్పమున కవకాశముండదను యాశయముచే నాత్మయాథాత్మ్యమును బోధించుట కాత్మతత్త్వప్రకాశకమగు మంత్రముల నర్థతః శ్రీకృష్ణపరమాత్మ పఠించుచుండెను. అందు మొదటి మంత్రముచే నెవడాత్మకు క్రియాశ్రయత్వమును, క్రియావిషయత్వమును దలచునో యట్టిపురుషుడు వేదాన్తశ్రవణ మొనరించినను మూఢుడేయని జెప్పుచుండెను.

ఎవడు "నేను వీనిని జంపుచుంటి"నని యహంప్రత్యయార్థమగు నాత్మను హననక్రియాకర్తగా దలచునో, ఎవడు "నేనువీడిచే జంపఁబడితిని" అని హననక్రియావిషయముగ దలచునో వారిరువు రాత్మస్వరూపమును దెలిసినవారు కారు. ఎందువలననిన? ఈయాత్మ స్వయముగ నెవనిని జంపునదికాదు. దేనిచేతను జంపఁబడునదికాదు. దేహేంద్రియాదులు తత్తత్కార్యములయందు వ్యాపృతమైయుండినను వృక్షము చలించినను తదంతర్గతమగు నాకాశమువలె నాత్మకూటస్థచిద్రూపముచే నంతటనుదాసీనమై తూష్ణీంభావమును బొందియుండునని యాశయము. "న తదశ్నాతి కించన న తదశ్నాతి కశ్చన" అను శ్రుతివలనను "నిరవయవమగుటంజేసి యాత్మస్వరూప మాకాశమువలె నిష్క్రియము" అనుయుక్తిచేతను, "నిష్కలం నిష్క్రియం శాన్తం" "సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ" ఇత్యాది శ్రుతులచేతను యాత్మ నిష్క్రియమని దెలిసికొని, అట్టి యుక్తులచే స్థిరపరచుకొనియు యెవఁడాత్మను కర్తనుగాను, భోక్తనుగాను, సుఖము కలదానిగను, దుఃఖము కలదానిగను దలఁచునో యట్టివాఁ డాత్మతత్త్వమును దెలిసినవాఁడు కాడు, మఱేమనిన మరణించిన లేగను గనిన తల్లియొక్క ప్రసవము శ్రమైకఫలకమై నిష్ఫలమైనటుల నట్టివాని యొక్క శ్రవణమననములు శ్రమయే ఫలముగా కలవగు నని సూచింపఁబడెను.

పరమార్థప్రపా:—

"ఏతాన్న హంతు మిచ్ఛామి" అనునది మొదలగు శ్లోకములచే నాత్మకు హననకర్తృత్వనిమిత్తక మగు దుఃఖముఁ జెప్పఁబడెను, అట్టి దుఃఖము గూడ నిర్నిమిత్తక మని "య ఏనం వేత్తి" అనుశ్లోకముచేఁ జెప్ప మొదలిడెను,

ఎట్లు ఘటముచే ఘటమును బ్రద్దలుచేసిన నాఘటములందుం డాకాశమునకు గర్తృత్వకర్మత్వములు లేవో (నాకాశము బ్రద్దలు చేయునది కాదు, బ్రద్దలగునది కాదో) యట్లే యాత్మకుహననక్రియాకర్తృత్వము, తత్కర్మత్వము (చంపుట, చంపఁబడుట) లేవు. ఈవిషయమునందే "నాయం హంతి న హన్యతే" అనునది హేతువు.

నీలకంఠీయము:—

"నాసతో విద్యతేభావః" అనుదానిచే నసద్రూపములగు మాత్రా (ఇంద్రియా)దులు మిథ్యాభూతము లగుటవలన నిస్స్వరూపములు గాన మాత్రాదులకు గర్తృత్వము సంభవింపదు. కాన సత్తునకే కర్తృత్వము, బంధమోక్షములు జెప్పదగును. అట్లుగాక నంతఃకరణమునకు బంధము, ఆత్మకు మోక్షమనిన

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అను ప్రత్యయవిషయ మగునట్టియు, ప్రకృతదేహియగు నేను మరణించినవాడననియు, ఎవడు ప్రకృతదేహియగు తన్ను చంపువానినిగను తలంచెదరో వా రిరువురు నాత్మస్వరూపమునుదెలసినవారు కారు. ॥౧౯॥

చో బంధమోక్షములకు సామానాధికరణ్యము (ఒకచోట నుండుట) లేకపోయెడిని. అటులైన తేలు కుట్టుట యొకనికి తన్నివృత్తికి మందు మఱియొకని కనినట్లు బంధములేని జీవునకు మోక్షశాస్త్రమును జెప్పుట వ్యర్థ మయ్యెడిని. కాన నాత్మకే బంధమోక్షములని యంగీకరింపవలయును. "యేన సర్వ మిదం తతం" అను శ్రుతిగూడ నాత్మకే దేహాదిస్వీకారమును జెప్పుచున్నది. అటులైన హననక్రియను గూర్చి కర్తృత్వ కర్మత్వము లాత్మకు సంభవింపవలసివచ్చును. తనను చంపించుటకు కర్తృత్వము తనకే సంభవించుట విరుద్ధము. వహ్ని వహ్నిని దగలబెట్టుట సంభవము కాదుకదా. యనుశంకను దొలగించుటకు "య ఏనం" అని చెప్పమొదలిడెను. ఏతార్కికులు లాత్మను హననక్రియాకర్తగ దలచుచుండిరో ఏచార్వాకాదు లాత్మను హననక్రియాకర్మగ (జంపబడుదానిగ) దలచుచుండిరో వా రిరువు రాత్మతత్త్వమును దెలిసికొనినవారు కారు.

ఎందువల ననిన నీయాత్మ జంపునదీకాదు. జంపఁబడునదీ కాదు. ఏది కర్తయో యది యాత్మకాదనియు, దేహ మాత్మకాదనియు, పూర్వమునందే జెప్పబడెను.

ఇచట దత్త్వమిది. ఏవిధమున నయఃపిండమునందు వహ్నిసంబంధమువలననే దగ్ధృత్వమో, స్వయముగ నయఃపిండమునందు దగ్ధృత్వము లేదో అదేవిధమున మాత్రాదులు సంభవించినవెంటనే కర్తృత్వము సంభవించుటచే నాకర్తృత్వము మాత్రాదుల ధర్మమే కాని యాత్మధర్మము కాదు. ఆత్మయందు గర్తృత్వ ప్రతీతి మాత్రాదిసంబంధమువలననే కలుగుచున్నది. కాన మాత్రాదులతో గూడినదానికి బంధము. కేవలాత్మకు బంధము లేదు. మోక్షమనగ మాత్రాదులసంబంధము లేకుండుటయే. కావున బంధమోక్షములకు వైయ్యధికరణ్యము (ఏకాధికరణమునందుండకపోవుట) సంభవింపదు. మాత్రాదులు సత్తులనిగాని, అసత్తులనిగాని నిర్వచించుటకు శక్యము కానందున ననిర్వచనీయములు, వ్యవహారయోగ్యము, బ్రహ్మజ్ఞానైకబాధ్యము, స్వప్నమాయాగంధర్వనగరతుల్యము నగు దత్స్వరూపము నంగీకరించుటచే మాత్రాదులు నిస్స్వరూపములు కావు. కాన గర్తృత్వము మాత్రాదిధర్మమే కాని యాత్మధర్మము కాదు. ఈవిషయమునే "ఆత్మా కర్త్రాదిరూపశ్చే న్మాకాంక్షీ స్తస్య ముక్తతాం। నహి స్వభావో భావానాం వ్యావర్తే తౌష్ణ్యవద్రవేః", అను వచనముగూడ జెప్పుచున్నది.

మఱియు గర్తృత్వము రాగద్వేషాదివికారములు గలదానికే సంభవించును. అట్టిది కలవాడే దుఃఖి యగును. అటులైన నాత్మ కనుభూయమానమగు సాక్షిత్వమునకు బాధ ప్రాప్తించెడిని. కాన నాత్మకు గర్తృత్వము లేదని తాత్పర్యము. ఈవిషయమునే "నర్తే స్యాద్విక్రియాం దుఃఖీసాక్షితా కా వికారిణః। ధీవిక్రియాసహస్రాణాం సాక్ష్యతోఽహ మవిక్రియః" అను వచనముగూడ జెప్పుచున్నది.

వివర్తవాదము నంగీకరించుటచే సత్తునకు దేహాద్యుపాదానము వలన గర్తృత్వము సంభవింపదు. అధ్యస్తమగు దానియొక్క ధర్మములచే నధిష్ఠానము వికారి కానేరదు. ఈ విషయమునే శ్రీమద్భాష్యకారులు "యత్ర యదధ్యాస స్తత్కృతేన దోషేణ గుణేనవా ఽణుమాత్రేణాపి స న సంబధ్యతే" అను వాక్యవచనముచే స్పష్టపరచిరి. మఱియు వృద్ధులుగూడ "ఊషరక్షేత్రము మృగతృష్ణల ప్రవాహము కలదై

గీ॥ న జాయతే మ్రియతే వా కదాచి, న్నాయం భూత్వాఽభవితా వా న భూయః।
అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో, న హన్యతే హన్యమానే శరీరే॥ ॥౨౦॥

పదవిభాగము:—

న--జాయతే--మ్రియతే--వా--కదాచిత్--న--అయం--భూత్వా-- అ-- భవితా-- వా-- న-- భూయః-- అజః-- నిత్యః-- శాశ్వతః-- అయం-- పురాణః-- న-- హన్యతే-- హన్యమానే-- శరీరె ॥౨౦॥

ప్రతిపదార్థము:—

ఈ శ్లోకమున "భూత్వాఽభవితావా" అనుచోట (భూత్వా—అ—భవితా) అని పదవిభాగము. "యతః" అను పద మధ్యాహార్యము. యతః=ఏకారణమువలన; అయం=ఈ ఆత్మ; అభూత్వా=పూర్వమునందులేక; భూయః=తిరిగి; భవితా=ఉండునది; న=కాదో; (యత్తచ్ఛబ్దములకు నిత్యసంబంధమువలన "అతః" అను పదమధ్యాహార్యము) అతః=ఈకారణమువలన; కదాచిత్=ఒకానొకప్పుడు; నజాయతే=పుట్టదు; యతః=ఏకారణమువలన; అయం=ఈ యాత్మ; భూత్వా=ఇదివరకుండి; భూయః=తిరిగి; అభవితా=ఉండనిదికాదో; అతః=ఈ కారణమువలన; అయం=ఈ యాత్మ; కదాచిత్=ఒకానొకప్పుడు; నమ్రియతే=మరణింపదు. అయం=ఈ యాత్మ; శాశ్వతః=అపక్షయము లేనివాఁడు, (కృశింపనివాడు;) పురాణః=పూర్వమునందును నూతనుఁడు, (అనఁగా వృద్ధిరూపక్రియ లేనివాఁడు;) శరీరే=శరీరము; హన్యమానే=సంహరింపఁబడినను; నహన్యతే=పరిణామక్రియ లేనివాఁడు; అజః=ఉత్పత్తిలేనివాఁడు; నిత్యః=నిత్యుఁడు, (అనగా నుత్పత్తివలనఁ బ్రాప్తించు నస్తిత్వలేనివాఁడు.) ॥౨౦॥

శాంకరభాష్యమ్ :—

(1) కథ మవిక్రియ ఆత్మేతి ద్వితీయోమన్త్రః:—న జాయతే నోత్పద్యతే జనిలక్షణా వస్తువిక్రియా నాఽఽత్మనో విద్యత ఇత్యర్థః। న మ్రియతే వా వా శబ్దశ్చార్థే।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(1) ఆత్మ యవిక్రియుఁడగుటచే నొకదానినిఁ జంపునదికాదు, తాను మరణించు

నని వహించదు. మృగవారిప్రవాహముచే నిండి నదియు, యూషరక్షేత్రమును స్పృశించదు" అని యధ్యస్తగుణదోషసంబంధ మధిష్ఠానమునకు లేదని స్పష్టపరచిరి.

ఈ చెప్పుటచే గర్తృత్వ కర్మత్వము లనాత్మధర్మములగుటచే ననాత్మ లనేకమగుటంజేసి యొక యాత్మయందా యుభయమునకు విరోధమని చెప్పుటయు నిరస్తము.

ఈ విధముననే చార్వాకతార్కికాభిమతములగు దేహాత్మ, కర్త్రాత్మ వాదములు "హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చే న్మన్యతే హతం। ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే" అను పూర్వార్ధమున పాఠభేదముచే నుచ్చరింపఁబడిన కాఠకమంత్రముచే నిరస్తములని తెలిసికొనదగినది.॥౧౯॥

శాంకరభాష్యం:—

న మ్రియతే చేత్యన్త్యా వినాశలక్షణా విక్రియా ప్రతిషిధ్యతే। కదాచి చ్ఛబ్ద స్సర్వవిక్రియా ప్రతిషేధై స్సంబధ్యతే న కదాచి జ్జాయతే న కదాచి న్మ్రియత ఇత్యేవం। యస్మా దయ మాత్మా భూత్వా భవనక్రియా మనుభూయ పశ్చా దభవితా ఽభావం గన్తా న భూయః పున స్తస్మా న్న మ్రియతే। యోహి భూత్వా న భవితా న మ్రియత ఇ త్యుచ్యతే లోకే। వాశబ్దా న్నశబ్దా చ్చాయ మాత్మాఽ భూత్వా భవితావా దేహవ న్న భూయః పున స్తస్మా న్న జాయతే। యో హ్యభూత్వా భవితా స జాయత ఇత్యుచ్యతే నైవ మాత్మాఽతో న జాయతే। యస్మా దేవం తస్మా దజో యస్మా న్న మ్రియతే తస్మా న్నిత్యశ్చ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

నది కాదని పూర్వగీతయందుఁ జెప్పఁబడెను. అందు హేతువగు నవిక్రియత్వ మెట్లాత్మకు సంభవించుననిన?

ఏది పూర్వమునందు లేక, వర్తమానమున గాన్పించునో యది పుట్టునదియని జెప్పఁబడును. (అది యెట్లనిన? ఘట ముత్పత్తికిఁబూర్వమునందు లేక, వర్తమానకాలమునందుండుటచే నుత్పన్నమని చెప్పఁబడును.) ఆత్మయనునది పూర్వమునందులేక వర్తమానమునం దుండునదికాదు. కాన: నుత్పన్నముకాదు. (అనగా భావవికారమగు నుత్పత్తి లేదనుట.)

ఏది పూర్వమునందుండి వర్తమానమున కాన్పింపదో యదినష్టమని చెప్పఁబడును. (ఎట్లనిన? ఘటము పూర్వమునందుఁడి వర్తమానమునఁ గాన్పింపని తఱి నష్టమని చెప్పనగును) ఆత్మ పూర్వమునందుఁడి మున్ముందుండనిదికాదు. కాన: నాశము లేనిది. (అనగా భావవికారమగు నాశవిక్రియ లేదనుట) కాన: నాత్మయుత్పత్తి లేమింజేసి యజము, నాశము లేమింజేసి నిత్యము. ఇట్టియర్థ మీవాక్యమువలన నెట్లు సంభవించుననిన? చకారార్థకముగల వాశబ్దమువలన నశబ్దమువలనను బ్రాప్తించును.

—:౨ వ అధ్యాయము — ౨౦ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

పరమార్థప్రపా:—

"న హన్యతే" అని పూర్వశ్లోకమునందున్న వాక్యముచే నాత్మ షడ్భావవిక్రియాశూన్య మని చెప్పఁబడెను. అషడ్భావవిక్రియారాహిత్యము నే యీశ్లోకమునందు స్పష్టపరచుచున్నాఁడు.

"పుట్టుట, ఉండుట, వృద్ధి బొందుట, విపరిణామమును బొందుట, క్షీణించుట, నశించుట" నను నీయారును వికారము లనఁబడును. ఈయాఱు వికారము లాత్మకు లేవని క్రమపద్ధతిని చెప్పుచున్నాఁడు.

(పుట్టుట లేదు) ఇట్లనుటచే నాత్మకు జన్మరూపవికారము నిషేధించబడెను. "నచాయం భూత్వా భవితా భవతి" (ఆత్మ స్వతస్సిద్ధము కాన జన్మాంతరాస్తిత్వము గలది కాదు) పుట్టుక [illegible]

శాంకరభాష్యం :—

(2) యద్యప్యాద్యన్తయో ర్విక్రియయోః ప్రతిషేధే సర్వా విక్రియాః ప్రతిషిద్ధా భవన్తి తథాపి మధ్యభావినీనాం విక్రియాణాం స్వశబ్దై రేవ తదర్థైః ప్రతిషేధః కర్తవ్య ఇత్యనుక్తానా మపి యౌవనాదిసర్వవిక్రియాణాం ప్రతిషేధో యథా స్యా దిత్యాహః—శాశ్వత ఇత్యాదినా। శాశ్వత ఇత్యపక్షయలక్షణా విక్రియా ప్రతిషిధ్యతే।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(2) "జాయతే, అస్తి, వర్ధతే, పరిణమతే, అపక్షీయతే, నశ్యతి" అను షడ్భావవికారములలో నాద్యంతములగు నుత్పత్తినాశము లాత్మకు సంభవింపవని నిషేధించిన మధ్యస్థములగు భావవికారము లార్థికముగ నిషేధించినట్లే యగును. కాని అట్టి మధ్యభావులగు భావవికారములను స్వశబ్దములచేతనే నిషేధింపవలయునని "శాశ్వతః" అనునది మొదలుగాఁగల వాక్యములచే నిషేధించుచుండెను.

అపక్షయము (కృశించుట) స్వరూపముచే నపక్షయమనియు, తన గుణముల యొక్క యపక్షయముచే తన కపక్షయమనియు రెండువిధములు. ఎట్లనిన? శరీరము సావయవము (అవయవములతోఁ గూడినది) అట్టి యవయవములకు లోపము ప్రాప్తించి నపుడు శరీర మపక్షీణమైనది. ఇది స్వరూపమువలన నపక్షయము. ఆత్మ నిరవయవము. (అవయవములులేనిది) కాన: స్వరూపమువలన నపక్షయము యాత్మకుఁ బ్రాప్తింపనేరదు.

యస్తిత్వము కల దగును. కాని పుట్టువు లేని వస్తువున కస్తిత్వము నుండదు గాన "అజః" అని యాత్మయస్తిత్వరూపవికారము లేనిదనుటలో హేతువుగ జెప్పబడినది. ఆత్మ "నిత్యః" అనుటచే వృద్ధిరూప వికారము లేనిదని చెప్పఁబడెను "శాశ్వతః" అనుటచే శాశ్వతమగుటచేతను నపక్షయరూపవికారము లేనిదని చెప్పఁబడెను. "పురాణః" అనుటచే నిరవయవ మగుటచేతను, నిర్గుణమగుటచేతను పురాతనమగు నాత్మ విపరిణామ రూపవికారము లేనిదని సూచింపబడెను. (ఆత్మ పూర్వమందుగూడ క్రొత్తదియే గనుక నిప్పుడు విపరిణామమువలన రూపాంతరమును బొంది క్రొత్తదిగా యగుట లేదని యర్థము)

లేక, "న భవితా" అని యనుషంగముగా స్వీకరింపఁదగును. (అస్తిత్వము లేనిదై ఆత్మ) "భూయోఽధికం యథా భవతి తథా న భవితా" (అధికముగా నెట్లు కావలెనో యట్లుకాదు) అని వృద్ధిరూపవికారమును నిషేధించెను. "అజః, నిత్యః" అని యీరెండువిశేషణములును వృద్ధ్యాద్యభావములకు హేతువుగ వేర్వేరుగ జెప్పబడినందున పౌనరుక్త్యదోషములేదు. పైవిధముననే యేయాత్మావినాశవిషయమై జన్మాదిషడ్వికారములు నిరసింపబడెనో యట్టి యాత్మవినాశాభావమును "న హన్యతే హన్యమానే శరీరే" అను వాక్యముచేఁ జెప్పి యుపసంహరించెను. ఈవిషయమై కఠశాఖీయమగు "న జాయతే మ్రియతే వా విపశ్చి న్నాయం కుతశ్చి న్న బభూవ కశ్చిత్, అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే, హన్తా చే న్మన్యతే హన్తుం హత శ్చే న్మన్యతే హతం" "ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే" "అశరీరం శరీరే ష్వనవస్థే ష్వవస్థితం, మహాంతం విభు మాత్మానం మత్వాధీరో న శోచతి" అను నీశ్రుతులు గతార్థములు.

శాంకరభాష్యం:—

శశ్వ ద్భవ శ్శాశ్వతః । నాపక్షీయతే స్వరూపేణ నిరవయవత్వా న్నిర్గుణత్వా చ్చ నాపి గుణక్షయే నాపక్షయః। అపక్షయవిపరీతాపి వృద్ధిలక్షణా విక్రియా ప్రతిషిధ్యతే:—పురాణ ఇతి । యో హ్యవయవాగమనే నోపచీయతే స వర్ధతే—అభినవ ఇతి చోచ్యతే। అయం త్వాత్మా నిరవయవత్వా త్పురాపి నవ ఏవేతి పురాణో న వర్ధత ఇత్యర్థః।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

గుణముల యపచయమువలనను యాత్మ కపచయము ప్రాప్తింపనేరదు. (ఎట్లనిన? శరీరమునందుఁ గాంత్యాదిగుణలోపము గలిగినపుడు శరీర మవక్షీణమయినదని చెప్పుదురు. ఆత్మ నిర్గుణము. (గుణరహితము) కాన గుణముల యపక్షయమువలన నపక్షయముగూడ నాత్మకుఁ బ్రాప్తింపనేరదు.

ఏది యవయవములు తనయందుఁ జేరుటవలన నుపచయము గలుగునో నది "వర్ధతే" వృద్ధిబొందెను. అని చెప్పఁబడును. అట్టివృద్ధికి హేతువగు నవయవము లాత్మకు లేనందున (నిరవయవముగుటచే) పూర్వమునందుఁ గూడ నవ (నూతన)మే. పురాణము. కాన నపక్షయమునకు విపరీతమగు వృద్ధిరూపవిక్రియకూడ నాత్మకు సంభవింపనేరదు.

నీలకంఠీయము:—

"నాయం హన్తి న హన్యతే" అను వాక్యమునందుగల "నహన్యతే" అనువాక్యమును శ్లోకమునందుగల "నజాయతే" అనుమంత్రముచే వివరించుచున్నాడు.

ఈయాత్మ యొకానొకప్పుడును యభినవమై పుట్టునది కాదు. తార్కికాభిమతఘటము సంబంధవిహీనమై నశించినటుల నీయాత్మ నిరన్వయమై నశించునది కాదు. యెందుకలననిన? ఆత్మ యజముగాన బుట్టునదికాదు. నిత్యముగాన నశించునదిగాదు. అని తెలుపుటకే యాత్మవిశేషణములుగ "అజః, నిత్యః" అని యిందు నివేశింపఁబడెను.

అట్లైన క్షణికవిజ్ఞానవాదియగు యోగాచారుఁడు క్షణికవిజ్ఞానధారకు నజత్వమును, నిత్యత్వమును యంగీకరించుటచే నట్టి క్షణికవిజ్ఞానధారయే యాత్మ యనగూడదా? యను నాశంకను దొలగించుటకు "భూత్వా భవితా వా నభూయః" అని జెప్పెను. ఇచట "అయం" అను పదమనువర్తించును.

"అయం" ఈయాత్మ "భూత్వా" ఉండి "భూయః" అనేకమారులు "భవితా" ఉండెడిదియై "న" కాదు. ఎట్లనిన? అంకురాదికము మొదటయున్నదియై యనంతరమున వృద్ధిపరిణామాపక్షయములచే ననేకమారులుండెడిది. ఆత్మయన్ననో వృద్ధ్యాదులు లేమిఁజేసి యట్లుకాదు.

"భూత్వాభవితా" అను భవనక్రియాద్వయమునకు "భూత్వా" అనుచోటనుండు క్త్వాప్రత్యయోక్తమగు సమానకర్తృకత్వము విజ్ఞానధారైక్యాభిప్రాయముచే జెప్పఁబడెను. కాన విజ్ఞానధార "భూత్వైవభవితా" ఉండియే భవనక్రియగలది. ఉండి నశించునదికాదు. తార్కికుల విజ్ఞానము ఉత్పత్తిస్థితినాశక్షణవ్యాపి యగుటంజేసి త్రిక్షణావస్థాయియగును. బౌద్ధపరికల్పితవిజ్ఞాన మన్ననో పూర్వవిజ్ఞాననాశక్షణమే యుత్తరవిజ్ఞానోత్పత్తిక్షణము. ఆక్షణమే స్థితిక్షణమగుటంజేసి క్షణిక మనంబడును. విజ్ఞానములకు భవ

శాంకరభాష్యమ్—

(౩) తథా న హన్యతే న విపరిణమ్యతే హన్యమానే విపరిణమ్యమానేఽపి శరీరే। హన్తిరత్ర విపరిణామార్థో ద్రష్టవ్యోఽపునరుక్తతాయై న విపరిణమ్యత ఇత్యర్థః। అస్మిన్మంత్రే షడ్భావవికారా లౌకికవస్తువిక్రియా ఆత్మని ప్రతిషిధ్యన్తే సర్వప్రకారవిక్రియారహిత ఆత్మేతి వాక్యార్థః। యస్మాదేవం తస్మాత్ "ఉభౌ తౌ న విజానీత" ఇతిపూర్వమన్త్రేణాస్య సంబన్ధః ॥ ॥౨౦॥

శాంకరభాష్యతత్త్వబోధిని—

(౩) ఈ గీతయందు "నమ్రియతే" అను పదముచేతనే యంత్యవిక్రియారూప నాశ మాత్మకు నిషేధింపఁబడుచుండ "నహన్యతే" అనుపదముచేఁ దిరిగి నాశరూపవిక్రియను నిషేధించుట పునరుక్తిదోషము కాదా యని యాక్షేపింపరాదు. "నహన్యతే" అను పదముచే విపరిణామరూపవిక్రియ నిషేధింపబడెను. శరీరము విపరిణామమును బొందినను యాత్మ విపరిణామమును బొందదు.

ఈ గీతయందు లౌకికవస్తువునందుండు షడ్భావవికారములు నాత్మకుఁ బ్రాప్తింపవని నిషేధింపబడెను, ఏవికారములును నాత్మకుఁ బ్రాప్తింపవని యీ గీతార్థము.

ఆత్మ షడ్భావవిక్రియారహితుఁడగుటచే 'నేనువారలను జంపువాఁడను, వారలచే సంహరింపఁబడువాఁడనునేను' అని తెలిసికొనునీ యిరువురు నాత్మస్వరూపమును దెలిసినవారలుకారు. అని పూర్వమంత్రమగు "ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి నహన్యతే" అనుదానితో నీగీతావాక్యమున కన్వయము. ॥౨౦॥

క్రియాద్వయవ్యవధానము లేమిఁజేసి "భూత్వాభవితా" (ఉండి భవనక్రియను బొందునని జెప్పుట న్యాయము. అట్టిదిగూడ నీయాత్మకాదు. ఎందువలననిన? నీయాత్మ యెల్లప్పుడేకరూపము, "ఏనేను బాల్యమునందు దల్లిదండ్రుల ననుభవించితినో యానేను వార్ధకమునందు మనిమనమల ననుభవించుచుంటిని" అను యనుభవముచే బాల్యవార్ధకములయం దాత్మ కేకత్వ మనుభూత మగుటంజేసి "ఆత్మయుండి పరిణామాదులచే భవనక్రియ ననుభవించునది కాదు.

సాదృశ్యమును గ్రహించు స్థిరమగువాడొకడు లేనందున-బాల్యమునందుండాత్మ సాదృశ్యముచే వార్ధకమునందుండువాని కట్లనుభవము కలుగునను వాదము దూరముగ నిరస్తము.

లేక జన్మమరణములు లేకపోయినను ధర్మాంతరవిశిష్టుఁడై పూర్వమునందుండి దిరుగ ధర్మాంతరవిశిష్టుఁడై "భవితా" కాఁగలదనియు జెప్పవలదు. "భూత్వైవ భవితా నత్వభూత్వేతి యోజనా" ఉండియే భవనక్రియను బొందును. లేక కాదు. అని సమన్వయము జేయవలెను,

జైనులు శరీరపరిమాణక మాత్మయని యనెదరు. అట్టినిత్యమగు నాత్మకే క్రమమునగాని,వ్యుత్క్రమమునగాని మశక, మనుజ, గజదేహములు బ్రాప్తించునపు డాత్మ యాయాదేహములకు దగు బరిమాణభేదమును బొందుననియు యంగీకరించిరి అందుచే నౌపచారికభవనము నాత్మ కంగీకరించెదరు. ఉపచ

గీ॥ వేదా వినాశినం నిత్యం య ఏన మజ మవ్యయమ్।
కథం స పురుషః పార్థ! కం ఘాతయతి హంతి కమ్ ॥ ॥౨౧॥

పదవిభాగము :—

వేద--అవినాశినం--నిత్యం--యః--ఏనం--అజం--అవ్యయం--కథం--సః-- పురుషః--పార్థ!--కం--ఘాతయతి--హంతి--కమ్. ॥౨౧॥

ప్రతిపదార్థము :—

హే పార్థ!=ఓయర్జునా!; యః=ఏపురుషుఁడు; అవినాశినం=నాశరహితమైనట్టియు; నిత్యం=పరిణామములేనట్టియు; అజం=ఉత్పత్తిలేనట్టియు, అవ్యయం=అపక్షయము (కృశించుట) లేనట్టి; ఏనం=ఈ యాత్మస్వరూపమును; వేద=తెలిసికొనునో; సః=ఆ; పురుషః=పురుషుఁడు; కథం=ఎట్లు; కం=ఎవనిని; ఘాతయతి=సంహరించుటకుఁ బ్రేరణము చేయును!; కం=ఎవని; హన్తి=చంపును! ॥౨౧॥

శాంకరభాష్యం :—

(1) "య ఏనం వేత్తి హంతారం" ఇత్యనేన మంత్రేణ హననక్రియాయాః కర్తా కర్మ చ న భవతీతి ప్రతిజ్ఞాయ "న జాయతే" (గీ. 2--20) ఇత్యనే నావిక్రియత్వే హేతు ముక్త్వా ప్రతిజ్ఞాతార్థ ముపసంహరతి ॥ వేదావినాశిన మితి ॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(1) "య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్, ఉభౌ తౌ న విజానీతో నాయంహన్తి నహన్యతే" అను శ్లోకమునందాత్మ యొకనినిఁ జంపువాఁడుకాడు యొకనిచేఁ జంపఁబడువాఁడు కాఁడు అని ప్రతిజ్ఞజేసెను. అందులకు హేతువుగ "నజాయతే మ్రియతే వా కదా చిన్నాయం భూత్వా భవితా వా న భూయః। అజోనిత్యశ్శాశ్వతో ఽయంపురాణో న హన్యతే హన్యమానే శరీరే" అను శ్లోకముచే నాత్మ షడ్భావవికారశూన్యుడు (నేవిక్రియయు లేనివాడు)అనినడిచి "య ఏనం వేత్తి హంతారం"

యాపచయ (వృద్ధిక్షయ) ములు గల వస్తువునకు నిత్యత్వము సంభవింపకపోవుటవలనను, ఆత్మ శాశ్వతమగుటవలననట్టిది కాదని గ్రహింపనగును.

దుఃఖాదిధర్మములుంగల ధర్మికి— ఘటనాశము లేనిదే తద్గతమగు రూపాదులు నశించనటుల స్వనాశములేనిదే దుఃఖాముల కత్యంత నాశము సంభవింతునందున సుఖదుఃఖాది ధర్మాంతరములు బుట్టుటచే నాత్మకు గౌణమగు 'భూత్వా' భవనము సంభవించుననుశంక దొలగింపఁబడెను.

అజత్వము, నిత్యత్వము, శాశ్వతత్వ మనెడివి యా కాశమునకు గూడ గల వను నాశంకను దొలగించుటకు "పురాణం" అని జెప్పఁబడెను. "పురా" వియదాదిసృష్టికి బూర్వమునందు గూడ "నవ ఏవ" నూతనమయినదే. ఈజెప్పుటవలన నపక్షయాదిధర్మరహితమగుటంజేసి యాత్మకు ముఖ్యమగునజత్వము, ఆకాశాదులకు గౌణమగు నజత్వము గలదని జూపఁబడెను. కనుకనే "న హన్యతే హన్యమానే శరీరే" శరీరము జంపఁబడుచున్నను యాత్మ జంపఁబడునది కాదని జెప్పఁబడెను. ॥౨౦॥

శాంకరభాష్యం:—

వేద విజానా త్యవినాశిన మన్త్యభావవికారరహితం నిత్యం విపరిణామరహితం యో వేదేతి సంబధః। ఏనం పూర్వేణ మన్త్రే ణోక్తలక్షణ మజం జన్మరహిత మవ్యయ మపక్షయరహితం కథం కేన ప్రకారేణ స విద్వా న్పురుషోఽధికృతో హన్తి హనన క్రియాం కరోతి। కథం వా ఘాతయతి హన్తారం ప్రయోజయతి। న కథం చి త్కం చి

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అను శ్లోకముచేఁ బ్రతిజ్ఞాతమగు నర్థమును (ఆత్మ యొకదానినిఁ జంపునదికాదు, ఒకదానిచేఁ జంపఁబడునదికాదను నర్థమును) "వేదా వినాశినం నిత్యం" అను శ్లోకముచే నుపసంహరించుచుండెను. కాన నీశ్లోకమునందుఁ బూర్వశ్లోకప్రతిపాదితార్థమే జెప్పంబడినను పునరుక్తిదోషము సంభవించునని యాక్షేపింపరాదు.

విద్వాంసునకు గర్త్రుత్వాద్యభిమానము లేకపోవుటచేతను, అద్వితీయకూటస్థాత్మనిశ్చయసామర్థ్యము వలనను బ్రాప్తించిన సర్వకర్మసన్న్యాసమును గూర్చి విద్యాదార్థ్యము నిమిత్తమభ్యనుజ్ఞను "వేదా వినాశినం నిత్యం" అను శ్లోకముచే జేయుచుండెను.

అంత్యభావవికారమగు నాశము లేనట్టియు, బరిణామరహితము, ఉత్పత్తిశూన్యము అపక్షయరూపవికారశూన్యము నగు నాత్మ నెవఁడు తెలిసికొనునో యట్టి విద్వాంసుడగు బురుషుఁ డెవనినిఁ జంపును! ఎవనినిఁ జంపుటకుఁ బ్రేరణము జేయును! ఎవనినిఁ జంపనేరఁడు, ఎవనినిఁ జంపుటకు బ్రేరణమును జేయఁడని యాశయము.

ఈ శ్లోకమున "కథంచి త్కంచి ద్ధంతి, కథంచి త్కంచి ద్ఘాతయతి" అను వాక్యము ఎవనిని జంపఁడు? ఎవనినిఁ జంపుటకు ప్రేరణ జేయఁడు? అని ప్రశ్నార్థమున సంభవింపనేరదు. అట్టి ప్రశ్నయే యీశ్లోకమున సంభవించినచో నుత్తరగ్రంథమున నీప్రశ్నకు సమాధానము శ్రీకృష్ణపరమాత్మ చెప్పియుండవలెను. అట్లు సమాధానము మున్ముందు గాన్పింపకపోవుటచే బ్రశ్నార్థమున సంభవింపనేరదు. కాన "కథం స పురుషః పార్థ కం ఘాతయతి హంతి కమ్" అనునది యాక్షేపార్థము (అనగా నట్టి విద్వాంసుఁడెవ

—౨వ అధ్యాయము— ౨౧ వ శ్లోకవ్యాఖ్యావిశేషములు—

మధుసూదనసరస్వతీయము—

"నాయం హన్తి న హన్యతే" (ఈయాత్మ జంపునదీకాదు, జంపఁబడునదీకాదు) అని ప్రతినను జేసెను. అట్టి ప్రతిజ్ఞాతార్థమగు "న హన్యతే" (ఆత్మ జంపఁబడదు) అను యంశమును "న హన్యతే హన్యమానే శరీరే" అనుదానిచే నుపపాదించి, "వేదావినాశినం" అను శ్లోకముచే బ్రతిజ్ఞాతార్థైకదేశమగు "నాయం హంతి" అనువిషయము నుపపాదించుచు ప్రతిజ్ఞాతార్థము నుపసంహరించుచుండెను. "న వినష్టుం శీలం యస్య త మవినాశినం" (వినాశరూపాంత్యవిక్రియాశూన్యునిగ) ఈవిషయమున హేతుపుగ

శాంకరభాష్యమ్—

ద్ధంతి న కథం చిత్కంచి ద్ఘాతయ తీత్యుభయ త్రాక్షేప ఏవార్థః ప్రశ్నార్థాసంభవాత్। హేత్వర్థస్య తుల్యత్వా ద్విదుష స్సర్వకర్మప్రతిషేధ ఏవ ప్రకరణార్థోఽభిప్రేతో భగవతః। హన్తే స్త్వాక్షేప ఉదాహరణార్థత్వేన। విదుషః కం కర్మాసంభవే హేతువిశేషం పశ్య న్కర్మా ణ్యాక్షిపతి భగవా న్కథం స పురుష ఇతి।

(2) నన్వుక్త ఏవాత్మనోఽవిక్రియత్వం సర్వకర్మాసంభవకారణవిశేషః, సత్య ముక్తో నతు స కారణవిశేషోఽన్యత్వా ద్విదుషోఽవిక్రియా దాత్మన ఇతి। న హ్యవిక్రియం స్థాణుం విదితవతః కర్మ న సంభవతీతి చే న్న। విదుష ఆత్మత్వాత్। న దేహాదిసంఘాతస్య విద్వత్తా। అతః పారిశేష్యా దసంహత ఆత్మా విద్వా నవిక్రియ ఇతి

శాంకరభాష్యతత్త్వబోధిని—

నినిఁ జంపును! ఎవనినిఁ జంపుటకుఁ బ్రేరణముజేయును!" అని ఉభయస్థలములయందు నాక్షేపణార్థమే (గ్రహింపవలయును) ఎవనినిఁ జంపఁడుఁ ఎవనిని జంపుటకునుఁ బ్రేరణము జేయఁడనియే యాశయము.

కాన విద్వాంసు డవిక్రియాత్మస్వరూపుడగుటం బట్టి ప్రకృతప్రకరణార్థమగు సర్వకర్మసంన్యాసమే శ్రీకృష్ణపరమాత్మ యాశయము.

విద్వాంసున కేకర్మయు సంభవింపనపు డెవనినీఁ జంపఁడు, ఎవనినీఁ జంపుట కునుఁ బ్రేరేపింపఁడని మాత్రము చెప్పుట యెట్లు సమంజసమగునని శంకింపరాదు. ఎవ నినిఁజంపడు అనునది దృష్టాంతార్థమునుగ జెప్పెను. అనఁగా విద్వాంసు డెట్లు నెవరినిగానీ చంపఁడో అదేతీరున యేకర్మయుఁ జేయఁడని యాశయము

శ్రీకృష్ణపరమాత్మ విద్వాంసున కేకర్మయు సంభవింపకపోవుటయం దేహేతు వును గురుతించి "కథం స పురుషః" అని కర్మల నాక్షేపించుచుండెను?

(2) ప్రాశ్నికుని యభిప్రాయమును దెలిసికొనక విద్వాంసున కేకర్మయుసంభ వింపకపోవుటయందుఁ గారణ మాత్మయందుగల యవిక్రియమేయని చెప్పఁబడెనని సమా ధానము జెప్పఁగా వాది యిట్లనియెను. "నీచే నాత్మ యవిక్రియమగుటచేత విద్వాంసున

"అవ్యయం" (అవయవాపచయము గాని, గుణాపచయముగాని లేనివానిగ) అని చెప్పఁబడెను. లోకము న యవయవములు క్షీణించుటచేతగాని, లేక గుణములు క్షీణించుటచేతనుగాని యొకవస్తువు నశించుట యను భవసిద్ధము. కాన: యవయవములయొక్కగాని, గుణములయొక్కగాని క్షీణత్వము లేమిం జేసి యాత్మకు వినాశము సంభవింపదని యభిప్రాయము.

"ఆత్మ జన్య మగుటం జేసి వినాశిగ నూహించెద ననెదవేమో యట్లునూగాదు" అని చెప్పుటకు "అజం" (జన్మ మూహింపని శావరహితునిగ) అని చెప్పఁబడెను. ఆత్మ పుట్టువు లేనిదనుటలో హే

శాంకరభాష్యం :—

తస్య విదుషః కర్మాసంభవా దాక్షేపో యుక్తః "కథం స పురుషః పార్థ!" ఇతి। యథా బుద్ధ్యాద్యాహృతస్య శబ్దాద్యర్థ స్యావిక్రియ ఏవ స న్బుద్ధివృత్త్యవివేకవిజ్ఞానే నావిద్య యోపలబ్ధాఽఽత్మా కల్ప్యతే, ఏవ మేవాత్మానాత్మవివేకవిజ్ఞానేన బుద్ధివృత్త్యా విద్య

శాంకరభాష్యతత్త్వబోధిని :—

కేకర్మయు సంభవింపదని చెప్పఁబడిన వాక్యము సత్యమే. కాని విద్వాంసు డవిక్రియమగు నాత్మకన్న భిన్నుఁడగుటచేత నాత్మయందుండు నవిక్రియత్వము విద్వాంసునకుఁ గర్మసంభవింపకపోవుటయందు గారణముకాదు. కూటస్థము నవిక్రియమునగు బ్రహ్మమును దెలిసికొనిన వానికి విక్రియ(కర్మ)యెట్లు సంభవించును! అట్లైన బ్రహ్మజ్ఞాన మెట్లు సంభవించును! విక్రియగలవానికి నవిక్రియకూటస్థబ్రహ్మజ్ఞానము ప్రాప్తింపనేరదు. కానఁ గూటస్థమునవిక్రియమునగు బ్రహ్మమును దెలిసికొనినవానికివిక్రియ(కర్మము) సంభవింపదనెదవా? ఇది దృష్టవిరుద్ధము. ఏలయన? నవిక్రియ (చలనాది కర్మరహిత)మగు స్థాణువును "ఇది స్థాణు"వని దెలిసినవానికిఁ గర్మ సంభవింపకపోవుటలేదు. అనఁగా. గర్మ సంభవించుచునే యున్నది. కాన నవిక్రియమగు బ్రహ్మమును దెలిసికొనినవానికిఁ గూడ గర్మ సంభవించును. అందుచే విద్వాంసునకేకర్మయు సంభవింపకపోవుటయం దాత్మనిష్ఠమగు యవిక్రియత్వము కారణము కాదు. అని శంకింపరాదు. "అయ మాత్మా బ్రహ్మ" (ఈ జీవుఁడు బ్రహ్మస్వరూపుఁడను శ్రుతిచే విద్వాంసుఁడవిక్రియమగు నాత్మస్వరూపుడు. కాన విద్వాంసు డవిక్రియుఁడగుటంజేసి విద్వాంసునకు నేకర్మయు సంభవింపనేరదు. మఱియు విద్వత్త్వము దేహాదికార్యకరణ సంఘాతవిశిష్టాత్మకా? లేక, శుద్ధాత్మకా? దేహాదిసంఘాతవిశిష్టమునకే విద్వత్త్వమనినచో దేహాదిసంఘాతవిశిష్టమునకు విద్వత్త్వము ప్రాప్తించునపుడు విశేషణమగు దేహాదికార్యకరణసంఘాతమునకుఁ గూడ విద్వత్త్వము ప్రాప్తింపవలసి వచ్చును. దేహాదికార్యకరణసంఘాతము జడమగుటఁజేసి దేహాదికార్యకరణసంఘాతమునకు విద్వత్త్వమంగీకరింప వీలుకాదు. కానఁ బారిశేష్యన్యాయమున దేహాదికార్యకరణసంఘా

తువుగ "నిత్యం" (యెల్లప్పుడు నుండునదిగ) అని చెప్పఁబడెను. లోకమున బూర్వమునందు లేని వస్తువునకే జన్మ యనుభవసిద్ధముకాని యెల్లప్పుడు నుండు సత్తునకు జన్మ ముండదని యభిప్రాయము.

లేక "అవినాశినం" (అబాధ్యునిగ) అనగా సత్యరూపునిగ నని నిశ్చితార్థము. "నిత్యం" (సర్వవ్యాపకునిగ) ఈవిషయమున హేతువుగ "అజం, అవ్యయం" (జన్మవినాశశూన్యునిగ) అని చెప్పఁబడెను. లోకమున పుట్టువు, వినాశము కల నేవస్తువునకైనను సర్వవ్యాపకత్వము, సత్యత్వము కనుపట్టుట లేదు. కాన: పుట్టువు, వినాశములేని యాత్మ సత్యము, సర్వవ్యాపకము నగునని యభిప్రాయము.

(పైన జెప్పిన విధముగ సర్వవిక్రియాశూన్యునిగ) "ఏనం" (దేహిరూపము, స్వస్వరూపము నగు నాత్మను) "యః వేద" (శాస్త్రముచేతను, ఆచార్యోపదేశముచేతను ఎవఁడు దెలిసికొను

శాంకరభాష్యమ్:—

యాఽసత్యరూపవైవ పరమార్థతోఽవిక్రియ ఏవాత్మా విద్వా నుచ్యతే। విదుషః కర్మాసంభవవచనా ద్యాని కర్మాణి శాస్త్రేణ విధీయన్తే తా న్యవిదుషో విహితా నీతి భగవతో నిశ్చయోఽవగమ్యతే।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

తముతో గూడిన కేవలాత్మకే విద్వత్త్వము సిద్ధించుచున్నది. శుద్ధమునకే విద్వత్త్వమనినచో "అసం గోహ్యయం పురుషః" అను శ్రుతివలన దేహాదికార్యకారణసంఘాతసంబంధములేని శుద్ధము బ్రహ్మమే యగును. జీవబ్రహ్మలకు విరుద్ధధర్మములను సాధించు ప్రామాణికానుమానము లేమింజేసియు జీవబ్రహ్మముల కభేదమే సిద్ధించును. కాన విద్వాంసుఁడు దేహాదికార్యకరణసంఘాతావిశిష్టుడునగు నాత్మ స్వరూపుఁడగుటచేత నవిక్రియుఁడు. అవిక్రియుఁడగుటంజేసి "కథం స పురుషః" అని విద్వాంసున కేకర్మయు సంభవింపనేరదను నాక్షేపము సమంజసము.

"అవిక్రియమగు బ్రహ్మమునకు విక్రియారూపమగు విద్య సంభవింపదు. అట్టి బ్రహ్మస్వరూపమగు విద్వాంసునకుమాత్ర మెట్లు విక్రియారూపమగు విద్య సంభవించును?" అని శంకింపరాదు.

ప్రదీపముయొక్క ప్రభ దేశాంతరమున వ్యాపించునట్లు తేజోరూపమగు నంతఃకరణ మదృష్టవశమునఁ జక్షురాదిగోళకద్వారమున ఘటపటాదివిషయదేశమునకేగి ఘటపటాద్యాకారముగ బరిణమించును. ఇట్టి యంతఃకరణపరిణామమునకు బుద్ధివృత్తియనిపేరు. అట్టి యంతఃకరణవృత్తియందు సర్వవ్యాపకమైన చైతన్యము ప్రతిబింబించును. అట్టి చైతన్యమున కభివ్యంజకము బుద్ధివృత్తి. అట్టి బుద్ధివృత్తికిఁ జైతన్యమునకు భేదజ్ఞానము లేమింజేసి యా ప్రతిబింబితచైతన్యమే విషయజ్ఞాన (ఘటపటజ్ఞాన) మని వ్యవహరింపఁబడును. అట్టిజ్ఞానముచే నాత్మ యుపలబ్ధము(తెలిసికొనువాడు)అని కల్పింపబడును. ఈకల్పనకవిద్యవలన గలుగు నాధ్యాసికసంబంధము హేతువు. (అనగా నంతఃకరణైకాధ్యాసనిబంధనము)

నో) అనగా "నేను సర్వవిక్రియాశూన్యుడను, సర్వమును భాసింపఁజేసెడివాడను, సర్వద్వైతరహితుఁడను, పరమానందబోధరూపుఁడను" అని యెవఁడు దెలిసికొనునో "సః" (అట్టి విద్వాంసుఁడు, పూర్ణరూపుఁడునగు పురుషుడు) "కం హంతి" (యెవనిని జంపును!) "కథం హంతి" (యెట్లుజంపును!) ఇట కింశబ్ద మాక్షేపార్థకము. ఎవనినీ జంపఁడనియు, ఎట్లును జంపఁడనియు యర్థము. అట్లే "కం ఘాతయతి" (ఎవనినీ జంపించ)డని యర్థము. సర్వవిక్రియాశూన్యుఁడు, నకర్తయు నగు నాత్మకు హననక్రియయందు కర్తృత్వము సంభవింపదని యాశయము. ఈవిషయమునే "ఆత్మానం చేద్విజానీయా దయ మస్మీతిపూరుషః, కిమిచ్ఛ న్కస్య కామాయ శరీర మనుసంజ్వరేత్" అను శ్రుతిగూడ జెప్పుచున్నది.

శుద్ధమగు నాత్మను దెలిసికొనినవానికి నాత్మాజ్ఞానమువలనజనించెడి యధ్యాస నివృత్తమగును. అట్టియధ్యాస నివృత్తమగుచో తన్మూలకమగు రాగద్వేషములు సంభవింప నేరనందున కర్తృత్వభోక్తృత్వము

శాంకరభాష్యతత్త్వబోధిని:—

అట్టి యాధ్యాసిక సంబంధమువలననే "తత్త్వమసి" ఇత్యాది మహావాక్యములవలన నంతఃకరణవృత్తి జనించును. అట్టిమహావాక్యములవలన జనించిన నంతఃకరణవృత్తియే జీవబ్రహ్మైక్యాభివ్యంజకము. అట్టి బ్రహ్మాత్మైక్యాభివ్యంజకబుద్ధివృత్తిద్వారమున నాత్మ "విద్వాన్" విద్వాంసుడని వ్యవహరింపఁబడును. అనఁగా నట్టి బుద్ధివృత్తియందు యాత్మచైతన్యము ప్రతిబింబించును. అట్టి బుద్ధివృత్తికి జైతన్యమునకు భేదజ్ఞానము లేమింజేసి యాప్రతిబింబితచైతన్యమే జీవబ్రహ్మైక్యజ్ఞానము "విద్యా" యని వ్యవహరింపఁబడును. అట్టిజ్ఞానముచే నాత్మ "విద్వాన్" విద్వాంసుడని కల్పింపఁబడును. కాన మిథ్యాసంబంధము పారమార్థికమగు నవిక్రియత్వభంజకము కానేరదు.

"అహంబ్రహ్మ" (నేనుబ్రహ్మను) అను బుద్ధివృత్తి మోక్షావస్థయందుఁగూడ నుండును. అందువలన నాత్మ సవిశేషమే (అనగా సక్రియమే) కాని యవిక్రియము కానేరదని శంకింపరాదు.

"అహంబ్రహ్మాస్మి" నేను బ్రహ్మమును అను బుద్ధివృత్తి యసత్యరూపము. (అనగానాబుద్ధివృత్తి యంతఃకరణ పరిణామము.) అంతఃకరణము తన్మాత్రజన్యము. తన్మాత్రలు మాయాపరిణామము. మాయయనగా నవిద్య. అట్టి యవిద్య విరోధియగు "అహం బ్రహ్మాస్మి" (నేను బ్రహ్మను) అను బుద్ధివృత్తివలనఁ దేజస్సుచే దిమిరమునశించినట్లు నశించును. కారణమగు నవిద్య నివృత్తమైనఁ గార్యమగు పంచతన్మాత్రలు నివృత్తములగును. పంచతన్మాత్రలు నివృత్తములయినఁ దత్కార్యమగు నంతఃకరణము నివృత్తమగును. అంతఃకరణము నశించినపిదప నాశ్రయములేమింజేసి కాష్ఠములు దగ్ధమైనపిమ్మట తద్గతమగు నగ్ని స్వయముగ శాంతించిన ట్లాయంతఃకరణవృత్తి స్వయముగ నశించును. కాన నట్టి బ్రహ్మాత్మైక్యవిషయకమగు వృత్తి (విద్య) నశించునుగాన నది మోక్షావస్థయందుండదు. కనుక నాత్మ యవిక్రియ మగుటయందేమియు యభ్యంతరము లేదు.

"కూటస్థమగునాత్మకు మిథ్యారూపమగు విద్యాసంబంధముండినను నట్టియాత్మకుఁ గర్మాధికారము లేమింజేసి కర్మలెవనికి విధింపఁబడుచున్నవి? అధికారశూన్యుల కనెదవా? అధికారము లేనివారలకు విధిమాత్ర మెట్లు సంభవించును? అని యాశంకింపరాదు.'

లాత్మకు సంభవములు కావని శ్రీకృష్ణపరమాత్మ "కంఘాతయతి హన్తికం" అనువాక్యముచే చూపుచుండెను.

శ్రీకృష్ణపరమాత్మ యాశయమిది. విచారింపగ నాత్మ సర్వవిక్రియాశూన్యస్వభావము గలదగుటవలన దేనినీచేయఁడు, చేయింపఁడు. సుప్తుఁడునిన స్వప్నమునందువలె నజ్ఞానముచే గర్తృత్వాదిక మాత్మయందు గలదని యభిమానింపఁబడుచున్నది. ఈవిషయమునే "ఉభౌ తౌ న విజానీతః" అనువాక్యముగూడ దెలుపుచున్నది. "ధ్యాయతీవ లేలాయతీవ" అనుశ్రుతిగూడ నీవిషయమునే బోధించుచున్నది. కనుకనే సర్వశాస్త్రములయందవిద్వాంసునకేయధికారముగలదు. విద్వాంసుఁడన్ననో "ఇదిస్థాణువు" అనిదెలిసినవాడు స్థాణుస్వరూపమునందు చోరత్వమును దలపనటుల మూలమగు నవిద్యతోఁగూడ నధ్యాస (భ్రమ) యొక్క-

శాంకరభాష్యం :—

(3) నను విద్యాఽప్యవిదుష ఏవ విధీయతే విదితవిద్యస్య పిష్టపేషణవ ద్విద్యావిధానానర్థక్యాత్। తత్రాఽవిదుషః కర్మాణి విధీయన్తే న విదుష ఇతి విశేషో నోపపద్యతే। న, అనుష్ఠేయస్య భావాభావవిశేషోపపత్తేః। అగ్నిహోత్రాదివిధ్యర్థజ్ఞానోత్తరకాల మగ్నిహోత్రాదికర్మానేక సాధనోపసంహారపూర్వక మనుష్ఠేయం కర్తాఽహం మమ కర్తవ్య మిత్యేవంప్రకారవిజ్ఞానవతో ఽవిదుషో యథాఽనుష్ఠేయం భవతి నతు తథా నజాయత ఇత్యా ద్యాత్మస్వరూప విధ్యర్థజ్ఞానోత్తరకాల భావి

శాంకరభాష్యతత్త్వబోధిని :—

"అహంబ్రహ్మాస్మి" (నేను బ్రహ్మస్వరూపుఁడను) అను విద్యకలవానికి యష్టవ్య దేవతాంతరము లేమింజేసి కర్మలు సంభవింపకపోయినను "యావజ్జీవ మగ్నిహోత్రం జుహుయాత్" "వసంతే వసంతే జ్యోతిషా యజేత" "అహరహ స్సంధ్యా ముపాసీత" ఇత్యాది విధివిహితకర్మలు "నేను త్రైవర్ణికుఁడను, శరీరముకన్న భిన్నుఁడను, పరలోకసంబంధము కలవాఁడను, నాకు కర్మఫలప్రదాత యీశ్వరుఁడు" అను జ్ఞానముకల యవిద్వాంసునకు విధింపఁబడుచున్నవని శ్రీకృష్ణ పరమాత్మ నిశ్చయము.

(3) "విద్యకలవానికి విద్యను విధించుట పిష్టపేషణమువంటిదగును కాన నవిద్వాంసునకే విద్యయు విధింపబడినది. అవిద్వాంసునకే కర్మలును విధింపఁబడినవి. విద్వాంసునకు కర్మలు విధింపబడుటలేదేయనియనుట యందేమి విశేషము కలదు?" అని శంకింపరాదు.

ధర్మజ్ఞానానంతర మనుష్ఠేయమగు నగ్నిహోత్రాదికమునకు సత్త్వము (ఉనికి) బ్రహ్మజ్ఞానానంతర మనుష్ఠేయమగు నగ్నిహోత్రాదికముయొక్క యసత్త్వమువలన నజ్ఞానికి యగ్నిహోత్రాదిక మనుష్ఠేయము. అది యెట్లనిన? "యావజ్జీవ మగ్నిహోత్రం జుహుయాత్" (బ్రతికియున్నంతకాల మగ్నిహోత్రము సేయునగు) నని విధివాక్యము. అట్టి విధివాక్యార్థజ్ఞానానంతర "మనేక సాధనసంగ్రహపూర్వకముగ నగ్నిహోత్రాదికర్మ నాకు కర్తవ్యము, నేను శరీరముకన్న వేరు, నిత్యుఁడను, నేను గర్తను, పరలోకసంబంధము కలవాఁడను, నాకర్మకు ఫలప్రదాత యీశ్వరుఁడు." అను నిట్టి జ్ఞానముకల యవిద్వాంసు

నాశమువలన నాత్మయందు కర్తృత్వావికమును దలపడు. కాన విద్వాంసుఁడు వికిృయారహితుడు, అద్వితీయము నగుటవలన "నకరోతి కారయతి న" (దేనిని చేయడు, చేయించడని) చెప్పఁబడును. ఈవిషయమునే "విద్వాన్నబిభేతి కుతశ్చన" అనుశ్రుతిగూడ జెప్పుచున్నది. అర్జునుడన్నితో తనయందు కర్తృత్వమును శ్రీకృష్ణపరమాత్మయందు కారయితృత్వమును యధ్యసించి (భ్రమించి) భీష్మద్రోణాది హింసానిమిత్తకమగు దోషము నుభయులయం దాశంకించెను. ఇట్టి యాశయమును దెలిసికొనిన శ్రీకృష్ణపరమాత్మయా "హన్తి న ఘాతయతి" అని కర్తృత్వ కారయితృత్వములాత్మయందు సంభవింపవని యాక్షేపించెను. నాయందు కారయితృత్వము నారోపించి ప్రత్యవాయశంకను చేయకుమని యాశయము.

శాంకరభాష్యమ్ :—

కించిదనుష్ఠేయం భవతి। కిన్తు నాహం కర్తా నభోక్తేత్యాద్యాత్మైకత్వాకర్తృత్వాది విషయజ్ఞానా దన్య న్నోత్పద్యత ఇత్యేవ విశేష ఉపపద్యతే। యః పునః కర్తాహ మితి వేత్త్యాత్మానం తస్య మమేదం కర్తవ్య మిత్యవశ్యం భావినీ బుద్ధి స్స్యా త్తదపేక్షయా సోఽధిక్రియత ఇతి తం ప్రతి కర్మాణి। సచావిద్వాన్ "ఉభౌ తౌ న విజానీతః" ఇతి

శాంకరభాష్యతత్త్వబోధిని :—

నక్కెట్లు బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానము లేమింజేసి యగ్నిహోత్రాదికర్మ కర్తవ్యమో యట్లవిక్రియాత్మజ్ఞాన మనుష్ఠేయమగు నగ్నిహోత్రాది కర్మకువిరోధి యగుటంజేసి "నేనుగర్తను కాను, భోక్తనుగాను, నిర్వి-యాత్మస్వరూపుఁడను" అను జ్ఞానమాత్రమే విద్వాంసునకు సంభవించునుగాని యంతకన్న వేఱొం డగ్నిహోత్రాది కర్మము పుట్టనేరదు. (ప్రాప్తింప నేరదు) కాన న విద్వాంసునకు విద్వాంసునకుగల విశేషమిదియే యుపపన్నము.

"విద్వాంసునకుఁ జేయదగిన కర్మయే లేనిచో "విద్వా న్యజేత" విద్వాంసుఁడు యాగము సేయవలెను. అను శాస్త్రము విద్వాంసునకుఁ గర్మ నెట్లు విధించుచున్నది?" అని యాక్షేపింపరాదు.

ఎవఁడు 'నేను గర్తను' అని శరీరాదులకన్న విలక్షణమగు నాత్మస్వరూపమును దెలిసికొనునో అట్టి వానికి నాకీ "యగ్నిహోత్రాదికము కర్తవ్య"మని యవశ్యము బుద్ధిగలుగును. కాన వాఁడట్టి కర్తృత్వజ్ఞానము నవలంబించి కర్మలయం దధికారియగునని యట్టివాని నుద్దేశించి కర్మలు విధింపఁబడెను. వాఁడు శరీరాదులకన్న భిన్నుఁడనని యాత్మజ్ఞానముకలవాడు. అట్టి శరీరభిన్నాత్మదర్శి నుద్దేశించియే "విద్వాన్య జేత" అను శ్రుతి కర్మలను విధించుచున్నది. కర్మలయం దధికారమును సంపాదించు విద్యయనగ

ఆత్మ యవిక్రియ మని జెప్పుటచే కర్తృత్వ మాత్మకు నిషేధింపఁబడెను. అందుచే కర్మమాత్ర మాత్మకు సంభవింపదు. కాన నిచట హంతి (హననము) ఉపలక్షణము. ఉపలక్షణ మనగ వక్తవ్యార్థమునం దేకదేశమును జెప్పుట. అట్టి యేకదేశముచేతనే వక్తవ్యమగు నన్నిటికి గ్రహణము. ప్రస్తుతమున సర్వకర్మ లాత్మకు నిషేధింపవలసియుండ నట్టి కర్మలయం దేకదేశమగు హననరూపకర్మను నిషేధించెను. ఇది యుపలక్షణము. హననశబ్దముచే నిఖిలకర్మలు గ్రహింపవలయునని యాశయము. కాని "నహంతి" అను వాక్యముచే నాత్మకు నిఖిలకర్మలు నిషేధింపఁబడినవి. ఈవిషయమునే "తస్యకార్యం న విద్యతే" అనుశ్రుతిగూడ దెలుపుచున్నది. అందువలన "తస్మా ద్యుధ్యస్వ భారత" అనుస్థలమునందు హననము భగవంతునిచే నభ్యనుజ్ఞాతమగుటచేతనూ, వాస్తవకర్తృత్వాభావము సర్వకర్మలయందు సమాన మగుటవలనను, "కంఘాతయతి హంతికం" అనువాక్యముచే "భగవానులు హననకర్మను మాత్రమునిషేధించుటచే నితరకర్మలను జ్ఞానిచేయుటకుం దభ్యనుజ్ఞ నొసగె"నని కర్మజ్ఞానసముచ్చయవాదము నఁగీకరణయం దుంచుకొని పలికెడి మూఢజనజల్పితము నిరస్తము.

శాంకరభాష్యమ్॥—

వచనాత్। విశేషితస్య చ విదుషః కర్మాక్షేపవచనాత్ "కథం స పురుషః" ఇతి। తస్మా ద్విశేషిత స్యావిక్రియాత్మదర్శినో విదుషో ముముక్షో శ్చసర్వకర్మసంన్యాస ఏవాధికారః। అత ఏవ భగవాన్నారాయణ స్సాంఖ్యా న్విదుషో—విదుషశ్చ కర్మిణః ప్రవిభజ్య ద్వే

శాంకరభాష్యతత్త్వబోధిని॥—

"నీమంత్రి మీకర్మయందు వినియోగింపవలయును. ఈకర్మయందు నీదేవత. ఈకర్మయందు జరువును వినియోగింపవలయును. ఈకర్మయందు బురోడాశమును వినియోగింపవలయును, నేను శరీరాదులకన్న భిన్నుఁడను, నాకు బరలోకసంబంధము గలదు, నాకర్మఫలప్రదాత యీశ్వరుఁడు" అను నీజ్ఞానమే కర్మలయం దధికారప్రయోజకము. ఇట్టి జ్ఞానమే "విద్యా న్యజేత" "విద్వా న్యాజయతి" అను స్థలములయందు గల విద్వచ్ఛబ్దములచే జెప్పఁబడును. కాని "నేను గర్తను గాను, భోక్తను గాను, నిష్క్రియాత్మస్వరూపుఁడ"నను జ్ఞానము కానేరదు. అందువలన "నేను గర్తను భోక్తను" అను జ్ఞానముగలవాఁడు "ఉభౌ తౌ న విజానీతః" నేను జంపువాఁడను (కర్తను) నేను జంపఁబడువాఁడను అను నీయిరువురు నాత్మజ్ఞానశూన్యు లను భగవద్గీతావచనానుసార మవిద్వాంసులే. అట్టి యవిద్వాంసులకు గర్మలు విధింపఁబడెను.

పర్యవసితాశయము॥—

ఎవనికి "నేను కర్తను, భోక్తను" అను జ్ఞానము కలదో వానికి "నేను గర్మల యందధికారి"నను జ్ఞానము కలుగును. అట్టివాని నుద్దేశించి కర్మలు విధింపఁబడెను. ఇట్టి కర్మాధికారి "ఉభౌ తౌ న విజానీతః" అను వాక్యానుసార మవిద్వాంసుఁడని నిశ్చిత మగుచున్నది.

"నేను గర్తను గాను, భోక్తనుగాను, నిష్క్రియాత్మస్వరూపుఁడ"నను నిశ్చయ మెవనికిఁ గలదో వానికి నధికారప్రయోజక మగు "నేను గర్తను, సక్రియుఁడ"నను విరుద్ధ జ్ఞానము గలుగజాలదు. కాన నట్టి విద్వాంసునకు గర్మలయందు ప్రవృత్తి కలుగదు.

శంకరానందీయము॥—

అహమర్థమగు నాత్మకుగల నిర్వికారిత్వమును, నిత్యకూటస్థా సంగచిద్రూపత్వము ననునదియే పారమార్థికమగు తత్త్వమని నిరూపించి యట్టి పరమార్థతత్త్వమును దెలిసికొనిన విద్వాంసునకే సర్వకర్మసంన్యాసమునం దధికారము కలదు కాని మఱియొకనికి లేదని దెల్పుటకే శ్లోకమును జెప్పుచున్నాఁడు.

బ్రహ్మచర్యాహింసాది వివేక వైరాగ్య శమ దమాది శుశ్రూషాచార్యేశ్వరప్రసాదరూపము, నియతమునగు శ్రుత్యాదిసాధనసంపత్తితో గూడినట్టియు, మోక్షైకప్రయోజనుఁడు, ముముక్షువునగుయధికారి బ్రహ్మవేత్తయగు గురువు సన్నిధియందు శ్రద్ధాభక్తులతో నెల్లపుడు నాచరించబడిన శ్రవణాదులచే గల్గు జ్ఞానముచే ననుభూయమానమగు "ఏనం" (ఈ ప్రత్యగ్రూపము నహమర్థము నగు యాత్మను) "అజం"

శాంకరభాష్యమ్ :—
నిష్ఠే గ్రాహయతి:—"జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం" ఇతి। తథాచ పుత్రాయాహ భగవా న్వ్యాసః "ద్వా విమా వథ పంథానౌ" (మహాభా-శాం-240-6) ఇత్యాది।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

ఎవరికి "నేను కర్తను గాను, భోక్తను గాను, నిష్క్రియాత్మస్వరూపుఁడ" నను జ్ఞానము కలదో యట్టి విద్వాంసునకు "వేదావినాశినం నిత్యం" అను వచనముచే గర్మలా క్షేపింపఁబడుటంబట్టి కర్మ సంభవింపదు.

నిష్క్రియాత్మజ్ఞానికి గర్మలు సంభవింపకున్నను వివిదిష (ఆత్మజ్ఞానశూన్యుడై యాత్మజ్ఞానము కావలె నను యిచ్ఛ) గలవానికిఁ గర్మలు సంభవింపవా? యనిశంకింపరాదు.

కర్మలు విద్యావిరోధులు, తన కిష్ట మగు మోక్షప్రతిబంధకములగుటంబట్టియు "న జాయతే" ఇత్యాదివాక్యములచే బోధింపఁబడు నిష్క్రియాత్మదర్శియగు విద్వాంసునకు, ముముక్షువునకు సర్వకర్మసంన్యాసమునందే యధికారము. కర్మలయం దెంతమాత్ర మధికారము లేదు.

విచారించిన ముముక్షువున కాశ్రమకర్మ లపేక్షితములు. అవియు విద్యకు, విద్యాఫల మగు మోక్షమునకు ప్రతిబంధకము కానివై ముముక్షువునకభ్యనుజ్ఞాతములు. అట్లుకాక సర్వకర్మలయందు ముముక్షువున కభ్యనుజ్ఞ కలదన్నచో వివిదిషాసంన్యాసము లేక పోవలసివచ్చును. కానః విద్యకు, తత్ఫలమోక్షమునకు విరోధులుకాని యాశ్రమకర్మలయందు ముముక్షువున కధికారము కలదు. అందువలననే నారాయణుండగు శ్రీకృష్ణపరమాత్మ సాంఖ్యు (జ్ఞాను) లగు విద్వాంసులను, కర్ము లగు నవిద్వాంసులను వేఱుజేసి "జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్" అని వా రిరువురకు వేర్వేరుగ జ్ఞాననిష్ఠ, కర్మనిష్ఠలను జెప్పుచుండెను.

అధికారిభేదము ననుసరించి యీజ్ఞాననిష్ఠ, కర్మనిష్ఠ లను నిష్ఠాద్వయమును శ్రీకృష్ణపరమాత్మయే జెప్పియుండలేదు, శ్రీవేదవ్యాసమహర్షి గూడ తన కుమారుఁడగు శ్రీశుకునకు "ద్వా విమా వథ పంథానౌ" "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" అను నధ్యయన విధిచే త్రైవర్ణికులకు (బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు) వేదాధ్యయనమునందు బ్రవృత్తులైన పిమ్మట నధికారిభేదము ననుసరించి కర్మమార్గమనియు జ్ఞానమార్గమనియు రెండుమార్గములు గలవని బోధించెను.

(జన్మాదిసర్వవికారశూన్యునిగను) కనుకనే "అవ్యయం" (ఏవిధముగను యపక్షయమును బొందనివానిగను) "అవినాశినం" (ప్రత్యక్షాదిప్రమాణములచే నెట్లు రజ్జుసర్పముయొక్క - సత్త్వమునకు బాధకల్గును

శాంకరభాష్యం :—

(4) తథాచ క్రియాపథశ్చైవ పురస్తాత్పశ్చాత్సంన్యాసశ్చేతి । ఏతమేవ విభాగం పునః పున ర్దర్శయిష్యతి భగవాన్। అతత్త్వవిత్ "అహంకారవిమూఢాత్మా కర్తాహ మితి మన్యతే" (గీ-3-27-) తత్త్వవిత్తు నాహం కరోమీతి । తథాచ "సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే" ఇత్యాది ।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

(4) ద్వావిమా వథ పంథానౌ" అను శ్రీవ్యాసమహర్షి వాక్యమునకు గర్మమార్గము, జ్ఞానమార్గము నని యర్థము. ఈవాక్యముచే విద్వదవిద్వదుపాధికారిభేదము ననుసరించి యీకర్మజ్ఞానమార్గములు చెప్పబడెనని గ్రహింపనగును. "ఈరెండు మార్గములు గూడఁ బ్రాణుల శ్రేయస్సునకు సమానములే యని యేల గ్రహింపగూడ" దని శంకింపరాదు.

ఆవ్యాసమహర్షియే యుత్తరత్ర శ్రీశుకులను గూర్చి "క్రియాపథశ్చైవ పురస్తాత్పశ్చాత్సంన్యాసశ్చ" మొట్టమొదట గర్మమార్గము. అనగా ఫలనిరపేక్షులై యీశ్వరార్పణబుద్ధిచే గర్మల నాచరింపవలయును. అట్టి కర్మాచరణమువలన నంతఃకరణము శుద్ధమై కర్మమునందు, కర్మఫలమునందు వైరాగ్యము జనించును. అట్టి వైరాగ్యము గలవానికి సర్వకర్మసంన్యాసము. కానఁ గర్మమార్గజ్ఞానమార్గములు శ్రేయస్సును గూర్చి సమకారణములు కావని చెప్పెను.

అవిద్వాంసునకుఁ గర్మమార్గమనియు విద్వాంసునకుజ్ఞాననిష్ఠయనియు. బోధించి శ్రీకృష్ణపరమాత్మ యీగీతలయందు మున్ముందు మాటిమాటికి "అహంకారవిమూఢాత్మా కర్తాహమితిమన్యతే" (అవిద్వాంసుఁడు నేనుకర్తనని తలచుననియు,) తత్త్వవేత్త "నేనుగర్తను గానని తలఁచు"ననియు నెవడు విరక్తుఁడో యట్టివాడు "సర్వకర్మాణి మనసా సంన్యస్యాస్తే సుఖం వశీ" సర్వకర్మలను మనస్సుచేఁ ద్యజించి సుఖముగనుండునని చెప్పెను.

న్నదో యట్లే యేవస్తువునకైన గల్గు సత్తాబాధము, ద్రవ్యగుణాదులచే బరిచ్ఛిన్నమగుట వినాశమనఁబడును. అట్టిది లేనిదిగను (పరిపూర్ణముగను) కనుకనే "నిత్యం" (ఏకరసము, నద్వితీయము నగు నాత్మతత్త్వమును "ఈయాత్మస్వరూపుడనే నేను" యని) "యోవేద" (ఎవఁడు తెలిసికొనునో) "సపురుషః" (సత్త్వాత్మభావమును బొందిన యావిద్వాంసుడు) "కథం" (ఏప్రకారముగ) "కం హంతి" (ఎవనిని విషయముగా జేసుకొని హననక్రియనుజేయును!) "కంఘాతయతి" (ఎవనిని హననక్రియయందు బ్రవర్తింపజేయును!) ఇటనంతటను "కిం" శబ్ద మాక్షేపార్థకముగాని ప్రత్యుత్తరము లేమింజేసి ప్రశ్నార్థక మనంజెల్లదు. "కథం" అని సాధనమును, "కం" అని విషయమును, "కంఘాతయతి" అని ప్రయోజ్యమునూ యాక్షేపించుట. ఈవిధముననే క్రియాతత్సాధనాదులు సంభవింపకపోవుటచే నిర్వికారబ్రహ్మాత్మదర్శికి సర్వకర్మసంన్యాసమునందే యధికారమని సిద్ధించినది.

శాంకరభాష్యం :—

(5) తత్ర కేచిత్పండితంమన్యమానా వదన్తి జన్మాదిషడ్భావవిక్రియారహితోఽవిక్రియోఽకర్తైకోఽహమాత్మేతి న కస్యచిజ్జ్ఞానముత్పద్యతే యస్మిన్సతి సర్వకర్మసంన్యాస ఉపదిశ్యతే। న, న జాయత ఇత్యాది శాస్త్రోపదేశానర్థక్యాత్। యథాచ శాస్త్రోపదేశసామర్థ్యాద్ధర్మాస్తిత్వవిజ్ఞానం కర్తుశ్చ దేహాంతరసంబంధిజ్ఞానం చోత్పద్యతే

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(5) ఇంతవర కాత్మజ్ఞానికి సర్వకర్మసంన్యాసమునందే యధికారమని జెప్పఁబడెను. అట్టి సర్వకర్మసంన్యాసవిషయమునఁ బండితంమన్యులగు మీమాంసకు లిట్లు జెప్ప మొదలిడిరి.

"ఎట్లనిన? ఆత్మ జ్ఞానక్రియాశక్తి కాధారమగుటంజేసి విక్రియాశూన్యము కానేరదు. కానః నేజ్ఞానముండుటవలన సర్వకర్మసంన్యాసము ప్రాప్తించునో యట్టి "నేను జన్మాదిషడ్భావ విక్రియారహితుడను, అవిక్రియుడను, కర్తనుకాను' ఒక్కఁడను, అను జ్ఞాన మెవరికిని గలుగదు." అని శంకింపవలదు.

ఎందువలననిన! "నేను కర్తనుగాను, అవిక్రియుడను, అద్వితీయుడను" అను జ్ఞానము కలుగకపోవుటకు రెండుకారణములు. ఒకటి అట్టియవిక్రియాద్వితీయాత్మ లేకపోవుట. రెండు అట్టి యాత్మజ్ఞానమును కలుగఁజేయు ప్రమాణము లేకపోవుట ఈరెంటిలో యేకారణము లేకపోవుటచే నద్వితీయావిక్రియాత్మ జ్ఞానము కలుగదందువు? జ్ఞానవిషయమగు నవిక్రియాద్వితీయాత్మ లేనందున యట్టి యద్వితీయావిక్రియాత్మజ్ఞానము కలుగదందువా? అట్లనుట శక్యముకాదు. ఎందువలననిన? "నజాయతే మ్రియతేవా" ఇత్యాదిశాస్త్రప్రమాణప్రణీతము. కాన నట్టి యవిక్రియాద్వితీయాత్మ లేనిచో నాప్తయగు

"సర్వకర్మసంన్యాసికి "కథం హన్తి, కం హన్తి, కంఘాతయతి" అని సాధనాద్యాక్షేపమువలన హననక్రియయే ప్రాప్తింపదని సూచింపఁబడుచుండెను. కాని సర్వకర్మలు నిషేధింపఁబడుటలేదు" అని శంకింపరాదు. ఏయేవ్యక్తికి నవిక్రియాత్మజ్ఞానముకలదో నాయావ్యక్తికి బ్రవృత్తి సంభవింపనందున నిర్వికారాత్మజ్ఞానము ప్రవృత్తిమాత్రముయొక్క నివృత్తికి హేతువగుటంజేసి కేవలహననక్రియామాత్రనివృత్తిని గూర్చియే హేతువని జెప్పుట శక్యము కాదు. కాన నిర్వికారాద్వితీయబ్రహ్మాత్మజ్ఞానికి "కర్తవ్యము, కారయితవ్యము యేమియులే" దని సర్వకర్మలను నిషేధించుట సంగతమే యగును.

"నజాయతే మ్రియతేవా" అనుదానిచే సర్వవిక్రియాశూన్యత్వము బ్రహ్మకు జెప్పఁబడెను. అట్టి బ్రహ్మమును దెలిసికొనువాఁడు జ్ఞాతయనఁబడును. అట్టి జ్ఞాత "విద్వాన్" (విద్వాంసుఁడనఁబడును.) విద్వాంసుఁడు వికారి. కాన విద్వాంసునకు, బ్రహ్మమునకు సవికారిత్వ నిర్వికారిత్వములచే భేదముకలదు. కావున వికారియగు విద్వాంసున కవిక్రియత్వజ్ఞానము సంభవము కానందున సర్వకర్మసంన్యాసము సంభవింపదు. సంన్యాసమునకు గారణమగు "అవిక్రియము బ్రహ్మము" అనెడిజ్ఞానము కలదనెదవా? అది జ్ఞేయమగు బ్రహ్మవిషయమగుటచే వికారియగు విద్వాంసునకు సంన్యాససాధకము కానేరదు. "అచలము పర్వతము"

శాంకరభాష్యమ్॥—

తథా శాస్త్రోక్తస్యైవాత్మనోఽవిక్రియత్వాకర్తృత్వైకత్వాదివిజ్ఞానం కస్మాన్నోత్పద్యత ఇతి ప్రష్టవ్యాస్తే। కరణాగోచరత్వాదితి చేన్న। మనసైవానుద్రష్టవ్య మితి శ్రుతేః। (బృ 4--4--19) శాస్త్రాచార్యోపదేశ శమదమాదిసంస్కృతం మన ఆత్మదర్శనే కరణమ్। తథాచ తదధిగమాయానుమాన ఆగమేచ సతి జ్ఞానం నోత్పద్యత ఇతి

శాంకరభాష్యతత్త్వబోధినీ॥—

శ్రీకృష్ణుడెట్లు చెప్పును? అందువలన నాప్తవాక్యమువలన కారణములేనిదే యవిక్రియాత్మజ్ఞానము కలుగదని చెప్పనొప్పదు. అట్లైనచో "నజాయతే" ఇత్యాద్యుపదేశమున కానర్థక్యము ప్రాప్తించును. అందువలన నవిక్రియాత్మరూపవిషయ మున్నదని యొప్పుకొనవలయును. విషయముండగ "విషయము లేదుకాన నట్టి యవిక్రియాత్మజ్ఞానము కలుగ" దని జెప్పుటకు వీలుపడదు.

ప్రమాణము లేదుగాన నవిక్రియాత్మదర్శనము కలుగదందువా? అదియు నసంగతమే.

ఏలన: ఏవిధముగ నదృష్టమగు ధర్మము, దేహాంతరసంబంధము శాస్త్రోపదేశ సామర్థ్యము (శాస్త్రము) వలన గలుగునో అదేతీరున శాస్త్రమువలన "ఆత్మ యకర్త, అద్వితీయము, అవిక్రియము" అను జ్ఞాన మెందులకు కలగదో యా పండితంమన్యుల నడుగవలసి యుండును. అనగా కర్మకాండ స్వతఃప్రమాణమగు వేదమగుటచే నజ్ఞాతమగు ధర్మాదిజ్ఞాన మెటుల కర్మకాండవలనగలుగునో యట్లే బ్రహ్మకాండగూడ నుపనిషద్రూపముగాన వేదమగుటంబట్టి స్వతఃప్రమాణమగుటచే బ్రహ్మాత్మవిషయజ్ఞానము జ్ఞానకాండమువలన జనించు'నని యర్థము.

అనెడి జ్ఞాన మెట్లు జ్ఞాతకు క్రియానివృత్తి కారణము కాదో అట్లే విద్వాంసుడు వికారియగుటంజేసి "నే నవిక్రియుడను" అను జ్ఞానము సంభవింపకపోవుటవలన విద్వాంసునకు సర్వకర్మసంన్యాస మనుపపన్నమని శంకింపజనదు.

ఈవిషయమున వాదిని కొన్నివిషయము లడగవలసియున్నవి. ఏమనిన? "ఇదమహం జానామి" (నేను దీనిని దెలిసికొనుచుంటిని) అనుస్థలమున నిదమర్థజ్ఞాత యహంప్రత్యయార్థము. అట్టి యహం ప్రత్యయార్థము (1) దేహమా? లేక (2) ప్రాణమా? లేక (3) ఇంద్రియములా? (4) మనస్సా? (5) అహంకారమా? లేక (6) విశ్వుడా? లేక (7) తైజసుడా? లేక (8) ప్రాజ్ఞుడా? లేక (9) ఆత్మయా?

దేహమే యహమర్థ మనుపక్షమున స్వప్నదేహమా? లేక జాగ్రద్దేహమా? లేక నుభయ మహమర్థ మనెదవా? స్వప్నదేహ మహమర్థమన్నచో జాగ్రదవస్థయం దట్టి దేహరూపమగు నహమర్థము లేమింజేసి జాగ్రదవస్థయం దహంప్రత్యయము లేకపోయెడిని. స్వప్నదేహనాశమువలన జ్ఞాతయగు నహమర్థముగూడ నశించుటచే నహంప్రత్యయము లేకపోవుట యిష్టమే యనెదవా? అట్లైనచో జాగ్రత్తునందు నీవే లేకపోవుటచే "అహమస్మి" నేను లేనని ప్రత్యయము నీకే కలిగెడిని. మఱియు బ్రత్యా

శాంకరభాష్యం:—

సాహస మేతత్। జ్ఞానం చోత్పద్యమానం తద్విపరీత మజ్ఞాన మవశ్యం బాధత ఇత్యభ్యుపగన్తవ్యమ్। తచ్చాజ్ఞానం దర్శితం హన్తాఽహం హతోఽస్మీత్యుభౌ తౌ న విజానీత ఇతి। అత్ర చాత్మనో హననక్రియాయాః కర్తృత్వం, కర్మత్వం, హేతుకర్తృత్వం చాజ్ఞానకృతం దర్శితమ్।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

జ్ఞానము మనస్సంయోగమువలన జనించును. "అప్రాప్య మనసా సహ" అను శ్రుతి "యాత్మ మనోగోచరము కా"దని జెప్పుచున్నది. అందువలన నాత్మ కరణగోచరము కానందున నిష్క్రియాద్వితీయాత్మజ్ఞానము సంభవింపనేరదని శంకింపజనదు.

"మనసైవాను ద్రష్టవ్యం" అను శ్రుతి శాస్త్రాచార్యోపదేశశమదమాదిసంస్కృతంబగు మనస్సు నిష్క్రియాత్మదర్శనమునందు సమర్థమగుచున్నదని జెప్పుటవలన స్వరూపముచే స్వప్రకాశమగు బ్రహ్మరూపాత్మవస్తువు "తత్త్వమసి" అను వాక్యజన్యబుద్ధివృత్తిచే నభివ్యక్తమై సవికల్పకవ్యవహారాస్పదమగుచున్నది. కాన: శమదమాదిసంస్కృతమనోగోచరత్వోపచారము వలన కరణగోచరము కాదని జెప్పుట వీలుపడదు. అందువలన నిష్క్రియాత్మజ్ఞానము జనించుటకు మనస్సు కరణమూ, శ్రుతియూ, అనుమానప్రమాణమూ ఇన్ని సాధనములుండ నిష్క్రియాద్వితీయాత్మజ్ఞానము గలుగదని చెప్పుట సాహసము.

నిష్క్రియాద్వితీయాత్మదర్శనము గలుగుగాక, దానివలన స్వీకరింపదగినది, పరిత్యజింపదగినది యేమియు లేదు. కాన: నది నిష్ఫలమని శంకింపఁజనదు.

జనించిన నద్వితీయాత్మజ్ఞానము తద్విరుద్ధమగు నజ్ఞానమును నశింపజేయు నని యవశ్య మంగీకరింపవలయును. అట్టి యజ్ఞాన మెట్టి దనిన? "హంతా చేన్మన్యతే హంతుం హతశ్చేన్మన్యతే హతమ్। ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే" అను చోట నిష్క్రియాత్మకు 'నేను చంపువాఁడను' అని హననక్రియాకర్తృత్వము, 'నేను మరణించువాఁడను' అని హననక్రియాకర్మత్వము, 'నేను చంపించువాఁడను' అని ప్రేరణకర్తృత్వ మజ్ఞానకృతము లని చూపఁబడెను.

తు విరోధము ప్రాప్తించెడిని. కాన స్వప్నదేహ మహమర్థమనుటకు వీలుపడదు. ఇక జాగ్రద్దేహ మహమర్థమనెదవా? అట్లైన జాగ్రద్దేహరూపమగు నహమర్థము లేమింజేసి స్వప్నమునందొకనికైనను "నేను యుంటి" ననుప్రత్యయము లేకపోయెడిని. "నేను వెళ్లెదను" అనిచెప్పి దేహము వెళ్లమండుటచే దేహమే యహంశబ్దార్థమనెదవా? "దేవానిష్ట్వాఽహం స్వర్గం వ్రజామి" (దేవతల నుద్దేశించి యాగముజేసి స్వర్గమునకేగెదను) అనుస్థలమునందు దేహము స్వర్గమునకు వెళ్ళకపోవుటచే వ్యభిచారము

శాంకరభాష్యం :—

(6) తచ్చ సర్వక్రియాస్వపి సమానం కర్తృత్వాదే రవిద్యాకృతత్వ మవిక్రియత్వాదాత్మనః విక్రియావాన్హి కర్తాఽఽత్మనః కర్మభూతమన్యం ప్రయోజయతి కుర్వితి।

శాంకరభాష్యతత్త్వబోధిని :—

(6) "న హింస్యాత్సర్వాభూతాని" (ఏభూతములను హింసింపరాదు) అను శ్రుతివలన హింస నిషిద్ధము గాన నట్టి హింసాదిరూపక్రియాకర్తృత్వ మజ్ఞానకృతం బైనను "అగ్నీషోమీయం పశు మాలభేత" "వాయవ్యగ్ంశ్వేత మాలభేత" యను శ్రుతిబోధితక్రియాకర్తృత్వ మజ్ఞానకృతము కానేరదు. కాన; సర్వక్రియాకర్తృత్వ మజ్ఞానకృతమని జెప్పుటెట్లు పొసగు ననిన?

ప్రాప్తించును. మఱియు మరణించినదేహ మన్నను యహంప్రత్యయము కనపడుటలేదు. కాన జాగ్రద్దేహమహమర్థమని చెప్పుట సంభవించదు. జాగ్రత్స్వప్నదేహ మహమర్థమను తృతీయపక్ష మంగీకరించినచో నట్టిదేహము లే కాలమునందు నొక్కసారియు డకపోవుటచే నహమర్థమనునది లేకపోయెడిని.

ప్రాణము స్వభావముచే జడమగుటవలన జాగ్రత్తునందు కాని స్వప్నమునందు కాని దేనినీ దెలిసికొనలేదు. కాన ప్రాణమున కహమర్థత్వము సిద్ధింపదు.

ఇంద్రియము లహమర్థమను తృతీయపక్షమున నొకయింద్రియమే యహమర్థమనెదవా? సర్వేంద్రియములహమర్థమనెదవా? ఒకయింద్రియమే యహమర్థమన్నచో నేయింద్రియ మహమర్థమనెదవో యట్టియింద్రియమునకు యోగ్యమగు శబ్దాదివిషయములలో నొకటియే గ్రహింపఁబడును. ఇతరవిషయములు గ్రహింపఁబడకపోయెడిని. మఱియు శబ్దాదిసర్వవిషయములు స్వతఃప్రత్యక్షమగుటచే ప్రత్యక్షవిరోధము ప్రాప్తించెడిని. సర్వేంద్రియము లహమర్థమనెదవా? "అహంబ్రాహ్మణః" (నేను బ్రాహ్మణుఁడను) అనుస్థలమునందు ప్రత్యేకము శ్రోత్రాదీంద్రియములు బ్రాహ్మణశబ్దార్థమగుచో బ్రాహ్మణానేకత్వము సిద్ధించును. అట్లైన "అయమేకో బ్రాహ్మణః" (ఈబ్రాహ్మణుఁడొకఁడు) అను ప్రత్యక్షసిద్ధమగు బ్రాహ్మణైకత్వవ్యవహారమునకు విరోధము సంభవించెడిని. మఱియు "ఏనేను ఘటమును చక్షురింద్రియముచే జూచితినో యానేను త్వగింద్రియముచే ఘటమును స్పృశించుచుంటిని" అనుప్రత్యయముచే జక్షురాదీంద్రియములకంటె భిన్నముగ నహమర్థము సిద్ధించుచుండ నింద్రియము లహమర్థమనుట సమంజసము కాదు. "మనసాహ్యేవపశ్యతి" అనుశ్రుతిచే దర్శనమునం దహమర్థమునకు మనస్సు కరణమని దెలియబడుటవలన మనస్సు యహమర్థమను చతుర్థపక్షముగూడ నిరస్తము.

అహంకారము వికారియగుటవలన జ్ఞాతృత్వము సంభవింపకపోవుటచే నహమర్థత్వము సంభవింపనందున నహంకార మహమర్థమను పంచమపక్ష మపాస్తము. "అహం జానామి" (నేను దెలిసికొనుచుంటిని) అనుప్రత్యయమువలన నహంకారమునకుగూడ జ్ఞాతృత్వము ప్రతీయమాన మగుచున్నదనెదవా? అదియు సంభవింపదు. ఎందువలననిన స్వతః అహంకారము జడము. కాన జ్ఞాతృత్వము సంభవింపనేరదు. వహ్నికి దగ్ధృత్వమువలె జ్ఞాతృత్వము చేతనధర్మమగుటంజేసి యహంకారము జడమగుటచే నహంకారమునకు జ్ఞాతృత్వము సంభవింపదు. అట్లైన నహంకారమునందు జ్ఞాతృత్వము భాసింపజేసెడి "అహంజానామి" (నేను దెలిసికొనుచుంటిని) అనుప్రత్యయ మెట్లుపపన్నమగుననిన "మనుష్యోహం" (నేను మనుష్యుఁడను) అనుప్రతీతి దేహధర్మమగు మనుష్యత్వాధ్యాసమువలన యెట్లుగలుగునో అట్లే "నేనుజ్ఞాతను" అనుస్థలమునందుగూడ నన్యధర్మాధ్యాసయే యని గ్రహింపనగును. మఱియు "మమాయ మహంకారో దుష్టః" (నాసంబంధమగు నీయహంకారము దుష్టమైనది) అనుప్రతీతిచే దనకంటే భిన్నమగునది జ్ఞేయమగుటచే నహంకారమునకు జ్ఞాతృత్వము సిద్ధించనందున నహమర్థత్వము సిద్ధించదు.

శాంకరభాష్యం:—

తదేత దవిశేషేణ విదుష స్సర్వక్రియాసు కర్తృత్వం హేతుకర్తృత్వంచ ప్రతిషేధతి భగవా న్విదుషః కర్మాధికారాభావప్రదర్శనార్థం వేదావినాశినం— కథం స పురుష

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆత్మయందుండు కర్తృత్వము నిత్యముకానేరదు. అట్లైన నెల్లప్పుడాత్మ కర్తయగుటంజేసి ముక్తిలేకపోయెడిని. కాన: కర్తృత్వ మనిత్యమని యొప్పుకొనవలయును. అనిత్యమగు భావకార్యము నిరుపాదానము కానందున నుపాదానకారణము నపేక్షించును. అట్టిభావకార్యమగు కర్తృత్వమునుగూర్చి యాత్మయందాకర్తృత్వము భాసించుటవలన యాత్మ యుపాదానకారణము కానేరదు. ఆత్మయే యుపాదాన మందమన్న కూటస్థ (నిర్వికార) మగు నాత్మ కవిద్యాసంబంధము లేనిదే యుపాదానత్వము పొసగదు. అందువలన సర్వక్రియలయందు కర్తృత్వ మవిద్యాకృతము. (కాన నాత్మకు కర్తృత్వము సంభవింపదని యాశయము.)

ఆత్మకు కర్తృత్వము సంభవింపకున్నను కారయితృత్వ మేలసంభవింపదని యాక్షేపింపవలదు. విక్రియావంతుడగు కర్త కర్మభూతమగు మఱియొకనిని "నీవీరీతిని చేయు" మని ప్రేరణ జేయును. ఆత్మయన్ననో నిర్వికారము. కాన: నాత్మకు కారయితృత్వము నంభవింపదు.

అహమర్థము విశ్వుడను షష్ఠపక్షము, తైజసుడను సప్తమపక్షము, ప్రాజ్ఞుడను అష్టమపక్షము గూడ సంభవింపవు. విశ్వుడనగ జాగ్రదవస్థాభిమాని, తైజసుడనగ స్వప్నావస్థాభిమాని, ప్రాజ్ఞుడనగ సుషుప్త్యవస్థాభిమాని. ఈముగ్గురు దత్తదవస్థాభిమానులగుటచే మూడవస్థలయొక్కయు, తద్ధర్మముల యొక్కయు జ్ఞానము సంభవింపకబోవుటచే నీముగ్గురకు జ్ఞాతృత్వము సంభవింపదు. జ్ఞాతృత్వములేమింజేసి యహమర్థత్వము పొసగదు. కనుకనే "ఏనేను స్వప్నమునుజూచితినో నేను సుఖముగనిద్రించితినో యానేనే మేల్కొంటిని" అనుప్రత్యయముచే నవస్థాత్రయ జ్ఞాతయగు నహంప్రత్యయార్థమునకు విశ్వతైజస ప్రాజ్ఞులకంటె భిన్నత్వము, నిత్యత్వము, అవికారిత్వము దెలియబడుచుండుటవలన పారిశేష్యన్యాయమున నాత్మయే జ్ఞాతయగును. "నాన్యోఽతో ఽస్తి విజ్ఞాతా" అను శ్రుతియు నీవిషయమునే బోధించుచున్నది.

"నిరవయమగు నాత్మకు బుద్ధితోగాని తద్వృత్తితోగాని, ఇంద్రియములతోగాని, ఇంద్రియార్థములతోగాని సంబంధము సంభవింపనందున జ్ఞాతృత్వ మెట్లు సంభవించు"ననిన బైనజెప్పిన బుద్ధ్యాదులతో నాత్మ కాధ్యాసికసంబంధము సంభవించునుగాన యవిక్రియమగు నాత్మకు జ్ఞాతృత్వము సిద్ధించును. కనుకనే యట్టి విజ్ఞాతయగు నాత్మయే యహమర్థమగును. ఈ విషయమునే "అహం విజానామి వివిక్తరూపః" అను శ్రుతిగూడఁ జెప్పుచున్నది. కనుక నాత్మయే విద్వాంసుడగును. విద్వాంసునకు నిరుక్తవిజ్ఞానము సంభవించుటచే విద్వదాత్మల కభేదము సిద్ధించగనే "అయ మాత్మా బ్రహ్మ" అను శ్రుతిచే నాత్మ బ్రహ్మల కభేదము శ్రూయమాణమగుటచే "నే నవిక్రియుఁడను" అని దెలిసికొని తన కవిక్రియత్వ ద్వితీయత్వ జ్ఞానము నిరంకుశముగ సిద్ధించుటచే నవిక్రియబ్రహ్మాత్మజ్ఞానబలముచే దనకు సర్వకర్మసంన్యాస ముపపన్నమే యగునని సిద్ధించినది.

శాంకరభాష్యం:—

ఇత్యాదినా । క్వ పున ర్విదుషో౽ధికార ఇత్యేతదుక్తం పూర్వ మేవ "జ్ఞానయోగేన సాంఖ్యానా" మితి । తథాచ సర్వకర్మసంన్యాసం వక్ష్యతి "సర్వకర్మాణి మనసే" (గీ-౫-27-) త్యాదినా ॥

(7) నను మనసేతి వచనా న్న వాచకానాం కాయికానాంచ సంన్యాస ఇతిచేన్న, సర్వకర్మాణీతి విశేషితత్వాత్। మానసానా మేవ సర్వకర్మణా మితి చేన్న, మనోవ్యాపారపూర్వకత్వా ద్వాక్కాయవ్యాపారాణాం మనోవ్యాపారాభావే తదనుపపత్తేః। శాస్త్రీయాణాం వాక్కాయకర్మణాం కారణాని మానసాని వర్జయిత్వా ౽న్యాని సర్వ

శాంకరభాష్యతత్త్వబోధిని:—

ఆత్మయందు కర్తృత్వాదిభానమున కుపాదానకారణమనాదియు, యనిర్వచనీయము, నగు నవిద్యయగును. అట్టి యవిద్యానివృత్తి తత్త్వజ్ఞానమువలన గలుగునని పూర్వగ్రంథముచే జెప్పఁబడెను. కనుకనే విద్వాంసునకు కర్మలయందధికారము లేదని జూపుటకు శ్రీకృష్ణపరమాత్మ "వేదావినాశినం—కథం స పురుషః" ఇత్యాదివాక్యముచే (జ్ఞానియగుటచే విద్వాంసునకు సర్వక్రియలయందు కర్తృత్వము, కారయితృత్వము లే) దని నిషేధించుచుండెను.

"జ్ఞానికి కర్మయందధికారాభావమే భగవత్సమ్మతమైనచో జీవించియున్న జ్ఞానికి దేనియందధికారముగలదు" అనిన "జ్ఞానయోగేన సాంఖ్యానాం" అనువాక్యము ననుసరించి జ్ఞానయోగముచే నిష్ఠను జెప్పి "సర్వకర్మాణి మనసా" అనుగీతచే సర్వకర్మసంన్యాసమును శ్రీకృష్ణపరమాత్మ జెప్పఁగలడు. (అనగా జ్ఞానికి సర్వకర్మసంన్యాసమునం దధికారమని యాశయము.)

(7) వక్ష్యమాణమగు "సర్వకర్మాణి మనసా" అనువాక్యమునందు "మనసా" అనువిశేషణమువలన మానసికకర్మలకే సంన్యాసము. కాని: కాయికవాచకకర్మలకు సంన్యాసము చెప్పఁబడలేదని శంకింపజనదు. "సర్వకర్మాణిమనసా" అనువాక్యమునందు "సర్వకర్మాణి" సర్వకర్మలనువదలి" అని కర్మపదమునకు సర్వపదము విశేషణ మగుటం బట్టి కాయిక, వాచక, మానసికకర్మలన్నిటియొక్క సంన్యాసము విద్వాంసునకుఁ జెప్పఁబడెను.

నీలకంఠీయము:—

"అవినాశినం" (జ్ఞానసర్వముధ్వలై నశించుస్వభావముగల యుపాధిత్రయమగు స్థూలసూక్ష్మకారణదేహములు వినాశులనంబడును. అట్టిది కానట్టియు) కనుకనే నిత్యము, అట్టి నిత్యమునందు హేతువు "అజం" అనునది. లోకమున జన్మగలది యనిత్యమగును. ఈ యాత్మ యన్ననో అజము, కనుకనే నిత్యమని యర్థము.

శాంకరభాష్యమ్ :—

కర్మాణి మనసా సంన్యస్యేదితి చేన్న, "నైవకుర్వన్న కారయన్" న్నితి విశేషణాత్। సర్వకర్మ సంన్యాసోఽయం భగవతోక్తో మరిష్యతో న జీవత ఇతి చేన్న, "నవద్వారే పురేదేహీ—ఆస్తే"(గీ5-13)ఇతి విశేషణానుపపత్తేః। నహి సర్వకర్మసంన్యాసేన మృతస్య తద్దేహ ఆసనం సమ్భవతి।

శాంకరభాష్యతత్త్వబోధిని:—

"సర్వేభ్యో దర్శపూర్ణమాసౌ" అనుస్థలమున ప్రకారాంతరమున కతిపయయాగపరముగ నేరీతిని సర్వశబ్దము సంకుచితమో యదేతీరున "సర్వకర్మాణిమనసా" అను చోటను "మనసా" అనువిశేషణమువలన సర్వశబ్దము మానసికమగు కర్మలనే బోధించును. కాన: మానసికమగు కర్మలనే విద్వాంసుఁడుఁ బరిత్యజింపవలెననియే "సర్వకర్మాణి మనసా సంన్యస్య" అనువాక్యమున కర్థమని శంకింపఁజనదు. సర్వవ్యాపారములు మనోవ్యాపారపూర్వకములుగాన: మనోవ్యాపారము లేనిచో వాచక కాయిక కర్మలే సంభవింపనందువలన విద్వాంసునకు సర్వకర్మసంన్యాసమే యభిహితము.

"సామాన్యవాచకశబ్దములు విశేషపర్యవసాయులుగూడ కావచ్చును" అను నియమము ననుసరించి "సర్వకర్మాణి మనసా" అనుస్థలమునందుండు సర్వశబ్దము విశేషవాచకము. కాన: నశాస్త్రీయమగు వాచకకాయికకర్మలకు కారణమగు మానసిక కర్మలను సంన్యసింపవలెననియే "సర్వకర్మాణి మనసా" అనువాక్యమున కర్థమని శంకింపఁజనదు.

త్యాగమునకు హేతువగు వివేకబుద్ధికలవానికి "నైవకుర్వన్నకారయన్" ఏమియుచెయ్యడు, యొకనిచే చేయించడు" అనునది విశేషణము. కాన: "జ్ఞాని శాస్త్రీయమగు కాయికవాచకమానసిక కర్మలను జేయు" ననిన నట్టివిశేషణము వ్యర్థముకావలసివచ్చును. అందువలన: జ్ఞానికి సర్వకర్మసంన్యాసమునందే యధికారమని యొప్పుకొనవలెను.

"సర్వకర్మాణిమనసాసంన్యస్య" అను స్థలమునందు భగవంతునిచే సర్వకర్మసంన్యాసము మరణించువానికే జెప్పఁబడెను. (అనగా: మరణించువా డట్టిమరణావస్థయందు సర్వకర్మలను సంన్యసింపవలె" నని శంకింపవలదు. ఏలన: "నవద్వారే పురేదేహే, నైవకుర్వన్నకారయన్, సర్వకర్మాణమనసా సంన్యస్యాస్తే సుఖంవశీ" జ్ఞాని సర్వకర్మలను మనస్సుచే సంన్యసించి దేహమునందు సుఖముగనుండుననికదా యీగీతార్థము. నీవు జెప్పినటుల యీగీతావాక్యముచే మరణావస్థయందు సర్వకర్మసంన్యాసము బోధింపబడు ననిన మరణావస్థయందు కర్మసంన్యాసము జేసినవానికి దేహమునందు సుఖముగ స్థితి యెటుల సంభవించును? సంభవింపనిచో 'దేహమునందుండు'నను విశేషణ మసంగతము కావలసివచ్చును. అందువలన 'జీవించియుండగనే జ్ఞాని సర్వకర్మలను సంన్యసించి' యనియే యొప్పుకొనవలయును.

శాంకరభాష్యం :—

(8) అకుర్వతోఽకారయతశ్చ దేహే సంన్యస్యేతి సంబంధో నదేహ ఆస్త ఇతి చేన్న, సర్వత్రాత్మనోఽవిక్రియత్వావధారణాత్ । ఆసనక్రియాయా శ్చాధికరణాపే

శాంకరభాష్యతత్త్వబోధినీ :—

(8) "నవద్వారే పురే దేహీ" అను శ్లోకమునకు "మరిష్య న్పురుషః వివేకవశా దశేషా ణ్యపి కర్మాణి దేహే సంన్యస్య సుఖమాస్తే" మరణించు పురుషుడు మరణావస్థ యందు నిఖిలకర్మలను దేహమునందు సన్యసించి ఏమియుచేయక, చేయించక సుఖముగ నుండునని యర్థము. అట్లైనచో "దేహే" అను విశేషణమున కానర్థక్యము సంభవింప దని శంకింపరాదు,

అవిక్రియుడగు నాత్మకు శరీరసంబంధము లేనిదే కర్తృత్వముగాని, కారయితృత్వముగాని సంభవింపదు. కాన: సర్వకర్మలను మరణావస్థయందు దేహమునందు సంన్యసించి మరణించినవానికి శరీరసంబంధము లేనందున కర్తృత్వకారయితృత్వములు ప్రసక్తములు గావు. అట్టి యప్రసక్తములగు కర్తృత్వకారయితృత్వములను "సంభవింపవు" అని నిషేధించుట యప్రసక్తప్రతిషేధ మగును. కాన: నట్టి యప్రసక్తప్రతిషేధ రూప దోషము దగులకుండ మేము చెప్పిన రీతిని జ్ఞాని సర్వకర్మలను సంన్యసించి ఏమియు చేయనివాడై, ఏమియు చేయించక దేహమునందు సుఖముగ నుండుననునదియే గ్రహింప నగును. (యీ యర్థమున జీవించియున్నవానికే సర్వకర్మసంన్యాసము. అట్టివానికి శరీర సంబంధము కలదు కాన తన్నిషేధము "నైవ కుర్వ న్న కారయన్" అనుదానిచే జేయుట సమంజసము. అప్రసక్త ప్రతిషేధము కానేరదు.

స్వకార్యము నపేక్షించి భిన్నత్వము, అజత్వము, నిత్యత్వము సాంఖ్యాభిమతప్రధానమునందును, తార్కికాభిమతమగు నాకాశమునందును గలవను నాశంకను దొలగించుటకు "అవ్యయం" అని జెప్పబడెను. "న వ్యేతి పూర్వావస్థాం త్యజతీత్యవ్యయం" (పూర్వావస్థను విడువనిది) పరిణమించనిదని యాశయము. సాంఖ్యపరికల్పితప్రధానమన్ననో "చలం గుణవృత్తం" అను న్యాయముచే గుణసామ్యావస్థ యందుగూడ బరిణమించుచునదై యుండున దని సాంఖ్యులే యొప్పుకొని యుండిరి. కాన నట్టి ప్రధానము పరిణమించునదగుటచే "అవ్యయం" అన పరిణామి కాదు. ఆకాశమన్ననో "తస్మాద్వా ఏ తస్మా దాత్మన ఆకాశస్సంభూతః" (ఈ యాత్మవలన నాకాశము పుట్టుచున్నది) అనుశ్రుతిచే నాకాశ ముత్పత్తి కలదగుట వలన నజము కానేరనందుననే నవ్యయము కాదు. ఇక నవ్యయ మాత్మయే. అట్టి యాత్మను యెవడు దెలిసికొనునో, అట్టి పురుషుడు యేవిధమున నెవనిని జంపును? ఏవనిని జంపించును! ద్వైతరాహిత్యముచే నెవనిని జంపడు, ఎవనినీ జంపించడని యాశయము. కనుకనే విద్యావస్థయం దాత్మజ్ఞానికి "యత్ర త్వస్య సర్వమాత్మైవా భూత్తత్కేన కం పశ్యేత్" అనుశ్రుతి సర్వకారకవ్యాపారములను నిషేధించుచున్నది. "యత్ర హి ద్వైత మివ భవతి తదితర ఇతరం పశ్యతి" అను శ్రుతి ద్వైతావస్థయం దజ్ఞానికి సర్వకారక వ్యాపారము సంభవించుచున్నదనియు బోధించుచున్నది. ఈచెప్పుటవలన సర్వకారకోపమర్దినియగు

శాంకరభాష్యం :—

క్షత్వాత్తదనపేక్షత్వాచ్చ సంన్యాసస్య। సంపూర్వస్తు న్యాసశబ్దస్త్యాగార్థో న నిక్షేపార్థః। తస్మాద్గీతాశాస్త్ర ఆత్మజ్ఞానవతః సంన్యాస ఏవాధికారో న కర్మణీతి తత్ర తత్రోపరిష్టాదాత్మజ్ఞానప్రకరణే దర్శయిష్యామః। ॥౧౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

మఱియు "ఆస్తే" అను శబ్దమునకు (కలడు) అనియర్థము "ఉండుట" అనునది సంబంధము. "ఏది యెచటయుండును" అని సంబంధము సంబంధిద్వయము నపేక్షించును. ప్రకృతమున "నుండుట" యను యాసనక్రియ యధికరణము నపేక్షించును. అట్టి యధికరణము మేము జెప్పిన "జ్ఞాని సర్వకర్మలను వదలి దేహమునందుండును" అను యర్థమున దేహమగుచుకాన మేము నుడివిన యర్థమే సమంజసము. నీచేవచింపఁబడిన యర్థమునందు "అనగా సర్వకర్మలను దేహమునందు సంన్యసించి" యను యర్థమున సంన్యాసమనగ "సం" అను నుపసర్గలన్యాసశబ్దార్థము త్యాగమగును కాని నిక్షేపము కానేరదు. "దేనియందు త్యాగమని" అట్టిత్యాగ మధికరణము నపేక్షించదు కాన నీవు వచించిన యర్థమున నావాక్యము నిరాకాంక్షవాక్య మనంబడును (అనగా త్యాగమనిన తోడనే దేనియొక్క త్యాగ"మని యాకాంక్ష జనించునుగాని దేనియందని యాకాంక్ష జనింపనందునను, దేహమునందు సర్వకర్మల త్యాగమని జెప్పుట నిరాకాంక్షవాక్యమని గ్రహింపనగును)

కాన: మనస్సుచే (అనగా వివేకవిజ్ఞానముచే) సర్వకర్మలను సంన్యసించి జ్ఞాని దేహమునందు సుఖముగనుండును. అను యర్థమే సాధు వగుటవలన నాత్మజ్ఞానికి సర్వకర్మసంన్యాసమునందే యధికారము, కర్మలయందధికారము లేదని యీ గీతాశాస్త్రమునందు మున్ముందాత్మజ్ఞానప్రకరణమునందు జూపెదము. ॥౧౩॥

విద్యకు సర్వకారకసాపేక్షగల కర్మతోఁగూడ సముచ్చయమనువాదము నిరస్తము. శీతోష్ణములువలె బరస్పరవిరుద్ధస్వభావములుగల విద్యాకర్మలకు రథాశ్వన్యాయమున నేకకార్యకారిత్వము సంభవింపనందున (తిలజ్మవాశయాదుల కభిమతమగు) కర్మజ్ఞానసముచ్చయము సంభవింపదని యాశయము.

ఇచట రథాశ్వన్యాయము వ్యతిరేకదృష్టాంతముగ నివ్వబడెను. రథాశ్వన్యాయమనగ నొకనికి రథముగలదు. మఱియొకని కశ్వములుగలవు. ఈరెండింటిని సమకూర్చినయెడల యొకకార్యము సాధింపనగును. ఇదియే రథాశ్వన్యాయము.

మావంటి (శ్రీకృష్ణపరమాత్మవంటి) జ్ఞానులకు సమాధివ్యుత్థానకాలమునం దవిద్యాలేశానువృత్తిచే ఘాతయితృత్వము (చంపించుట) ప్రసక్తమైనను విద్యచేనట్టి యవిద్యాలేశము బాధింపబడుటచేతను, ఆగామికర్మలసంబంధము లేకపోవుటచేతనూ దోషము (ప్రత్యవాయము) బాధింపనేరదు. ఈవిషయమునే "హత్వాఽపి స ఇమాంల్లోకాన్న హంతి న నిబధ్యతే" అని శ్రీకృష్ణపరమాత్మ చెప్పగలడు.

గీ॥ వాసాంసి జీర్ణాని యథా విహాయ, నవాని గృహ్ణాతి నరోఽపరాణి।
తథా శరీరాణి విహాయ జీర్ణా, న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥౨౨॥

పదవిభాగము :—

వాసాంసి—జీర్ణాని—యథా—విహాయ—నవాని—గృహ్ణాతి—నరః—అపరాణి—తథా—శరీరాణి—విహాయ—జీర్ణాని—అన్యాని—సంయాతి—నవాని—దేహీ ॥౨౨॥

ప్రతిపదార్థము :—

నరః=మనుష్యుఁడు; యథా=ఏరీతిన; జీర్ణాని=చినిగిన; వాసాంసి=వస్త్రములను; విహాయ=విడచి; నవాని=నూతనములగు; అపరాణి=మఱియొకవస్త్రములను; గృహ్ణాతి=గ్రహించునో; తథా=ఆరీతిగనే; దేహీ=జీవుఁడు; జీర్ణాని=వార్ధక్యముచే శిథిలములగు; శరీరాణి=శరీరములను; విహాయ=విడచి; నవాని=నూతనములగు; అన్యాని=మరియొకదేహములను; సంయాతి=పొందుచున్నాఁడు. ॥౨౨॥

శాంకరభాష్యం :—

ప్రకృతం తు వక్ష్యామః, తత్రాత్మనోఽవినాశిత్వం ప్రతిజ్ఞాతం తత్కిమివేత్యుచ్యతే:—వాసాంసీతి। వాసాంసి వస్త్రాణి జీర్ణాని దుర్బలతాం గతాని యథా లోకే

శాంకరభాష్యతత్త్వబోధినీ:—

అవిక్రియమగుటఁజేసి యాత్మకుఁ గర్మ సంభవింపదని చెప్పెను. ఆత్మ యెట్ల విక్రియము? అను నాశంకను దొలగించుటకు దృష్టాంతపూర్వకముగ నాత్మకు యవిక్రియత్వము నుపపాదించుచుండెను.

ఆత్మకు స్వతః విక్రియ లేకుండినను పురాతనదేహమును విడచి నూతనదేహమును స్వీకరించునపుడు విక్రియ ప్రాప్తించుచుండ నవిక్రియత్వ మెటులసంభవించును? అవిక్రియత్వము సంభవింపనిచో నవినాశ్యత్వ మెటులఁ బొసఁగును?

—:౨వ అధ్యాయము—౨౨వ శ్లోకవ్యాఖ్యావిశేషములు:—

మధుసూదనసరస్వతీయము:—

"ఆత్మ వినాశము లేనిదైనను దేహములు నశ్వరము లగుటచేతను, యుద్ధము దేహవినాశసాధనమగుటచేతను ననేకసుకృతసాధనములగు భీష్మాదిదేహముల నేనెట్లు యుద్ధముచే నశింపజేయుదు" నను నాశంకకుత్తరముగ నీశ్లోకమును జెప్పుచున్నాఁడు. "జీర్ణాని విహాయ వస్త్రాణి నవాని గృహ్ణాతి విక్రియాశూన్య ఏవనరోయథా" (ఎట్లు విక్రియాశూన్యుడయి యేనరుఁడు జీర్ణములగు వస్త్రములను త్యజించి నూతనములగు వస్త్రములను గ్రహించునో) అనుటచేతనే తావన్మాత్రగ్రంథముచేతనే సరిపడుచున్నను "అపరాణి" అనువిశేషణము నుత్కర్షాతిశయద్యోతకముగ నివేశించెను. అందుచే నెట్లు ప్రాకృతజనుడు నికృష్టములగు వస్త్రములను విడచి యుత్కృష్టములగువస్త్రములను స్వీకరించునో" అనునర్థమెట్లౌచిత్యము వలన ప్రాప్తించునో యట్లే "జీర్ణాని" (వయస్సుచేతను, తపస్సుచేతను కృశించిన)దేహములను విడచి "అన్యానిశరీరాణి" (సర్వోత్కృష్టములగు దేవాదిశరీరములను) "దేహీ" (ప్రకృష్టధర్మానుష్ఠాతయగు

శాంకరభాష్యం :—

విహాయ పరిత్యజ్య నవాన్యభినవాని గృహ్ణాత్యుపాదత్తే నరః పురుషోఽపరాణ్యన్యాని తథా తద్వదేవ శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి సంగచ్ఛతి నవాని దేహ్యాత్మా పురుషవ దవిక్రియ ఏవేత్యర్థః ॥

శాంకరభాష్యతత్త్వబోధిని :—

మనుష్యుఁడు చినిగినవస్త్రములను బరిత్యజించి యేవిక్రియయు లేకుండఁగనే యెట్లు నూతనవస్త్రములను గ్రహించుచుండునో అదేతీరునజీవుడును వార్ధక్యాదులచేశిథిలమైనదేహమునువిడచి యవిక్రియుఁడై క్రొత్తశరీరములనుగ్రహించుచుండెను. కాన:నాత్మకు ప్రతిజ్ఞాతము గు బ్రకృతమైనయవిక్రియత్వము, అవిక్రియుఁడగుటంజేసి యవినాశ్యత్వముసిద్ధించుచున్నది.

భీష్మాదిదేహవంతుడు) "సంయాతి" (చిరకాలార్జితధర్మఫలభోగముకొరకు గర్భవాసాదిక్లేశమును విడచియే పొందును.) అనునర్థ మౌచిత్యమువలన బ్రాప్తించు. ఈవిషయమునే "అన్య న్నవతరం కల్యాణతరం రూపం కురుతే పిత్ర్యంవా గాంధర్వం.దైవంవా ప్రాజాపత్యంవా బ్రాహ్మంవా" అనుశ్రుతికూడ జెప్పుచున్నది.

ఇట బర్యవసితము నిట్లు జెప్పఁదగును—భీష్మాదులు యావజ్జీవము ధర్మానుష్ఠానక్లేశముచేతనే జర్ఝరితశరీరులై యీవర్తమానదేహముల విడచిగాని యాధర్మఫలము ననుభవింపజాలకుండిరి. కాననీధర్మయుద్ధముచే స్వర్గప్రతిబంధకములగు వారిశరీరములను నశింపజేసి దివ్యదేహసంపాదనమున వారిని స్వర్గయోగ్యులనుగాజేసి వారికీవిధమున యుపకారమును జేయదగుదువు. ఇట్లే దుర్యోధనాదులకుఁగూడ స్వర్గభోగ్యదేహసంపాదనముచే గొప్పయుపకారము జేసినవాఁడవగుదువు. కాన నత్యంతోపకారకమగు నీయుద్ధమునం దపకారకత్వభ్రమను జేయవలదని "అపరాణి, అన్యాని, సంయాతి" అను పదత్రయస్వారస్యముచే భగవదభిప్రాయ మూహించబడెను. ఈశ్లోకమునందున్నదృష్టాంతముచే నాత్మకవిక్రియత్వము ప్రతిపాదించబడె" నను ప్రాచీనులవ్యాఖ్యాన మతిస్పష్టముగ దెలియుచున్నది.

శంకరానందీయము:—

ఆత్మ స్వతః విక్రియావత్త్వైనను, యెట్లుదయాస్తాచలసంబంధమువలన సూర్యునకు విక్రియావత్త్వముపపన్నమో యట్లే బూర్వాపరదేహపరిగ్రహపరిత్యాగములవలన యౌపాధికమగు విక్రియావత్త్వమాత్మకు సంభవించుచునేయున్నది. కాన యాత్మ యవిక్రియు మెట్లగును?" అను నాశంకను తొలగించుటకీశ్లోకమును జెప్పుచున్నాడు. పురుషుడెట్లు జీర్ణవస్త్రములవదలి నామరూపలక్షణములచే మరొకవిధములగు క్రొత్తవస్త్రములను స్వయముగ నవిక్రియుడయియే గ్రహించునో, అట్లే దేహమునందహమర్థముగా దెలియబడునాత్మ స్వయముగా నవిక్రియుడయియే కాలకర్మవశమున త్యాజ్యములగు శరీరములవిడచి నామరూపాదివిశేషణములచే బూర్వశరీరములకంటె విలక్షణములగు శరీరములు నొందుచున్నాఁడు. (అని యాగీతాపదములకు క్రమశీతినర్థము దెలియఁదగును.) అనగానెట్లు ఆగమనిర్గమనములు, నామరూపవైచిత్ర్యము, శైథిల్యము శరీరమునకేగాని బురుషునకేవిధమైనవియు సంభవించవో, అట్లే నాగమాపాయములు, నవాంతరవికారములు, శరీరమునకేగాని నిరవయవమగు నాత్మకు సంభవింపవు. అందుచే నాత్మ దేహాదిసర్వములకంటె భిన్నమనియు, నవిక్రియమనియు, నిత్యమనియు సూచింపబడెను.

గీ॥ నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః ॥23॥

పదవిభాగము :—

న–ఏనం–ఛిన్దన్తి–శస్త్రాణి–న–ఏనం–దహతి–పావకః–న–చ–ఏనం–క్లేదయన్తి–ఆపః–న–శోషయతి–మారుతః ॥23॥

ప్రతిపదార్థము :—

శస్త్రాణి=ఖడ్గములు మొదలుగునవి; ఏనం=ఈ యాత్మను; నఛిన్దన్తి=ఛేదింపనేరవు; పావకః=అగ్నియు; ఏనం=ఈ యాత్మను; నదహతి=భస్మమునుచేయనేరదు; ఆపః=ఉదకములు; ఏనం=ఈ యాత్మను; నక్లేదయన్తిచ=ఆర్ద్రీభావమును బొందింపనేరవు (తడపలేవు;) మారుతః=వాయువు; నశోషయతి=ఎండింపఁజేయనేరఁడు. ॥23॥

శాంకరభాష్యమ్ :—

కస్మా దవిక్రియ ఏవేత్యా హ—నైనం ఛిన్దన్తీతి । ఏనం ప్రకృతం దేహినం న ఛిన్దన్తి శస్త్రాణి నిరవయవత్వా న్నావయవవిభాగం కుర్వన్తి శస్త్రాణ్యస్యాదీని । తథా నైనం దహతి పావకోఽగ్ని రపి న భస్మీకరోతి । తథా నైనం క్లేదయ న్త్యాపః । అపాం

శాంకరభాష్యతత్త్వబోధిని :—

పృథివ్యప్తేజోవాయుస్వరూపమగు భూతచతుష్టయమువలన నాత్మ వికారమును బొందుచుండ నాత్మ కవిక్రియత్వ మెటులసిద్ధించునని శంకింపఁజనదు.

పార్థివములగు ఖడ్గాదులు నిరవయవమగు నాకాశము నెటుల ఛేదింప సమర్థములు గానేరవో అదేతీరున నిరవయవమగు నాత్మను ఛేదింపనేరవు. అటులనే యగ్నియు ప్రకృతమగు నాత్మను భస్మము చేయఁజాలదు. ఉదకములు అవయవములుగల వస్తువు

నీలకంఠీయము :—

"బ్రాహ్మణో యజేత, జాతపుత్రః కృష్ణకేశోఽగ్నీ నాదధీత" (బ్రాహ్మణుఁడు యాగమును జేయవలె, పుత్రవంతుఁడును కృష్ణకేశములు కలవాఁడే యగ్న్యాధానమును జేయవలె) అను శ్రుతులచే వయోవర్ణాది విశేషణములుకల యాత్మనే యధికృతునిఁగా జేసుకొని కర్మలు విధింపబడుచున్నవి. అందుచే "నీలోత్పలం" అనునప్పుడు విశేషణమగు నీలపదార్థముకంటె నుత్పలమును నెట్లు వేరుచేయుటకు శక్యము కాదో, యట్లే వయోవర్ణాదివిశిష్టమగు దేహముకంటె నాత్మ వేఱనినిశ్చయించుటకు శక్యముకాదు. కాన దేహనాశముచే నాత్మ నశించునదియే యగునుగాన నిత్యత్వాదిక మాత్మకెట్లు సంభవించునను నాశంకను తొలగించుటకు "వాసాంసి జీర్ణాని" అనుశ్లోకమును జెప్పుచున్నాఁడు. "దండీ ప్రైషానన్వాహ" దండి(ప్రైషల ననుసరించి బల్కు" ననుస్థలమున దండము విశేషణమైనను ప్రైషానువక్తృస్వరూపాంతర్గతము కానేరదు. ఈవిధముగనే బ్రాహ్మణత్వజాతపుత్రత్వాదులు విశేషణములైనను స్వర్గకామస్వరూపాంతర్గతములు కానేరవు. కాన: వస్త్రదేవదత్తులు వలె జడాజడములగు దేహాత్మలు రెండును యత్యన్తవిలక్షణములు గాన వస్త్రమునశించిన దేవదత్తుఁడు నశించనటుల దేహము నశించినను యాత్మనశించదు. కనుక "దేహమునశించిన యాత్మనశించు" నని తలచుటచే నీవత్యంతము మూఢుడవని స్పష్టమగుచున్నదని భావము.

శాంకరభాష్యం:—

హి సావయవస్యాఽవస్తున ఆర్ద్రీభావకరణే నావయవవిశ్లేషాపాదనే సామర్థ్యం తన్న నిరవయవ ఆత్మని సమ్భవతి। తథా స్నేహవద్ద్రవ్యం స్నేహశోషణేన నాశయతి వాయురేనం స్వాత్మానం న శోషయతి మారుతోఽపి ॥౨౩॥

శాంకరభాష్యతత్త్వబోధిని:—

లను ఆర్ద్రీభావమును బొందించి యవయవవిశ్లేషమును బొందించును. ఆత్మ నిరవయవమగుటంజేసి యుదకము లాత్మను ఆర్ద్రీభావముచే యవయవవిశ్లేషమును బొందింపనేరవు. వాయువు స్నేహమను గుణముగలద్రవ్యమును స్నేహమును ఎండింపఁజేసి నశింపఁజేయును. స్నేహహీనమగు నాత్మను ఎండింపలేదు. (పృథివ్యాదిభూతచతుష్టయము తన శక్తిచే సావయవవస్తువునే విక్రియావంతమొనర్చును. ఆత్మ నిరవయవమగుటంజేసి పృథివ్యాదిభూతచతుష్టయ మాత్మను విక్రియావంతముఁ జేయనేరదని తాత్పర్యము) ॥౨౩॥

—♦౨వ అధ్యాయము —౨౩వ శ్లోకవ్యాఖ్యావిశేషములు♦—

మధుసూదనసరస్వతీయము♦—

"గృహము తగులపడినపుడా గృహమునందుండు పురుషులు దగ్ధమగునటుల దేహము నశించుచుండ తదంతర్వర్తియగు నాత్మ యెందులకు నశించ"దను శంకను దొలగించుటకు "నైనం ఛిందన్తి శస్త్రాణి" అనిచెప్పమొదలిడెను. ఆకాశమునకు నాశకత్వప్రసిద్ధిలేమింజేసి యిచట నాకాశమునుజెప్పలేదు.

శంకరానందీయము♦—

"ఘటమునందుండుజలము నశించినచో దానియందుండుప్రతిబింబము నశించును. అట్లే దేహము నశించినచో దేహమునందుపలభ్యమాన (ప్రత్యక్ష) మగు నాత్మ నశించుచుండ నాత్మకవిక్రియత్వ మెటులసంభవించు"నను నాశంకను "నైనం ఛిందన్తి శస్త్రాణి" అను శ్లోకముచే దొలగించుచుండెను.

"శస్యన్తే పదార్థా ఏభిరితి శస్త్రాణి" పదార్థములను భేదించునట్టి పృథివీవికారములగు ఖడ్గగదాదులీ నిరవయవమగునాత్మను భేదింపనేరవు. ఉదకము లార్ద్రత్వమును బొందించి సావయవవస్తువును శిథిలమగునటులజేసినట్లు నిరవయవమగు నాత్మను శిథిలమగునట్లు జేయజాలదు. అగ్నియు దేహమును దగులబెట్టినటుల దహనక్రియ కవిషయమగుటంజేసి యాత్మను దగులపెట్టదు. వాయువు స్నేహవద్ద్రవ్యమగు శరీరమందుండు స్నేహమనుగుణమును యెండింపఁజేసి శరీరము నెట్లెండింపఁజేయునో అట్లు శోషణక్రియ కగోచరమగు నాత్మను శుష్కింప చేయుటకు సమర్థమైనదికాదు.

జలము ఘటమును దడిపినను, ఖడ్గాదులు భేదింపదగినపదార్థములను భేదించినను, వాయువు శుష్కింపజేసినను, వహ్నితగులపెట్టినను తదంతర్గతము నిరవయవమగు నాకాశము నెట్లు తడుపలేవో భేదింపనేరవో, తగులపెట్టనేరవో, యట్లే దేహస్థమగు నాత్మను దడుపలేవు. భేదింపనేరవు. శుష్కింపదగవు. తగులపెట్టజాలవని యభిప్రాయము, కాన నాత్మ యవిక్రియమని సిద్ధించుచున్నది.

ఈజెప్పుటవలన "జరారోగాదులు, భౌతిక దైవికోపద్రవములు శరీరసంబంధులేకాని అహమర్థమగునాత్మవికావు. దేహమును విషయముగజేసుకొని బయలువెడలు నవర్థములకు దేహావిభిన్నమగుటచే నాత్మగోచరముకాదని నుడువబడెను. కాన నిట్టి రోగాదులు బాధింపించినను బ్రహ్మవేత్తలు స్థిరప్రజ్ఞులై యుండదగిన" దని సూచింపఁబడెను. ॥౨౩॥

శ్రీ రామమోహన ఆయుర్వేద ధర్మ వైద్యశాల అండ్ ఫార్మసీ

బెజవాడ. స్థాపితము : **1915**

శ్రీ రామమోహన ఆయుర్వేద ధర్మవైద్యాలయము 1 వ ఆగష్టు 1915 సం॥ రమున శ్రీ శ్రీ శంకర వెంకటరామయ్యపంతులు, టొడ్డపాటి వెంకటప్పయ్యపంతులుగార్లచే స్థాపింపబడినది. ఈ ధర్మవైద్యాలయము క్రమాభివృద్ధి నొందుచు అనేక వేల బీదలకు కల్పవృక్షమై ప్రజాసేవచేయుచున్నది. ధర్మవైద్యశాలకు వలయు ఔషధములను తయారు చేసికొనుచు, కోరినవారికి శాస్త్రీయమైనట్టియు, నమ్మకమైనట్టియు, ఔషధములను సప్లయిచేయు నుద్దేశముతో దీనికనుబంధముగా నొక ఫార్మసీ నెలకొల్పబడినది. యీఫార్మసీయందు తయారుచేయబడిన ప్రతిఔషధమును ధర్మవైద్యశాలయందు అనేకమంది రోగుల కుపయోగించి గుణముచేయుచున్నట్లు పరీక్షింపబడినది. యీఔషధముల అమ్మకముపై వచ్చు ఆదాయము తిరిగి ధర్మవైద్యశాలాపోషణమునకై వినియోగింపబడుచున్నది. ఈవైద్యశాల బెజవాడ, గవర్నరుపేటయందలి బందరురోడ్డుపై ఉన్నతమగు స్వంతభవనమునందున్నది. యీధర్మవైద్యాలయమునందు ప్రతిదినము సుమారు 200 మంది రోగులు ఉచితముగ చికిత్స నొందుచున్నారు. వలయువారు విలువగల ప్రసిద్ధౌషధములను కూడ కొని వాడుకొనుచున్నారు. ఆయుర్వేదచికిత్సయందు నిపుణులును, మంచి అనుభవముగల ఆయుర్వేదవైద్యులు దీనియందు పనిచేయుచున్నారు. తమకు కావలసిన సలహాలను, చికిత్సలను వీరివలన నుచితముగా పొందవచ్చును. ఔషధములన్నియు యథాశాస్త్రీయముగా తయారు చేయించబడుచున్నవి. ఇపుడు సుమారు నలుబదివేల రూప్యముల విలువగల నాల్గువందల ఔషధములు సిద్ధముగానున్నవి. ఇన్ని ఔషధములు నమ్మకముగా ఒకచోటను లభించుట దుర్లభము. దేశమునందలి పల్పురు ప్రముఖులు ఈ ఔషధములను కొనియాడుచున్నారు. యీఫార్మసీయందలి ఔషధములను ఉపయోగించు విధానమును, పథ్యమును, అనుపానములును చక్కగా తెలియుటకై అనుపానపథ్యమంజరిని ప్రకటించియున్నాము. ఇన్ని ఔషధములను యింతపెట్టుబడితో తయారుచేయుటకు సామాన్యవ్యక్తులకు సాధ్యము కాదు. యీఔషధములను నిర్దుష్టములుగా తయారుచేసి వైద్యుల కెల్లరకు నందుబాటులో నుండునటుల స్వల్పధరలకు విక్రయించుచున్నాము. ఈఔషధములపై వచ్చు ఆదాయము యెవరిస్వార్థమునకుగాని వినియోగింపబడక తిరిగి ధర్మవైద్యశాలాపోషణమునకై వినియోగింపబడును. దేశీయులెల్లరు యీఔషధములను కొని తమ్మూలమున ఆయుర్వేదాభివృద్ధికిని, యీధర్మవైద్యశాలకును తోడ్పడ ప్రార్థితులు.

ఇట్లు, కోట వెంకటాచలం ఆనరరీ సెక్రటరీ.

ఔషధములు, ఇతరవివరములు వలయువారు:—

సెక్రటరీ, శ్రీ రామమోహన ఆయుర్వేద ఫార్మసీ, బెజవాడ. అనివార్యవతరయును.

(1) సిద్ధమకరధ్వజము తు॥ 1 కి రు 40—0—0.

ఇందు అర్ధభాగము బంగారము భస్మరూపమున కలదని హామీనిచ్చెదము. యుక్తానుపానములచే సేవించిన నపుంసకత్వము, నరముల బలహీనత, శుక్లనష్టము, బుద్ధిమాంద్యము, క్షయ, దగ్గు, శీఘ్రస్ఖలనము, అతిమూత్రము, మధుమేహము, మూర్ఛ, అపస్మారము, ఉన్మాదము, జీర్ణించిన సుఖవ్యాధులు, పక్షవాతము, శ్వేతరక్తప్రదరములు, సమస్తప్రమేహములు, పాండువు మొదలగు వ్యాధులను పారదోలును.

(2) మకరధ్వజము తు 1 కి రు 20—0—0.

ఇందు 8వవంతు బంగారము చేర్చబడి పైగుణములనే కలిగియున్నది.

(3) రక్తమూత్రేశ్వరము. తు 1 కి రు 10—0—0

ప్రమేహము, రక్తపిత్తము, స్త్రీల తెలుపు, ఎరుపు, పసుపు నలుపు వర్ణముగల కుసుమవ్యాధులకు.

(4) క్రమవృద్ధిలక్ష్మీవిలాసరసము తు 1 కి రు 10—0—0

ఇయ్యది క్షయరోగులకు అమృతమువంటిది. క్షయ, శ్వాసకాసలు, జీర్ణజ్వరము, శరీరకృశత్వము, రక్తహీనత, పాండువు మొదలగువానిని పోగొట్టును. శరీరబలము, కాంతి, శుక్ర ఓజస్సులను వృద్ధిజేయును. ఇందు బంగారము, మంచిముత్యములు, మంచిపగడములు మొదలగు విలువగలవస్తువులు చేరియున్నవి. అన్నితత్త్వములకు అనుకూలించును.

(5) రసరాజరసము తు॥ 1 కి రు 10—0—0

ఇది స్త్రీలకు నరముల బలహీనతచేకలుగు హిస్టీరియా అను యోషాపస్మారమునందు అద్భుతమైన గుణమును యివ్వగలదు. మరియు నరముల బలహీనత, గుండెదడ, వాతవ్యాధులను నివారింపజేయును.

(6) మహాకనకసుందరరసము తు॥ 1 కి రు 60—0—0

ఇందు సగము బంగారము భస్మము చేరియున్నది. క్షయరోగములందు చెప్పిన సకలౌషధములకు నాయకమణివంటిది యీయౌషధము. పాండువు, కామిల, శ్వాసకాసలు, జీర్ణజ్వరములను పోగొట్టి శుక్రము, బలము, వర్ణము, కాంతి, పుష్టి వీనిని కలుగజేయును

(7) వసంతకుసుమాకరము తు॥ 1 కి రు 20—0—0

అతిమూత్రము, మధుమేహము మొదలగు ఇరువది ప్రమేహములు, స్త్రీలకు కలుగు శ్వేతరక్తప్రదరములు, కృశించుట, కాళ్ళుచేతులు మంటలు, కాళ్లు లాగుట, ఎల్లప్పుడు శరీరము వెచ్చగానుండుట, జ్ఞాపకశక్తి లేకపోవుట, మూత్రకృచ్ఛ్రము, మూత్రాశ్మరి, మేహవ్రణములు, క్షయ, అతిశీఘ్రస్ఖలనము, నోటిపూత, గుండెదడ, నడుమునొప్పి మొదలగు సమస్తవ్యాధులను ఖండించును. బంగారము, మంచిముత్యములు, కస్తూరి మొదలగు విలువగల వస్తువులను చేర్చి తయారుచేసియున్నాము.

(8) పూర్ణచంద్రోదయము తు॥ 1 కి రు 12—0—0

పాండువు, గుండెదడ, క్షయ, అజీర్ణము, కాళ్ళుచేతులు మంటలు, ఇంద్రియస్ఖలనము, ధాతువులు బలహీనత, దగ్గు ఒగర్పు వీటిని నశింపజేసి వీర్యవృద్ధిని స్తంభనమును గలుగజేసి మనోల్లాసము నిచ్చును.

(9) త్రైలోక్యచింతామణి తు॥ 1 కి రు 20—0—0

ఇందు వజ్రములు కెంపుల భస్మములు చేరియున్నవి. ప్రాణావసానకాలమందు దీని నుపయోగించిన కొంతవరకు తప్పక ప్రాణదాన మొసగును. ఎంతటి శ్లేష్మమునైనను వెంటనే ఖండించును. వాతవ్యాధులు శూల క్షయ కాస శ్వాస మొదలగువ్యాధులను నశింపజేయును.

సువర్ణక్రవ్యాదరసము తు॥ 1 కి రు 4—0—0లు. బాలచంద్రోదయము తు॥ 1కి 2—0—0లు